ఓం

శ్రీ గణేశాయ నమః

తైత్తిరీయ ఉపనిషత్తు

శంకరుల ఉపోద్ఘాతభాష్యము

యస్మాజ్జాతం జగత్సర్వం యస్మిన్నేవ ప్రలీయతే
యేనేదం ధార్యతే చైవ తస్మై జ్ఞానాత్మనే నమః .. 1..

యైరిమే గురుభిః పూర్వం పదవాక్యప్రమాణతః
వ్యాఖ్యాతాః సర్వవేదాన్తాస్తాన్నిత్యం ప్రణతోఽస్మ్యహమ్ .. 2..

తైత్తిరీయకసారస్య మయాచార్యప్రసాదతః
విస్పష్టార్థరుచీనాం హి వ్యాఖ్యేయం సమ్ప్రణీయతే .. 3..

నిత్యాన్యధిగతాని కర్మాణి ఉపాత్తదురితక్షయార్థాని, కామ్యాని చ ఫలార్థినాం పూర్వస్మిన్గ్రంథే . ఇదానీం కర్మోపాదానహేతుపరిహారాయ బ్రహ్మవిద్యా ప్రస్తూయతే . కర్మహేతుః కామః స్యాత్ , ప్రవర్తకత్వాత్ . ఆప్తకామానాం హి కామాభావే స్వాత్మన్యవస్థానాత్ప్రవృత్త్యనుపపత్తిః . ఆత్మకామత్వే చాప్తకామతా . ఆత్మా చ బ్రహ్మ . తద్విదో హి పరప్రాప్తిం వక్ష్యతి . అతః అవిద్యానివృత్తౌ స్వాత్మన్యవస్థానం పరప్రాప్తిః, 'అభయం ప్రతిష్ఠాం విందతే' (తై. ఉ. 2 . 7 . 1) 'ఏతమానందమయమాత్మానముపసంక్రామతి' (తై. ఉ. 2 . 8 . 5)ఇత్యాది శ్రుతేః . కామ్యప్రతిషిద్ధయోరనారంభాత్ ఆరబ్ధస్య చ ఉపభోగేన క్షయాత్ నిత్యానుష్ఠానేన చ ప్రత్యవాయాభావాత్ అయత్నత ఏవ స్వాత్మన్యవస్థానం మోక్షః . అథవా, నిరతిశయాయాః ప్రీతేః స్వర్గశబ్దవాచ్యాయా కర్మహేతుత్వాత్కర్మభ్య ఏవ మోక్ష ఇతి చేత్ , న ; కర్మానేకత్వాత్ . అనేకాని హి ఆరబ్ధఫలాని అనారబ్ధఫలాని చ అనేకజన్మాంతరకృతాని విరుద్ధఫలాని కర్మాణి సంభవంతి . అతః తేష్వనారబ్ధఫలానామేకస్మింజన్మన్యుపభోగేన క్షయాసంభవాత్ శేషకర్మనిమిత్తశరీరారంభోపపత్తిః . కర్మశేషసద్భావసిద్ధిశ్చ 'తద్య ఇహ రమణీయచరణాః' (ఛా. ఉ. 5 . 10 . 7) 'తతః శేషేణ' (ఆ. ధ. 2 . 2 . 2 . 3)(గౌ. స్మృ. 11) ఇత్యాది శ్రుతిస్మృతిశతేభ్యః . ఇష్టానిష్టఫలానామనారబ్ధానాం క్షయార్థాని నిత్యాని ఇతి చేత్ , న ; అకరణే ప్రత్యవాయశ్రవణాత్ . ప్రత్యవాయశబ్దో హి అనిష్టవిషయః . నిత్యాకరణనిమిత్తస్య ప్రత్యవాయస్య దుఃఖరూపస్య ఆగామినః పరిహారార్థాని నిత్యానీత్యభ్యుపగమాత్ న అనారబ్ధఫలకర్మక్షయార్థాని . యది నామ అనారబ్ధఫలకర్మక్షయార్థాని నిత్యాని కర్మాణి, తథాప్యశుద్ధమేవ క్షపయేయుః ; న శుద్ధం , విరోధాభావాత్ . న హి ఇష్టఫలస్య కర్మణః శుద్ధరూపత్వాన్నిత్యైర్విరోధ ఉపపద్యతే . శుద్ధాశుద్ధయోర్హి విరోధో యుక్తః . న చ కర్మహేతూనాం కామానాం జ్ఞానాభావే

నివృత్త్యసంభవాదశేషకర్మక్షయోపపత్తిః . అనాత్మవిదో హి కామః, అనాత్మఫలవిషయత్వాత్ . స్వాత్మని చ కామానుపపత్తిః, నిత్యప్రాప్తత్వాత్ . స్వయం చాత్మా పరం బ్రహ్మేత్యుక్తం . నిత్యానాం చ అకరణమభావః తతః ప్రత్యవాయానుపపత్తిరితి . అతః పూర్వోపచితదురితేభ్యః ప్రాప్యమాణాయాః ప్రత్యవాయక్రియాయా నిత్యాకరణం లక్షణమితి శతృప్రత్యయస్య నానుపపత్తిః ఽ 'అకుర్వన్విహితం కర్మ' (మను. 11-44) ఇతి . అన్యథా హి అభావాద్భావోత్పత్తిరితి సర్వప్రమాణవ్యాకోప ఇతి . అతః అయత్నతః స్వాత్మన్యవస్థానమిత్యనుపపన్నం . యచ్చోక్తం నిరతిశయప్రీతేః స్వర్గశబ్దవాచ్యాయాః కర్మనిమిత్తత్వాత్కర్మారభ్య ఏవ మోక్ష ఇతి, తన్న, నిత్యత్వాన్మోక్షస్య . న హి నిత్యం కించిదారభ్యతే, లోకే యదారబ్ధం , తదనిత్యమితి . అతో న కర్మారభ్యో మోక్షః . విద్యాసహితానాం కర్మణాం నిత్యారంభసామర్థ్యమితి చేత్ , న ; విరోధాత్ . నిత్యం చారభ్యత ఇతి విరుద్ధం . యద్ధి నష్టం , తదేవ నోత్పద్యత ఇతి ప్రధ్వంసాభావవన్నిత్యోఽపి మోక్ష ఆరభ్య ఏవేతి చేత్ , న ; మోక్షస్య భావరూపత్వాత్ . ప్రధ్వంసాభావోఽప్యారభ్యత ఇతి న సంభవతి అభావస్య విశేషాభావాద్వికల్పమాత్రమేతత్ . భావప్రతియోగీ హ్యభావః . యథా హ్యభిన్నోఽపి భావో ఘటపటాదిభిర్విశేష్యతే భిన్న ఇవ ఘటభావః పటభావ ఇతి, ఏవం నిర్విశేషోఽప్యభావః క్రియాగుణయోగాద్ద్రవ్యాదివద్వికల్ప్యతే . న హ్యభావ ఉత్పలాదివద్విశేషణసహభావీ . విశేషణవత్త్వే భావ ఏవ స్యాత్ . విద్యాకర్మకర్తుర్నిత్యత్వాత్ విద్యాకర్మసంతానజనితమోక్షనిత్యత్వమితి చేత్ , న ; గంగాస్రోతోవత్కర్తృత్వస్య దుఃఖరూపత్వాత్ , కర్తృత్వోపరమే చ మోక్షవిచ్ఛేదాత్ . తస్మాదవిద్యాకామకర్మోపాదానహేతునివృత్తౌ స్వాత్మన్యవస్థానం మోక్ష ఇతి . స్వయం చాత్మా బ్రహ్మ . తద్విజ్ఞానాదవిద్యానివృత్తిరితి . అతః బ్రహ్మవిద్యార్థోపనిషదారభ్యతే . ఉపనిషదితి విద్యోచ్యతే, తత్సేవినాం గర్భజన్మజరాదినిశాతనాత్ , తదవసాదనాద్వా బ్రహ్మణ ఉపనిగమయిత్రృత్వాత్ ; ఉపనిషణ్ణం వా అస్యాం పరం శ్రేయ ఇతి . తదర్థత్వాద్గ్రంథోఽప్యుపనిషత్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ప్రార్థనా శ్లోకాలుః

1. ఎవ్వనినుండి సర్వజగత్తూ జనించిందో, ఎవ్వనిలోనే లీనమౌతోందో, ఎవ్వనిచే ఇది నిలిపియుంచబడుతోందో, ఆ ఆత్మజ్ఞానానికి నమస్కారము.
2. సర్వవేదాంతాన్ని, దానిలోని పదాలను వాక్యాలను ప్రమాణపూర్వకంగా, వ్యాఖ్యానించిన పూర్వ ఆచార్యులకు ఎల్లవేళలా ప్రణామాలు ఆచరిస్తున్నాను.
3. తైత్తిరీయోపనిషత్తు సారం యొక్క స్పష్టమైన అర్థాన్ని గ్రహించాలనే అభిరుచిగల వారి కొరకు నా గురువుల దయచేత, ఈ వ్యాఖ్యానం చేయబడుతోంది.

తైత్తిరీయ బ్రాహ్మణంలో ఈ ఉపనిషత్తు ప్రారంభించడానికి ముందు భాగంలో, ఉపాత్త దురితాలను (ఈ జన్మలోనూ గతజన్మలలోనూ ప్రోగుచేసుకొన్న పాపాలను) పోగొట్టుకోవడానికి చేయవలసిన నిత్య కర్మల గురించి మరియు ప్రత్యేకమైన ఫలితాలను పొందాలనుకొనే వారికి ఆయా ఫలాలను అందజేసే కామ్య కర్మలను గురించి ప్రస్తావించారు. ఇపుడు (ఈ ఉపనిషత్తులో) కర్మాచరణకు కారణమైన హేతువులను నిర్మూలన చేసే బ్రహ్మవిద్యను గురించి శ్రుతి ప్రస్తావిస్తోంది. కోరిక కర్మాచరణను ప్రేరేపిస్తుంది కాబట్టి, కామమే (కోరికయే) కర్మలకు కారణం. కోరికలన్నీ సాధించినవాడు ఇక కోరుకునేదేదీ లేనందున తన స్వరూపస్థితిలో నిలిచియుంటాడు కాబట్టి, అతడి విషయంలో కార్యమనేదే ఉత్పన్నం కాదు. ఆత్మకాముడే ఆప్తకాముడు (అంటే

ఆత్మను కోరుకున్నవాడే, కోరికలన్నీ తీరినవాడు). ఆత్మయే బ్రహ్మ. బ్రహ్మాన్ని తెలుసుకొన్నవాడు పరమ లక్ష్యాన్ని పొందటం నిశ్చయమని శ్రుతి చెప్తోంది. అవిద్య నశించినమీదట తన ఆత్మస్థితిలో తానుండుటయే పరమ లక్ష్యాన్ని పొందటం అని శ్రుతి వాక్యాలు తెలియజేస్తున్నాయి. ఈ విషయాన్నే 'భయరహిత స్థితిని పొందుతాడు' ['అభయం ప్రతిష్ఠాం విన్దతే' (తై.ఉ. 2-7-1)] అని , 'ఈ ఆనందమయమైన అత్మను పొందుతాడు' ['ఏతమానన్దమయమ్ ఆత్మానముపసంక్రామతి' (తై. ఉ. 2-8-5)] అని ముందు ముందు చెప్పబోతున్నారు.

(కర్మలకు కారణమైన కోరికలను నిర్మూలించడమనేది కేవలం జ్ఞానం వల్ల మాత్రమే సాధ్యం కాబట్టి, తన గురించి తాను తెలుసుకొనే జ్ఞానాన్ని ఉపనిషత్తు బోధిస్తోంది. కోరిక బంధాన్ని కలిగిస్తుంది, కోరికల రాహిత్యమే మోక్షం. ఈ విషయాన్నే శ్రుతి జాగ్రత్తగా ఈ పాఠంలో బోధిస్తోంది. తన గురించి తాను పొరబడటానికి కారణం అవిద్య అంటే తాను ఆత్మతప్ప మరేమీ కాదనే సత్యాన్ని తెలియకపోవడమే. ఈ పొరపాటుతనమే కోరికలకు తద్వారా కర్మలకు దారితీస్తుంది. ఆవిధంగా ఆత్మగురించిన అవిద్య వల్ల కలిగిన కర్మ, ఆత్మజ్ఞానంతో ఎలా కలిసి ఉంటుంది? ఉండదు. కాబట్టి, ఆత్మజ్ఞానం ఒక్కటే సకల కర్మలను నశింపచేసే ఔషధం.)

మీమాంసకుల అభ్యంతరం – కామ్యకర్మలను (కోరికలు తీర్చే వేద విహిత కర్మలను) మరియు ప్రతిషిద్ధ కర్మలను (వేదంచే నిషేధించబడిన కర్మలను) విడిచిపెట్టి, ఆరబ్ధకర్మ ఫలాలను (ప్రస్తుత జీవితం ప్రారంభించడానికి కారణమైన కర్మల వల్ల కలిగే ఫలితాలను) అనుభవించడం ద్వారా నశింపచేసుకొని, నిత్య నైమిత్తిక కర్మలను ఆచరించడం ద్వారా ప్రత్యవాయ దోషాన్ని నివారించు కొనగా, ఎటువంటి ప్రయత్నమనేది లేకుండానే (పునర్జన్మకు తావిచ్చే కారణమనేది లేకుండానే) తన ఆత్మలో తానుండటం అనే మోక్షం లభిస్తుంది కదా! (ఈ వాదం ప్రకారం, గత జన్మలలోని కర్మలన్నీ కలిసి ఒకే జన్మగా పరిణమిస్తుందనీ, ఆ ఒక్క జన్మలోనే గతంలో చేసిన కర్మలన్నింటి ఫలితాలను, అనుభవించేస్తామన్నది వీరి అభిప్రాయం. ఆవిధంగా మరొక జన్మకు కారణమయ్యే కర్మశేషమనేది మిగలదు. ఇక, కొత్త కర్మలేవీ చేయనందువల్ల కొత్తగా కర్మ శేషం ఏర్పడదు. మరింకా, ఆచరించవలసిన నిత్య కర్మలు ఆచరించడం వల్ల ప్రత్యవాయదోషమనేది ఏదీ కలగదు. ఆవిధంగా ఆ జన్మ ముగిసేటప్పటికి అనుభవించవలసిన కర్మలు వాటి ఫలితాలు పూర్తిగా నశించినందు వల్ల, మోక్షం దానంతట అదే ఎటువంటి ప్రయత్నం లేకుండానే లభిస్తుంది కదా! అలాంటప్పుడు కర్మాచరణకు హేతువులైన వాటిని నిర్మూలన చేసే బ్రహ్మవిద్యను తెలుసుకొని అధిక శ్రమతో మోక్షాన్ని పొందటం ఎందుకు? అన్నది మీమాంసకుల అభ్యంతరం.)

లేదంటే, వైదిక కర్మ అధిగమించలేని ఆనందాన్నిచ్చేదైన స్వర్గానికి సాధనం కాబట్టి, మోక్షమనేది కేవలం కర్మవల్లనే సాధించబడుతుంది.

(మీమాంసకుల ప్రకారం, స్వర్గం అంటేనే అధిగమించలేని ఆనందం. దీనిని మించినది మరేదీ ఉండదు. కాబట్టి, స్వర్గం అనబడే ఈ అధిగమించలేని ఆనందమే మోక్షస్థితి లేదా విదేహ స్థితి తప్ప మరేమీ కాదంటారు వారు. కాబట్టి, స్వర్గాన్ని పొందేందుకు సాధనమైన జ్యోతిష్టోమ యాగాన్ని మోక్షాన్ని అంటే విదేహ ఆత్మస్థితిని పొందేందుకు సాధనంగా శ్రుతి చెప్పిందని, వీరి అభిప్రాయం. అందుచేత, మీమాంసకులని పిలువబడే కొందరు, మోక్షాన్ని కోరేవారు కేవలం కర్మలు మాత్రం చేస్తే సరిపడుతుందనీ, ఆత్మజ్ఞానమనేది అవసరమే లేదని అంటారు.)

<u>**బ్రహ్మవాదుల సమాధానం**</u> – (క్లుప్తంగా) కర్మలు లెక్కలేనన్ని కాబట్టి, అలా కాదు. (వివరంగా) గతించిన లెక్కలేనన్ని జన్మలలో, లెక్కలేనన్ని కర్మలు కలిగే అవకాశం ఉంది. వాటిలో ఒకదానికొకటి విరుద్ధమైన ఫలాలనిచ్చే కర్మలుంటాయి. అందులో కొన్ని ఫలితాలను ఇవ్వడం ప్రారంభించినవి ఉండవచ్చు, కొన్ని ఫలితాలనివ్వడం ప్రారంభించక పోవచ్చు. ఫలితాలనివ్వడం ప్రారంభించని కర్మల విషయంలో, ఈ జన్మలో వాటి ఫలాలను అనుభవించడం కుదరదు కాబట్టి తద్వారా వాటిని నశింపచేయడం కుదరదు. కాబట్టి, అలాంటి కర్మశేషాన్ని అనుభవించేందుకు మరెన్నో జన్మలు తప్పనిసరి. అలా కర్మశేషం ప్రతి జన్మలోనూ మిగిలిపోతూనే ఉంటుంది అని వందలాది శ్రుతి, స్మృతులు ప్రకటించాయి. 'వారిలో ఇక్కడ పుణ్యకర్మలు చేసిన వారు ఉత్తమమైన జన్మలు పొందుతారు' ['తద్య ఇహ రమణీయచరణాః అభ్యాశో హ యత్తే రమణీయాం యోనిమాపద్యేరన్' (ఛాం.ఉ. 5-10-7)] అని, 'తరువాత కర్మఫలశేషంచేత ఆవరించబడి జాతి, రూపం, వర్ణం, బలం, మేధస్సు, ప్రజ్ఞ, ధనం, ధర్మానుష్ఠానం వంటి వాటిని పొందుతాడు' ['తతః పరివృత్తౌ కర్మఫలశేషేణ జాతిగ్ం రూపం వర్ణం బలం మేధాం ప్రజ్ఞాం ద్రవ్యాణి ధర్మానుష్ఠానమితి ప్రతిపద్యతే' (ఆపస్తంభ ధర్మ సూత్రం 2-2-2-3)] అని, 'తతః శేషేణ విశిష్టదేశజాతికులరూపవృత్తవిత్తసుఖమేధసో జన్మ ప్రతిపద్యతే' (గో. స్మృ. 11) అన్న శ్రుతి, స్మతి వాక్యాలు ఉదహరిస్తున్నారు.

(మరింకా, బ్రహ్మహత్యాపాతక ఫలం మరియు అశ్వమేధయాగ ఫలం ఒకదానికొకటి పూర్తి వ్యతిరేకాలు కాబట్టి ఒకే జన్మలో వాటి ఫలాలు సంభవించవు. ఆ ఫలాలను అనుభవించేందుకు అనువైన తామసిక మరియు సాత్విక శరీరాలలోనే ఆయా ఫలాల అనుభవం కలుగుతుంది. ధర్మశాస్త్రాలు కూడా ఇప్పుడు చేసిన ఒక కర్మ ఏడు జన్మలవరకు ఫలాన్నిస్తూనే ఉంటుందని చెప్తున్నాయి. అందుచేత, లెక్కలేనన్ని కర్మలు లెక్కలేనన్ని జన్మలకు కారణమౌతాయని వేరే చెప్పనక్కరలేదు.)

<u>**మీమాంసకుడు**</u> – నిత్య లేదా నైమిత్తిక కర్మలు, ఫలితమివ్వడం ప్రారంభంకాని పుణ్యపాప కర్మలను నశింపచేస్తాయి కదా!

<u>**బ్రహ్మవాది**</u> – కాదు. వాటిని (నిత్య నైమిత్తిక కర్మలను) ఆచరించకపోవడం ప్రత్యవాయమని చెప్తారు. నిజానికి ప్రత్యవాయమనేది ఇష్టపడని విషయం (అంటే దోషం. అలాంటి దోషం కలగాలని ఎవరూ కోరుకోరు). నిత్యకర్మలు చేయని కారణంగా భవిష్యత్తులో కలుగబోయే దుఃఖరూపమైన ప్రత్యవాయం కలుగకుండా నిత్యకర్మాచరణ చెప్పబడిందే కాని, ఫలితమివ్వడాన్ని ప్రారంభించని అనారబ్ధ కర్మలను నిర్మూలించడానికి కాదు. (ఒకవేళ) నిత్యకర్మలు అనారబ్ధ కర్మలను నిర్మూలిస్తాయని అంగీకరించినప్పటకీ, అవి అశుద్ధకర్మలను (అంటే అశుభకర్మలు లేదా పాప కర్మలను) మాత్రమే నిర్మూలిస్తాయి కాని, శుద్ధ కర్మలను (అంటే శుభకర్మలను లేదా పుణ్యకర్మలను) నిర్మూలించలేవు. ఎందుకంటే, వాటికి (నిత్యకర్మలకు) శుభకర్మలతో విరోధం లేదు కాబట్టి. శుభఫలాన్నిచ్చే పుణ్యకర్మకు, నిత్య లేదా నైమిత్తిక కర్మతో వ్యతిరేకత ఉండదనేది నిశ్చయం. శుభకర్మలు మరియు అశుభకర్మలు ఒకదానితో ఒకటి పరస్పరం విరోధాన్ని కలిగి ఉంటాయనడమే సరియైనది. జ్ఞానం కలగని సందర్భంలో, కర్మలకు కారణమైన కోరికలు లేకపోవడమనేది సంభవమే కానందున, కర్మలు నిశ్శేషంగా తొలగిపోవని నిరూపణ అవుతోంది. (ఇది ఎందువల్లనంటే) ఆత్మను తెలియని వానికి, అనాత్మ విషయాలలో (అంటే బాహ్యవిషయాల యందు) కోరికలనేవి ఉండి తీరుతాయి. కాని, ఆత్మవిషయంలో కోరిక ఉండే అవకాశం

లేదు. ఎందుకంటే స్వయంగా అత్మయే పరబ్రహ్మమని చెప్పారు కాబట్టి. నిత్యకర్మాచరణ చేయకపోవడమనే అభావం నుంచి ప్రత్యవాయం కలుగుతుందని (కూడా) నిరూపించలేం. అందుచేత, గతజన్మలనుండి కూడగట్టుకున్న పాపకర్మల ఫలితంగా కలిగే ప్రత్యవాయ క్రియయే (ప్రత్యవాయ దోషమే) నిత్యకర్మలను ఆచరించకపోవడం. ఆవిధంగా, 'అకుర్వన్విహితం కర్మ నిన్దితం చ సమాచరన్ ప్రసక్తశ్చేన్ద్రియార్థేషు ప్రాయశ్చిత్తీయతే నరః' (మను 11-44) అన్న స్మృతి వాక్యంలో (అకుర్వన్ అన్నది) శతృప్రత్యయం కాదని చెప్తున్నారు. (అకుర్వన్ అనగానే అది శతృప్రత్యయం అనుకొంటారేమో అది కాదని చెప్తున్నారు. చేయకపోవడం అనేది అకర్మ. ఆ అకర్మను చేయడం అనేది కుదరదు కదా. అందుచేత, 'అకుర్వన్' అంటే విహితకర్మలను ఆచరించకపోవడం అని అర్థాన్నిచ్చేది కాబట్టి, 'అకుర్వన్' పదం శతృప్రత్యయం కాదు అన్న విషయం నిర్ధారించబడింది). అలా కాకపోతే అభావం నుంచి భావం పుడుతుంది అన్న సర్వప్రమాణాలకు విపరీతమైన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి, (మీమాంసకులు చెప్పినట్లుగా కర్మఫలాలను నిశ్శేషంగా అనుభవించడం కుదరదని తేలింది కనుక) ఏ ప్రయత్నం లేకుండా తన ఆత్మలో తానుండుట అనేది కుదరదు.

(ఇక మీమాంసకులు లేవనెత్తిన రెండవ వాదన విషయంలో) స్వర్గమంటే నిరతిశయమైన ఆనందం. ఆ నిరతిశయమైన ఆనందమే మోక్షం అని భావించి, ఆ ఆనందం కర్మల కారణంగా కలిగింది కాబట్టి, కేవలం కర్మలచేతనే మోక్షం అన్న వాదం కూడా సరికాదు. ఎందుకంటే, మోక్షం నిత్యమైనది కాబట్టి. శాశ్వతమైన దానికి ప్రారంభం ఉండదు. ఏదైతే ప్రారంభించబడుతుందో అది అశాశ్వతమన్నది లోకానుభవం. కాబట్టి, (శాశ్వతమైన) మోక్షం (అశాశ్వతమైన) కర్మల వల్ల కలిగేది కాదు.

<u>అభ్యంతరం</u> – (అయితే) ఉపాసనతో కూడిన కర్మకు శాశ్వతమైనదాన్ని కలిగించే సామర్థ్యం ఉంది కదా!

<u>సమాధానం</u> – (క్లుప్తంగా) వైరుధ్యత ఉన్నది కాబట్టి అది కూడా కుదరదు. (వివరంగా) శాశ్వతమైనది ప్రారంభించబడుతుంది అనడం విరుద్ధం.

<u>అభ్యంతరం</u> – ఏది నశిస్తుందో అది తిరిగి ఉత్పత్తి కాదు. ఆవిధంగా, ప్రధ్వంసాభావం లాగా మోక్షం కూడా శాశ్వతమైనదే అయినా దానికి ప్రారంభం అనేది ఉంటోంది. (ఒక వస్తువు నశించడమంటే, గతంలో పుట్టిన ఆ వస్తువుకు ప్రస్తుతంలో అభావ స్థితి కలగడం. అంటే ఆ వస్తువులేకపోవడం అనేదాన్ని ప్రధ్వంసాభావం అంటారు. వస్తువు నశించంగానే ఆ వస్తువు యొక్క ప్రధ్వంసాభావం పుట్టినట్లే కదా. అలా పుట్టిన ప్రధ్వంసాభావం నశించడమనే స్థితి ఉండదు కాబట్టి, ఆ వస్తువుయొక్క ప్రధ్వంసాభావం శాశ్వతమే కదా! మోక్షం కూడా ఒకప్పుడు అలా పుట్టిన తర్వాత శాశ్వతంగా ఉండేది అయి ఉండవచ్చు కదా! అని మీమాంసకుడు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాడు).

<u>సమాధానం</u> – (క్లుప్తంగా) కాదు. ఎందుకంటే, మోక్షం భావరూపం. (వస్తువును ధ్వంసం చేయడం వల్ల కలిగేది అభావమే. ఏదైనా కర్మ ఫలితంగా కలిగే ఏ ఒక్కటీ శాశ్వతమైనది కాదని మనకు అనుభవంలో ఉన్న విషయం. అలాగే, మోక్షం కూడా ఏదైనా కర్మ వల్ల కలిగితే, అది కూడా అశాశ్వతమే కావాలి. ఇప్పటివరకు వస్తువును ధ్వంసం చేయడమనే కర్మ వల్ల కలిగేది అభావం అని ఊహించుకొన్నాం. నిజానికి చెప్పాలంటే, కర్మ ఫలం కేవలం అభావమే కాదు. కుండను ధ్వంసం చేసినప్పుడు పెంకులు ఏర్పడతాయి. అది భావరూపమైన ఫలమే. కుండలాగానే ఈ పెంకులు కూడా అశాశ్వతమే. ఎప్పుడైనా కర్మ వల్ల కేవలం అభావం మాత్రమే కలగదు.

అభావం అన్నది మాటవరుసకు చెప్పినదే. నిజానికి అభావమన్నదానికి అసలు ఉనికే లేదు). కుండ వంటి అన్ని కార్యాలకు పరిణామ కారణం లేదా ఉపాదాన కారణం మట్టి అయినట్లుగా, అది ధ్వంసమైన ద్రవ్యం యొక్క పరిణామమే. కాని, కేవలం అభావానికి అలాటి గుణాలేవీ ఉండవు. కేవలం అభావాన్ని కర్మతోగాని గుణంతోగాని ముడిపెట్టలేం. అభావం కల్పితమైనందున దానికి ఏ ఇతర వస్తువుతోనూ సంబంధం చెప్పలేం. అది ద్రవ్యమా అన్నట్లు అభావాన్ని చెప్పడం కేవలం వాక్య కల్పనే. ఇది ఎలాగంటే, శిలా విగ్రహంలో మానవ దేహాన్ని కల్పన చేయడం లాంటిది. అందుకే, శంకరులు ఇలా అంటున్నారు). ప్రధ్వంసాభావం ఆరంభం కావడమనేది సంభవించదు. వస్తువు నశించగా ఏర్పడే అభావమనే (ఆ వస్తువు లేకపోవడమనేది) ప్రధ్వంసాభావం పుడుతుంది అనడం మాటవరుసకు మాత్రమే కల్పించబడినది. అభావం భావానికి వ్యతిరేకం. [ఏది నశించడం వల్ల అభావం పుట్టిందో, ఆ వస్తువు మరియు ఆ వస్తువు యొక్క అభావం వేరుకాదు. అభావమనేది వస్తువు ఉన్నది అనే భావానికి వ్యతిరేకమే. ఆ అభావం నుండి ఎటువంటి భావం కలుగదు. - ఆనందగిరి టీక]. ఏ విధంగానైతే, భావం అభిన్నమైనప్పటికీ, కుండ వస్త్రం వంటి భిన్నమైన వస్తువులుగా, ఇది ఘట భావం, ఇది పట భావం అని విశేషించి చెప్పినట్లు, అభావాన్ని కూడా ఎటువంటి విశేషణాలు లేకపోయినప్పటికీ, వివిధ క్రియలతో గుణాలతో కలిసిన ద్రవ్యమా అన్నట్లు కల్పన చేస్తాం. [అత్యంతాభావం, అన్యోన్యాభావం, ప్రధ్వంసాభావం, ప్రాగభావం అని అభావాలు ప్రధానంగా నాలుగు రకాలు. అందులో ప్రాగభావం తప్ప మిగిలినవన్నీ శాశ్వతాలే కదా అన్న వాదనకు ఇలా సమాధానమిస్తున్నాం. అభావం ఒకటే అయినప్పటికీ, అనేక కర్మలు లేదా గుణాలు ఆపాదించడం వల్ల అది అనేకమా అన్నట్లు చెప్పబడుతోంది. వాస్తవంలో అనేక అభావాలుండవు. - ఆనందగిరి టీక)]. నిజానికి, నల్లకలువ అన్నప్పుడు వస్తువైన కలువకు నలుపు రంగు అనే విశేషణం ఉన్నట్లుగా, అభావానికి విశేషణాలేవీ ఉండవు. (ద్రవ్యాలకు గుణాలుంటాయన్నది నిర్వివాదాంశం. కాబట్టి, ఘట-ప్రధ్వంసాభావం శాశ్వతత్వమే లక్షణంగా కలదైతే, దానిలో భాగమైన ఘటభావం కూడా శాశ్వతమే. ఆవిధంగా ఘటభావం శాశ్వతమైతే, దానికి అభావం ఉండటం ఎలా సంభవం? ఘటం యొక్క భావ, అభావాలు రెండూ ఒకేసారి కలిసియుండవు.) విశేషణముంటే అది భావమే అవుతుంది.

<u>అభ్యంతరం</u> – జ్ఞానానికి మరియు కర్మకు కర్త అనే వాడొకడుంటాడు. (ఆ కర్త) వాడు నిత్యుడే కాబట్టి, జ్ఞానము మరియు కర్మల సంయోగ ఫలంగా పుట్టిన మోక్షం కూడా నిరంతరం ప్రవహించే గంగాప్రవాహంలాగా శాశ్వతమే అవుతుంది కదా!

<u>సమాధానం</u> – కాదు. ఎందుకంటే కర్తృత్వమనేది దుఃఖస్వరూపం కాబట్టి. కర్తృత్వం విరమించగానే, మోక్షం విచ్ఛిన్నమౌతుంది. (దుఃఖ రూపమైన కర్తృత్వం నశించనంత వరకు, మోక్షం లభించదు. కర్తృత్వం నశించినా మోక్షం లభించదు. అంటే, మోక్షాన్ని సాధించి పెట్టే కర్మ ఏదీ సంభవం కాదు). అందుచేత, కర్మలు చేసేందుకు కారణాలైన అవిద్య, కోరికలు నిర్మూలించబడగా, తన ఆత్మయందు తానుండటమే మోక్షం. స్వయంగా ఆత్మ బ్రహ్మయే. దానిని తెలుసుకొనుటయే అవిద్యా నివృత్తికి దారితీస్తుందని చెప్పారు. అందుచేత, బ్రహ్మవిద్య కోసం ఈ ఉపనిషత్తును ప్రారంభిస్తున్నారు. (బ్రహ్మవిద్య ద్వారానే అవిద్య నిర్మూలించబడుతుంది. అందువలన, ఆ బ్రహ్మవిద్యను పొందటానికి, ఉపనిషత్తును అధ్యయనం చేయాలని అర్థం. ఈ బ్రహ్మజ్ఞానం మాత్రమే అవిద్యను నశింపచేస్తుంది. ఇది ఆత్మజ్ఞానాన్నే బోధిస్తుంది.)

దానిని (ఆ జ్ఞానాన్ని) ఆశ్రయించినవారి యొక్క గర్భవాసాన్ని, జన్మను, జరాదులను వదులుచేస్తుంది లేదా పూర్తిగా నిర్మూలిస్తుంది లేదా బ్రహ్మకు అత్యంత సమీపానికి చేరుస్తుంది లేదా పరమ శ్రేయము అచట ఆసీనమైయున్నది కాబట్టి బ్రహ్మజ్ఞానాన్నే ఉపనిషత్తు అని అంటారు. బ్రహ్మజ్ఞానాన్ని కలుగచేస్తుంది కాబట్టి కూడా ఈ గ్రంథాన్ని ఉపనిషత్తు అని అంటారు.

శీక్షావల్లీ

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 1వ అనువాకం

మంచిపనికి ఆటంకాలెన్నో అన్న నానుడి ఉంది. ప్రత్యేకంగా బ్రహ్మవిద్యా సముపార్జనామార్గంలో దేవతలు ఎన్నో అడ్డంకులు కలిగించే అవకాశం ఉంది. ఈ ఆటంకాలను తొలగించే ప్రయత్నం చేయాలి. బృహదారణ్యకోపనిషత్తులోని ఈ చెప్పబోయే పాఠం దేవతలు బ్రహ్మవిద్యకు ఆటంకాలను కల్పిస్తాయని చెప్తోంది. 'అథ యోఽన్యాం దేవతాముపాస్తే, అన్యోఽసావన్యోఽహమస్మీతి, న స వేద, యథా పశురేవం స దేవానామ్ | యథా హ వై బహవః పశవో మనుష్యం భుఞ్జ్యుః, ఏవమేకైకః పురుషో దేవాన్ భునక్తి, ఏకస్మిన్నేవ పశవాదీయమానేఽప్రియం భవతి, కిము బహుషు? తస్మాదేషాం తన్న ప్రియం యదేతన్మనుష్యా విద్యుః' (బృ.ఉ. 1-4-10). (దీని అర్థం ఇలా ఉంది. నేను బ్రహ్మమును అని తెలుసుకొన్నవాడు, సర్వమూ తానే అవుతాడు. అటువంటి వాడిని దేవతలు కూడా అధిగమించలేరు. ఎందుకంటే, సర్వమూ తానైన వాడు, ఆ దేవతల ఆత్మకూడా అయి ఉంటాడు. అలా కాకుండా, దేవత వేరు నేను వేరు అనుకొనేవాడు బ్రహ్మమును తెలుసుకొన్నవాడు కాదు. అలాంటి వాడు దేవతల యొక్క పశువు వంటి వాడు. అనేక ఘశువులు మానవుడిని సేవిస్తున్నట్లే, ప్రతి మానవుడు దేవతలను సేవిస్తాడు. కేవలం ఒక్క పశువుని అతడి అధీనం నుంచి తప్పించినా, మానవుడు దుఃఖిస్తాడు. అలాంటప్పుడు అనేక పశువులను అతని నుంచి తప్పిస్తే ఇక చెప్పేదేముంది? కాబట్టి, అలానే దేవతలను సేవించే మానవుడు బ్రహ్మమును తెలుసుకొని దేవతల అధీనం నుండి తప్పుకొంటే, అది దేవతలకు ప్రీతికరం ఎలా అవుతుంది? కనుక, మానవులు బ్రహ్మవిద్యను పొందటం దేవతలకు ప్రీతికరం కాదు. అందుచేత, దేవతలు ఆటంకాలు కల్పిస్తారు). 'శ్రవణాయాపి బహుభిర్యో న లభ్యః శృణ్వన్తోఽపి బహవో యం న విద్యుః'(క.ఉ. 2-7) అని కఠోపనిషత్తు ఈ ఆటంకాల ప్రభావం ఎంతటిదో తెలియచేస్తోంది. ఇదే విషయాన్ని భగవానుడు కూడా ఇలా చెప్పాడు 'మనుష్యణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః' (భ.గీ. 7-3).

పరమలక్ష్యానికి చేరే మార్గంలో మానవునకు ఎదురయ్యే ఆటంకాలను తొలగించే మంత్రం శిక్షావల్లీలో మొదటి అనువాకంగా ఇవ్వబడింది. కాని, ఈ మంత్రం (తైత్తిరీయ బ్రాహ్మణంలో ఉపనిషత్తు ప్రారంభం కావడానికి ముందు చెప్పబడిన) కర్మకాండను ప్రారంభించే ముందు ఇవ్వలేదు. ఎందుకంటే, కర్మలు చేయడం దేవతలకు ప్రీతికరమే కాబట్టి కర్మల విషయంలో అడ్డంకులేవీ ఉండవు. అయితే, జ్ఞానానికి కలిగే ప్రతిబంధకాలు, క్రితం భాగంలో చెప్పబడిన క్రతువుల నిర్వహణ మరియు దానాదికాల ద్వారా, నిర్మూలనం కావచ్చు కదా! అని అడగవచ్చు. అది నిజమే. కాని, మరెన్నో ఆటంకాలు ఈ మంత్రంతో నిర్మూలించబడతాయి. జ్ఞానం పొందాలని లేకపోవడం ప్రథమ ఆటంకం. గతంలో చేసిన మహాపాపాల ఫలితమిది అని పురాణాలు చెప్తున్నాయి. ఈ మహాపాపాలు, యాగాలు మరియు దానాల వల్ల, తొలగించబడి బ్రహ్మజ్ఞానం మీద ఆసక్తిని పుట్టిస్తాయి. ఈ ఆసక్తినే 'వివిదిష' అంటారు. ఈ ఆసక్తి యజ్ఞకర్మలు మొదలైన వాటివల్ల కలుగుతుందని బృహదారణ్యకోపనిషత్తు ఇలా ప్రకటిస్తోంది. 'తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన

తపసానాశకేన' (బృ.ఉ. 4-4-22). యజ్ఞాదికర్మలు భోగాలకు, సంసారానికి సంబంధించిన ప్రత్యేకమైన ఫలితాలకోసం నిర్వహించబడినప్పటికీ, ఈశ్వరునికి సమర్పణగా నిర్వహిస్తే ఈ మహాపాపాల నివృత్తి కలిగి జ్ఞానం వృద్ధిపొందుతుంది. అందుకే భగవానుడు ఇలా అన్నాడు. 'బ్రహ్మణ్యాధాయ కర్మాణి సఙ్గం త్యక్త్వా కరోతి యః లిప్యతే న స పాపేన పద్మపత్రమివామ్భసా' (భ.గీ. 5-10). సర్వం పట్ల విరాగమే పాపనాశనానికి సూచన. ఆ ప్రకారంగానే 'శుధ్యమానం తు తచ్చిత్తమీశ్వరార్పితకర్మభిః వైరాగ్యం బ్రహ్మలోకాదౌ వ్యనక్త్యథ సునిర్మలమ్' (నైష్కర్మసిద్ధి 1-47) అని నైష్కర్మ్యసిద్ధిలో సురేశ్వరాచార్యులు ప్రకటించారు. శ్రేయోమార్గంలో కూడా ఇలానే చెప్పారు. వైరాగ్యాన్ని పొందిన మీదట బ్రహ్మజ్ఞానంపై నిరాసక్తతత కలగటానికి కారణమైన అడ్డంకి తొలగినప్పటికీ, ఇంకా ఎన్నో ఉపాసనల ద్వారా మనసు ఏకాగ్రత పొందటానికి ప్రతిబంధకాలు ఏర్పడవచ్చు. వాటిని పతంజలి మహర్షి ఇలా చెప్తున్నారు. 'వ్యాధి-స్త్యాన-సంశయ-ప్రమాదాలస్యావిరతి-భ్రాన్తిదర్శన-అలబ్ధభూమి కత్వాని - అవస్థితత్వాని చిత్తవిక్షేపః-తే-అన్తరాయాః' (ప.యో.సూ. 1-30). వీటిలో వ్యాధి తెలిసిందే. స్త్యానమంటే మనసు ధ్యానం చేయడానికి సిద్ధం కాకపోవడం. తమోగుణం వల్ల మనసు ధ్యానం చేసే స్థితిలో లేకపోవడం. సంశయమంటే ధ్యానవస్తువు గురించిన నిశ్చితమైన అవగాహన లేకపోవడం. ప్రమాదం అంటే ధ్యానాన్ని అప్పుడప్పుడు విస్మరించడం. ఆలస్యం అంటే విలంబనం. అవిరతి అంటే వైరాగ్యం లేకపోవడం లేదా అనవసర విషయాల పట్ల ఆసక్తి. భ్రాంతి దర్శనం అంటే ధ్యానవస్తువు యొక్క యదార్థత్వానికి భిన్నమైన లేదా పొరపాటు అభిప్రాయం. అలబ్ధభూమికత్వం అంటే మనసును ఏకాగ్రం చేసేటపుడు ఒక ఉన్నత స్థితినుండి దానికంటే ఉత్తమస్థితిని పొందటంలో క్రమమైన పరిణితి లేకపోవడం. అనవస్థితత్వం అంటే ధ్యానంలో కొద్దిసేపు నిమగ్నం కావడం, యాగలు, దానాల వంటి వాటిలో కొంత సేపు, వ్యవసాయాదులలో మరికొంత సేపు అలా స్థిరత్వం లేకపోవడం వంటి స్థితి.

ఇలాంటి ప్రతిబంధకాలను తొలగించుకోవడానికి ఈ క్రింది మంత్రంతో ఉపనిషత్తు ప్రారంభించబడుతోంది.

ఓం శం నో మిత్రః శం వరుణః । శం నో భవత్వర్యమా । శం న ఇన్ద్రో బృహస్పతిః । శం నో విష్ణురురుక్రమః । నమో బ్రహ్మణే । నమస్తే వాయో । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి । ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మామవతు । తద్వక్తారమవతు । అవతు మాం । అవతు వక్తారం ॥

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ॥ ॥ 1-1-1 ॥

॥ ఇతి ప్రథమోఽనువాకః ॥

<u>మంత్రార్థం</u> – మిత్రుడు మాకు మంగళమగు గాక, వరుణుడు మంగళమగు గాక. అర్యముడు మాకు మంగళమగు గాక. ఇంద్రుడు, బృహస్పతి మాకు మంగళమగు గాక. వ్యాపకుడైన విష్ణువు మాకు మంగళమగు గాక. బ్రహ్మకు నమస్కారము. వాయూ నీకు నమస్కారము. నీవు ప్రత్యక్షంగా బ్రహ్మవు. నీవే ప్రత్యక్షమైన బ్రహ్మవని ప్రకటిస్తా. ఋతమని ప్రకటిస్తా.

సత్యమని ప్రకటిస్తా. అది నన్ను రక్షించుగాక. అది ఆచార్యుని రక్షించుగాక. నన్ను రక్షించుగాక. ఆచార్యుని రక్షించుగాక. ఓం ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక శాంతులు కలుగుగాక.

శంకరుల భాష్యం

శం సుఖం ప్రాణవృత్తేరహ్నశ్చాభిమానీ దేవతాత్మా మిత్రః నః అస్మాకం భవతు తథైవ అపానవృత్తేః రాత్రేశ్చాభిమానీ దేవతాత్మా వరుణః ; చక్షుషి ఆదిత్యే చాభిమానీ అర్యమా ; బలే ఇంద్రః ; వాచి బుద్ధౌ చ బృహస్పతిః ; విష్ణుః ఉరుక్రమః విస్తీర్ణక్రమః పాదయోరభిమానీ ; ఏవమాద్యా అధ్యాత్మదేవతాః శం నః ; భవతు ఇతి సర్వత్రానుషంగః । తాసు హి సుఖకృత్సు విద్యాశ్రవణధారణోపయోగాః అప్రతిబంధేన భవిష్యంతీతి తత్సుఖకృత్త్వం ప్రార్థ్యతే శం నో భవతు ఇతి । - బ్రహ్మవిద్యావివిదిషుణా నమస్కారబ్రహ్మవదనక్రియే వాయువిషయే బ్రహ్మవిద్యోపసర్గశాంత్యర్థే క్రియేతే సర్వత్ర - క్రియాఫలానాం తదధీనత్వాత్ । బ్రహ్మ వాయుః, తస్మై బ్రహ్మణే నమః ప్రహ్వీభావం , కరోమీతి వాక్యశేషః । నమః తే తుభ్యం హే వాయో నమస్కరోమి ఇతి పరోక్షప్రత్యక్షాభ్యాం వాయురేవాభిధీయతే । కిం చ, త్వమేవ చక్షురాద్యపేక్ష్య బాహ్యం సంనికృష్టమవ్యవహితం ప్రత్యక్షం బ్రహ్మాసి యస్మాత్ , తస్మాత్ త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి ; ఋతం యథాశాస్త్రం యథాకర్తవ్యం బుద్ధౌ సుపరినిశ్చితమర్థం త్వదధీనత్వాత్ త్వామేవ వదిష్యామి ; సత్యమితి స ఏవ వాక్కాయాభ్యాం సంపాద్యమానః, సోఽపి త్వదధీన ఏవ సంపాద్యత ఇతి త్వామేవ సత్యం వదిష్యామి । తత్ సర్వాత్మకం వాయ్వాఖ్యం బ్రహ్మ మయైవం స్తుతం సత్ విద్యార్థినం మాం అవతు విద్యాసంయోజనేన । తదేవ బ్రహ్మ వక్తారం ఆచార్యం చ వక్తృత్వసామర్థ్యసంయోజనేన అవతు । అవతు మాం అవతు వక్తారం ఇతి పునర్వచనమాదరార్థం । శాంతిః శాంతిః శాంతిః ఇతి త్రిర్వచనం ఆధ్యాత్మికా ధిభౌతికాధి దైవికానాంవిద్యాప్రాప్త్యుపసర్గాణాంప్రశమనార్థం॥

॥ ఇతి ప్రథమానువాకభాష్యం ॥

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ప్రాణవృత్తిని (ఊర్ధ్వ శ్వాసను) నిర్వహించే మరియు పగలుగా పరిణమించిన దేవత యొక్క ఆత్మయైన మిత్రుడు మాకు 'శం' అనగా మంగళకరమగుగాక (లేదా మాకు మంగళములు చేకూర్చుగాక). అదేవిధంగా అపానవృత్తిని (అధోముఖ శ్వాసను) నిర్వహించే మరియు రాత్రిగా పరిణమించిన వరుణుడు (మాకు మంగళములు చేకూర్చుగాక). కన్నులు మరియు ఆదిత్యుడైన అర్యముడు, బలమైనట్టి ఇంద్రుడు, వాక్కు బుద్ధియైనట్టి బృహస్పతి, విస్తృతమైన పాద విన్యాసం కలిగిన విష్ణువు మొదలైన దేవతలు. (విష్ణువు అంటే వ్యాపన శీలుడు. త్రివిక్రమావతారంలో ఆయన పాదాలు విశ్వంతా వ్యాపించాయి. లేదా ఇలా వివరించవచ్చు. మిత్రుడు మరి ఇతర దేవతలు లేదా చేతనలు ప్రాణం వల్ల కాని మరి ఇతర అవయవాల ద్వారా కాని వ్యవహరిస్తాయి అని చెప్పారు. కాని, మొత్తం సర్వత్రా జీవచైతన్యంతో కూడి వ్యవహరించే విరాట్పురుషుడి గురించి చెప్పలేదు. బ్రహ్మాండమే శరీరంగా గల అతడు సర్వాన్ని వ్యాపించి యున్నాడు కాబట్టి అతని విస్తృతమైన పాదాలున్నవానిగా చెప్తున్నారు. ఆవిధంగా, శరీరం యావత్తూ దాని అవయవాలలో నిండి వ్యవహరిస్తున్న దేవతలందరనూ, ఆటంకాలను నిర్మూలించమని ప్రార్థిస్తున్నారు.) 'మాకు మంగళములు కలిగించుగాక' అన్నది ప్రతిదేవతకు అనుసంధానించుకోవాలి. ఈ దేవతలందరూ, విద్యాశ్రవణధారణలు ఎటువంటి ప్రతిబంధకాలు లేకుండా, సుఖంగా జరిగేలా చేసేందుకు 'శం నో భవతు' అని ప్రార్థింపబడుతున్నారు.

బ్రహ్మవిద్యను కోరే జిజ్ఞాసువు వాయువును బ్రహ్మముగా ప్రకటిస్తూ బ్రహ్మవిద్యాప్రాప్తికి కలిగే ఆటంకాల నిర్మూలనకు నమస్కరిస్తున్నాడు. అన్ని కర్మల ఫలితాలు వాయువు అధీనంలో ఉంటాయి కాబట్టి. బ్రహ్మమే వాయువుగా పిలువబడుతోంది. అట్టి వాయువుకు నమస్కారం. నమస్కారం చేస్తున్నాను అని అంటూ వాక్యాన్ని ముగించాలి. హే వాయూ, నీకొరకు నమస్కారం చేస్తున్నాను అని పరోక్షంగాగాను ప్రత్యక్షంగాగానూ వాయువును బ్రహ్మముగా బుద్ధిలో నిశ్చయంచుకొన్నాడు. మరింకా, బాహ్యాలైన కన్ను మొదలుగా గల జ్ఞానేంద్రియాల కన్నా బాగా సమీపంగానూ తేడాలేకుండానూ ఉన్నందువల్ల, నీవే (వాయువే) సాక్షాత్తూ బ్రహ్మవని ప్రకటిస్తాను. [సూత్రాత్మ రూపంగా ప్రాణం బాహ్యామైనది అనడంలో సందేహం లేదు. వ్యక్తిపరమైన ప్రాణం లేదా హృదయంలోని ప్రాణశక్తి ప్రతివాడి చేతనలో ఉన్నందుచేత, కంటి వంటి వాటితో పోలిస్తే అది అత్యంత సమీపమే లేదా ప్రత్యక్షమే. 'బృహ్' ధాతువుకు వ్యాకోచం అని అర్థం. దాని నుండి వ్యుత్పత్తి పదమే బ్రహ్మ. శ్వాస పీల్చినప్పుడు శరీరం వ్యాకోచిస్తుంది. అందుకే ప్రాణాన్ని 'బ్రహ్మ' అని అన్నారు. అసలయిన బ్రహ్మ కానప్పటికీ ప్రాణాన్ని అలా చెప్తున్నారు. రాజప్రాసాదానికి కాపలా కాసేవాణ్ణి కూడా ప్రభూ అని పిలిచినట్లే ఇది కూడానూ. మోక్షాన్ని కోరే సాధకుడు బ్రహ్మను దర్శించగోరి ప్రాణశక్తిలోని చైతన్యాన్ని స్తుతించే సందర్భంలో ప్రాణాన్ని బ్రహ్మగా సంభోధిస్తున్నాడు. (ఆనందగిరి టీక)]. శాస్త్రంలో బోధించిన విధంగా కర్తవ్యానుసారం బుద్ధి చక్కగా పరిశీలించి దేనిని నిశ్చయిస్తుందో దానిని 'ఋతం' అంటారు. అటువంటి ఋతం నీ అధీనమైయున్నందున నిన్ను ఋతమని ప్రకటిస్తాను. ఆ ఋతాన్ని వాక్కుచేత, శరీరంచేత సంపాదించితే (ఆచరించితే) దానిని సత్యం అంటారు. ఆ సత్యాన్ని సంపాదించడం నీ అధీనమైయున్నందున సత్యం నీవే అని ప్రకటిస్తాను. వాయువు అని పిలువబడే బ్రహ్మ నాచే స్తుతించబడినందున, అది (ఆ బ్రహ్మ) నన్ను జ్ఞానంతో కలపడం ద్వారా (నాకు జ్ఞానాన్ని కలిగించడం ద్వారా) రక్షించుగాక. ఆ బ్రహ్మయే ఆచార్యునికి (నాకు జ్ఞానాన్ని బోధించే గురువుకు) ప్రవచనాసామర్ధ్యం కలిగించేలా రక్షించుగాక. 'అవతు మాం', 'అవతు వక్తారం' అంటూ మరోమారు చెప్పడం ఆర్తిగా అభ్యర్థించడమే. {ఇప్పుడిక, ఈ దేవతలందరినీ శాసించే పరబ్రహ్మకు నమస్కరిస్తున్నాను. సూత్రాత్మగా బ్రహ్మ జ్ఞానశక్తి, క్రియాశక్తి కలిగి సర్వజీవులను వాయు ప్రపంచంలో వాటివాటి స్థానాలలో నిలబెడుతున్నాడని బృహదారణ్యకోపనిషత్తు ఇలా అంటోంది. 'వాయుర్వై గౌతమ తత్సూత్రమ్, వాయునా వై గౌతమ సూత్రేణాయం చ లోకః పరశ్చ లోకః' (బృ.ఉ. 3-7-2). ఆ ప్రకారంగా సాధకుడు వాయువుకు ప్రణమిల్లుతున్నాడు. ఇప్పుడు అంతర్యామిని ఎక్కడో ఉన్నవానిగా, శాస్త్రాలలో చెప్పబడిన వానిగా భావిస్తూ, సంభోధించడం లేదు. సూత్రాత్మవలె అంటే బ్రహ్మమును స్పర్శేంద్రియంతో తెలియబడే వాయువుగా నేరుగా మధ్యమపురుషలోనే సంభోధిస్తున్నాడు. ఈ భావన 'త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి' అనడంలో తెలుస్తోంది. ఎందుకంటే, వాయువు యొక్క ఉపాధి ద్వారా బ్రహ్మము ఇంద్రియాలచే అనుభవమౌతోంది కాబట్టి. అందుకే, నీవే నిశ్చయంగా బ్రహ్మగా సాక్షాత్కరిస్తున్నావని ప్రకటిస్తున్నాను. దీర్ఘకాలం పాటు ధ్యానించడం ద్వారా సగుణ బ్రహ్మ, ధ్యానంచేయబడిన మూర్తి రూపంలో సాక్షాత్కరిస్తుంది. ఆ ప్రకారాన్నే ఛాందోగ్యోపనిషత్తులోని శాండిల్య విద్య కూడా చెప్పింది. వాజసనేయులు కూడా 'దేవో భూత్వా దేవానప్యేతి' (బృ.ఉ. 4-1-2) అని అన్నారు. 'దేవో భూత్వా' అంటే దేవతను ఈ జన్మలోనే సాక్షాత్కరించుకోవడం. 'దేవానప్యేతి' అంటే మరణించిన దేవతలో తర్వాత లీనమవడం. కాబట్టి, ఈ క్రమంలో నేను ప్రకటించే దానిలో అసత్యం ఏమీ లేదు. ఇంకా చెప్పాలంటే, 'త్వమేవ

ప్రత్యక్షం బ్రహ్మాసి’ అనడంలో నేను సత్యమైన దాన్నే చెప్తున్నాను. ‘ఋతం వదిష్యామి’ అంటే ఆ చెప్పబోయే విషయాన్ని మనసులో ధ్యానించడం. ‘సత్యం వదిష్యామి’ అంటే ఆ ధ్యానించిన సత్యవిషయాన్ని వాక్కు ద్వారా వ్యక్తీకరించడం. అలా ఒక క్రమంలో చెప్పబడి భావించబడిన బ్రహ్మ నన్ను మరియు ఆచార్యుడిని ఇద్దరినీ రక్షణ చేయుగాక. ఎలాగంటే, నాకు విద్యాగ్రహణ సామర్థ్యాన్ని అనుగ్రహించడం ద్వారా మరియు విద్యాబోధన సామర్థ్యాన్ని గురువుకు అనుగ్రహించడం ద్వారా. ఇదే విషయం పాఠంలో మరొక పర్యాయం కూడా తిరిగి చెప్పబడింది.} ‘శాంతిః శాంతిః శాంతిః’ అని ముమ్మారు పలకడం జ్ఞాన సముపార్జనలో కలిగే ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవికమైన అలజడులుడి ఉపశమించేందుకే. { ఆ విధంగా వాయువుగా భావించబడిన బ్రహ్మాన్ని ప్రార్థించి, బ్రహ్మముగా ఉద్దేశించబడిన ప్రణవం ద్వారా అనుభూతంకాని అంతర్యామి అయిన ఈశ్వరుడిని ధ్యానించి, ఆటంకాలు తొలగించమని ప్రార్థిస్తాడు. ఆటంకాలు మూడు రకాలు. (1) ఆధ్యాత్మిక ఆటంకాలు. అంటే శరీరానికి సంబంధిన రుగ్మతలు, వ్యాధులు మొదలైనవి. (2) ఆధిదైవిక ఆటంకాలు. దేవతలు కలిగించే ఆటంకాలు. (3) ఆధిభౌతిక ఆటంకాలు. యక్షులు, రాక్షసుల వంటివారివల్ల కలిగే ఆటంకాలు. ఈ మూడురకాల ఆటంకాల నిర్మూలనకోసం ‘శాంతి’ అని మూడుసార్లు ఉచ్చరించడం. పతంజలి మహర్షి ఈశ్వర ప్రణిధానం ద్వారా ఆటంకాలు తొలగించుకోవడాన్ని ఈ క్రింది నాలుగు సూత్రాలలో ఇలా చెప్పారు. ‘క్లేశకర్మవిపాకాశయైరపరామృష్టః పురుషవిశేష ఈశ్వరః’; ‘తత్ర నిరతిశయ సర్వజ్ఞత్వబీజమ్’; ‘స పూర్వేషామపి గురుః కాలేనానవచ్ఛేదాత్’; ‘తస్య వాచకః ప్రణవః’; ‘తజ్జపస్తదర్థభావనమ్’; ‘తతః ప్రత్యకచేతనాధిగమోఽప్యన్తరాయాభావశ్చ’ (ప.యో.సూ. 1-24, 25, 26, 27, 28, 29)}.

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 2వ అనువాకము

ఉపనిషత్తు అర్థజ్ఞానానికి ప్రాధాన్యత ఇస్తుంది కదా అని ఉపనిషత్తు పాఠాన్ని పఠించడంలో అశ్రద్ధ చూపరాదనే ఉద్దేశ్యంతో ఉచ్చారణ విధానాన్ని ప్రకటించే శిక్షావల్లిని ప్రారంభిస్తున్నారు.

ఓం । శీక్షాం వ్యాఖ్యాస్యామః । వర్ణః స్వరః । మాత్రా బలమ్ । సామ సంతానః । ఇత్యుక్తః

శీక్షాధ్యాయః ॥ ॥ 1-2-1 ॥

॥ ఇతి ద్వితీయోఽనువాకః ॥

మంత్రార్థం – ఓం. శిక్ష అంటే ఉచ్చారణ గురించి వివరిస్తున్నాం. వర్ణము, స్వరము, మాత్రలు, బలం, ఉచ్చారణ స్థాయి, సమ్మేళనం. ఇలా చెప్పబడినది శిక్షగురించిన అధ్యాయం.

శంకరుల భాష్యం

శిక్షా శిక్ష్యతే అనయేతి వర్ణాద్యుచ్చారణలక్షణం , శిక్ష్యంతే అస్మిన్ ఇతి వా శిక్షా వర్ణాదయః । శిక్షైవ శీక్షా । దైర్ఘ్యం ఛాందసం । తాం శీక్షాం వ్యాఖ్యాస్యామః విస్పష్టం ఆ సమంతాత్ప్రకథయిష్యామః । చక్షిఙః ఖ్యాఞాదిష్టస్య వ్యాఙ్పూర్వస్య వ్యక్తవాక్కర్మణ ఏతద్రూపం । తత్ర వర్ణః అకారాదిః । స్వర ఉదాత్తాదిః । మాత్రా హ్రస్వాద్యాః । బలం ప్రయత్నవిశేషః । సామ వర్ణానాం

మధ్యమవృత్త్యోచ్చారణం సమతా । సంతానః సంతతిః, సంహితేత్యర్థః । ఏవం శిక్షితవ్యోఽర్థః శిక్షా యస్మిన్నధ్యాయే, సోఽయం శీక్షాధ్యాయః ఇతి ఏవం ఉక్తః ఉదితః । ఉక్త ఇత్యుపసంహారార్థః ॥

॥ ఇతి ద్వితీయానువాకభాష్యం ॥

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'శిక్ష' అంటే వర్ణములను వాటి ఉచ్చారణ విధానాన్ని తెలియచేసే శాస్త్రం. లేదా, దేనిద్వారానైతే ఏదైనా ఒకవిషయం తెలియబడుతోందో అన్న వ్యుత్పత్తి అర్థాన్ని బట్టి, వర్ణం మొదలైనవాటిని తెలియచెప్పేది 'శిక్ష'. (ఉచ్చారణా విధానం ఇక్కడ చెప్పడం లేదు. కేవలం వాటి ప్రస్తావనమాత్రమే ఇక్కడ చేయబడింది. కాబట్టి, రెండవ నిర్వచనమే సరిపోతుంది. ఆనందగిరి టీకలో కూడా ఇలానే అర్థం చెప్పారు). ఇక్కడ 'శిక్ష'ను 'శీక్షా' అని దీర్ఘంగా పలకడం వైదిక ఛందస్సు. ఆ శీక్షను 'వ్యాఖ్యాస్యామః' అంటే 'వి' స్పష్టంగా, 'ఆ' సంపూర్ణంగా, 'ఖ్యాస్యామః' చెప్తున్నారు. 'చక్షిఙ్' అనే ధాతువు 'ఖ్యా'గా రూపొంది, 'వి' మరియు 'ఆ' ముందు చేరగా ఏర్పడిన రూపం (వ్యాఖ్యా) వాక్కు అనే కర్మ యొక్క ఉత్పత్తి వ్యవహారాన్ని వ్యక్తపరుస్తోంది. ఇక వర్ణం అంటే 'అ' తో మొదలయ్యే వర్ణమాలలోని అక్షరాలు. 'స్వరం' అంటే ఉదాత్తం మొదలైనవి (ఉదాత్తం, స్వరితం, అనుదాత్తం). 'మాత్రాః' అంటే వర్ణం యొక్క నిడివి. హ్రస్వం, దీర్ఘం లాంటివి, 'బలం' అంటే (ఉచ్చారణలో) నొక్కిపలకడం. 'సామః' అంచే సమానమైన ఉచ్చారణ స్థాయి (మంద్ర స్థాయి. ఉచ్చస్థాయి). 'సంతానః' అంటే సంహిత అంటే కలిపి ఉచ్చరించడం. ఇదియే బోధించవలసినది. ఏ అధ్యాయంలో 'శీక్ష' చెప్పబడుతుందో అది 'శీక్షాధ్యాయం'. 'ఇత్యుక్తః' అంటే అలా చెప్పబడింది అని అన్నప్పుడు (ఈ విషయం ఇంతటితో ముగిసింది కాబట్టి) తరువాతి విషయం చెప్పడానికి ఉపక్రమిస్తున్నారని అభిప్రాయం.

{మొదటి అనువాకంలో చెప్పబడిన మంత్రాన్ని ఉచ్చరించి, అడ్డంకులు తొలగించుకొన్నవాడు, ధ్యాన పద్ధతులు మరియు బ్రహ్మయొక్క యదార్థత్వాన్ని అధ్యయనం చేయాలి. ఉపనిషత్తులోని పాఠం, అర్థాన్ని తెలుసుకోవడానికి ఉపదేశించి కాబట్టి, పఠించడాన్ని నేర్చుకోవడంలో అశ్రద్ధ చూపించరాదు. అందుకనే, ఉపనిషత్తులో మొదటగా ఉచ్చారణల గురించి ప్రస్తావిస్తున్నారు. పాఠాన్ని పలకడంలో అశ్రద్ధ వహిస్తే కలిగే నష్టమేమిటి? అని కొందరు ప్రశ్నించవచ్చు. దానికి సమాధానంగా, జరుగరాని ప్రమాదం జరుగుతుందని హెచ్చరిస్తున్నారు. 'మంత్రో హీనః స్వరతో వర్ణతో వా మిథ్యా ప్రయుక్తో న తం అర్థమాహ స వాగ్వజ్రో యజమానం హినస్తి యథేన్ద్రశత్రుః స్వరోతోఽపరాధాత్' (పాణినీయ శిక్షా 52). 'ఇన్ద్ర-శత్రు' గురించిన కథ తైత్తిరీయ సంహిత 2-4-12 నందు ఇలా చెప్పబడింది. త్వష్ట ప్రజాపతి కుమారుడిని ఇంద్రుడు హతమార్చాడు. అందుచేత ఇంద్రుడు లేకుండా త్వష్ట సోమయాగాన్ని చేయసంకల్పించాడు. ఆ యాగానికి ఇంద్రుడు ఆహ్వానాన్ని ఆశించినా, తన కుమారుడిని హతం చేసిన ఇంద్రుడిని, త్వష్ట ఆహ్వానించలేదు. అపుడు ఇంద్రుడు యాగభంగం చేసి సోమరసాన్ని బలవంతంగా త్రాగివేశాడు. ఆ మీదట, త్వష్ట కోపించి, ఆ యాగాగ్నిలో మిగిలిన సోమరసాన్ని ఆహుతిగా సమర్పిస్తూ, 'హే అగ్నే ఇన్ద్రస్య శత్రుశ్శాతయితా వర్ధస్వ' అని అన్నాడు. అపుడు వృత్రుడనే వాడు పైకి లేచి తన కాయాన్ని వేగంగా ముల్లోకాలను అంటే భూమి, అంతరిక్షాన్ని, స్వర్గాన్ని ఆక్రమించేలా వృద్ధి చేశాడు. త్వష్ట పెరిగిపోతున్న అతని శక్తిని చూసి భయపడి, ఇంద్రుడికి ఒక ఆయుధాన్నిచ్చి వృత్రుడిని చంపమన్నాడు. ఈ ఆయుధంతోనూ మరియు విష్ణువు యొక్క సమస్త శక్తి తన వెన్నంటి ఉండగా, ఇంద్రుడు

వృత్రుని పూర్తి బలాన్ని తనలోనికి మరియు విష్ణువులోనికి లీనంచేసుకోగలిగాడు. అలా వృత్రుని శరీరం ఇంద్రుని శరీరంలో లీనమైపోయింది. త్వష్ట ప్రార్థన ఉద్దేశ్యం ఇంద్రుడిని హతమార్చేవాని గురించి. కాని, స్వరాన్ని పలకడంలో 'ఇంద్రుని శత్రువు వృద్ధి చెందాలి' అనే అర్థమిచ్చేలా కాకుండా, శత్రువైన 'ఇంద్రుడు వృద్ధి చెందాలి' అని అర్థమిచ్చేలా తప్పుగా ఉచ్చరించడం చేత వ్యతిరేకమైన ఫలం కలిగింది. కాబట్టి, ఉచ్చారణలో దోషాలు లేకుండా శ్రద్ధ వహించాలని అభిప్రాయం.}

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 3వ అనువాకము

రెండవ అనువాకంలో పాఠాన్ని ఒక ప్రత్యేక విధానంలో ఉచ్చరించడం వల్ల కలిగే దృష్ట, అదృష్ట ఫలాల గురించి చెప్పారు. ఈ మూడవ అనువాకంలో ఇహంలోగాని, పరంలోగాని ఫలితాలను పొందటానికి వీలైన ధ్యానం గురించి చెప్పబోతున్నారు.

ముందటి అనువాకంలో ఆటంకాలను అధిగమించడానికి శాంతి మంత్రాన్ని చెప్పగా, ఈ అనువాకంలో సాధకుడు ధ్యాన పటిష్ఠతకు మరియు దాని ఫలాల కొరకు ఈ మంత్రంలో ఇలా ప్రార్థిస్తున్నాడు.

సహ నౌ యశః । సహ నౌ బ్రహ్మవర్చసమ్ ।।

అథాతః సగ్ంహితాయా ఉపనిషదం వ్యాఖ్యాస్యామః । పఞ్చస్వధికరణేషు ।

అధిలోకమధిజ్యౌతిషమధివిద్యమధిప్రజమధ్యాత్మమ్ ।

తా మహాసగ్ంహితా ఇత్యాచక్షతే । అథాధిలోకమ్ । పృథివీ పూర్వరూపమ్ । ద్యౌరుత్తరరూపమ్ ।

ఆకాశః సన్ధిః ।। ।। 1-3-1 ।।

మంత్రార్థం – మా ఇరువురకూ కీర్తి (కలుగుగాక). మా ఇరువురకూ బ్రహ్మవర్చస్సు (కలుగుగాక). ఇప్పుడిక అయిదు అధికరణాలలో సంయోజకాల గురించిన ఉపనిషత్తును వ్యాఖ్యానిస్తున్నాం. అవి లోకములు, జ్యోతిస్సులు, విద్యలు, సంతతి, ఆత్మ. వాటిని మహా సంహితలు అంటారు. ఇప్పుడు లోకముల గురించిన ధ్యానం. పృథివి మొదటి వర్ణం. స్వర్గం రెండవ వర్ణం. ఆకాశం వాటి కలయిక స్థానం.

శంకరుల భాష్యం

అధునా సంహితోపనిషదుచ్యతే । తత్ర సంహితాద్యుపనిషత్పరిజ్ఞాననిమిత్తం యత్ యశః ప్రాప్యతే, తత్ నౌ ఆవయోః శిష్యాచార్యయోః సహైవ అస్తు । తన్నిమిత్తం చ యత్ బ్రహ్మవర్చసం తేజః, తచ్చ సహైవాస్తు ఇతి శిష్యవచనమాశీః । శిష్యస్య హి అకృతార్థత్వాత్ప్రార్థనోపపద్యతే ; నాచార్యస్య, కృతార్థత్వాత్ । కృతార్థో హ్యాచార్యో నామ భవతి । అథ అనంతరం అధ్యయనలక్షణవిధానస్య పూర్వవృత్తస్య, అతః యతోఽత్యర్థం గ్రంథభావితా బుద్ధిర్న శక్యతే

సహసార్థజ్ఞానవిషయేఽవతారయితుమిత్యతః, సంహితాయాః ఉపనిషదం సంహితావిషయం దర్శనమిత్యేతత్ గ్రంథసంనికృష్టామేవ వ్యాఖ్యాస్యామః, పంచసు అధికరణేషు ఆశ్రయేషు, జ్ఞానవిషయేష్విత్యర్థః । కాని తానీత్యాహ - - అధిలోకం లోకేష్వధి యద్దర్శనం, తదధిలోకం , తథా అధిజ్యౌతిషం అధివిద్యం అధిప్రజం అధ్యాత్మమితి । తాః ఏతాః పంచవిషయా ఉపనిషదః లోకాదిమహావస్తువిషయత్వాత్సంహితావిషయత్వాచ్చ మహత్యశ్చ తాః సంహితాశ్చ మహాసంహితాః ఇతి ఆచక్షతే కథయంతి వేదవిదః । అథ తాసాం యథోపన్యస్తానాం మధ్యే అధిలోకం దర్శనముచ్యతే । దర్శనక్రమవివక్షార్థః అథశబ్దః సర్వత్ర । పృథివీ పూర్వరూపం , పూర్వో వర్ణః పూర్వరూపం , సంహితాయాః పూర్వే వర్ణే పృథివీదృష్టిః కర్తవ్యేత్యుక్తం భవతి । తథా ద్యౌః ఉత్తరరూపం । ఆకాశః అంతరిక్షలోకః సంధిః మధ్యం పూర్వోత్తరరూపయోః సంధీయతే అస్మిన్పూర్వోత్తరరూపే ఇతి ॥

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఇప్పుడిక సంహిత గురించిన ఉపనిషత్తు చెప్పబడుతోంది. అటువంటి సంహిత గురించి ఉపనిషత్తునుండి చక్కగా గ్రహించిన జ్ఞానం కారణంగా లభించే (యశః) కీర్తి (నౌ సహ) మా ఇద్దరికీ అంటే శిష్యునికి ఆచార్యునికీ చెందుగాక. అలాగే బ్రహ్మవర్చస్సు కూడా మా గురుశిష్యులిద్దరకూ చెందుగాక అని శిష్యుని ఆకాంక్షా వచనం. శిష్యుడింకనూ కృతార్థుడు కానందుచేత అలా ప్రార్థించడం సరియైనదే. ఆచార్యుడు కృతార్థుడైనవాడు కనుక అలా ప్రార్థించడు. కృతార్థుడైన వానికే ఆచార్యుడని పేరు.

గతించిన అనువాకంలో ఉపనిషత్తును ఎలా అధ్యయనం చేయాలో చెప్పిన పిమ్మట, పాఠాన్ని అధ్యయనం చేయడానికి అలవాటు పడిన బుద్ధి, వెంటనే నేరుగా దానిలో చెప్పే అంతర్గతమైన సత్యాలని గ్రహించలేదు కాబట్టి, ఇప్పుడు పాఠాన్ని అధ్యయనం చేయడానికి దగ్గరగా ఉండే సంహితను అంటే వర్ణాల కలయికను గురించిన ధ్యాన విషయాలను అయిదు అంశాలుగా అంటే జ్ఞానానికి సంబంధించిన విషయాల క్రింద శ్రుతి వ్యాఖ్యానిస్తోంది. ఆ అయిదు విషయాలేమిటో చెప్తున్నారు. లోకముల గురించిన ధ్యానం, అలాగే జ్యోతిస్సులకు సంబంధించిన ధ్యానం, విద్యకు సంబంధించిన ధ్యానం, సంతానానికి సంబంధించిన ధ్యానం, శరీరానికి సంబంధించిన ధ్యానం. ఆ అయిదు విషయాల గురించిన ధ్యానములు లోకముల వంటి మహా విషయాలు కావడం వల్ల వాటిని అనుసంధానించడం వల్ల అవి గొప్పవి, సంధానించబడినవి కాబట్టి, వాటిని మహాసంహితలు అని వేదవేద్యులైన వారు అంటున్నారు. ఇక, వరుసగా చెప్పబడిన వాటిలో అధిలోకం అంటే లోకాలను గురించిన దర్శన విధానాన్ని చెప్తున్నారు. ప్రతిదానికి ముందు చేర్చిన 'అధి' పదం దర్శన క్రమాన్ని నిర్దేశిస్తుంది. 'పృథివి' అంటే భూమి, 'పూర్వరూపమ్' అంటే తొలిరూపం, మొదటి వర్ణం. సంహితలో మొదటి వర్ణం మీద పృథివీదృష్టి కలిగియుండుట సరియైనదని అభిప్రాయం. అలాగే, 'ద్యౌ' అంటే స్వర్గం, 'ఉత్తరరూపమ్' చివరి వర్ణం. 'ఆకాశః' అంటే ఆకాశం, 'సంధిః' అంటే మధ్యన ఉన్నది అంటే తొలి మరియు తుది వర్ణాలకు మధ్యన ఉన్నది. ఎందుకంటే మొదటి రూపాన్ని, చివరిరూపాన్ని కలుపుతుంది కాబట్టి.

వాయుః సన్ధానమ్ । ఇత్యధిలోకమ్ । అథాధిజ్యౌతిషమ్ । అగ్నిః పూర్వరూపమ్ । ఆదిత్య ఉత్తరరూపమ్ । ఆపః సన్ధిః । వైద్యుతః సన్ధానమ్ । ఇత్యధిజ్యౌతిషమ్ । అథాధివిద్యమ్ । ఆచార్యః పూర్వరూపమ్ ॥ ॥ 1-3-2 ॥

అన్తేవాస్యుత్తరరూపమ్ । విద్యా సన్ధిః । ప్రవచనగ్ంసన్ధానమ్ । ఇత్యధివిద్యమ్ । అథాధిప్రజమ్ । మాతా పూర్వరూపమ్ । పితోత్తరరూపమ్ । ప్రజా సన్ధిః । ప్రజననగ్ం సన్ధానమ్ । ఇత్యధిప్రజమ్ ॥ ॥ 1-3-3 ॥

అథాధ్యాత్మమ్ । అధరా హనుః పూర్వరూపమ్ । ఉత్తరా హనురుత్తర రూపమ్ । వాక్సన్ధిః । జిహ్వా సన్ధానమ్ । ఇత్యధ్యాత్మమ్ । ఇతీమా మహాసగ్ంహితాః । య ఏవమేతా మహాసగ్ంహితా వ్యాఖ్యాతా వేద । సంధీయతే ప్రజయా పశుభిః । బ్రహ్మవర్చసేనాన్నాద్యేన సువర్గేణ లోకేన ॥ ॥ 1-3-4 ॥

॥ ఇతి తృతీయోఽనువాకః ॥

మంత్రార్థం – వాయువు మాధ్యమం. ఇది లోకాలకు సంబంధించిన ధ్యానం. తరువాతది జ్యోతిస్సుల గురించిన ధ్యానం. అగ్ని మొదటి వర్ణం. ఆదిత్యుడు అంతిమ వర్ణం. నీరు వాటిని జతకూరుస్తుంది. విద్యుత్తు మాధ్యమం. ఇది జ్యోతిస్సుల గురించిన ధ్యానం. ఇక విద్య గురించిన ధ్యానం. గురువు మొదటి వర్ణం. శిష్యుడు అంతిమ వర్ణం. విద్య వారిని జతకూరుస్తుంది. ప్రవచనం మాధ్యమం. ఇది విద్యకు సంబంధించిన ధ్యానం. తరువాతది సంతానానికి సంబంధించిన ధ్యానం. తల్లి మొదటి వర్ణం. తండ్రి అంతిమ వర్ణం. సంతతి వారిని జత కూరుస్తుంది. వంశం మాధ్యమం. ఇది సంతానం గురించిన ధ్యానం. ఇక వ్యక్తికి సంబంధించిన ధ్యానం. క్రింది దవడ మొదటి వర్ణం. పై దవడ అంతిమ వర్ణం. వాక్కు వాటిని జతకూరుస్తుంది. నాలుక మాధ్యమం. ఇది వ్యక్తిని గురించిన ధ్యానం. ఇవి మహా సంహితలు. ఈ మహా సంహితలను, చెప్పిన విధంగా ధ్యానించిన వారు సంతానంతో, పశువులతో, బ్రహ్మవర్చస్సుతో, ఆహారంతో, స్వర్గంతో కూడిన వారౌతారు.

శంకరుల భాష్యం

వాయుః సంధానం । సంధీయతే అనేనేతి సంధానం । ఇతి అధిలోకం దర్శనముక్తం । అథాధిజ్యౌతిషం ఇత్యాది సమానం । ఇతీమా ఇతి ఉక్తా ఉపప్రదర్శ్యంతే । యః కశ్చిత్ ఏవం ఏతాః మహాసంహితాః వ్యాఖ్యాతాః వేద ఉపాస్తే, వేదేత్యుపాసనం స్యాత్ , విజ్ఞానాధికారాత్ , 'ఇతి ప్రాచీనయోగ్యోపాస్స్వ' ఇతి చ వచనాత్ । ఉపాసనం చ యథాశాస్త్రం

తుల్యప్రత్యయసంతతిరసంకీర్ణా చ అతత్ప్రత్యయైః శాస్త్రోక్తాలంబనవిషయా చ । ప్రసిద్ధశ్చోపాసనశబ్దార్థో లోకే -- 'గురుముపాస్తే' 'రాజానముపాస్తే' ఇతి । యో హి గుర్వాదీన్సంతతముపచరతి, స ఉపాస్త ఇత్యుచ్యతే । స చ ఫలమాప్నోత్యుపాసనస్య । అతః అత్రాపి య ఏవం వేద, సంధీయతే ప్రజాదిభిః స్వర్గాంతైః । ప్రజాదిఫలం ప్రాప్నోతీత్యర్థః ॥

ఇతి తృతీయానువాకభాష్యం ॥

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

వాయువు సంధానం అంటే మాధ్యమం అంటే దేనిచే అనుసంధానింపబడుతుందో అది (సంధానించడం అనే కర్మకు కర్త). ఇంతవరకు అధిలోకం అంటే లోకాలకు సంబంధించిన దర్శనం చెప్పబడింది. ఇలాగే అథ అధిజ్యౌతిషం మొదలైనవాటిని కూడా అర్థంచేసుకోవాలి. 'ఇతి', 'ఇమాః' అన్న పదాలు అంతకు చెప్పిన వాటిని (లోకాలు, జ్యోతిస్సులు, మొదలైన వాటిని) సూచిస్తున్నాయి. 'యః' ఎవడైతే, 'వ్యాఖ్యాతాః' వివరించిన, 'ఏవం' విధంగా, 'ఏతాః' వీటిని అంటే మహా సంహితలను, 'వేద' ఉపాసిస్తాడో. 'వేద' పదానికి ఉపాసన లేదా ధ్యానం లేదా ఆరాధన అని ఇక్కడ అర్థం. ఎందుకంటే, ఇక్కడ (చర్చించే) విషయం జ్ఞానం కాబట్టి. అంతేకాక, ఉపనిషత్తు 'ఇతి ప్రాచీనయోగ్యోపాస్స్వ' (తై.ఉ. 1-6-2) అని చెప్పబోతోంది కాబట్టి కూడా. (ఒకవేళ ఫలితాలను ఆశించిన వాడు ఉపాసిస్తే అతడాఫలాలను మాత్రమే పొందుతాడు. అదే కోరికలులేనివాడు బ్రహ్మజ్ఞానాన్ని పొందుతాడు. ఈ రెండవదే ఉపనిషత్తు ఉద్దేశ్యం. – స్వామి గంభీరానంద). శాస్త్రం ప్రకారం ఉపాసన అంటే, వ్యతిరేక భావాలతో మిళితం కాకుండా ఉన్న, సమానమైన భావాల ప్రవాహంగా ఒకే విషయాన్ని లక్ష్యం చేసుకొని శాస్త్రం చెప్పినవిధంగా అంటిపెట్టుకొని ఉండడం. ఉపాసన శబ్దానికి అర్థంగా లోకంలో ప్రసిద్ధమైన గురువును ఆరాధించడం, రాజును సేవించడం చెప్పుకోవచ్చు. గురువును, రాజును నిరంతరాయంగా అన్నివేళలా సేవించడాన్ని వారి ఉపాసన అని అంటారు. ఆ ఉపాసనా ఫలితం ఉపాసకునకు లభిస్తుంది. అలాగే, ఇక్కడ కూడా, ఆవిధంగా ఉపాసించిన వాడు, సంతతితో ప్రారంభించి స్వర్గం వరకూ ఉన్న ఫలాలతో కూడి ఉంటాడు. అంటే, సంతానాది ఫలాలను పొందుతాడని అర్థం.

('విద్' ధాతువుకు జ్ఞానేంద్రియాల ద్వారా కలిగే జ్ఞానం అని ప్రధానమైన అర్థం. ఇక్కడ గౌణార్థంగా, ఉపాసన లేదా ధ్యానం లేదా ఆరాధన అన్న అర్థాన్ని గ్రహించాలి. ఎందుకంటే, ఇంద్రియజ్ఞానం మరియు ఉపాసనా రెండూ మనోవృత్తులే కాబట్టి.)

<u>తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 4వ అనువాకము</u>

యశ్ఛన్దసామృషభో విశ్వరూపః । ఛన్దోభ్యోఽధ్యమృతాత్ సంబభూవ ।

స మేన్ద్రో మేధయా స్పృణోతు । అమృతస్య దేవ ధారణో భూయాసమ్ ।

శరీరం మే విచర్షణమ్ । జిహ్వా మే మధుమత్తమా ।

కర్ణాభ్యాం భూరి విశ్రువమ్ । బ్రహ్మణః కోశోఽసి మేధయా పిహితః ।

శ్రుతం మే గోపాయ । ఆవహన్తీ వితన్వానా ।। ।। 1-4-1 ।।

కుర్వాణాऽచీరమాత్మనః । వాసాగ్ంసి మమ గావశ్చ । అన్నపానే చ సర్వదా । తతో మే శ్రియమావహ । లోమశాం పశుభిః సహ స్వాహా ।

ఆమాయన్తు బ్రహ్మచారిణః స్వాహా । విమాऽऽయన్తు బ్రహ్మచారిణః స్వాహా । దమాయన్తు బ్రహ్మచారిణః స్వాహా । శమాయన్తు బ్రహ్మచారిణః స్వాహా ।। ।। 1-4-2 ।।

మంత్రార్థం – ఏది వేదములన్నింటిలో ఉన్నతమై, విశ్వమే రూపంగా యున్నదో, ఏది అమృతమైన వేదముల సారంగా ఉద్భవించినదో, ఆ ఇంద్రుడు (ఓంకారమే ఇంద్రుడుగా) నాకు మేధస్సు చేకూర్చుగాక. ఓ దేవా, నేను శాశ్వతత్వాన్ని ధరించేలా అనుగ్రహించు. యోగ్యమైన శరీరాన్ని, నా వాక్కులో తీయదనాన్ని, చెవులద్వారా గొప్పవాటిని వినేలా అనుగ్రహించు. బ్రహ్మమునకు నీవే కోశము. విజ్ఞానం చేత కప్పబడిన వాడవు. నేను విన్నదానిని రక్షించు. సంపదను విస్తారంగా అనుగ్రహించు. కర్మఫలాలుగా నాకు శ్రేయస్సును కలిగించే వస్త్రాలను, గోవులను, ఆహారాన్ని, సంపదలన్నింటినీ శీఘ్రంగా అనుగ్రహించు. ఉన్ని కలిగిన ఇతర పశువులను కూడా అనుగ్రహించు. (నీ అనుగ్రహం చేత) బ్రహ్మచారులు కూడా నావద్దకు, విస్తారంగా, సరియైన రీతిగా, బాహ్యేంద్రియ అంతరేంద్రియ నిగ్రహం కలిగిన వారు, వచ్చెదరు గాక.

శంకరుల భాష్యం

యశ్ఛందసామితి మేధాకామస్య శ్రీకామస్య చ తత్ప్రాప్తిసాధనం జపహోమావుచ్యేతే, 'స మేంద్రో మేధయా స్పృణోతు' 'తతో మే శ్రియమావహ' ఇతి చ లింగదర్శనాత్ । యః ఛందసాం వేదానాం ఋషభ ఇవ ఋషభః, ప్రాధాన్యాత్ । విశ్వరూపః సర్వరూపః, సర్వవాగ్వ్యాప్తేః 'తద్యథా శంకునా సర్వాణి పర్ణాని సంతృణ్ణాన్యేవమోంకారేణ సర్వా వాక్సంతృణ్ణోంకార ఏవేదం సర్వం' (ఛా। ఉ। ౨ । ౨౩ । ౩త్యాదిశ్రుత్యంతరాత్ । అత ఏవ ఋషభత్వమోంకారస్య । ఓంకారో హ్యత్రోపాస్య ఇతి ఋషభాదిశబ్దైః స్తుతిర్న్యాయ్యైవ ఓంకారస్య । ఛందోభ్యః వేదేభ్యః, వేదా హ్యమృతం , తస్మాత్ అమృతాత్ అధి సంబభూవ లోకదేవవేదవ్యాహృతిభ్యః సారిష్ఠం జిఘృక్షోః ప్రజాపతేస్తపస్యతః ఓంకారః సారిష్ఠత్వేన ప్రత్యభాదిత్యర్థః । న హి నిత్యస్య ఓంకారస్య అంజసైవోత్పత్తిరవకల్పతే । సః ఏవంభూత ఓంకారః ఇంద్రః సర్వకామేశః పరమేశ్వరః మా మాం మేధయా ప్రజ్ఞయా స్పృణోతు ప్రీణయతు, బలయతు వా, ప్రజ్ఞాబలం హి ప్రార్థ్యతే । అమృతస్య అమృతత్వహేతుభూతస్య బ్రహ్మజ్ఞానస్య, తదధికారాత్ ; హే దేవ ధారణః ధారయితా భూయాసం భవేయం । కిం చ, శరీరం మే మమ విచర్షణం విచక్షణం యోగ్యమిత్యేతత్ , భూయాదితి ప్రథమపురుషవిపరిణామః । జిహ్వా మే మమ మధుమత్తమా మధుమతీ, అతిశయేన మధురభాషిణీత్యర్థః । కర్ణాభ్యాం శ్రోత్రాభ్యాం భూరి బహు విశ్రువం వ్యశ్రవం , శ్రోతా భూయాసమిత్యర్థః । ఆత్మజ్ఞానయోగ్యః కార్యకరణసంఘాతోऽస్త్వితి వాక్యార్థః । మేధా చ తదర్థమేవ హి ప్రార్థ్యతేబ్రహ్మణః పరమాత్మనః కోశః అసి - అసేరివ; ఉపలబ్ధ్యధిష్ఠానత్వాత్ ; త్వం హి బ్రహ్మణః ప్రతీకం , త్వయి బ్రహ్మోపలభ్యతే । మేధయా లౌకికప్రజ్ఞయా పిహితః ఆచ్ఛాదితః స త్వం సామాన్యప్రజ్ఞైరవిదితతత్త్వ ఇత్యర్థః । శ్రుతం శ్రవణపూర్వకమాత్మజ్ఞానాదికం విజ్ఞానం మే గోపాయ రక్ష ; తత్ప్రాప్త్యవిస్మరణాదికం కుర్విత్యర్థః । జపార్థా ఏతే మంత్రా మేధాకామస్య । శ్రీకామస్య హోమార్థాస్స్వధునోచ్యంతే మంత్రాః - ఆవహంతీ ఆనయంతీ; వితన్వానా విస్తారయంతీ ; తనోతేస్తత్కర్మకత్వాత్ ; కుర్వాణా నిర్వర్తయంతీ అచీరం అచిరం

క్షిప్రమేవ ; ఛాందసో దీర్ఘః ; చిరం వా ; కుర్వాణా, ఆత్మనః మమ ; కిమిత్యాహ వాసాంసి వస్త్రాణి, మమ, గావశ్చ గాశ్చేతి యావత్ ; అన్నపానే చ సర్వదా ; ఏవమాదీని కుర్వాణా శ్రీర్యా, తాం తతః మేధానిర్వర్తనాత్పరం ఆవహ ఆనయ ; అమేధసో హి శ్రీరనర్థాయైవేతి । కింవిశిష్టాం ? లోమశాం అజావ్యాదియుక్తాం అన్యైశ్చ పశుభిః సహ యుక్తాం ఆవహేతి । అధికారాదోంకార ఏవాభిసంబధ్యతే । స్వాహ్, స్వాహాకారో హోమార్థమంత్రాంతజ్ఞాపనార్థః । ఆమాయంత్వితి । ఆయంతు, మామితి వ్యవహితేన సంబంధః, బ్రహ్మచారిణః । విమాయంతు ప్రమాయంతు దమాయంతు శమాయంతు ఇత్యాది

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'యః ఛన్దసామ్..' అంటూ మొదలయ్యే పాఠంలో మేధస్సు మరియు శ్రేయోసంపదలను కోరుకొనే వానికి సాధనాలుగా ఒక జపాన్ని మరియు ఒక హోమాన్ని నిర్దేశిస్తున్నారు. ఈ విషయం, 'ఆ ఇంద్రుడు నాకు మేధస్సును చేకూర్చుగాక', 'తరువాత నాకు శ్రేయోసంపదలు తెచ్చుగాక' అన్న ప్రార్థనలలో సూచించబడింది. 'యః' ఏది, 'ఛన్దసామ్' శ్రుతులలో, 'ఋషభః' ఎద్దు వంటిదో, అంటే ప్రముఖమైనట్టిదో, 'విశ్వరూపః' సర్వాన్ని వ్యాపించినట్టిదో, సర్వ వాక్కులలోనూ వ్యాపించియున్నదో. ఎలా వ్యాపించియున్నది అనే దానికి ఛాందోగ్యోపనిషత్తులో 'తద్యథా శఙ్కునా సర్వాణి పర్ణాని సంతృణ్ణాన్యేవమోఙ్కారేణ సర్వా వాక్సంతృణ్ణోఙ్కార ఏవేదగ్ం సర్వమ్' (ఛాం.ఉ. 2-23-3) అని (ఆకులన్నింటా ఈనెలు ఏవిధంగా వ్యాపించియున్నాయో అదేవిధంగా అన్ని వాక్కులు ఓంకారం చేత వ్యాపించబడి ఉన్నాయి) చెప్పింది. కాబట్టి, ఋషభత్వం ఓంకారానికి విశేషణం. ఇక్కడ నిశ్చయంగా ఓంకారమే ఉపాసించ వలసిన విషయం కావడం చేతనే శ్రుతి ఓంకారాన్ని ఋషభాది శబ్దాలచేత కీర్తించడం యుక్తమే. 'ఛన్దోభ్యః' వేదాలనుండి, 'అమృతాత్' శాశ్వతత్వం నుండి, వేదాలు శాశ్వతాలు కాబట్టి అటువంటి శాశ్వతత్వం నుండి, 'అధిసంబభూవ' గొప్పగా ఉద్భవించినది. (ఓంకారం ఉద్భవం ఎందుకంత గొప్పదో మహత్తరమైనదో చెప్తున్నారు). లోకాలు, దేవతలు మరియు వేదాల సారమైనదాన్ని పిదుకాలనే కోరిక గలిగిన ప్రజాపతి తపస్సును ఆచరించగా వాటి సారంగా ఓంకారం ప్రతిభాసించిందని అభిప్రాయం. (ఉద్భవించింది కాబట్టి దాని శాశ్వతత్వంపై అనుమానం కలుగుతుందేమోనని శంకరులు ఇలా అంటున్నారు). అది అతని (ఆ ప్రజాపతి) యొక్క దర్శనం. ఎందుకంటే, శాశ్వతమైన ఓంకారం ఉద్భవించింది అనడం అంజసం లాగా కల్పితమే కాని నిజం కాదు. 'సః' అతడు, అంటే అట్టిదైన ఆ ఓంకారము, 'ఇన్ద్రః' ఇంద్రుడు, సర్వకామనలకు అధిపతి, పరమేశ్వరుడైనట్టి వాడు, 'మా' నాకు 'మేధయా' ప్రజ్ఞను 'స్పృణోతు' అనుగ్రహించు గాక లేదా వృద్ధిచేయు గాక, ప్రజ్ఞాబలాన్ని కోరుతున్నాడు కనుక. 'దేవ' ఓ దేవా! 'అమృతస్య' శాశ్వతత్వమును 'ధారణః' ధరించువాడిని 'భూయాసమ్' అగుదును గాక. ఇది జ్ఞానానికి సంబంధించింది కాబట్టి, ఇక్కడ శాశ్వతత్వం అంటే దానికి కారణమైన బ్రహ్మజ్ఞానమని అర్థం. {మేధస్సు లేనివాడు బ్రహ్మజ్ఞానాన్ని పొందలేడు. కాబట్టి మేధస్సుకై చేసే ప్రార్థన బ్రహ్మజ్ఞానం గురించే అవుతుంది. పేదవాడు చిత్తశుద్ధికై యజ్ఞాలను ఆచరించలేనందున, ముందు అతడు సంపదనిచ్చే చిన్నపాటి కర్మలను నిర్వహించాలి. ఆవిధంగా చేసే కర్మలు కూడా పరోక్షంగా జ్ఞానానికి సహకరిస్తాయి. – స్వామి గంభీరానంద}. మరింకా, 'మే' నా యొక్క, 'శరీరమ్' దేహం, 'విచర్షణమ్' యోగ్యమైనది అగుగాక. 'భూయాసమ్' అన్న పదాన్ని (ప్రథమపురుషలో ఉన్నదానిని) 'భూయాత్' అని ఉత్తమపురుషలోకి మార్చుకోవాలి. 'మే' నా యొక్క, 'జిహ్వా' నాలుక 'మధుమత్తమా' అత్యంత మధురమైనది (అగుగాక) అంటే అత్యంత మధురమైన వాక్కు నాకు కలుగుగాక అని అభిప్రాయం. 'కర్ణాభ్యామ్' చెవుల ద్వారా,

'భూరి' విస్తృతంగా, 'విశ్రువమ్' (వ్యాశ్రువమ్ లాంటిదే) విందును గాక అంటే విస్తారంగా శ్రవణం చేయుదునుగాక అని అభిప్రాయం. కార్యకరణ సంఘాతమైన నా దేహం బ్రహ్మజ్ఞాన సముపార్జనకు యోగ్యతను పొందుగాక అని ఈ పాఠభాగానికి అర్థం. అదే ప్రయోజనం ఆశిస్తూ, మేధస్సు కోసం కూడా ప్రార్థిస్తున్నాడు. 'బ్రహ్మణః' పరమాత్మ యొక్క, 'కోశః అసి' కోశమైయున్నావు, కత్తికి ఒరలాగా. ఎందుకంటే బ్రహ్మాన్ని పొందటానికి నీవు అధిష్ఠానానివి కాబట్టి. [లౌకికమైన కోర్కెలను విడిచిపెట్టినవారు నిన్నే పరబ్రహ్మంగా భావిస్తున్నారు. బ్రహ్మం యొక్క ప్రతీకాగానైనా, తత్త్వంగానైనా బ్రహ్మానుభవాన్ని పొందడానికి సాధనం నీవు మాత్రమే. అందుచేతనే నిన్ను బ్రహ్మానికి కోశానివి అని అంటున్నాను. – సాయన భాష్యం]. బ్రహ్మానికి నీవు ప్రతీకవు. నీ ద్వారానే బ్రహ్మము పొందబడుతుంది. 'మేధయా' లౌకిక విజ్ఞానంచేత, 'పిహితః' కప్పబడి ఉన్నావు. అంటే సామాన్య ప్రజ్ఞ కలవారికి నీ నిజతత్త్వం తెలియజాలదని అర్థం. (వారి వారి లౌకిక బుద్ధిచేత కప్పబడిన వాడవైనందున, వారి ఆలోచనలు బాహ్య విషయాలలో నిమగ్నమై ఉండటం చేత, శాశ్వతత్త్వాన్ని అనుగ్రహించే పరమాత్మవైన నిన్ను ధ్యానించలేకున్నారు – సాయన భాష్యం). 'మే' నాచే, 'శ్రుతమ్' విన్న విషయాలు, ఆత్మజ్ఞానం గురించి శ్రవణం ద్వారా నేను నేర్చుకున్న విషయాలను, 'గోపాయ' రక్షించు. అంటే, శ్రవణం ద్వారా నేర్చుకొన్న విషయాలను నేను మరచిపోకుండా కాపాడు. (రాగ ద్వేషాదుల వంటి దోషాదుల చేత నా జ్ఞానం బాధింపబడకుండా చేయి. శాస్త్రాధ్యయనంలోనూ మరి ఇతర సాధనలకు సంబంధించిన విజ్ఞానాన్ని పొందడంలో నిమగ్నమైయున్నప్పుడు జ్ఞాన ప్రతిబంధకాలైన రాగాదులు నాకు కలుగకుండా చేయి. – సాయన భాష్యం). ఈ మంత్రాలు మేధస్సును కోరుకునే వాడు జపించడానికి ఉద్దేశించినవి.

(గాయత్రి మరియు ఇతర ఛందస్సులలో ఉచ్చరించబడే వేదాలలో ప్రణవం అత్యున్నతమైనదని కఠోపనిషత్తు 'సర్వే వేదా యత్పదమామనన్తి తపాగ్ంసి సర్వాణి చ యద్వదన్తి యదిచ్ఛన్తో బ్రహ్మచర్యం చరన్తి తత్తే పదగ్ం సంగ్రహేణ బ్రవీమ్యోమిత్యేతత్' (క.ఉ. 1-2-15). విశ్వమంతా దాని దేహమే, పదాల కూర్పయిన వాక్కుచే సర్వవిషయాలు తెలియబడుతున్నాయి మరియు సర్వ వాక్కులూ ప్రణవంలోని ప్రథమమైన అ కారం చేతనే తెలియబడుతున్నాయి. అన్ని విషయాలు వాక్కుచే తెలియబడుతున్నాయని ఐతరేయక అరణ్యకం 'తస్య వాక్తన్తిర్నామాని దామాని తదస్యేదం వాచా తన్త్యా నామభిర్దామభిః సర్వం సితం సర్వం హీదం నామానీ సర్వం వాచాఽభివదతి' (ఐ.ఆ. 2-1-6-1) అని ప్రకటిస్తోంది. పశువుల వ్యాపారి పశువులన్నింటినీ ఒక పొడవైన తాడు ముడులతో కట్టివేస్తాడో అదే విధంగా, వాక్కు అనేది పరమేశ్వరుని చేతిలోని పొడవాటి తాడు. దేవదత్త వంటి పేర్లు ఆ ముడులు. ఆవిధంగా, విశ్వంలోని సర్వ విషయాలు ముడివేయబడినాయి. కాబట్టి, సర్వమూ వాక్కుతో ముడిపడి ఉంది. అందుకే, ప్రతివాడూ తనపేరును పక్కవాడు పిలవగానే కట్టిలాగబడినట్లుగా ఆ పిలిచినవాని దగ్గరకు వెడతాడు. వాక్కుచేత ఎలాగైతే విశ్వంలోని సమస్తమూ తెలియబడుతోందో, సమస్త వాక్కులు కూడా ప్రణవం చేత అలాగే తెలియబడుతున్నాయని ఛాందోగ్యోపనిషత్తు 'తద్యథా శఙ్కునా సర్వాణి పర్ణాని సంతృణ్ణాన్యేవమోఙ్కారేణ సర్వా వాక్సంతృణ్ణోఙ్కార ఏవేదగ్ం సర్వమ్' (ఛాం.ఉ. 2-23-3) అని అంటోంది. వటపత్రం లేక అశ్వత్థ పత్రాలలో ఈనెలు వ్యాపించినట్లుగా, వాక్కంతటా ఓంకారం వ్యాపించి ఉంది అని ఐతరేయకంలో 'అకారో వై సర్వా వాక్సైషా స్పర్శోష్మభిర్వ్యజ్యమానా బహ్వీ నానారూపా భవతి' (ఐ.ఆ. 2-3-6-14) ప్రకటించారు. అటువంటి ఓ ప్రణవమా! పరమాత్మను ఉపాసించడానికి నీవే సరియైన స్థానానివి. ఓంకారం

యొక్క ఔన్నత్యాన్ని కఠోపనిషత్తు ఇలా చెప్పింది. 'ఏతదాలమ్బనగ్ం శ్రేష్ఠమేతదాలమ్బనం పరమ్' (క.ఉ. 1-2-17).)

ఇక చెప్పబోయే మంత్రాలు సంపదలు కోరుకునేవాడు అగ్నిలో హోమం చేసేందుకు ఉద్దేశించినవి. అవిద్వాంసునికి (తెలివిలేని వానికి) సంపద అరిష్టదాయకం కాబట్టి, 'తతః' ఆ తరువాత, అంటే మేధస్సును సంపన్నం చేసిన తర్వాత, 'శ్రియమ్' సంపదను (సంపదలను అనుగ్రహించే దేవతను), 'ఆవహ' తీసుకురమ్ము. (ఆ సంపదల దేవత ఏం చేస్తుందంటే) 'ఆవహంతీ' (సంపదలను) తెస్తుంది, 'వితన్వానా' (సంపదలను) వృద్ధి పరుస్తుందీ, 'తన్' ధాతువు 'ఆ విధమైన చర్య' అన్న అర్థాన్ని సూచిస్తోంది కాబట్టి 'వితన్వానా' అన్నప్పుడు వృద్ధి పరచేది అన్న అర్థం తీసుకోవడం జరిగింది. 'కుర్వాణా' నిర్వహిస్తుందీ, 'అచీరమ్' శీఘ్రంగా, 'అచిరమ్'ను 'అచీరమ్' అని దీర్ఘాన్ని చేర్చడం వైదిక ఛందస్సు నియమం. లేకుంటే, 'చిరమ్ కుర్వాణా' అంటే సర్వదా నిర్వహిస్తుందని అర్థం. 'ఆత్మనః' (మమ) నాకు ఏమి తీసుకురావాలి, వేటిని వృద్ధిచేయాలనేది చెప్తున్నారు. 'వాసాంసి' వస్త్రాలను, 'చ' మరియు 'గావః' (గాః) ఆవులను, 'చ అన్నపానే' మరియు అన్నపానాదులను. వీటన్నింటితో కూడినట్టి (శ్రేయో) సంపదను ప్రసాదించు. ఆ సంపత్తి విశేషాలేవంటే, 'సహ లోమశాం' ఉన్నిచర్మాలు కలిగిన మేకలు, గొఱ్ఱెలు వంటివాటితో కూడిన (సంపదను), 'పశుభిః' ఇతర పశువులతో (కూడినట్టి సంపదను). 'ఆవహ' (తీసుకు రా) అని అన్న సందర్భాన్ని బట్టి, ('ఆవహ' పదానికి) ఓంకారాన్ని చేర్చుకోవాలని నిర్ధారితమౌతోంది. 'స్వాహ' అని ఉచ్చరించడం, హవిస్సు సమర్పించడంతో, మంత్రం పూర్తయిందని అర్థం. 'ఆ'ను దూరంగా నున్న 'యన్తు'తో కలిపి 'ఆయన్తుమాం' (బ్రహ్మచారిణః) అంటే బ్రహ్మచారులు నన్ను ఆశ్రయించుగాక అని అర్థం. అలాగే, 'బ్రహ్మచారిణః' బ్రహ్మచారులు, 'వి మా ఆయన్తు' విరివిగా నన్నాశ్రయించుగాక, 'ప్ర మా ఆయన్తు' సరియైన విధంగా నన్నాశ్రయించెదరుగాక, 'దమాయన్తు' బాహ్యేంద్రియ నిగ్రహులైనవారు, 'శమాయన్తు' అంతరింద్రియ నిగ్రహులైనవారు. {'విమాయన్తు' మరియు 'ప్రమాయన్తు' అన్న పదాలకు 'వారు నాయందు గౌరవభావంతో ఉందురు గాక, వారు ప్రామాణిక విద్యను గ్రహించెదరు గాక' అని కూడా వివరించవచ్చు – స్వామి గంభీరానంద}.

యశో జనేఽసాని స్వాహా । శ్రేయాన్ వస్యసోఽసాని స్వాహా ।

తం త్వా భగ ప్రవిశాని స్వాహా । స మా భగ ప్రవిశ స్వాహా ।

తస్మిన్ సహస్రశాఖే నిభగాహం త్వయి మృజే స్వాహా ।

యథాఽఽపః ప్రవతా యన్తి యథా మాసా అహర్జరమ్ ।

ఏవం మాం బ్రహ్మచారిణః । ప్రతివేశోఽసి ప్ర మా భాహి ప్ర మా పద్యస్వ ।। ।। 1-4-3 ।।

।। ఇతి చతుర్థోఽనువాకః ।।

మంత్రార్థం – జనులలో కీర్తివంతుడనగుదును గాక స్వాహా. భాగ్యవంతులలో పూజనీయుడనగుదును గాక స్వాహా. ఓ ఆరాధనీయుడా, నీవుగా నిన్ను ప్రవేశింతును గాక స్వాహా. ఓ మహనీయుడా, నీవు నీవుగా నన్ను ప్రవేశింతువు గాక స్వాహా. ఓ బహువిధాలుగా వేరయిన భగవంతుడా, నా పాపాలను నీలో ప్రక్షాళించుకొందును గాక స్వాహా. నీరు పల్లానికి ప్రవహించేలాగా, మాసాలు సంవత్సరంలో ముడుచుకొన్నట్లుగా, నలుదెసల నుండి బ్రహ్మచారులు నన్ను చేరెదరు గాక స్వాహా. నీవు విరామ స్థానం, నీకై నీవు నాకు ఎరుకపడి నన్ను ఆక్రమించు ఆక్రమించు.

శంకరుల భాష్యం

యశోజనే యశస్విజనేషు అసాని భవాని । శ్రేయాన్ ప్రశస్యతరః, వస్యసః వసీయసః వసుతరాద్వసుమత్తరాద్వా ధనవజ్జాతీయపురుషాద్విశేషవానహమసానీత్యర్థః । కిం చ, తం బ్రహ్మణః కోశభూతం త్వా త్వాం హే భగ భగవన్ పూజార్హ, ప్రవిశాని । ప్రవిశ్య చానన్యస్త్వదాత్మైవ భవానీత్యర్థః । సః త్వమపి మా మాం భగ భగవన్ , ప్రవిశ ; ఆవయోరేకాత్మత్వమేవాస్తు । తస్మిన్ త్వయి సహస్రశాఖే బహుశాఖాభేదే హే భగవన్ , నిమృజే శోధయామి అహం పాపకృత్యాం । యథా లోకే ఆపః ప్రవతా ప్రవణవతా నిమ్నవతా దేశేన యంతి గచ్ఛంతి యథా చ మాసాః అహర్జరం , సంవత్సరోఽహర్జరః అహోభిః పరివర్తమానో లోకాంజరయతీతి ; అహాని వా అస్మిన్ జీర్యంతి అంతర్భవంతీత్యహర్జరః ; తం చ యథా మాసాః యంతి, ఏవం మాం బ్రహ్మచారిణః హే ధాతః సర్వస్య విధాతః, మాం ఆయంతు ఆగచ్ఛంతు సర్వతః సర్వదిగ్భ్యః । ప్రతివేశః శ్రమాపనయనస్థానం ఆసన్నం గృహమిత్యర్థః । ఏవం త్వం ప్రతివేశ ఇవ ప్రతివేశః త్వచ్ఛీలినాం సర్వపాపదుఃఖాపనయనస్థానమసి । అతః మా మాం ప్రతి ప్రభాహి ప్రకాశయాత్మానం , ప్ర మా పద్యస్వ ప్రపద్యస్వ చ మాం । రసవిద్ధమివ లోహం త్వన్మయం త్వదాత్మానం కుర్విత్యర్థః । శ్రీకామోఽస్మిన్విద్యాప్రకరణే అభిధీయమానో ధనార్థః ; ధనం చ కర్మార్థం ; కర్మ చ ఉపాత్తదురితక్షయార్థం ; తత్క్షయే హి విద్యా ప్రకాశతే । తథా చ స్మృతిః -'జ్ఞానముత్పద్యతే పుంసాం క్షయాత్పాపస్య కర్మణః । యథాదర్శతలే ప్రఖ్యే పశ్యత్యాత్మానమాత్మని' (మ। భా। శాం। ౨౦౪ । ౮(. । ౨౩౨ । ౧గరుడ।) (౬ఇతి.

॥ ఇతి చతుర్థానువాకభాష్యం ॥

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'జనే' జనులలో, పదుగురలో, 'యశః' (యశస్వీ) కీర్తివంతుడను, 'అసాని' అగుదును గాక. 'వస్యసః (వసీయసః)' అత్యంత సంపన్నులలో, 'శ్రేయాన్' శ్రేష్ఠుడను, 'అసాని' అగుదును గాక. మరింకా, 'తం' బ్రహ్మకు కోశమైనట్టి, 'త్వా' (త్వాం) నీలో, 'భగ' ఓ పూజనీయమైన భగవానుడా, 'ప్రవిశాని' ప్రవేశింతును గాక. అంటే, ప్రవేశించిన తర్వాత అన్యత్వం లేకపోవడం చేత నీ ఆత్మయే అవుతానని అభిప్రాయం. 'సః' అటువంటి, 'భగ' ఓ ఆరాధనీయుడా, నీవుకూడా 'మా' నాలో, 'ప్రవిశ' ప్రవేశించు. మన ఇద్దరిమధ్య ఏకత్వం మాత్రమే ఉంది. 'సహస్రశాఖే' బహు శాఖలుగా వేరైనటువంటి, 'తస్మిన్' నీయందు 'అహం' నేను, 'మృజే' నా పాపకృత్యాలను ప్రక్షాళనం చేసుకుంటా. 'యథా' ఏవిధంగా, 'ఆపః' నీరు, 'ప్రవతా' (ప్రవణతా) పల్లంవైపు, 'యాన్తి' ప్రవహిస్తుందో,

'యథా' ఏవిధంగా, 'మాసాః' మాసములు, 'అహర్జరమ్' - సంవత్సరాన్ని అహర్జరమ్ అంటారు ఎందుకంటే రోజులు గడుస్తుండగా లోకములు నశిస్తున్నాయి కాబట్టి లేదా రోజులను సంవత్సరం తనలో కలిపేసుకొంటోంది కాబట్టి – సంవత్సరంలో కలిసిపోతున్నాయో, అదేవిధంగా సర్వాన్ని అనుగ్రహించేవాడపైన ఓ ధాతా, బ్రహ్మచారిణః బ్రహ్మచారులు అన్నిదిక్కులనుండి 'మామ్ ఆయన్తు' నన్ను చేరెదరు గాక. 'ప్రతివేశః' అనగా సమీపంలోని శ్రమను నివారించే విశ్రాంతి స్థానం, అంటే గృహమని అర్థం. నిన్ను ఆరాధించేవారికి, వారి పాపాలవల్ల కలిగే దుఃఖాలను నివారించుకోవడానికి, నీవు విశ్రాంతి స్థానమై యున్నావు. కాబట్టి, మా నా ఎదుట, 'ప్రభాహి' నీకై నీవు ప్రకటనమై మరియు 'ప్రపద్యస్వ' నన్ను పొందు ఇంకా పొందు. పాదరసంలో కరిగిన లోహంలా నా అంతటా నీవు నిండిపో, నీత ఐక్యతను అనుగ్రహించమని అర్థం. జ్ఞానాన్ని సాధించే సందర్భంలో శ్రేయోసంపదను కోరి ధనం కోసం ఈ ప్రార్థన చేయబడుతోంది. (అదెలాగంటే) కర్మలు చేయడానికి సంపద అవసరం, ప్రోగుపడిన పాపాలు నశించడానికి కర్మలు చేయడం ఆవశ్యకం, ఆ దురితాలు నశించగా జ్ఞానోదయమౌతుంది. దీనిని సమర్థిస్తూ స్మృతి ఇలా అంటోంది. 'జ్ఞానముత్పద్యతే పుంసాం క్షయాత్పాపస్య కర్మణః । యథాదర్శతలే ప్రఖ్యే పశ్యత్యాత్మానమాత్మని' (మ.భా.శాం. 204-8) (గరుడ పురాణం 1-237-6).

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 5వ అనువాకము

శంకరుల భాష్యం

సంహితావిషయముపాసనముక్తం । తదను మేధాకామస్య శ్రీకామస్య చానుక్రాంతా మంత్రాః । తే చ పారంపర్యేణ విద్యోపయోగార్థా ఏవ । అనంతరం వ్యాహృత్యాత్మనో బ్రహ్మణః అంతరుపాసనం స్వారాజ్యఫలం ప్రస్తూయతే –

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

సంహితకు సంబంధించిన ఉపాసన చెప్పడమయినది. ఆ తరువాత, ఒక నిర్దిష్ట క్రమంలో, మేధస్సును సంపదను కోరే వానికి మంత్రాలు చెప్పారు. అవి కూడా ముందు ముందు అంతర్లీనంగా జ్ఞానసముపార్జనకు దోహదం చేసేవే. అనంతరం, స్వారాజ్యమనే ఫలాన్ని అందించే, వ్యాహృతులతో ఏకత్వం కలిగిన బ్రహ్మన్ని అంతరంగంలో ఉపాసించడాన్ని ప్రస్తుతించారు. {భూః, భువః సువః, మొదలైనవి ఆయా లోకాలైనప్పటికీ, సాంకేతికంగా వాటిని వ్యాహృతులు అంటారు. ఈ వ్యాహృతులను (విద్యార్థి) నమ్మకంతో అంగీకరించాలి. వీటిని వదిలేసి, బ్రహ్మన్ని బోధిస్తే, శిష్యుని బుద్ధి సరిగా గ్రహించలేదు. కాబట్టి, హిరణ్యగర్భుడుని, అనగా వ్యాహృతులలో నిండియున్న బ్రహ్మమును, అంతరంగ ఉపాసన కొరకు ప్రతిపాదించడమైనది. – ఆనందగిరి టీక}.

భూర్భువః సువరితి వా ఏతాస్తిస్రో వ్యాహృతయః । తాసాము హ స్మైతాం చతుర్థీమ్ । మాహాచమస్యః ప్రవేదయతే । మహ ఇతి । తద్బ్రహ్మ । స ఆత్మా । అఙ్గాన్యన్యా దేవతాః । భూరితి వా అయం లోకః । భువ ఇత్యన్తరిక్షమ్ । సువరిత్యసౌ లోకః ।। ।। 1-5-1 ।।

మంత్రార్థం – భూః, భువః, సువః ఇవి మూడు వ్యాహృతులు. వాటిలో మహాచమస్యుడు మహ అనే నాల్గవ దానిని దర్శించాడు. అదియే బ్రహ్మ. అదియే ఆత్మ. ఇతర దేవతలు అంగములు. భూః నిశ్చయంగా ఈ లోకం. భువః అన్నది మధ్యనున్న ఆకాశం. సువః అన్నది మరో లోకం.

మహ ఇత్యాదిత్యః । ఆదిత్యేన వావ సర్వే లోకా మహీయన్తే । భూరితి వా అగ్నిః । భువ ఇతి
వాయుః । సువరిత్యాదిత్యః । మహ ఇతి చన్ద్రమాః ।
చన్ద్రమసా వావ సర్వాణి జ్యోతీగ్ంషి మహీయన్తే । భూరితి వా ఋచః ।
భువ ఇతి సామాని । సువరితి యజూగ్ంషి ॥ ॥ 1-5-2 ॥

మంత్రార్థం – మహ అనగా ఆదిత్యుడు. ఆదిత్యుని ద్వారా సర్వలోకాలు వెలుగొందుతున్నాయి. భూః అనగా అగ్ని. భువః అనగా వాయువు. మహ అనగా చంద్రుడు. చంద్రుని ద్వారా అన్ని జ్యోతులు వెలుగొందుతున్నాయి. భూః అనగా ఋగ్వేదం. భువః అనగా సామవేదం. సువః అనగా యజుర్వేదం.

మహ ఇతి బ్రహ్మ । బ్రహ్మణా వావ సర్వే వేదా మహీయన్తే । భూరితి వై ప్రాణః ।
భువ ఇత్యపానః । సువరితి వ్యానః । మహ ఇత్యన్నమ్ ।
అన్నేన వావ సర్వే ప్రాణా మహీయన్తే । తా వా ఏతాశ్చతస్రశ్చతుర్ధా ।
చతస్రశ్చతస్రో వ్యాహృతయః । తా యో వేద । స వేద బ్రహ్మ ।
సర్వేఽస్మై దేవా బలిమావహన్తి ॥ ॥1-5- 3 ॥
॥ ఇతి పఞ్చమోఽనువాకః ॥

మంత్రార్థం – మహ అన్నది బ్రహ్మం (అంటే ఓం). బ్రహ్మము చేతనే సర్వవేదాలు గొప్పవైనాయి. భూః నిశ్చయంగా ప్రాణం. భువ అంటే అపానం. సువ అన్నది వ్యానం. మహ అన్నది అన్నం. అన్నం చేతనే సర్వప్రాణములు వృద్ధిచేయబడతాయి. ఇవి ఇలా, ఒక్కొక్కదానికి నాలుగేసి చొప్పున ఉన్నాయి. ఈ వ్యాహృతులు నాలుగేసి చొప్పున నాలుగు సమూహాలుగా విభజింపబడినవి. వీటిని తెలుసుకొన్నవాడు బ్రహ్మన్ని తెలుసుకొంటాడు. అతనికి దేవతలందరూ భోగములను తీసుకువస్తారు.

శంకరుల భాష్యం

భూర్భువః సువరితి । ఇతీత్యుక్తోపప్రదర్శనార్థః । ఏతాస్తిస్ర ఇతి చ ప్రదర్శితానాం పరామర్శార్థః పరామృష్టాః స్మర్యంతే వై ఇత్యనేన । తిస్ర ఏతాః ప్రసిద్ధా వ్యాహృతయః స్మర్యంత ఇతి యావత్ । తాసాం ఇయం చతుర్థీ వ్యాహృతిర్మహ ఇతి ; తామేతాం చతుర్థీం మహాచమసస్యాపత్యం మాహాచమస్యః ప్రవేదయతే, ఉ హ స్మ ఇత్యేతేషాం వృత్తానుకథనార్థత్వాత్ విదితవాన్ దదర్శేత్యర్థః । మాహాచమస్యగ్రహణమార్షానుస్మరణార్థం । ఋష్యనుస్మరణమప్యుపాసనాంగమితి గమ్యతే, ఇహోపదేశాత్ । యేయం మాహాచమస్యేన దృష్టా వ్యాహృతిః మహ ఇతి, తత్ బ్రహ్మ । మహద్ధి బ్రహ్మ ; మహశ్చ వ్యాహృతిః । కిం పునస్తత్ ? స ఆత్మా, ఆప్నోతేర్వ్యాప్తికర్మణః ఆత్మా ; ఇతరాశ్చ వ్యాహృతయో లోకా దేవా వేదాః ప్రాణాశ్చ మహ ఇత్యనేన వ్యాహృత్యాత్మనా ఆదిత్యచంద్రబ్రహ్మాన్నభూతేన వ్యాప్యంతే యతః, అత అంగాని అవయవాః అన్యాః దేవతాః । దేవతాగ్రహణముపలక్షణార్థం లోకాదీనాం । మహ ఇత్యస్య వ్యాహృత్యాత్మనో దేవా లోకాదయశ్చ సర్వే అవయవభూతా యతః, అత ఆహ మహీయంతే మహనం వృద్ధిః ఉపచయః ఆదిత్యాదిభిర్లోకాదయో మహీయంత ఇతి । ఆత్మనా హ్యంగాని - మహీయంతే వర్ధంత ఇత్యర్థః । అయం లోకః అగ్నిః ఋగ్వేదః ప్రాణ ఇతి ప్రథమా వ్యాహృతిః భూః। , అంతరిక్షం వాయుః సామాని అపానః ఇతి ద్వితీయా వ్యాహృతిః భువః ; అసౌ లోకః ఆదిత్యః యజూంషి వ్యానః ఇతి తృతీయా వ్యాహృతిః సువః ; ఆదిత్యః చంద్రమాః బ్రహ్మ అన్నం ఇతి చతుర్థీ వ్యాహృతిః మహః ఇత్యేవం ఏకైకాశ్చతుర్ధా భవంతి । మహ ఇతి బ్రహ్మ బ్రహ్మేత్యోంకారః, శబ్దాధికారే అన్యస్యాసంభవాత్ । ఉక్తార్థమన్యత్ । తా వా ఏతాశ్చతస్రశ్చతుర్ధేతి । తా వై ఏతాః భూర్భువఃసువర్మహ ఇతి చతస్రః ఏకైకశః చతుర్ధా చతుఃప్రకారాః । ధా నః । చతస్రశ్చతస్రః సత్యః చతుర్ధా శబ్దః ప్రకారవచ - భవంతీత్యర్థః । తాసాం యథాక్లృప్తానాం పునరుపదేశస్తథైవోపాసననియమార్థః । తాః యథోక్తా వ్యాహృతీః యః వేద, స వేద విజానాతి । కిం తత్ ? బ్రహ్మ । నను, 'తద్బ్రహ్మ స ఆత్మా' ఇతి జ్ఞాతే బ్రహ్మణి, న వక్తవ్యమవిజ్ఞాతవత్ 'స వేద బ్రహ్మ' ఇతి ; న ; తద్విశేషవివక్షుత్వాదదోషః । సత్యం విజ్ఞాతం చతుర్థవ్యాహృత్యా ఆత్మా బ్రహ్మేతి ; న తు తద్విశేషః - హృదయాంతరుపలభ్యత్వం మనోమయత్వాదిశ్చ ।'శాంతిసమృద్ధం' ఇత్యేవమంతో విశేషణవిశేషరూపో ధర్మపూగో న విజ్ఞాయత ఇతి ; తద్వివక్షు హి శాస్త్రమవిజ్ఞాతమివ బ్రహ్మ మత్వా 'స వేద బ్రహ్మ' ఇత్యాహ । అతో న దోషః । యో వా వక్ష్యమాణేన ధర్మపూగేన విశిష్టం బ్రహ్మ వేద, స వేద బ్రహ్మ ఇత్యభిప్రాయః । అతో వక్ష్యమాణానువాకేనైకవాక్యతా అస్య, ఉభయోర్హ్యనువాకయోరేకముపాసనం । లింగాచ్చ । 'భూరిత్యగ్నౌ ప్రతితిష్ఠతి' ఇత్యాదికం లింగముపాసనైకత్వే । విధాయకాభావాచ్చ । న హి వేద ఉపాసీత వేతి విధాయకః కశ్చిచ్ఛబ్దోఽస్తి । వ్యాహృత్యనువాకే 'తా యో వేద' ఇతి తు వక్ష్యమాణార్థత్వాన్నోపాసనాభేదకః । వక్ష్యమాణార్థత్వం చ తద్విశేషవివక్షుత్వాదిత్యాదినోక్తం । సర్వే దేవాః అస్మై ఏవంవిదుషే అంగభూతాః ఆవహంతి ఆనయంతి బలిం , స్వారాజ్యప్రాప్తౌ సత్యామిత్యర్థః ॥

.. ఇతి పంచమానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

(పైన చెప్పిన దానినే) మరింత విపులంగా విశదీకరించడానికై, 'భూః భువః సువః ...' అన్న పాఠాన్ని చెప్తున్నారు. 'ఏతా తిస్రః' అనడంలో, ముందు పాఠంలో చెప్పిన వాటిని పరామర్శ (గుర్తు) చేస్తున్నారు. 'వా'(వై) అంటే (నిశ్చయంగా) ఆ గుర్తుచేయబడిన వాటిని స్మరించడం. ఆ విధంగా, ఇదంతా, ప్రసిద్ధమైన ఆ మూడు వ్యాహృతులను స్మరణకు తెచ్చుకోవడమే. 'తాసామ్' వాటిలో నాల్గవది, 'మహ' అని పిలువబడే వ్యాహృతి. 'మహాచమస్యః' మహాచమసుని పుత్రుడు, 'తామ్ ఏతామ్ చతుర్థీమ్' ఈ నాల్గవ దానిని 'ప్రవేదయతే' అంటే తెలుసుకొన్నాడు, దర్శించాడు. 'ఉ', 'హ', 'స్మ' లు గతాన్ని సూచిస్తాయి. మహాచమస్యునుని ప్రస్తావించడం

అనేది ఆర్ష సంప్రదాయం. ఇక్కడ ఉపదేశంలో ఋషిని స్మరించడం కూడా ఉపాసనలో భాగమని గ్రహించాలి. 'మహః ఇతి' మహ అన్న వ్యాహృతిని మహాచమస్యుడు దర్శించాడు. 'తత్' అది బ్రహ్మ, బ్రహ్మము గొప్పది కనుక మరియు వ్యాహృతి కూడా 'మహయే'. మళ్లీ అదేమిటి? అది ఆత్మ. 'ఆప్' అనే ధాతువునుండి వ్యాపించుట అనే అర్థంలో ('ఆప్ వ్యాప్తౌ' అన్నది ధాతుపాఠం) ఏర్పడిన పదం ఆత్మ. ఈ ఆత్మయే 'మహ' అనే వ్యాహృతిగా ఆదిత్యుడు, చంద్రుడు, బ్రహ్మ మరియు అన్నం రూపంలో ఇతర వ్యాహృతులైన లోకాలు, దేవతలు, వేదాలు మరియు ప్రాణాలను వ్యాపించింది. కాబట్టి, 'అన్యాః దేవాః' ఇతర దేవతలు, 'అఙ్గాని' (దాని) అవయవాలు. దేవతలని చెప్పినప్పుడు లోకాలు మరియు ఇతర విషయాలని కూడా అర్థం. లోకాలు, దేవతలు, మొదలైనవి 'మహ' అనే వ్యాహృతి రూపమైన ఆత్మకు అంగాలైనందువల్ల, అవయవాలు దేహం (శరీర మధ్యభాగం) వల్ల గొప్పవైనట్లుగా, లోకాలు మొదలైనవి ఆదిత్యాదులవల్ల గొప్పవైనాయి. గొప్పవి కావడమంటే పెరగటం లేదా వృద్ధిచెందటం కాబట్టి 'మహీయన్తే' అంటే పెరుగుట. 'అయం లోకః' (ఈ లోకం), 'అగ్నిః', 'ఋగ్వేదః', 'ప్రాణః' (ఉచ్ఛ్వాస) ఇవి అన్నీ ప్రథమ వ్యాహృతి 'భూః'. అంతరిక్షం, వాయువు, సామలు, అపానం ఇవి అన్నీ భువః అనే ద్వితీయ వ్యాహృతి. మరోలోకం, ఆదిత్యుడు, యజుస్సులు, వ్యానం ఇవి అన్నీ సువః అనే తృతీయ వ్యాహృతి. ఆదిత్యుడు, చంద్రుడు, బ్రహ్మ, అన్నం ఇవి అన్నీ మహ అనే చతుర్థ వ్యాహృతి. ఈ విధంగా ఒక్కొక్క వ్యాహృతి నాలుగు చొప్పున ఏర్పడింది. {మహ అన్న వ్యాహృతి హిరణ్యగర్భరూపానికి మధ్యభాగం లేదా ఆత్మ. ఎందుకంటే దేహం మధ్యభాగానికి మిగిలిన అవయవాలన్నీ అనుసంధానింపబడి, పోషింపబడుతున్నాయి కాబట్టి, అది ముఖ్యమైనది. మొదటి వ్యాహృతి (భూః) దాని పాదములు. రెండవ వ్యాహృతి (భువః) దాని హస్తములు. మూడవ వ్యాహృతి (సువః) హిరణ్యగర్భుని శిరస్సు. బ్రహ్మమును వ్యాహృతి రూపంగా ఉపాసించడం ఇక్కడ ముఖ్యమైన విధి. ఆ తరువాత, వ్యాహృతులను ఒక్కొక్కదానిని ప్రత్యేకంగా దానితో ఏకరూపత కల్గిన నాలుగు విషయాలతో అనుసంధానించుకొని ఉపాసించడం తరువాతి విధి. – స్వామి గంభీరానంద}. 'మహ' అన్నది బ్రహ్మము. బ్రహ్మమనగా ఓం. ప్రస్తుత సందర్భం శబ్దాల గురించి కాబట్టి, ఇతర అర్థాలు సరిపోవిక్కడ (మహ పూజాయామ్, మహిం వృద్ధౌ, మహిం భాషార్థః అన్న ధాతుపాఠాలలో వృద్ధి అనే అర్థాన్ని ఇక్కడ తీసుకొన్నారు). మిగిలినదంతా ముందుగానే వ్యాఖ్యానించబడింది. 'తా వై ఏతాః' పైన చెప్పినవి, అంటే భూః, భువః, సువః, మహః అనే 'చతస్రః' నాలుగు, ఒక్కొక్కటి విడిగా 'చతుర్ధా' నాలుగు రకాలుగా. 'ధా' శబ్దం ప్రకార వచనం (ఆ ప్రకారంగా అనే భావనను సూచిస్తోంది). అంటే, నాలుగు సమూహాలలో ఒక్కొక్కదానిలో నాలుగేసి చొప్పున అని అభిప్రాయం. {చంద్రుడు పదహారు కళలను కలిగియున్నట్లుగా, విరాట్ స్వరూపానికి పదహారు అంగాలున్నట్లుగా భావన. నాలుగు అంశాలు కలిగిన ఒక్కొక్క వ్యాహృతిని విచారించడమంటే విరాట్ స్వరూపాన్ని పూర్ణంగా ఉపాసించడమే – స్వామి గంభీరానంద}. ఈ చెప్పబడిన విషయాలనే మరోసారి ఆదేశించడంలో ఉద్దేశ్యమేమంటే వాటి ఉపాసనాక్రమం గురించిన కఠిన నియమాన్ని తెలియపరచడమే. 'తాః' ఆ వ్యాహృతులను, 'యః వేద' ఎవడైతే తెలుసుకొంటాడో, 'సః వేద' అతడు తెలుసుకొంటాడు. ఏమి తెలుసుకొంటాడు? 'బ్రహ్మ' బ్రహ్మమును.

అభ్యంతరం – 'తద్బ్రహ్మ స ఆత్మా' అని అన్నప్పుడు బ్రహ్మము తెలియబడినదే అయి ఉండగా, అది తెలియబడని దానిలాగా 'స వేద బ్రహ్మ' అని అనడం సరికాదు కదా!

సమాధానం – లేదు. బ్రహ్మాన్ని గురించిన విశిష్టత్వాన్ని చెప్పడం ఉద్దేశ్యంమైనందున, అందులో దోషమేమీ లేదు. ఆత్మయే బ్రహ్మమనే సత్యం నాల్గవ వ్యాహృతి ద్వారా తెలియడం నిజమే. కాని, ఆ బ్రహ్మమే హృదయాంతరంలో లభ్యమౌతున్నప్పటికినీ, విశేష విశేషణాల సంబంధం ద్వారా మనోమయాదులతో మొదలై శాంతి సమృద్ధంతో అంతమయ్యే విశేషణాలు కలిగిన దాని విశిష్టధర్మం తెలియలేదు. కాబట్టి, ఈ విశిష్టధర్మాల గురించి చెప్పడానికి, శ్రుతి బ్రహ్మము తెలియబడలేదని ఊహచేసి, 'స వేద బ్రహ్మ' అని అంటోంది. ఆ విధంగా అనడంలో దోషం లేదు. అంటే, బ్రహ్మము యొక్క విశిష్ట ధర్మాన్ని తెలుసుకొన్న వాడే, నిజానికి బ్రహ్మమును తెలిసినవాడని అభిప్రాయం. అందుచేత, ప్రస్తుత (5వ) అనువాకం మరియు తరువాతి (6వ) అనువాకం ఒకే విషయాన్ని ప్రస్తావిస్తున్నందున, రెండింటినీ కలిపి ఒకే ఉపాసనగా స్వీకరించాలి. దీనికి (లింగం) సంకేతం కూడా ఉన్నది. 'భూరిత్యగ్నౌ ప్రతితిష్ఠతి' అన్న (6వ అనువాకంలోని వాక్యం) ఉపాసన యొక్క ఏకత్వాన్ని సూచిస్తోంది. మరింకా, అక్కడ (6వ అనువాకంలో) వేద (ఉపాసించాలి), ఉపాసితవ్యః (ఉపాసించ తగినది) అన్న క్రియాశీలకమైన ఆదేశాలేవీ ప్రత్యేకంగా లేకపోవడం కూడా ఈ ఉపాసనా ఏకత్వాన్ని సూచిస్తోంది. (ఉపాసనలు వేర్వేరు అనే అభిప్రాయాన్ని కలిగించే వేర్వేరు క్రియా పదాలు మాకు కనిపించలేదు, అంతేగాక, అనువాకాల విభజన కూడా, ఒకటి ప్రాథమిక విధి రెండవది గౌణవిధిగా, సమంజసమే. అందువలన, ఉపాసన వేర్వేరు అనడం సరికానిదే. – ఆనందగిరి టీక). వ్యాహృతి అనువాకంలో (3వ అనువాకంలో) కూడా 'తా యో వేద' అంటే చెప్పవలసింది ఇంకా ఉన్నదనే అర్థాన్నిస్తోంది గాని, ఉపాసన విభజనను ఏమాత్రం సూచించడం లేదు. ఒకానొక విశిష్టధర్మాన్ని తెలియజేయడం కోసం ఏవిధంగా ప్రస్తుత అనువాకం తరువాతి అనువాకంతో సంబంధం కలిగి ఉన్నదో మాచే ఇప్పటికే నిరూపణ చేయబడింది. ఎప్పుడు స్వారాజ్యం ప్రాప్తిస్తుందో అపుడు, 'అస్మై' అట్టివానికి 'సర్వే దేవాః' సకల దేవతలు, అంగభూతములైనవి, 'బలిమ్' భోగ్యములను, 'ఆవహన్తి' మోసుకొస్తారు, తీసుకొస్తారు.

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 6వ అనువాకము

శంకరుల భాష్యం

భూర్భువః సువః స్వరూపా మహ ఇత్యేతస్య హిరణ్యగర్భస్య వ్యాహృత్యాత్మనో బ్రహ్మణోఽఙ్గాన్యన్యా దేవతా ఇత్యుక్తం యస్య . తా అంగభూతాః, తస్యైతస్య బ్రహ్మణః సాక్షాదుపలబ్ధ్యర్థముపాసనార్థం చ హృదయాకాశః స్థానముచ్యతే, సాలగ్రామ ఇవ విష్ణోః . మనోమయత్వాదిధర్మవిశిష్టం సాక్షాదుపలభ్యతే తస్మిన్హి తద్బ్రహ్మ ఉపాస్యమానం, పాణావివామలకం మార్గశ్చ . సర్వాత్మభావప్రతిపత్తయే వక్తవ్య ఇత్యనువాక ఆరభ్యతే –

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'భూః, భువః, సువః' అనే వ్యాహృతులతో గుర్తించబడే దేవతలు, 'మహ' అనే వ్యాహృతిచే గుర్తించబడిన హిరణ్యగర్భుడనబడే బ్రహ్మ యొక్క ప్రధాన శరీరానికి అంగాలని 5వ అనువాకంలో చెప్పారు. విష్ణువు విషయంలో సాలగ్రామం లాగా, హృదయాకాశం అన్నది వ్యాహృతులనబడే ఇతర దేవతలను అంగాలుగా కలిగిన బ్రహ్మము యొక్క సాక్షాత్కారాన్ని పొందడానికి మరియు ఉపాసించడానికి తగిన స్థానం. బ్రహ్మమును

ఆ స్థానంలో ఉపాసించినప్పుడు, మనోమయత్వాది ధర్మవిశేషాలు కలిగినట్టి బ్రహ్మ, అరచేతిలో ఉసిరికాయలాగా, సాక్షాత్తుగా లభిస్తుందనే నిశ్చయం. మరింకా, సర్వానికి ఆత్మయైన దానిని పొందే మార్గాన్ని ప్రకటించేందుకు ఈ 6వ అనువాకం ప్రారంభమౌతోంది.

స య ఏషోఽన్తర్హృదయ ఆకాశః । తస్మిన్నయం పురుషో మనోమయః ।
అమృతో హిరణ్మయః । అన్తరేణ తాలుకే । య ఏష స్తన ఇవావలమ్బతే । సేన్ద్రయోనిః । యత్రాసౌ
కేశాన్తో వివర్తతే । వ్యపోహ్య శీర్షకపాలే । భూరిత్యగ్నౌ ప్రతితిష్ఠతి ।
భువ ఇతి వాయౌ ।। ।। 1-6-1 ।।
సువరిత్యాదిత్యే । మహ ఇతి బ్రహ్మణి । ఆప్నోతి స్వారాజ్యమ్ । ఆప్నోతి మనసస్పతిమ్ ।
వాక్పతిశ్చక్షుష్పతిః । శ్రోత్రపతిర్విజ్ఞానపతిః । ఏతత్తతో భవతి । ఆకాశశరీరం బ్రహ్మ । సత్యాత్మ
ప్రాణారామం మన ఆనన్దమ్ । శాంతిసమృద్ధమమృతమ్ । ఇతి ప్రాచీనయోగ్యోపాస్స్వ ।।
।। 1-6-2 ।।
।। ఇతి షష్ఠోఽనువాకః ।।

మంత్రార్థం – హృదయాకాశంలో జ్ఞానం ద్వారా తెలియబడే మనోమయుడైన ఆ పురుషుడు శాశ్వతుడు, ప్రకాశమానుడు. అంగుడుల మధ్య పీకలాగా వ్రేలాడేదాని ద్వారా కేశముల మూలములు విడిపోయే కపాలం అగ్రభాగం వరకూ బ్రహ్మ మార్గం. (ఆ మార్గం ద్వారా వెళ్ళిన వాడు) భూః వ్యాహృతి రూపమైన అగ్నియందు ప్రతిష్ఠితుడౌతాడు. భువః వ్యాహృతి రూపమైన వాయువునందు ప్రతిష్ఠితుడౌతాడు. స్వః వ్యాహృతి రూపమైన ఆదిత్యునిలో, మహః వ్యాహృతి రూపమైన బ్రహ్మమునందు. అతడు తన స్వంతమైన సార్వభౌమత్వాన్ని పొందుతాడు. మనసుపై అధికారాన్ని సాధిస్తాడు. వాక్కును, చూపులను శాసించే వాడౌతాడు. చెవులను, విజ్ఞానాన్ని శాసించే వాడవుతాడు. వీటన్నింటిని మించి, ఆకాశంలో మూర్తీభవించినది, స్థూల సూక్ష్మత్వాలుగా గుర్తించబడినది, సత్యమే తన యదార్థస్థితిగా కలది, ప్రాణంలో విస్తరించినది, తన స్వాధీనంలోని మనసును ఆనందానికి మూలంగా భాసింపచేసేది, శాంతిని సమృద్ధిగా కలిగించేది, శాశ్వతమైనదీ అయిన బ్రహ్మమే అవుతాడు. ఆ విధంగా, ఓ ప్రాచీనయోగ్యా, ఉపాసించు.

శంకరుల భాష్యం

స ఇతి వ్యుత్క్రమ్య అయం పురుష ఇత్యనేన సంబంధ్యతే . య ఏష అంతర్హృదయే హృదయస్యాంతః . హృదయమితి పుండరీకాకారో మాంసపిండః ప్రాణాయతనోఽనేకనాడీసుషిర ఊర్ధ్వనాలోఽధోముఖో విశస్యమానే పశౌ ప్రసిద్ధ ఉపలభ్యతే . తస్యాంతః య ఏష ఆకాశః ప్రసిద్ధ ఏవ కరకాకాశవత్ , తస్మిన్ సోఽయం పురుషః, పురి శయనాత్ , పూర్ణా వా భూరాదయో లోకా యేనేతి పురుషః మనోమయః, మనః విజ్ఞానం మనుతేర్జ్ఞానకర్మణః, తన్మయః తత్ప్రాయః, తదుపలభ్యత్వాత్ . మనుతే అనేనేతి వా మనః అంతఃకరణం ; తదభిమానీ తన్మయః, తల్లింగో వా . అమృతః అమరణధర్మా . హిరణ్మయః జ్యోతిర్మయః . తస్యైవంలక్షణస్య హృదయాకాశే సాక్షాత్కృతస్య విదుష ఆత్మభూతస్య ఈశ్వరరూపస్య ప్రతిపత్తయే మార్గోఽభిధీయతే - హృదయాదూర్ధ్వం ప్రవృత్తా సుషుమ్నా నామ నాడీ యోగశాస్త్రేషు ప్రసిద్ధా . సా చ అంతరేణ తాలుకే మధ్యే తాలుకయోర్గతా . యశ్చ ఏష తాలుకయోర్మధ్యే స్తన ఇవ అవలంబతే మాంసఖండః, తస్య చ అంతరేణ ఇత్యేతత్ . యత్ర చ అసౌ కేశాంతః కేశానామంతో మూలం కేశాంతః వివర్తతే విభాగేన వర్తతే, మూర్ధప్రదేశ ఇత్యర్థః ; తం దేశం ప్రాప్య తేనాంతరేణ వ్యపోహ్య విభజ్య విదార్య శీర్షకపాలే శిరఃకపాలే, వినిర్గతా యా, సా ఇంద్రయోనిః ఇంద్రస్య బ్రహ్మణః యోనిః మార్గః, స్వరూపప్రతిపత్తిద్వారమిత్యర్థః . తథా ఏవం విద్వాన్మనోమయాత్మదర్శీ మూర్ధ్నో వినిష్క్రమ్య అస్య లోకస్యాధిష్ఠాతా భూరితి వ్యాహృతిరూపో యోఽగ్నిః మహతో బ్రహ్మణోఽఙ్గభూతః, తస్మిన్ అగ్నౌ ప్రతితిష్ఠతి, అగ్న్యాత్మనా ఇమం లోకం వ్యాప్నోతీత్యర్థః . తథా భువ ఇతి ద్వితీయవ్యాహృత్యాత్మని వాయౌ, ప్రతితిష్ఠతీత్యనువర్తతే . సువరితి తృతీయవ్యాహృత్యాత్మని ఆదిత్యే . మహ ఇత్యంగిని చతుర్థవ్యాహృత్యాత్మని బ్రహ్మణి ప్రతితిష్ఠతీతి . తేష్వాత్మభావేన స్థిత్వా ఆప్నోతి బ్రహ్మభూతం స్వారాజ్యం స్వరాడ్భావం స్వయమేవ రాజా అధిపతిర్భవతి అంగభూతానాం దేవతానాం యథా బ్రహ్మ ; దేవాశ్చ సర్వే అస్మై అంగినే బలిమావహంతి అంగభూతాః యథా బ్రహ్మణే . ఆప్నోతి మనసస్పతిం , సర్వేషాం హి మనసాం పతిః, సర్వాత్మకత్వాద్బ్రహ్మణః సర్వైర్హి మనోభిస్తన్మనుతే . తదాప్నోత్యేవం విద్వాన్ . కిం చ, వాక్పతిః సర్వాసాం వాచాం పతిర్భవతి . తథైవ చక్షుష్పతిః చక్షుషాం పతిః . శ్రోత్రపతిః శ్రోత్రాణాం చ పతిః . విజ్ఞానపతిః విజ్ఞానానాం చ పతిః . సర్వాత్మకత్వాత్సర్వప్రాణినాం కరణైస్తద్వాన్భవతీత్యర్థః . కిం చ, తతోఽపి అధికతరం ఏతత్ భవతి . కిం తత్ ? ఉచ్యతే - ఆకాశశరీరం ఆకాశః శరీరమస్య, ఆకాశవద్వా సూక్ష్మం శరీరమస్యేత్యాకాశశరీరం . కిం తత్ ? ప్రకృతం బ్రహ్మ . సత్యాత్మ, సత్యం మూర్తామూర్తం అవితథం స్వరూపం వా ఆత్మా స్వభావోఽస్య, తదిదం సత్యాత్మ . ప్రాణారామం , ప్రాణేష్వారమణమాక్రీడా యస్య తత్ప్రాణారామం ; ప్రాణానాం వా ఆరామో యస్మిన్ , తత్ప్రాణారామం . మన ఆనందం , ఆనందభూతం సుఖకృదేవ యస్య మనః, తన్మన ఆనందం . శాంతిసమృద్ధం , శాంతిరుపశమః, శాంతిశ్చ తత్సమృద్ధం చ శాంతిసమృద్ధం ; శాంత్యా వా సమృద్ధవత్తదుపలభ్యత ఇతి శాంతిసమృద్ధం . అమృతం అమరణధర్మి, ఏతచ్చాధికరణవిశేషణం తత్రైవ మనోమయ ఇత్యాదౌ ద్రష్టవ్యమితి . ఏవం మనోమయత్వాదిధర్మైర్విశిష్టం యథోక్తం బ్రహ్మ హే ప్రాచీనయోగ్య, ఉపాస్స్వ ఇత్యాచార్యవచనోక్తిరాదరార్థా . ఉక్తస్తూపాసనాశబ్దార్థః.

.. ఇతి షష్ఠోనువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'స' అన్న పదాన్ని (మధ్యలో ఉన్న పదాలను వదిలేసి) దూరంగా ఉన్న 'అయం పురుషతో' చేర్చుకోవాలి. 'యః ఏషః' ఇది (ఈ ఆకాశం) 'అన్తః హృదయే' హృదయం లోపలిది. పద్మం ఆకారంలో ఉన్నట్టిది, ప్రాణానికి అధిష్ఠానమైది, అనేక నాడులుగా విస్తరించేది, తూడు పైకి కలిగి ముఖం క్రిందివైపు ఉండేది, పశువును కోసి చూస్తే వివరంగా తెలియబడేది అయినట్టి, హృదయం ఒక మాంసపు ముద్ద. దానిలో 'ఆకాశః' ప్రకాశంతో నిండిన ప్రదేశం, నీటికుండలోని ప్రదేశం లాంటిది. 'తస్మిన్' దానిలో 'అయం పురుషః' ఈ పురుషుడు, ఇంతకు

ముందు ప్రస్తావించిన వాడు ఉంటాడు. 'పురి' అంటే పురంలో (హృదయంలో) శయనించినవాడు కాబట్టి 'పురుష' అని అర్థం. లేదా భూమివంటి లోకాలు అతనిచే నిండి (పూర్ణంగా) ఉన్నందున 'పురుష' అని అంటారు. 'మనోమయః' - మన్ అన్న ధాతువుకు తెలియుట అనే అర్థాన్నిబట్టి ('మన జ్ఞానే' అన్న ధాతుపాఠాన్ని బట్టి) 'మనః' అంటే విజ్ఞానం. విజ్ఞానం ద్వారా తెలియబడుతుంది కనుక 'మనోమయ' అంటే జ్ఞానంతో నిండిన అని అర్థం. (బ్రహ్మము మనసును వ్యాపించింది కాబట్టి జ్ఞానంగా మార్పుచెందిన ఆ మనసులో బ్రహ్మము అనుభవంలోకి వస్తుంది – స్వామి గంభీరానంద). లేదంటే, ('మన అవబోధనే' అన్న ధాతుపాఠాన్నిబట్టి) 'మనః' అంటే ఆలోచనచేసే అంతఃకరణం అనే అర్థం కూడా కావచ్చు. మనసును అధిష్ఠించిన వాడు మనసుతోనే గుర్తించబడతాడు లేదా సూచించబడతాడు కాబట్టి మనోమయుడు. 'అమృతః' మరణరహితుడు, 'హిరణ్మయః' ప్రకాశించేవాడు. {ఎక్కడో దూరాన ఉన్నట్లుగా చెప్పబడిన బ్రహ్మమును, ఇప్పుడు చెంతనే ఉన్నదిగా చెప్తున్నారు. హృదయంలోని ఆకాశం బుద్ధికి ఆవాసం. అక్కడ మనోమయునిగా గుర్తించబడిన పురుషుడు వసిస్తున్నాడు. ఆక్రమించే నీడ అయినట్టి రాహువును చంద్రునితో కలిపి ఎలా చూస్తున్నామో, అలాగే మనసుతో కూడిన ఆత్మనే అనుభూతి చెందటం వల్ల, ఆత్మను మనోమయము అంటున్నారు. లేదా, మనసు అనే అంతఃకరణం చేత ఆత్మ విషయాలను ఆలోచిస్తుంది కాబట్టి మనోమయ అంటున్నారు. లేదా, ఆత్మ తనని తాను మనసుగా గుర్తిస్తున్నందువల్ల లేదా మనసు ద్వారా ఆత్మ గురించిన భావన ఏర్పడుతోంది కాబట్టి, ఆత్మ యొక్క అస్థిత్వాన్ని మనసు సూచిస్తోంది. – సాయన భాష్యం.}. ఇటువంటి విశిష్టతలు కలిగి, హృదయాకాశంలో అనుభవానికి వచ్చే, విజ్ఞానమయుడైన పురుషునికి ఆత్మయైనట్టి ఇంద్రుని యొక్క (అంటే బ్రహ్మయొక్క) పైన చెప్పిన తత్వాన్ని అనుభవంలోకి తెచ్చుకొనే మార్గాన్ని సూచిస్తున్నారు. హృదయం నుండి పైకి వెళ్ళే సుషుమ్నా అనబడే నాడి యోగశాస్త్రంలో సుప్రసిద్ధం. ఆ నాడి, 'తాలుకే' (తాలుకయోః) రెండు అంగుడుల 'అన్తరేణ' మధ్యగుండా ప్రయాణిస్తుంది. 'యః ఏషః' అది, ఆ మాంసపు ముక్క, 'స్తన ఇవ అవలమ్బతే' పీకవలె క్రిందికి వ్రేళ్ళాడుతుంది. దాని ద్వారానే (సుషుమ్నా నాడి ప్రయాణిస్తుంది) అని అభిప్రాయం. 'కేశాన్తః' వెంట్రుకల కొనలు లేదా మొదళ్ళు, 'యత్ర' ఎక్కడ, 'వివర్తతే' విడివడతాయో, అంటే నడినెత్తిన, ఆ ప్రదేశాన్ని చేరి (ఆ మార్గం), 'శీర్షకపాలే' శిరసు అగ్రభాగంలో ఉన్న కపాలాన్ని, 'వ్యపోహ' చీల్చుకొని బయటకు వస్తుంది. 'సః ఇన్ద్రయోనిః' అది ఇంద్రుని అంటే బ్రహ్మయొక్క మార్గం, అది బ్రహ్మయొక్క యదార్థస్థితిని పొందే మార్గం. ఆ విధంగా మనసును ఆత్మగా గుర్తించిన అనుభవం కలిగిన వాడు, శిరస్సు ద్వారా ప్రయాణించి 'అగ్నౌ' అగ్నియందు, అంటే ఈ లోకాన్ని అధిష్టించి భూః వ్యాహృతిగా గుర్తింపబడినది మరియు (మహా వ్యాహృతిగా గుర్తించబడిన) బ్రహ్మము యొక్క అంగమైనట్టి దేవత యందు ప్రతిష్ఠితుడౌతాడు. అంటే, జ్ఞాని అగ్నిగా లోకాన్ని వ్యాపిస్తాడని అభిప్రాయం. అదేవిధంగా, 'భువః ఇతి' రెండవ వ్యాహృతి అయిన 'వాయౌ' వాయువులో. ప్రతిష్ఠితమౌతాడు అని అర్థం. 'సువః ఇతి' మూడవ వ్యాహృతి రూపం సువఃతో గుర్తించబడే 'ఆదిత్యే' ఆదిత్యునిలో ప్రతిష్ఠితమౌతాడు. 'మహః ఇతి' నాల్గవ వ్యాహృతిగా గుర్తించబడే 'బ్రహ్మణి' బ్రహ్మమునందు ప్రతిష్ఠితమౌతాడు. దీనికి (బ్రహ్మమునకు) మిగిలినవి అంగములు. వాటితో గుర్తింపబడి, వాటిలో ప్రతిష్ఠితుడై, బ్రహ్మమైనవాడు, 'స్వారాజ్యం' సార్వభౌమస్థితిని, 'ఆప్నోతి' పొందుతాడు. తన అంగాలను శాసించే బ్రహ్మం లాగా, తనకు తానే ఇతరులను పాలించే రాజౌతాడు. {ఈ లోకంలో, తనకు తానే రాజై, వేరొకడు తనకు ప్రభువుగా లేని వాని రాజ్యం

స్వారాజ్యం. దానికి అతడు సార్వభౌముడు అంటారు. ఉపాసకుడు అటువంటి సార్వభౌముడై, మనసు, వాక్కు, చూపు, శ్రవణం, బుద్ధి, మొదలైన వాటిపై ఆధిపత్యాన్ని సాధిస్తాడు. సందేహం లేదు. ఆవిధంగా దివ్యత్వాన్ని ఉపాసించిన వానికి అటువంటి అద్భుతమైన ఫలితాలు అందుతాయి. – సాయన భాష్యం}. అలా అవయవాలైన దేవతలు, బ్రహ్మానికి వలెనే, (స్వారాజ్య స్థితిని పొందిన) జ్ఞానికి బహుమానాలు తీసుకువస్తాయి. బ్రహ్మము సర్వవ్యాప్తమైనందున, సమస్తమైన మనసులతో ఆలోచిస్తుంది కాబట్టి, బ్రహ్మమే మనసులన్నింటికి ప్రభువు. ఆ బ్రహ్మన్ని ఉపాసిస్తున్నాడు కాబట్టి జ్ఞాని 'ఆప్నోతి మనసస్పతిమ్' మనసుపై ఆధిపత్యాన్ని పొందుతాడు. మరింకా 'వాక్పతిః' సర్వ వాగింద్రియాలకు ప్రభువు 'అవుతాడు'. అదేవిధంగా, 'చక్షుష్పతిః' చక్షురింద్రియాల శాసకుడు, 'శ్రోత్రపతిః' శ్రవణేంద్రియాలకు అధిపతి, 'విజ్ఞానపతిః' సర్వ విజ్ఞానాలకు అధిపతి అవుతాడు. సర్వవ్యాపకుడైనందున, సర్వజీవుల ఇంద్రియాలతో గుర్తించబడే సమిష్టి ఇంద్రియాల శక్తి కలిగినవాడౌతాడని అభిప్రాయం. 'తతః' వాటన్నింటిని మించి, 'ఏతత్ భవతి' అతడు ఇందతా అవుతాడు. ఏమిటది? సమాధానం చెప్తున్నారు. 'ఆకాశశరీరమ్' ఆకాశమే శరీరంగా గలది లేదా ఆకాశమంత సూక్ష్మమైన శరీరం కలది. ఎవరది? 'బ్రహ్మ', ప్రస్తావించబడుతోన్న బ్రహ్మ. అది 'సత్యాత్మ'. 'సత్య' అనగా మూర్తము (స్థూలము) మరియు అమూర్తము (సూక్ష్మము) గాను సత్యమైయుండుటయే, 'ఆత్మ' (అటువంటి సత్యమే) దాని నిజమైన స్వభావముగా గలది 'సత్యాత్మ'. అది 'ప్రాణారామమ్' ప్రాణములు విశ్రాంతి పొందే స్థానం, ప్రాణములు తమ కార్యకలాపాలనుండి విరమించేస్థానం. 'మన ఆనన్దమ్' మనసు ఆనందం కావడం, సుఖాన్నివ్వడమే 'మన ఆనన్దమ్'. అది 'శాన్తి సమృద్ధమ్' ఉపశమనం మిక్కుటంగా లభించడం. ఈ అదనపు విశేషణాలు ముందుగా చెప్పిన మనోమయాదులకు సంబంధించినవని అర్థం చేసుకోవాలి. ఆవిధంగా, 'ప్రాచీనయోగ్య' ఓ ప్రాచీనయోగ్య, 'ఉపాస్వ' జ్ఞానాదుల ద్వారా అనుభవానికి వచ్చే పైన చెప్పిన విశేషణాలు కలిగిన బ్రహ్మమును ఉపాసించు. 'ఉపాసన' అన్న పదానికి అర్థం ఇంతకు ముందుగానే వివరించడం జరిగింది. {ఉపాసనలో అనుసంధానించుకోవడానికి, శ్రుతి ఇక్కడ వ్యాహృతి రూపమైన బ్రహ్మమును వివరించడం జరిగింది. మూడు లోకాలకు ఆత్మయైన బ్రహ్మము తనను తాను 'సత్-త్య' అంటే 'సత్ మరియు త్యద్', అంటే 'మూర్తము మరియు అమూర్తము', అంటే 'రూపం కలిగిన ద్రవ్యం మరియు రూపంలేని ద్రవ్యం'గా ప్రకటనమైనది. ప్రాణములు బ్రహ్మము యొక్క ఆనంద భూమిక లేదా ప్రాణములు బ్రహ్మములో తమ ఆనంద భూమికలు కలిగిఉన్నాయి. – సాయన భాష్యం}.

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 7వ అనువాకము

శంకరుల భాష్యం

యదేతద్వ్యాహృత్యాత్మకం బ్రహ్మోపాస్యముక్తం , తస్యైవేదానీం పృథివ్యాదిపాంక్తస్వరూపేణోపాసనముచ్యతే. పంచసంఖ్యాయోగాత్పంక్తిచ్ఛందః సపంక్తిః ; తతః పాంక్తత్వం సర్వస్య . పాంక్తశ్చ యజ్ఞః, పంచపదా పంక్తిః, 'పాంక్తో యజ్ఞః' ఇతి శ్రుతేః . తేన యత్సర్వం లోకాద్యాత్మాంతం చ పాంక్తం పరికల్పయతి, యజ్ఞమేవ తత్పరికల్పయతి . తేన యజ్ఞేన పరికల్పితేన పాంక్తాత్మకం ప్రజాపతిమభిసంపద్యతే . తత్కథం పాంక్తం వా ఇదం సర్వమిత్యత ఆహ -

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

వ్యాహృతి రూపంగా గుర్తించబడిన బ్రహ్మమును ఉపాసించే విధానాన్ని చెప్పిన తర్వాత, పృథివి మొదలుగా గల అయిదింటి సమూహాలుగా బ్రహ్మమును గుర్తించి ఉపాసించడాన్ని బోధిస్తున్నారు. అన్నీ అయిదు సంఖ్యతో ముడిపడి ఉండటంచేత పంక్తి ఛందస్సని అన్నారు. ఆవిధంగా అన్నింటా పాంక్తత్వం (అయిదుతో కూడియుండటం) గుర్తించ బడుతోంది. (సంపత్ అనబడే ఉపాసనలో క్రిందిస్థాయి విషయాన్ని ఉన్నత స్థాయి విషయంగా, వాటి మధ్య ఉండే ఏదో ఒక సారూప్యతను ఆధారంగా, విచారణ చేస్తారు. ఇక్కడ అయిదు అనే సంఖ్యయే ఇక్కడ ప్రస్తావించబడుతున్న సారూప్యత. అయిదు అంశాలు కలిగిన క్రిందిస్థాయి మానవ వ్యక్తిత్వాన్ని, ఉన్నత స్థాయి విరాట్ స్వరూపం యొక్క అంశాలుగా ఇక్కడ గుర్తిస్తున్నారు. – స్వామి గంభీరానంద). పంక్తి (ఛందస్సు)లో అయిదు పాదాలు (ఒక్కొక్కటి అయిదేసి అక్షరాలు కలవి) ఉంటాయి కాబట్టి, యజ్ఞము కూడా పాంక్తమే. 'పాఙ్క్తో యజ్ఞః' (బృ.ఉ. 1-4-17) అని శ్రుతి వాక్యం. (యజ్ఞంలో అయిదు అంశాలున్నాయి. యజమాని, అతని ధర్మపత్ని, ఋత్విక్కుడు, దైవ విత్తం (విద్య లేదా ఉపాసన) మరియు మానవ విత్తం (సాధన సంపత్తి). కాబట్టి, ప్రతిదానిని కేవలం పంక్తి ఛందస్సుగానే కాదు, యజ్ఞంగా కూడా గుర్తించవచ్చు. – స్వామి గంభీరానంద). అందుచేత పాంక్తములుగా గుర్తించబడే, లోకములతో మొదలై ఆత్మతో (విరాట్ తో) అంతమయ్యే సర్వస్వాన్ని, యజ్ఞముగానే భావన చేయాలి. ఆ విధంగా భావించబడిన యజ్ఞం ద్వారా, ఉపాసకుడు పాంక్తాత్మమైన ప్రజాపతిత్వాన్ని సంపాదిస్తాడు. అందుకోసం, ఈ జగత్తు యావత్తూ పాంక్తం ఎలా అయిందో చెప్తున్నారు. (6వ అనువాకంలో బ్రహ్మమును మనోమయునిగా ఉపాసించడం బోధించారు. అనగా, అక్కడ బ్రహ్మము యొక్క విశేషణాలు జ్ఞానేంద్రియములు గ్రహించలేనివి కాబట్టి, ఆ ఉపాసనలు ఉన్నత స్థాయి సాధకుని కోసం చెప్పినవి. ఇప్పుడు, ఈ 7వ అనువాకంలో ఉపాసన చేసే బ్రహ్మము యొక్క విశేషణలు జ్ఞానేంద్రియాలు గ్రహించగలిగేవి. కాబట్టి, ఈ ఉపాసన కింది స్థాయి సాధకుని దృష్టిలో పెట్టుకొని చెప్పినది.)

పృథివ్యన్తరిక్షం ద్యౌర్దిశోఽవాన్తరదిశః । అగ్నిర్వాయురాదిత్యశ్చన్ద్రమా నక్షత్రాణి ।

ఆప ఓషధయో వనస్పతయ ఆకాశ ఆత్మా । ఇత్యధిభూతమ్ । అథాధ్యాత్మమ్ ।

ప్రాణో వ్యానోఽపాన ఉదానః సమానః । చక్షుః శ్రోత్రం మనో వాక్ త్వక్ ।

చర్మ మాగ్ంసగ్ం స్నావాస్థి మజ్జా । ఏతదధివిధాయ ఋషిరవోచత్ ।

పాఙ్క్తం వా ఇదగ్ం సర్వమ్ । పాఙ్క్తేనైవ పాఙ్క్తగ్ం స్పృణోతీతి ।। ॥ 1-7-1 ॥

॥ ఇతి సప్తమోఽనువాకః ।।

మంత్రార్థం – భూమి, ఆకాశం, స్వర్గం, దిక్కులు మరియు దిక్కుల మధ్యభాగాలు. అగ్ని, వాయువు, ఆదిత్యుడు, చంద్రుడు, మరియు నక్షత్రాలు. నీరు, ఓషధులు, చెట్లు, ఆకాశం మరియు విరాట్. ఇవి ప్రకృతి సంబంధమైన అంశాలు. ఇక వ్యక్తి సంబంధమైన అంశాలు. ప్రాణ, వ్యాన, అపాన, ఉదాన మరియు సమానాలు. కన్ను, చెవి, మనసు, వాక్కు మరియు

స్పర్శేంద్రియం. చర్మము, మాంసము, కండరాలు, ఎముకలు మరియు మజ్జ. ఇదంతా భావనచేసి, ఋషి అంటున్నాడు, 'ఇదంతా అయిదు అంశాలతో కూడినదే. (వ్యక్తిపరమైన) అయిదేసింటితో (విరాట్ పరమైన) అయిదేసి నింపబడినవి.'

శంకరుల భాష్యం

పృథివీ అంతరిక్షం ద్యౌః దిశః అవాంతరదిశః ఇతి లోకపాంక్తం . అగ్నిః వాయుః ఆదిత్యః చంద్రమాః నక్షత్రాణి ఇతి దేవతాపాంక్తం . ఆపః ఓషధయః వనస్పతయః ఆకాశః ఆత్మా ఇతి భూతపాంక్తం . ఆత్మేతి విరాట్ , భూతాధికారాత్ . ఇత్యధిభూతమితి అధిలోకాధిదైవతపాంక్తద్వయోపలక్షణార్థం , లోకదేవతాపాంక్తయోర్ద్వయోశ్చాభిహితత్వాత్ . అథఅనంతరం అధ్యాత్మం పాంక్తత్రయముచ్యతే - ప్రాణాది వాయుపాంక్తం . చక్షురాది ఇంద్రియపాంక్తం . చర్మాది ధాతుపాంక్తం . ఏతావద్ధీదం సర్వమధ్యాత్మం బాహ్యం చ పాంక్తమేవ ఇతి ఏతత్ ఏవం అధివిధాయ పరికల్ప్య ఋషిః వేదః ఏతద్దర్శనసంపన్నో వా కశ్చిదృషిః అవోచత్ ఉక్తవాన్ . కిమిత్యాహ - పాంక్తం వా ఇదం సర్వం పాంక్తేనైవ ఆధ్యాత్మికేన, సంఖ్యాసామాన్యాత్ , పాంక్తం బాహ్యం స్పృణోతి బలయతి పూరయతి ఏకాత్మతయోపలభ్యత ఇత్యేతత్ . ఏవం పాంక్తమిదం సర్వమితి యో వేద, స ప్రజాపత్యాత్మైవ భవతీత్యర్థః.

.. ఇతి సప్తమానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

భూమి, అంతరిక్షం, స్వర్గం, (ప్రాథమిక) దిక్కులు మరియు దిక్కుల మూలలు ఇవన్నీ లోకాలకు సంబంధించిన అయిదు అంశాల సమూహాలు (లోక పాంక్తం). అగ్ని, వాయువు, సూర్యుడు, చంద్రుడు మరియు నక్షత్రాలు ఇవన్నీ భాసించే అయిదు దేవతా సమూహాలు (జ్యోతులు)(దేవతా పాంక్తం). నీరు, ఓషధులు, వృక్షాలు, ఆకాశం మరియు ఆత్మ అనేవి అయిదు ప్రకృతికి సంబంధించిన విషయాలు (భూత పాంక్తం). ఇక్కడ సందర్భం ప్రకృతికి సంబంధించింది కాబట్టి, ఆత్మ అనగా విరాట్ (స్థూల విరాట్ స్వరూపం). 'ఇతి అధిభూతమ్' ఇది ప్రకృతి విషయాలకు సంబంధించినది. ఈ మాట ఎందుకన్నారంటే, ముందు చెప్పిన లోక పాంక్తాలు, దేవతా పాంక్తాలు కూడా ప్రకృతి లక్షణాలకు సారూప్యత కలవి కాబట్టి, ఈ రెండు పాంక్తాలను కలుపుకొని (మొత్తము మూడు పాంక్తములను కలిపి) అధిభూతమని అంటే ప్రకృతి విషయాలకు సంబంధించినవని అంటున్నారు. 'అథ' ఆ తరువాత, 'అధ్యాత్మమ్' వ్యక్తికి సంబంధించిన మూడు పాంక్త సమూహ విషయాలు చెప్తున్నారు. ప్రాణం మొదలైన అయిదు విషయాలను వాయు పాంక్తమని, చక్షువుతో మొదలయ్యే అయిదు విషయాలను ఇంద్రియపాంక్తమని, చర్మంతో మొదలైన అయిదు విషయాలను ధాతుపాంక్తమని అంటారు. ఇవి వ్యక్తికి సంబంధించినవి. వ్యక్తికి బాహ్యమైనవి కూడా పాంక్తములే. కాబట్టి, 'ఏతత్ అధివిధాయ' ఈ విధంగా భావించిన, 'ఋషి' అంటే శ్రుతి లేదా ఈ రకమైన దర్శనాన్ని కలిగిన ఋషి, 'అవోచత్' అన్నాడు. ఏమని? అదే చెప్తున్నారు. 'పాఙ్క్తమ్ వై ఇదమ్ సర్వమ్' ఇది అంతా అయిదు అంశాలతో కూడినది, 'పాఙ్క్తేన ఏవ' అయిదింటి ద్వారా అంటే వ్యక్తికి సంబంధించిన విషయ సమూహాల వల్ల, 'పాఙ్క్తమ్' (బాహ్యమైన) అయిదేసి విషయ సమూహాలు, 'స్పృణోతి' బలపడుతున్నాయి. అంటే, సారూప్యత కలిగినవని తెలియబడుతున్నాయి. ఈ బాహ్యమైన పాంక్తాలను తెలుసుకొన్నవాడు ప్రజాపతితో సారూప్యతను పొందుతాడు

అని అభిప్రాయం. {జగత్తు యావత్తూ, అయిదు అన్న సూత్రం మీద నిర్మించబడిన, పాంక్తమని తెలుసుకొన్న ఋషి బ్రహ్మం నుండి మొక్క వరకూ సర్వమూ పాంక్తం కాక మరొకటి లేదన్నాడు. సంఖ్యలోని ఈ సారూప్యత వల్ల, ఆధ్యాత్మిక పాంక్తములు ఆధిభూత పాంక్తములను బలపరుస్తున్నాయి. అంటే అంతరంగ పాంక్తం బహిరంగ పాంక్తంగా మారుతుంది. – సాయనభాష్యం}. [క్రింది స్థాయి విషయాన్ని ఉన్నత స్థాయి విషయంగా భావన చేయాలన్న సూత్రం ప్రకారం అంతరంగ పాంక్తాన్ని బహిరంగ పాంక్తంగా ఉపాసించాలని అభిప్రాయం. – ఆనందగిరి టీక.]

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 8వ అనువాకము

శంకరుల భాష్యం

వ్యాహృత్యాత్మనో బ్రహ్మణ ఉపాసనముక్తమ్ . అనన్తరం చ పాఙ్క్తస్వరూపేణ తస్యైవోపాసనముక్తమ్ . ఇదానీం సర్వోపాసనాఙ్గభూతస్య ఓఙ్కారస్యోపాసనం విధిత్స్యతే . పరాపరబ్రహ్మదృష్ట్యా హి ఉపాస్యమాన ఓఙ్కారః శబ్దమాత్రోఽపి పరాపరబ్రహ్మప్రాప్తిసాధనం భవతి ; స హ్యాలమ్బనం బ్రహ్మణః పరస్యాపరస్య చ, ప్రతిమేవ విష్ణోః, 'ఏతేనైవాఽఽయతనేనైకతరమన్వేతి' (ప్ర. ఉ. 5 . 2) ఇతి శ్రుతేః .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

శ్రుతి బ్రహ్మోపాసనను మొదట వ్యాహృతి రూపంగాను (5వ, 6వ అనువాకాలలో), తరువాత పాంక్త విధానంగాగాను (7వ అనువాకంలోనూ) ఉపాసించడాన్ని బోధించింది. ఇక, అన్నిరకాలైన ఆరాధనలో ఉపయుక్తమైన ఓంకారాన్ని ప్రతీకగా చేసుకొని ఉపాసించే విధానాన్ని బోధిస్తోంది. నిర్గుణ పరబ్రహ్మాన్ని లేదా సగుణబ్రహ్మాన్ని ఉపాసించేటప్పుడు, 'ఓం' కేవలం ఒక శబ్దమైనప్పటికీనీ, అది నిర్గుణ పరబ్రహ్మాన్ని లేదా సగుణబ్రహ్మాన్ని పొందేందుకు సాధనమౌతుంది. సాలగ్రామంలో విష్ణువు ఎలాగైతే కొలువై ఉంటాడో అలాగే, నిర్గుణ పరబ్రహ్మకు మరియు సగుణ బ్రహ్మకు కూడా ఓంకారమే నివాసస్థానం. అందుకే శ్రుతి 'తస్మాద్విద్వానేతేనైవాఽఽయతనేనైకతరమన్వేతి' (ప్ర.ఉ. 5-2) అని అంటోంది.

(ప్రణవాన్ని అందరూ ఉన్నతమైనదిగా భావిస్తారు. ప్రణవం ప్రస్తావన లేని బ్రహ్మోపాసనను విజ్ఞులు అంగీకరించరు. ప్రణవం ద్వారానే బ్రహ్మోపాసన బోధింపబడుతుంది. ప్రణవం కేవలం శబ్దం అన్నది వాస్తవమైనప్పటికీ, జడమైన కారణంగా తన గురించిన ఆరాధన తాను గ్రహించలేనిదైనప్పటికీ, ఆరాధించబడే విగ్రహం లాగానే, అన్ని రకాల కర్మలను గ్రహించి వాటి ఫలితాలనిచ్చే ఈశ్వరత్వమే అది.

7వ అనువాకంలో పృథివి మొదలైన స్థూలభూతాలుగా పరిణమించిన బ్రహ్మాన్ని ఉపాసించే విధానం చెప్పారు. ఇది అధమస్థాయి సాధకులకు ప్రయోజనం కలిగిస్తుంది. 6వ అనువాకంలో మనసు వంటి సూక్ష్మరూపాలుగా పరిణామం చెందిన బ్రహ్మాన్ని ఉపాసించడం బోధించారు. ఇది కొంతమేరకు సూక్ష్మమైన సత్యాలను అవగాహన చేసుకోగలిగిన మధ్యమస్థాయి సాధకులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఇపుడీ 8వ అనువాకంలో ఉన్నతస్థాయి సాధకుల కొరకు, వేదాంతంలో ప్రకటించబడిన ప్రణవంతో ఉద్దేశించబడిన శుద్ధబ్రహ్మోపాసన చెప్పబోతున్నారు.)

ఓమితి బ్రహ్మ । ఓమితీదగ్ం సర్వం । ఓమిత్యేతదనుకృతిర్హ స్మ వా అప్యో శ్రావయేత్యాశ్రావయన్తి । ఓమితి సామాని గాయన్తి । ఓగ్ంశోమితి శస్త్రాణి శగ్ంసన్తి । ఓమిత్యధ్వర్యుః ప్రతిగరం ప్రతిగృణాతి । ఓమితి బ్రహ్మ ప్రసౌతి । ఓమిత్యగ్నిహోత్రమనుజానాతి । ఓమితి బ్రాహ్మణః ప్రవక్ష్యన్నాహ బ్రహ్మోపాప్నవానీతి । బ్రహ్మైవోపాప్నోతి ॥ ॥ 1-8-1 ॥

॥ ఇత్యష్టమోఽనువాక ॥

మంత్రార్థం – ఓం అనేది బ్రహ్మము. ఓం అనగా ఇదంతా. 'ఓం' అంటే అనుసరణ శబ్దమని ప్రతీతి. 'ఓం'ను ఉచ్చరించిన తర్వాతనే పాఠాన్ని ప్రారంభిస్తారు. 'ఓం'తోనే సామలను గానం చేస్తారు. 'ఓం శోం' అంటూనే అన్నింటిని స్తుతిస్తారు. 'ఓం' అని అధ్వర్యుడు అంగీకారం తెలుపుతాడు. 'ఓం' అని బ్రహ్మ ఆమోదిస్తాడు. 'ఓం' అంటూ అగ్నిలో హవిస్సులు ఇవ్వడానికి అనుమతిస్తారు. అధ్యయనం చేయబోయే బ్రాహ్మణుడు 'ఓం' అని ప్రారంభిస్తాడు. 'బ్రహ్మమును పొందుదును గాక' అని కోరుకొని బ్రహ్మమును నిజంగా పొందుతాడు.

శంకరుల భాష్యం

ఓమితి, ఇతిశబ్దః స్వరూపపరిచ్ఛేదార్థః ; ఓం ఇత్యేతచ్ఛబ్దరూపం బ్రహ్మ ఇతి మనసా ధారయేత్ ఉపాసీత ; యతః ఓం ఇతి ఇదం సర్వం హి శబ్దస్వరూపమోఙ్కారేణ వ్యాప్తమ్ , 'తద్యథా శఙ్కునా' (ఛా. ఉ. 2 . 23 . 3) ఇతి శ్రుత్యన్తరాత్ . 'అభిధానతన్త్రం హ్యభిధేయమ్' ఇత్యతః ఇదం సర్వమోఙ్కార ఇత్యుచ్యతే . ఓఙ్కారస్తుత్యర్థ ఉత్తరో గ్రన్థః, ఉపాస్యత్వాత్తస్య . ఓం ఇత్యేతత్ అనుకృతిః అనుకరణమ్ . కరోమి యాస్యామి చేతి కృతముక్త ఓమిత్యనుకరోత్యన్యః, అతః ఓఙ్కారోఽనుకృతిః . హ స్మ వై ఇతి ప్రసిద్ధార్థద్యోతకాః . ప్రసిద్ధం హ్యోఙ్కారస్యానుకృతిత్వమ్ . అపి చ ఓశ్రావయ ఇతి ప్రైషపూర్వమాశ్రావయన్తి ప్రతిశ్రావయన్తి . తథా ఓం ఇతి సామాని గాయన్తి సామగాః . ఓం శోమితి శస్త్రాణి శంసన్తి శస్త్రశంసితారోఽపి . తథా ఓం ఇతి అధ్వర్యుః ప్రతిగరం ప్రతిగృణాతి . ఓం ఇతి బ్రహ్మ ప్రసౌతి అనుజానాతి . ఓం ఇతి అగ్నిహోత్రమ్ అనుజానాతి జుహోమీత్యుక్తే ఓం ఇత్యేవ అనుజ్ఞాం ప్రయచ్ఛతి . ఓం ఇత్యేవ బ్రాహ్మణః ప్రవక్ష్యన్ ప్రవచనం కరిష్యన్ అధ్యేష్యమాణః ఓమిత్యాహ ఓమిత్యేవ ప్రతిపద్యతే అధ్యేతుమిత్యర్థః ; బ్రహ్మ వేదమ్ ఉపాప్నవాని ఇతి ప్రాప్నుయాం గ్రహీష్యామీతి ఉపాప్నోత్యేవ బ్రహ్మ . అథవా, బ్రహ్మ పరమాత్మానమ్ ఉపాప్నవానీత్యాత్మానం ప్రవక్ష్యన్ ప్రాపయిష్యన్ ఓమిత్యేవాహ . స చ తేనోఙ్కారేణ బ్రహ్మ ప్రాప్నోత్యేవ . ఓఙ్కారపూర్వం ప్రవృత్తానాం క్రియాణాం ఫలవత్త్వం యస్మాత్ , తస్మాదోఙ్కారం బ్రహ్మేత్యుపాసీతేతి వాక్యార్థః ..

.. ఇత్యష్టమానువాకభాష్యమ్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'ఓమ్ ఇతి' అన్నప్పుడు 'ఓమ్' అన్నపదం యొక్క ప్రత్యేకతను (దాని అర్థాన్ని కాదు) సూచించడం కోసం 'ఇతి' అన్నపదాన్ని ఉపయోగించారు. ఓమ్ అనే శబ్ద రూపమైన బ్రహ్మను మనసులో స్థిరం చేసుకొని ఉపాసించాలి. ఎందుకనగా, 'ఓమ్ ఇతి ఇదమ్ సర్వమ్' శబ్ద స్వరూపంగా ఉన్న ఇదంతా ఓంకారంచే వ్యాపించబడింది కాబట్టి. వేరొక శ్రుతి ఇలా చెప్పింది. 'ఓంకారః సమ్ప్రాస్రవత్తద్యథా శఙ్కునా సర్వాణి పర్ణాని

సంతృణ్ణాన్యేవమోఙ్కారేణ సర్వా వాక్సంతృణ్ణోఙ్కార ఏవేదగ్ం సర్వమోఙ్కార ఏవేదగ్ం సర్వమ్' (ఛాం.ఉ. 2-23-3). ఏదైనా పేర్కొనదగిన విషయాలు పేర్ల మీద ఆధారపడినట్లుగా, ఇదంతా ఓంకారమే అని అంటున్నారు. [ఓంకారానికి, బ్రహ్మనికి ఉన్న పోలికల విషయంలో ఒక పోలిక ఏమంటే, బ్రహ్మము లాగానే ఓంకారం కూడా సర్వానికి మూలం. - ఆనందగిరి టీక]. (మంత్రంలో) మిగిలిన భాగమంతా ఓంను స్తుతించే ప్రయత్నమే. ఎందుకంటే, ఉపాసించవలసింది ఓంని కనుక. {'తస్య వాచక ప్రణవః' అని పతంజలి తన యోగ సూత్రాలలో ఉదహరించినట్లుగా, ఓంకారము తప్ప మిగిలినది ఏదీ పరమాత్మయొక్క ప్రతీక కాదు. ఇక్కడ ఉపాస్యము (ఉపాసించ తగినది) ఓంకారముచేత సూచించబడే బ్రహ్మము తప్ప మరొకటి కాదు. పృథివి లేదా మనసు వంటి ఉపాధుల గురించి (ఈ ఉపాసనలో) ఆలోచించరాదు. అంటే, ఓంకారాన్ని మాత్రమే ఉచ్చరిస్తూ, దానిచే సూచించబడే బ్రహ్మన్ని ధ్యానించాలి. ఓంకారం బ్రహ్మనికి ఎందువల్ల ప్రతీక అయిందో చెప్పడానికి శ్రుతి ఇలా ఉపక్రమిస్తోంది. ఓంకారంలోనే నామరూపాత్మకమైన విశ్వమంతా అవగతమౌతుంది. దానిలో అన్ని పదాలూ ఇమిడి ఉంటాయని పైన ఉదహరించిన ఛాందోగ్యోపనిషత్ పాఠం తెలియపరుస్తోంది. ఇదంతా 4వ అనువాకం భాష్యంలో ప్రస్తావించారు. అలా, అన్నింటా ఉన్న ప్రణవాన్ని, అన్నింటా నిండియున్న బ్రహ్మనికి ప్రతీకగా చెప్పవచ్చు}. 'ఓం' అంటే అనుసరణ పదం లేదా అనుకృతి (అలాగే అన్నట్లుగా). నేను చేస్తాను, నేను వెడతాను అని ఒకడు అన్నప్పుడు, ఆ కర్మను ఆమోదించే మరొకడు 'ఓం' అంటూ ఆ కర్మను అనుమతిస్తాడు. 'హ', 'స్మ', 'వై' పదాలు బాగా తెలిసినది అన్నదాన్ని సూచిస్తాయి. అంటే, నిజానికి 'ఓం' అనేది అంగీకారాన్ని తెలిపే పదమనే విషయం బాగా తెలిసినదే అని అభిప్రాయం. 'అపి' మరింకా, 'ఓ శ్రావయ ఇతి ఓం' అంటే పఠించమని ఆదేశిస్తూ ఓంకారాన్ని ఉచ్చరించినపుడు, 'ఆశ్రావయన్తి' అంటూ పఠిస్తారు. అలాగే, సామగానం చేసేవారు 'ఓం'తో సామగానాన్ని ప్రారంభిస్తారు. (స్వరయుక్తమైన ఋక్ మంత్రాలను సామలు అంటారు. అలా స్వరయుక్తం కానివాటిని శస్త్రాలంటారు.) శస్త్రాలను ఉచ్చరించేవారు వారు కూడా, 'శస్త్రాణి' శస్త్రాలను, 'ఓం శోం ఇతి' అంటే ఓం శోం అనే పదాలను ఉచ్చరించి, 'శంసన్తి' ప్రయోగిస్తారు. ('శం', అంటే జ్ఞానం, 'ఓం శోం' లోని 'శోం'గా మారింది. ప్రధాన ఋత్విక్కు యొక్క ఆదేశాలను అంగీకరిస్తూ అలా ఉచ్చరిస్తారు). అలాగే, అధ్వర్యుడు 'ఓం ఇతి' ఓం అని, 'ప్రతిగరమ్' ఉత్సాహపరిచే వాక్యాలను, 'ప్రతిగృణాతి' ఉచ్చరిస్తాడు. 'బ్రహ్మ' (బ్రహ్మ అని పిలువబడుతూ, సకల వేదములు తెలిసినవాడు, యాగాన్ని పర్యవేక్షించే ఋత్విక్కుడు), 'ఓం ఇతి' ఓం అని, 'ప్రసౌతి' ఆమోదిస్తాడు, ఆదేశరూపంగా తన అంగీకారాన్ని తెలుపుతాడు. యజమాని తాను హవిస్సును ఇవ్వబోతున్నానని అన్నప్పుడు, 'ఓమ్ ఇతి అగ్నిహోత్రమ్ అనుజానాతి' అంటే అతడు అగ్నిహోత్రంలో హవిస్సు సమర్పణకు 'ఓం' అంటూ అనుమతిస్తాడు. 'బ్రాహ్మణః' బ్రాహ్మణుడు, 'ప్రవక్ష్యన్' శాస్త్ర పఠనాన్ని ప్రారంభించేముందు లేదా శాస్త్రాధ్యయనం చేయబోయే ముందు, 'ఓమ్ ఇతి' ఓం అని, 'ఆహ' ఉచ్చరిస్తాడు. 'బ్రహ్మ' అంటే వేదాలను, 'ఉపాప్నవాని ఇతి' పొందాలి అనే సంకల్పంతో అతడు అధ్యయనం కోసం ఓంను ఆశ్రయిస్తాడు. 'ఉపాప్నోతి ఏవ బ్రహ్మ' వేదాలపై అధికారాన్ని పొందుతాడు. లేదా, 'బ్రహ్మ' అంటే పరమాత్మను, 'ప్రవక్ష్యన్' పొందాలనుకొనే వాడు, 'ఉపాప్నవాని ఇతి' పరమాత్మను పొందుదుననే అభిప్రాయంతో, 'ఓం ఇతి ఆహ' ఓంకారాన్ని ఉచ్చరిస్తాడు. 'బ్రహ్మ ఉపాప్నోతి ఏవ' ఓంకారముతో మాత్రమే, అతడు బ్రహ్మత్వాన్ని పొందుతాడు.

ఓంకారంతో మొదలయ్యే అన్ని కార్యాలూ ఫలితాలనిస్తాయి కాబట్టి, ఓంకారాన్నే బ్రహ్మముగా ధ్యానించాలి అని ఈ మొత్తం పాఠానికి అర్థం.

['ఓం' అనేది అన్ని విషయాలతోనూ సంబంధం కలిగి ఉన్నదని చెపుతూ, శ్రుతి వైదిక కార్యంలోని కొన్ని అంశాలను ఉదహరిస్తోంది. దర్శ, పూర్ణమాస మరియు ఇతర వైదిక క్రతువులలో, అగ్నీధ్రుని ఆదేశించే సందర్భంలో అధ్వర్యులు (యజుర్వేద కర్మకాండను నిర్వహించే ఋత్విక్కులు) 'శ్రావయ' అనే మంత్రాన్ని ఉచ్చరిస్తారు. ఈ ఆదేశం 'అ'కారంతోగాని, లేదా 'ఓ' కారంతోగాని లేదా 'ఓం'కారంతోగాని ప్రారంభించవచ్చని ఆపస్తంబులు (ఆపస్తంబ సూత్రాలలో) అన్నారు. శ్రుతి ఇక్కడ వీటిలో రెండవదాన్ని ('ఓ' కారాన్ని) ఎంచుకొంది. మంత్రంలోని 'ఓ' కారం అగ్నీధ్రుడిని ఉద్దేశించినది. కాబట్టి, మంత్రానికి అర్థం, 'ఓ అగ్నీధ్రా, హవిస్సు సమర్పించబడబోతోందని దేవతలకు తెలియజేయి' అని. మంత్రంలోని 'ఓ'కారం, 'ఓం'కారము వంటిదే. ఆదేశాన్ని సూచించే 'ఓ శ్రావయ' శబ్దం, 'ఓం'ని పోలిఉంది. ఎందుకంటే, రెండింటిలోనూ 'ఓ' అక్షరముంది కనుక. ప్రణవంలో 'ఓ' అక్షరం భాగమని అందరికీ తెలిసినదే. ఆవిధంగా, అధ్వర్యుల 'ఓ' అనే అదేశం, 'ఓం'లోని భాగమే. కనుక, సామలను గానం చేసే ఉద్గాత్రులు, ప్రణవాన్ని ఉచ్చరించిన తర్వాత సామలను గానం చేస్తారు. అలాగే, ఋగ్వేద ఋత్విక్కులైన హోత్రులు ఋక్కులను 'ఓం శోం' అంటూ ఉచ్చరించి ఋక్కులను పఠిస్తారు. ఋక్కుల పఠనానికి అధ్వర్యుని అనుమతి కోరుతూ హోత్రులు 'శోంశఓం' అంటారు. ఇక్కడ 'శోం' మొదటి అక్షరం, 'ఓం' చివరిది. వాటి రెండింటినీ కలిపి శ్రుతి 'ఓం శోం' అని హోత్రులు ప్రార్థిస్తారని చెప్పింది. హోత్రి ఋక్కులు పఠించగా, అధ్వర్యుడు 'ప్రతిగర' మనబడే అభినందనాన్ని పలుకుతాడు. ఆ అభినందన పదాన్ని పలికిన తర్వాత, అధ్వర్యుడు 'ఓం' అని ఉచ్చరిస్తాడు. ఋక్కు మధ్యలో, అంటే మంత్రంలో మొదటిభాగం ముగియగానే, అధ్వర్యుడు అభినందనలు తెలుపుతూ 'ఓ హోత్రీ, మంత్రం యొక్క ప్రథమభాగ పఠనం మమ్మానందింప చేసింది' అని అంటాడు. మంత్రం పూర్తి కాగానే, 'ప్రతిగర' లేదా అభినందన పదాన్ని ప్రణవంతో ప్రారంభించి ఉచ్చరిస్తాడు. ఆ ప్రణవోచ్చారణ, పఠించబడిన మంత్రాన్ని ఆమోదించడాన్ని సూచిస్తుంది. అలా 'ప్రతిగరంలో' ప్రణవం ఉంటుంది. మూడు వేదాలలో చెప్పిన క్రతువుల నిర్వహణ గురించి తెలిసిన వాడు 'బ్రహ్మ' (ఋత్విక్కు). ఇతర ఋత్విక్కులను వారి వారి కర్తవ్యాలను (అంటే పవిత్ర జలాలను చిలకరించడం వంటి కర్మలను) నిర్వహించమని కోరే సమయంలో, తన ఆదేశాలను ప్రణవంతో ప్రారంభం చేస్తాడు. అగ్నిహోత్ర హోమం సందర్భంలో, పాలపాత్రనుండి పాలను గరిటెతో సేకరించి 'అగ్నిహోత్ర హవని' అనే పాత్రలో పోసేటప్పుడు, యజమాని అనుమతిని 'ఓం' అంటూ ఇలా కోరుతాడు. 'ఓం. దేవతలకై హవిస్సును తీసుకొనవచ్చునా?' యజమాని అందుకు అంగీకార సూచకంగా 'ఓం' అని ఉచ్చరిస్తాడు. అదే విధంగా, బ్రహ్మయజ్ఞం సందర్భంలో అంటే వేదాధ్యయనంలో నిమగ్నమయ్యే సందర్భంలో, బ్రాహ్మణుడు ప్రణవ ఉచ్చారణతో అధ్యయనాన్ని ప్రారంభిస్తాడు. అలా వైదిక క్రతువులలోని అనేక సందర్భాలను ఉదహరించడం ద్వారా, ఓంకారం సర్వత్రా వ్యాపించియున్నదని నిరూపణ చేస్తున్నారు. - సాయన భాష్యం].

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 9వ అనువాకము

శంకరుల భాష్యం

విజ్ఞానాదేవాప్నోతి స్వారాజ్యమిత్యుక్తత్వాత్ శ్రౌతస్మార్తానాం కర్మణామానర్థక్యం ప్రాప్తమిత్యేతన్మా ప్రాపదితి కర్మణాం పురుషార్థం ప్రతి సాధనత్వప్రదర్శనార్థ ఇహోపన్యాసః -

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

కేవలం విజ్ఞానమాత్రం చేతనే స్వారాజ్యాన్ని సాధిస్తాడని చెప్పడం వల్ల, శ్రుతి స్మృతులలో చెప్పిన ఉపాసనలు ప్రయోజనం లేనివిగా అన్పిస్తాయి. అటువంటి దురభిప్రాయాన్ని నివారించడానికే, (ఉపాసనలు) పురుషార్థాలను పొందేందుకు తోడ్పడుతాయని చూపేందుకు ఇక్కడ ఉపాసనలను వివరించడం జరిగింది.

ఋతం చ స్వాధ్యాయప్రవచనే చ ।

సత్యం చ స్వాధ్యాయప్రవచనే చ ।

తపశ్చ స్వాధ్యాయప్రవచనే చ ।

దమశ్చ స్వాధ్యాయప్రవచనే చ ।

శమశ్చ స్వాధ్యాయప్రవచనే చ ।

అగ్నయశ్చ స్వాధ్యాయప్రవచనే చ ।

అగ్నిహోత్రం చ స్వాధ్యాయప్రవచనే చ ।

అతిథయశ్చ స్వాధ్యాయప్రవచనే చ ।

మానుషం చ స్వాధ్యాయప్రవచనే చ ।

ప్రజా చ స్వాధ్యాయప్రవచనే చ ।

ప్రజనశ్చ స్వాధ్యాయప్రవచనే చ ।

ప్రజాతిశ్చ స్వాధ్యాయప్రవచనే చ ।

సత్యమితి సత్యవచా రథీతరః ।

తప ఇతి తపోనిత్యః పౌరుశిష్టిః ।

స్వాధ్యాయప్రవచనే ఏవేతి నాకో మౌద్గల్యః ।

తద్ధి తపస్తద్ధి తపః ।। ।। 1-9-1 ।।

।। ఇతి నవమోఽనువాకః ।।

మంత్రార్థం – ఋతాన్ని, సత్యాన్ని, తపస్సును, దమమును, శమమును, అగ్నులను, అగ్నిహోత్రాది కర్మలను, అతిథులను, మానవులను, సంతానాన్ని, వంశవృద్ధిని, జాతిని, వీటన్నింటిని వేదాధ్యయనంతో పాటు మరియు ప్రవచనాలతో పాటు (ఉపాసకుడు కర్తవ్యాలుగా ఆచరించాలి లేదా ఆదరించాలి). (వీటిని) రథీతరుని కుమారుడైన సత్యఽవచసుడు సత్యమని, పురుశిష్టుని కుమారుడైన తపోనిత్యుడు తపమని, మౌద్గల్యుని కుమారుడైన 'నాక' అనే పేరుగలవాడు స్వాధ్యాయప్రవచనమే అని నిర్ణయించినా, అది నిశ్చయంగా తపస్సే, నిశ్చయంగా తపస్సే.

శంకరుల భాష్యం

ఋతమితి వ్యాఖ్యాతమ్ . స్వాధ్యాయః అధ్యయనమ్ . ప్రవచనమధ్యాపనం బ్రహ్మయజ్ఞో వా . ఏతాని ఋతాదీని, అనుష్ఠేయాని ఇతి వాక్యశేషః . సత్యం సత్యవచనం యథావ్యాఖ్యాతార్థం వా . తపః కృచ్ఛ్రాది . దమః బాహ్యకరణోపశమః . శమః అన్తఃకరణోపశమః . అగ్నయశ్చ ఆధాతవ్యాః . అగ్నిహోత్రం చ హోతవ్యమ్ . అతిథయశ్చ పూజ్యాః . మానుషమితి లౌకికః సంవ్యవహారః . తచ్చ యథాప్రాప్తమనుష్ఠేయమ్ . ప్రజా చ ఉత్పాద్యా . ప్రజనశ్చ ప్రజననమ్ ; ఋతౌ భార్యాగమనమిత్యర్థః . ప్రజాతిః పౌత్రోత్పత్తిః ; పుత్రో నివేశయితవ్య ఇత్యేతత్ . సర్వైరేతైః కర్మభిర్యుక్తస్యాపి స్వాధ్యాయప్రవచనే యత్నతోఽనుష్ఠేయే ఇత్యేవమర్థం సర్వేణ సహ స్వాధ్యాయప్రవచనగ్రహణమ్ . స్వాధ్యాయాధీనం హ్యర్థజ్ఞానమ్ . అర్థజ్ఞానాధీనం చ పరం శ్రేయః . ప్రవచనం చ తదవిస్మరణార్థం ధర్మవృద్ధ్యర్థం చ . తతః స్వాధ్యాయప్రవచనయోరాదరః కార్యః . సత్యమితి సత్యమేవానుష్ఠేయమితి సత్యవచాః సత్యమేవ వచో యస్య సోఽయం సత్యవచాః, నామ వా తస్య ; రాథీతరః రథీతరసగోత్రః రాథీతర ఆచార్యో మన్యతే . తప ఇతి తప ఏవ కర్తవ్యమితి తపోనిత్యః తపసి నిత్యః తపఃపరః, తపోనిత్య ఇతి వా నామ ; పౌరుశిష్టిః పురుశిష్టస్యాపత్యం పౌరుశిష్టిరాచార్యో మన్యతే . స్వాధ్యాయప్రవచనే ఏవ అనుష్ఠేయే ఇతి నాకో నామతః ముద్గలస్యాపత్యం మౌద్గల్య ఆచార్యో మన్యతే . తద్ధి తపస్తద్ధి తపః . యస్మాత్స్వాధ్యాయప్రవచనే ఏవ తపః, తస్మాత్తే ఏవానుష్ఠేయే ఇతి . ఉక్తానామపి సత్యతపఃస్వాధ్యాయప్రవచనానాం పునర్గ్రహణమాదరార్థమ్ ..

..ఇతి నవమానువాకభాష్యమ్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'ఋతమ్' పదం వివరించబడినదే. (బుద్ధి లేదా తెలివిచేత శాస్త్రాలలో బోధించిన విధంగా ఏది సత్యమని భావించబడి, కర్తవ్యార్హమౌతుందో దానినే ఋతం అంటారని ఇంతకు ముందే 1వ అనువాకంలోని ప్రార్థనా శ్లోకానికి ఇచ్చిన వివరణలో నిర్వచించారు). 'స్వాధ్యాయః' వేద శాస్త్రములను (తన శాఖకు సంబంధించిన వేదాన్ని అధ్యయనం చేయడం). ప్రవచన బోధన (శిష్యులకు బోధించడం) చేయడం లేదా బ్రహ్మ యజ్ఞం (వేదాలను ప్రతిదినం పఠించడం). ఈ ఋతం, మొదలైన వాటిని అభ్యసించాలి అని వాక్యాన్ని పూర్తి చేసుకోవాలి. మరియు, 'సత్యమ్' అనగా నిజాన్ని పలకడం లేదా ముందే (1వ అనువాకంలో) చెప్పినట్లు ఋతంగా భావించబడిన దానిని వాక్కుతోనూ, శరీరంతోనూ ఆచరించడం. 'తపః' శారీరికంగా శ్రమించడం, మొదలైనవి. 'దమః' బాహ్యేంద్రియ నిగ్రహం. 'శమః' అంతరింద్రియాల (మనసు) నిగ్రహం. 'అగ్నయః' అగ్నులను వ్రేల్చడం. మరియు, 'అగ్నిహోత్రమ్' అగ్నిలో హవిస్సును హోమం చేయడం వంటి కర్మలు.

మరియు, 'అతిథయః' అతిథులను సేవించడం. 'మానుషమ్' అంటే లౌకికమైన బాధ్యతలను వ్యవహారాలను చక్కగా ఆయా సందర్భాలకు తగినట్లు నిర్వహించడం. 'ప్రజా' సంతానోత్పత్తి. 'ప్రజనః చ' మరియు భావికాలంలో సంతతిని వృద్ధి చేయడం. అంటే అనుకూల ఋతుకాలాలలో భార్యాసంగమం అని అభిప్రాయం. 'ప్రజాతిః' మనుమలను పెంచడం అంటే, కుమారునికి వివాహం చేయడం. ఈ చెప్పిన కార్యాలన్నింటిలో నిమగ్నమై ఉండి కూడా, వేదాధ్యయనంలోనూ మరియు అధ్యయనం చేసిన దానిని శిష్యులకు బోధించడంలోను ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉండాలి. ఈ విషయాన్ని నొక్కిచెప్పేందుకే, ఈ కర్తవ్యాలొక్కక్క దానికి విడివిడిగా స్వాధ్యాయ, ప్రవచనాలను ప్రత్యేకంగా అనుసంధానించి చెప్పారు. వేదాధ్యయనం వల్లనే అర్థ గ్రహణం కలుగుతుంది. ఆ అర్థ గ్రహణం మీదనే అత్యున్నత ఫలితం (ముక్తి) ఆధారపడుతుంది. నేర్చుకొన్న వేద పాఠాన్ని మరచిపోకుండా ఉండడానికి మరియు ధర్మాన్ని పెంపొందించుకోవడానికి వేద ప్రవచనం ఆవశ్యకం. కాబట్టి, స్వాధ్యాయ, ప్రవచనాలపై ఉపాసకుడు మక్కువ చూపాలి. 'రాథీతరః' రథీతర వంశానికి చెందిన రాథీతరుడనే ఆచార్యుడు, 'సత్యవచాః' సత్యమే తన వాక్కుగా గలవాడు లేదా సత్యవచసుడనే పేరుగల వాడు 'సత్యమ్ ఇతి' సత్యమునే, అభ్యసించతగినదని అన్నాడు. 'తపోనిత్యః' నిరంతరం తపాన్ని ఆచరించేవాడు లేదా తపోనిత్యుడని పిలువడే ఆచార్యుడు, 'పౌరుశిష్టిః' పురుశిష్టుని కుమారుడు, 'తపః ఇతి' తపస్సు మాత్రమే అభ్యసించదగినది అన్నారు. 'మౌద్గల్యః' ముద్గలుని కుమారుడు, 'నాకః' నాక అనే పేరుగల ఆచార్యుడు, 'స్వాధ్యాయప్రవచనే ఏవ' స్వాధ్యాయప్రవచనం మాత్రమే అభ్యసించాలని చెప్పారు. 'తత్' అవి, అంటే వేదాధ్యయనం మరియు ప్రవచనాలు, 'హి' నిశ్చయంగా, 'తపః' తపస్సే అయినందున వాటినే అభ్యసించాలి. స్వాధ్యాయ ప్రవచనాలు తపస్సే అయినందుచేత, ముఖ్యంగా అభ్యసించవలసింది స్వాధ్యాయ ప్రవచనాలనే అని అభిప్రాయం. సత్యాన్ని, తపస్సునూ, స్వాధ్యాయ ప్రవచనాన్ని (మిగిలిన వాటితో పాటు) ముందు చెప్పినప్పటికీ, మరోమారు చెప్పడం వాటియొక్క ప్రాధాన్యతను చాటడమే.

(**ఋతం** – ఎవరైనా ఏదైనా విషయం చెప్పాలనుకొన్నప్పుడు, ఆ విషయాన్ని మొదట మనసులో యథాతథంగా గ్రహించి, ఆ తరువాత దానిని సూచించే సరియైన శబ్దం లేదా పదాన్ని ఆలోచిస్తారు. ఋతం అనేది ఒక విషయాన్ని సరిగా వివరించే శబ్దం లేదా పదాన్ని ఆలోచించే మానసిక ప్రక్రియ. **స్వాధ్యాయం** – అవసరమైన అధ్యయనం. మోక్షాన్ని కోరే సాధకుడు ధ్యానాన్ని అభ్యసించేందుకు చేయబడేది మాత్రమే కాదు. సత్యమైన వాక్కును, స్వాధ్యాయ, ప్రవచనాలతోపాటుగా అభ్యసించాలి. **తపస్సు** – ఉపవాసం మరియు ఇతరమైన శారీరక అసౌకర్యం. 'నానశనాత్పరం యద్ధి పరం తపః' (యాజ్ఞిక్యోపనిషత్తు 78) నిరాహారాన్ని మించిన తపస్సు లేదు అని చెప్తోంది. వేరొక చోట 'శ్రుతి, యజ్ఞేన, దానేన, తపసానాశకేన' (బృ.ఉ. 4-4-22) అని ఉపవాసాన్ని తపస్సుకు వేరుగా చూపుతోంది. అందుచేత, ఉపవాసాన్ని ఆచరించలేని వారు, దానం వంటి తపస్సును ఆచరించాలి. దానం నిజానికి తపస్సేనని తైత్తిరీయ సంహిత బోధిస్తోంది. **దమం** – చక్షువు మొదలైన బాహ్యేంద్రియాలను ఇతర విషయాలనుండి నియంత్రించడం. **శమం** – మనసును ఇతర విషయాల గురించి నిగ్రహించడం. **అగ్నులు** – ఆహవనీయము మొదలుగా గల పవిత్ర అగ్నులు. **అగ్నిహోత్ర** – పవిత్రాగ్నులలో ఉదయాస్తమయాలలో ఆహుతులు సమర్పించడం. **అతిథులు** – పౌర్ణమి వంటి ఇతర పర్వదినాలలో తప్ప, మిగిలిన కాలాలలో భిక్షకై పరుల ఇళ్ళకు వచ్చేవారు. **మానుషం** – స్త్రీలను గౌరవించడం,

వివాహాది సందర్భాలలో విధిపూర్వకమైన కర్తవ్యాలను నిర్వహించడం. సామాజిక బాధ్యతలను కూడా, శ్రుతి స్మృతులలో చెప్పినవాటిని ఆచరించినట్లుగానే, నిర్వహించాలి. **సంతానం, మొదలైనవి** – గర్భదానానికి పూర్వం పాటించవలసిన వ్రతాలను ఆచరించడం. సంతానం కోసం సరియైన ఋతుకాలాలలో భార్యా సంగమం ఆచరణీయం.)

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 10వ అనువాకము

శంకరుల భాష్యం

అహం వృక్షస్య రేరివేతి స్వాధ్యాయార్థో మన్త్రామ్నాయః . స్వాధ్యాయశ్చ విద్యోత్పత్తయే, ప్రకరణాత్ . విద్యార్థం హీదం ప్రకరణమ్ , న చ అన్యార్థత్వమవగమ్యతే . స్వాధ్యాయేన చ విశుద్ధసత్త్వస్య విద్యోత్పత్తిరవకల్పతే .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అహం వృక్షస్య రేరివా తో మొదలయ్యే వేదమంత్రాన్ని ఇక్కడ స్వాధాయం (జపించడం) కొరకు చెప్తున్నారు. ఇది జ్ఞానానికి సంబంధించిన ప్రకరణం కాబట్టి, ప్రకరణ సందర్భాన్ని బట్టి, జ్ఞానాన్ని కలిగించడమే ఈ జపం యొక్క ఉద్దేశ్యం. మరొక ప్రయోజనమేదీ కన్పించడం లేదు. మరింకా, జపించడం ద్వారా శుద్ధం కాబడిన మనసులో జ్ఞానం ఉదయిస్తుందని అంటారు.

అహం వృక్షస్య రేరివా । కీర్తిః పృష్ఠం గిరేరివ ।

ఊర్ధ్వపవిత్రో వాజినీవ స్వమృతమస్మి । ద్రవిణం సవర్చసమ్ ।

సుమేధా అమృతోక్షితః । ఇతి త్రిశఙ్కోర్వేదానువచనమ్ ॥

॥ 1-10-1 ॥

॥ ఇతి దశమోఽనువాకః ॥

మంత్రార్థం – వృక్షానికి చైతన్యాన్ని నేను. నా కీర్తి పర్వత శిఖరం. పవిత్రతే మూలమైనట్టి, సూర్యునిలోని అమృతత్వాన్ని. తేజస్సంపదను. పదునైన మేధస్సును, అమృతత్వాన్ని, క్షీణరహితుడను. ఇది త్రిశంకుని వేద వచనం.

శంకరుల భాష్యం

అహం వృక్షస్య ఉచ్ఛేద్యాత్మకస్య సంసారవృక్షస్య రేరివా ప్రేరయితా అన్తర్యామ్యాత్మనా . కీర్తిః ఖ్యాతిః గిరేః పృష్ఠమివ ఉచ్ఛ్రితా మమ . ఊర్ధ్వపవిత్రః ఊర్ధ్వం కారణం పవిత్రం పావనం జ్ఞానప్రకాశ్యం పరం బ్రహ్మ యస్య సర్వాత్మనో మమ, సోఽహమూర్ధ్వపవిత్రః ; వాజిని ఇవ వాజవతీవ, వాజమన్నమ్ , తద్వత్ సవితరీపేత్యర్థః ; యథా సవితరి అమృతమాత్మతత్త్వం విశుద్ధం ప్రసిద్ధం శ్రుతిస్మృతిశతేభ్యః, ఏవం సు అమృతం శోభనం విశుద్ధమాత్మతత్త్వమ్ అస్మి భవామి . ద్రవిణం ధనం సవర్చసం దీప్తిమత్ తదేవ ఆత్మతత్త్వమ్ , అస్మీత్యనువర్తతే . బ్రహ్మజ్ఞానం వా

ఆత్మతత్త్వప్రకాశకత్వాత్సవర్చసమ్ , ద్రవిణమివ ద్రవిణమ్ , మోక్షసుఖహేతుత్వాత్ . అస్మిన్పక్షే ప్రాప్తం మయేత్యధ్యాహారః కర్తవ్యః . సుమేధాః శోభనా మేధా సర్వజ్ఞత్వలక్షణా యస్య మమ, సోఽహం సుమేధాః, సంసారస్థిత్యుత్పత్తిసంహారకౌశలయోగాత్సుమేధస్త్వమ్ ; అత ఏవ అమృతః అమరణధర్మా, అక్షితః అక్షీణః అవ్యయః అక్షతో వా, అమృతేన వా ఉక్షితః సిక్తః 'అమృతోక్షితోఽహమ్' ఇత్యాది బ్రాహ్మణమ్ . ఇతి ఏవం త్రిశఙ్కోః ఋషేః బ్రహ్మభూతస్య బ్రహ్మవిదః వేదానువచనమ్ , వేదః వేదనమ్ ఆత్మైకత్వవిజ్ఞానమ్ , తస్య ప్రాప్తిమను వచనం వేదానువచనమ్ ; ఆత్మనః కృతకృత్యతాప్రఖ్యాపనార్థం వామదేవవత్త్రిశఙ్కునా ఆర్షేణ దర్శనేన దృష్టో మన్త్రామ్నాయ ఆత్మవిద్యాప్రకాశక ఇత్యర్థః . అస్య చ జపో విద్యోత్పత్త్యర్థోఽధిగమ్యతే . 'ఋతం చ' ఇతి ధర్మోపన్యాసాదనన్తరం చ వేదానువచనపాఠాదేతదవగమ్యతే . ఏవం శ్రౌతస్మార్తేషు నిత్యేషు కర్మసు యుక్తస్య నిష్కామస్య పరం బ్రహ్మ వివిదిషోరార్షాణి దర్శనాని ప్రాదుర్భవన్త్యాత్మాదివిషయాణీతి.

.. ఇతి దశమానువాకభాష్యమ్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'అహమ్' నేను, అంతరంగంలో ఉండి నియంత్రించే ఆత్మ అయిన నేను, 'వృక్షస్య' వృక్షం యొక్క అంటే సంసార వృక్షం యొక్క, 'రేరివా' చైతన్యాన్ని. నా 'కీర్తి' ఖ్యాతి, 'గిరేః' పర్వతం యొక్క, 'పృష్ఠమ్' శిఖరం 'ఇవ' లాంటిది. 'ఊర్ధ్వపవిత్రః' అంటే - దేని 'ఊర్ధ్వమ్' మూలం, 'పవిత్రమ్' శుద్ధమైనట్టిదో, జ్ఞానం ద్వారా తెలియబడేదో, అటువంటి శుద్ధ పరబ్రహ్మను కాబట్టి నేను ఊర్ధ్వపవిత్రుడను. [పరమ మూలమైన బ్రహ్మమే పరమ పావనుడు. ఎందుకంటే, చేతనలోని బుద్ధిద్వారా వెలుగొందుతూ నన్ను సంసారం నుండి విడుదల చేస్తున్నాడు. -సాయన భాష్యం]. [అలా పవిత్రుడనైన నేను శుద్ధమైన, పరమ మూలమైన బ్రహ్మమునైనాను. – ఆనందగిరి టీక]. 'వాజిని ఇవ' లేదా 'వాజవతి ఇవ'. 'వాజమ్' అనగా అన్నం కాబట్టి, అన్నాన్ని కలిగినవాడు (సర్వ జగత్తుకు పోషకత్వం వహించ గలిగినవాడు) అంటే సూర్యుడు. అట్టి సూర్యునిలో. వందలాది శ్రుతి, స్మృతి వాక్యాల ద్వారా సూర్యునిలో నిక్షిప్తమైయున్నది విశుద్ధమైన ఆత్మతత్త్వమైన అమృతమేనని ప్రసిద్ధమైనట్లుగా, 'అస్మి' నేను, 'స్వమృతమ్' శుభకరమైన, విశుద్ధమైన ఆత్మతత్త్వాన్ని. 'సవర్చసమ్' దీప్తిమంతం లేదా తేజోమంతం, 'ద్రవిణమ్' భాగ్యం అదియే ఆత్మతత్త్వం. అస్మి (అదియే నేను) అని చివరన చేర్చుకోవాలి. లేదా, ఆత్మతత్త్వాన్ని తెలియపరుస్తుంది కాబట్టి బ్రహ్మజ్ఞానం దీప్తిమంతం. దానిని భాగ్యం (సంపద) అంటారు. మోక్ష సుఖాన్ని కలిగిస్తుంది కాబట్టి బ్రహ్మజ్ఞానాన్ని భాగ్యంగా (సంపదగా) పోల్చి చూపారు. అట్టి పక్షంలో, భాగ్యం నాకు కలిగింది అన్న అర్థం తీసుకోవాలి. (భాగ్యాన్ని నేను అన్న అర్థం తీసుకోరాదు). ఎవని మేధస్సు శోభనకరమో, అంటే సర్వజ్ఞత్వలక్షణం కలదియో అట్టి నేను 'సుమేధాః'. ఏ మేధస్సుకైతే ప్రపంచ సృష్టి స్థితి లయాలను నిర్వహించగలిగినట్టి నైపుణ్యం ఉన్నదో దానిని సుమేధత్వం అంటారు. మరి కాబట్టి, నేను 'అమృతః' మరణం లేని వాడను. 'అక్షితః' క్షీణతలేని వాడను లేదా అవ్యయుడను. లేదా, రెండవ పదం 'ఉక్షితః' (తడిసిన అనే అర్థంలో) కావచ్చు. 'అమృతోక్షితః' అంటే అమృతంలో తడిసిన వాడని అర్థం. ఎందుకంటే 'అమృతోఽక్షితోహమ్' అన్న బ్రాహ్మణ పాఠం ఉన్నది కాబట్టి. 'ఇతి' ఇలా అని, 'త్రిశఙ్కోః' త్రిశంకుడనే బ్రహ్మమును తెలుసుకొని బ్రహ్మీభూతుడైన ఋషి యొక్క, 'వేదానువచనమ్' - 'వేద' లేదా 'వేదనమ్' అంటే ఆత్మ ఏకమనే జ్ఞానానుభవం, 'అను' (కలిగిన) తర్వాత, 'వచనమ్' ప్రకటనం. అతడు తాను కృతకృత్యుడనయ్యానని, వామదేవుని లాగా, తెలియబరచడం కోసం అలా అన్నాడు. (ఐతరేయోపనిషత్తు 2.5లో

వామదేవ ఋషి తల్లి గర్భంలో ఉండగానే తనకు కలిగిన ఆత్మానుభవాన్ని వెల్లడించినట్లు ఇక్కడ త్రిశఙ్కు మహర్షి తన అనుభవాన్ని ప్రకటిస్తున్నాడు). ఋషులచే దర్శించ బడిన దానిని త్రిశంకుడు తన అనుభవంలోకి తెచ్చుకొన్నవాడై చెప్పిన, మంత్రరూపంగా ఉన్న ఈ శాస్త్ర వచనం, ఆత్మగురించిన జ్ఞానాన్ని ప్రకాశింపచేస్తుందని అభిప్రాయం. అందుచేత, ఈ మంత్రాన్ని జపించడం ఆత్మజ్ఞానానికి దారితీస్తుందని అర్థంచేసుకోవాలి. [ఈ మంత్రాన్ని జపించినందు వల్ల మనసు పరిశుద్ధమై, సాధన వృద్ధి చెందుతుంది. మోక్షాన్ని కోరేవాడు, ఈ మంత్రాన్ని శ్రద్ధగా, మానసిక సంతులనంతో, బ్రహ్మజ్ఞానాన్ని బ్రహ్మానుభవాన్ని పొందాలనే ఉద్దేశ్యంతో, జపించాలి. - సాయన భాష్యం]. 'ఋతం చ' అని ధర్మాన్ని ఉపదేశించడంతో ప్రారంభించిన 9వ అనువాకాన్ని, 'వేదానువచన' పాఠంతో (ఈ 10వ అనువాకంలో) ముగింపు చేయడం చేత ఏమని అర్థమౌతోందంటే, ఎట్టి కోరికలు లేకుండా, పరబ్రహ్మను పొందటమే ఏకైక లక్ష్యంగా, శ్రుతి స్మృతులు విధించిన నిత్య నైమిత్తిక కర్మలు ఆచరించే వానికి, ఆత్మను గురించి ఋషులకు కలిగిన దర్శనాలు అనుభవానికి వస్తాయి. [కేవలం వేదపాఠాన్ని వల్లెవేయడం మాత్రమే బ్రహ్మజ్ఞానానికి దారిచూపదు. అన్ని విద్యుక్త కర్మలూ అంతిమ లక్ష్యానికి మార్గం సుగమం చేస్తాయి. - ఆనందగిరి టీక]. [శ్రుతి, స్మృతులలో విధించబడిన కర్మలను ఆచరించే మోక్షసాధకుడు, ఆర్షదర్శనాన్ని అంటే మోక్షానికి దారితీసే నిజమైన జ్ఞానానుభూతిని, పొందుతాడు. - సాయన భాష్యం]. [శ్రుతి, స్మృతులలో విధించిన కర్మలను వాటి ఫలాలగురించి కాకుండా ఈశ్వరుని సేవగా ఉపాసకుడు ఆచరించి, కేవలం మోక్షాన్ని మాత్రమే కోరినప్పుడు అతని బుద్ధి శుద్ధమౌతుంది లేదా పవిత్రమౌతుంది. అపుడు అతడు మోక్షాన్నిచ్చే సత్యం తప్ప మరొకటి కాని జ్ఞానానుభవాన్ని పొందుతాడు. ఆ జ్ఞానం అతనికి ఏ ఉపదేశం లేకుండానే లభిస్తుంది. - ఆనందగిరి టీక].

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 11వ అనువాకము

శంకరుల భాష్యం

వేదమనూచ్యేత్యేవమాదికర్తవ్యతోపదేశారమ్భః ప్రాగ్బ్రహ్మాత్మవిజ్ఞానాన్నియమేన కర్తవ్యాని శ్రౌతస్మార్తాని కర్మాణీత్యేవమర్థః, అనుశాసనశ్రుతేః పురుషసంస్కారార్థత్వాత్ . సంస్కృతస్య హి విశుద్ధసత్త్వస్య ఆత్మజ్ఞానమఞ్జసైవోపజాయతే . 'తపసా కల్మషం హన్తి విద్యయామృతమశ్నుతే' (మను. 12 . 104) ఇతి హి స్మృతిః . వక్ష్యతి చ - 'తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ' (తై. ఉ. 3 . 2 . 1) ఇతి . అతో విద్యోత్పత్త్యర్థమనుష్ఠేయాని కర్మాణి . అనుశాస్తీత్యనుశాసనశబ్దాదనుశాసనాతిక్రమే హి దోషోత్పత్తిః . ప్రాగుపన్యాసాచ్చ కర్మణామ్ , కేవలబ్రహ్మవిద్యారమ్భాచ్చ పూర్వం కర్మాణ్యుపన్యస్తాని . ఉదితాయాం చ బ్రహ్మవిద్యాయామ్ 'అభయం ప్రతిష్ఠాం విన్దతే' (తై. ఉ. 2 . 7 . 1) 'న బిభేతి కుతశ్చన' (తై. ఉ. 2 . 9 . 1) 'కిమహం సాధు నాకరవమ్' (తై. ఉ. 2 . 9 . 1) ఇత్యాదినా కర్మనైష్కిఞ్చన్యం దర్శయిష్యతి . అతః అవగమ్యతే - పూర్వోపచితదురితక్షయద్వారేణ విద్యోత్పత్త్యర్థాని కర్మాణీతి . మన్త్రవర్ణాచ్చ - 'అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే' (ఈ. ఉ. 11) ఇతి ఋతాదీనాం పూర్వత్రోపదేశః ఆనర్థక్యపరిహారార్థః ; ఇహ తు జ్ఞానోత్పత్త్యర్థత్వాత్కర్తవ్యతానియమార్థః .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

బ్రహ్మజ్ఞానాన్ని పొందబోయే ముందు, శ్రుతి స్మృతులలో పొందుపరచిన కర్మలను విధిగా ఆచరించాలని చెప్పే ఉద్దేశ్యంతో, 'వేదమనూచ్య' అంటూ ప్రారంభమయ్యే ఈ పాఠంలో (11వ అనువాకంలో) కర్తవ్యాలను ఉపదేశిస్తున్నారు. సాధకునిలో సరియైన సంస్కారాలను కలుగచేయడానికి అధ్యయనం చేసిన వేదపాఠానికి అనుగుణమైన కర్తవ్యాల ఉపదేశం ఉద్దేశించబడింది. సంస్కరించబడి పునీతమైన చిత్తంలోనే ఆత్మజ్ఞానం తేలికగా ఉదయిస్తుంది. 'తపసా కిల్బిషం హన్తి విద్యయామృతమశ్నుతే' (మనుస్మృతి 12-104) అని స్మృతి వాక్యం. ఈ తైత్తిరీయోపనిషత్తులో కూడా 'తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ' (తై.ఉ. 3-2-1) అని చెప్పబోతున్నారు. కాబట్టి, జ్ఞానం ఉదయించాలంటే కర్మలను అనుష్ఠించాలి. 'అనుశాస్తి' అన్న అనుశాసన శబ్దాన్ని గమనించినట్లైతే, దానిని (కర్మల గురించిన ఆ అనుశాసనాన్ని లేదా ఆదేశాన్ని) అతిక్రమించడం వల్ల దోషం కలుగుతుంది అని అభిప్రాయం. మరింకా, ముందు కర్మాదుల గురించే విశదీకరించారు. బ్రహ్మవిద్యను ప్రారంభించే ముందు మాత్రమే కర్మల గురించి ప్రస్తావించారు. బ్రహ్మజ్ఞానోదయం కలిగిన తర్వాత కర్మల గురించిన ప్రస్తావన ఏమాత్రం ఉండదని, 'అభయం ప్రతిష్ఠాం విన్దతే' (తై.ఉ. 2-7-1), 'న బిభేతి కుతశ్చన' (తై.ఉ. 2-9-1), 'కిమహం సాధు నాకరవమ్' (తై.ఉ. 2-9-1) అంటూ చెప్పబోతున్నారు. కాబట్టి, కర్మలు గతంలో కూడబెట్టుకొన్న పాపాలను క్షయంచేయడం ద్వారా జ్ఞానాన్ని ఉదయింపజేయడానికి ఉద్దేశించినవని తెలుస్తోంది. 'అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయామృతమశ్నుతే' (ఈ.ఉ. 11) అని వేదపాఠం. 9వ అనువాకంలో చెప్పబడిన ఋతము మొదలైనవాటి ఉపదేశం అవి నిరుపయోగములు కావనే అభిప్రాయం కల్గించడం కోసం చెప్పినది. ఇక్కడ చెప్పే కర్తవ్యతా నియమాలు జ్ఞానోత్పత్తికి దారితీస్తాయి కాబట్టి వాటిని విధిగా పాటించాలని ఆదేశిస్తున్నారు. [ఉపదేశం యొక్క రెండు పార్శ్వాలను ఇక్కడు పేరుచేసి చూడాలి. (1) జ్ఞానం పొందడానికి ముందు కర్మలను ఆచరించాలి. (2) కర్మాచరణ జ్ఞాన సముపార్జనకు ముందు మాత్రమే ఆవశ్యకం. – ఆనందగిరి టీక]. [మోక్షాన్ని కోరే సాధకుడు జ్ఞానం పొందేందుకు ఇక్కడ చెప్పిన విధులను ఆచరించాలి. ఆత్మ సాక్షాత్కారం కలిగేంతవరకు వాటిని ఆచరించాలి. ఆత్మ సాక్షాత్కారం సాధించిన వానికి సకల కోరికలు తీరినట్లే. అప్పుడు, కర్మల వల్ల ఆత్మానుభవం పొందిన అతనికి కలిగే ప్రయోజనమేమీ ఉండదు. కాబట్టి, బ్రహ్మజ్ఞానానికి ముందు మాత్రమే, మనసును శుద్ధ పరచుకోవడానికి కర్మలు అత్యంత ఆవశ్యకం. - సాయన భాష్యం].

వేదమనూచ్యాచార్యోఽన్తేవాసినమనుశాస్తి । సత్యం వద ।

ధర్మం చర । స్వాధ్యాయాన్మా ప్రమదః । ఆచార్యాయ ప్రియం ధనమాహృత్య ప్రజాతన్తుం మా వ్యవచ్ఛేత్సీః ।

సత్యాన్న ప్రమదితవ్యమ్ । ధర్మాన్న ప్రమదితవ్యమ్ ।

కుశలాన్న ప్రమదితవ్యమ్ । భూత్యైన ప్రమదితవ్యమ్ ।

స్వాధ్యాయప్రవచనాభ్యాం న ప్రమదితవ్యమ్ ।। ।। 1-11-1 ।।

మంత్రార్థం – వేదాన్ని ప్రవచించి ఆచార్యుడు శిష్యునికి ప్రబోధిస్తున్నాడు. సత్యాన్ని పలుకు. ధర్మాన్ని అనుసరించు. స్వాధ్యాయాన్ని విస్మరించరాదు. ఆచార్యునికి ప్రియమైన ధనాన్ని తెచ్చి ఇవ్వాలి. వంశక్రమాన్ని విచ్ఛిన్నం చేయరాదు. సత్యాన్ని, ధర్మాన్ని, క్షేమాన్ని విస్మరించరాదు. ఆరోగ్యాన్ని విస్మరించరాదు. వేదాధ్యయనం, వేద ప్రవచనాలను విస్మరించరాదు.

శంకరుల భాష్యం

వేదమ్ అనూచ్య అధ్యాప్య ఆచార్యః అన్తేవాసినం శిష్యమ్ అనుశాస్తి గ్రన్థగ్రహణాత్ అను పశ్చాత్ శాస్తి తదర్థం గ్రాహయతీత్యర్థః . అతోఽవగమ్యతే అధీతవేదస్య ధర్మజిజ్ఞాసామకృత్వా గురుకులాన్న సమావర్తితవ్యమితి . 'బుద్ధ్వా కర్మాణి కుర్వీత' ఇతి స్మృతేశ్చ . కథమనుశాస్తీత్యత ఆహ - సత్యం వద యథాప్రమాణావగతం వక్తవ్యం చ వద . తద్వత్ ధర్మం చర ; ధర్మ ఇత్యనుష్ఠేయానాం సామాన్యవచనమ్ , సత్యాదివిశేషనిర్దేశాత్ . స్వాధ్యాయాత్ అధ్యయనాత్ మా ప్రమదః ప్రమాదం మా కార్షీః . ఆచార్యాయ ఆచార్యార్థం ప్రియమ్ ఇష్టం ధనమ్ ఆహృత్య ఆనీయ దత్త్వా విద్యానిష్క్రయార్థమ్ ఆచార్యేణ చ అనుజ్ఞాతః అనురూపాన్దారానాహృత్య ప్రజాతన్తుం ప్రజాసన్తానం మా వ్యవచ్ఛేత్సీః ; ప్రజాసన్తతేర్విచ్ఛిత్తిర్న కర్తవ్యా ; అనుత్పద్యమానేఽపి పుత్రే పుత్రకామ్యాదికర్మణా తదుత్పత్తౌ యత్నః కర్తవ్య ఇత్యభిప్రాయః, ప్రజాప్రజనప్రజాతిత్రయనిర్దేశసామర్థ్యాత్ ; అన్యథా ప్రజనశ్చేత్యేతదేకమేవావక్ష్యత్ . సత్యాత్ న ప్రమదితవ్యం ప్రమాదో న కర్తవ్యః ; సత్యాచ్చ ప్రమదనమనృతప్రసఙ్గః ; ప్రమాదశబ్దసామర్థ్యాద్విస్మృత్యాప్యనృతం న వక్తవ్యమిత్యర్థః ; అన్యథా అసత్యవదనప్రతిషేధ ఏవ స్యాత్ . ధర్మాత్ న ప్రమదితవ్యమ్ , ధర్మశబ్దస్యానుష్ఠేయవిశేషవిషయత్వాదననుష్ఠానం ప్రమాదః, స న కర్తవ్యః, అనుష్ఠాతవ్య ఏవ ధర్మ ఇతి యావత్ . ఏవం కుశలాత్ ఆత్మరక్షార్థాత్కర్మణః న ప్రమదితవ్యమ్ . భూతిః విభూతిః, తస్యై భూత్యై భూత్యర్థాన్మఙ్గలయుక్తాత్కర్మణః న ప్రమదితవ్యమ్ . స్వాధ్యాయప్రవచనాభ్యాం న ప్రమదితవ్యమ్ , తే హి నియమేన కర్తవ్యే ఇత్యర్థః .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'వేదం' వేదాలను [పూర్తిగా, వేదం యావత్తూ - సాయన భాష్యం], 'అనూచ్య' బోధించిన తర్వాత, 'ఆచార్యః' ఆచార్యుడు, 'అనుశాస్తి' తదుపరి కర్తవ్యాన్ని ఉపదేశిస్తున్నాడు. అంటే, 'అన్తేవాసినమ్' శిష్యుడు ('అ

న్తేఽవాసిన్' అంటే సామీప్యంలో వసిస్తున్నవాడని అర్థం), 'అను' ఆ తర్వాత అంటే వేదపాఠం మీద పట్టుసాధించిన తర్వాత, అతడు దాని అర్థాన్ని గ్రహించేలా, 'శాస్తి' చేస్తున్నాడు. వేదాధ్యయనం చేసిన తర్వాత విద్యార్థి శాస్త్ర విహితమైన కర్తవ్యాలను విచారణ చేయకుండా ఆచార్యుని గృహాన్ని వీడరాదని అభిప్రాయం. 'బుద్ధ్వా కర్మాణి యత్కామయతే తదారభేత' (ఆపస్తంభ ధర్మ సూత్రం 2-21-5). ఏమని ఉపదేశిస్తున్నారో చెప్తున్నారు. 'సత్యం వద' సత్యాన్ని పలుకు. ప్రమాణాల ద్వారా తెలియబడినది మరియు పలుకతగినదే సత్యం. దానిని 'వద' (నీవు) పలుకు. [చూచిన దానిని చూసినట్లుగా, అతిశయం లేదా హాని కలిగించాలనే ఉద్దేశ్యం ఏమాత్రమూ లేకుండా, పలకడమే సత్యవచనమని ధర్మం తెలిసిన పండితులంటారు. అగ్నిహోత్రాది కర్మల ఆచరణే ధర్మమని పండితుల అభిప్రాయం. - సాయన భాష్యం]. [అహింస, సత్యం, ఆస్తేయం మొదలైన సగుణాలలో 'సత్యవచనం'

కూడా చేర్చబడింది (యాజ్ఞవల్క్య స్మృతి)]. అలాగే, 'ధర్మం చర' ధర్మాన్ని ఆచరించు. అనుష్టించ తగినది ధర్మం. {(వేదంచేత) ఆజ్ఞాపించబడినది ధర్మమని పూర్వమీమాంసలో జైమిని మహర్షి చెప్పారు}. ధర్మం అనేది సామాన్యంగా 'అనుష్టించ తగినది' అనే అర్థంలో చెప్పే సాధారణమైన మాట. కాని, సత్యం మొదలైనవి విశేషలక్షణాలు కలవి. 'స్వాధ్యాయాత్' అధ్యయనం నుండి, 'మా ప్రమదః' తప్పుకోవద్దు. 'ఆచార్యాయ' ఆచార్యునికి, 'ప్రియమ్ ధనమ్' ప్రీతి కలిగించే ధనాన్ని [ధనం అంటే గోవులు, బంగారం, వస్త్రాలు, మొదలైనవని అర్థం - సాయన భాష్యం], నేర్చిన విద్యకు పారితోషికంగా, 'ఆహృత్య' తెచ్చి ఇచ్చి, మరియు గురువు చేత అనుమతింపబడి, తగిన యోగ్యత కల భార్యను స్వీకరించి, 'ప్రజాతన్తుమ్' వంశ క్రమంలో, 'మా వ్యవచ్ఛేత్సీః' విచ్ఛిత్తి కలుగకుండా చేయి. పుత్రుడు కలుగనప్పుడు, పుత్రేష్టి వంటి యాగాలు నిర్వహించి పుత్రుని పొందే ప్రయత్నం చేయాలని అభిప్రాయం. 9వ అనువాకంలో చెప్పిన 'ప్రజా', 'ప్రజనశ్చ', 'ప్రజాతిశ్చ' అని చెప్పిన కర్తవ్యాలను దృష్టిలో ఉంచుకొని, శ్రుతిపాఠానికి అర్థమిదేనని గ్రహించాలి. లేకుంటే ప్రజననమ్ అన్న ఒక్క పదాన్ని మాత్రమే చెప్పియుండేవారు. 'సత్యాత్ న ప్రమదితవ్యమ్' సత్యాన్ని గురించి అలసత్వం లేదా నిరాదరణ కూడదు. సత్యం పట్ల నిరాదరణ చూపడమంటే అసత్యాన్ని పలకడమే. 'ప్రమాదమ్' అంటే నిరాదరణ లేదా అలక్ష్యం అనే పదం ఎంత తీవ్రమైనదంటే, మరపువల్లనైనా కూడా అసత్యాన్ని పలుకరాదని నిర్దేశిస్తోంది. లేకుంటే, అసత్యం పలుకకుండా సాధారణమైన నిషేధం అని భావించే అవకాశం ఉంది. [శ్రుతి మరోసారి సత్యవచన కర్తవ్యం గురించి ప్రస్తావించడంలో ఉద్దేశ్యమేమంటే, ఎంత చిన్నదైనాగాని, మరపువల్లనైనాగాని అసత్యాన్ని పలుకరాదని చెప్పడమే -సాయన భాష్యం]. 'ధర్మాత్ న ప్రమదితవ్యమ్' - 'ధర్మం' అనేది విహితమైన కర్తవ్యాల నిర్వహణకు సంబంధించింది కాబట్టి, 'ప్రమాద' అంటే అట్టి కర్తవ్యాలను విస్మరించడం కూడదు. అంటే, ధార్మికమైన కర్తవ్యాలు నిర్వహించి తీరాలి. అలాగే, 'కుశలాత్' తన ఆత్మరక్షణ గురించిన కర్తవ్యాలను, 'న ప్రమదితవ్యమ్' విస్మరించ కూడదు. 'భూతిః' అంటే 'విభూతిః' అంటే క్షేమం లేదా మంగళకరం. 'భూత్యై' మంగళకరమైన వాటిని, తన క్షేమానికి సంబంధించిన లేదా తనకు మంగళదాయకమైన లేదా లాభాన్ని తెచ్చిపెట్టే కార్యాలను, 'న ప్రమదితవ్యమ్' అశ్రద్ధ చేయరాదు. {ఆత్మశ్రేయస్సును ఎన్నడూ విస్మరించరాదు. శ్రేయమంటే, ఆత్మరక్షణకు సంబంధించిన కర్మలని అర్థం. మేలుకలిగించే లేదా తన హితాన్ని అభివృద్ధిని కలిగించే పుణ్యకర్మలను విస్మరించరాదు. ఆత్మరక్షణ సాధనాలు భౌతికమైనవి లేదా పారభౌతికమైనవి కావచ్చు. వేదాలు ఆయుష్షును, ఆరోగ్యాన్నిచ్చే కొన్ని కర్మలను (తైత్తిరీయ సంహిత 2-3-11లో చెప్పబడినవాటిని) ప్రోత్సహిస్తోంది}. ఇవి పారభౌతిక సాధనాలు. ఔషధం వంటి ఇతరాలు భౌతిక సాధనాలు. అదే విధంగా, సంపద విషయంలో కూడా భౌతిక మరియు పారభౌతిక సాధనాలున్నాయి. తైత్తిరీయ సంహిత 2-1-1 లో పారభౌతిక సంపద యొక్క సాధనాలు చెప్పారు. ఇతరుల నుండి దాన స్వీకరణ భౌతిక సంపదకు సాధనం. సంపద మరియు ఆరోగ్యం లేకుండా మోక్షాన్ని సాధించడానికి కారణమైన కర్మల ఆచరణ సాధ్యం కాదు. కాబట్టి, ఆత్మశ్రేయస్సు మరియు సంపద విషయంలో అప్రమత్తతతో ఉండాలని హెచ్చరిస్తున్నారు). 'స్వాధ్యాయప్రవచనాభ్యామ్ న ప్రమదితవ్యమ్' – స్వాధ్యాయం అంటే అధ్యయనం, ప్రవచనం అంటే బోధన. వాటి విషయంలో అజాగ్రత్త లేదా అశ్రద్ధ పనికిరాదు. అంటే, వాటిని నియమానుసారం నిరంతరంగా అభ్యసిస్తూనే

ఉండాలని అభిప్రాయం. [మొదట అధ్యయనం చేసిన దాన్ని మరచిపోవడం గురించి శ్రుతి హెచ్చరించింది. ఇక్కడ, నేర్చుకున్న దాన్ని ఇతరులకు బోధించడంలో అలసత్వం కూడదని హెచ్చరిక చేస్తోంది].

దేవపితృకార్యాభ్యాం న ప్రమదితవ్యమ్ । మాతృదేవో భవ । పితృదేవో భవ । ఆచార్యదేవో భవ । అతిథిదేవో భవ । యాన్యనవద్యాని కర్మాణి । తాని సేవితవ్యాని । నో ఇతరాణి । యాన్యస్మాకగ్ం సుచరితాని । తాని త్వయోపాస్యాని ॥

॥ 1-11-2 ॥

నో ఇతరాణి । యే కే చాస్మచ్ఛ్రేయాగ్ంసో బ్రాహ్మణాః ।

తేషాం త్వయాఽఽసనేన ప్రశ్వసితవ్యమ్ । శ్రద్ధయా దేయమ్ । అశ్రద్ధయాఽదేయమ్ । శ్రియా దేయమ్ । హ్రియా దేయమ్ । భియా దేయమ్ । సంవిదా దేయమ్ ।

అథ యది తే కర్మవిచికిత్సా వా వృత్తవిచికిత్సా వా స్యాత్ ॥

॥ 1-11-3 ॥

యే తత్ర బ్రాహ్మణాః సంమర్శినః । యుక్తా ఆయుక్తాః । అలూక్షా ధర్మకామాః స్యుః । యథా తే తత్ర వర్తేరన్ । తథా తత్ర వర్తేథాః । అథాభ్యాఖ్యాతేషు । యే తత్ర బ్రాహ్మణాః సంమర్శినః । యుక్తా ఆయుక్తాః । అలూక్షా ధర్మకామాః స్యుః । యథా తే తేషు వర్తేరన్ । తథా తేషు వర్తేథాః । ఏష ఆదేశః । ఏష ఉపదేశః । ఏషా వేదోపనిషత్ । ఏతదనుశాసనమ్ । ఏవముపాసితవ్యమ్ । ఏవము చైతదుపాస్యమ్ ॥ ॥ 1-11-4 ॥

॥ ఇత్యేకాదశోఽనువాకః ॥

మంత్రార్థం – దేవ పిత్రు కార్యాలను విస్మరించరాదు. తల్లిని దైవంలా భావించు. తండ్రిని దైవంలా భావించు. గురువును దైవంలా భావించు. అతిథులను దైవంలా భావించు. దోషరహితమైన కర్మలను మాత్రమే ఆచరించాలి. ఇతరాలను కాదు. మనం శుభకర్మలనే ఆచరించాలి కాని, ఇతరాలను కాదు. బ్రాహ్మణులు ఎవరైనా శ్రేష్ఠులు. వారు ఆసీనులై యుండగా శ్వాసించడమైనా కూడదు. దానాన్ని గౌరవంతో ఇవ్వాలి. అగౌరవంతో ఇవ్వరాదు. ఉదారంగా దానం చేయాలి. సిగ్గుపడుతూ దానం చేయాలి. భయపడుతూ దానం చేయాలి. స్నేహభావంతో దానం చేయాలి. నీకు ఏదైన కర్మ విషయంలోగాని, దానిని నిర్వహించే విషయంలో గాని సందేహం కలిగితే, ఆలోచనాపరులు, ఔత్సాహికులు, బాగుగా తెలిసినవారు, కాఠిన్యత లేని హృదయం కలవారు,

ధర్మ పరాయణులైన బ్రాహ్మణులు ఆయా సందర్భాలలో ఎలా వ్యవహరిస్తారో అలా నీవు నడుచుకోవాలి. దుర్జనుల విషయంలో ఆలోచనాపరులు, ఔత్సాహికులు, బాగుగా తెలిసినవారు, కాఠిన్యత లేని హృదయం కలవారు, ధర్మ పరాయణులైన బ్రాహ్మణులు ఎలా వ్యవహరిస్తారో అలా నీవు నడుచుకోవాలి. ఇది ఆదేశం. ఇది ఉపదేశం. ఇది వేద రహస్యం. ఇది పాటించాల్సిన శాసనం. ఆవిధంగా ఉపాసించతగినది. నిశ్చయంగా ఇదంతయూ ఉపాసనా విషయం.

శంకరుల భాష్యం

తథా దేవపితృకార్యాభ్యాం న ప్రమదితవ్యమ్ , దైవపిత్ర్యే కర్మణీ కర్తవ్యే . మాతృదేవః మాతా దేవో యస్య సః, త్వం మాతృదేవః భవ స్యాః . ఏవం పితృదేవో భవ ; ఆచార్యదేవో భవ ; అతిథిదేవో భవ ; దేవతావదుపాస్యా ఏతే ఇత్యర్థః . యాన్యపి చ అన్యాని అనవద్యాని అనిన్దితాని శిష్టాచారలక్షణాని కర్మాణి, తాని సేవితవ్యాని కర్తవ్యాని త్వయా . నో న కర్తవ్యాని ఇతరాణి సావద్యాని శిష్టకృతాన్యపి . యాని అస్మాకమ్ ఆచార్యాణాం సుచరితాని శోభనచరితాని ఆమ్నాయాద్యవిరుద్ధాని, తాన్యేవ త్వయా ఉపాస్యాని అదృష్టార్థాన్యనుష్ఠేయాని ; నియమేన కర్తవ్యానీత్యేతత్ . నో ఇతరాణి విపరీతాన్యాచార్యకృతాన్యపి . యే కే చ విశేషితా ఆచార్యత్వాదిధర్మైః అస్మత్ అస్మత్తః శ్రేయాంసః ప్రశస్తతరాః, తే చ బ్రాహ్మణాః, న క్షత్రియాదయః, తేషామ్ ఆసనేన ఆసనదానాదినా త్వయా ప్రశ్వసితవ్యమ్ , ప్రశ్వసనం ప్రశ్వాసః శ్రమాపనయః ; తేషాం శ్రమస్త్వయా అపనేతవ్య ఇత్యర్థః . తేషాం వా ఆసనే గోష్ఠీనిమిత్తే సముదితే, తేషు న ప్రశ్వసితవ్యం ప్రశ్వాసోఽపి న కర్తవ్యః ; కేవలం తదుక్తసారగ్రాహిణా భవితవ్యమ్ . కిం చ, యత్కిఞ్చిద్దేయమ్ , తత్ శ్రద్ధయైవ దాతవ్యమ్ . అశ్రద్ధయా అదేయం న దాతవ్యమ్ . శ్రియా విభూత్యా దేయం దాతవ్యమ్ . హ్రియా లజ్జయా చ దేయమ్ . భియా భీత్యా చ దేయమ్ . సంవిదా చ మైత్ర్యాదికార్యేణ దేయమ్ . అథ ఏవం వర్తమానస్య యది కదాచిత్ తే తవ శ్రౌతే స్మార్తే వా కర్మణి వృత్తే వా ఆచారలక్షణే విచికిత్సా సంశయః స్యాత్ భవేత్ , యే తత్ర తస్మిన్దేశే కాలే వా బ్రాహ్మణాః తత్ర కర్మాదౌ యుక్తా ఇతి వ్యవహితేన సమ్బన్ధః కర్తవ్యః ; సంమర్శినః విచారక్షమాః, యుక్తాః అభియుక్తాః, కర్మణి వృత్తే వా ఆయుక్తాః అపరప్రయుక్తాః, అలూక్షాః అరూక్షాః అక్రూరమతయః, ధర్మకామాః అదృష్టార్థినః అకామహతా ఇత్యేతత్ ; స్యుః భవేయుః, తే బ్రాహ్మణాః యథా యేన ప్రకారేణ తత్ర తస్మిన్కర్మణి వృత్తే వా వర్తేరన్ , తథా త్వమపి వర్తేథాః . అథ అభ్యాఖ్యాతేషు, అభ్యాఖ్యాతా అభ్యుక్తాః దోషేణ సన్దిహ్యమానేన సంయోజితాః కేనచిత్ , తేషు చ ; యథోక్తం సర్వముపనయేత్ - యే తత్రేత్యాది . ఏష ఆదేశః విధిః . ఏష ఉపదేశః పుత్రాదిభ్యః పిత్రాదీనామపి . ఏషా వేదోపనిషత్ వేదరహస్యమ్ , వేదార్థ ఇత్యేతత్ . ఏతదేవ అనుశాసనమ్ ఈశ్వరవచనమ్ , ఆదేశవాచ్యస్య విధేరుక్తత్వాత్ . సర్వేషాం వా ప్రమాణభూతానామనుశాసనమేతత్ . యస్మాదేవమ్ , తస్మాత్ ఏవం యథోక్తం సర్వమ్ ఉపాసితవ్యం కర్తవ్యమ్ . ఏవము చ ఏతత్ ఉపాస్యమ్ ఉపాస్యమేవ చైతత్ నానుపాస్యమ్ ఇత్యాదరార్థం పునర్వచనమ్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అదేవిధంగా, 'దేవపితృకార్యాభ్యామ్' దేవయజ్ఞ, పితృయజ్ఞాల విషయంలో 'న ప్రమదితవ్యమ్' విస్మరించడం అలక్ష్యం వహించడం కూడదు. దైవ, పితృ కార్యాలను తప్పనిసరిగా నిర్వహించి తీరాలి. 'మాతృదేవః' తల్లిని దైవంగా కలిగినవాడివి 'భవ' అగుము. నీవు తల్లిని దైవంగా కలిగినవాడివి అగుము. అలాగే, నీవు 'పితృదేవః', 'ఆచార్యదేవః', 'అతిథిదేవః' గా అగుము. అంటే, వీరు దేవతలలాగా ఆరాధించవలసినవారని అభిప్రాయం. 'అనవద్యాని' నిందాయోగ్యములు కాని, 'యాని కర్మాణి' కర్మలు ఏవైతే ఉన్నాయో అంటే

సత్సాంప్రదాయలక్షణం కలవి ఉన్నాయో, 'తాని సేవితవ్యాని' అవి నీవు ఆచరించతగినవి. 'నో ఇతరాణి' ఇతరములు కావు. దోషపూరితాలైన ఇతర కర్మలను, అవి సత్సాంప్రాదాయాన్ని పాటించే వారిచే ఆచరించబడినప్పటికినీ, విడిచిపెట్టాలి. 'యాని' ఏవైతే కర్మలు, 'సుచరితాని' మంచి లక్షణాలు కలిగిన, శాస్త్రములకు వైరుధ్యం లేనటువంటి, 'అస్మాకమ్' మా వంటి ఆచార్యులు ఆచరించే, 'తాని' వాటిని మాత్రమే, 'ఉపాస్యాని తవ్య' నీవు ఆచరించాలి. అదృశ్య ఫలాలకోసం అని అర్థం. 'నో ఇతరాణి' వీటికి వ్యతిరేకమైన వాటిని ఒకవేళ ఆచార్యులచే ఆచరించబడినప్పటికీ నీవు ఆచరించరాదు. [పైన చెప్పినవి (అంటే దేవ, పితృ కార్యాలు, తల్లిదండ్రులను గురువులను అతిథులను దైవాలుగా సేవించడం వంటివి) కాక మిగిలిన కర్మల విషయంలో, విజ్ఞులచే ఆచరించబడేవి, దోషములేవీ లేనట్టి కర్మలను ఆచరించే ప్రయత్నం చేయాలి. దోషయుక్తమైనవి, దోషములున్నవని ఏమాత్రం అనుమానం కలిగించే వాటిని, విజ్ఞులచే ఆచరించబడినప్పటికినీ విడిచిపెట్టాలి. మాచే (గురువులచే) ఆచరించబడిన కర్మలలో శ్రుతి స్మృతులకు విరుద్ధం కానివి, సదాచారాలైన వాటిని మాత్రమే అనుసరించాలి - సాయన భాష్యం].

'యే కే చ' ఎవరైతే ఆచార్యత్వాది ధర్మాలలో, 'అస్మాత్ శ్రేయాంసః' మాకన్నా (మా గురువుల కన్నా) శ్రేష్ఠులో లేదా పూజనీయులో, వారెవరైనప్పటికీ, మరియు 'బ్రాహ్మణాః' బ్రాహ్మణులకు, క్షత్రియాదులు కాదు, 'ఆసనేన' ఆసనాదులను ఇవ్వడం ద్వారా, 'తేషామ్' వారి యొక్క, 'ప్రశ్వసితవ్యమ్ త్వయా' అలసటను నీవు పోగొట్టాలి. 'ప్రశ్వాసనమ్' అంటే 'ప్రశ్వాసః' శ్రమను తీర్చుట. అట్టి మహాత్ముల ఎడ ఆసనాది మర్యాదలు పాటించడం ద్వారా వారి శ్రమను నీవు తొలగించాలని అభిప్రాయం. లేదా (మరోవిధంగా చెప్పాలంటే), 'తేషామ్ ఆసనే' వారి సమక్షంలో, వారి సమావేశంలో, 'న ప్రశ్వసితవ్యమ్ త్వయా' నీవు దీర్ఘంగా శ్వాసించడం (కూడా) తగదు. నీవు కేవలం వారి భాషణంలోని అర్థాన్ని గ్రహించే ప్రయత్నం చేయాలి. [వారు ఉపదేశిస్తుండగా, నీవు త్వరపడి ఏదైనా చెప్పరాదు. వారి ఉపదేశ సారాన్ని గ్రహించాలి. నీకు సమర్థత ఉన్నప్పటికినీ వారిని ధిక్కరించరాదు - సాయన భాష్యం].

మరింకా, ఇవ్వతగినదాన్ని 'శ్రద్ధయా' శ్రద్ధగా, 'దేయమ్' ఇవ్వాలి. 'అశ్రద్ధయా' అశ్రద్ధగా అంటే యధాలాపంగా, అమర్యాదాకరంగా, 'అదేయమ్' ఇవ్వరాదు. 'శ్రియా' తన సంపదకు తగినట్లుగా, 'దేయమ్' ఇవ్వాలి. 'హ్రియా' (అంతకంటే ఇవ్వలేకపోతున్నందుకు) సిగ్గుపడుతూ, 'దేయమ్' ఇవ్వాలి. 'భియా' భయంతో 'దేయమ్' ఇవ్వాలి. 'సంవిదా' సంవిత్తుతో అంటే స్నేహపూర్వకంగా 'దేయమ్' ఇవ్వాలి. (నీవు ఏది దానం ఇచ్చినా గృహీతను చాలా గౌరవంగా చూస్తూ ఇవ్వాలి. ధిక్కారంతో, చిన్నచూపుతో దానం ఇవ్వరాదు. దర్పంతో ఇచ్చేదానం వల్ల ఏ లోకంలోనూ ప్రయోజనం ఉండదు. ఆ మాటనే భగవానుడు ఇలా చెప్పారు. 'అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్ అసదిత్యుచ్యతే పార్థ న చ తత్ప్రేత్య నో ఇహ' (భ.గీ. 17-28). శ్రుతి వాక్యాన్ని ఇంకొక విధంగా అన్వయించవచ్చు. గౌరవభావంతో దానం ఇచ్చినట్లే, గౌరవభావం లేకుండా కూడా దానం ఇవ్వవచ్చు. అయితే, అట్టి సందర్భంలో సాత్విక దానం యొక్క ఫలితం అతడికి అందదని పైన ఉదహరించిన భగవద్గీతా శ్లోకం బోధిస్తోంది. కాని, రాజసిక లేదా తామసిక దాన ఫలం మాత్రం అతడికి లభిస్తుంది. అందుకే, దానంలోని మూడు రకాలను భగవానుడు ఇలా చెప్పాడు. 'దాతవ్యమితి యద్దానం దీయతేఽనుపకారిణే దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతం', 'యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా

పునః దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్', 'అదేశకాలే యద్దానమపాత్రేభ్యశ్చ దీయతే అసత్కృతమవజ్ఞానం తత్తామసముదాహృతమ్' (భ.గీ. 17-20, 21, 22). ఉదారబుద్ధితో, సిగ్గుపడుతూ లేదా శాస్త్రానికి భయపడుతూ, దేశకాలపాత్రతలను ఎరిగి, దానమివ్వాలి. ఈ వాక్యాలు పైన చెప్పిన మూడు రకాలైన దానాలను వివరిస్తున్నాయి. 'నేను ధనికుడను. నా సంపద సేవకులకు, ఇతరులకు (ఎలాగూ) పోతోంది కాబట్టి బ్రాహ్మణులకు ఇస్తున్నాను' అనే భావంతో చేసే దానం తామసిక దానం. తన తోటివారిని చూసి అసూయపడి, సిగ్గుతో తాను కూడా దానం చేయాలనే బుద్ధితో చేసే దానం రాజసికం. శాస్త్రవిధిగా, పాప భయంతో, ఋత్విక్కులకు చేసే దానం సాత్వికం. సాత్వికుడైనవాడు దానాన్ని వివేచనతో చేయాలి. ఉదాహరణకు, ఋత్విక్కులకు దానం ఇచ్చే సందర్భంలో, అధ్వర్యుని వంటి నలుగురు ప్రధాన ఋత్విక్కులకు పూర్ణ బహుమతిని, తరువాతి ముఖ్య ఋత్విక్కులైన ప్రతిప్రస్థత్రులనబడే నలుగురు ఋత్విక్కలకు, అర్ధ బహుమతిని, నేత్రులనబడే నలుగురు ఋత్విక్కులకు 3వ వంతు బహుమతిని, ఆ తరువాతి వారైన ఉన్నేత్రులు నలుగురికి 4వ వంతు బహుమతిని దానం చేయాలి. లేదా, ఈ పాఠం పూర్తిగా సాత్విక దానం గురించి మాత్రమే అనుకొంటే, దానాన్ని చేసేవానికి తన సంపత్తి గురించి ఎటువంటి వంచనా ఉండరాదు. ఆవిధంగా, దానం ఒకనికి ఉన్న సంపదను బట్టి చేయాలి. అధిక సంపన్నుడు గొప్ప గొప్ప దానాలు చేయాలి. స్వల్పమైన దానాలు చేయడం అతనికి సిగ్గుచేటు.)

'అథ' తర్వాత, అంటే నీవు అలా చేస్తున్నప్పుడు, 'యది' ఎప్పుడైనా, 'తే' నీకు (మనసుకు), 'కర్మ విచికిత్సా వా వృత్తవిచికిత్సా వా' – 'విచికిత్సా' అంటే సందేహం, కర్మలు అంటే శ్రుతి స్మృతులలో విధించబడిన క్రతువులు మరియు కర్తవ్యాల విషయంలో గాని, 'వృత్త' ఆచరించే విధానంలోగాని సందేహం, 'స్యాత్' కలిగితే, అప్పుడు నీవు 'తత్ర' అక్కడ ఆ విషయంలో, 'తత్ర' కర్మకాండలో, 'యుక్తాః' నిపుణులు, 'తత్ర' పదానికి దూరంగా ఉన్న 'యుక్తాః' అనే పదంతో సంబంధం. 'యే బ్రాహ్మణాః' ఎవరైతే బ్రాహ్మణులు, 'సంమర్శినః' విచారణా సమర్థులై, 'యుక్తాః' కర్మలు, ఆచారాలలో నిష్ణాతులై, 'ఆయుక్తాః' ఇతరుల ఆజ్ఞచే ప్రేరేపణకు లోబడని వారై, 'అలూక్షాః' అంటే 'అరూక్షాః' క్రూరత్వం లేని (కపటత్వం లేని) వారై, 'ధర్మకామాః' కేవలం ధర్మాన్ని మాత్రమే ఆకాంక్షించే వారై అంటే కోరికలచేత మోహితులు కానివారై, 'స్యుః' ఉంటారో, 'తే' అట్టివారైన ఆ బ్రాహ్మణులు, 'యథా' ఏవిధంగానైతే, 'వర్తేరన్' ప్రవర్తిస్తారో, 'తథా' ఆవిధంగా, 'వర్తేథాః' ప్రవర్తించాలి. {కర్మలు రెండు విధాలు. శ్రుతులలో చెప్పబడిన అగ్నిహోత్రాది కర్మలు ఒక విధమైనవి. స్మృతులలో చెప్పబడిన సంధ్యావందనం అంటే పగటిపూట ముఖ్యమైన కాలాలలో దేవతారాధన వంటి కర్మలు రెండవ విధమైనవి. శ్రుతి చెప్పిన కర్మలలో సందేహం ఎలా ఏర్పడుతుంది అనే దానికి ఉదాహరణ చెప్తున్నారు. శ్రుతిలో ఒక చోట, 'సూర్యోదయ కాలంలో అర్ఘ్యం ఇవ్వాలి' అని, మరొక చోట 'అర్ఘ్యాన్ని సూర్యోదయానికి పూర్వమే ఇవ్వాలి' అని చెప్పారు. ఇక్కడ సందేహం కలిగే వీలుంది. అలాగే, స్మృతి విషయంలో కలిగే సందేహానికి ఉదాహరణ చెప్తున్నారు. పగటిపూట ముఖ్యకాలాలలో ఆరాధించాల్సిన సంధ్యాదేవత స్త్రీ మూర్తియా లేక పురుష మూర్తియా అనే సందేహం కలుగుతుంది. ఎందుకంటే, దేవత అన్న దాన్ని శాస్త్రం రెండు విధాలుగానూ (స్త్రీమూర్తిగాను, పురుషునిగానూ) చెప్తోంది. ఇక లౌకిక వ్యవహారాలలో కలిగే సందేహాలకు ఉదాహరణ చూద్దాం. మేనమామ కుమార్తెను పెండ్లాటుట మంచిదేనా, పశుమాంస భక్షణం సరైనదేనా అనే సందేహాలు కలుగుతుంటాయి. ఎందుకంటే, ఇలాటి

విషయాలలో విరుద్ధమైన ఆచారాలు కనబడుతున్నాయి. అలాంటి విషయాలలో నీవు నివసించే దేశ, కాల, సంప్రదాయానికి తగియున్న ప్రాంతానికి, కాలానికి, సంప్రదాయానికి చెందిన బ్రాహ్మణులు ఆయా విషయాలలో ఎలా వ్యవహరిస్తారో ఆవిధంగా నడచుకో. బ్రాహ్మణులు అంటే ఎవరన్న దానికి అర్హతలు చెప్తున్నారు. రాగ, ద్వేషాలు లేని శాంత స్వభావం కలవారు, క్రూరబుద్ధి లేనివారు, శాస్త్రానికి సరియైన అర్థాన్ని నిర్ణయించగల సమర్థులు, నిత్య నైమిత్తిక కర్మాచరణలో నిమగ్నమైనవారు, క్రోధము వంచన లేనివారు, లాభపేక్ష కీర్తి కండూతి లేకుండా కేవలం ధర్మమునందే నిష్ఠ కలిగిన వారు బ్రాహ్మణులని అర్థం}.

అథ ఇక, 'అభ్యాఖ్యాతేషు' – 'అభ్యాఖ్యాతాః' అంటే దోషారోపణ చేయబడి సందేహాస్పదమైన ప్రవర్తన కలిగిన వారి విషయంలో కూడా 'యే తత్ర.....వర్తేథా' అన్న పాఠానికి పైన చెప్పిన అర్థాన్నే గ్రహించాలి. 'ఏషః' ఇది, 'ఆదేశః' (శాస్త్ర) నియమం. 'ఏషః' ఇది, 'ఉపదేశః' తండ్రులు మరియు ఇతరులచే పుత్రులకు మరియు ఇతరులకు ఇచ్చే ఆదేశం. 'ఏషా' ఇది, 'వేదోపనిషత్' వేదముల రహస్యం అంటే వేదాలకు అర్థం. 'ఏతత్' ఇదంతా, నిశ్చయంగా 'అనుశాసనమ్' ఈశ్వరుని వచనం. ఎందుకంటే, (ఈశ్వరుని వచనం అని ఎందుకంటున్నామంటే) 'ఆదేశ' అంటే (శాస్త్ర) నియమమని ముందుగానే చెప్పాం కాబట్టి. లేదా 'అనుశాసనమ్' అంటే అధికారులని అంగీకరించిన వారందరిచేత (ఆజ్ఞాపించే అధికారం కలవారందరిచేత) చేయబడిన ఆజ్ఞ అని అర్థం. అది అలాంటిది కాబట్టి, 'ఏతత్' ఇదంతయూ, 'ఉపాసితవ్యమ్' ఉపాసించతగినది. 'ఏవమ్ ఉ చ ఏతత్ ఉపాస్యమ్' మరియు ఆవిధంగా దీనిని ఉపాసించాలి. ఈ ఉపాసనను విస్మరించరాదు. తప్పనిసరి ఆచరణను ఉద్దేశిస్తూ మరోమారు చెప్తున్నారు. [ధార్మికుడైనవాడు, ఉటంకించిన ప్రతి ఆదేశాన్ని, తప్పనిసరిగా పాటించే ప్రయత్నం చేయాలి - సాయన భాష్యం]. (2వ అనువాకం నుండి 10వ అనువాకం వరకు బోధించబడిన ఉపదేశాలన్నీ వేదశాసనాలే. రాజాజ్ఞ సేవకులను ఎలా శాసిస్తుందో, అలాగే వేద వాక్యం సాధకుడిని శాసిస్తుంది. స్మృతి శ్రుతికి చాల సామీప్యమైనందు వల్ల, స్మృతిలో చెప్పబడిన శాసనాలని ఉపదేశాలంటారు. 'సత్యం వద' మొదలైనటువంటి వాక్యాలలో బోధించబడిన విషయం వేదసారమే. వేద భాగాలు మూడు విధాలు. 1) మంత్రాలు (దేవతా ప్రార్థనలు, మొదలైనవి), 2) అర్థవాదాలు లేదా అనుబంధ విషయాలు మరియు 3) విధులు లేదా ఆదేశాలు. ఇందులో చివరిదైన విధులు లేదా ఆదేశాలు వేదాల సారం. ఈ ఆదేశాలే, భగవంతుని ఆదేశాలు. భగవానుడే శ్రుతి స్మృతులు తాను స్వయంగా ఇచ్చిన ఆదేశాలని చెప్పాడు. 'సత్యం వద' వంటి విధులు శ్రుతి స్మృతులలో పరమాత్మచే స్వయంగా విధించబడినందున, అవి వేదాల సారమైనాయి. కాబట్టి, వాటిని విధిగా ఆచరించాలని అభిప్రాయం. శ్రుతి కర్మలగురించి ప్రముఖంగా చెప్పినందుచేత, కొందరు కర్మలే మోక్షానికి దారితీస్తాయని అంటారు. మరికొందరు, కర్మలు మరియు ఉపాసనలు కలిసి మోక్ష ఫలితాన్నిస్తాయంటారు. ఈ రెండు వాదాలను, వేదాల లోని కర్మకాండకు జ్ఞానకాండకు మధ్యనున్న సంబంధాన్ని గురించిన చర్చలో (ఉపనిషత్తుల అధ్యయనానికి ముందు చెప్పిన ఉపోద్ఘాతంలో), తిరస్కరించాము. కర్మలు నేరుగా మోక్షానికి కారణం కానప్పటికీ, దానికి అనువైన స్థితిని అంటే జ్ఞానం గురించిన ఆకాంక్షను కలిగిస్తాయి. కాబట్టి, కర్మల గురించిన ఆదేశాలు వేదంలోని జ్ఞానకాండలో పొందుపరచబడ్డాయి.)

శంకరుల భాష్యం

అత్రైతచ్చిన్త్యతే విద్యాకర్మణోర్వివేకార్థమ్ - కిం కర్మభ్య ఏవ కేవలేభ్యః పరం శ్రేయః, ఉత విద్యాసంవ్యపేక్షేభ్యః, ఆహోస్విద్విద్యాకర్మభ్యాం సంహతాభ్యామ్ , విద్యయా వా కర్మాపేక్షాయాః, ఉత కేవలాయా ఏవ విద్యాయా ఇతి . తత్ర కేవలేభ్య ఏవ కర్మభ్యః స్యాత్ , సమస్తవేదార్థజ్ఞానవతః కర్మాధికారాత్ 'వేదః కృత్స్నోఽధిగన్తవ్యః సరహస్యో ద్విజన్మనా' ఇతి స్మరణాత్ . అధిగమశ్చ సహోపనిషదర్థేనాత్మజ్ఞానాదినా . 'విద్వాన్యజతే' 'విద్వాన్యాజయతి' ఇతి చ విదుష ఏవ కర్మణ్యధికారః ప్రదర్శ్యతే సర్వత్ర జ్ఞాత్వానుష్ఠానమితి చ . కృత్స్నశ్చ వేదః కర్మార్థ ఇతి హి మన్యన్తే కేచిత్ . కర్మభ్యశ్చేత్పరం శ్రేయో నావాప్యతే, వేదోఽనర్థకః స్యాత్ . న ; నిత్యత్వాన్మోక్షస్య . నిత్యో హి మోక్ష ఇష్యతే . కర్మకార్యస్య చానిత్యత్వం ప్రసిద్ధం లోకే . కర్మభ్యశ్చేచ్ఛ్రేయః, అనిత్యం స్యాత్ ; తచ్చానిష్టమ్ . నను కామ్యప్రతిషిద్ధయోరనారమ్భాత్ ఆరబ్ధస్య చ కర్మణ ఉపభోగేనైవ క్షయాత్ నిత్యానుష్ఠానాచ్చ ప్రత్యవాయానుపపత్తేః జ్ఞాననిరపేక్ష ఏవ మోక్ష ఇతి చేత్ , తచ్చ న, కర్మశేషసమ్భవాత్తన్నిమిత్తా శరీరాన్తరోత్పత్తిః ప్రాప్నోతీతి ప్రత్యుక్తమ్ ; కర్మశేషస్య చ నిత్యానుష్ఠానేనావిరోధాత్క్షయానుపపత్తిరితి చ . యదుక్తం సమస్తవేదార్థజ్ఞానవతః కర్మాధికారాదిత్యాది, తచ్చ న ; శ్రుతజ్ఞానవ్యతిరేకాదుపాసనస్య . శ్రుతజ్ఞానమాత్రేణ హి కర్మణ్యధిక్రియతే, నోపాసనజ్ఞానమపేక్షతే . ఉపాసనం చ శ్రుతజ్ఞానాదర్థాన్తరం విధీయతే మోక్షఫలమ్ ; అర్థాన్తరప్రసిద్ధేశ్చ స్యాత్ ; 'శ్రోతవ్యః' ఇత్యుక్త్వా తద్వ్యతిరేకేణ 'మన్తవ్యో నిదిధ్యాసితవ్యః' ఇతి యత్నాన్తరవిధానాత్ మనననిదిధ్యాసనయోశ్చ ప్రసిద్ధం శ్రవణజ్ఞానాదర్థాన్తరత్వమ్ . ఏవం తర్హి విద్యాసంవ్యపేక్షేభ్యః కర్మభ్యః స్యాన్మోక్షః ; విద్యాసహితానాం చ కర్మణాం భవేత్కార్యాన్తరారమ్భసామర్థ్యమ్ ; యథా స్వతో మరణజ్వరాదికార్యారమ్భసమర్థానామపి విషదధ్యాదీనాం మన్త్రసశర్కరాదిసంయుక్తానాం కార్యాన్తరారమ్భసామర్థ్యమ్ , ఏవం విద్యాహితైః కర్మభిః మోక్ష ఆరభ్యత ఇతి చేత్ , న ; ఆరభ్యస్యానిత్యత్వాదిత్యుక్తో దోషః . వచనాదారభ్యోఽపి నిత్య ఏవేతి చేత్ , న ; జ్ఞాపకత్వాద్వచనస్య . వచనం నామ యథాభూతస్యార్థస్య జ్ఞాపకమ్ , నావిద్యమానస్య కర్తృ . న హి వచనశతేనాపి నిత్యమారభ్యతే, ఆరబ్ధం వా అవినాశి భవేత్ . ఏతేన విద్యాకర్మణోః సంహతయోర్మోక్షారమ్భకత్వం ప్రత్యుక్తమ్ ..

విద్యాకర్మణీ మోక్షప్రతిబన్ధహేతునివర్తకే ఇతి చేత్ , న ; కర్మణః ఫలాన్తరదర్శనాత్ . ఉత్పత్తివికారసంస్కారాప్తయో హి ఫలం కర్మణో దృశ్యన్తే . ఉత్పత్త్యాదిఫలవిపరీతశ్చ మోక్షః . గతిశ్రుతేరాప్య ఇతి చేత్ - 'సూర్యద్వారేణ' 'తయోర్ధ్వమాయన్' (క. ఉ. 2 . 3 . 16) ఇత్యేవమాదిగతిశ్రుతిభ్యః ప్రాప్యో మోక్ష ఇతి చేత్ , న ; సర్వగతత్వాత్ గన్తృభ్యశ్చానన్యత్వాత్ . ఆకాశాదికారణత్వాత్సర్వగతం బ్రహ్మ, బ్రహ్మావ్యతిరిక్తాశ్చ సర్వే విజ్ఞానాత్మానః ; అతో నాప్యో మోక్షః . గన్తురన్యద్విభిన్నదేశం చ భవతి గన్తవ్యమ్ . న హి, యేనైవావ్యతిరిక్తం యత్ , తత్తేనైవ గమ్యతే . తదనన్యత్వసిద్ధిశ్చ 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' (తై. ఉ. 2 . 6 . 1) 'క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు' (భ. గీ. 13 . 2) ఇత్యేవమాదిశ్రుతిస్మృతిశతేభ్యః . గత్యైశ్వర్యాదిశ్రుతివిరోధ ఇతి చేత్ - అథాపి స్యాత్ యద్యప్రాప్యో మోక్షః, తదా గతిశ్రుతీనామ్ 'స ఏకధా' (ఛా. ఉ. 7 . 26 . 2) 'స యది పితృలోకకామః భవతి' (ఛా. ఉ. 8 . 2 . 1) 'స్త్రీభిర్వా యానైర్వా' (ఛా. ఉ. 8 . 12 . 3) ఇత్యాదిశ్రుతీనాం చ కోపః స్యాత్ ఇతి చేత్ , న ; కార్యబ్రహ్మవిషయత్వాత్తాసామ్ . కార్యే హి బ్రహ్మణి స్త్ర్యాదయః స్యుః, న కారణే ; 'ఏకమేవాద్వితీయమ్' (ఛా. ఉ. 6 . 2 . 1) 'యత్ర నాన్యత్పశ్యతి' (ఛా. ఉ. 7 . 24 . 1) 'తత్కేన కం పశ్యేత్' (బృ. ఉ. 2 . 4 . 14)(బృ. ఉ. 4 . 5 . 15) ఇత్యాదిశ్రుతిభ్యః . విరోధాచ్చ విద్యాకర్మణోః సముచ్చయానుపపత్తిః . ప్రలీనకర్త్రాదికారకవిశేషతత్త్వవిషయా హి విద్యా తద్విపరీతకారకసాధ్యేన కర్మణా విరుధ్యతే . న హ్యేకం వస్తు పరమార్థతః కర్త్రాదివిశేషవత్ తచ్ఛూన్యం చేతి ఉభయథా ద్రష్టుం శక్యతే . అవశ్యం హ్యన్యతరన్మిథ్యా స్యాత్ . అన్యతరస్య చ మిథ్యాత్వప్రసఙ్గే యుక్తం యత్స్వాభావికాజ్ఞానవిషయస్య ద్వైతస్య మిథ్యాత్వమ్ ; 'యత్ర హి ద్వైతమివ భవతి' (బృ. ఉ. 2 . 4 . 14) 'మృత్యోః స మృత్యుమాప్నోతి' (క. ఉ. 2 . 1 . 10)(బృ. ఉ. 4 . 4 . 19) 'అథ యత్రాన్యత్పశ్యతి తదల్పమ్' (ఛా. ఉ. 7 . 24 . 1) 'అన్యోఽసావన్యోఽహమస్మి' (బృ. ఉ. 1 . 4 . 10) 'ఉదరమన్తరం కురుతే' 'అథ తస్య భయం భవతి' (తై. ఉ. 2 . 7 . 1)

ఇత్యాదిశ్రుతిశతేభ్యః . సత్యత్వం చ ఏకత్వస్య ‘ఏకధైవానుద్రష్టవ్యమ్’ (బృ. ఉ. 4 . 4 . 20) ‘ఏకమేవాద్వితీయమ్’ (ఛా. ఉ. 6 . 2 . 1) ‘బ్రహ్మైవేదం సర్వమ్’ ‘ఆత్మైవేదం సర్వమ్’ (ఛా. ఉ. 7 . 25 . 2) ఇత్యాదిశ్రుతిభ్యః . న చ సమ్ప్రదానాదికారకభేదాదర్శనే కర్మోపపద్యతే . అన్యత్వదర్శనాపవాదాశ్చ విద్యావిషయే సహస్రశః శ్రూయన్తే . అతో విరోధో విద్యాకర్మణోః . అతశ్చ సముచ్చయానుపపత్తిః ..

తత్ర యదుక్తం సంహతాభ్యాం విద్యాకర్మభ్యాం మోక్ష ఇత్యేతదనుపపన్నమితి, తదయుక్తమ్ , తద్విహితత్వాత్కర్మణాం శ్రుతివిరోధ ఇతి చేత్ - యద్యుపమృద్య కర్త్రాదికారకవిశేషమాత్మైకత్వవిజ్ఞానం విధీయతే సర్పాదిభ్రాన్తిజ్ఞానోపమర్దకరజ్జ్వాదివిషయవిజ్ఞానవత్ , ప్రాప్తః కర్మవిధిశ్రుతీనాం నిర్విషయత్వాద్విరోధః . విహితాని చ కర్మాణి . స చ విరోధో న యుక్తః, ప్రమాణత్వాచ్ఛ్రుతీనామితి చేత్ , న ; పురుషార్థోపదేశపరత్వాచ్ఛ్రుతీనామ్ . విద్యోపదేశపరా తావచ్ఛ్రుతిః సంసారాత్పురుషో మోక్షయితవ్య ఇతి సంసారహేతోరవిద్యాయాః విద్యయా నివృత్తిః కర్తవ్యేతి విద్యాప్రకాశకత్వేన ప్రవృత్తేతి న విరోధః . ఏవమపి కర్త్రాదికారకసద్భావప్రతిపాదనపరం శాస్త్రం విరుధ్యత ఏవేతి చేత్ , న ; యథాప్రాప్తమేవ కారకాస్తిత్వముపాదాయ ఉపాత్తదురితక్షయార్థం కర్మాణి విదధచ్ఛాస్త్రం ముముక్షూణాం ఫలార్థినాం చ ఫలసాధనం న కారకాస్తిత్వే వ్యాప్రియతే . ఉపచితదురితప్రతిబన్ధస్య హి విద్యోత్పత్తిర్నావకల్పతే . తత్క్షయే చ విద్యోత్పత్తిః స్యాత్ , తతశ్చావిద్యానివృత్తిః, తత ఆత్యన్తికః సంసారోపరమః . అపి చ, అనాత్మదర్శినో హ్యనాత్మవిషయః కామః ; కామయమానశ్చ కరోతి కర్మాణి ; తతస్తత్ఫలోపభోగాయ శరీరాద్యుపాదానలక్షణః సంసారః . తద్వ్యతిరేకేణాత్మైకత్వదర్శినో విషయాభావాత్కామానుపపత్తిః, ఆత్మని చానన్యత్వాత్కామానుపపత్తౌ స్వాత్మన్యవస్థానం మోక్ష ఇత్యతోఽపి విద్యాకర్మణోర్విరోధః . విరోధాదేవ చ విద్యా మోక్షం ప్రతి న కర్మాణ్యపేక్షతే . స్వాత్మలాభే తు పూర్వోపచితదురితప్రతిబన్ధాపనయనద్వారేణ విద్యాహేతుత్వం ప్రతిపద్యన్తే కర్మాణి నిత్యానీతి . అత ఏవాస్మిన్ప్రకరణే ఉపన్యస్తాని కర్మాణీత్యవోచామ . ఏవం చ అవిరోధః కర్మవిధిశ్రుతీనామ్ . అతః కేవలాయా ఏవ విద్యాయాః పరం శ్రేయ ఇతి సిద్ధమ్ ..

ఏవం తర్హి ఆశ్రమాన్తరానుపపత్తిః, కర్మనిమిత్తత్వాద్విద్యోత్పత్తేః . గృహస్థస్యైవ విహితాని కర్మాణీత్యైకాశ్రమ్యమేవ . అతశ్చ యావజ్జీవాదిశ్రుతయః అనుకూలతరాః స్యుః . న ; కర్మానేకత్వాత్ . న హ్యగ్నిహోత్రాదీన్యేవ కర్మాణి, బ్రహ్మచర్యం తపః సత్యవచనం శమః దమః అహింసా ఇత్యేవమాదీన్యపి కర్మాణి ఇతరాశ్రమప్రసిద్ధాని విద్యోత్పత్తౌ సాధకతమాన్యసఙ్కీర్ణాని విద్యన్తే ధ్యానధారణాదిలక్షణాని చ . వక్ష్యతి చ - ‘తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ’ (తై. ఉ. 3 . 2 . 1) ఇతి . జన్మాన్తరకృతకర్మభ్యశ్చ ప్రాగపి గార్హస్థ్యాద్విద్యోత్పత్తిసమ్భవాత్ , కర్మార్థత్వాచ్చ గార్హస్థ్యప్రతిపత్తేః, కర్మసాధ్యాయాం చ విద్యాయాం సత్యాం గార్హస్థ్యప్రతిపత్తిరనర్థికైవ . లోకార్థత్వాచ్చ పుత్రాదీనామ్ . పుత్రాదిసాధ్యేభ్యశ్చ అయం లోకః పితృలోకో దేవలోక ఇత్యేతేభ్యో వ్యావృత్తకామస్య, నిత్యసిద్ధాత్మదర్శినః, కర్మణి ప్రయోజనమపశ్యతః, కథం ప్రవృత్తిరుపపద్యతే ? ప్రతిపన్నగార్హస్థ్యస్యాపి విద్యోత్పత్తౌ విద్యాపరిపాకాద్విరక్తస్య కర్మసు ప్రయోజనమపశ్యతః కర్మభ్యో నివృత్తిరేవ స్యాత్ , ‘ప్రవ్రజిష్యన్వా అరేఽహమస్మాత్స్థానాదస్మి’ (బృ. ఉ. 4 . 5 . 2) ఇత్యేవమాదిశ్రుతిలిఙ్గదర్శనాత్ . కర్మ ప్రతి శ్రుతేర్యత్నాధిక్యదర్శనాదయుక్తమితి చేత్ , - అగ్నిహోత్రాదికర్మ ప్రతి శ్రుతేరధికో యత్నః ; మహాంశ్చ కర్మణ్యాయాసః, అనేకసాధనసాధ్యత్వాదగ్నిహోత్రాదీనామ్ ; తపోబ్రహ్మచర్యాదీనాం చ ఇతరాశ్రమకర్మణాం గార్హస్థ్యేఽపి సమానత్వాదల్పసాధనాపేక్షత్వాచ్చేతరేషాం న యుక్తస్తుల్యవద్వికల్ప ఆశ్రమిభిస్తస్య ఇతి చేత్ , న ; జన్మాన్తరకృతానుగ్రహాత్ . యదుక్తం కర్మణి శ్రుతేరధికో యత్న ఇత్యాది, నాసౌ దోషః, యతో జన్మాన్తరకృతమప్యగ్నిహోత్రాదిలక్షణం కర్మ బ్రహ్మచర్యాదిలక్షణం చానుగ్రాహకం భవతి విద్యోత్పత్తిం ప్రతి ; యేన చ జన్మనైవ విరక్తా దృశ్యన్తే కేచిత్ ; కేచిత్తు కర్మసు ప్రవృత్తా అవిరక్తా విద్యావిద్వేషిణః . తస్మాజ్జన్మాన్తరకృతసంస్కారేభ్యో విరక్తానామాశ్రమాన్తరప్రతిపత్తిరేవేష్యతే . కర్మఫలబాహుల్యాచ్చ . పుత్రస్వర్గబ్రహ్మవర్చసాదిలక్షణస్య కర్మఫలస్యాసఙ్ఖ్యేయత్వాత్ తత్ప్రతి చ పురుషాణాం

కామబాహుల్యాత్తదర్థః శ్రుతేరధికో యత్నః కర్మసూపపద్యతే, ఆశిషాం బాహుల్యదర్శనాత్ - ఇదం మే స్యాదిదం మే స్యాదితి . ఉపాయత్వాచ్చ . ఉపాయభూతాని హి కర్మాణి విద్యాం ప్రతి ఇత్యవోచామ . ఉపాయే చ అధికో యత్నః కర్తవ్యః, న ఉపేయే . కర్మనిమిత్తత్వాద్విద్యాయా యత్నాన్తరానర్థక్యమితి చేత్ - కర్మభ్య ఏవ పూర్వోపచితదురితప్రతిబన్ధక్షయాద్విద్యోత్పద్యతే చేత్ , కర్మభ్యః పృథగుపనిషచ్ఛ్రవణాదియత్నోఽనర్థక ఇతి చేత్ , న ; నియమాభావాత్ . న హి, 'ప్రతిబన్ధక్షయాదేవ విద్యోత్పద్యతే, న త్వీశ్వరప్రసాదతపోధ్యానాద్యనుష్ఠానాత్' ఇతి నియమోఽస్తి ; అహింసాబ్రహ్మచర్యాదీనాం చ విద్యాం ప్రత్యుపకారకత్వాత్ , సాక్షాదేవ చ కారణత్వాచ్ఛ్రవణమననదిధ్యాసనాదీనామ్ . అతః సిద్ధాన్యాశ్రమాన్తరాణి . సర్వేషాం చాధికారో విద్యాయామ్ , పరం చ శ్రేయః కేవలాయా విద్యాయా ఏవేతి సిద్ధమ్ ..

.. ఇత్యేకాదశానువాకభాష్యమ్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

[ఈ భాష్యం యొక్క ఉపోద్ఘాతంలో, విద్య లేదా ఆత్మజ్ఞానం తనంత తానే మోక్షానికి దారితీస్తుందని ప్రతిపాదించబడింది. ఈ ప్రతిపాదనను మరింత పటిష్ఠం చేయడానికి, భాష్యకారులు (శంకరులు) మరొక మారు ఈ విషయంపై, శ్రుతి కర్మలను విధించింది అన్న సందర్భాని పురస్కరించుకొని, చర్చను లేవనెత్తుతున్నారు. ఆయన ముఖ్యోద్దేశం, కర్మలు, జ్ఞానం వేర్వేరు ప్రయోజనాలను సాధిస్తాయని చెప్పడమే. - ఆనందగిరి టీక].

ఇక్కడ, జ్ఞానం మరియు కర్మల మధ్య వ్యత్యాసాన్ని గురించి కలిగే సందేహాల గురించి ఆలోచిద్దాం. అవేమంటే, కేవలం కర్మల వల్లనే పరమ శ్రేయస్సైన మోక్షం కలుగుతుందా లేక జ్ఞాన సహకారంతో కూడిన కర్మల వల్లనా లేక కర్మలు మరియు జ్ఞానం కలిసి సమిష్టిగా వ్యవహరించడం వల్లనా లేదా కర్మల సహాయంతో కూడిన జ్ఞానం వల్లనా లేక కేవలం జ్ఞానం వల్లనా?

<u>మొదటి ప్రతివాది</u> – 'వేదః కృత్స్నోఽధిగన్తవ్యః సరహస్యో ద్విజన్మనా' (ద్విజుడు సమస్త వేదాన్ని దాని రహస్యంతో సహా అధ్యయనం చేయాలి) అన్న శ్రుతి వాక్యానుసారం వేదముల గురించిన విజ్ఞానం కలిగినవాడే, కర్మలను చేయడానికి అధికారి కాబట్టి, మోక్షం కేవలం కర్మల వల్ల మాత్రమే కలుగుతుంది అని అనుకోవచ్చు. ఇక్కడ వేద విజ్ఞానం అంటే, ఉపనిషత్తులలో బోధించిన ఆత్మజ్ఞానంతో సహా అని అర్థం. మరోపక్క, 'విద్వాన్యజతే' (ఆ విధంగా తెలిసుకొని యజ్ఞం చేయాలి), 'విద్వాన్యాజయతి' (ఆవిధంగా తెలుసుకొని, యాగాన్ని నిర్వహించాలి) అన్న శ్రుతి వాక్యాలు తెలిసియున్న వానికే ఏ కర్మలనైనా చేసే అధికారముంటుందని చెప్తున్నాయి. 'జ్ఞాత్వానుష్ఠానమ్' (ముందు తెలుసుకొని తర్వాత ఆచరించాలి) అని కూడా చెప్పబడింది. వేదార్థమంతా నిశ్చయంగా కర్మల గురించే అని కొందరంటారు. కర్మలచేత పరమశ్రేయస్సు పొందబడకపోతే వేదం నిష్ప్రయోజనాలౌతాయి. [చేయవలసి ఉన్నదేదో బోధించే ఉద్దేశ్యంతో, కొత్త విషయాన్ని తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో, వేదాలు ఉన్న విషయాలను ఉన్నట్లుగా మాట్లాడతాయి అన్న సూత్రాన్ని అర్థవాదులు గుర్తించారు. ఈ సూత్రం ఆధారంగా, వేదాలు అత్మను యథాతథంగా చెప్పడంద్వారా, అంతర్లీనంగా కర్తకు ఉన్నత స్థితిని సంపాదించిపెట్టే కర్మ యొక్క ప్రయోజకత్వాన్ని అర్థం చేసుకోవాలి. ఆ కారణంగా, ఆత్మజ్ఞానం ద్వారా పొందే ఫలాలు, కర్మ యొక్క ప్రాముఖ్యతను సూచిస్తున్నాయని శ్రుతి వచిస్తోంది. కాబట్టి, పరమశ్రేయస్సు కర్మలవల్ల మాత్రమే సాధ్యమౌతోంది. - ఆనందగిరి టీక].

సమాధానం – మోక్షం శాశ్వతమైనది అయినందున, అలా భావించడం సరికాదు. మోక్షం నిత్యమనేది అంగీకరించిన విషయమే. అలాగే, కర్మ ఫలం అశాశ్వతమన్నది కూడా తెలిసిన విషయమే. పరమశ్రేయస్సు గనుక కర్మల వలన కలిగేదే అయితే, అపుడా పరమశ్రేయస్సు కూడా అనిత్యమని అంగీకరించవలసిందే. ఇది ఎవరికీ అంగీకారయోగ్యంకాదు. [ఎందుకంటే, 'యద్యథేహ కర్మజితో లోకః క్షీయత ఏవమేమాముత్ర పుణ్యజితో లోకః క్షీయతే' (ఛాం.ఉ. 8-1-6) అన్న ఛాందోగ్యోపనిషత్తు వాక్యానికి విరుద్ధం కాబట్టి. – స్వామి గంభీరానంద]

అభ్యంతరం – నిత్య నైమిత్తక కర్మలు ఆచరించడం ద్వారా (ప్రత్యవాయ దోషం నివారణ కాగా – స్వామి గంభీరానంద), కోర్కెలచేత ప్రేరేపించబడే కామ్య కర్మలను మరియు నిషిద్ధ కర్మలను ఆచరించకుండా నిరోధించగా మరియు సుఖ దుఃఖ ఫలాలను అనుభవించడంద్వారా ఆరంభమైన కర్మలు నశించిపోగా, జ్ఞానం యొక్క ప్రమేయం (అవసరం) లేకుండానే మోక్షం లభిస్తుంది.

సమాధానం – అది కూడా ఆమోదయోగ్యం కాదు. ఎందుకంటే, ఈ వాదన (ఈ ఉపనిషత్తు ఉపోద్ఘాత భాష్యంలోనే) అలా కుదరదని నిరూపణచేసి మాచే తిరస్కరించబడింది. ఎందుకంటే, కర్మశేషం మిగిలియుండే అవకాశం ఎప్పటికీ ఉంటూనే ఉంటుంది కాబట్టి ఆ శేషకర్మలు మరోదేహాన్ని ఏర్పరుస్తాయి మరియు నిత్య కర్మలు, కర్మశేషానికి వ్యతిరేకం కానందువల్ల అవి కర్మశేషాన్ని నిర్మూలిస్తాయి అనడం సహేతుకం కాదు. సమస్తవేదజ్ఞానాన్ని కలిగిన వానికే కర్మలయందు అధికారమున్నది అనే వాదన కూడా సరికాదు. ఎందుకంటే, కేవలం శ్రవణం ద్వారా (గురుకులంలో) పొందబడిన వేదజ్ఞానానికి వేరుగా ఉపాసన అనేది ఒకటుంది. కేవలం శ్రవణం వల్ల కలిగే వేదజ్ఞానంతో కర్మలు చేసే అధికారం కలుగుతుందన్న మాట నిశ్చయమే మరియు అట్టివానికి (కర్మలు చేపట్టేందుకు) ఉపాసన వరకు వేచియుండే అవసరం లేదు. కాని, (గురుకులంలో) వేదాధ్యయనానికి అనుబంధంగా విడిగా ఉపాసన చేర్చబడింది. మరియు, ఈ ఉపాసనకు మోక్షం ఫలం కావడం చేత, అది వేదాధ్యయనానికి భిన్నమైనది అనే విషయం లోక ప్రసిద్ధమే. మరింకా, ఈ వ్యత్యాసాన్ని గుర్తుచేస్తూ 'శ్రోతవ్యః' అని బోధించిన తర్వాత దానికి వేరుగా 'మన్తవ్యో నిధిధ్యాసితవ్యః' (బృ.ఉ. 2-4-5) అని శ్రుతి చెప్పినందున, మనన-నిధిధ్యాసనాలు, వేదపాఠాన్ని అధ్యయనం చేయడం ద్వారా కలిగే జ్ఞానానికి వేరైనవి అని తేలింది. (విన్నదానిని తెలివితేటలతో అర్థం చేసుకోవడం శ్రవణమే. మననం అంటే తనకుతాను విచారణచేసి మరియు దానికి వ్యతిరేకమైన భావాలను త్రోసిపుచ్చుతూ, విషయాన్ని దృఢపరచుకోవడం. నిదిధ్యాసనమంటే ఆ విషయాన్ని నిరంతరంగా ధ్యానించడం – స్వామి గంభీరానంద).

రెండవ ప్రతివాది – అలాంటప్పుడు, విద్య లేదా ఉపాసనల సహకారంతో కర్మలు మోక్షాన్ని సాధిస్తాయి. ఉపాసనల సహాయంతో కర్మలు కొత్త ఫలితాన్ని సాధించే సమర్థత కలిగి ఉండే అవకాశం ఉంది. ఉదాహరణకు, విషం, పెరుగు మొదలైనవి మరణాన్ని, జ్వరాన్ని స్వతహాగా కలిగించేవి అయినప్పటికీ, మంత్రం, చక్కెర వంటి వాటి సహాయంతో కొత్త ఫలితాన్నిచ్చే సామర్థ్యాన్ని ఎలా పొందుతాయో అలా, ఉపాసనల సహకారంతో కర్మలు మోక్షాన్నిస్తాయి.

సమాధానం – కాదు. ఇంతకు ముందు అభ్యంతరానికి సమాధానం చెప్పినట్లుగానే, ఉపాసనతో కూడిన కర్మ ఇచ్చే కొత్త ఫలితం కూడా శాశ్వతం కాదు.

అభ్యంతరం – మోక్షం ఉత్పన్నమయ్యేది అయినా అది శాశ్వతమన్న (వేద) వచనం 'న చ పునరావర్తతే' (ఛాం.ఉ. 8-15-1) అని ఉంది కదా!

సమాధానం – (క్లుప్తంగా) కాదు. ఎందుకంటే ఆ శ్రుతిపాఠం (సిద్ధమై ఉన్నదాన్ని) కేవలం జ్ఞాపకం చేస్తోంది. (వివరంగా) మనందరికీ అర్థమయ్యేటట్లు, శ్రుతి ఉన్న వస్తువును యథాతథంగా జ్ఞప్తికి తెస్తుందే కాని, (అప్పటివరకు) అస్తిత్వం లేని దాన్ని కొత్తగా తయారు చేయదు. వందలాది శ్రుతి వాక్యాలున్నప్పటికీ, శాశ్వతమైనదానికి ప్రారంభం ఉంటుందనీ లేదా ప్రారంభమైనదేదీ నశింపకుండా ఉంటుందనీ, నిశ్చయించడం కుదరదు.

మూడవ ప్రతివాది సమాధానం – ఈ ప్రతిపాదన, ఉపాసన కర్మలు ఒకదానికొకటి సహకరించుకోవడం ద్వారా మోక్షం ఫలిస్తుందన్న వాదనను కూడా, త్రోసిపుచ్చుతోంది.

అభ్యంతరం – ఉపాసన మరియు కర్మలు మోక్షసాధనా మార్గంలోని అవరోధాలను తొలగిస్తాయి. [అవిద్య, అధర్మాలే అవరోధాలు. ఉపాసనల చేత, కర్మలచేత ఈ అవరోధాలైనట్టి అవిద్య మరియు అధర్మాలు నశిస్తాయి. అంతేకాని, ఉపాసనలు మరియు కర్మలు వాటంతటగా అవి మోక్షాన్ని కలిగించవు. మోక్షం, తన స్వరూపమైన ఆత్మగా నిలచియుండటం వల్ల, శాశ్వతం. ప్రధ్వంసాభావం అనే వినాశం కూడా, ఫలితాన్ని కలిగించేది అయినప్పటికీ, శాశ్వతమే. - ఆనందగిరి టీక]. {వస్తువును ధ్వంసం చేయడం వల్ల, అప్పటిదాకా అస్తిత్వం కలిగిన ఆ వస్తువు, ధ్వంసం తర్వాత లేకుండా పోతుంది. దానినే ప్రధ్వంసాభావం అంటారు. ఇక్కడ విషయమేమంటే, వస్తువు లేకున్నప్పటికీ, 'వస్తువు లేదు' అనే భావం మాత్రం ఉంటుంది కదా. ఈ 'లేదు' అన్న భావాన్నే అభావం అంటున్నారు. 'వస్తువు లేదు' అన్న ఈ అభావం వస్తువు ధ్వంసమైన తర్వాత పుట్టినట్లు అనిపిస్తున్నప్పటికీ, ఆ వస్తువు అక్కడకు రాక పూర్వం కూడా ఉన్నది కదా. అంటే భూతకాలంలో ఆ వస్తువు లేనప్పుడూ ఆ వస్తువు యొక్క అభావం ఉంది. వస్తువు ధ్వంసం చేయబడిన తర్వాత కూడా అభావం ఉంది. అంటే, అభావం శాశ్వతమే అన్నది ప్రస్తుత అభ్యంతరంలో చేస్తున్న వాదన}.

సమాధానం – కాదు. కర్మలు ఇచ్చే ఫలితాలు వేరు. కర్మలు తెచ్చే ఫలితాలెలా ఉంటాయంటే, ఉత్పత్తి లేదా కొత్తదాన్ని తయారు చేయడం, వికారం లేదా స్థితిలో మార్పు, సంస్కారం లేదా శుద్ధపరచడం, ఆప్తి లేదా పొందడం. కాని, ఈ ఫలితాలకు భిన్నమైనది మోక్షం. [అవిద్యా నిర్మూలన కేవలం బ్రహ్మజ్ఞానం వల్ల మాత్రమే జరుగుతుందని శ్రుతి ఇలా చెప్తోంది. 'భిద్యతే హృదయగ్రన్థిశ్ఛిద్యన్తే సర్వసంశయాః క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే' (ముం.ఉ. 2-2-8). ఆ ఫలితాన్నివ్వడానికి జ్ఞానానికి వేరేదాని సహాయం అవసరం లేదు. కర్మల వల్ల కలిగే ఫలితం అందుకు భిన్నం. వైదిక యజ్ఞాలను ఉదహరించి ఈ ఫలితాలలో తేడాను వివరించే ప్రయత్నం చూద్దాం. పురోడాశ మనేది కర్మ ద్వారా తయారుచేయబడుతుంది. మంత్రాలను ఉచ్చరిస్తూ నీటిని చిలకరించడం ద్వారా ధాన్యాన్ని పవిత్రం చేస్తాం. రసాన్ని పిండటం ద్వారా సోమలత స్థితిలో మార్పు చేస్తాం. అధ్యయనం ద్వారా వేదాన్ని గ్రహించవచ్చు. వీటికి విరుద్ధంగా, తన స్వరూపంలో నిలిచియుండటమనే మోక్షానికి, ఒక ప్రారంభం ఉండటం గాని, దానిని సంస్కరించడం గాని, మార్పు చేయడం గాని, పొందబడటం గాని జరగడం లేదు కాబట్టి, అది కర్మ ఫలితం కాజాలదు. (ఆనందగిరి టీక)].

<u>**అభ్యంతరం**</u> – శ్రుతి (దేహత్యాగానంతరం ఆత్మ అనుసరించే) మార్గాల గురించి చెప్పింది కాబట్టి, మోక్షము సాధించతగినదే. 'సూర్యద్వారేణ తే విరజాః ప్రయాన్తి' (ముం.ఉ. 1-2-11); 'తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి' (క.ఉ. 2-3-16) అని శ్రుతి వాక్యాలు మోక్షము పొందతగినది అని చెప్తున్నాయి.

<u>**సమాధానం**</u> – కాదు. ఎందుకంటే, అది (బ్రహ్మం) అంతటా నిండియున్నది. చేరేవాడికి వేరుగా ఉన్నట్టిది కాదు. ఆకాశాదులకు కారణమైన బ్రహ్మ సర్వవ్యాపి. విజ్ఞానమే ఆత్మగా గల వారందరూ బ్రహ్మతో అభిన్నత్వమున్న వారే. అందుచేత, మోక్షమనేది పొందబడేది కాదు. చేరబడేది చేరేవాడికి భిన్నం కాబట్టి చేరేవాడికి దూరంగా చేరబడేది ఉండాలి. ఇతరానికి భిన్నం కాని దానిని, ఆ ఇతరం చేరుతుందని చెప్పము. చేరేవానికి, గమ్యానికి తేడా లేదని వందలాది శ్రుతి, స్మృతులు ఇలా చెప్తున్నాయి. 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' (తై.ఉ. 2-3), 'క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత' (భ.గీ. 13-2).

<u>**అభ్యంతరం**</u> – ఈ వాదన, (దేహత్యాగం చేసిన వారి విషయంలో) వారు పొందే గతిని, కీర్తిని గురించి చెప్పే శ్రుతి వాక్యాలకు విరుద్ధంగా ఉంది. అలాగైనప్పటికీ, మోక్షం పొందబడేది కాదని అనేటట్లైతే, గతుల గురించి చెప్పే శ్రుతి వాక్యాలతో పాటుగా ఈ చెప్పబోయే శ్రుతి వాక్యాలు కూడా అర్థంలేనివి అవుతాయి. 'స ఏకధా భవతి త్రిధా భవతి' (ఛాం.ఉ. 7-26-2), 'స యది పితృలోకకామో భవతి సఙ్కల్పాదేవాస్య పితరః సముత్తిష్ఠన్తి' (ఛాం.ఉ. 8-2-1), 'స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా నోపజనగ్ం స్మరన్నిదగ్ం శరీరగ్ం' (ఛాం.ఉ. 8-12-3).

<u>**సమాధానం**</u> – కాదు. ఎందుకంటే, ఈ వాక్యాలు కార్యబ్రహ్మను అంటే వ్యాకృతమైన బ్రహ్మను గురించి చెప్పిన వాక్యాలు. కార్యబ్రహ్మలోనే స్త్రీ మొదలైనవి ఉంటాయి కాని, కారణ బ్రహ్మలో ఉండవు. ఇందుకు ఈ శ్రుతి వాక్యాలే నిదర్శనం. 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీదేకమేవాద్వితీయమ్' (ఛాం.ఉ. 6-2-1), 'యత్ర నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి స భూమా' (ఛాం.ఉ. 7-24-1), 'తత్కేన కం పశ్యేత్ తత్కేన కం జిఘ్రేత్' (బృ.ఉ. 2-4-14; 4-5-15). [కర్మల వల్ల మోక్షం కలగదు అంటే, కర్మ-జ్ఞాన సముచ్చయం వల్ల కలగవచ్చనే అపోహ కలుగుతుంది. ఇక్కడ భాష్యకారులు (శంకరులు) కర్మ-జ్ఞాన సముచ్చయం కూడా కుదరదని చెప్తున్నారు. - ఆనందగిరి టీక]. కర్మ జ్ఞానాలు ఒకదానికొకటి వైరుధ్యం కలవి కాబట్టి, వాటి సముచ్చయం సంభవమే కాదు. కర్తృత్వం మరియు ఇతర కర్మవిశేషాలు లేనటువంటిది జ్ఞానమని నిశ్చయం. అందుకు వ్యతిరేకంగా కర్మసాధనాల వినియోగంతో కూడినది కర్మ. కర్తృత్వం మొదలైన కర్మాంగాలను కలదాన్నీ మరియు అట్టి విశేషాలేవీ లేనట్టి దాన్నీ ఒకటిగా భావించడం ఖచ్చితంగా కుదరదు. వాటిలో ఒకటి మిథ్య అయి తీరాలి. వాటిలో ఒకటి మిథ్యైతే, ద్వైతం అనేది మిథ్యయేనని భావించాలి. ఈ ద్వైత భ్రాంతి అజ్ఞానం వల్ల కలుగుతుందని వందలాది శ్రుతులు ఇలా చెప్తున్నాయి. 'యత్ర హి ద్వైతమివ భవతి తదితర ఇతరం జిఘ్రతి' (బృ.ఉ. 2-4-14), 'మృత్యోః స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి' (క.ఉ. 2-1-10) (బృ.ఉ. 4-4-19), 'యత్రాన్యత్పశ్యత్యన్యచ్ఛృణోత్యన్యద్విజానాతి తదల్పం' (ఛాం.ఉ. 7-24-1), 'అన్యోఽసావన్యోఽహమస్మీతి' (బృ.ఉ. 1-4-10), 'ఏతస్మిన్నుదరమన్తరం కురుతే అథ తస్య భయం భవతి' (తై.ఉ. 2-7-1). ఏకత్వం యొక్క సత్యత్వాన్ని ఈ క్రింది శ్రుతులు నిర్ధారిస్తున్నాయి. 'ఏకధైవానుద్రష్టవ్యమ్' (బృ.ఉ. 4-4-20), 'ఏకమేవాద్వితీయమ్' (ఛాం.ఉ. 6-2-1), 'బ్రహ్మైవేదగ్ం సర్వం' (నృసింహ ఉత్తర తాపినీయోపనిషత్తు 7), 'ఆత్మైవేదగ్ం సర్వమ్' (ఛాం.ఉ. 7-25-2). సంప్రదానం (వేరొకదానికి ఏదోఒకటి ఇవ్వడం) వంటి కర్మాంశాలు

జ్ఞానంలో లేనందువల్ల, కర్మలకు జ్ఞానంలో తావులేదు. మరింకా, జ్ఞానం విషయంలో వేరొకదాన్ని దర్శించడమనే అపవాదం లేదని వందలాది శ్రుతులు బోధిస్తున్నాయి. జ్ఞాన కర్మలు ఒకదానికొకటి పూర్తి వైరుధ్యత కలిగినట్టివి కాబట్టి, వాటి సముచ్చయం కుదరదు. అందుచేత, జ్ఞానకర్మ సముచ్చయం కారణంగా మోక్షం కలుగుతుందనడం హేతుబద్ధం కాదు.

అభ్యంతరం – కర్మలు (శ్రుతిచేత) విహితాలైనందు వల్ల, ఈ వాదం (కర్మలు మోక్షాన్నివ్వజాలవు అన్న వాదం) శ్రుతికి విరుద్ధం. తాడును గురించిన జ్ఞానం సర్ప భ్రాంతిని పోగొట్టినట్లుగా, కర్తృత్వాది కర్మ విశేషాలు ఆత్మైకత్వ బోధతో తొలగిపోతాయని శ్రుతి చెప్తోంది అనే ఈ వాదన, కర్మల గురించి చెప్పిన సమస్త వేదపాఠాలకు విరుద్ధమైనది. అలాంటప్పుడు, కర్మలగురించి వేదం బోధించాల్సిన అవసరమే లేదు. కాని, నిజానికి శ్రుతిచేత కర్మలు విధింపబడ్డాయి కాబట్టి, జ్ఞానానికి కర్మలు వ్యతిరేకం అనడం సరికాదు. ఎందుకంటే, కర్మలగురించి చెప్పిన వేదపాఠాలు ప్రమాణాలు కాబట్టి.

సమాధానం – కాదు. ఎందుకంటే, శ్రుతుల ఉద్దేశ్యం పురుషార్థాలను సాధించే ఉపదేశాలనివ్వడం కాబట్టి. (ధర్మ, అర్థ, కామ, మోక్షాలనే నాలుగు విధాలైన పురుషార్థాలను సాధించే పద్ధతులను శ్రుతి చెప్తుంది. అందులో, మోక్షాన్ని మినహాయిస్తే, మిగిలిన మూడు పురుషార్థాలను సాధించేందుకు కర్మల ఆవశ్యకత ఉంటుంది కాబట్టి కర్మల గురించి వేదం చెప్తోంది. జ్ఞానం విషయంలో కర్మల జోక్యం లేదన్నంత మాత్రాన, వేదంలో చెప్పబడిన కర్మకాండ అర్థరహితం అనడం సరికాదు). జ్ఞానకాండకు సంబంధించిన వేద పాఠం, మానవుడిని సంసారం నుండి విడుదల చేయడానికి ఉద్దేశించినది. కాబట్టి, జ్ఞాన సాధనాలచేత, సంసారానికి కారణమైన అవిద్యను పోగొట్టి జ్ఞానాన్ని అందిచడమే వేదంలోని జ్ఞానకాండ ఉద్దేశ్యం.

అభ్యంతరం – ఈ వాదన కూడా, కర్తృత్వాది కారకాలు సత్యమని బోధించే శాస్త్రాలకు విరుద్ధమే కదా!

సమాధానం – కాదు. సంచితమైన పాపాలను నశింపచేసేందుకు శాస్త్రాలలో విధించబడిన కర్మలు, మోక్షాన్ని కోరుకునే వారికి అనువైన స్థితిని సమకూర్చడమే కాకుండా, ఫలాపేక్ష కలిగిన వారికి వారి వారి ప్రయోజనాలని సమకూరుస్తాయి. ఆ సందర్భంగా, కర్మాంగాలైన కర్తృత్వాది కారకాలు సత్యమని భావించడం జరుగుతోంది. అంతేకాని, కర్తృత్వాది కారకాలు సత్యమని బోధించడం శాస్త్రం బోధించిన కర్మల ఉద్దేశ్యం కాదు. [అంటే, వేద నియమానుసారం నేర్చిన వివిధ శ్రుతిపాఠాలు ప్రమాణాలని అంగీకరించడమంటే, అవి మానవుని పరమప్రయోజనం కోసం చేసిన బోధలని భావించడమే కాని, వాటిలో చెప్పబడిన వివిధ విషయాలు మరియు వాటి వ్యత్యాసాల అస్తిత్వాన్ని సమర్థించడం కాదు. - ఆనందగిరి టీక]. ఉపాత్తమైన దురితాలనే అడ్డంకులు తొలగనంతకాలం జ్ఞానం ఉదయించదు. దురితాలు క్షయమైనంతటనే జ్ఞానోదయం కల్గుతుంది. అప్పుడు అవిద్య నశించి, సంసారం తొలగిపోతుంది. [ఇప్పటి వరకు, విద్యకు సత్యం ఆధారమైనందున మరియు కర్మలు మిథ్యా భూతాలైనందున, వాటి మధ్య సముచ్చయం కుదరదని చెప్పారు. ఇక భాష్యకారులు (శంకరులు) విద్య కోరికలు నశించిన వారికి ఉద్దేశించినది మరియు కర్మలు కోరికలున్నవారికి ఉద్దేశింపబడినవి అన్న దానిమీద తన వాదాన్ని కొనసాగిస్తున్నారు. - ఆనందగిరి టీక]. మరింకా, అనాత్మ వస్తువులను (తనకు బాహ్యమైన వాటిని) చూసినపుడు వాటిపై కోరిక కలుగుతుంది. అలా కోరుకొని మానవుడు కర్మలు చేస్తాడు. కర్మల ఫలాన్ని పొందడానికి, శరీరాన్ని మరియు దానికి సంబంధించిన పరిస్థితులనబడే సంసారాన్ని పొంది,

అందుకోసం జరామరణాలను అనుభవించాలి. అందుకు విరుద్ధంగా, ఆత్మ యొక్క ఏకత్వాన్ని దర్శించినవానికి కోరికనేదే ఉండదు. ఆత్మ తనకు భిన్నంకాదు కాబట్టి అది కోరుకొనే విషయం కాదు. తన స్వస్థితిలో నిలిచియుండటమే మోక్షం. కాబట్టి కూడా, జ్ఞానానికి కర్మలకు వ్యత్యాసమే. వాటి పరస్పర వ్యతిరేకత వల్ల, జ్ఞానానికి మోక్షాన్ని సాధించడంలో కర్మల ఆవశ్యకత ఉండదు. (మరైతే, జ్ఞానాన్ని చెప్పే ఈ తైత్తిరీయోపనిషత్తులో కర్మల గురించి ప్రస్తావన ఎందుకు తెచ్చారు అనే సందేహం కలగవచ్చు. అందుకు సమాధానం ఇలా చెప్తున్నారు). అయితే, నిత్య నైమిత్తిక కర్మలు, జ్ఞానం కలగడానికి ప్రతిబంధకాలైన ఉపాత్త దురితాలను తొలగించడం ద్వారా, జ్ఞానోత్పత్తికి కారణమైనందున, కర్మల గురించిన ప్రస్తావన ఉపనిషత్తులోని ఈ భాగంలో చేయడం జరిగింది. కాబట్టి, కర్మలను విధించిన శ్రుతులతో వైరుధ్యమేమీ లేదు. కాబట్టి, పరమ శ్రేయస్సు కేవలం విద్యవలన మాత్రమే సిద్ధిస్తుంది.

అభ్యంతరం – అలాంటప్పుడు, (విద్య లేదా జ్ఞానం వల్లనే పరమశ్రేయస్సు కలుగుతుందంటే) ఇతర ఆశ్రమాలు ఉండే అవకాశం లేదు. కర్మల వల్ల జ్ఞానోదయం కలిగి, ఆ కర్మలు గృహస్థులకు మాత్రమే విహితాలు కాబట్టి, జీవితంలో అది (గృహస్థాశ్రమం) ఒక్కటే ఆశ్రమం. జీవితాంతం కర్మలను నిర్వహిస్తూ ఉండాలని 'కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతగ్ం సమాః' (ఈ.ఉ. 2) చెప్పే శ్రుతి పాఠాలు కూడా ఇదే అభిప్రాయాన్ని సమర్థిస్తున్నాయి.

సమాధానం – కాదు. ఎందుకంటే, కర్మలు అనేక విధాలు కనుక. అగ్నిహోత్రాదులు మాత్రమే కర్మలు కాదు. వీటితో పాటుగా బ్రహ్మచర్యం, తపస్సు, సత్యవచనం, శమ (అంతరింద్రియ నిగ్రహం), దమ (బాహ్యేంద్రియ నిగ్రహం), అహింస, అక్రోధం, మొదలైన ఇతర కర్మలున్నాయి. ఇవి ఇతర ఆశ్రమాల వారికి విహితాలని అందరికీ తెలుసు. మరియు, వీటితో పాటు ధ్యానం, ధారణ వంటివన్నీ జ్ఞానం ఉదయించడానికి సాధనాలు. ఎందుకంటే, అవి పాపసంపర్కంలేనటువంటివి. శ్రుతి 'తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ తపో బ్రహ్మేతి' (తై.ఉ. 3-2) అని చెప్పబోతోంది. గత జన్మలలో చేసిన పుణ్యకర్మల ఫలంగా, గృహస్థాశ్రమ స్వీకారానికి ముందే జ్ఞానం లభించే అవకాశముంది. కేవలం కర్మల కోసమే గృహస్థాశ్రమాన్ని స్వీకరించేటట్లైతే, జ్ఞానియైన వానికి ఆ జ్ఞానాన్ని కలిగించే (గృహస్థాశ్రమంలో చేసే) కర్మల వల్ల ఏ ప్రయోజనం ఉండదు. మరింకా, భోగ భూములైన అనేక లోకాలను సాధించడానికి సంతానం మొదలైనవి అవసరం. పుత్రులను పొందడం ద్వారా కలిగే ఇహలోక భోగాలు లేదా పితృలోకాలు లేదా దేవలోకాల గురించిన కోరికలు గతించిన వాడు, కర్మలలో ఉత్సాహంగా ఎలా పాల్గొనగలడు? శాశ్వతమైన ఆత్మానుభవాన్ని సాధించిన వానికి, కర్మలు నిష్ప్రయోజనాలని తెలిసినపుడు, కర్మలు ఎలా చేస్తాడు? గృహస్థాశ్రమంలో ప్రవేశించిన వాడు కూడా, సమ్యక్ జ్ఞానం ఉదయించగానే, జ్ఞానం ఫలించి రాగాన్ని వీడుతాడు. సర్వ కర్మలు అతనికి ఏమాత్రం ఉపయోగించవు. దీనినే 'ప్రవ్రజిష్యన్వా అరేఽహమస్మాత్స్థానాదస్మి' (బృ.ఉ. 4-5-2) అని శ్రుతి చెప్పింది. (కాబట్టి కర్మలు జ్ఞానం కలగడానికి దోహదం చేస్తాయన్నంత మాత్రాన, గృహస్థాశ్రమం తప్ప మిగిలిన ఆశ్రమాలకు చోటులేదనడం సరికాదు అని అభిప్రాయం. అలాగే గృహస్థాశ్రమ స్వీకారం కేవలం అగ్నిహోత్రాది కర్మల నిర్వహణ కొరకు మాత్రమే కాదు.)

అభ్యంతరం – శ్రుతి కర్మలగురించి ప్రస్తావించడానికే ఎక్కువగా ప్రయత్నించింది కాబట్టి అలా అనడం సమంజసం కాదు. అగ్నిహోత్రాది కర్మలను నిర్దేశించడానికే శ్రుతి ఎక్కువ శ్రమించింది. కర్మలు అధిక ప్రయాసతో కూడుకున్నవి. అగ్నిహోత్రాది కర్మలను నిర్వహించడానికి అనేకమైన ఇతరాల సహాయం అవసరం. బ్రహ్మచర్యం

వంటి ధర్మాలు, ఇతర ఆశ్రమాల వారికి లాగానే గృహస్థులకు కూడా విధించినప్పటికీ, వాటిని స్వల్ప ప్రయాసతో నిర్వహించవచ్చు కాబట్టి, ఇతర ఆశ్రమధర్మాలతో సమానం చేసి గృహస్థాశ్రమ ధర్మాలను వాటికి ప్రత్యామ్నాయాలుగా పోల్చి చూడడం సరికాదు. (గృహస్థాశ్రమ ధర్మాలను పాటించడం ఎక్కువ వ్యయప్రయాసలతో కూడింది. మిగిలిన ఆశ్రమాల ధర్మాలు తక్కువ ప్రయాసతో కూడినవి. కాబట్టి, గృహస్థాశ్రమ ధర్మాలను, ఇతర ఆశ్రమ ధర్మాలకు సమానమైనవిగా చూడడం సమ్మతంకాదని ఇక్కడ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు).

సమాధానం – కాదు. (క్లుప్తంగా) ఎందుకంటే, (విరాగికి) గతించిన జన్మలలో చేసిన కర్మల సహకారం ఉండడం వల్ల. (వివరంగా) శ్రుతిలో ఎక్కువ భాగం కర్మల గురించే చెప్పబడిందన్న వాదన, మా ప్రతిపాదనను (పరమశ్రేయస్సు కేవలం జ్ఞానం వల్లనే కలుగుతుంది అన్న ప్రతిపాదనను) నష్టపరచడం లేదు. ఎందుకంటే, గడచిన జన్మలలో చేసిన అగ్నిహోత్రాది కర్మలు గాని బ్రహ్మచర్యాన్ని పాటించడం వంటివి గాని, జ్ఞానోత్పత్తికి సహాయకాలు. అందుచేతనే, కొందరు పుట్టుకతోనే విరాగులై ఉండటం చూస్తున్నాం. మరికొందరు, కర్మరతులై, రాగద్వేషాలనుండి విడివడలేక, జ్ఞాన విముఖులై ఉంటారు. కాబట్టి, పూర్వజన్మ సుకృతాల కారణంగా రాగద్వేషరహితులైన వారు, ఇతర ఆశ్రమాలను (గృహస్థాశ్రమం కాకుండా మిగిలిన ఆశ్రమాలను) ప్రవేశించడం సముచితం. (శ్రుతి ఎక్కువ భాగం కర్మల గురించే ప్రస్తావించింది అన్న వాదనకు సమాధానంగా) (క్లుప్తంగా), కర్మలు బహువిధాలైనందున. (వివరంగా) కర్మల వల్ల సంతానం, స్వర్గం, కీర్తి మొదలైన లెక్కలేనన్ని ఫలితాలు కలుగుతున్నందు వల్ల, మానవులు ఆయా ఫలాలను అధికంగా కోరుతున్నందువల్ల, శ్రుతి ఎక్కువ భాగం కర్మల గురించి ప్రస్తావించడం సరైనదే. ప్రజలు ఇది నాకు కావాలి, అది నాకు కావాలి అంటూ కోరడం అనుభవంలో ఉన్నదే. అంతేకాక, (క్లుప్తంగా) కర్మలు జ్ఞానోదయానికి సాధనాలైనందున. (వివరంగా) జ్ఞానోదయాన్ని కలిగించడానికి కర్మలు సహకరిస్తాయని చెప్పాము కాబట్టి, ఎక్కువ ప్రయత్నం సాధనాలపై ఉండాలి గాని, అంతిమ ఫలం మీద కాదు.

అభ్యంతరం – కర్మలు జ్ఞానానికి కారణాలైనందున, వేరే ప్రయత్నం చేసే అవసరమే లేదు. జ్ఞానోదయాన్ని ఆటంకపరిచే సంచితమైన పాపాలు కర్మల వల్ల నశించగానే, జ్ఞానం కలిగేట్లయితే, విహిత కర్మలను ఆచరించడం తప్ప, ఉపనిషత్తుల అధ్యయనం లాంటి అధిక ప్రయాసల అవసరం లేదు.

సమాధానం – కాదు. ఎందుకంటే, అలాంటి నియమం ఏదీ లేదు. ఆటంకాలు తొలగిపోతేనే జ్ఞానం కలుగుతుందనే నియమమేమీ లేదు. ఈశ్వర ప్రసాదంగా గాని, తపస్సును ఆచరించడం ద్వారా గాని, ధ్యానాదుల వంటి వాటివల్ల కూడా జ్ఞానం కలగవచ్చు. అలా కలగకూడదనే నియమం ఏమీలేదు. అహింస, బ్రహ్మచర్యం మొదలైనవి జ్ఞానానికి అనువైన స్థితిని కల్పిస్తాయి. శ్రవణ, మనన, నిధిధ్యాసనాదులు నేరుగా జ్ఞానాన్ని కలిగిస్తాయి. కాబట్టి, ఇతర ఆశ్రమాల ఆవశ్యకత కూడా ఉన్నదని మరియు అన్ని ఆశ్రమాల వారు జ్ఞానం పట్ల జిజ్ఞాస కలిగియుండవచ్చని మరియు పరమ శ్రేయస్సు మాత్రం జ్ఞానం వలననే సిద్ధిస్తుందని నిర్ధారణ అయింది.

తైత్తిరీయోపనిషత్ – ప్రథమాధ్యాయం – 12వ అనువాకం

పైన బోధించబడిన జ్ఞానాన్ని పొందడంలో కలిగే ప్రతిబంధకాలను తొలగించుకోవడానికి ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తున్నారు.

ఓం శం నో మిత్రః శం వరుణః । శం నో భవత్వర్యమా ।

శం న ఇన్ద్రో బృహస్పతిః ।

శం నో విష్ణురురుక్రమః । నమో బ్రహ్మణే । నమస్తే వాయో ।

త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మావాదిషమ్ । ఋతమవాదిషమ్ ।

సత్యమవాదిషమ్ । తన్మామావీత్ । తద్వక్తారమావీత్ ।

ఆవీన్మా । ఆవీద్ వక్తారమ్ ॥

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ॥ ॥ 1-12-1 ॥

॥ ఇతి ద్వాదశోఽనువాకః ॥

॥ ఇతి శీక్షావల్లీ సమాప్తా ॥

ఈ మంత్రానికి వివరణ 1వ అనువాకం క్రింద ఇవ్వబడిందని గమనించాలి. (అయితే రెండవ భాగంలోని క్రియలు మాత్రం భూతకాలంలో ఉన్నాయని గ్రహించాలి. అప్పుడు ఈ భాగానికి అనువాదం, 'నీవే ప్రత్యక్షమైన బ్రహ్మవని ప్రకటించా. నీవే ఋతమని ప్రకటించా. నీవే సత్యమని ప్రకటించా. అది నన్ను రక్షించింది. అది ఆచార్యుని రక్షించింది' – స్వామి గంభీరానంద)

--ఓం తత్సత్--

బ్రహ్మానందవల్లీ

తైత్తిరీయోపనిషత్ – ద్వితీయాధ్యాయం – 1వ అనువాకం

శంకరుల భాష్యం

అతీతవిద్యాప్రాప్త్యుపసర్గప్రశమనార్థా శాన్తిః పఠితా . ఇదానీం తు వక్ష్యమాణబ్రహ్మవిద్యాప్రాప్త్యుపసర్గోపశమనార్థా శాన్తిః పఠ్యతే –

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

విద్యాప్రాప్తి సందర్భంలో ఎదురయ్యే అవాంతరాల ఉపశమనం కొరకు శాంతి మంత్రాన్ని (ప్రథమభాగమైన శీక్షావల్లీ చివర 'శమ్ నో మిత్రః …' అన్న మంత్రాన్ని) పఠించడం జరిగింది. ఇప్పుడు బ్రహ్మవిద్యాప్రాప్తి సందర్భంలో కలిగే ప్రతిబంధకాల నివారణ నిమిత్తం 'సహ నావవతు …' అన్న మంత్రాన్ని పఠించడం జరుగుతోంది.

ఓం సహ నావవతు | సహ నౌ భునక్తు | సహ వీర్యం కరవావహై | తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై ||

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ||

మంత్రార్థం – (బ్రహ్మ) మా ఇద్దరినీ కలిపి రక్షించుగాక. మా ఇద్దరినీ కలిపి పోషించుగాక. మేమిద్దరమూ కలిసి శక్తిని పొందెదము గాక. మా అధ్యయనం తేజోవంతమగుగాక. మేమిద్దరము ఒకరినొకరం ద్వేషింపకుందుము గాక. ఓం శాంతి, శాంతి, శాంతి.

శంకరుల భాష్యం

సహ నావవత్వితి . సహ నావవతు, నౌ శిష్యాచార్యౌ సహైవ అవతు రక్షతు . సహ నౌ భునక్తు బ్రహ్మ భోజయతు . సహ వీర్యం విద్యానిమిత్తం సామర్థ్యం కరవావహై నిర్వర్తయావహై . తేజస్వి నౌ తేజస్వినోరావయోః అధీతం స్వధీతమ్ అస్తు అర్థజ్ఞానయోగ్యమస్త్విత్యర్థః . మా విద్విషావహై, విద్యాగ్రహణనిమిత్తం శిష్యస్య ఆచార్యస్య వా ప్రమాదకృతాదన్యాయాద్విద్వేషః ప్రాప్తః ; తచ్ఛమనాయేయమాశీః - మా విద్విషావహై ఇతి . మైవ నావితరేతరం విద్వేషమాపద్యావహై . శాన్తిః శాన్తిః శాన్తిరితి త్రిర్వచనముక్తార్థమ్ . వక్ష్యమాణవిద్యావిఘ్నప్రశమనార్థా చేయం శాన్తిః . అవిఘ్నేనాత్మవిద్యాప్రాప్తిరాశాస్యతే, తన్మూలం హి పరం శ్రేయ ఇతి ..

సంహితాదివిషయాణి కర్మభిరవిరుద్ధాన్యుపాసనాన్యుక్తాని . అనన్తరం చ అన్తఃసోపాధికమాత్మదర్శనముక్తం వ్యాహృతిద్వారేణ స్వారాజ్యఫలమ్ . న చైతావతా అశేషతః సంసారబీజస్య ఉపమర్దనమస్తి . అతః అశేషోపద్రవబీజస్య అజ్ఞానస్య నివృత్త్యర్థం విధూతసర్వోపాధివిశేషాత్మదర్శనార్థమిదమారభ్యతే –

బ్రహ్మవిదాప్నోతి పరమిత్యాది . ప్రయోజనం చాస్యా బ్రహ్మవిద్యాయా అవిద్యానివృత్తిః, తతశ్చ ఆత్యన్తికః సంసారాభావః . వక్ష్యతి చ - 'విద్వాన్న బిభేతి కుతశ్చన' (తై. ఉ. 2 . 9 . 1) ఇతి. సంసారనిమిత్తే చ సతి అభయం ప్రతిష్ఠాం విన్దత ఇత్యనుపపన్నమ్ , కృతాకృతే పుణ్యపాపే న తపత ఇతి చ . అతోఽవగమ్యతే - అస్మాద్విజ్ఞానాత్సర్వాత్మబ్రహ్మవిషయాదాత్యన్తికః సంసారాభావ ఇతి . స్వయమేవాహ ప్రయోజనమ్ 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' ఇత్యాదావేవ సమ్బన్ధప్రయోజనజ్ఞాపనార్థమ్ . నిర్జ్ఞాతయోర్హి సమ్బన్ధప్రయోజనయోః విద్యాశ్రవణగ్రహణధారణాభ్యాసార్థం ప్రవర్తతే . శ్రవణాదిపూర్వకం హి విద్యాఫలమ్ , 'శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః' (బృ. ఉ. 2 . 4 . 5) ఇత్యాదిశ్రుత్యన్తరేభ్యః .

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'సహ నావవతు' – 'నౌ' మా ఇద్దరిని, అంటే ఆచార్యుడిని, శిష్యుడిని, 'సహ' కలిపి, 'అవతు' రక్షించు గాక. 'నౌ సహ' మా ఇద్దరినీ కలిపి, 'భునక్తు' పోషించుగాక, 'సహ వీర్యమ్' (ఇద్దరం) కలిసి విద్యద్వారా కలిగే శక్తిని, 'కరవావహై' సాధించెదము గాక, 'నౌ' చురుకైన మా ఇద్దరి, 'అధీతమ్' అధ్యయనం, 'తేజస్వి అస్తు' ఉజ్వలమగుగాక, మా అధ్యయనం తేజోవంతమగుగాక అంటే అర్థగ్రహణ సామర్థ్యం కలది అగుగాక. అనుకోని అవాంతర దోషాల వల్ల, శిష్యునికి మరియు ఆచార్యునికి ఒకరి పట్ల మరొకరికి దురభిప్రాయం కలిగే అవకాశం ఉన్నది కాబట్టి, అటువంటివి కలుగకుండా ఉండేందుకు 'మా విద్విషావహై' అని ప్రార్థన చేయబడుతోంది. 'మా విద్విషావహై' (మా ఇద్దరికీ) ఒకరి పట్ల మరొకరికి దురభిప్రాయం కలుగకుండా ఉండుగాక. శాంతిః, శాంతిః, శాంతి అని ముమ్మారు చెప్పడానికి వివరణ (ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తాపములను శమింపచేసేందుకు చేసే ప్రార్థన అని) ముందే చెప్పబడింది. మరింకా, ఈ మంత్రం చెప్పబోయే జ్ఞానానికి ఏర్పడే ప్రతిబంధకాల నివారణకు ఉద్దేశించబడినది. ఆత్మజ్ఞానానికి మూలం పరమశ్రేయస్సు కాబట్టి, ఆ ఆత్మజ్ఞానప్రాప్తికి ఎటువంటి విఘ్నాలు లేకుండటాన్ని ఆశిస్తున్నారు.

కర్మలకు విరుద్ధంకానటువంటి సంహితోపాసనలవంటివాటిని (ఈ తైత్తిరీయోపనిషత్తు 1 వ అధ్యాయం 3 వ అనువాకంలో) చెప్పారు. ఆ తరువాత, స్వారాజ్య ఫలాన్ని సాధించిపెట్టేదైన, హృదయంలో సగుణబ్రహ్మాన్ని వ్యాహృతుల సహాయంతో ఉపాసించడాన్ని (1 వ అధ్యాయం 5, 6 అనువాకాలలో) చెప్పారు. కాని, అంతమాత్రం చేత సంసార బీజ నిర్మూలన నిశ్శేషంగా జరుగదు. అందుచేత, అనేక అనర్థాలకు కారణమైన అజ్ఞానమనే బీజాన్ని నిశ్శేషంగా నివృత్తి చేయడం కొరకై, అన్ని పరిమిత ఉపాధుల వల్ల కలిగే విశేషణాలన్నింటిని వదలించుకొన్న ఆత్మను దర్శించేందుకు, 'బ్రహ్మవిదాప్నోతి పరమ్ ...' అన్న పాఠాన్ని ఆరంభిస్తున్నారు. అజ్ఞాన నివృత్తి, తద్వారా సంసారమనే భావన నుండి విముక్తి కలిగించడమే, ఈ బ్రహ్మ విద్య వల్ల కలిగే ప్రయోజనం. దీనినే 'విద్వాన్న బిభేతి కుతశ్చన' (తై. ఉ. 2-9-1) అని ముందు చెప్పబోతున్నారు. సంసారం మరియు దాని కారణాలు ఉన్నంతకాలం మరియు చేసిన పాప కర్మలు మరియు విస్మరించిన పుణ్యకర్మలు దగ్ధం కానంతవరకూ, అభయ స్థితిలో స్థిరంగా నిలచియుండటం ('అభయం ప్రతిష్ఠాం విందతి') ఉత్పన్నంకాదు. కాబట్టి, బ్రహ్మయే సర్వానికి ఆత్మ అని, ఈ జ్ఞానం వల్ల మాత్రమే సంసారభావన సంపూర్ణంగా లేకుండాపోతుందని అర్థమౌతోంది. సంబంధాన్ని మరియు ప్రయోజనాన్ని ప్రారంభంలోనే తెలియపరచడం కోసం, ఉపనిషత్తే స్వయంగా 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' అంటే బ్రహ్మమును తెలుసుకొన్నవాడు పరమ శ్రేయస్సును సాధిస్తాడని,

ఉపనిషత్తు తన ప్రయోజనాన్ని ప్రకటించుకొన్నది. సంబంధ ప్రయోజనాలు బాగా తెలిస్తేనే, తెలియనివారు శ్రవణ, గ్రహణ, ధారణలతో విద్యను అభ్యసిస్తారనేది బాగా తెలిసిన విషయమే. శ్రవణాదులచేతనే విద్యకు ఫలితం లభిస్తుందని, 'శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః' (బృ.ఉ. 2-4-5; 4-5-6) వంటి శ్రుతి వచనాలు తెలియచేస్తున్నాయి.

(ఉపనిషత్తులోని ప్రథమ అధ్యాయమైన శీక్షావల్లిలో చెప్పబడిన సంహితి ఉపనిషత్తు బ్రహ్మవిద్యకు అవసరమైన సాధనసంపత్తుల గురించి విపులంగా చెప్పింది. ఇక ఇప్పుడు ఈ బ్రహ్మానందవల్లిలో చెప్పబోయే వారుణి ఉపనిషత్తు బ్రహ్మ యొక్క యదార్థ తత్త్వాన్ని వివరించబోతున్నది.)

ఓం బ్రహ్మవిదాప్నోతి పరమ్ । తదేషాఽభ్యుక్తా ।

సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ । యో వేద నిహితం గుహాయాం పరమే వ్యోమన్ । సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ । బ్రహ్మణా విపశ్చితేతి ॥

తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సమ్భూతః । ఆకాశాద్వాయుః । వాయోరగ్నిః । అగ్నేరాపః । అద్భ్యః పృథివీ । పృథివ్యా ఓషధయః । ఓషధీభ్యోఽన్నమ్ । అన్నాత్పురుషః । స వా ఏష పురుషోఽన్నరసమయః । తస్యేదమేవ శిరః ।

అయం దక్షిణః పక్షః । అయముత్తరః పక్షః । అయమాత్మా । ఇదం పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి ॥ ॥ 2-1-1 ॥

॥ ఇతి ప్రథమోఽనువాకః ॥

మంత్రార్థం – బ్రహ్మమును తెలుసుకొన్నవాడు పరమమైనదాన్ని పొందుతాడు. ఇక్కడ దానినే చెప్తున్నారు. బ్రహ్మ సత్యము, జ్ఞానము మరియు అనంతము. హృదయంలోని పరమాకాశంలో ఉన్నట్టి బుద్ధియందున్న వానిగా తెలుసుకొన్నవాడు, సమస్తమైన కోరికలతో సహా, సర్వజ్ఞుడైన బ్రహ్మను అనుభవిస్తాడు. ఆత్మయే అయిన ఆ బ్రహ్మనుండి ఆకాశం ఉద్భవించింది. ఆకాశం నుండి వాయువు. వాయువు నుండి అగ్ని. అగ్ని నుండి నీరు. నీటి నుండి భూమి. భూమి నుండి ఓషధులు. ఓషధుల నుండి అన్నం. అన్నం నుండి మానవుడు. అట్టి మానవుడు అన్నరసముతో నిండినవాడు. అతనికి ఇదియే శిరస్సు. ఇది దక్షిణ భాగం. ఇది ఉత్తర భాగం. ఇది ఆత్మ. ఇది స్థిరత్వాన్నిచ్చే తోక. దానిని గురించిన శ్లోకం కూడా కలదు.

శంకరుల భాష్యం

బ్రహ్మవిత్ , బ్రహ్మేతి వక్ష్యమాణలక్షణమ్ , బృహత్తమత్వాత్ బ్రహ్మ, తద్వేత్తి విజానాతీతి బ్రహ్మవిత్ , ఆప్నోతి ప్రాప్నోతి పరం నిరతిశయమ్ ; తదేవ బ్రహ్మ పరమ్ ; న హ్యన్యస్య విజ్ఞానాదన్యస్య ప్రాప్తిః . స్పష్టం చ శ్రుత్యన్తరం బ్రహ్మప్రాప్తిమేవ బ్రహ్మవిదో దర్శయతి - 'స యో హ వై తత్పరమం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి' (ము. ఉ. 3 . 2 . 9) ఇత్యాది ..

నను, సర్వగతం సర్వస్య చాత్మభూతం బ్రహ్మ వక్ష్యతి . అతో నాప్యమ్ . ఆప్తిశ్చ అన్యస్యాన్యేన పరిచ్ఛిన్నస్య చ పరిచ్ఛిన్నేన దృష్టా . అపరిచ్ఛిన్నం సర్వాత్మకం చ బ్రహ్మేత్యతః పరిచ్ఛిన్నవత్ అనాత్మవచ్చ తస్యాప్తిరనుపపన్నా . నాయం దోషః . కథమ్ ? దర్శనాదర్శనాపేక్షత్వాద్బ్రహ్మణ ఆప్త్యనాప్త్యోః, పరమార్థతో బ్రహ్మస్వరూపస్యాపి సతః అస్య జీవస్య భూతమాత్రాకృతబాహ్యాపరిచ్ఛిన్నాన్నమయాద్యాత్మదర్శినః తదాసక్తచేతసః . ప్రకృతసఙ్ఖ్యాపూరణస్యాత్మనః అవ్యవహితస్యాపి బాహ్యసఙ్ఖ్యేయవిషయాసక్తచిత్తతయా స్వరూపాభావదర్శనవత్ పరమార్థబ్రహ్మస్వరూపాభావ దర్శనలక్షణయా అవిద్యయా అన్నమయాదీన్బాహ్యాననాత్మన ఆత్మత్వేన ప్రతిపన్నత్వాత్ అన్నమయాద్యనాత్మభ్యో నాన్యోఽహమస్మీత్యభిమన్యతే . ఏవమవిద్యయా ఆత్మభూతమపి బ్రహ్మ అనాప్తం స్యాత్ . తస్యైవమవిద్యయా అనాప్తబ్రహ్మస్వరూపస్య ప్రకృతసఙ్ఖ్యాపూరణస్యాత్మనః అవిద్యయానాప్తస్య సతః కేనచిత్స్మారితస్య పునస్తస్యైవ విద్యయా ఆప్తిర్యథా, తథా శ్రుత్యుపదిష్టస్య సర్వాత్మబ్రహ్మణ ఆత్మత్వదర్శనేన విద్యయా తదాప్తిరుపపద్యత ఏవ . బ్రహ్మవిదాప్నోతి పరమితి వాక్యం సూత్రభూతం సర్వస్య వల్ల్యర్థస్య . బ్రహ్మవిదాప్నోతి పరమిత్యనేన వాక్యేన వేద్యతయా సూత్రితస్య బ్రహ్మణోఽనిర్ధారితస్వరూపవిశేషస్య సర్వతో వ్యావృత్తస్వరూపవిశేషసమర్పణసమర్థస్య లక్షణస్యాభిధానేన స్వరూపనిర్ధారణాయ అవిశేషేణ చ ఉక్తవేదనస్య బ్రహ్మణో వక్ష్యమాణలక్షణస్య విశేషేణ ప్రత్యగాత్మతయా అనన్యరూపేణ విజ్ఞేయత్వాయ, బ్రహ్మవిద్యాఫలం చ బ్రహ్మవిదో యత్పరప్రాప్తిలక్షణముక్తమ్ , స సర్వాత్మభావః సర్వసంసారధర్మాతీతబ్రహ్మస్వరూపత్వమేవ, నాన్యదిత్యేతత్ప్రదర్శనాయ చ ఏషా ఋుగుదాహ్రియతే - తదేషాభ్యుక్తేతి . తత్ తస్మిన్నేవ బ్రాహ్మణవాక్యోక్తార్థే ఏషా ఋుక్ అభ్యుక్తా ఆమ్నాతా . సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ ఇతి బ్రహ్మణో లక్షణార్థం వాక్యమ్ . సత్యాదీని హి త్రీణి విశేషణార్థాని పదాని విశేష్యస్య బ్రహ్మణః . విశేష్యం బ్రహ్మ, వివక్షితత్వాద్వేద్యతయా . వేద్యత్వేన యతో బ్రహ్మ ప్రాధాన్యేన వివక్షితమ్ , తస్మాద్విశేష్యం విజ్ఞేయమ్ . అతః అస్మాద్విశేషణవిశేష్యత్వాదేవ సత్యాదీని ఏకవిభక్త్యన్తాని పదాని సమానాధికరణాని . సత్యాదిభిస్త్రిభిర్విశేషణైర్విశేష్యమాణం బ్రహ్మ విశేష్యాన్తరేభ్యో నిర్ధార్యతే . ఏవం హి తజ్జ్ఞాతం భవతి, యదన్యేభ్యో నిర్ధారితమ్ ; యథా లోకే నీలం మహత్సుగన్ధ్యుత్పలమితి . నను, విశేష్యం విశేషణాన్తరం వ్యభిచరద్విశేష్యతే, యథా నీలం రక్తం చోత్పలమితి ; యదా హ్యనేకాని ద్రవ్యాణి ఏకజాతీయాన్యనేకవిశేషణయోగీని చ, తదా విశేషణస్యార్థవత్త్వమ్ ; న హ్యేకస్మిన్నేవ వస్తుని, విశేషణాన్తరాయోగాత్ ; యథా అసావేక ఆదిత్య ఇతి, తథా ఏకమేవ బ్రహ్మ, న బ్రహ్మాన్తరాణి, యేభ్యో విశేష్యేత నీలోత్పలవత్ . న ; లక్షణార్థత్వాద్విశేషణానామ్ . నాయం దోషః . కస్మాత్ ? లక్షణార్థప్రధానాని విశేషణాని, న విశేషణప్రధానాన్యేవ . కః పునర్లక్షణలక్ష్యయోర్విశేషణవిశేష్యయోర్వా విశేషః ? ఉచ్యతే . సజాతీయేభ్య ఏవ నివర్తకాని విశేషణాని విశేష్యస్య ; లక్షణం తు సర్వత ఏవ, యథా అవకాశప్రదాత్రాకాశమితి . లక్షణార్థం చ వాక్యమిత్యవోచామ ..

సత్యాదిశబ్దా న పరస్పరం సమ్బధ్యన్తే, పరార్థత్వాత్ ; విశేష్యార్థా హి తే . అత ఏవ ఏకైకో విశేషణశబ్దః పరస్పరం నిరపేక్షో బ్రహ్మశబ్దేన సమ్బధ్యతే - సత్యం బ్రహ్మ జ్ఞానం బ్రహ్మ అనన్తం బ్రహ్మేతి . సత్యమితి యద్రూపేణ యన్నిశ్చితం తద్రూపం న వ్యభిచరతి, తత్సత్యమ్ . యద్రూపేణ యన్నిశ్చితం తద్రూపం వ్యభిచరతి, తదనృతమిత్యుచ్యతే . అతో వికారోఽనృతమ్ , 'వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్' (ఛా. ఉ. 6 . 1 . 4) ఏవం సదేవ సత్యమిత్యవధారణాత్ . అతః 'సత్యం బ్రహ్మ' ఇతి బ్రహ్మ వికారాన్నివర్తయతి . అతః కారణత్వం ప్రాప్తం బ్రహ్మణః . కారణస్య చ కారకత్వమ్ , వస్తుత్వాత్ మృద్వత్ అచిద్రూపతా చ ప్రాప్తా ; అత ఇదముచ్యతే - జ్ఞానం బ్రహ్మేతి . జ్ఞానం జ్ఞప్తిః అవబోధః, - భావసాధనో జ్ఞానశబ్దః - న

తు జ్ఞానకర్తృ, బ్రహ్మవిశేషణత్వాత్సత్యానన్తాభ్యాం సహ . న హి సత్యతా అనన్తతా చ జ్ఞానకర్తృత్వే సత్యుపపద్యేతే . జ్ఞానకర్తృత్వేన హి విక్రియమాణం కథం సత్యం భవేత్ , అనన్తం చ ? యద్ధి న కుతశ్చిత్ప్రవిభజ్యతే, తదనన్తమ్ . జ్ఞానకర్తృత్వే చ జ్ఞేయజ్ఞానాభ్యాం ప్రవిభక్తమిత్యనన్తతా న స్యాత్ , 'యత్ర నాన్యద్విజానాతి స భూమా, అథ యత్రాన్యద్విజానాతి తదల్పమ్' (ఛా. ఉ. 7 . 24 . 1) ఇతి శ్రుత్యన్తరాత్ . 'నాన్యద్విజానాతి' ఇతి విశేషప్రతిషేధాత్ ఆత్మానం విజానాతీతి చేత్ , న ; భూమలక్షణవిధిపరత్వాద్వాక్యస్య . 'యత్ర నాన్యత్పశ్యతి' ఇత్యాది భూమ్నో లక్షణవిధిపరం వాక్యమ్ . యథాప్రసిద్ధమేవ అన్యోఽన్యత్పశ్యతీత్యేతదుపాదాయ యత్ర తన్నాస్తి, స భూమా ఇతి భూమస్వరూపం తత్ర జ్ఞాప్యతే . అన్యగ్రహణస్య ప్రాప్తప్రతిషేధార్థత్వాత్ న స్వాత్మని క్రియాస్తిత్వపరం వాక్యమ్ . స్వాత్మని చ భేదాభావాద్విజ్ఞానానుపపత్తిః . ఆత్మనశ్చ విజ్ఞేయత్వే జ్ఞాత్రభావప్రసఙ్గః, జ్ఞేయత్వేనైవ వినియుక్తత్వాత్ ..

ఏక ఏవాత్మా జ్ఞేయత్వేన జ్ఞాతృత్వేన చ ఉభయథా భవతీతి చేత్ , న ; యుగపదనంశత్వాత్ . న హి నిరవయవస్య యుగపజ్జ్ఞేయజ్ఞాతృత్వోపపత్తిః . ఆత్మనశ్చ ఘటాదివద్విజ్ఞేయత్వే జ్ఞానోపదేశానర్థక్యమ్ . న హి ఘటాదివత్ప్రసిద్ధస్య జ్ఞానోపదేశః అర్థవాన్ . తస్మాత్ జ్ఞాతృత్వే సతి ఆనన్త్యానుపపత్తిః . సన్మాత్రత్వం చానుపపన్నం జ్ఞానకర్తృత్వాదివిశేషవత్త్వే సతి ; సన్మాత్రత్వం చ సత్యమ్ , 'తత్ సత్యమ్' (ఛా. ఉ. 6 . 8 . 16) ఇతి శ్రుత్యన్తరాత్ . తస్మాత్సత్యానన్తశబ్దాభ్యాం సహ విశేషణత్వేన జ్ఞానశబ్దస్య ప్రయోగాద్భావసాధనో జ్ఞానశబ్దః . 'జ్ఞానం బ్రహ్మ' ఇతి కర్తృత్వాదికారకనివృత్త్యర్థం మృదాదివదచిద్రూపతానివృత్త్యర్థం చ ప్రయుజ్యతే . 'జ్ఞానం బ్రహ్మ' ఇతి వచనాత్ప్రాప్తమన్తవత్త్వమ్ , లౌకికస్య జ్ఞానస్య అన్తవత్త్వదర్శనాత్ . అతః తన్నివృత్త్యర్థమాహ - అనన్తమితి . సత్యాదీనామనృతాదిధర్మనివృత్తిపరత్వాద్విశేష్యస్య చ బ్రహ్మణః ఉత్పలాదివదప్రసిద్ధత్వాత్ 'మృగతృష్ణామ్భసి స్నాతః ఖపుష్పకృతశేఖరః . ఏష వన్ధ్యాసుతో యాతి శశశృఙ్గధనుర్ధరః' ఇతివత్ శూన్యార్థతైవ ప్రాప్తా సత్యాదివాక్యస్యేతి చేత్ , న ; లక్షణార్థత్వాత్ . విశేషణత్వేఽపి సత్యాదీనాం లక్షణార్థప్రాధాన్యమిత్యవోచామ . శూన్యే హి లక్ష్యే అనర్థకం లక్షణవచనమ్ . అతః లక్షణార్థత్వాన్మన్యామహే న శూన్యార్థతేతి . విశేషణార్థత్వేఽపి చ సత్యాదీనాం స్వార్థాపరిత్యాగ ఏవ . శూన్యార్థత్వే హి సత్యాదిశబ్దానాం విశేష్యనియన్తృత్వానుపపత్తిః . సత్యాద్యర్థైరర్థవత్త్వే తు తద్విపరీతధర్మవద్భ్యో విశేష్యేభ్యో బ్రహ్మణో విశేష్యస్య నియన్తృత్వముపపద్యతే . బ్రహ్మశబ్దోఽపి స్వార్థేనార్థవానేవ . తత్ర అనన్తశబ్దః అన్తవత్త్వప్రతిషేధద్వారేణ విశేషణమ్ . సత్యజ్ఞానశబ్దౌ తు స్వార్థసమర్పణేనైవ విశేషణే భవతః ..

'తస్మాద్వా ఏతస్మాదాత్మనః' ఇతి బ్రహ్మణ్యేవ ఆత్మశబ్దప్రయోగాత్ వేదితురాత్మైవ బ్రహ్మ . 'ఏతమానన్దమయమాత్మానముపసఙ్క్రామతి' (తై. ఉ. 2 . 8 . 5) ఇతి చ ఆత్మతాం దర్శయతి . తత్ప్రవేశాచ్చ ; 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' (తై. ఉ. 2 . 6 . 1) ఇతి చ తస్యైవ జీవరూపేణ శరీరప్రవేశం దర్శయతి . అతో వేదితుః స్వరూపం బ్రహ్మ . ఏవం తర్హి, ఆత్మత్వాజ్జ్ఞానకర్తృత్వమ్ ; 'ఆత్మా జ్ఞాతా' ఇతి హి ప్రసిద్ధమ్ , 'సోఽకామయత' (తై. ఉ. 2 . 6 . 1) ఇతి చ కామినో జ్ఞానకర్తృత్వప్రసిద్ధిః ; అతో జ్ఞానకర్తృత్వాత్ జ్ఞప్తిర్బ్రహ్మేత్యయుక్తమ్ ; అనిత్యత్వప్రసఙ్గాచ్చ ; యది నామ జ్ఞప్తిర్జ్ఞానమితి భావరూపతా బ్రహ్మణః, తదాప్యనిత్యత్వం ప్రసజ్యేత ; పారతన్త్ర్యం చ, ధాత్వర్థానాం కారకాపేక్షత్వాత్ , జ్ఞానం చ ధాత్వర్థః ; అతోఽస్య అనిత్యత్వం పరతన్త్రతా చ . న ; స్వరూపావ్యతిరేకేణ కార్యత్వోపచారాత్ . ఆత్మనః స్వరూపం జ్ఞప్తిః న తతో వ్యతిరిచ్యతే . అతో నిత్యైవ . తథాపి బుద్ధేరుపాధిలక్షణాయాశ్చక్షురాదిద్వారైర్విషయాకారపరిణామిన్యాః యే శబ్దాద్యాకారావభాసాః, తే ఆత్మవిజ్ఞానస్య విషయభూతా ఉత్పద్యమానా ఏవ ఆత్మవిజ్ఞానేన వ్యాప్తా ఉత్పద్యన్తే . తస్మాదాత్మవిజ్ఞానావభాస్యాశ్చ తే విజ్ఞానశబ్దవాచ్యాశ్చ ధాత్వర్థభూతా ఆత్మన ఏవ ధర్మా విక్రియారూపా ఇత్యవివేకిభిః పరికల్ప్యన్తే . యత్తు బ్రహ్మణో విజ్ఞానమ్ , తత్ సవితృప్రకాశవత్ అగ్న్యుష్ణత్వవచ్చ బ్రహ్మస్వరూపావ్యతిరిక్తం స్వరూపమేవ తత్ . న తత్కారణాన్తరసవ్యపేక్షమ్ , నిత్యస్వరూపత్వాత్ , సర్వభావానాం చ తేనావిభక్తదేశకాలత్వాత్ కాలాకాశాదికారణత్వాత్ నిరతిశయసూక్ష్మత్వాచ్చ . న తస్యాన్యదవిజ్ఞేయం సూక్ష్మం వ్యవహితం విప్రకృష్టం భూతం

భవద్భవిష్యద్వా అస్తి . తస్మాత్సర్వజ్ఞం తద్బ్రహ్మ . మన్త్రవర్ణాచ్చ 'అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుః స శృణోత్యకర్ణః . స వేత్తి వేద్యం న చ తస్యాస్తి వేత్తా తమాహురగ్ర్యం పురుషం మహాన్తమ్' (శ్వే. ఉ. 3 . 19) ఇతి . 'న హి విజ్ఞతుర్విజ్ఞాతేర్విపరిలోపో విద్యతేఽవినాశిత్వాన్న తు తద్ద్వితీయమస్తి' (బృ. ఉ. 4 . 3 . 30) ఇత్యాదిశ్రుతేశ్చ . విజ్ఞాతృస్వరూపావ్యతిరేకాత్కరణాదినిమిత్తానపేక్షత్వాచ్చ బ్రహ్మణో జ్ఞానస్వరూపత్వేఽపి నిత్యత్వప్రసిద్ధిః . అతో నైవ ధాత్వర్థస్తత్ , అక్రియారూపత్వాత్ . అత ఏవ చ న జ్ఞానకర్తృ ; తస్మాదేవ చ న జ్ఞానశబ్దవాచ్యమపి తద్బ్రహ్మ . తథాపి తదాభాసవాచకేన బుద్ధిధర్మవిశేషేణ జ్ఞానశబ్దేన తల్లక్ష్యతే ; న తు ఉచ్యతే, శబ్దప్రవృత్తిహేతుజాత్యాదిధర్మరహితత్వాత్ . తథా సత్యశబ్దేనాపి . సర్వవిశేషప్రత్యస్తమితస్వరూపత్వాద్బ్రహ్మణః బాహ్యసత్తాసామాన్యవిషయేణ సత్యశబ్దేన లక్ష్యతే 'సత్యం బ్రహ్మ' ఇతి ; న తు సత్యశబ్దవాచ్యం బ్రహ్మ . ఏవం సత్యాదిశబ్దా ఇతరేతరసంనిధానాదన్యోన్యనియమ్యనియామకాః సన్తః సత్యాదిశబ్దవాచ్యాత్ నివర్తకా బ్రహ్మణః, లక్షణార్థాశ్చ భవన్తీతి . అతః సిద్ధమ్ 'యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ' (తై. ఉ. 2 . 4 . 1) 'అనిరుక్తేఽనిలయనే' (తై. ఉ. 2 . 7 . 1) ఇతి చ అవాచ్యత్వమ్ , నీలోత్పలవదవాక్యార్థత్వం చ బ్రహ్మణః ..

తద్యథావ్యాఖ్యాతం బ్రహ్మ యః వేద విజానాతి నిహితం స్థితం గుహాయామ్ , గూహతేః సంవరణార్థస్య నిగూఢా అస్యాం జ్ఞానజ్ఞేయజ్ఞాతృపదార్థా ఇతి గుహా బుద్ధిః, గూఢావస్యాం భోగాపవర్గౌ పురుషార్థావితి వా, తస్యాం పరమే ప్రకృష్టే వ్యోమన్ వ్యోమ్ని ఆకాశే అవ్యాకృతాఖ్యే ; తద్ధి పరమం వ్యోమ, 'ఏతస్మిన్నుఖల్వక్షరే గార్గ్యాకాశః' (బృ. ఉ. 3 . 8 . 11) ఇత్యక్షరసంనికర్షాత్ ; 'గుహాయాం వ్యోమన్' ఇతి వా సామానాధికరణ్యాదవ్యాకృతాకాశమేవ గుహా ; తత్రాపి నిగూఢాః సర్వే పదార్థాస్త్రిషు కాలేషు, కారణత్వాత్సూక్ష్మతరత్వాచ్చ ; తస్మిన్నన్తర్నిహితం బ్రహ్మ . హార్దమేవ తు పరమం వ్యోమేతి న్యాయ్యమ్ , విజ్ఞానాఙ్గత్వేన వ్యోమ్నో వివక్షితత్వాత్ . 'యో వై స బహిర్ధా పురుషాదాకాశో యో వై సోఽన్తః పురుష ఆకాశో యోఽయమన్తర్హృదయ ఆకాశః' (ఛా. ఉ. 3 . 12 . 7), (ఛా. ఉ. 3 . 12 . 8) ఇతి శ్రుత్యన్తరాత్ప్రసిద్ధం హార్దస్య వ్యోమ్నః పరమత్వమ్ . తస్మిన్హార్దే వ్యోమ్ని యా బుద్ధిర్గుహా, తస్యాం నిహితం బ్రహ్మ తద్వ్యావృత్త్యా వివిక్తతయోపలభ్యత ఇతి . న హ్యన్యథా విశిష్టదేశకాలసమ్బన్ధోఽస్తి బ్రహ్మణః, సర్వగతత్వాన్నిర్విశేషత్వాచ్చ . సః ఏవం బ్రహ్మ విజానన్ ; కిమిత్యాహ - అశ్నుతే భుఙ్క్తే సర్వాన్ నిరవశేషాన్ కామాన్ కామ్యభోగానిత్యర్థః . కిమస్మదాదివత్పుత్రస్వర్గాదీన్పర్యాయేణ ? నేత్యాహ - సహ యుగపత్ ఏకక్షణోపారూఢానేవ ఏకయోపలబ్ధ్యా సవితృప్రకాశవన్నిత్యయా బ్రహ్మస్వరూపావ్యతిరిక్తయా, యామవోచామ 'సత్యం జ్ఞానమ్' ఇతి . ఏతత్తదుచ్యతే - బ్రహ్మణా సహేతి . బ్రహ్మభూతో విద్వాన్ బ్రహ్మస్వరూపేణైవ సర్వాన్కామాన్ సహ అశ్నుతే . న తథా యథోపాధికృతేన స్వరూపేణాత్మనో జలసూర్యకాదివత్ప్రతిబిమ్బభూతేన సాంసారికేణ ధర్మాదినిమిత్తాపేక్షాంశ్చక్షురాదికరణాపేక్షాంశ్చ సర్వాన్కామాన్పర్యాయేణాశ్నుతే లోకః . కథం తర్హి ? యథోక్తేన ప్రకారేణ సర్వజ్ఞేన సర్వగతేన సర్వాత్మనా నిత్యబ్రహ్మాత్మస్వరూపేణ ధర్మాదినిమిత్తానపేక్షాన్ చక్షురాదికరణానపేక్షాంశ్చ సర్వాన్కామాన్సహాశ్నుత ఇత్యర్థః . విపశ్చితా మేధావినా సర్వజ్ఞేన . తద్ధి వైపశ్చిత్యమ్ , యత్సర్వజ్ఞత్వమ్ . తేన సర్వజ్ఞస్వరూపేణ బ్రహ్మణా అశ్నుత ఇతి . ఇతిశబ్దో మన్త్రపరిసమాప్త్యర్థః ..

సర్వ ఏవ వల్ల్యర్థః 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' ఇతి బ్రాహ్మణ వాక్యేన సూత్రితః . స చ సూత్రితోఽర్థః సఙ్క్షేపతో మన్త్రేణ వ్యాఖ్యాతః . పునస్తస్యైవ విస్తరేణార్థనిర్ణయః కర్తవ్య ఇత్యుత్తరస్తద్వృత్తిస్థానీయో గ్రన్థ ఆరభ్యతే - తస్మాద్వా ఏతస్మాదిత్యాదిః . తత్ర చ ' సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' ఇత్యుక్తం మన్త్రాదౌ ; తత్కథం సత్యమనన్తం చేత్యత ఆహ . త్రివిధం హ్యానన్త్యమ్ - దేశతః కాలతో వస్తుతశ్చేతి . తద్యథా - దేశతోఽనన్త ఆకాశః ; న హి దేశతస్తస్య పరిచ్ఛేదోఽస్తి . న తు కాలతశ్చానన్త్యం వస్తుతశ్చ ఆకాశస్య . కస్మాత్ ? కార్యత్వాత్ . నైవం బ్రహ్మణ ఆకాశవత్కాలతోఽప్యన్తవత్త్వమ్ . అకార్యత్వాత్ . కార్యం హి వస్తు కాలేన పరిచ్ఛిద్యతే . అకార్యం చ బ్రహ్మ . తస్మాత్కాలతోఽస్యానన్త్యమ్ . తథా వస్తుతః . కథం పునర్వస్తుత ఆనన్త్యమ్ ? సర్వానన్యత్వాత్ . భిన్నం హి వస్తు వస్త్వన్తరస్య అన్తో భవతి, వస్త్వన్తరబుద్ధిర్హి ప్రసక్తాద్వస్త్వన్తరాన్నివర్తతే . యతో యస్య బుద్ధేర్నివృత్తిః, స తస్యాన్తః . తద్యథా గోత్వబుద్ధిరశ్వత్వాన్నివర్తత ఇత్యశ్వత్వాన్తం గోత్వమిత్యన్తవదేవ భవతి . స చాన్తో

భిన్నేషు వస్తుషు దృష్టః . నైవం బ్రహ్మణో భేదః . అతో వస్తుతోఽప్యానన్త్యమ్ . కథం పునః సర్వానన్యత్వం బ్రహ్మణ ఇతి, ఉచ్యతే - సర్వవస్తుకారణత్వాత్ . సర్వేషాం హి వస్తూనాం కాలాకాశాదీనాం కారణం బ్రహ్మ . కార్యాపేక్షయా వస్తుతోఽన్తవత్త్వమితి చేత్ , న ; అనృతత్వాత్కార్యస్య వస్తునః . న హి కారణవ్యతిరేకేణ కార్యం నామ వస్తుతోఽస్తి, యతః కారణబుద్ధిర్వినివర్తేత ; 'వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్' (ఛా. ఉ. 6 . 1 . 4) ఏవం సదేవ సత్యమితి శ్రుత్యన్తరాత్ . తస్మాదాకాశాదికారణత్వాద్దేశతస్తావదనన్తం బ్రహ్మ . ఆకాశో హ్యానన్త ఇతి ప్రసిద్ధం దేశతః ; తస్యేదం కారణమ్ ; తస్మాత్సిద్ధం దేశత ఆత్మన ఆనన్త్యమ్ . న హ్యసర్వగతాత్సర్వగతముత్పద్యమానం లోకే కిఞ్చిద్దృశ్యతే . అతో నిరతిశయమాత్మన ఆనన్త్యం దేశతః . తథా అకార్యత్వాత్కాలతః ; తద్భిన్నవస్త్వన్తరాభావాచ్చ వస్తుతః . అత ఏవ నిరతిశయసత్యత్వమ్ ..

తస్మాత్ ఇతి మూలవాక్యసూత్రితం బ్రహ్మ పరామృశ్యతే ; ఏతస్మాత్ ఇతి మన్త్రవాక్యేన అనన్తరం యథాలక్షితమ్ . యద్బ్రహ్మ ఆదౌ బ్రాహ్మణవాక్యేన సూత్రితమ్ , యచ్చ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' ఇత్యనన్తరమేవ లక్షితమ్ , తస్మాదేతస్మాద్బ్రహ్మణ ఆత్మనః ఆత్మశబ్దవాచ్యాత్ ; ఆత్మా హి తత్ సర్వస్య, 'తత్సత్యం స ఆత్మా' (ఛా. ఉ. 6 . 8 . 16) ఇతి శ్రుత్యన్తరాత్ ; అతో బ్రహ్మ ఆత్మా ; తస్మాదేతస్మాద్బ్రహ్మణ ఆత్మస్వరూపాత్ ఆకాశః సమ్భూతః సముత్పన్నః . ఆకాశో నామ శబ్దగుణః అవకాశకరో మూర్తద్రవ్యాణామ్ . తస్మాత్ ఆకాశాత్ స్వేన స్పర్శగుణేన పూర్వేణ చ ఆకాశగుణేన శబ్దేన ద్విగుణః వాయుః, సమ్భూత ఇత్యనువర్తతే . వాయోశ్చ స్వేన రూపగుణేన పూర్వాభ్యాం చ త్రిగుణః అగ్నిః సమ్భూతః . అగ్నేశ్చ స్వేన రసగుణేన పూర్వైశ్చ త్రిభిః చతుర్గుణా ఆపః సమ్భూతాః . అద్భ్యః స్వేన గన్ధగుణేన పూర్వైశ్చ చతుర్భిః పఞ్చగుణా పృథివీ సమ్భూతా . పృథివ్యాః ఓషధయః . ఓషధీభ్యః అన్నమ్ . అన్నాత్ రేతోరూపేణ పరిణతాత్ పురుషః శిరః - పాణ్యాద్యాకృతిమాన్ . స వై ఏష పురుషః అన్నరసమయః అన్నరసవికారః పురుషాకృతిభావితం హి సర్వేభ్యోఽఙ్గేభ్యస్తేజఃసమ్భూతం రేతో బీజమ్ . తస్మాద్యో జాయతే, సోఽపి తథా పురుషాకృతిరేవ స్యాత్ ; సర్వజాతిషు జాయమానానాం జనకాకృతినియమదర్శనాత్ . సర్వేషామప్యన్నరసవికారత్వే బ్రహ్మవంశ్యత్వే చ అవిశిష్టే, కస్మాత్పురుష ఏవ గృహ్యతే ? ప్రాధాన్యాత్ . కిం పునః ప్రాధాన్యమ్ ? కర్మజ్ఞానాధికారః . పురుష ఏవ హి శక్తత్వాదర్థిత్వాదపర్యుదస్తత్వాచ్చ కర్మజ్ఞానయోరధిక్రియతే, 'పురుషే త్వేవావిస్తరామాత్మా స హి ప్రజ్ఞానేన సమ్పన్నతమో విజ్ఞాతం వదతి విజ్ఞాతం పశ్యతి వేద శ్వస్తనం వేద లోకాలోకౌ మర్త్యేనామృతమీక్షతీత్యేవం సమ్పన్నః ; అథేతరేషాం పశూనామశనాయాపిపాసే ఏవాభివిజ్ఞానమ్' ఇత్యాది శ్రుత్యన్తరదర్శనాత్ ..

స హి పురుషః ఇహ విద్యయా ఆన్తరతమం బ్రహ్మ సఙ్క్రామయితుమిష్టః . తస్య చ బాహ్యాకారవిశేషేష్వనాత్మసు ఆత్మభావితాబుద్ధిః వినా ఆలమ్బనవిశేషం కఞ్చిత్ సహసా ఆన్తరతమప్రత్యగాత్మవిషయా నిరాలమ్బనా చ కర్తుమశక్యేతి దృష్టశరీరాత్మసామాన్యకల్పనయా శాఖాచన్ద్రనిదర్శనవదన్తః ప్రవేశయన్నాహ - తస్యేదమేవ శిరః . తస్య అస్య పురుషస్యాన్నరసమయస్య ఇదమేవ శిరః ప్రసిద్ధమ్ . ప్రాణమయాదిష్వశిరసాం శిరస్త్వదర్శనాదిహాపి తత్ప్రసఙ్గో మా భూదితి ఇదమేవ శిర ఇత్యుచ్యతే . ఏవం పక్షాదిషు యోజనా . అయం దక్షిణో బాహుః పూర్వాభిముఖస్య దక్షిణః పక్షః . అయం సవ్యో బాహుః ఉత్తరః పక్షః . అయం మధ్యమో దేహభాగః ఆత్మా అఙ్గానామ్ , 'మధ్యం హ్యేషామఙ్గానామాత్మా' ఇతి శ్రుతేః . ఇదమితి నాభేరధస్తాద్యదఙ్గమ్ , తత్ పుచ్ఛం ప్రతిష్ఠా . ప్రతితిష్ఠత్యనయేతి ప్రతిష్ఠా . పుచ్ఛమివ పుచ్ఛమ్ , అధోలమ్బనసామాన్యాత్ , యథా గోః పుచ్ఛమ్ . ఏతత్ప్రకృత్య ఉత్తరేషాం ప్రాణమయాదీనాం రూపకత్వసిద్ధిః, మూషానిషిక్తద్రుతతామ్రప్రతిమావత్ . తదప్యేష శ్లోకో భవతి . తత్ తస్మిన్నేవార్థే బ్రాహ్మణోక్తే అన్నమయాత్మప్రకాశకే ఏష శ్లోకః మన్త్రః భవతి ..

.. ఇతి ప్రథమానువాకభాష్యమ్ ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'బ్రహ్మవిత్' బ్రహ్మమును తెలుసుకొన్నవాడు, బ్రహ్మమనగా చెప్పబోయే లక్షణాలు కలది. బృహత్తమత్వం అంటే పెద్దవాటన్నింలోకి పెద్దది లేదా గొప్పది అన్న వ్యుత్పత్తి రీత్యా బ్రహ్మముగా పిలువబడేది. అట్టి బ్రహ్మమును వేత్తి అంటే తెలిసిన వాడు బ్రహ్మవిత్. అతడు 'పరమ్' అంతకంటే అతిశయమైనది వేరొకటి లేని స్థితి అంటే పరమోన్నతమైన స్థాయిని, 'ఆప్నోతి' పొందును. ఆ బ్రహ్మమే (తెలియుట అనే క్రియ చేత తెలియబడే కర్మపదం బ్రహ్మ కాబట్టి) గొప్పది లేదా అన్నింటికన్నా మిన్నయైనది. ఒక విషయానికి సంబంధించిన జ్ఞానం ద్వారా వేరొక విషయాన్ని సాధించడమనేది సహేతుకం కాదు కాబట్టి మరియు 'స యో హి వై తత్పరమం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి' (ముం.ఉ. 3-2-9) అని శ్రుతి వాక్యం చెప్తున్నది కాబట్టి, బ్రహ్మమును తెలిసిన వాడు బ్రహ్మమునే పొందుతాడని స్పష్టంగా వ్యక్తమౌతోంది.

<u>**అభ్యంతరం**</u> – బ్రహ్మము సర్వాన్ని వ్యాపించినదని, అది సర్వానికి ఆత్మ అని ఉపనిషత్తు చెప్పబోతోంది కాబట్టి, అది పొందగలిగేది కాదు. మరింకా, ఒకదానిని మరొకటి పొందటం అంటే ఒక పరిమితమైన వస్తువును మరొక పరిమితమైన వస్తువును పొందటం లాంటిది. బ్రహ్మము అపరిమితం మరియు సర్వాత్మకమైనది కాబట్టి, దానిని ఒక పరిమితమైనదానిలాగా మరియు తన ఆత్మకు భిన్నమైనదానిలాగా, పొందటమనేది సాధ్యపడదు.

<u>**సమాధానం**</u> – ఇది దోషం కాదు.

<u>**అభ్యంతరం**</u> – ఎలా?

<u>**సమాధానం**</u> – ఎలాగంటే, బ్రహ్మమును పొందటం లేదా పొందకపోవడం అన్నది బ్రహ్మమును దర్శించుట (భావించుట) లేదా దర్శింపకపోవటం (భావింపకపోవుట) మీద ఆధారపడి ఉంటుంది కాబట్టి. జీవాత్మ, బ్రహ్మమునకు అభిన్నమైనప్పటికినీ, తనకు బాహ్యంగానూ, పరిచ్ఛిన్నంగానూ, సూక్ష్మభూతములతోనూ కూడిన అన్నమయాది కోశములతో బంధమేర్పరచుకొని, వాటితో తాదాత్మ్యాన్ని పొందుతోంది. (ఇది ఎలాగంటే) ఇతరులను లెక్కించడంలో నిమగ్నమైన వాడు, తప్పిన ఆ సంఖ్య తానే అయినప్పటికీ, తనకు తాను సామీప్యంలోనే ఉన్నప్పటికీ, తనను తాను ఎలాగైతే లెక్కించుకోడో ఆ విధంగా, అజ్ఞాన మోహితమైన జీవాత్మ తాను యదార్థంగా బ్రహ్మమునే అని తెలియకపోవడం చేత అనాత్మ విషయాలైన అన్నమయాది కోశాలను ఆత్మగా భావిస్తున్న కారణంచేత, ఈ అన్నమయాది అనాత్మవిషయాలు తప్ప నేను మరేమీ కాను అని ఆలోచించడం మొదలెడతాడు. సరిగ్గా ఇదేరీతిలో, బ్రహ్మమైనట్టి ఆత్మ అజ్ఞానం కారణంగా అనాత్మ అవుతుంది. అజ్ఞానం చేత తనను తాను లెక్కించడం విస్మరించిన వ్యక్తి, ఆ విస్మరణను వేరొకరు గుర్తుచేయగా కలిగిన జ్ఞానం కారణంగా (ఇతరులతో పాటు) తనను కూడా కలుపుకొని లెక్కించుకొని కావలసిన సంఖ్యను (తామందరమూ కలిసి పదిమందిమి అన్నట్లు) కనుగొన్నట్లుగా, అజ్ఞానం కారణంగా బ్రహ్మాన్ని పొందలేదనుకొనే వాడు, శాస్త్రోపదేశం వల్ల కలిగిన జ్ఞానం ద్వారా సర్వవ్యాపకమైన బ్రహ్మము స్వయంగా తన ఆత్మయేనని (తానే అని) కనుగొని, బ్రహ్మమును తెలుసుకొంటాడు.

బ్రహ్మానందవల్లి అనబడే ఈ 2వ అధ్యాయం మొత్తానికి అర్థాన్ని 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' అన్న ఈ వాక్యంలో సూత్రీకరించారు. 'తద్ ఏషా అభ్యుక్తా' అంటూ ప్రారంభమయ్యే ఋక్ మంత్రాన్ని ఉదహరించడంలో ఉద్దేశ్యాలు ఇలా ఉన్నాయి. (మొదటి ఉద్దేశ్యం) 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' అన్న వాక్యంలో తెలుసుకోవలసిన

తత్త్వంగా సూక్ష్మంగా బ్రహ్మము సూచించబడింది కాని దాని స్వరూప విశేషమేదీ కూడా నిర్ధారణ కాలేదు. అట్టి బ్రహ్మము యొక్క అంతరతమమైన స్థితిని సూచిస్తూ నిర్వచించడం ద్వారా దాని యథాతథమైన తత్త్వాన్ని నిర్ణయించాలనుకోవడం. (రెండవ ఉద్దేశ్యం) మొదట ఆ బ్రహ్మజ్ఞానాన్ని అస్పష్టంగా చెప్పి, ఇపుడు అదే బ్రహ్మము తనలోనున్న ఆత్మకు వేరుకాదనే అనుభవాన్ని కలిగించగలగడం. (చివరి ఉద్దేశ్యం) బ్రహ్మమును తెలుసుకొన్నవాడు పరమాత్మను పొందటాన్ని అంటే బ్రహ్మానుభవానికి ఫలితంగా చెప్పబడిన దానిని పొందటాన్ని, అంటే సకలానికి ఆత్మభూతమైనట్టిది మరియు సంసార విశేషణాలేవీ లేనట్టిదైన బ్రహ్మమే తప్ప తాను వేరుకాదనే తాదాత్మ్యత్వాన్ని, ప్రదర్శించి చూపడం. 'తత్' అట్టి విషయానికి సంబంధించి, (ఉపనిషత్తు యొక్క) బ్రాహ్మణ భాగంలో చెప్పబడినట్టి విషయానికి సంబంధించిన, 'ఏషా' ఈ ఋక్ (మంత్రము), 'అభ్యుక్తా' చెప్పబడినది.

'సత్యమ్ జ్ఞానమ్ అనన్తమ్ బ్రహ్మ' సత్యము, జ్ఞానము, అనంతమూ అయినది బ్రహ్మ, అన్న వాక్యం బ్రహ్మ యొక్క లక్షణాన్ని తెలియచెప్తుంది. సత్యంతో మొదలైన మూడు విశేషణ పదాలు విశేష్యమైన బ్రహ్మను విశేషిస్తున్నాయి. విశేషించబడటం ద్వారా విశేష్యమైన బ్రహ్మమే తెలుసుకొనవలసినది అని తెలుస్తోంది. ప్రధానంగా తెలుసుకొనవలసిన విషయం బ్రహ్మ కాబట్టి, ఆ తెలియవలసిన బ్రహ్మం విశేష్యమై ఉండాలి. వాటి మధ్య (అంటే బ్రహ్మమునకు మరియు సత్యాదులకు మధ్య) విశేష్య మరియు విశేషణ సంబంధం ఉంది. సత్యం-జ్ఞానం-అనంతం పదాలకున్న సమాన అంత్యప్రత్యయాలు ఆ మూడింటి అభిన్నతను ప్రదర్శిస్తున్నాయి. సత్యం-జ్ఞానం-అనంతం అనే మూడు విశేషణాలు కలిగింది బ్రహ్మ కావడం చేత బ్రహ్మ ఇతర నామవాచకాలకు భిన్నం. ఆ విధంగా, ఒక విషయాన్ని ఇతర విషయాల నుండి వేరుచేసి చూసినప్పుడే ఆ విషయం నిశ్చయంగా తెలియబడింది అవుతుంది. ఉదాహరణకు, ఒక ప్రత్యేకత కలిగిన కమలాన్ని, అది నీలిరంగుదా, పెద్దదా, మధురమైన వాసన కలిగిందా అని విచారించినప్పుడే, దాని విశిష్టత తెలుసుకోగలగడం సామాన్యంగా అనుభవంలో ఉన్న విషయమే.

<u>**అభ్యంతరం**</u> – ఎలాగైతే, ఎఱ్ఱని లేదా నీలి రంగులో ఏదో ఒకదానిని తిరస్కరించగలిగితేనే, (ఎఱ్ఱని లేదా నీలి) కమలాన్ని ప్రత్యేకంగా గుర్తించగలుగుతామో అలాగే, ఉన్న విశేషణాలలో ఒక్కటి తప్ప మిగిలిన వాటిని తిరస్కరించడం సంభవమైతేనే విశేష్యాన్ని గుర్తించగలం. ఒకే తరగతికి చెందిన విశేష్యాలు అనేకంగా ఉన్నప్పుడు మరియు ఆ విశేష్యాలకు అనేక విశేషణాలు ఉన్నప్పుడు మాత్రమే, విశేషణం అర్థవంతమౌతుంది. కాని, అనేక విశేషణాలకు అవకాశం లేకుండా ఒకే విశేషణం ఉన్నప్పుడు ఆ విశేషణం అర్థవంతం కాదు. ఒక్క సూర్యుని లాగా, అక్కడ ఉన్నది బ్రహ్మం ఒక్కటే. (ఎఱ్ఱ కలువ నుండి వేరుచేసిన) నీలి కలువ లాగా, విశేష్యించడానికి అక్కడ ఇతర బ్రహ్మలు లేరు.

<u>**సమాధానం**</u> – కాదు. అందులో దోషం లేదు. ఎందుకంటే లక్షణార్థాన్ని (నిర్వచించి) చెప్పడానికి (కూడా) విశేషణాలు ఉపయోగించబడ్డాయి.

<u>**అభ్యంతరం**</u> – ఎలా?

<u>**సమాధానం**</u> – (ఇక్కడ) ప్రధానంగా లక్ష్యాన్ని ప్రకటించడానికి లక్షణాలు చెప్పబడ్డాయి కాని, విశేషణాలను చూపడానికి కాదు.

అభ్యంతరం – లక్షణాలకి లక్ష్యానికి మరియు విశేషణాలకి విశేష్యానికి మధ్య తేడా ఏముంది?

సమాధానం – ఒక విశేషణం విశేష్యాన్ని సజాతీయ విశేష్యాలనుండి మాత్రమే వేరుచేసి చూపిస్తుంది. అయితే లక్షణం మాత్రం వస్తువును మిగిలిన అన్నింటినుండి వేరుచేసి చూపిస్తుంది. ఉదాహరణకు అవకాశాన్నిచ్చేది ఆకాశం (అంటే అవకాశాన్నిచ్చే ధర్మం ఒక్క ఆకాశానికి తప్ప మరి ఏ ఇతర వస్తువుకూ లేదు. ఈ అవకాశ లక్షణం ఆకాశాన్ని ఇతరాలన్నింటినుండి వేరుచేసి చూపిస్తుంది). మేము ఈ వాక్యం (ప్రస్తుతం చర్చిస్తోన్న 'సత్యమ్ జ్ఞానమ్ అనంతమ్ బ్రహ్మ' అన్న వాక్యం) లక్షణార్థాన్ని తెలియచేస్తోందని చెప్పియున్నాం.

సత్యం, జ్ఞానం, అనంతం అన్న పదాలకు వాటి వాటి మధ్య సంబంధమేమీ లేదు. వాటికి వేరుగానున్న మరోదాని ప్రయోజనార్థం అవి చెప్పబడ్డాయి. విశేష్యానికి లక్షణాన్ని చెప్పడమే వాటి ప్రయోజనం. ఆ విధంగా, ఒక్కొక్క విశేషణ పదం విడివిడిగా బ్రహ్మ శబ్దంతో సంబంధాన్ని కలిగి ఉంటుంది. సత్యమ్ బ్రహ్మ, జ్ఞానమ్ బ్రహ్మ, అనంతమ్ బ్రహ్మ అన్నట్లుగా. నిశ్చయమైన తన స్వరూపం లేదా స్వస్థితి నుండి మార్పు చెందని దానిని సత్యం అంటారు. తన స్వరూపంగా నిశ్చయించబడిన స్వరూపం లేదా స్వస్థితినుండి మార్పు చెందేదానిని అనృతం లేదా అసత్యం అంటారు. కాబట్టి మార్పుకు లోనయ్యేది లేదా వికారాన్ని పొందేది అనృతం లేదా అసత్యం అని ఛాందోగ్యోపనిషత్తు వాక్యం 'వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్' (ఛా.ఉ. 6-1-4) అని చెప్తూ, 'సదేవ సత్యమితి' అని అంటోంది. కాబట్టి, 'సత్యమ్ బ్రహ్మ' (బ్రహ్మ సత్యం) అన్న వాక్యం బ్రహ్మకు వికారమనేది ఉండదని చెబుతోంది. అందుచేత బ్రహ్మకు కారణత్వం ప్రాప్తిస్తోంది అంటే అన్ని మార్పులకు లేదా కార్యాలకు అది మూల కారణం అని అభిప్రాయం. మూలకారణమంటే అది ఒక పదార్థం లేదా ద్రవ్యమే అయినట్లైతే, అచేతనమైన మట్టిలాగా ఒక వస్తువే అవుతుంది. అందుకే (జ్ఞానం బ్రహ్మ) బ్రహ్మను జ్ఞానమని కూడా చెప్తున్నారు. జ్ఞానం అంటే జ్ఞప్తి (విద్య), ఎఱుక. జ్ఞానశబ్దం, సత్యం, అనంతం పదాలతో కలిసి బ్రహ్మ యొక్క విశేషతలను తెలియచేస్తోంది కాబట్టి, అది కేవలం (జ్ఞా అవబోధనే) ధాతువు యొక్క క్రియత్వాన్నే సూచిస్తుంది కాని, తెలియుట అనే క్రియకు సంబంధించిన కర్తృత్వాన్ని సూచించదు. (జ్ఞానం అంటే నాలుగు విధాలుగా అర్థాన్ని చెప్పవచ్చు. తెలుసుకొనడం అనే క్రియలో ఉండే కర్తగా అంటే తెలుసుకొంటున్నవాడు అనే అర్థంలోనూ, కర్మగా అంటే తెలుసుకోబడేది అనే అర్థంలోనూ, క్రియా సాధనంగానూ అంటే దేని సహాయంతో తెలుసుకొనడం జరుగుతుందో అట్టిది అనే అర్థంలోనూ, మరియు క్రియగానూ అంటే కేవలం తెలుసుకొనుటమాత్రమే అనే అర్థంలోనూ చెప్పవచ్చు. ఇక్కడ 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' అన్న వాక్యంలో జ్ఞానం అంటే 'తెలుసుకొనడం అనే క్రియ మాత్రమే' అనే అర్థాన్ని గ్రహించాలి. ఎందుకంటే, అనంతం అనే తరువాత చెప్పిన లక్షణపదంతో సమానత కలిగి ఉండాలి కాబట్టి. తెలుసుకొనేది, తెలుసుకోబడేది మరియు తెలుసుకొనే సాధనం అనే అర్థాలు పరిమితమైన దాన్ని సూచిస్తున్నాయి. కేవలం తెలుసుకొనుట అనే అర్థం మాత్రమే అపరిమితాన్ని బోధిస్తోంది కాబట్టి అనంతం అన్న పదంతో సమానత్వం కలిగి ఉంది. అందుచేత, జ్ఞానం అంటే తెలుసుకొనుట మాత్రమే అన్న అర్థం గ్రహించడమే యుక్తం.) అ బ్రహ్మము కర్తయే గనకు అయినట్లైతే, సత్యము మరియు అనంతం అనే విశేషణాలు కలిగినది అనడం కుదరదు. తెలియుట అనే క్రియకు కర్త (తెలుసుకొనేవాడు) అయితే అది మార్పుకు లోనయేది అవుతుంది. అలా మార్పులకు లోనయ్యేది సత్యమెలా అవుతుంది? మరియు అనంతమెలా అవుతుంది? వేరొక దానితో విడిపడటమనేది లేనిదే నిజంగా అనంతం.

అది జ్ఞానానికి కర్త అయినట్లైతే, తెలియదగినది మరియు తెలివిడి అన్న వాటిచే పరిమితం చేయబడుతుంది. (కాబట్టి బ్రహ్మకు జ్ఞానకర్తృత్వాన్ని ఆపాదిస్తే అంటే జ్ఞానాన్ని తెలుసుకొనేది అని అంటే, దాని అనంతత్వాన్ని విభేదించడమే). వేరొక శ్రుతి పాఠం ప్రకారం, 'యత్ర నాన్యద్విజానాతి స భూమా, అథ యత్రాన్యద్విజానాతి తదల్పమ్' (ఛా. ఉ. 7 . 24 . 1).

అభ్యంతరం – పైన ఉదహరించిన శ్రుతివాక్యంలో 'నాన్యద్విజానాతి' అని విశేషణాలను నిరాకరిస్తే, ఆత్మను తెలుసుకొన్నట్లే కదా. (ఇతరములను వేటినీ తెలుసుకొనడం లేదు అంటే ఆత్మను తెలుసుకొన్నట్లే అవుతుంది. అపుడు ఆత్మను తెలుసుకోవడమనే కర్తృత్వం ఉన్నట్లే కదా. తెలుసుకోవడమనే ప్రక్రియ ఉన్నప్పుడు భూమా లేదా అనంతత్వం ఎలా పొసగుతుంది. ఇదీ అభ్యంతరం.)

సమాధానం – కాదు. ఎందుకంటే, భూమ యొక్క లక్షణాన్ని ప్రకటించడానికి ఉద్దేశించిన వాక్యమిది కాబట్టి. 'యత్ర నాన్యత్పశ్యతి' మొదలైన వాక్యాలు బ్రహ్మ యొక్క ప్రత్యేకమైన లక్షణాలను పూర్తిగా ప్రకటించేందుకై చెప్పబడిన వాక్యాలు. తనకు వేరైన వాటిని తాను చూడటం అన్న లోక ప్రసిద్ధమైన విషయాన్ని గుర్తిస్తూ, ఆ పాఠంలో అనంతం అంటే అటువంటి క్రియలేవీ (చూచుట, వినుట, తెలియుట వంటి క్రియలు) లేనిది అనే అనంతం యొక్క తత్త్వాన్ని ప్రకటించటం కోసం ఉపయోగించబడింది. ఆవిధంగా, గుర్తించబడిన ద్వైత భావాన్ని నిరాకరించడానికే 'నాన్యత్' అని ప్రయోగించడం జరిగింది కాని, తన ఆత్మలో క్రియజరుగుతున్నదని నిరూపించడం ఆ వాక్యం ఉద్దేశ్యం కాదు. తన ఆత్మయందు భిన్నత్వం లేనందుచేత, (దానిని, ఆత్మను) విభజించి చూడడం అసంభవం. ఆత్మయేగనక తెలియబడేది అయితే, దానిని తెలుసుకొనే వాడి ప్రసంగమే లేదు. ఎందుకంటే, ఆత్మ తెలియబడేదిగా ముందే సిద్ధమైపోయింది. (ఉన్నది ఒకటే ఆత్మ. ఆ అత్మ తెలియబడేది అనుకొంటే తెలియబడేవాడు వేరొకడు ఉండాలి. ఆ తెలియబడే వాడు ఆత్మకు భిన్నంగా ఉండే అవకాశమే లేదు. ఎందుకంటే, అక్కడ ఉన్నది ఆత్మ ఒక్కటే. తెలియబడేది ఉండాలన్నా ఆ ఆత్మలోనే, తెలుసుకొనేవాడు ఉండాలన్నా ఆ ఆత్మలోనే ఉండాలి. రెండూ కలిసి ఒక ఆత్మలో ఉండటానికి వీలులేదు. కాబట్టి తెలియబడేదీ ఆత్మే, తెలుసుకొనేదీ ఆత్మే.)

అభ్యంతరం – ఆ ఆత్మే తెలుసుకొనేదీ మరియు తెలియబడేదీ రెండూ కూడా కావచ్చు.

సమాధానం – (ఆత్మ) అంశములు లేనిది కాబట్టి ఒకేసారి రెండూ కావడం కుదరదు. ఆత్మ భాగములు లేనిది కాబట్టి, ఒకేసారి అది తెలుసుకొనేదీ మరియు తెలియబడేదీ కాలేదు. విశేషణాలు లేని వస్తువు ఒకేసారి తెలిసేదీ మరియు తెలియబడేదీ కాజాలదు. మరింకా, కుండలాగా అది (ఆత్మ) గుర్తింపబడేది అయితే, దాని గురించిన జ్ఞానోపదేశం అర్థంలేనిదవుతుంది. అప్పటికే కుండలాగా ప్రసిద్ధమైన విషయాన్ని గురించిన జ్ఞానాన్ని ఉపదేశించడం నిశ్చయంగా అర్థంలేనిది. కాబట్టి, ఆత్మ తెలుసుకొనేది అయితే, అది అనంతం కావడం కుదరదు. మరొక పక్క, కర్తృత్వాది విశేషణాలచే గుర్తించబడేదయితే, అది కేవలం శుద్ధ సద్వస్తువు కావడం కూడా న్యాయబద్ధం కాదు. శుద్ధమైన ఆ 'సత్' యే సత్యం. దీనినే వేరొక శ్రుతి 'తత్ సత్యమ్' (ఛా.ఉ. 6-8-7) అని చెప్పింది. కాబట్టి, సత్య మరియు అనంత శబ్దాలతో కలిపి జ్ఞాన శబ్దాన్ని భావసాధనా పరమైన విశేషణంగా ప్రయోగించి, జ్ఞానంబ్రహ్మ (జ్ఞానమే బ్రహ్మ) అన్న పదబంధంగా ఉపయోగించారు. ఇలా ఎందుకంటే,

కర్తృత్వకారణాలన్నింటిని నివారించడానికి అంటే కుండవంటి జడ రూపాన్ని నివారించడానికి (చైతన్యం తప్ప మరేమీ కాదని చెప్పడం ఉద్దేశ్యం).

లౌకిక జ్ఞానం పరిమితమైంది కాబట్టి, జ్ఞానంబ్రహ్మ అన్న పదబంధం బ్రహ్మ పరిమితులకు లోబడినది అనే అర్థాన్నిచ్చే ప్రమాదముంది. ఈ ప్రమాదాన్ని నివారించడానికే బ్రహ్మ అనంతం అని చెప్పారు.

అభ్యంతరం – సత్యం మొదలైన విశేషణాలు కేవలం అసత్యం వంటి వాటిని నిషేధించేవే. (ప్రసిద్ధమైన) కమలం లాగా, విశేష్యమైన బ్రహ్మ అప్రసిద్ధం (నిర్దిష్టంగా తెలిసిన విషయం కాదు కాబట్టి), 'సత్యమ్ జ్ఞానమ్ అనన్తమ్ బ్రహ్మ' అన్న వాక్యం 'ఎండమావుల నీటిలో స్నానమాడి, గగనకుసుమాలను శిరస్సున ధరించి, వంధ్యాసుతుడు, కుందేటి కొమ్ముని చేతబూనాడు' అన్నట్లుగా ఒక శూన్యత్వాన్ని (అప్రసిద్ధమైన అంటే లేని విషయాన్ని లేదా అవిషయాన్ని) చెప్తున్నట్లు కదా.

సమాధానం – కాదు. ఇది లక్షణవాక్యం కాబట్టి. సత్యం వంటివి విశేషణ పదాలైనప్పటికి వాటి ఉద్దేశ్యం లక్షణాన్ని తెలియజేయుటే. అస్తిత్వం లేని విశేష్యం యొక్క విశేషణాలు చెప్పే వాక్యం ఉపయోగం లేనిదే. కాని ఇప్పుడు చెప్పినది లక్షణాలను చెప్పే వాక్యం కాబట్టి, మా ఉద్దేశ్యంలో, ఇది అస్తిత్వం లేని దానికి సంబంధించినది కాదు. సత్యం మొదలైన పదాలు విశేషణాలైనప్పటికి, వాటి సహజమైన అర్థాన్ని వదిలివేయడం లేదు. ['సత్య' అనే పదం అస్తిత్వం కలిగిన విషయాన్ని సూచిస్తుందే కాని, లేని దాన్నికాదు. జ్ఞానం అనే పదానికి స్వతఃసిద్ధమైన వస్తుజ్ఞానం అని అర్థం. అనంత అనే పదాన్ని అనంత ఆకాశం అన్నట్లు ఏదైన వ్యాపించే వస్తువు విషయంలో ఉపయోగిస్తారు. కాబట్టి, ఈ సత్య, జ్ఞాన, అనంత పదాలు విశేష్యానికి వాటి స్వంత అర్థాలను సమకూరుస్తూనే, ఆ అర్థాలకు వ్యతిరేకమైన వాటిని తిరస్కరిస్తున్నాయి. కాబట్టి, వాటిని కేవలం వ్యతిరేక అర్థాల తిరస్కరణకు మాత్రమే పరిమితం చేయడం కుదరదు. – ఆనందగిరి టీక]. సత్యం మొదలైన పదాలు అర్థశూన్యమైనవైతే, అవి తమ విశేష్యాన్ని హేతుబద్ధంగా విశేషించలేవు. కాని, అవి అర్థవంతాలైతే, విశేష్యమైన బ్రహ్మన్ని విరుద్ధమైన విశేషణాలు కల మిగిలిన విశేష్యాలనుండి హేతుబద్ధంగా విడదీయగలవు. మరియు, బ్రహ్మ శబ్దం కూడా తన స్వంతమైన అర్థాన్ని కలిగి ఉన్నది. (వృద్ధి, సమృద్ధి అనే అర్థాన్నిచ్చే 'బృహ' ధాతువు నుండి వ్యుత్పత్తి కాబడిన 'బ్రహ్మన్' అంటే దేశ, కాల, కారణాలచేత పరిమితం కానిదని అర్థం. ఆ విధంగా, బ్రహ్మ అనే పదం అస్తిత్వాన్ని సూచిస్తుందే కాని, శూన్యత్వాన్ని ప్రతిపాదించదు. – స్వామి గంభీరానంద) ఈ పదాలలో, అనంత పదం పరిమితిని త్రోసిపుచ్చే విశేషణమౌతుంది. సత్య, జ్ఞాన శబ్దాలు విశేష్యానికి వాటి వాటి అర్థాలను సమకూరుస్తూనే, విశేషణాలు కూడా అయినాయి.

'తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశః సంభూతః' (తై.ఉ. 2-1-1) అన్న పాఠం వల్ల బ్రహ్మము గురించి చెప్పేటప్పుడు ఆత్మ శబ్దాన్ని ఉపయోగించడం ద్వారా, తెలుసుకొనే జీవాత్మయే బ్రహ్మమని తేలుతోంది. పైగా, దీనిని సమర్థిస్తూ 'ఏతమానన్దమయమాత్మానముపసఙ్క్రామతి' (తై.ఉ. 2-8-5) అన్న పాఠంలో బ్రహ్మన్ని ఆత్మగా చూపించారు. మరింకా బ్రహ్మము (జీవునిలో) ప్రవేశించింది అని, 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' (తై.ఉ. 2-6-1) అన్న పాఠంలో బ్రహ్మము జీవాత్మగా (జీవుని) శరీరంలో ప్రవేశించింది అని ప్రదర్శించారు. కాబట్టి తెలుసుకొనేవాని యదార్థస్థితి బ్రహ్మమే.

అభ్యంతరం – అలా బ్రహ్మమే కనుక ఆత్మ అయితే, అది జ్ఞానాన్ని తెలుసుకొనే కర్త అవుతుంది అంటే అలా (జీవాత్మగా శరీరంలో ప్రవేశించిన బ్రహ్మకు) జ్ఞాన కర్తృత్వం కలుగుతుంది. 'సోఽకామయత' (తై.ఉ. 2-6-1) అన్న పాఠం ప్రకారం, (జ్ఞానాన్ని) కోరేవానికి నిశ్చయంగా జ్ఞానకర్తృత్వం ఉండటం అనేది ప్రసిద్ధమైన విషయమే. ఆ విధంగా, తెలుసుకొనేది అయిన బ్రహ్మన్ని జ్ఞప్తిగా (ఎఱుకగా లేదా తెలివిడిగా) నిర్ధారించడం సరికాదు. పైగా అది అనిత్యత్వానికి దారి తీస్తుంది. ఒకవేళ జ్ఞానం జ్ఞప్తికాక మరేమీకాదనీ అంటే జ్ఞానభావ రూపమేనని అంగీకరించినప్పటికీ, అనిత్యత్వం ఇతరాలపై ఆధారపడటం అనేది ఉండనే ఉంటుంది. ఎందుకంటే, ధాతువు యొక్క అర్థం కారకాలమీద ఆధారపడి ఉంటుంది మరియు జ్ఞానం కూడా ఒక ధాతువు అర్థాన్నే చెప్తుంది కాబట్టి. ఆ ప్రకారంగా, బ్రహ్మ అశాశ్వతము మరియు పరతంత్రము (ఇతరముపై ఆధారపడేది) అవుతుంది.

సమాధానం – కాదు. (క్లుప్తంగా) ఎందుకంటే, జ్ఞానం బ్రహ్మయొక్క స్వరూపానికి వ్యతిరేకం కానందువల్ల, అది కార్యమా (కార్యము అనే క్రియాపదం యొక్క అర్థానికి దగ్గరగా ఉన్నదా) అన్నట్లుగా సూచించబడింది. (వివరంగా) జ్ఞానమనేది ఆత్మ స్వరూపానికి అభిన్నమై, ఆత్మనుండి వేరు కానేరదు. కనుక, అది ఎప్పుడూ ఉన్నట్టిదే. అట్లైనప్పటికీ, ఆత్మ తన పరిమిత ఉపాధి అయిన బుద్ధి, కన్ను మొదలైన వాటి ద్వారా వస్తువుల రూపంగా పరిణమిస్తుంది (తెలుసుకొంటుంది). బుద్ధి యొక్క ఈ శబ్దాది రూపములు ఆత్మ విజ్ఞానంచేత ఉత్పత్తి కాబడి ఆత్మ విజ్ఞానం చేతనే విషయాలుగా ప్రకాశిస్తున్నాయి. [ఉత్పన్నం కావడానికి పూర్వం శబ్దాది రూపాలు ప్రకాశించడానికి సిద్ధంగా ఉంటాయి. ఉత్పన్నమైన తర్వాత అవి విజ్ఞానంలో మునిగిపోతాయి. – స్వామి గంభీరానంద] కాబట్టి, యదార్థంగా ఆత్మయే అయినట్టి జ్ఞానం చేత అంటే ఆత్మవిజ్ఞానంచేత ప్రకాశించే వీటిని, అంటే జ్ఞానశబ్దంచేత సూచించబడుతూ మరియు ధాతువు యొక్క అర్థాన్ని స్ఫురింపచేసే వీటిని, అవివేకులు ఆత్మకు విశేషణాలుగా మరియు పరిణామశీలమైనవిగా (మార్పు చెందేవిగా) ఊహిస్తారు. కాని బ్రహ్మ గురించిన జ్ఞానం, బ్రహ్మనికి అంతర్గతమైనది మరియు సూర్యకాంతిని సూర్యుని నుండి మరియు అగ్నియొక్క ఉష్ణతను అగ్నినుండి ఎలాగైతే విడదీయలేమో అలాగే బ్రహ్మనుండి బ్రహ్మజ్ఞానాన్ని విడదీయలేము. జ్ఞానం యదార్థంగా నిత్యమైనందుచేత, జ్ఞానం (కలగడమనేది) ఏ ఇతర కారణాన్ని అపేక్షించదు. దేశకాలాదులలోని అన్ని భావనలు బ్రహ్మమునుండి విడదీయరానివైనందున, బ్రహ్మము దేశకాలాదులకే కారణమైనందున మరియు నిరతిశయమైన (అధిగమించలేని లేదా దానికి మించలేని) సూక్ష్మత్వం బ్రహ్మమైనందున, దానికి వేరుగా తెలియని సూక్ష్మమైనది కాని లేదా విడిగానున్నది కాని లేదా దూరంగా ఉన్నది కాని లేదా గతించినది కాని లేదా వర్తమానంలోనిది కాని లేదా భవిష్యత్తులో కలుగబోయేది కాని ఉండదు. కాబట్టి, బ్రహ్మము సర్వజ్ఞము (అంతటిని తెలిసేది). ఈ విషయాన్నే 'అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుః స శృణోత్యకర్ణః . స వేత్తి వేద్యం న చ తస్యాస్తి వేత్తా తమాహురగ్ర్యం పురుషం మహాన్తమ్' (శ్వే.ఉ. 3-19) అని మంత్రపాఠం చెబుతోంది. 'న హి విజ్ఞాతుర్విజ్ఞాతేర్విపరిలోపో విద్యతేఽవినాశిత్వాన్న తు తద్ద్వితీయమస్తి' (బృ.ఉ. 4-3-30) అని మరొక వేదపాఠం కూడా ఉన్నది. విజ్ఞాతృస్వరూపానికి భిన్నంకానిది, జ్ఞానేంద్రియాల వంటి ఇతర సాధనాలపై ఆధారపడనిది అయినట్టి బ్రహ్మము జ్ఞానస్వరూపమే అయినా కూడానూ అది శాశ్వతమన్న విషయం ప్రసిద్ధమే. ఆవిధంగా, జ్ఞానం క్రియారూపం కానందువల్ల, క్రియ యొక్క ధాతు అర్థాన్ని సూచించదు. అందువల్ల కూడా, బ్రహ్మ తెలుసుకొనే కర్త కాదు. దానివల్ల మళ్ళీ, బ్రహ్మ కనీసం జ్ఞాన శబ్దంచేత కూడా సూచించబడేది కాదు. అయితే,

బ్రహ్మ బుద్ధి యొక్క ధర్మవిశేషమైన ఆభాసగా చెప్పబడే జ్ఞాన శబ్దం చేత లక్షించబడుతుందే కాని నిర్దేశించబడదు. ఎందుకంటే, శబ్దం యొక్క ప్రవృత్తికి కారకాలైన జాతి వంటి వాటినుండి ముక్తమైనందువల్ల, బ్రహ్మమును జ్ఞానశబ్దంతో నిర్దేశించడం సాధ్యమేకాదు. అలాగే, బ్రహ్మం స్వభావరీత్యా అన్ని విశిష్టతలు అస్తంగతమైన తత్త్వం కాబట్టి, బాహ్యంలో కనిపించే సామాన్యమైన (వస్తువు ఉనికిని గురించిన) సత్యాన్ని ప్రకటించే సత్యమన్న పదంచేత పరోక్షంగా సత్యం బ్రహ్మ అని సూచిస్తుందే కాని నిర్దేశించబడదు. ఆవిధంగా, సత్యం వంటి పదాలు ఒకదానికొకటి అత్యంత సామీప్యంగా ఉండి, వాటిలో అవి మిగిలిన వాటిని నియంత్రిస్తూ, వాటిచే నియంత్రింపబడుతూ బ్రహ్మమును సత్యాది పదాలచే చెప్పబడే ఇతర విషయాలనుండి విశేషిస్తూ, ఆ విధంగా బ్రహ్మాన్ని చక్కగా నిర్వచించడంలో సమర్థవంతమైనాయి. కనుక, 'యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ' (తై.ఉ. 2-4-1) మరియు 'అనిరుక్తేఽనిలయనే' (తై.ఉ. 2-7-1) అన్న వేదపాఠాల ప్రకారం, బ్రహ్మము వాక్కుల ద్వారా వివరించలేనిది. బ్రహ్మమును, నీలి కమలం (అంటే నల్లని రంగు కల కమలం అని అర్థం చేసుకొన్నట్లుగా) అన్నట్లుగా, ఏదైనా వాక్యానికి అర్థంగా తీసుకోరాదు. (పదాల మధ్య గల సామాన్యమైన సంబంధం ద్వారా మరియు ఆ పదాలచే వ్యక్తమయ్యే విషయాలతో బ్రహ్మాన్ని అర్థం చేసుకోలేము. విషయం మరియు దాని విశేషణాల మధ్య సంబంధం ద్వారా కూడా దానిని వ్యక్తం చేయలేము. – స్వామి గంభీరానంద).

ఆ విధంగా వివరించబడిన బ్రహ్మమును 'గుహాయామ్' బుద్ధియందు, 'గుహ సంవరణే' అన్న అర్థాన్ని బట్టి, బుద్ధిలో జ్ఞాన, జ్ఞాతృ, జ్ఞేయములు నిగూఢంగా ఉన్నాయి కనుక గుహ అంటే బుద్ధి అని అర్థం, లేదా ఆ బుద్ధిలో పురుషార్థాలైన భోగము మరియు ముక్తి దాగి ఉన్నాయి కాబట్టి 'గుహ', అట్టి గుహయందలి, 'పరమే' ప్రకృష్టమైన, ప్రఖ్యాతిగల, 'వ్యోమన్' ('వ్యోమ్ని' అని కూడా) అవ్యాకృతం (మాయ) అని పిలువబడే ఆకాశం, అంటే 'ఏతస్మిన్ను ఖల్వక్షరే గార్గ్యాకాశః' (బృ.ఉ. 3-8-11) అన్న శ్రుతివాక్యంలో చెప్పబడిన అక్షరానికి (అంటే శాశ్వతమైన పరబ్రహ్మానికి) సామీప్యమైన ఆకాశం లేదా 'గుహాయామ్ వ్యోమన్' అన్నప్పుడు (గుహకు, వ్యోమానికి గల) సమానాధికరణం వల్ల అవ్యాకృతమైన ఆకాశమే గుహ అని గ్రహించాలి. [బుద్ధికి అవ్యాకృతం కారణం కాబట్టి అవ్యాకృతమనబడే వ్యోమం (ఆకాశం) బుద్ధికి (గుహకు) ఆంతర్యమే. అటువంటి అవ్యాకృతమే బ్రహ్మకు స్థానం. అకాశం అనబడే పంచభూతాలలో ఒకటైనదాన్ని వ్యోమానికి అర్థంగా ఇక్కడ అంగీకరించడం లేదు. ఎందుకంటే, అవ్యాకృతాకాశం యొక్క కార్యమైన బుద్ధికి కారణంగా భూతాకాశాన్ని చెప్పలేం కాబట్టి. పరిణామరహితమైన బ్రహ్మానికి అవ్యాకృత ఆకాశమే సామీప్యమని, భూతాకాశం కాదని బృహదారణ్యకం కూడా అంటోంది. – ఆనందగిరి టీక]. ఎందుకంటే, దానిలోనే మూడు కాలాలలోని (సృష్టి, స్థితి, లయ కాలాలలో) సమస్త విషయాలు వాటి కారణ మరియు సూక్ష్మరూపాలలో దాగి యున్నాయి కాబట్టి. అటువంటి దానిలో (అవ్యాకృతమనబడే మాయలో) బ్రహ్మము దాగియున్నది. హృదయాన్ని పరమాకాశంగా అంగీకరించడమే న్యాయం ఎందుకంటే అనుభూతిలోకి లేదా ధ్యానంలోకి ప్రవేశించడమనేది ఈ హృదయాకాశంలో ఒక భాగమని శ్రుతి ప్రకటించాలనుకొంటోంది. (హృదయంచేత ఆవృత్తమైయున్న ఆకాశంలోని బుద్ధి గుహలోసాక్షిగా స్థితుడైన బ్రహ్మను యథాతథంగా అక్కడ ప్రత్యక్షంగాఅనుభూతి చెందవచ్చు. కాని, ఒకవేళ, బ్రహ్మయే గనక మాయ అనబడే అవ్యాకృతంలో స్థితుడైతే అది పరోక్ష విషయానుభూతి అవుతుంది. పరోక్షానుభూతి మానవుని దుఃఖానికి కారణమైన ప్రత్యక్ష అధ్యారోపణను నివారించలేదు. – స్వామి గంభీరానంద). 'యో వై స బహిర్ధా

పురుషాదాకాశః' (ఛా.ఉ. 3-12-7); 'యో వై సోఽన్తః పురుష ఆకాశః' (ఛా.ఉ. 3-12-8); 'యోఽయమన్తర్హృదయ ఆకాశః' (ఛా.ఉ. 3-12-9) వంటి వాక్యాలు హృదయాకాశమే పరమాకాశంగా ప్రసిద్ధమని చెప్తున్నాయి. (ఆవిధంగా బుద్ధి గుహ లేదా హృదయాకాశంలో) నిహితమ్ (దాగి) యున్నదిగా బ్రహ్మమును 'యః వేద' ఎవరైతే తెలుసుకుంటారో అని అర్థం. ఇంకొక విధంగా చెప్పాలంటే, ఆ బుద్ధి వృత్తి ద్వారానే బ్రహ్మము స్పష్టంగా అనుభవమౌతుంది. ఇలాటి అనుభవం కాకుండా, సర్వవ్యాపకంగా ఉంటూ మరియు అన్ని విశేషణాలకు అతీతమైన బ్రహ్మము (యొక్క ఉనికి) ఏదైనా ప్రత్యేకమైన దేశంతో కాని కాలంతో గాని సంబంధం కలిగి ఉండదు.

'సః' అతడు, ఆ విధంగా బ్రహ్మను తెలుసుకొన్నవాడు, ఏం చేస్తాడు? 'సర్వాన్' అన్నింటిని అంటే ఏ ఒక్కటిని వదలకుండా, 'కామాన్' కోరికలను అంటే భోగములను, 'అశ్నుతే' అనుభవిస్తాడు. పుత్రులు, స్వర్గముల వంటి వాటిని క్రమంగా మనలాగానే అనుభవిస్తాడా? కాదు. సమస్త కోరికలకు సంబంధించిన విషయాలన్నింటిని కేంద్రీకృతమైన ఒక్క క్షణంలో సహ ఒక్కసారిగా, సూర్యకాంతి లాగా శాశ్వతమై, బ్రహ్మనికి అభిన్నమైనట్టిది మరియు సత్యం జ్ఞానం అనంతమని మనం చెప్పుకొనే, ఒకే ఒక అనుభవంలో భోగిస్తాడు. దానినే 'బ్రహ్మణా సహ' అంటూ బ్రహ్మతో సమానత్వాన్ని ఇక్కడ వివరిస్తున్నారు. బ్రహ్మీభూతుడైన జ్ఞాని బ్రహ్మముగానే సకలమైన కోర్కెలను ఒక్కమారుగా అనుభవిస్తాడు. అతడు ధర్మాది కారణాలపై ఆధారపడిన మరియు కన్నువంటి జ్ఞానేంద్రియాల మీద ఆధారపడిన సర్వ భోగాలను, పరిమిత ఉపాధులకు లోబడి, నీటిలో సూర్యుని ప్రతిబింబంలాగా (జీవునిలో ప్రతిఫలించిన పరబ్రహ్మం), ఒక సామాన్య సంసారి ఎలాగైతే ఒక క్రమంలో అంటే ఒకదాని తర్వాత మరొకటిగా అనుభవిస్తాడో అలా అనుభవించడు. మరి ఎలా అనుభవిస్తాడు? సర్వజ్ఞుడు, సర్వవ్యాపకుడు, సర్వాత్మకుడైన బ్రహ్మముతో ఏకత్వాన్ని సాధించిన జ్ఞాని పైన చెప్పిన విధంగా సకల భోగాలని ఒకేమారు ఒకేక్షణంలో అనుభవిస్తాడు. జ్ఞాని యొక్క భోగానుభవం ధర్మాధర్మాలపై గాని, ఇంద్రియాలపై గాని ఆధారపడి ఉండదు. ఇదీ అభిప్రాయం. (జ్ఞానియొక్క భోగానుభవం జీవుని భోగానుభవానికి పూర్తి భిన్నం. జీవుని భోగాలు వానిచే నిర్వహించబడిన ధార్మిక కర్తవ్యాల మీద ఆధారపడి ఉంటాయి. ఆ భోగాలను జీవుడు తన జ్ఞానేంద్రియాల ద్వారా ఒకదాని తర్వాత ఒకటిగా అనుభవిస్తాడు.) 'వైపశ్చిత్యమ్' అనగా మేధోతనం అంటే సర్వజ్ఞత్వం, సర్వజ్ఞత కలిగినదే అసలైన మేధస్సు కాబట్టి. అభిప్రాయమేమంటే, జ్ఞాని సర్వజ్ఞుడైన బ్రహ్మను పొందుతాడు. 'ఇతి' అన్న పదం మంత్ర సమాప్తిని సూచిస్తోంది.

ఈ బ్రహ్మానందవల్లి మొత్తానికి అర్థాన్ని 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' అన్న బ్రాహ్మణ వాక్యంలో సూత్రంగా నిబద్ధీకరించారు. ఆ సూత్రాన్ని మంత్రం సహాయంతో సంక్షిప్తంగా వివరించారు. ఆ వాక్యార్థాన్ని మరింత విస్తృతంగా వివరించడానికి 'తస్మాద్ వా ఏతస్మాత్...' అన్న వాక్యంతో మొదలయ్యే పాఠాన్ని వివరణ వృత్తిలాగా ప్రవేశపెడుతున్నారు. దీని కొరకే, మంత్రం ప్రారంభంలో బ్రహ్మము సత్యము, జ్ఞానము మరియు అనంతమని చెప్పారు. బ్రహ్మము సత్యము, జ్ఞానము మరియు అనంతం ఎలా అయిందో వ్యాఖ్యానరూపంగా చెప్పబోతున్నారు. దేశము, కాలము మరియు విషయాల పరంగా మూడు విధాలైన అనంతాలున్నాయి. (ఉదాహరణకి) ఆకాశం ఒక ప్రదేశానికి పరిమితం కానందు వల్ల, దేశం దృష్ట్యా ఆకాశం అపరిమితం లేదా అవిచ్ఛిన్నం. కాని కాలం లేదా ఇతర ద్రవ్యాల దృష్ట్యా ఆకాశం అనంతం కాదు. ఎందువల్ల? అది కార్యం (పుట్టేది) కాబట్టి. ఆ విధంగా బ్రహ్మము ఉత్పాద్యం (కార్యం) కాదు కాబట్టి, ఆకాశంలాగా కాలం దృష్ట్యా పరిమితం

కాదు. సృష్టించబడింది అంటే కాలంతో ముడిపడింది అని అర్థం. కాని, బ్రహ్మము సృష్టింపబడలేదు. కాబట్టి, కాలం దృష్ట్యా కూడా బ్రహ్మ అనంతమే. అదేవిధంగా, ద్రవ్యం దృష్ట్యా కూడా. ద్రవ్య పరంగా బ్రహ్మ అనంతమెలా అయింది? సకల ద్రవ్యమూ బ్రహ్మయే కాబట్టి. ఎందుకంటే, బుద్ధి ఒక విషయంలో నిమగ్నమైనప్పుడు, అది వేరే విషయాన్నుంచి అసంగతిస్తుంది (విడిపడుతుంది). ఒక ఆలోచనతో ముడిపడియుండటం అనేది ఆ ఆలోచన యొక్క పరిమితిగా పనిచేస్తుంది. ఉదాహరణకు, ఆవుబుద్ధి అశ్వబుద్ధిని త్రోసిపుచ్చినట్లుగా అని అభిప్రాయం. కాబట్టి, అశ్వబుద్ధి ఆవుబుద్ధిని నిషేధించడం వల్ల ఆవుబుద్ధి యొక్క పరిమితి అనేది నిశ్చయం. అంటే వేరు వేరు వస్తువుల విషయంలో ఆ పరిమితిని చూడవచ్చు. బ్రహ్మన్ని అలా వేరుచేయడం కుదరదు. కాబట్టి వస్తువుల దృష్ట్యా కూడా బ్రహ్మము అనంతమే. మరైతే, బ్రహ్మము సర్వానికి అభిన్నమనేది ఎలా కుదురుతుంది? దానికి సమాధానం మేమంటే, బ్రహ్మ సర్వానికి మూల కారణం కాబట్టి. దేశకాలాదులన్నింటికి నిజానికి బ్రహ్మమే మూల కారణం.

<u>అభ్యంతరం</u> – (బ్రహ్మకారణంగా) కలిగే కార్యాలవల్ల, వస్తు పరంగా బ్రహ్మము పరిమితమైనది అంటే?

<u>సమాధానం</u> – కాదు. (బ్రహ్మ కారణంగా) కలిగే కార్యాలు సత్యమైనవి కావు కాబట్టి. ఎందుకంటే, కారణ బుద్ధిని పరిమితం చేయగలిగే, కారణానికి వ్యతిరేకమైన కార్యమనే పేరుగల వస్తువు నిజానికి లేదు కాబట్టి. ఈ సత్యాన్నే 'వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్' (ఛా.ఉ. 6-1-4) మరియు 'సదేవ సత్యమ్' అని శ్రుతి వాక్యాలు ప్రతిపాదిస్తున్నాయి. అపుడు బ్రహ్మ, దేశానికి మూల కారణం కాబట్టి, దేశ పరంగా బ్రహ్మ అనంతం. ఈ విశ్వంలో సర్వవ్యాపకమైనదేదీ అలా అనంతం కాని దానినుండి ఉత్పన్నం కాదు కాబట్టి, అందుచేత, ఆత్మ దేశపరంగా అపరిమితమని నిరూపితమైనది. బ్రహ్మ యొక్క దేశపరమైన అనంతత్వం నిరతిశయం (ఆ అనంతత్వంలో దానిని అధిగమించేది వేరొకటి లేదు). అదేవిధంగా, బ్రహ్మము ఉత్పన్నమయ్యేది కానందు చేత, కాలం పరంగా కూడా బ్రహ్మయొక్క అనంతత్వం నిరతిశయమైనదే. బ్రహ్మకు భిన్నమైనదేదీ మరొకటి లేదు కాబట్టి, వస్తు పరంగా కూడా అది అనంతమే. అందువల్ల, దాని సత్యత్వం కూడా నిరతిశయమైనదే.

'తస్మాత్' దాని నుండి, అంటే (బ్రహ్మవిదాప్నోతిపరమ్) సూత్రవాక్యప్రారంభంలో క్లుప్తంగా చెప్పబడిన బ్రహ్మనుండి అని గుర్తించాలి. 'ఏతస్మాత్' దీని నుండి, అంటే (సత్యం జ్ఞానం అనన్తం బ్రహ్మ) మంత్రంలో తర్వాత నిర్వచించబడిన (లక్షణాలు చెప్పబడిన) బ్రహ్మనుండి అని గుర్తించాలి. 'ఆత్మనః' ఆత్మనుండి, అంటే ఏ బ్రహ్మను గురించి, మొదటగా చెప్పిన బ్రాహ్మణ వాక్యంచేత సూచించారో మరియు సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ అని లక్షణాలు చెప్పబడినవో, ఆత్మశబ్దంతో చెప్పబడే ఆ బ్రహ్మము నుండి, ఎందుకంటే అది సర్వానికి ఆత్మ అంటూ మరొక శ్రుతి 'తత్సత్యం స ఆత్మా' (ఛా.ఉ. 6-9-4) అని చెప్పింది కనుక. కాబట్టి, బ్రహ్మము ఆత్మ. ఆత్మయే అయిన ఆ బ్రహ్మము నుండి, 'ఆకాశః' ఆకాశము, 'సమ్భూతః' ఉత్పన్నమైనది. ఆకాశం అనగా శబ్దగుణం కలిగినది మరియు రూపం కలిగిన ద్రవ్యములు ఉండటానికి అవకాశమిచ్చినది. 'ఆకాశాత్' ఆ ఆకాశం నుండి, 'వాయుః' వాయువు, దాని స్వంత గుణమైన స్పర్శను మరియు దాని కారకమైన ఆకాశము యొక్క గుణమైన శబ్దాన్ని కలిపి రెండు గుణాలను కలిగినట్టిది. 'సమ్భూతః' (ఉత్పన్నమైనది) అన్న క్రియను (ప్రత్యేకించి చెప్పకపోయినప్పటికీ) చెప్పినట్లుగా గ్రహించాలి. 'వాయోః' ఆ వాయువు నుండి, 'అగ్నిః' అగ్ని, స్వంత గుణమైన రంగు మరియు దాని కారక గుణాలు (స్పర్శ, శబ్ద) కలిసి మూడు గుణములు కలిగినది,

ఉత్పన్నమైనది. ‘అగ్నేః’ అగ్ని నుండి, ‘ఆపః’ నీరు, తన స్వంత గుణమైన రుచి మరియు దాని కారకమైన అగ్ని యొక్క మూడు గుణాలతో (రూప, స్పర్శ, శబ్దాలతో) కలిసి నాలుగు గుణములు కలిగినది, ఉత్పన్నమైనది. ‘అద్భ్యః’ నీటి నుండి, ‘పృథివీ’ భూమి, తన స్వంత గుణమైన వాసన మరియు దాని కారకము యొక్క నాలుగు గుణాలతో (రుచి, రూప, స్పర్శ, శబ్దాలతో) కలిసి ఐదు గుణములు కలిగినది, ఉత్పన్నమైనది. ‘పృథివ్యాః’ భూమి నుండి, ‘ఓషధయః’ ఓషధులు. ‘ఓషధీభ్యః’ ఓషధుల నుండి, ‘అన్నమ్’ ఆహారం. ‘అన్నాత్’ అన్నము నుండి రేతస్సు రూపంగా పరిణమించి, ‘పురుషః’ మానవుడు, తల చేతుల వంటి అవయవాలు కలిగినవాడు. ‘సః వై ఏషః పురుషః’ అలాంటి వాడైన మానవుడు, ‘అన్నరసమయః’ అన్నరసముతో నిండిన వాడు, అన్నరసము యొక్క పరిణామమైనవాడు. సర్వ అవయవముల నుండి శక్తిగా పుట్టిన రేతస్సు, బీజం, పురుషుని ఆకృతిగా భావించబడుతున్నందున, దాని నుండి పుట్టేది కూడా పురుషాకృతినే పోలి ఉంటుంది. అన్ని భూత జాతులలోనూ అంకురాలు వాటి తండ్రుల ఆకృతిగా ఉండటం చూస్తున్నాం.

అభ్యంతరం – సర్వ భూతములు మినహాయింపు లేకుండా, అన్నరస వికారములైనప్పుడు మరియు అన్నీ బ్రహ్మ వంశంనుండి ఉద్భవించినవే అయినప్పటికీ, కేవలం పురుషుడినే అంటే మానవుడినే ఎందుకు ప్రత్యేకించి ప్రస్తావిస్తున్నారు?

సమాధానం – మానవుని ప్రాధాన్యత చేత.

అభ్యంతరం – మానవునిలోని ఆ ప్రాధాన్యత ఏమిటి?

సమాధానం – మానవుడు కర్మ, జ్ఞానాలలో అధికారమున్నవాడు. శక్తిమంతుడు, (కోరికలయందు) ఆసక్తి కలవాడు, (కోరికలపట్ల) అవిముఖత్వం లేనివాడయినందున కేవలం మానవుడొక్కడే యజ్ఞయాగాది క్రతువులు, కర్తవ్యాలు నిర్వహించేందుకు మరియు జ్ఞానాన్ని పొందేందుకు కూడా అధికారి అయ్యాడు. (కోరికలయందు) ఆసక్తి మరియు అధ్యయన సామర్థ్యాలు కల పురుషుడు కర్మ మరియు జ్ఞానాలకు అధికారి అని మరొక శ్రుతి ‘పురుషే త్వేవావిస్తరామాత్మా స హి ప్రజ్ఞానేన సమ్పన్నతమో విజ్ఞాతం వదతి విజ్ఞాతం పశ్యతి వేద శ్వస్తనం వేద లోకాలోకౌ మర్త్యేనామృతమీప్సత్యేవం సమ్పన్నః. అథేతరేషాం పశూనామశనాయాపిపాసే ఏవాభివిజ్ఞానమ్’ (ఐతరేయ ఆరణ్యకం 2-3-2) కూడా చెప్తోంది.

పురుషుడు జ్ఞానంచేత అంతరతమమైన బ్రహ్మను ప్రవేశించాలని ఇక్కడ ఉద్దేశ్యం. కాని, బాహ్యాకార విశేషాలలో నిమగ్నమైన బుద్ధి వంటివి అనాత్మ వస్తువులైనప్పటికీ వాటినే ఆత్మగా భావిస్తున్నందువల్ల, ఏదో ఒక ఆధారం యొక్క సహకారం లేకుండా, నిరాలంబనమైన అంతరతమమైన ప్రత్యగాత్మ విషయంలో నిమగ్నం కావడం అశక్యం. కాబట్టి, శాఖాచంద్రన్యాయం ప్రకారంగా, ఆత్మకు మరియు కనేబడే శరీరానికి పోలికను చూపిస్తూ, లోపలికి ప్రవేశింపచేసేందుకు 'తస్య ఇదమ్ ఏవ శిరః' అని చెప్తున్నారు. తస్య అన్నరసమయుడైన పురుషుని యొక్క, 'ఇదమ్ ఏవ శిరః' ఇదియే శిరస్సుగా ప్రసిద్ధమైనది. ప్రాణమయకోశాదుల విషయంలో, శిరస్సులు కాని వాటిని శిరస్సులుగా చెప్పినట్లుగా ఇక్కడ కూడా అలాగా ఎవరైనా శిరస్సును ఊహిస్తారేమో అలా కాదు అని చెప్పడానికి 'తస్య ఇదమ్ ఏవ శిరః' అని అంటున్నారు. అదేవిధంగా, పక్షం మొదలైన వాటి విషయంలో కూడా. 'అయమ్' ఇది, తూర్పుకు ఎదురుగా ఉన్నవాని కుడి చేయి, 'దక్షిణః పక్షః' దక్షిణ దిక్కు. 'అయం' ఇది, ఎడమ చేయి, 'ఉత్తరః పక్షః' ఉత్తర దిక్కు. 'అయం' ఇది

శరీరానికి మధ్యభాగం, 'ఆత్మా' అత్మ, 'మధ్యం హ్యేషామఙ్గానామాత్మా' అన్న శ్రుతి వాక్యానుసారం అంగముల యొక్క ఆత్మ. 'ఇదమ్' ఈ, దేహంలో నాభి క్రింది భాగమే 'పుచ్ఛమ్ ప్రతిష్ఠా' స్థిరపరిచే తోక. 'ప్రతిష్టా' అంటే స్థిరంగా ఉంచేది అని వ్యుత్పత్తి. (ఇక్కడ) 'పుచ్ఛ' అనేది తోకలాగా వెనుక వేలాడేది, ఆవుతోక లాగా. ఇదే పద్ధతిలో రాబోయే ప్రాణమయాదుల విషయంలో, మూసలో పోసిన రాగి ద్రవం ప్రతిమగా తయారైన విధంగా, రూపంగా సిద్ధిస్తోంది. (అంటే, శిరస్సు, కుడి చేయి, ఎడమ చేయి, మధ్యభాగం, తోక కలిగిన అన్నమయ కోశాన్ని మూసగా చేసుకొని రాబోయే ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ కోశాలు దానికి ప్రతిమల లాగా రూపుదిద్దుకుంటాయి). 'తత్ అపి' దాని గురించి కూడా, ఇదే అభిప్రాయాన్ని ఉదహరిస్తూ బ్రాహ్మణ భాగంలో చెప్పబడిన, 'ఏషః భవతి శ్లోకః' అన్నమయమే ఆత్మగా ప్రకాశితమైనట్లుగా ఇక్కడ ఒక శ్లోకం ఉన్నది.

తైత్తిరీయోపనిషత్ – ద్వితీయాధ్యాయం – 2వ అనువాకం

అన్నాద్వై ప్రజాః ప్రజాయన్తే । యాః కాశ్చ పృథివీగ్ం శ్రితాః ।

అథో అన్నేనైవ జీవన్తి । అథైనదపి యన్త్యన్తతః ।

అన్నగ్ం హి భూతానాం జ్యేష్ఠమ్ । తస్మాత్సర్వౌషధముచ్యతే ।

సర్వం వై తేఽన్నమాప్నువన్తి । యేఽన్నం బ్రహ్మోపాసతే ।

అన్నగ్ం హి భూతానాం జ్యేష్ఠమ్ । తస్మాత్సర్వౌషధముచ్యతే ।

అన్నాద్భూతాని జాయన్తే । జాతాన్యన్నేన వర్ధన్తే ।

అద్యతేఽత్తి చ భూతాని । తస్మాదన్నం తదుచ్యత ఇతి ।

తస్మాద్వా ఏతస్మాదన్నరసమయాత్ ।

అన్యోఽన్తర ఆత్మా ప్రాణమయః ।

తేనైష పూర్ణః । స వా ఏష పురుషవిధ ఏవ ।

తస్య పురుషవిధతాం ।

అన్వయం పురుషవిధః । తస్య ప్రాణ ఏవ శిరః ।

వ్యానో దక్షిణః పక్షః ।

అపాన ఉత్తరః పక్షః । ఆకాశ ఆత్మా । పృథివీ పుచ్ఛం ప్రతిష్ఠా ।

తదప్యేష శ్లోకో భవతి ॥ 2-2-1 ॥

॥ ఇతి ద్వితీయోఽనువాకః ॥

మంత్రార్థం – భూమి మీద ఉండే ప్రాణులన్నీ నిజానికి అన్నం నుండి ఏర్పడినవే. మరింకా, అవి అన్నం వల్లనే జీవిస్తున్నాయి. చివరకు అన్నంలోనే కలిసిపోతున్నాయి. నిజానికి అన్నం అన్నిప్రాణులకు ముందు పుట్టినది. కాబట్టి, సర్వానికి అది ఔషధం అన్నారు. అన్నాన్ని బ్రహ్మగా ఉపాసించేవారు సమస్తమైన అన్నాన్ని పొందుతారు. నిజానికి అన్నం అన్నిప్రాణులకు ముందు పుట్టినది. కాబట్టి, సర్వానికి అది ఔషధం అన్నారు. ప్రాణులు అన్నం నుండే పుట్టినవి. పుట్టినవి అన్నం వల్లనే వృద్ధి పొందుతాయి. అది తినబడుతుంది మరియు ప్రాణులను తింటుంది కాబట్టి దానిని అన్నం అన్నారు.

అన్నరసమయమని ముందు (అనువాకంలో) చెప్పబడిన ఆత్మను పోలినటువంటి ప్రాణమయమైన ఆత్మ వేరొకటి లోపల ఉన్నది. దాని చేతనే (ప్రాణం చేతనే) ఇది నిండియున్నది. ఈ ఆత్మ కూడా పురుషాకృతిలో ఉంది. దాని పురుషాకృతి పూర్వం చెప్పిన పురుషాకృతి ప్రకారం ఉన్నది. దానికి ప్రాణం శిరస్సు, వ్యానం దక్షిణ పక్షం, అపానం ఉత్తర పక్షం, ఆకాశం ఆత్మ, పృథివి స్థిరపరిచే తోక. దాని గురించి ఈ శ్లోకం ఉన్నది.

శంకరుల భాష్యం

అన్నాత్ రసాదిభావపరిణతాత్ , వై ఇతి స్మరణార్థః, ప్రజాః స్థావరజంగమాత్మకాః, ప్రజాయంతే . యాః కాశ్చ అవిశిష్టాః పృథివీం శ్రితాః పృథివీమాశ్రితాః, తాః సర్వా అన్నాదేవ ప్రజాయంతే . అథో అపి, జాతాః అన్నేనైవ జీవంతి ప్రాణాంధారయంతి, వర్ధంత ఇత్యర్థః . అథ అపి, ఏనత్ అన్నం , అపియంతి అపిగచ్ఛంతి, అపి శబ్దః ప్రతిశబ్దార్థే, అన్నం ప్రతి లీయంత ఇత్యర్థః ; అంతతః అంతే జీవనలక్షణాయా వృత్తేః పరిసమాప్తౌ . కస్మాత్ ? అన్నం హి యస్మాత్ భూతానాం ప్రాణినాం జ్యేష్ఠం ప్రథమజం . అన్నమయాదీనాం హి ఇతరేషాం భూతానాం కారణమన్నం ; అతః అన్నప్రభవా అన్నజీవనా అన్నప్రలయాశ్చ సర్వాః ప్రజాః . యస్మాచ్చైవం , తస్మాత్ సర్వౌషధం సర్వప్రాణినాం దేహదాహప్రశమనమన్నముచ్యతే ..

అన్నబ్రహ్మవిదః ఫలముచ్యతే - సర్వం వై తే సమస్తమన్నజాతం ఆప్నువంతి . కే ? యే అన్నం బ్రహ్మ యథోక్తం ఉపాసతే . కథం ? అన్నజోఽన్నాత్మాన్నప్రలయోఽహం , తస్మాదన్నం బ్రహ్మ ఇతి . కుతః పునః సర్వాన్నప్రాప్తిఫలమన్నాత్మోపాసనమితి, ఉచ్యతే - అన్నం హి భూతానాం జ్యేష్ఠం భూతేభ్యః పూర్వముత్పన్నత్వాజ్జ్యేష్ఠం హి యస్మాత్ , తస్మాత్సర్వౌషధముచ్యతే ; తస్మాదుపపన్నా సర్వాన్నాత్మోపాసకస్య సర్వాన్నప్రాప్తిః . అన్నాద్భూతాని జాయంతే, జాతాన్యన్నేన వర్ధంతే ఇతి ఉపసంహారార్థం పునర్వచనం . ఇదానీమన్నశబ్దనిర్వచనముచ్యతే - అద్యతే భుజ్యతే చైవ యద్భూతైః అత్తి చ భూతాని స్వయం , తస్మాత్ భూతైర్భుజ్యమానత్వాద్భూతభోక్తృత్వాచ్చ అన్నం తత్ ఉచ్యతే . ఇతి శబ్దః ప్రథమకోశపరిసమాప్త్యర్థః . అన్నమయాదిభ్య ఆనందమయాంతేభ్య ఆత్మభ్యః అభ్యంతరతమం బ్రహ్మ విద్యయా ప్రత్యగాత్మత్వేన దిదర్శయిషు శాస్త్రం అవిద్యాకృతపంచకోశాపనయనేన అనేకతుషకోద్రవవితుషీకరణేనేవ తండులాన్ ప్రస్తౌతి - తస్మాద్వా ఏతస్మాదన్నరసమయాదిత్యాది . తస్మాద్వై ఏతస్మాత్ యథోక్తాత్ అన్నరసమయాత్పిండాత్ అన్యః వ్యతిరిక్తః అంతరః అభ్యంతరః ఆత్మా పిండవదేవ మిథ్యాపరికల్పిత ఆత్మత్వేన ప్రాణమయః, ప్రాణః వాయుః, తన్మయః తత్ప్రాయః . తేన ప్రాణమయేన ఏషః అన్నరసమయ ఆత్మా పూర్ణః వాయునేవ దృతిః . స వై ఏష ప్రాణమయ ఆత్మా పురుషవిధ ఏవ పురుషాకార ఏవ శిరఃపక్షాదిభిః . కిం స్వత ఏవ ? నేత్యాహ - ప్రసిద్ధం తావదన్నరసమయస్యాత్మనః పురుషవిధత్వం ; తస్య

అన్నరసమయస్య పురుషవిధతాం పురుషాకారతాం అను అయం ప్రాణమయః పురుషవిధః మూషానిషిక్తప్రతిమావత్ , న స్వత ఏవ . ఏవం పూర్వస్య పూర్వస్య పురుషవిధతా ; తామను ఉత్తరోత్తరః పురుషవిధో భవతి, పూర్వః పూర్వశ్చోత్తరోత్తరేణ పూర్ణః . కథం పునః పురుషవిధతా అస్యేతి, ఉచ్యతే - తస్య ప్రాణమయస్య ప్రాణ ఏవ శిరః ప్రాణమయస్య వాయువికారస్య ప్రాణః ముఖనాసికానిఃసరణో వృత్తివిశేషః శిర ఇతి కల్ప్యతే, వచనాత్ . సర్వత్ర వచనాదేవ పక్షాదికల్పనా . వ్యానః వ్యానవృత్తిః దక్షిణః పక్షః . అపానః ఉత్తరః పక్షః . ఆకాశ ఆత్మా, య ఆకాశస్థో వృత్తివిశేషః సమానాఖ్యః, స ఆత్మేవ ఆత్మా ప్రాణవృత్త్యధికారాత్ . మధ్యస్థత్వాదితరాః పర్యంతా వృత్తీరపేక్ష్య ఆత్మా ; 'మధ్యం హ్యేషామంగానామాత్మా' ఇతి ప్రసిద్ధం మధ్యస్థస్యాత్మత్వం . పృథివీ పుచ్ఛం ప్రతిష్ఠా . పృథివీతి పృథివీదేవతా ఆధ్యాత్మికస్య ప్రాణస్య ధారయిత్రీ స్థితిహేతుత్వాత్ . 'సైషా పురుషస్యాపానమవష్టభ్య' (ప్ర. ఉ. 3 . 8) ఇతి హి శ్రుత్యంతరం . అన్యథా ఉదానవృత్త్యా ఊర్ధ్వగమనం గురుత్వాత్పతనం వా స్యాచ్ఛరీరస్య . తస్మాత్పృథివీ దేవతా పుచ్ఛం ప్రతిష్ఠా ప్రాణమయస్య ఆత్మనః . తత్ తస్మిన్నేవార్థే ప్రాణమయాత్మవిషయే ఏష శ్లోకో భవతి ..

.. ఇతి ద్వితీయానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'అన్నాత్' అన్నము నుండి, అంటే రసము మొదలైన దాని పరిణామాల నుండి, 'ప్రజాః' ప్రాణులు, కదిలేవీ లేదా కదలనివీ, 'ప్రజాయన్తే' పుడుతాయి. 'పృథ్వీమ్ శ్రితాః' భూమి మీద వసించినవి, 'యాః కాః చ' (ఏవి అయినా) ఏవైతే ఉన్నాయో, అవి ఇవి అనే తారతమ్యం లేకుండా అవన్నీ నిజానికి అన్నం నుండే పుడుతున్నాయి. 'వై' అన్న పదాన్ని (గతంలో చెప్పబడిన దానిని) దేనినైనా గుర్తు చేయడానికి వాడతారు. 'అథో' మరింకా, పుట్టిన తర్వాత, 'అన్నేన ఏవ' నిశ్చయంగా అన్నంచేతనే అవి 'జీవన్తి' జీవిస్తున్నాయి, జీవితాన్ని కాపాడుకుంటున్నాయి అంటే వృద్ధి చెందుతున్నాయి. 'అథ' ఇంకా, 'అన్తతః' చివరికి, జీవించడం అన్న లక్షణం పూర్తికాగానే అంటే జీవితం ముగింపుకాగానే, 'ఏనత్' అది, అంటే అన్నం, 'అపి-యన్తి' (అవి) దిశగా కదులుతాయి. అంటే అన్నం వైపుగా ముందుకుసాగి (అన్నంగా పరిణమిస్తాయని) లీనమౌతాయని అభిప్రాయం. ఎందుకు? 'హి' ఎందుకంటే, 'భూతానామ్' ప్రాణులన్నింటిలో, 'అన్నమ్' అన్నము, 'జ్యేష్ఠమ్' మొదట పుట్టింది. అన్నం మిగిలిన అన్ని భౌతిక ప్రాణులన్నింటికి మూలమైనందున, సర్వ ప్రాణులు అన్నం నుండి పుట్టి, అన్నం వల్ల జీవించి, అన్నంలో లీనమౌతాయి. 'తస్మాత్' అది అలా ఉన్నది కాబట్టి, అన్నాన్ని 'సర్వౌషధమ్' సర్వానికి ఔషధమని అంటారు, అంటే దేహపరమైన అసౌకర్యాన్ని తొలగింపచేసే ఔషధమని, 'ఉచ్యతే' అంటారు. అన్నాన్ని బ్రహ్మముగా తెలిసినవారు పొందే ఫలాన్ని చెప్తున్నారు. 'తే' వారు, 'సర్వమ్ వై అన్నమ్' అన్నాన్ని అంతటిని, 'ఆప్నువన్తి' పొందుతారు. ఎవరు? 'యే' ఎవరైతే, 'అన్నమ్ బ్రహ్మ' అన్నాన్ని బ్రహ్మముగా, 'ఉపాసతే' (ముందు చెప్పిన విధంగా) ఉపాసిస్తారో, 'తే' వారు. ఏవిధంగా? 'నేను అన్నం నుండి జన్మించి, అన్నంతో సమానతను కలిగి, తిరిగి అన్నంలోనే లీనమౌతాను. కాబట్టి, అన్నం బ్రహ్మ.' అని ధ్యానించాలి. మరైతే, తనతో సామాన్యత్వం కలిగిన అన్నాన్ని ధ్యానించడం వల్ల సకలమైన అన్నం ఎలా సమకూరుతుంది? 'హి అన్నమ్ జ్యేష్ఠమ్ భూతానామ్' సర్వ ప్రాణులలోకి అన్నం ముందుది కాబట్టి. అన్ని ప్రాణులకన్నా ముందు పుట్టినందువల్ల అది జ్యేష్ఠము. 'తస్మాత్ సర్వౌషధమ్ ఉచ్యతే' అందువలననే దానిని సర్వప్రాణులకు ఔషధమని అన్నారు. కాబట్టి, అన్నం సర్వస్వాన్ని అది తానేనని ఉపాసించేవాడు సర్వమైన అన్నాన్ని పొందుతాడు అనడం హేతుబద్ధమే. 'అన్నాత్ భూతాని జాయన్తే' అన్నం నుండి సర్వప్రాణులు

పుడుతున్నాయి, 'జాతాని అన్నేన వర్ధన్తే' పుట్టినవి అన్నం వల్ల పెరుగుతున్నాయి అని మరొకమారు చెప్పడం, విషయం మొత్తాన్ని క్లుప్తంగా చెప్పి ముగించడం కొరకే. 'అన్నమ్' పదానికి నిర్వచనాన్ని ఇప్పుడు చెప్తున్నారు. అన్నం ప్రాణులచే 'అద్యతే' తినబడుతుంది మరియు తానే 'భూతాని' ప్రాణులను, 'అత్తి' తింటుంది. 'తస్మాత్' అందువలన, అంటే ప్రాణులచే తినబడుతూ, ప్రాణులను తినడం అనే ధర్మం వలన, 'తత్ అన్నమ్ ఉచ్యతే' అది అన్నం అనబడుతుంది. 'ఇతి' పదం మొదటి కోశం (అన్నమయ కోశం గురించిన వివరణ యొక్క) ముగింపును తెలియచేస్తుంది.

అన్నమయకోశంతో ప్రారంభమై ఆనందమయకోశంతో అంతమయ్యే ఆత్మలకు లోపలిది అంతరతమమైనది బ్రహ్మ. పైన ఉన్న అనేక పొరలను తొలగించి గింజను బయటకు తీసిన విధంగా, ఒక్కొక్క కోశాన్ని నిర్మూలించే ప్రక్రియ ద్వారా, ఆ బ్రహ్మను జ్ఞానం ద్వారా ప్రత్యగాత్మగా దర్శింపచేసే ఉద్దేశ్యంతో, ఉపనిషత్తు 'తస్మాత్ వా ఏతస్మాత్ అన్నరసమయాత్ ….' అన్న పాఠాన్ని ప్రారంభిస్తోంది. 'తస్మాత్ వై ఏతస్మాత్' అంటే ఈ వివరించబడిన అన్నరసమయమైన పిండంతో పోలిస్తే, 'అన్యః' భిన్నమైన, 'ఆత్మ' ఆత్మ, 'అన్తరః' లోపల ఉన్నది, అంటే అజ్ఞానం చేత ఎలాగైతే దేహాన్ని ఆత్మగా భావిస్తున్నామో అలాగే (ఆ దేహానికి) ఆత్మగా భావించబడేది 'ప్రాణమయః' - ప్రాణ అంటే వాయువు (ప్రాణ శక్తి) మరియు 'ప్రాణమయః' ప్రాణముచే నిర్మితమైనది, అంటే ప్రధానంగా వాయువును కలిగినట్టిది. 'తేన' ఆ వాయ్వాత్మకమైన దానిచే, అంటే గాలిచే నింపబడిన బుడగల లాగా ఉన్నట్టి, 'ఏషః' ఇది, ఈ అన్నరసమయమైన ఆత్మ, 'పూర్ణః' పూరించబడినది. 'సః వై ఏషః ప్రాణమయః ఆత్మా' ఈ చెప్పబడిన ప్రాణమయమైన ఆత్మ, 'పురుషవిధః ఏవ' పురుషాకృతిగానే, అంటే శిరస్సు, పక్షాలు మొదలైనవి కలిగినదిగానే ఉంటుంది. స్వతహాగా అలా ఉంటుందా? కాదు అని పాఠం చెప్తోంది. అన్నరసమయాత్మకమైన ఆత్మ పురుషాకృతిని కలిగి ఉంటుందనేది ప్రసిద్ధమైన విషయం. 'పురుషవిధతామ్ తస్య' ఆ అన్నరసమయమైన ఆత్మ యొక్క పురుషాకృతి, 'అను' ప్రకారంగా, 'పురుషవిధః' మూసపోసిన ప్రతిమ లాగా పురుషాకృతిని పొందుతుందే కాని, సహజంగా (ప్రాణమయమైన ఆత్మ పురుషాకృతి కలిగినది) కాదు. అదేవిధంగా, తరువాతి కోశాలు (మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయమైన ఆత్మలు) కూడా ముందటి కోశాల (అన్నమయ, ప్రాణమయమైన ఆత్మల) పురుషాకృతిని పోలిన ఆకృతినే కలిగి ఉంటాయి. మరియు, ముందు ఉన్న కోశాలు తరువాత వాటితో పూరింపబడి ఉంటాయి. (అన్నరసమయాత్మకమైన కోశం ప్రాణం చేత నింపబడినట్లు, ఆ ప్రాణమయాత్మకమైన కోశం మనసుచేత నింపబడినట్లు, అలా వరుసగా అని అభిప్రాయం). మరైతే, పురుషాకృతి ఎలా నిర్మితమౌతుంది? సమాధానమేమంటే, 'తస్య' దానియొక్క, ప్రాణమయాత్మకమైన దాని యొక్క, 'ప్రాణః ఏవ' నోరు మరియు నాసికల ద్వారా జరిగే ఉచ్ఛ్వాస నిశ్వాసలనే ప్రాణప్రక్రియయే, 'శిరః' తల అని (ఉపనిషత్తు) వచనాన్ని బట్టి భావన. శాస్త్ర వచనాన్ని బట్టే, పక్షాల (చేతుల) వంటి వాటిని కూడా ఊహ చేస్తారు. 'వ్యానః' (దేహాన్నంతటిని వ్యాపించే) వ్యాన వృత్తి, 'దక్షిణః పక్షః' దక్షిణ దిశ. 'అపానః' అపాన వృత్తి (నిశ్వాస), 'ఉత్తరః పక్షః' ఉత్తర దిశ. 'ఆకాశః' ఆకాశము, అంటే ఆకాశంలో ఉండే సమానమనే వాయు వృత్తి, 'ఆత్మా' ఆత్మ, అంటే ఆత్మతో పోల్చతగినది. ఎందుకంటే, ఇది ప్రాణవృత్తుల సందర్భం కనుక మరియు చుట్టూ ఉన్న మిగిలిన వృత్తులతో పోలిస్తే, మధ్యలో ఉన్నందుచేత అది ఆత్మ కావడం చేత (ఆకాశ అంటే సమాన అని అర్థం). 'మధ్యం హ్యేషామంగానామాత్మా' అంటే మధ్యలో ఉన్నదాన్ని ఆత్మగా గుర్తించడం వేదాలలో

ప్రసిద్ధమైన విషయమే. 'పృథివీ పుచ్ఛమ్ ప్రతిష్ఠా'. పృథివీ అంటే భూమి దేవత. ఈ దేవత స్థిరత్వానికి కారణమంటూ 'సైషా పురుషస్యాపానమవష్టభ్య' (ప్ర.ఉ. 3-8) అని వేరొక శ్రుతి చెప్తోంది కనుక, ఈ దేవత ఆధ్యాత్మిక ప్రాణశక్తికి ఆధారం. లేకపోతే, ఉదాన వృత్తి చేత శరీరం ఊర్ధ్వగమనాన్ని పొందటం లేదా గురుత్వం చేత (బరువు చేత) క్రింద పడటం జరుగుతుంది. కాబట్టి, భూమి దేవత ప్రాణమయాత్మను స్థిరపరుస్తుంది. (ఇదే పృథివీ పుచ్ఛమ్ ప్రతిష్ఠా అన్న వాక్యానికి అర్థం). 'తత్' అదే విషయానికి సంబంధించి, అంటే ప్రాణమయాత్మ గురించి, 'ఏష శ్లోకః' ఈ శ్లోకం ఇక్కడుంది.

1. ప్రాణం శాశ్వతమా, పుట్టుక కలదియా?

   సందేహం: ఇక్కడ ప్రస్తావించబడుతోన్న ముఖ్య ప్రాణం పుట్టుక ఉన్నదా లేక శాశ్వతమా అనే సందేహం కలుగుతోంది.

   పూర్వపక్షం: ప్రాణం పుట్టుక లేనట్టిదే. ఎందుకంటే, నాసదాసీయమైన బ్రహ్మ సూక్తములోని (ఋగ్వేద సంహితలో చెప్పబడిన 'నాసత్ ఆసీత్....' అంటూ ప్రారంభమయ్యే బ్రహ్మను గురించిన సూక్తంలోని) మంత్రవర్ణంలో 'న మృత్యురాసీదమృతం నో తర్హి న రాత్ర్యా అహ్న ఆసీత్ప్రకేతః. ఆనీదవాతం స్వధయా తదేకం తస్మాద్ధాన్యన్న పరః కించనాస' (ఋ.సం. 8-7-17) అన్నారు కాబట్టి. అంటే, అప్పుడు (సృష్టికి పూర్వం) మృత్యువు లేదు, అమృతము లేదు, రాత్రి పగళ్ళు లేవు, వాయువు లేదు. బ్రహ్మమొక్కటియే తన స్వశక్తితో జీవంతో ఉన్నది. వేరే ఇతరమైనదేదీ లేదు అని. (ఆనీత్ అంటే శ్వాసించుట కాబట్టి, ప్రాణ వృత్తి సృష్టికి పూర్వమే ఉన్నట్లుగా కనబడుతోంది).

   వేదాంతి: ఇతర ప్రాణాల లాగా ముఖ్యప్రాణం కూడా బ్రహ్మయొక్క వికారమే. అంటే బ్రహ్మ మూలకారణంగా ఉద్భవించిందే. 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేంద్రియాణి చ' (ముం.ఉ. 2-1-3) అని, 'స ప్రాణమసృజత' (ప్ర.ఉ. 6-4) అని శ్రుతి ప్రకటించింది కాబట్టి. మీ వాదంలో ప్రస్తావించిన శ్రుతివాక్యంలోని ఆనీత్ శబ్దం సృష్టికి పూర్వం బ్రహ్మమొక్కటే ఉన్నదని చెప్తోందే కాని, ప్రాణమున్నదని చెప్పడం లేదు. అక్కడ బ్రహ్మ ప్రాణముతో ఉన్నదని చెప్పడం లేదు ఎందుకంటే, 'అప్రాణో హ్యమనా శుభ్రః' అంటూ బ్రహ్మకు ప్రాణత్వాన్ని ఆపాదించడాన్ని మరొక శ్రుతివాక్యం నిషేధిస్తోంది కాబట్టి. అందుచేత, ఇతర ఇంద్రియాలలాగా ముఖ్యప్రాణం కూడా బ్రహ్మనుండి పుట్టినదే కాని, బ్రహ్మవలె శాశ్వతమైనట్టిది కాదు.

2. ముఖ్యప్రాణం అంటే ఏమిటి? ఎలాంటిది?

   సందేహం: కొన్ని సందర్భాలలో ముఖ్యప్రాణాన్ని వాయువుకు వేరుగా ప్రస్తావించారు. మరి కొన్ని చోట్ల, వాయువే ముఖ్యప్రాణం అని చెప్తున్నారు. అందుచేత, ముఖ్యప్రాణం అంటే వాయువా లేక ఏదైనా వృత్తియా అనే సందేహం కలుగుతోంది.

   పూర్వపక్షం: 'యః ప్రాణః స వాయుః స ఏష వాయుః పఞ్చవిధః ప్రాణోఽపానో వ్యాన ఉదానః సమానః' (ఐ.అ. 2-3-3) అన్న శ్రుతి వాక్యం ప్రకారం వాయువే ప్రాణమని చెప్పవచ్చు. లేదా 'సామాన్యకరణవృత్తిః ప్రాణాద్యా వాయవః పఞ్చ' (సాం.కా. 29) అని సాంఖ్యులు చెప్పినట్లు వాయువు యొక్క వేర్వేరు తరగతులైన ప్రాణాదులు అయిదూ, కేవలం ఇంద్రియాల సంఘటిత వృత్తులు కావచ్చు.

వేదాంతి: ప్రాణం వాయువూ కాదు మరేదయినా ఇంద్రియవృత్తీ కాదు. ఎందుకంటే, 'ప్రాణ ఏవ బ్రహ్మణశ్చతుర్థః పాదః వాయునా జ్యోతిషా భాతి చ తపతి చ' (ఛాం.ఉ. 3-18-4) అన్న శ్రుతి వాక్యంలో ప్రాణం వాయువు చేత, అగ్నిచేత ప్రకాశిస్తుంది అని ప్రాణాన్ని వాయువుకు భిన్నంగా ప్రస్తావిస్తున్నారు. మరింకా, 'ఏతస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేన్ద్రియాణి చ, ఖం వాయుః' (ముం.ఉ. 2-1-3) అన్న వాక్యంలో కూడా ప్రాణాన్ని ఇంద్రియాలకు, వాయువుకు వేరైనదిగా చెప్తున్నారు. ప్రాణమనేది ఇంద్రియాల సంఘటిత వృత్తి అన్నది కూడా సరియైనది కాదు. ఇంద్రియాలకు వాటి వాటి వృత్తులుంటాయే కాని, అన్నీ కలిపి ఒకే వృత్తిని నిర్వహిస్తాయనడానికి ప్రమాణమేమీ లేదు.

పూర్వపక్షం: అలాగైతే, 'అయం ప్రాణః స వాయుః' (బృ.ఉ. 3-1-5) అన్న వాక్యం ఎలా పొసగుతుంది?

వేదాంతి: వాయువే ఆధ్యాత్మ దశలో శరీరంలో ప్రవేశించి అయిదు విశేషమైన అంశాలుగా నిలచిఉంటోంది. ఆ విశిష్టతలు వాయువులో కనిపించవు. ఆ అయిదింటినీ కలిపి ప్రాణం అని అంటారు. అంతేకాని ప్రాణం అనేది కేవలం వాయువూ కాదు లేక ఇంద్రియాల సమ్మిళిత వృత్తీ కాదు. అందుచేత, శ్రుతివాక్యాల మధ్య విరోధత్వమేమీ లేదు.

తైత్తిరీయోపనిషత్ – ద్వితీయాధ్యాయం – 3వ అనువాకం

ప్రాణం దేవా అను ప్రాణన్తి । మనుష్యాః పశవశ్చ యే ।

ప్రాణో హి భూతానామాయుః । తస్మాత్సర్వాయుషముచ్యతే ।

సర్వమేవ త ఆయుర్యన్తి । యే ప్రాణం బ్రహ్మోపాసతే ।

ప్రాణో హి భూతానామాయుః ।

తస్మాత్సర్వాయుషముచ్యత ఇతి ।

తస్యైష ఏవ శారీర ఆత్మా । యః పూర్వస్య ।

తస్మాద్వా ఏతస్మాత్ప్రాణమయాత్ ।

అన్యోఽన్తర ఆత్మా మనోమయః । తేనైష పూర్ణః ।

స వా ఏష పురుషవిధ ఏవ । తస్య పురుషవిధతామ్ । అన్వయం పురుషవిధః । తస్య యజురేవ శిరః ।

ఋగ్దక్షిణః పక్షః । సామోత్తరః పక్షః । ఆదేశ ఆత్మా । అథర్వాఙ్గిరసః పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి ।। ।। 2-3-1 ।।

।। ఇతి తృతీయోఽనువాకః ।।

మంత్రార్థం – (నోటి లోని) ప్రాణ శక్తిని అనుసరిస్తూ ఇంద్రియాలు పనిచేస్తాయి. మనుష్యులు మరియు పశువులు కూడా. ప్రాణశక్తి మీద జీవుల ఆయుష్షు ఆధారపడినందున, అన్నింటికి అది ఆయువు అంటారు. ప్రాణాన్ని బ్రహ్మగా ఉపాసించినవారు పూర్తి ఆయుష్షును పొందుతారు. ప్రాణశక్తి మీద జీవుల ఆయుష్షు ఆధారపడినందున, అన్నింటికి అది ఆయువు అంటారు.

ముందు చెప్పబడిన దానికి, ఇదియే శరీరంతో కూడిన ఆత్మ. ఈ ప్రాణమయమైన ఆత్మతో పోలిస్తే, వేరొకటి లోపల మనోమయమైన ఆత్మ కలదు. దాని చేత ఇది నిండింది. ఆ మనోమయమైన ఆత్మ కూడా పురుషాకృతిని కలిగి ఉంటుంది. ప్రాణమయమైన ఆత్మయొక్క పురుషాకృతి ప్రకారమే మనోమయమైన ఆత్మ యొక్క పురుషాకృతి ఉంటుంది. మనోమయ శరీరానికి యజుర్మంత్రములు శిరస్సు. ఋక్మంత్రములు దక్షిణ దిశ. సామమంత్రములు ఉత్తర దిశ. బ్రాహ్మణ భాగము ఆత్మ. అథర్వాఙ్గిరసులచే దర్శించబడిన మంత్రములు స్థిరత్వాన్నిచ్చే తోక. దాని గురించి ఈ శ్లోకం ఉన్నది.

శంకరుల భాష్యం

ప్రాణం దేవా అను ప్రాణంతి . అగ్న్యాదయః దేవాః ప్రాణం వాయ్వాత్మానం ప్రాణనశక్తిమంతం అను తదాత్మభూతాః సంతః ప్రాణంతి ప్రాణనకర్మ కుర్వంతి, ప్రాణనక్రియయా క్రియావంతో భవంతి . అధ్యాత్మాధికారాత్ దేవాః ఇంద్రియాణి ప్రాణమను ప్రాణంతి . ముఖ్యప్రాణమను చేష్టంత ఇతి వా . తథా మనుష్యాః పశవశ్చ యే, తే ప్రాణనకర్మణైవ చేష్టావంతో భవంతి . అతశ్చ నాన్నమయేనైవ పరిచ్ఛిన్నాత్మనా ఆత్మవంతః ప్రాణినః . కిం తర్హి ? తదంతర్గతప్రాణమయేనాపి సాధారణేనైవ సర్వపిండవ్యాపినా ఆత్మవంతో మనుష్యాదయః . ఏవం మనోమయాదిభిః పూర్వపూర్వవ్యాపిభిః ఉత్తరోత్తరైః సూక్ష్మైః ఆనందమయాంతైరాకాశాదిభూతారబ్ధైరవిద్యాకృతైః ఆత్మవంతః సర్వే ప్రాణినః ; తథా, స్వాభావికేనాప్యాకాశాదికారణేన నిత్యేనావికృతేన సర్వగతేన సత్యజ్ఞానానంతలక్షణేన పంచకోశాతిగేన సర్వాత్మనా ఆత్మవంతః ; స హి పరమార్థత ఆత్మా సర్వేషామిత్యేతదప్యర్థాదుక్తం భవతి . ప్రాణం దేవా అను ప్రాణంతీత్యాద్యుక్తం ; తత్కస్మాదిత్యాహ - ప్రాణః హి యస్మాత్ భూతానాం ప్రాణినాం ఆయుః జీవనం , 'యావద్ధ్యస్మిఞ్శరీరే ప్రాణో వసతి తావదేవాయుః' (కౌ. ఉ. 3 . 2) ఇతి శ్రుత్యంతరాత్ . తస్మాత్ సర్వాయుషం , సర్వేషామాయుః సర్వాయుః, సర్వాయురేవ సర్వాయుషం ఇత్యుచ్యతే ; ప్రాణాపగమే మరణప్రసిద్ధేః . ప్రసిద్ధం హి లోకే సర్వాయుష్ట్వం ప్రాణస్య . అతః అస్మాద్బాహ్యాదసాధారణాదన్నమయాదాత్మనోఽపక్రమ్య అంతః సాధారణం ప్రాణమయమాత్మానం బ్రహ్మ ఉపాసతే యే 'అహమస్మి ప్రాణః సర్వభూతానామాత్మా ఆయుః, జీవనహేతుత్వాత్' ఇతి, తే సర్వమేవ ఆయుః అస్మింల్లోకే యంతి ; నాపమృత్యునా మ్రియంతే ప్రాక్ప్రాప్తాదాయుష ఇత్యర్థః . శతం వర్షాణీతి తు యుక్తం , 'సర్వమాయురేతి' (ఛా. ఉ. 2 . 11 . 2)(ఛా. ఉ. 4 . 11 . 2) ఇతి శ్రుతిప్రసిద్ధేః . కిం కారణం ? - ప్రాణో హి భూతానామాయుః తస్మాత్సర్వాయుషముచ్యత ఇతి . యో యద్గుణకం బ్రహ్మోపాస్తే, స తద్గుణభాగ్భవతీతి విద్యాఫలప్రాప్తేర్హేత్వర్థం పునర్వచనం - ప్రాణో హీత్యాది . తస్య పూర్వస్య అన్నమయస్య ఏష ఏవ శరీరే అన్నమయే భవః శారీరః ఆత్మా . కః ? య ఏష ప్రాణమయః . తస్మాద్వా ఏతస్మాదిత్యాద్యుక్తార్థమన్యత్ . అన్యోఽన్తర ఆత్మా మనోమయః . మన ఇతి సంకల్పవికల్పాత్మకమంతఃకరణం , తన్మయో మనోమయః ; సోఽయం ప్రాణమయస్యాభ్యంతర ఆత్మా . తస్య యజురేవ శిరః

. యజురితి అనియతాక్షరపాదావసానో మంత్రవిశేషః ; తజ్జాతీయవచనో యజుఃశబ్దః ; తస్య శిరస్త్వం , ప్రాధాన్యాత్ . ప్రాధాన్యం చ యాగాదౌ సంనిపత్యోపకారకత్వాత్ యజుషా హి హవిర్దీయతే స్వాహాకారాదినా ..

వాచనికీ వా శిరఆదికల్పనా సర్వత్ర . మనసో హి స్థానప్రయత్ననాదస్వరవర్ణపదవాక్యవిషయా తత్సంకల్పాత్మికా తద్భావితా వృత్తిః శ్రోత్రకరణద్వారా యజుఃసంకేతేన విశిష్టా యజురిత్యుచ్యతే . ఏవం ఋక్ ; ఏవం సామ చ . ఏవం చ మనోవృత్తిత్వే మంత్రాణాం , వృత్తిరేవ ఆవర్త్యత ఇతి మానసో జప ఉపపద్యతే . అన్యథా అవిషయత్వాన్మంత్రో నావర్తయితుం శక్యః ఘటాదివత్ ఇతి మానసో జపో నోపపద్యతే . మంత్రావృత్తిశ్చోద్యతే బహుశః కర్మసు . అక్షరవిషయస్మృత్యావృత్త్యా మంత్రావృత్తిః స్యాత్ ఇతి చేత్ , న ; ముఖ్యార్థాసంభవాత్ . 'త్రిః ప్రథమామన్వాహ త్రిరుత్తమాం' ఇతి ఋగావృత్తిః శ్రూయతే .తత్ర ఋచః అవిషయత్వే తద్విషయస్మృత్యావృత్త్యా మంత్రావృత్తౌ చ క్రియమాణాయాం 'త్రిః ప్రథమామన్వాహ' ఇతి ఋగావృత్తిర్ముఖ్యోఽర్థశ్చోదితః పరిత్యక్తః స్యాత్ . తస్మాన్మనోవృత్త్యుపాధిపరిచ్ఛిన్నం మనోవృత్తినిష్ఠమాత్మచైతన్యమనాదినిధనం యజుఃశబ్దవాచ్యం ఆత్మవిజ్ఞానం మంత్రా ఇతి . ఏవం చ నిత్యత్వోపపత్తిర్వేదానాం . అన్యథావిషయత్వే రూపాదివదనిత్యత్వం చ స్యాత్ ; నైతద్యుక్తం . 'సర్వే వేదా యత్రైకం భవంతి స మానసీన ఆత్మా' ఇతి చ శ్రుతిః నిత్యాత్మనైకత్వం బ్రువంతీ ఋగాదీనాం నిత్యత్వే సమంజసా స్యాత్ . 'ఋచోఽక్షరే పరమే వ్యోమన్యస్మిందేవా అధి విశ్వే నిషేదుః' (శ్వే. ఉ. 4 . 8) ఇతి చ మంత్రవర్ణః . ఆదేశః అత్ర బ్రాహ్మణం , ఆదేష్టవ్యవిశేషానాదిశతీతి . అథర్వాంగిరసా చ దృష్టా మంత్రా బ్రాహ్మణం చ శాంతికపౌష్టికాది ప్రతిష్ఠాహేతుకర్మప్రధానత్వాత్ పుచ్ఛం ప్రతిష్ఠా . తదప్యేష శ్లోకో భవతి మనోమయాత్మప్రకాశకః పూర్వవత్ ..

.. ఇతి తృతీయానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'దేవాః' దేవతలు, అంటే అగ్ని మొదలైన వారు, 'అను ప్రాణమ్' ప్రాణమయమైన ఆత్మను అనుసరించి, 'ప్రాణన్తి' శ్వాసక్రియను నిర్వహిస్తారు, అంటే ప్రాణ వృత్తి చేత క్రియావంతులౌతారు. అంటే, దేవతలు జీవితాన్ని నిలబెట్టే ప్రాణం తామే అయి ఆ ప్రాణవృత్తులను నిర్వహిస్తారు. లేదా, ఇది అధ్యాత్మిక సందర్భం కాబట్టి, 'దేవాః' అంటే జ్ఞానేంద్రియాలు, 'ప్రాణమ్ అను ప్రాణన్తి' నోటిలోని శ్వాసక్రియను అనుసరించి క్రియావంతమౌతాయి. అదేవిధంగా, 'యే మనుష్యాః పశవః చ' ఏ మనుష్యులు పశువులు ఉన్నాయో అవి కూడా శ్వాసక్రియ ద్వారానే క్రియాశీలమౌతాయి. అందువలన కూడా, కేవలం పరిచ్ఛిన్నమైన అన్నమయాత్మకమైన శరీరం ఉండటం చేత మాత్రమే ప్రాణులు ఆత్మవంతములు కావు. మరింక ఎప్పుడవుతాయి? ప్రతి ఆధ్యాత్మిక శరీరంలో ప్రాణ శరీరం కలిగి ఉండటమనే ధర్మం వల్ల మనుష్యులు మరియు ఇతరములు ఆత్మవంతములవుతాయి. ప్రాణశరీరం ప్రతి ఆధ్యాత్మిక శరీరానికి సాధారణమైనది మరియు దాన్ని పూర్తిగా ఆవరించి ఉంటుంది. అదే విధంగా, అన్ని ప్రాణులు మనోమయం నుండి ఆనందమయం వరకు శరీరాలు కలిగియుండటమనే ధర్మం చేత ఆత్మవంతములౌతాయి. అవి వరుసగా తరువాతవి వాటిముందు వాటిని వ్యాపిస్తూ, (అన్నమయశరీరాన్ని ప్రాణం, ప్రాణమయశరీరాన్ని మనస్సు, మనోమయశరీరాన్ని విజ్ఞానం, విజ్ఞానమయ శరీరాన్ని ఆనందం వ్యాపించినట్లు) ఆకాశం మొదలైన పంచభూతాలతో తయారై ఉన్నాయి. అందువల్ల కూడా, స్వయంభువమైనది, ఆకాశాదులకు మూలమైనది, శాశ్వతమైనది, అవ్యయమైనది, సర్వవ్యాపకమైనట్టిది, సత్యంజ్ఞానమనంతంగా నిర్వచించబడినది మరియు పంచకోశములకు అతీతమైనట్టి సర్వాత్మచే అవి అన్నియూ (అన్నమయాది శరీరాలన్నీ) ఆత్మవంతములైనాయి. మూలార్థాన్ని బట్టి కూడా

సర్వానికీ ఇది నిజమైన ఆత్మ అని చెప్పడం జరిగింది. జ్ఞానేంద్రియాలు ప్రాణక్రియను అనుసరించి ప్రవర్తిస్తాయని చెప్పారు, అది ఎలాగా? దానికి సమాధానం ఇది. 'భూతానామ్' భూతముల యొక్క, 'ప్రాణః' ప్రాణశక్తి, 'ఆయుః' ఆయువు, 'హి' కాబట్టి. ఇది 'యావద్ధ్యస్మిఞ్ఛరీరే ప్రాణో వసతి తావదేవాయుః' (కౌ.ఉ. 3-2) అనే మరో శ్రుతివాక్యం ప్రకారం కూడా. అందుచేత, (ప్రాణశక్తి) 'సర్వాయుషమ్'. 'సర్వాయుః' అంటే సర్వప్రాణుల యొక్క ఆయువు, ఏది సర్వాయువో దానిని 'సర్వాయుషమ్' అని, 'ఉచ్యతే' అంటారు. ప్రాణశక్తి గతించిన కారణంగా మృతి సంభవిస్తుందని తెలుస్తుండటం చేత, ప్రాణశక్తియే సర్వానికి ఆయువని లోకంలో గుర్తించబడింది. అందుచేతనే, ఈ బాహ్యమైన అసాధారణమైన (వివిధ విచ్ఛిన్నమైన భాగాలు కలిగినదాన్ని అసాధారణం అంటారు) అన్నమయమైన ఆత్మను దాటి, దానికి అంతరతమమైన సాధారణమైన (అంతటా సామాన్యత్వం ఒకే రీతిగా ఉండటమే సాధారణత్వం) ప్రాణమయమైన ఆత్మను బ్రహ్మగా, అంటే 'సర్వభూతములకు ఆత్మ, ఆయువు, జీవన కారణం అయిన ప్రాణాన్ని నేను' అని ఉపాసించినవాడు ఈ లోకంలో తన పూర్తి ఆయుర్దాయాన్ని పొందుతాడు. అంటే, నిర్ణయించబడిన జీవితకాలానికి ముందుగా ఆకస్మిక మృతి పొందడని అభిప్రాయం. 'సర్వాయుః' అంటే సరైన అర్థం ఇదే. శ్రుతి ప్రసిద్ధమైన 'సర్వమాయురేతి' (ఛా.ఉ. 2-20-2)(ఛా.ఉ. 4-11-2) వాక్యం ప్రకారం పూర్తి ఆయుర్దాయం అంటే వంద సంవత్సరాలు. (పూర్తి ఆయుర్దాయాన్ని పొందడానికి గల) కారణం ఏమిటి? 'ప్రాణః హి భూతానామ్ ఆయుః తస్మాత్ సర్వాయుషమ్ ఉచ్యతే'. (దీనికి వివరణ పైన చెప్పబడింది). ఏగుణంతో కూడిన బ్రహ్మను ఉపాసించినవాడు ఆ గుణం కలవాడౌతాడు అన్న ఉపాసనా ఫలితానికి గల హేతువును చెప్పడం కోసం, 'ప్రాణః హి ....' అన్న మంత్రాన్ని ఇక్కడ రెండోసారి చెప్పారు.

'తస్య పూర్వస్య' దీనికి ముందు చెప్పిన, అంటే అన్నమయమైన శరీరానికి, 'ఏష ఏవ' ఇదియే, 'శారీరః ఆత్మా' ఆత్మయై ఉన్నది. ఏది అది? 'యః ఏషః' ఏది ఇదియో, అంటే ప్రాణమయమైనది ఏదియో అది. 'తస్మాత్ వై ఏతస్మాత్' తో ప్రారంభించిన మిగతా పాఠాన్ని ముందు చెప్పినట్లుగా (2వ అనువాకంలో చెప్పిన విధంగా) అర్థం చేసుకోవాలి. 'అన్యః అన్తరః ఆత్మా' ఈ ప్రాణమయమైనదానికి లోపల వేరుగానున్న ఆత్మ, 'మనోమయః' మనసుతో నిర్మితమైనది. 'మనః' అంటే సంకల్పవికల్పాత్మకమైన అంతఃకరణం. ఆ మనసుతో ఏర్పడినది 'మనోమయ'. అన్నమయ లాగా. ఇది ప్రాణశరీరానికి అంతరమైనది. 'తస్య' ఆ మనోమయ శరీరానికి, 'యజుః ఏవ శిరః' యజుర్మంత్రములు శిరస్సు. 'యజుః' అంటే అక్షరాలు, పాదములు మరియు అవసానములపై (ముగింపులపై) నియమాలేవీ లేనటువంటి మంత్ర విశేషము. 'యజుః' అన్న పదం ఆ జాతికి చెందిన (గద్య) వాక్యాలను సూచిస్తోంది. ప్రాధాన్యత కారణంగా అది శిరస్సు. ప్రాధాన్యత ఎందుకంటే, యజ్ఞాలలో నేరుగా, స్వాహాకారాదులతో హవిస్సును యజుర్మంత్రాన్ని ఉచ్చరిస్తూ సమర్పిస్తారు కాబట్టి. లేదా శిరస్సు మొదలైన వాటి కల్పనకు వేదవాక్యమే ప్రమాణం. [శ్రుతియే అత్యున్నత ప్రమాణం. ప్రామాణికతను చూపడానికి చేసే ఇతర ప్రయత్నాలన్నీ మానుషాలు – సాయన భాష్యం.]

'యజుః' అంటే మనసు యొక్క ప్రత్యేక స్థితి. మంత్రాల ఉచ్చారణకు సంబంధించిన స్థాన, ప్రయత్న, నాద, స్వర, వర్ణ, పద, వాక్య విషయాలు, వాటి గురించిన సంకల్పాలు, వాటి గురించిన భావనలకు సంబంధించిన శ్రోత్రాది సాధనాల ద్వారా ప్రత్యేకమైన 'యజుః' అనే సంకేతంతో మనసు నిర్వర్తించే వృత్తి విశేషాన్ని లేదా మానసిక స్థితిని 'యజుః' అంటారు. (అంటే యజుర్మంత్రాలను ఉచ్చరించేటప్పుడు, వాటికి ప్రత్యేకమైన స్థాన

ప్రయత్న నాద స్వర వర్ణ పద వాక్యాలుంటాయి. వాటి గురించిన సంకల్పాలు, భావనలు శ్రోత్రాదుల ద్వారా బహిర్గతం కావడాన్ని యజుః అంటారు). అలాగే, ఋగ్మంత్రాలను మరియు సామ మంత్రాలను అర్థంచేసుకోవాలి. ఆవిధంగా, మంత్రాలను మానసిక స్థితులుగా భావించడం చేత, వాటిని మానసికంగా ఆవృత్తి చేయడం (జపించడం) సాధ్యమౌతుంది. అంటే, అవే మానసిక స్థితులు కొనసాగుతుంటాయి కాబట్టి. లేకపోతే, మంత్రం, కుండ వంటి వాటిలాగా, మనసుకు బాహ్యమైనది అవడం చేత మంత్రాన్ని మానసికంగా జపించడం సాధ్యంకాదు. కాని, నిజానికి మంత్రజపం క్రతువుల సందర్భంలో విధిగా చేయవలసి ఉంది. [ఇలాంటి విధి, మంత్రాలు, బాహ్య వస్తువుల లాగా కాకుండా, క్రియారూపాలు లేదా వృత్తి రూపాలు కాబట్టి, అవియే ఆవృత్తి చేయతగినవని నిరూపణ చేస్తోంది. – ఆనందగిరి టీక.]

<u>అభ్యంతరం</u> – ఒక మంత్రం యొక్క మానసిక జపాన్ని (దానిలోని) అక్షర విషయాలను స్మృతిలో ఉంచుకొని చేయవచ్చు.

<u>సమాధానం</u> – కాదు. ఎందుకంటే, (అప్పుడు) దాని ప్రధానమైన అర్థం సంభవించదు కాబట్టి. 'త్రిః ప్రథమామన్వాహ త్రిరుత్తమాం' అని ఋగ్మంత్రానికి జపవిధి చెప్పబడింది.

అలాంటప్పుడు, ఋక్ మంత్రాలు అవృత్తి చేసే విషయాలు కాకుండా, వాటి అక్షర విషయాల స్మృతులను ఆవృత్తి చేయడమే అయితే విధించిన ముఖ్యార్థాన్ని అంటే 'త్రిః ప్రథమామన్వాహ త్రిరుత్తమాం' అన్న దాన్ని విస్మరించడమే అవుతుంది. [మంత్రంలో చెప్పిన భావాన్ని మాత్రమే ఆవృతం చేయడం గౌణవిధి అవుతుంది. మంత్రానికి మరియు మంత్రంలోని భావానికి తేడా ఉంది. మంత్రానికే ఆవృత్తి విధించబడింది. మరింకా, మానసిక జపం వెయ్యిరెట్లు ఫలవంతమని మరియు బాహ్య జపం, నోటి ద్వారా మంత్రోచ్చారణ తక్కువ ఫలవంతమని చెప్పారు. కాబట్టి, మానసిక జపమే ముఖ్యంగా విధాయకం. మిగిలిన బాహ్య జపాన్ని గౌణమని అర్థం చేసుకోవచ్చు. పాఠం ముఖ్యార్థాన్ని వ్యక్తం చేస్తున్నప్పుడు, దాని గౌణార్థాన్ని తీసుకోవడం సరికాదు. – సాయన భాష్యం, ఆనందగిరి టీక]. అందుకని, యజుః అనబడే మంత్రాలు ఆద్యంతాలు లేని ఆత్మయొక్క చైతన్యం తప్ప మరేమీ కాదు. మనోవృత్తులను పరిమిత ఉపాధులుగా గలిగి మరియు మనోవృత్తులుగా రూపొందినట్టిది చైతన్యం. ఆ విధంగా వేదాలు శాశ్వతమని నిరూపణ చేయబడింది. లేకపోతే, అవి (వేదములు) రంగు వంటి విషయాల లాగా అశాశ్వతాలౌతాయి. అది సరికాదు. శ్రుతి 'సర్వే వేదా యత్రైకం భవంతి స మానసీన ఆత్మా' {ఎక్కడ ఆత్మ అన్ని మనోవృత్తులకు సాక్షిగా ఉంటుందో – స్వామి గంభీరానంద} అంటూ ఋక్ మంత్రాన్ని శాశ్వతమైన ఆత్మగా గుర్తించడం, మంత్రములు శాశ్వతాలు అన్నప్పుడు మాత్రమే సమంజసమౌతుంది. 'ఋచో౽క్షరే పరమే వ్యోమన్యస్మిందేవా అధి విశ్వే నిషేదుః' (శ్వే.ఉ. 4-8) అని మంత్రవర్ణం కూడా కలదు. 'ఆదేశః' అంటే ఇక్కడ (ఆదేశ అన్న పదానికి నిరుక్తార్థం ఆదేశమన్న సందర్భంలో) వేదములలోని బ్రాహ్మణ భాగం అని అర్థం. ఎందుకంటే బ్రాహ్మణభాగంలో విధులన్నీ పొందుపరచి ఉంటాయి కాబట్టి. 'ఆత్మా' ఆత్మ, అంటే ఆత్మతో పోల్చతగినది. 'అథర్వాఙ్గిరసః' అథర్వాఙ్గిరసులచే దర్శించబడిన మంత్రాలు మరియు బ్రాహ్మణభాగములు, 'పుచ్ఛమ్ ప్రతిష్ఠా' స్థిరపరచే తోక. ఎందుకంటే, ఆ మంత్రాలు ముఖ్యంగా శాంతిసంపదల వంటి వాటి చేత స్థిరత్వాన్ని పొందటానికి చేసే క్రతువులకు సంబంధించినవి కాబట్టి. ముందు వలెనే, ప్రాణమయమైన ఆత్మను గురించి చెప్పడానికి సంబంధించి ఇది ఒక శ్లోకం.

తైత్తిరీయోపనిషత్ – ద్వితీయాధ్యాయం – 4వ అనువాకం

యతో వాచో నివర్తన్తే । అప్రాప్య మనసా సహ ।

ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ । న బిభేతి కదాచనేతి ।

తస్యైష ఏవ శారీర ఆత్మా । యః పూర్వస్య । తస్మాద్వా ఏతస్మాన్మనోమయాత్ । అన్యోఽన్తర ఆత్మా విజ్ఞానమయః । తేనైష పూర్ణః । స వా ఏష పురుషవిధ ఏవ ।

తస్య పురుషవిధతామ్ । అన్వయం పురుషవిధః । తస్య శ్రద్ధైవ శిరః ।

ఋతం దక్షిణః పక్షః । సత్యముత్తరః పక్షః । యోగ ఆత్మా । మహః పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి ।। 2-4-1 ।।

।। ఇతి చతుర్థోఽనువాకః ।।

మంత్రార్థం – ఎద్దానిని పొందలేక వాక్కు మనసుతో సహా వెనుకకు మరలుతుందో, ఆ ఆనందమనే బ్రహ్మమును తెలుసుకొంటే ఏకాలంలోనూ భయాన్ని పొందడు. {మనసు మరియు వాక్కుచే ఏర్పడినట్టి ఆ మానసిక స్థితిపైన, తన మీద తాను పని చేయడమనేది కుదరదు కాబట్టి, ఆ మనసు మరియు వాక్కు పనిచేయవు. – స్వామి గంభీరానంద}

దానికి (ముందు చెప్పిన ప్రాణమయకోశానికి), ఇదియే (ఈ మనోమయ కోశం) ఆత్మ. ఈ మనోమయాత్మకమైన శరీరానికి వేరుగా అంతరంగా మరొక ఆత్మ విజ్ఞానమయమైనది కలదు. దానిచే (ఆ విజ్ఞానమయమైన దానిచే) ఇది (ఈ మనోమయకోశం) నింపబడినది. ఇది, మునుపటిలాగా, పురుషాకృతియే. దీని (విజ్ఞానమయం యొక్క) పురుషాకృతి ముందుదాని (మనోమయకోశం యొక్క) పురుషాకృతి వంటిది. దానికి (విజ్ఞానమయకోశానికి) శ్రద్ధయే శిరస్సు, ఋతం దక్షిణ దిశ, సత్యం ఉత్తర దిశ, యోగం ఆత్మ, ప్రధానమనబడే మహత్ దానికి స్థిరత్వాన్నిచ్చే తోక. దాని గురించి ఈ శ్లోకం ఉన్నది.

శంకరుల భాష్యం

యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహేత్యాది . తస్య పూర్వస్య ప్రాణమయస్య ఏష ఏవ ఆత్మా శారీరః శరీరే ప్రాణమయే భవః శరీరః . కః ? య ఏష మనోమయః . తస్మాద్వా ఏతస్మాదితి పూర్వవత్ . అన్యోఽన్తర ఆత్మా విజ్ఞానమయః మనోమయస్యాభ్యంతరో విజ్ఞానమయః . మనోమయో వేదాత్మా ఉక్తః . వేదార్థవిషయా బుద్ధిర్నిశ్చయాత్మికా విజ్ఞానం , తచ్చాధ్యవసాయలక్షణమంతఃకరణస్య ధర్మః, తన్మయః నిశ్చయవిజ్ఞానైః ప్రమాణస్వరూపైర్నిర్వర్తితః ఆత్మా విజ్ఞానమయః ప్రమాణవిజ్ఞానపూర్వకో హి యజ్ఞాదిః తాయతే . యజ్ఞాదిహేతుత్వం చ వక్ష్యతి శ్లోకేన . నిశ్చయవిజ్ఞానవతో హి కర్తవ్యేష్వర్థేషు పూర్వం శ్రద్ధా ఉపపద్యతే . సా సర్వకర్తవ్యానాం ప్రాథమ్యాత్ శిర ఇవ శిరః . ఋతసత్యే యథావ్యాఖ్యాతే ఏవ . యోగః యుక్తిః

సమాధానం ఆత్మైవ ఆత్మా . ఆత్మవతో హి యుక్తస్య సమాధానవతః అంగానీవ శ్రద్ధాదీని యథార్థప్రతిపత్తిక్షమాణి భవంతి . తస్మాత్సమాధానం యోగ ఆత్మా విజ్ఞానమయస్య . మహః పుచ్ఛం ప్రతిష్ఠా . మహ ఇతి మహత్తత్త్వం ప్రథమజం , 'మహద్యక్షం ప్రథమజం వేద' (బృ. ఉ. 5 . 4 . 1) ఇతి శ్రుత్యంతరాత్ , పుచ్ఛం ప్రతిష్ఠా కారణత్వాత్ . కారణం హి కార్యాణాం ప్రతిష్ఠా, యథా వృక్షవీరుధాం పృథివీ . సర్వవిజ్ఞానానాం చ మహత్తత్త్వం కారణం . తేన తద్విజ్ఞానమయస్యాత్మనః ప్రతిష్ఠా . తదప్యేష శ్లోకో భవతి పూర్వవత్ . యథా అన్నమయాదీనాం బ్రాహ్మణోక్తానాం ప్రకాశకాః శ్లోకాః, ఏవం విజ్ఞానమయస్యాపి ..

.. ఇతి చతుర్థానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'యతః వాచః నివర్తన్తే అప్రాప్య మనసా సహ....' అన్న శ్లోకానికి వ్యాఖ్యానం 9వ అనువాకం క్రింద ఇవ్వబడినది. 'తస్య పూర్వస్య' ముందుగా చెప్పబడిన దాని యొక్క, అంటే ప్రాణమయకోశం యొక్క, 'ఏషః ఏవ శారీరః ఆత్మా' శరీరంలోనున్న ఆత్మ ఇదియే. (ఇది అనగా) ఏది? 'యః ఏషః మనోమయః' ఏదైతే మనోమయమై యున్నదో అది. 'తస్మాత్ వై ఏతస్మాత్' అన్న దానికి పూర్వం వ్యాఖ్యానించినట్లే గ్రహించుకోవాలి. 'అన్యః అన్తరః ఆత్మా' అక్కడ అంతరంగా వేరొక ఆత్మ ఉన్నది, అంటే ప్రాణమయకోశం లోపల విజ్ఞానమయమైన ఆత్మ ఉన్నది. మనోమయ కోశం వేదాలతో నిండి ఉన్నదని ప్రస్తావించాం. 'విజ్ఞాన' అంటే వేదార్థమైన విషయాలను నిశ్చయించే బుద్ధి యొక్క లక్షణమే విజ్ఞానం. ఏ అంతఃకరణానికి అటువంటి ప్రయత్నం చేసి నిశ్చయించగలగటం అనే ధర్మం కలదో అటువంటి బుద్ధితో కూడినది 'విజ్ఞానమయ'. ఆ విజ్ఞానమయమైన ఆత్మ, ప్రమాణ స్వరూపంగా నిర్వర్తించే నిశ్చయాత్మకమైన విజ్ఞానం చేత నిర్మితమైనట్టిది. ప్రమాణ పూర్వకమైన విజ్ఞానం ఉన్నప్పుడే యజ్ఞాదులు నిర్వహించబడతాయి. ఇదియే యజ్ఞాలకు మూలమని (తర్వాతి) శ్లోకం ప్రకటించబోతోంది. నిశ్చయాత్మకమైన విజ్ఞానం కలవానిలో నిర్వహించవలసిన కర్తవ్యాల విషయంలో శ్రద్ధ ఏర్పడుతుంది. అది అన్ని కర్తవ్యాలకు పూర్వమైనది కాబట్టి అది 'శిరః' శిరస్సు, శిరస్సుతో పోల్చతగినది. 'ఋతః' మరియు 'సత్యమ్' అన్న వాటిని శీక్షావల్లీలోని ప్రథమానువాకంలో వివరించే ఉన్నాం. 'యోగః' అంటే యుక్తి, సమాధానం. అదియే 'ఆత్మా' ఆత్మ, ఆత్మవంటిది. యుక్తమైన, సమాధివంతమైన ఆత్మవంతుడు అంటే ఆత్మగలవానికి, శ్రద్ధ మొదలైన అంగాలు యదార్థప్రమాణాన్ని గ్రహించగల సమర్థతను పొందుతాయి. అందుచేతనే, 'యోగః' అంటే సమాధానం అనేది ఆ విజ్ఞానమయమైనదానికి ఆత్మ. వేరొక శ్రుతివాక్యం 'మహద్యక్షం ప్రథమజం వేద' (బృ.ఉ. 5-4-1) ప్రకారం కూడా 'మహః పుచ్ఛమ్ ప్రతిష్ఠా' మహః అంటే ముందుగా పుట్టిన మహత్తత్వం. అది 'పుచ్ఛమ్ ప్రతిష్ఠా' మహత్తత్వం కారణమైనందున అది స్థిరత్వాన్నిచ్చే తోక, ఎందుకంటే వృక్షాలకు మరియు లతలనే కార్యాలకు పృథివి కారణమైనట్లుగా, కార్యాలలో కారణం ప్రతిష్ఠితమై ఉంటుంది కనుక. అన్ని విజ్ఞానాలకు కారణం మహత్తత్వం కాబట్టి, అది విజ్ఞానమయమైన ఆత్మయందు ప్రతిష్ఠితమై ఉంటుంది. ముందు చెప్పినట్లుగా, దానికి సంబంధించినది ఈ మంత్రం. అన్నమయాది ఆత్మలను వివరించే మంత్రాలు బ్రాహ్మణభాగంలో ఉన్నాయని ముందు ప్రస్తావించినట్లుగానే, ఈ విజ్ఞానమయ ఆత్మను గురించిన మంత్రం కూడా (బ్రాహ్మణ భాగంలో) ఉన్నదని అభిప్రాయం.

తైత్తిరీయోపనిషత్ – ద్వితీయాధ్యాయం – 5వ అనువాకం

విజ్ఞానం యజ్ఞం తనుతే । కర్మాణి తనుతేఽపి చ ।

విజ్ఞానం దేవాః సర్వే । బ్రహ్మ జ్యేష్ఠముపాసతే ।

విజ్ఞానం బ్రహ్మ చేద్వేద । తస్మాచ్చేన్న ప్రమాద్యతి ।

శరీరే పాప్మనో హిత్వా । సర్వాన్కామాన్సమశ్నుత ఇతి ।

తస్యైష ఏవ శారీర ఆత్మా । యః పూర్వస్య । తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్ । అన్యోఽన్తర ఆత్మాఽఽనందమయః । తేనైష పూర్ణః । స వా ఏష పురుషవిధ ఏవ । తస్య పురుష విధతామ్ ।

అన్వయం పురుషవిధః । తస్య ప్రియమేవ శిరః ।

మోదో దక్షిణః పక్షః । ప్రమోద ఉత్తరః పక్షః । ఆనన్ద ఆత్మా । బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి ॥ 2-5-1 ॥

॥ ఇతి పఞ్చమోఽనువాకః ॥

మంత్రార్థం – విజ్ఞానం యజ్ఞాన్ని ఏర్పరుస్తుంది మరియు కర్తవ్యాలను నిర్వర్తిస్తుంది కూడా. విజ్ఞానం చేతనే దేవతలందరూ జ్యేష్ఠుడైన బ్రహ్మమును ఉపాసిస్తారు. విజ్ఞాన బ్రహ్మను తెలిసినవాడు, దానిపట్ల తప్పిదము లేనివాడు దేహంలోని పాపాలను విడిచిపెట్టి సకల భోగాలను చక్కగా భోగిస్తాడు.

ముందు చెప్పిన దానికి (మనోమయకోశానికి) ఇదియే ఈ శరీరమే (ఈ విజ్ఞానమయమైనట్టి) ఆత్మ. ఈ విజ్ఞానమయమైన ఆత్మతో పోలిస్తే దీనిలోపల వేరొక ఆనందమయమైన ఆత్మ కలదు. దాని చేత (ఆ ఆనందమయమైన ఆత్మ చేత) ఇది (ఈ విజ్ఞానమయకోశం) పూరించబడి ఉంది. పైన చెప్పినట్లుగా, ఇది (ఆనందమయమైన ఆత్మ) పురుషాకృతిని పొంది ఉంది. ముందుదాని యొక్క (విజ్ఞానమయకోశం యొక్క) పురుషాకృతికి అనుగుణంగానే దీని (ఆనందమయమైన ఆత్మ యొక్క) పురుషాకృతి ఉంది. దీనికి (ఆనందమయాత్మకం యొక్క పురుషాకృతికి) ప్రియం శిరస్సు, మోదం దక్షిణ భాగం, ప్రమోదం ఉత్తర భాగం, ఆనందం ఆత్మ. బ్రహ్మము దానికి స్థిరత్వాన్నిచ్చే తోక. దీనికి కూడా ఇక్కడ ఒక శ్లోకం ఉన్నది.

శంకరుల భాష్యం

విజ్ఞానం యజ్ఞం తనుతే, విజ్ఞానవాన్హి యజ్ఞం తనోతి శ్రద్ధాపూర్వకం ; అతో విజ్ఞానస్య కర్తృత్వం తనుత ఇతి . కర్మాణి చ తనుతే . యస్మాద్విజ్ఞానకర్తృకం సర్వం , తస్మాద్యుక్తం విజ్ఞానమయ ఆత్మా బ్రహ్మేతి . కించ, విజ్ఞానం బ్రహ్మ సర్వే దేవాః ఇంద్రాదయః జ్యేష్ఠం , ప్రథమజత్వాత్ ; సర్వవృత్తీనాం వా తత్పూర్వకత్వాత్ప్రథమజం విజ్ఞానం బ్రహ్మ ఉపాసతే ధ్యాయంతి, తస్మిన్విజ్ఞానమయే బ్రహ్మణ్యభిమానం కృత్వా ఉపాసత ఇత్యర్థః . తస్మాత్తే మహతో బ్రహ్మణ ఉపాసనాత్ జ్ఞానైశ్వర్యవంతో భవంతి . తచ్చ విజ్ఞానం బ్రహ్మ చేత్ యది వేద విజానాతి ; న కేవలం వేదైవ, తస్మాత్ బ్రహ్మణః చేత్ న ప్రమాద్యతి ; బాహ్యేష్వనాత్మస్వాత్మా భావితః ; తస్మాత్ప్రాప్తం విజ్ఞానమయే బ్రహ్మణ్యాత్మభావనాయాః ప్రమదనం ; తన్నివృత్త్యర్థముచ్యతే - తస్మాచ్చేన్న ప్రమాద్యతీతి . అన్నమయాదిష్వాత్మభావం హిత్వా కేవలే విజ్ఞానమయే బ్రహ్మణ్యాత్మత్వం భావయన్నాస్తే చేదిత్యర్థః . తతః కిం స్యాదితి, ఉచ్యతే - శరీరే పాప్మనో హిత్వా ; శరీరాభిమాననిమిత్తా హి సర్వే పాప్మానః ; తేషాం చ విజ్ఞానమయే బ్రహ్మణ్యాత్మాభిమానాత్ నిమిత్తాపాయే హానముపపద్యతే ; ఛత్రాపాయ ఇవ చ్ఛాయాయాః . తస్మాత్ శరీరాభిమాననిమిత్తాన్సర్వాన్ పాప్మనః శరీరప్రభవాన్ శరీరే ఏవ హిత్వా విజ్ఞానమయబ్రహ్మస్వరూపాపన్నః తత్స్థాన్ సర్వాన్ కామాన్ విజ్ఞానమయేనైవాత్మనా సమశ్నుతే సమ్యగ్భుంక్తే ఇత్యర్థః . తస్య పూర్వస్య మనోమయస్య ఆత్మా ఏష ఏవ శరీరే మనోమయే భవః శారీరః . కః ? య ఏష విజ్ఞానమయః . తస్మాద్వా ఏతస్మాదిత్యుక్తార్థం . ఆనందమయ ఇతి కార్యాత్మప్రతీతిః, అధికారాత్ మయట్శబ్దాచ్చ . అన్నాదిమయా హి కార్యాత్మానో భౌతికా ఇహాధికృతాః . తదధికారపతితశ్చాయమానందమయః . మయట్ చాత్ర వికారార్థే దృష్టః, యథా అన్నమయ ఇత్యత్ర . తస్మాత్కార్యాత్మా ఆనందమయః ప్రత్యేతవ్యః . సంక్రమణాచ్చ . 'ఆనందమయమాత్మానముపసంక్రామతి' ఇతి వక్ష్యతి . కార్యాత్మనాం చ సంక్రమణమన్నాత్మనాం దృష్టం . సంక్రమణకర్మత్వేన చ ఆనందమయ ఆత్మా శ్రూయతే, యథా 'అన్నమయమాత్మానముపసంక్రామతి' ఇతి . న చ ఆత్మన ఏవోపసంక్రమణం , అధికారవిరోధాత్ . అసంభవాచ్చ . న హ్యాత్మనైవ ఆత్మన ఉపసంక్రమణం సంభవతి, స్వాత్మని భేదాభావాత్ ; ఆత్మభూతం చ బ్రహ్మ సంక్రమితుః . శిరఆదికల్పనానుపపత్తేశ్చ . న హి యథోక్తలక్షణే ఆకాశాదికారణే అకార్యపతితే శిరఆద్యవయవరూపకల్పనా ఉపపద్యతే . 'అదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనే' (తై. ఉ. 2 . 7 . 1) 'అస్థూలమనణు' (బృ. ఉ. 3 . 8 . 8) 'నేతి నేత్యాత్మా' (బృ. ఉ. 3 . 9 . 26) ఇత్యాదివిశేషాపోహశ్రుతిభ్యశ్చ . మంత్రోదాహరణానుపపత్తేశ్చ . న హి, ప్రియశిరఆద్యవయవవిశిష్టే ప్రత్యక్షతోఽనుభూయమానే ఆనందమయే ఆత్మని బ్రహ్మణి నాస్తి బ్రహ్మేత్యాశంకాభావాత్ 'అసన్నేవ స భవతి అసద్బ్రహ్మేతి వేద చేత్' (తై. ఉ. 2 . 6 . 1) ఇతి మంత్రోదాహరణముపపద్యతే . 'బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా' ఇత్యపి చానుపపన్నం పృథగ్బ్రహ్మణః ప్రతిష్ఠాత్వేన గ్రహణం . తస్మాత్కార్యపతిత ఏవానందమయః, న పర ఏవాత్మా . ఆనంద ఇతి విద్యాకర్మణోః ఫలం , తద్వికార ఆనందమయః . స చ విజ్ఞానమయాదాంతరః, యజ్ఞాదిహేతోర్విజ్ఞానమయాదస్యాంతరత్వశ్రుతేః . జ్ఞానకర్మణోర్హి ఫలం భోక్త్రర్థత్వాదాంతరతమం స్యాత్ ; ఆంతరతమశ్చ ఆనందమయ ఆత్మా పూర్వేభ్యః . విద్యాకర్మణోః ప్రియాద్యర్థత్వాచ్చ . ప్రియాదిప్రయుక్తే హి విద్యాకర్మణీ ; తస్మాత్ప్రియాదీనాం ఫలరూపాణామాత్మసంనికర్షాత్ విజ్ఞానమయాదస్యాభ్యంతరత్వముపపద్యతే ; ప్రియాదివాసనానిర్వర్తితో హ్యాత్మా ఆనందమయో విజ్ఞానమయాశ్రితః స్వప్నే ఉపలభ్యతే . తస్య ఆనందమయస్యాత్మనః ఇష్టపుత్రాదిదర్శనజం ప్రియం శిర ఇవ శిరః, ప్రాధాన్యాత్ . మోద ఇతి ప్రియలాభనిమిత్తో హర్షః . స ఏవ చ ప్రకృష్టో హర్షః ప్రమోదః . ఆనంద ఇతి సుఖసామాన్యం ఆత్మా ప్రియాదీనాం సుఖావయవానాం , తేష్వనుస్యూతత్వాత్ . ఆనంద ఇతి పరం బ్రహ్మ ; తద్ధి శుభకర్మణా ప్రత్యుపస్థాప్యమానే పుత్రమిత్రాదివిషయవిశేషోపాధౌ అంతఃకరణవృత్తివిశేషే తమసా అప్రచ్ఛాద్యమానే ప్రసన్నే అభివ్యజ్యతే . తద్విషయసుఖమితి ప్రసిద్ధం లోకే . తద్వృత్తివిశేషప్రత్యుపస్థాపకస్య కర్మణోఽనవస్థితత్వాత్ సుఖస్య క్షణికత్వం . తద్యదంతఃకరణం తపసా తమోఘ్నేన విద్యయా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా చ నిర్మలత్వమాపద్యతే యావత్ , తావత్ వివిక్తే ప్రసన్నే అంతఃకరణే

ఆనందవిశేష ఉత్కృష్యతే విపులీభవతి . వక్ష్యతి చ - 'రసో వై సః, రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి, ఏష హ్యేవానందయాతి' (తై. ఉ. 2 . 7 . 1) 'ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవంతి' (బృ. ఉ. 4 . 3 . 32) ఇతి శ్రుత్యంతరాత్ . ఏవం చ కామోపశమోత్కర్షాపేక్షయా శతగుణోత్తరోత్తరోత్కర్షః ఆనందస్య వక్ష్యతే . ఏవం చ ఉత్కృష్యమాణస్య ఆనందమయస్యాత్మనః పరమార్థబ్రహ్మవిజ్ఞానాపేక్షయా బ్రహ్మ పరమేవ యత్ప్రకృతం సత్యజ్ఞానానంతలక్షణం , యస్య చ ప్రతిపత్త్యర్థం పంచ అన్నాదిమయాః కోశా ఉపన్యస్తాః, యచ్చ తేభ్య ఆభ్యంతరం , యేన చ తే సర్వే ఆత్మవంతః, తత్ బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా . తదేవ చ సర్వస్యావిద్యాపరికల్పితస్య ద్వైతస్య అవసానభూతం అద్వైతం బ్రహ్మ ప్రతిష్ఠా, ఆనందమయస్య ఏకత్వావసానత్వాత్ . అస్తి తదేకమవిద్యాకల్పితస్య ద్వైతస్యావసానభూతమద్వైతం బ్రహ్మ ప్రతిష్ఠా పుచ్ఛం . తదేతస్మిన్నప్యర్థే ఏష శ్లోకో భవతి ..

.. ఇతి పంచమానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'విజ్ఞానమ్ యజ్ఞమ్ తనుతే' విజ్ఞానము యజ్ఞాన్ని ఏర్పరుస్తుంది, ఎందుకంటే విజ్ఞానవంతుడైనవాడు యజ్ఞాన్ని శ్రద్ధాపూర్వకంగా నిర్వహిస్తాడు కాబట్టి. (అంటే) కర్మలను కూడా నిర్వహిస్తాడు. విజ్ఞానమే సర్వానికి కర్త కాబట్టి, విజ్ఞానమయమైన ఆత్మయే బ్రహ్మ అని అన్నారు. మరింకా, 'సర్వే దేవాః' సకల దేవతలు, ఇంద్రుడు మొదలైన వారు, 'జ్యేష్ఠమ్' ప్రథమంగా పుట్టినది, అంటే అన్నింటి కన్నా ముందుగా పుట్టినది లేదా అన్ని వృత్తులకు పూర్వమున్నట్టిది అయిన, 'విజ్ఞానమ్ బ్రహ్మ' విజ్ఞానమనే పరిమిత బ్రహ్మను, 'ఉపాసతే' ఉపాసిస్తారు. అంటే, వారు ఆ విజ్ఞానబ్రహ్మమే తామని గుర్తించి ఉపాసిస్తారు. కాబట్టి, మహత్బ్రహ్మను ఉపాసించడం ద్వారా వారు జ్ఞానైశ్వర్యవంతులు అవుతారు. 'విజ్ఞానమ్ బ్రహ్మ' ఆ విజ్ఞానమనే పరిమిత బ్రహ్మను, 'వేద చేత్' తెలుసుకొన్నట్లయితే, మరియు 'న ప్రమాద్యతి చేత్' ఆ బ్రహ్మను గుర్తించడంలో పొరబాటు పడనట్లైతే, బాహ్యంలోని అనాత్మవస్తువులను ఆత్మవస్తువులుగా భావించడం అలవాటైనందువల్ల, విజ్ఞానబ్రహ్మయే ఆత్మ అనే భావననుండి తొలగిపోయే అవకాశం ఉంటుంది కాబట్టి, దానిని నివారించడానికి పాఠంలో 'తస్మాచ్చేన్న ప్రమాద్యతి' అని అన్నారు. అంటే, అన్నమయాదులను ఆత్మలుగా భావించడాన్ని విడిచిపెట్టి, కేవలం విజ్ఞానబ్రహ్మనే ఆత్మగా భావిస్తూ ఉన్నట్లయితే అని అభిప్రాయం. అపుడేమవుతుందో చెప్తున్నారు. 'శరీరే పాప్మనః హిత్వా' శరీరంలోని సర్వపాపాలను విడిచిపెట్టి. నిజానికి అన్ని పాపాలు శరీరాన్ని ఆత్మగా భావించవల్లనే కలుగుతాయి. గొడుగు ముడిస్తే నీడ తొలగినట్లుగా, విజ్ఞానబ్రహ్మను ఆత్మగా గుర్తించడం వల్ల పాపాలకు కారణం తొలగిపోగా, పాపాలన్నీ నిర్మూలనమౌతాయి. కాబట్టి అర్థమేమంటే, 'పాప్మనః' పాపములు, దేహమే ఆత్మయనే భావనవల్ల కలిగిన అన్ని ఆధ్యాత్మిక పాపములు, 'హిత్వా శరీరే' శరీరంలోనే విడిచిపెట్టి, విజ్ఞానబ్రహ్మయే (అంటే హిరణ్యగర్భుడు) తానుగా గుర్తించి, 'సర్వాన్ కామాన్' సమస్త కోర్కెలను, విజ్ఞాన బ్రహ్మలో గల వాటిని, 'సమశ్నుతే' విజ్ఞానమయమైన ఆత్మద్వారా పూర్తిగా భోగిస్తాడు.

'తస్య పూర్వస్య శారీరః' దీనికి ముందుదాని దేహంలోని, మనోమయకోశంలోని, 'ఏషః ఏవ ఆత్మా' ఆత్మ ఇదియే, అంటే మనోమయకోశమనే శరీరంలో ఉన్న ఆత్మ ఇదియే. ఏది? 'యః ఏషః' అదియే ఇది 'విజ్ఞానమయః' విజ్ఞానం చేత నిర్మితమైనది.

'తస్మాత్ వై ఏతస్మాత్' అన్నది ముందు వివరించినట్లే గ్రహించాలి. 'మయత్' అన్న అంత్యప్రత్యయం వల్ల 'ఆనన్దమయః' (ఆనందంచేత నిర్మితమైన) అనే శబ్దం పరిమితమైన కార్యాత్మను సూచిస్తోందని అర్థం చేసుకోవాలి. ఇక్కడ ప్రస్తావన భౌతిక ద్రవ్యాలయిన అన్నాదులచే నిర్మితమైన కార్యాత్మల గురించి. వాటిలో ఆనందం చేత నిర్మితమైన ఆత్మకూడా ఈ ప్రస్తావనలో చేర్చబడింది. 'మయత్' అనే అంత్యప్రత్యయం, అన్నమయాదులలో లాగానే పరిణామం చెందటం అనే అర్థంలో వాడబడింది (సమృద్ధం అన్న అర్థంలో కాదు). కాబట్టి, ఆనన్దమయః అంటే పరిమితమైన కార్యాత్మగా గ్రహించాలి. సఙ్క్రమణ (సంక్రమించుట) అన్నదానిని బట్టి కూడా ఇదే అర్థం ప్రకటనమౌతోంది. 'ఆనందమయమాత్మానముపసంక్రామతి' (తై.ఉ. 2-8-5) అని చెప్పబోతున్నారు. అనాత్మవస్తువులు మరియు కార్యాలు (ఇతరులచే) దర్శించబడతాయి. ఆనందమయ ఆత్మ సంక్రమించడమనే కర్మద్వారా పొందబడేదంటూ, 'అన్నమయమ్ ఆత్మానమ్ ఉపసంక్రామతి' (తై.ఉ. 2-8-5) అని చెప్పబోతున్నారు. హేతుబద్ధత రీత్యా మరియు ప్రస్తావిస్తున్న విషయ సందర్భం రీత్యా, (నిర్గుణమైన అపరిమితమైన) ఆత్మ పొందవీలుకానిది. ఆత్మ అపరిచ్ఛిన్నమైనందువలన మరియు (పొందగోరే) బ్రహ్మం పొందేవాని ఆత్మయే కావడం చేత, ఆత్మచే (అపరిమితమైన) ఆత్మను పొందటం సాధ్యపడదు. మరింకా, ఆనందమయాత్మ బ్రహ్మయే అయేటట్లైతే, శిరస్సు మొదలైన కల్పనలు సంభవం కావు. ఎందుకంటే ముందు చెప్పిన లక్షణాలు కలది, ఆకాశాదులకు కారణమైనట్టిది, కార్యముల జాబితాలో చేర్చతగనిది అయినదానికి శిరస్సు మొదలుగా గల కల్పనలు చేయడం సంభవమే కాదు. ఆత్మకు ఎటువంటి విశేషతలను నిరాకరిస్తూ చెప్పిన ఈ శ్రుతివాక్యాలు ఇదే విషయాన్ని ప్రకటిస్తున్నాయి. 'అదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనే' (తై.ఉ. 2-7-1), 'అస్థూలమనణు' (బృ.ఉ. 3-8-8), 'నేతి నేత్యాత్మా' (బృ.ఉ. 3-9-26). మరియు ఉదహరించబోయే 'అసన్నేవ స భవతి అసద్బ్రహ్మేతి వేద చేత్ (తై.ఉ. 2-6-1)' (బ్రహ్మ అసత్ అని తెలుసుకొన్నవాడు అసత్తే అవుతాడు) అన్న మంత్రం అసమంజసమౌతుంది కాబట్టి కూడా (శిరస్సు మొదలైన అవయవాల కల్పన బ్రహ్మవిషయంలో కుదరదు). ప్రియము శిరస్సు అంటూ అవయవ విశేషాలు చెప్పి, ప్రత్యక్షంగా అనుభవానికి వచ్చే ఆనందమయమైన ఆత్మయే బ్రహ్మమని ప్రతిపాదించడన వలన బ్రహ్మమనేది లేదు అనే అనుమానం ఏమాత్రం లేనందుచేత పైన ఉదహరించబడిన మంత్రవాక్యం ప్రమాణం లేనిది అవుతుంది. మరోప్రక్క, బ్రహ్మ స్థిరత్వాన్నిచ్చే తోక అని ప్రత్యేకంగా బ్రహ్మను చెప్పడం కూడా అసమంజసమే అవుతుంది కాబట్టి 'బ్రహ్మ పుచ్ఛమ్ ప్రతిష్ఠా' అన్నది కూడా సాధ్యపడదు. కనుక, ఆనన్దమయ ఆత్మా అన్నది కార్యబ్రహ్మయే కాని పరబ్రహ్మ కాదు. ఉపాసన మరియు కర్మల వల్ల కలిగే ఫలితమే 'ఆనన్దః' (అనందం), ఆ ఆనందంచేత నిర్మితమైనది 'ఆనన్దమయ'. యజ్ఞాదులకు కారణమైన విజ్ఞానమయకోశం లోపలిది అని ఉపనిషత్తు చెప్పింది కాబట్టి, అది విజ్ఞానమయకోశానికి లోపలిది. ఉపాసన మరియు కర్మల ఫలమనేది అనుభవించే కర్తను ఉద్దేశించి కాబట్టి, అది అన్నింటికన్నాలోపలున్నది. ముందు చెప్పిన వాటన్నింటితో (అన్నమయాది కోశాలతో) పోలిస్తే ఆనందమయమైన ఆత్మ అంతరతమమైనది. ప్రియమైన వాటిని కోరి ఉపాసన మరియు కర్మలు చేయబడుతున్నాయి కాబట్టి, ఉపాసన మరియు కర్మలు ప్రియమైనవాటిని పొందడానికే ఉన్నాయి అన్న సత్యానికి అనుగుణంగా ఆనందమయమైన ఆత్మ అన్నింటికన్నా లోపలిది అని తెలుతోంది. ప్రియములు ఫలరూపంగా ఆత్మకు అత్యంత సమీపమైనవి కావడం చేత, విజ్ఞానమయకోశం కన్నా లోపల ఉండటం

సహేతుకమే. ప్రియాలైన వాటి వాసనలచే ప్రేరితమైన ఆనందమయమైన ఆత్మ, విజ్ఞానమయాన్ని ఆశ్రయించి ఉండే స్వప్నంలో దర్శింపబడుతుంది. {ఆ విధంగా, స్వప్నంలో దర్శించబడే విషయమైన ఆనందమయమైన ఆత్మ బ్రహ్మము కాజాలదు. – సాయన భాష్యం}

'తస్య' దానికి, అనందమయమైన ఆత్మకు, 'ప్రియమ్' ఇష్టమైన పుత్రాదులను చూసినందువల్ల కలిగే ప్రియత్వం, 'శిరః' శిరస్సు, అంటే ప్రాధాన్యమైనది కాబట్టి శిరస్సు వంటిది. 'మోదః' హర్షం, కోరినది లభించినపుడు కలిగే సంతోషం. ఆ హర్షం తారస్థాయికి చేరితే అది 'ప్రమోదః' అంటే హర్షాతిరేకం. 'అనన్దః' ఆనందం, సామాన్యమైన సుఖం, అంటే అది ప్రియాదుల వంటి సుఖరూపమైన ఆనందపు అవయవాల యొక్క ఆత్మ, ఎందుకంటే, ఈ ఆనందం ఆ అవయవాలన్నింటిని వ్యాపించి ఉన్నది కాబట్టి. 'ఆనన్ద' (ఆనందం) అంటే పరబ్రహ్మ. ఎందువల్లనంటే, గతంలోని శుభకర్మల వల్ల పుత్రుడు మిత్రుడు మొదలైన పరిమిత ఉపాధుల సమక్షంలో ఏర్పడిన మానసిక స్థితి విశేషాలు తమస్సు లేదా అంధకారం తొలగినపై ప్రసన్నంగా పరిణమిస్తాయి. ఇదియే సుఖమని లోకంలో ప్రతీతి. గత కర్మల వల్ల కలిగే ఈ ప్రత్యేకమైన మానసిక పరిణామాలు అస్థిరమైనవి అయినందున, ఈ సుఖం క్షణికమే. ఎంతవరకైతే, తమస్సును నశింపచేసే తపస్సుచేత, విద్యచేత, బ్రహ్మచర్యంచేత మరియు శ్రద్ధ చేత అంతఃకరణం నిర్మలత్వాన్ని పొందుతుందో, అంతవరకు ఆ ప్రసన్నమైన ఏకాగ్రమైన అంతఃకరణం ఉత్కృష్టమైన ఆనందంతో విస్తరిస్తుంది. దీనినే 'రసో వై సః, రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి, ఏష హ్యేవానందయాతి' (తై.ఉ. 2-7-1) అంటూ చెప్పబోతోంది. దీనినే మరొక శ్రుతి కూడా 'ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవంతి' (బృ.ఉ. 4-3-32) అని చెప్పింది. ఆ విధంగా కూడా కోర్కెలపట్ల వైరాగ్యావేశం పెరిగే కొద్దీ దానికి వంద వంద రెట్లుగా ఆనందాతిశయం కలుగుతుందని చెప్పబోతున్నారు. {ఆనందాతిశయం కేవలం విషయాలపై మాత్రమే ఆధారపడేటట్లయితే, నిజానికి తైత్తిరీయోపనిషత్తు 2-8 లో చెప్పబోతున్నట్లు, ఉపనిషత్తు వైరాగ్యం కలిగినవాని ఆనందాన్ని గురించి చెప్పదు. సత్యమేమంటే, మనసు శుద్ధము, ప్రసన్నమైనప్పుడు మరియు విషయవస్తువుల నుండి స్వేచ్ఛ పొందినపుడు దానికి అనుగుణంగా ఆనందం అతిశయిస్తుంది. – స్వామి గంభీరానంద}. ఆవిధంగా, పరమార్థమైన బ్రహ్మ యొక్క విజ్ఞానం దృష్టితో చూస్తే, అతిశయంపొందుతున్న ఆనందమయమైన ఆత్మ కన్నా ప్రస్తుతం విచారణ చేస్తున్న సత్యజ్ఞానానంత లక్షణంకల బ్రహ్మ పరమైనది (ఉన్నతమైనది). దేనిని ప్రతిపాదించడానికి అన్నమయాది పంచకోశములు విశదీకరించబడినవో, ఏది వాటన్నింటికి అంతరతమమైనదో, దేనిచే అవన్నీ ఆత్మను కలిగి ఉంటున్నాయో, ఆ 'బ్రహ్మ' పరబ్రహ్మ, 'పుచ్ఛమ్ ప్రతిష్ఠా' స్థిరత్వాన్నిచ్చే తోక. అదియే అవిద్యచేత కల్పించబడిన ద్వైతభావనంతటికీ అంతిమ అవధి అయిన అద్వైత బ్రహ్మయే ఏకత్వంగా పరిణమించే ఆనందమయమైన ఆత్మకు స్థిరత్వాన్నిచ్చేది. అవిద్యచేత కల్పితమైన ద్వైతాన్ని త్రోసిపుచ్చే అద్వైత బ్రహ్మ ఒక్కటే ఉన్నది. అది తోకవలె (ద్వైత ప్రపంచానికి) ఆధారం. ఈ సత్యాన్ని విపులీకరించడానికే (బ్రాహ్మణ భాగంలో) ఒక శ్లోకం ఉన్నది.

<u>తైత్తిరీయోపనిషత్ – ద్వితీయాధ్యాయం – 6వ అనువాకం</u>

అసన్నేవ స భవతి । అసద్బ్రహ్మేతి వేద చేత్ ।

అస్తి బ్రహ్మేతి చేద్వేద । సన్తమేనం తతో విదురితి ।

తస్యైష ఏవ శారీర ఆత్మా । యః పూర్వస్య । అథాతోఽనుప్రశ్నాః ।

ఉతావిద్వానముం లోకం ప్రేత్య కశ్చన గచ్ఛతి3 ।

ఆహో విద్వానముం లోకం ప్రేత్య కశ్చిత్సమశ్నుతా3 ఉ ।

సోఽకామయత । బహు స్యాం ప్రజాయేయేతి ।

స తపోఽతప్యత । స తపస్తప్త్వా । ఇదగ్ంం సర్వమసృజత । యదిదం కించ । తత్సృష్ట్వా ।

తదేవానుప్రావిశత్ ।

తదనుప్రవిశ్య । సచ్చ త్యచ్చాభవత్ । నిరుక్తం చానిరుక్తం చ ।

నిలయనం చానిలయనం చ । విజ్ఞానం చావిజ్ఞానం చ ।

సత్యం చానృతం చ సత్యమభవత్ । యదిదం కించ । తత్సత్యమిత్యాచక్షతే ।

తదప్యేష శ్లోకో భవతి ।। 2-6-1 ।।

।। ఇతి షష్ఠోఽనువాకః ।।

మంత్రార్థం – బ్రహ్మను లేనిదిగా తెలిసుకొంటే, అతడు లేనివాడే అవుతాడు. బ్రహ్మను ఉన్నదానిగా తెలుసుకొంటే, అతడిని ఆ జ్ఞానంకారణంగా ఉన్నవానిగా వారు తెలుసుకొంటారు. ముందు చెప్పిన దానికి (విజ్ఞానమయకోశానికి) ఇదియే ఈ శరీరమే (ఈ ఆనందమయమైనట్టి) ఆత్మ. అందుచేత, ఇక ఈ ప్రశ్నలు (కలుగుతున్నాయి). (దేహాన్ని) విడిచిన తర్వాత అవిద్యాపరుడు ఆ లోకానికి వెడతాడా? (వెళ్ళడా?). (దేహాన్ని) విడిచిన తర్వాత జ్ఞాని ఆ లోకాన్ని చేరుతాడా? (చేరడా?)

అతడు (ఆత్మ) ఇలా తలచాడు. 'నేను చాలా వాటిగా అగుదును గాక, నేను జన్మింతును గాక'. అతడు తపాన్ని ఆచరించాడు. తపాన్ని ఆచరించి, అతడీ ఉనికి గల ఈ సర్వాన్నంటినీ సృజించాడు. దానిని సృజించి, దానిలోనే ప్రవేశించాడు. ప్రవేశించి, రూపమున్నవి మరియు రూపంలేనివిగా, నిర్వచింపదగినవి మరియు నిర్వచింపలేనివిగా, పోషకత్వం కలిగినవి మరియు పోషకత లేనివిగా, విజ్ఞానం కలిగినవి మరియు విజ్ఞానం లేనివిగా, సత్యమైనవి మరియు అసత్యమైనవిగా అయ్యాడు. అక్కడున్నదంతా సత్యమయింది. ఆ బ్రహ్మాన్ని సత్యమని అంటారు. దీని గురించి, ఈ శ్లోకం ఉన్నది.

శంకరుల భాష్యం

అసన్నేవ అసత్సమ ఏవ, యథా అసన్ అపురుషార్థసంబంధీ, ఏవం సః భవతి అపురుషార్థసంబంధీ . కోఽసౌ ? యః అసత్ అవిద్యమానం బ్రహ్మ ఇతి వేద విజానాతి చేత్ యది . తద్విపర్యయేణ యత్సర్వవికల్పాస్పదం సర్వప్రవృత్తిబీజం సర్వవిశేషప్రత్యస్తమితమపి, అస్తి తత్ బ్రహ్మ ఇతి వేద చేత్ , కుతః పునరాశంకా తన్నాస్తిత్వే ? వ్యవహారాతీతత్వం బ్రహ్మణ ఇతి బ్రూమః . వ్యవహారవిషయే హి వాచారంభణమాత్రే అస్తిత్వభావితబుద్ధిః తద్విపరీతే వ్యవహారాతీతే నాస్తిత్వమపి ప్రతిపద్యతే . యథా 'ఘటాదిర్వ్యవహారవిషయతయోపపన్నః సన్ , తద్విపరీతః అసన్' ఇతి ప్రసిద్ధం , ఏవం తత్సామాన్యాదిహాపి స్యాద్బ్రహ్మణో నాస్తిత్వం ప్రత్యాశంకా . తస్మాదుచ్యతే - అస్తి బ్రహ్మేతి చేద్వేదేతి . కిం పునః స్యాత్తదస్తీతి విజానతః ? తదాహ - సంతం విద్యమానం బ్రహ్మస్వరూపేణ పరమార్థసదాత్మాపన్నం ఏనం ఏవంవిదం విదుః బ్రహ్మవిదః . తతః తస్మాత్ అస్తిత్వవేదనాత్ సః అన్యేషాం బ్రహ్మవద్విజ్ఞేయో భవతీత్యర్థః . అథవా యో నాస్తి బ్రహ్మేతి మన్యతే, స సర్వస్యైవ సన్మార్గస్య వర్ణాశ్రమాదివ్యవస్థాలక్షణస్య నాస్తిత్వం ప్రతిపద్యతే ; బ్రహ్మప్రతిపత్త్యర్థత్వాత్తస్య . అతః నాస్తికః సః అసన్ అసాధురుచ్యతే లోకే . తద్విపరీతః సన్ యః అస్తి బ్రహ్మేతి చేద్వేద, స తద్బ్రహ్మప్రతిపత్తిహేతుం సన్మార్గం వర్ణాశ్రమాదివ్యవస్థాలక్షణం శ్రద్దధానతయా యథావత్ప్రతిపద్యతే యస్మాత్ , తతః తస్మాత్ సంతం సాధుమార్గస్థం ఏనం విదుః సాధవః . తస్మాదస్తీత్యేవ బ్రహ్మ ప్రతిపత్తవ్యమితి వాక్యార్థః . తస్య పూర్వస్య విజ్ఞానమయస్య ఏష ఏవ శరీరే విజ్ఞానమయే భవః శారీరః ఆత్మా . కోఽసౌ ? య ఏష ఆనందమయః . తం ప్రతి నాస్త్యాశంకా నాస్తిత్వే . అపోఢసర్వవిశేషత్వాత్తు బ్రహ్మణో నాస్తిత్వం ప్రత్యాశంకా యుక్తా ; సర్వసామ్యాచ్చ బ్రహ్మణః . యస్మాదేవం , అతః తస్మాత్ అథ అనంతరం శ్రోతుః శిష్యస్య అనుప్రశ్నాః ఆచార్యోక్తిమను ఏతే ప్రశ్నాః . సామాన్యం హి బ్రహ్మ ఆకాశాదికారణత్వాత్ విదుషః అవిదుషశ్చ ; అతః అవిదుషోఽపి బ్రహ్మప్రాప్తిరాశంక్యతే - ఉత అపి అవిద్వాన్ అముం లోకం పరమాత్మానం ఇతః ప్రేత్య కశ్చన, చనశబ్దః అప్యర్థే, అవిద్వానపి గచ్ఛతి ప్రాప్నోతి ? 'కిం వా న గచ్ఛతి ? 'ఇతి ద్వితీయోఽపి ప్రశ్నో ద్రష్టవ్యః, అనుప్రశ్నా ఇతి బహువచనాత్ . విద్వాంసం ప్రత్యన్యౌ ప్రశ్నౌ - యద్యవిద్వాన్సామాన్యం కారణమపి బ్రహ్మ న గచ్ఛతి, అతో విదుషోఽపి బ్రహ్మగమనమాశంక్యతే ; అతస్తం ప్రతి ప్రశ్నః - ఆహో విద్వానితి . ఉకారం చ వక్ష్యమాణమధస్తాదపకృష్య తకారం చ పూర్వస్మాదుతశబ్దాద్వ్యాసజ్య ఆహో ఇత్యేతస్మాత్పూర్వముతశబ్దం సంయోజ్య పృచ్ఛతి - ఉతాహో విద్వానితి . విద్వాన్ బ్రహ్మవిదపి కశ్చిత్ ఇతః ప్రేత్య అముం లోకం సమశ్నుతే ప్రాప్నోతి . సమశ్నుతే ఉ ఇత్యేవం స్థితే, అయాదేశే యలోపే చ కృతే, అకారస్య ప్లుతిః - సమశ్నుతా 3 ఉ ఇతి . విద్వాన్సమశ్నుతే అముం లోకం ; కిం వా, యథా అవిద్వాన్ , ఏవం విద్వానపి న సమశ్నుతే ఇత్యపరః ప్రశ్నః . ద్వావేవ వా ప్రశ్నౌ విద్వదవిద్వద్విషయౌ ; బహువచనం తు సామర్థ్యప్రాప్తప్రశ్నాంతరాపేక్షయా ఘటతే . 'అసద్ బ్రహ్మేతి వేద చేత్' 'అస్తి బ్రహ్మేతి చేద్వేద' ఇతి శ్రవణాదస్తి నాస్తీతి సంశయః . తతః అర్థప్రాప్తః కిమస్తి నాస్తీతి ప్రథమోఽనుప్రశ్నః . బ్రహ్మణః అపక్షపాతిత్వాత్ అవిద్వాన్గచ్ఛతి న గచ్ఛతీతి ద్వితీయః . బ్రహ్మణః సమత్వేఽపి అవిదుష ఇవ విదుషోఽప్యగమనమాశంక్య కిం విద్వాన్సమశ్నుతే న సమశ్నుతే ఇతి తృతీయోఽనుప్రశ్నః ..

ఏతేషాం ప్రతివచనార్థ ఉత్తరో గ్రంథ ఆరభ్యతే . తత్ర అస్తిత్వమేవ తావదుచ్యతే . యచ్చోక్తం 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' ఇతి, తత్ర చ కథం సత్యత్వమిత్యేతద్వక్తవ్యమితి ఇదముచ్యతే . సత్త్వోక్త్యైవ సత్యత్వముచ్యతే . ఉక్తం హి సదేవ సత్యమితి ; తస్మాత్సత్త్వోక్త్యైవ సత్యత్వముచ్యతే . కథమేవమర్థతా అవగమ్యతే అస్య గ్రంథస్య ? శబ్దానుగమాత్ . అనేనైవ హ్యర్థేనాన్వితాని ఉత్తరవాక్యాని - 'తత్సత్యమిత్యాచక్షతే' (తై. ఉ. 2 . 6 . 1) 'యదేష ఆకాశ ఆనందో న స్యాత్' (తై. ఉ. 2 . 7 . 1) ఇత్యాదీని . తత్ర అసదేవ బ్రహ్మేత్యాశంక్యతే . కస్మాత్ ? యదస్తి, తద్విశేషతో గృహ్యతే ; యథా ఘటాది . యన్నాస్తి, తన్నోపలభ్యతే ; యథా శశవిషాణాది . తథా నోపలభ్యతే బ్రహ్మ ; తస్మాద్విశేషతః అగ్రహణాన్నాస్తీతి . తన్న, ఆకాశాదికారణత్వాద్బ్రహ్మణః . న నాస్తి బ్రహ్మ . కస్మాత్ ? ఆకాశాది హి సర్వం కార్యం బ్రహ్మణో జాతం గృహ్యతే ; యస్మాచ్చ

జాయతే కించిత్ , తదస్తీతి దృష్టం లోకే, యథా ఘటాంకురాదికారణం మృద్బీజాది ; తస్మాదాకాశాదికారణత్వాదస్తి బ్రహ్మ . న చాసతో జాతం కించిద్గృహ్యతే లోకే కార్యం . అసతశ్చేన్నామరూపాది కార్యం , నిరాత్మకత్వాన్నోపలభ్యేత ; ఉపలభ్యతే తు ; తస్మాదస్తి బ్రహ్మ . అసతశ్చేత్కార్యం గృహ్యమాణమపి అసదన్వితమేవ స్యాత్ ; న చైవం ; తస్మాదస్తి బ్రహ్మ . తత్ర 'కథమసతః సజ్జాయేత' (ఛా. ఉ. 6 . 2 . 2) ఇతి శ్రుత్యంతరమసతః సజ్జన్మాసంభవమన్వాచష్టే న్యాయతః . తస్మాత్సదేవ బ్రహ్మేతి యుక్తం . తద్యది మృద్బీజాదివత్ కారణం స్యాత్ , అచేతనం తర్హి . న ; కామయితృత్వాత్ . న హి కామయిత్రచేతనమస్తి లోకే . సర్వజ్ఞం హి బ్రహ్మేత్యవోచామ ; అతః కామయితృత్వోపపత్తిః . కామయితృత్వాదస్మదాదివదనాప్తకామమితి చేత్ , న ; స్వాతంత్ర్యాత్ . యథా అన్యాన్పరవశీకృత్య కామాదిదోషాః ప్రవర్తయంతి, న తథా బ్రహ్మణః ప్రవర్తకాః కామాః . కథం తర్హి ? సత్యజ్ఞానలక్షణాః స్వాత్మభూతత్వాద్విశుద్ధాః . న తైర్బ్రహ్మ ప్రవర్త్యతే ; తేషాం తు తత్ప్రవర్తకం బ్రహ్మ ప్రాణికర్మాపేక్షయా . తస్మాత్స్వాతంత్ర్యం కామేషు బ్రహ్మణః ; అతో న అనాప్తకామం బ్రహ్మ . సాధనాంతరానపేక్షత్వాచ్చ . యథా అన్యేషామనాత్మభూతా ధర్మాదినిమిత్తాపేక్షాః కామాః స్వాత్మవ్యతిరిక్తకార్యకరణసాధనాంతరాపేక్షాశ్చ, న తథా బ్రహ్మణః . కిం తర్హి ? స్వాత్మనోఽనన్యాః . తదేతదాహ - సోఽకామయత . సః ఆత్మా యస్మాదాకాశః సంభూతః, అకామయత కామితవాన్ . కథం ? బహు ప్రభూతం స్యాం భవేయం . కథమేకస్యార్థాంతరాననుప్రవేశే బహుత్వం స్యాదితి, ఉచ్యతే - ప్రజాయేయ ఉత్పద్యేయ . న హి పుత్రోత్పత్తిరివార్థాంతరవిషయం బహుభవనం . కథం తర్హి ? ఆత్మస్థానభివ్యక్తనామరూపాభివ్యక్త్యా . యదా ఆత్మస్థే అనభివ్యక్తే నామరూపే వ్యాక్రియేతే, తదా ఆత్మస్వరూపాపరిత్యాగేనైవ బ్రహ్మణః అప్రవిభక్తదేశకాలే సర్వావస్థాసు వ్యాక్రియేతే . తదేతన్నామరూపవ్యాకరణం బ్రహ్మణో బహుభవనం . నాన్యథా నిరవయవస్య బ్రహ్మణో బహుత్వాపత్తిరుపపద్యతే అల్పత్వం వా, యథా ఆకాశస్యాల్పత్వం బహుత్వం చ వస్త్వంతరకృతమేవ . అతః తద్ద్వారేణైవాత్మా బహు భవతి . న హ్యాత్మనోఽన్యదనాత్మభూతం తత్ప్రవిభక్తదేశకాలం సూక్ష్మం వ్యవహితం విప్రకృష్టం భూతం భవద్భవిష్యద్వా వస్తు విద్యతే . అతః నామరూపే సర్వావస్థే బ్రహ్మణైవాత్మవతీ . న బ్రహ్మ తదాత్మకం . తే తత్ప్రత్యాఖ్యానే న స్త ఏవేతి తదాత్మకే ఉచ్యేతే . తాభ్యాం చ ఉపాధిభ్యాం జ్ఞాతృజ్ఞేయజ్ఞానశబ్దార్థాదిసర్వసంవ్యవహారభాగ్బ్రహ్మ . సః ఆత్మా ఏవంకామః సన్ తపః అతప్యత . తప ఇతి జ్ఞానముచ్యతే, 'యస్య జ్ఞానమయం తపః' (ము. ఉ. 1 . 1 . 8) ఇతి శ్రుత్యంతరాత్ . ఆప్తకామత్వాచ్చ ఇతరస్య అసంభవ ఏవ తపసః . తత్తపః అతప్యత తప్తవాన్ , సృజ్యమానజగద్రచనాదివిషయామాలోచనామకరోదాత్మేత్యర్థః . సః ఏవమాలోచ్య తపః తప్త్వా ప్రాణికర్మాదినిమిత్తానురూపం ఇదం సర్వం జగత్ దేశతః కాలతః నామ్నా రూపేణ చ యథానుభవం సర్వైః ప్రాణిభిః సర్వావస్థైరనుభూయమానం అసృజత సృష్టవాన్ . యదిదం కించ యత్కించేదమవిశిష్టం , తత్ ఇదం జగత్ సృష్ట్వా, కిమకరోదితి, ఉచ్యతే - తదేవ సృష్టం జగత్ అనుప్రావిశదితి ..

తత్రైతచ్చింత్యం - కథమనుప్రావిశదితి . కిం , యః స్రష్టా, స తేనైవాత్మనానుప్రావిశత్ , ఉత అన్యేనేతి ? కిం తావద్యుక్తం ? క్త్వాప్రత్యయశ్రవణాత్ , యః స్రష్టా, స ఏవానుప్రావిశదితి . నను న యుక్తం మృద్వచ్చేత్కారణం బ్రహ్మ, తదాత్మకత్వాత్కార్యస్య, కారణమేవ హి కార్యాత్మనా పరిణమతే ; అతః అప్రవిష్టస్యైవ కార్యోత్పత్తేరూర్ధ్వం పృథక్కారణస్య పునః ప్రవేశోఽనుపపన్నః . న హి ఘటపరిణామవ్యతిరేకేణ మృదో ఘటే ప్రవేశోఽస్తి . యథా ఘటే చూర్ణాత్మనా మృదోఽనుప్రవేశః, ఏవమనేన ఆత్మనా నామరూపకార్యే అనుప్రవేశ ఆత్మనః ఇతి చేత్ , శ్రుత్యంతరాచ్చ 'అనేన జీవేనాత్మనానుప్రవిశ్య' (ఛా. ఉ. 6 . 3 . 2) ఇతి ; నైవం యుక్తం , ఏకత్వాద్బ్రహ్మణః . మృదాత్మనస్త్వనేకత్వాత్ సావయవత్వాచ్చ యుక్తో ఘటే మృదశ్చూర్ణాత్మనానుప్రవేశః, మృదశ్చూర్ణస్య అప్రవిష్టదేశత్వాచ్చ . న త్వాత్మన ఏకత్వే సతి నిరవయవత్వాదప్రవిష్టదేశాభావాచ్చ ప్రవేశ ఉపపద్యతే ; కథం తర్హి ప్రవేశః స్యాత్ ? యుక్తశ్చ ప్రవేశః, శ్రుతత్వాత్ - 'తదేవానుప్రావిశత్' ఇతి . సావయవమేవాస్తు ; తర్హి సావయవత్వాత్ ముఖే హస్తప్రవేశవత్ నామరూపకార్యే జీవాత్మనానుప్రవేశో యుక్త ఏవేతి చేత్ , న ; అశూన్యదేశత్వాత్ . న హి కార్యాత్మనా పరిణతస్య

నామరూపకార్యదేశవ్యతిరేకేణ ఆత్మశూన్యః ప్రదేశోఽస్తి, యం ప్రవిశేజ్జీవాత్మనా . కారణమేవ చేత్ప్రవిశేత్ , జీవాత్మత్వం జహ్యాత్ , యథా ఘటో మృత్ప్రవేశే ఘటత్వం జహాతి . 'తదేవానుప్రావిశత్' ఇతి చ శ్రుతేర్న కారణానుప్రవేశో యుక్తః . కార్యాంతరమేవ స్యాదితి చేత్ - తదేవానుప్రావిశదితి జీవాత్మరూపం కార్యం నామరూపపరిణతం కార్యాంతరమేవ ఆపద్యత ఇతి చేత్ , న ; విరోధాత్ . న హి ఘటో ఘటాంతరమాపద్యతే, వ్యతిరేకశ్రుతివిరోధాచ్చ . జీవస్య నామరూపకార్యవ్యతిరేకానువాదిన్యః శ్రుతయో విరుధ్యేరన్ ; తదాపత్తౌ మోక్షాసంభవాచ్చ . న హి యతో ముచ్యమానః, తదేవ ఆపద్యతే . న హి శృంఖలాపత్తిః బద్ధస్య తస్కరాదేః . బాహ్యాంతర్భేదేన పరిణతమితి చేత్ - తదేవ కారణం బ్రహ్మ శరీరాద్యాధారత్వేన తదంతర్జీవాత్మనా ఆధేయత్వేన చ పరిణతమితి చేత్ , న ; బహిష్ఠస్య ప్రవేశోపపత్తేః . న హి యో యస్యాంతఃస్థః స ఏవ తత్ప్రవిష్ట ఉచ్యతే . బహిష్ఠస్యానుప్రవేశః స్యాత్ , ప్రవేశశబ్దార్థస్యైవం దృష్టత్వాత్ - యథా గృహం కృత్వా ప్రావిశదితి . జలసూర్యకాదిప్రతిబింబవత్ ప్రవేశః స్యాదితి చేత్ , న ; అపరిచ్ఛిన్నత్వాదమూర్తత్వాచ్చ . పరిచ్ఛిన్నస్య మూర్తస్యాన్యస్య అన్యత్ర ప్రసాదస్వభావకే జలాదౌ సూర్యకాదిప్రతిబింబోదయః స్యాత్ , న త్వాత్మనః ; అమూర్తత్వాత్ , ఆకాశాదికారణస్య ఆత్మనః వ్యాపకత్వాత్ . తద్విప్రకృష్టదేశప్రతిబింబాధారవస్త్వంతరాభావాచ్చ ప్రతిబింబవత్ప్రవేశో న యుక్తః . ఏవం తర్హి నైవాస్తి ప్రవేశః ; న చ గత్యంతరముపలభామహే, 'తదేవానుప్రావిశత్' ఇతి శ్రుతేః . శ్రుతిశ్చ నోఽతీంద్రియవిషయే విజ్ఞానోత్పత్తౌ నిమిత్తం . న చాస్మాద్వాక్యాత్ యత్నవతామపి విజ్ఞానముత్పద్యతే . హంత తర్హ్యనర్థకత్వాదపోహ్యమేతద్వాక్యం 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' ఇతి ; న, అన్యార్థత్వాత్ . కిమర్థమస్థానే చర్చా ? ప్రకృతో హ్యన్యో వివక్షితోఽస్య వాక్యార్థః అస్తి ; స స్మర్తవ్యః - 'బ్రహ్మవిదాప్నోతి పరం' (తై. ఉ. 2 . 1 . 1) 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' (తై. ఉ. 2 . 1 . 1) 'యో వేద నిహితం గుహాయాం' (తై. ఉ. 2 . 1 . 1) ఇతి . తద్విజ్ఞానం చ వివక్షితం ; ప్రకృతం చ తత్ . బ్రహ్మస్వరూపావగమాయ చ ఆకాశాద్యన్నమయాంతం కార్యం ప్రదర్శితం ; బ్రహ్మావగమశ్చ ఆరబ్ధః . తత్ర అన్నమయాదాత్మనోఽన్యోఽన్తర ఆత్మా ప్రాణమయః ; తదంతర్మనోమయో విజ్ఞానమయ ఇతి విజ్ఞానగుహాయాం ప్రవేశితః ; తత్ర చ ఆనందమయో విశిష్ట ఆత్మా ప్రదర్శితః . అతః పరమానందమయలింగాధిగమద్వారేణ ఆనందవివృద్ధ్యవసాన ఆత్మా . బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా సర్వవికల్పాస్పదో నిర్వికల్పోఽస్యామేవ గుహాయామధిగంతవ్య ఇతి తత్ప్రవేశః ప్రకల్ప్యతే . న హ్యన్యత్రోపలభ్యతే బ్రహ్మ, నిర్విశేషత్వాత్ ; విశేషసంబంధో హ్యుపలబ్ధిహేతుర్దృష్టః - యథా రాహోశ్చంద్రార్కవిశేషసంబంధః . ఏవమంతఃకరణగుహాత్మసంబంధో బ్రహ్మణ ఉపలబ్ధిహేతుః, సంనికర్షాత్ , అవభాసాత్మకత్వాచ్చ అంతఃకరణస్య . యథా చ ఆలోకవిశిష్టఘటాద్యుపలబ్ధిః, ఏవం బుద్ధిప్రత్యయాలోకవిశిష్టాత్మోపలబ్ధిః స్యాత్ , తస్మాత్ ఉపలబ్ధిహేతౌ గుహాయాం నిహితమితి ప్రకృతమేవ . తద్వృత్తిస్థానీయే త్విహ పునస్తత్సృష్ట్వా తదేవానుప్రావిశదిత్యుచ్యతే ..

దేవేదమాకాశాదికారణం కార్యం సృష్ట్వా తదనుప్రవిష్టమివాంతర్గుహాయాం బుద్ధౌ ద్రష్టృ శ్రోతృ మంతృ విజ్ఞాతృత్యేవం విశేషవదుపలభ్యతే . స ఏవ తస్య ప్రవేశః ; తస్మాదస్తి తత్కారణం బ్రహ్మ . అతః అస్తిత్వాదస్తీత్యేవోపలబ్ధవ్యం తత్ . తత్ కార్యమనుప్రవిశ్య ; కిం ? సచ్చ మూర్తం త్యచ్చ అమూర్తం అభవత్ . మూర్తామూర్తే హ్యవ్యాకృతనామరూపే ఆత్మస్థే అంతర్గతేన ఆత్మనా వ్యాక్రియేతే మూర్తామూర్తశబ్దవాచ్యే . తే ఆత్మనా త్వప్రవిభక్తదేశకాలే ఇతి కృత్వా ఆత్మా తే అభవదిత్యుచ్యతే . కిం చ, నిరుక్తం చానిరుక్తం చ, నిరుక్తం నామ నిష్కృష్య సమానాసమానజాతీయేభ్యః దేశకాలవిశిష్టతయా ఇదం తదిత్యుక్తం ; అనిరుక్తం తద్విపరీతం ; నిరుక్తానిరుక్తే అపి మూర్తామూర్తయోరేవ విశేషణే . యథా సచ్చ త్యచ్చ ప్రత్యక్షపరోక్షే, తథా నిలయనం చానిలయనం చ . నిలయనం నీడం ఆశ్రయః మూర్తస్యైవ ధర్మః ; అనిలయనం తద్విపరీతం అమూర్తస్యైవ ధర్మః . త్యదనిరుక్తానిలయనాని అమూర్తధర్మత్వేఽపి వ్యాకృతవిషయాణ్యేవ, సర్గోత్తరకాలభావశ్రవణాత్ . త్యదితి ప్రాణాద్యనిరుక్తం తదేవానిలయనం చ . అతో విశేషణాని అమూర్తస్య వ్యాకృతవిషయాణ్యేవైతాని . విజ్ఞానం చేతనం ; అవిజ్ఞానం తద్రహితమచేతనం పాషాణాది . సత్యం చ వ్యవహారవిషయం , అధికారాత్ ; న పరమార్థసత్యం ; ఏకమేవ హి పరమార్థసత్యం బ్రహ్మ . ఇహ పునః వ్యవహారవిషయమాపేక్షికం సత్యం , మృగతృష్ణికాద్యనృతాపేక్షయా ఉదకాది

సత్యముచ్యతే . అనృతం చ తద్విపరీతం . కిం పునః ? ఏతత్సర్వమభవత్ , సత్యం పరమార్థసత్యం ; కిం పునస్తత్ ? బ్రహ్మ, 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' ఇతి ప్రకృతత్వాత్ . యస్మాత్ , సత్త్యాదికం మూర్తామూర్తధర్మజాతం యత్కించేదం సర్వమవిశిష్టం వికారజాతమేకమేవ సచ్ఛబ్దవాచ్యం బ్రహ్మభవత్ , తద్వ్యతిరేకేణాభావాన్నామరూపవికారస్య, తస్మాత్ తత్ బ్రహ్మ సత్యమిత్యాచక్షతే బ్రహ్మవిదః . అస్తి నాస్తీత్యనుప్రశ్నః ప్రకృతః ; తస్య ప్రతివచనవిషయే ఏతదుక్తం - 'ఆత్మాకామయత బహు స్యాం' ఇతి . స యథాకామం చ ఆకాశాదికార్యం సత్త్యాదిలక్షణం సృష్ట్వా తదనుప్రవిశ్య పశ్యఞ్ఛృణ్వన్మన్వానో విజానన్ బహ్వభవత్ ; తస్మాత్ తదేవేదమాకాశాదికారణం కార్యస్థం పరమే వ్యోమన్ హృదయగుహాయాం నిహితం తత్ప్రత్యయావభాసవిశేషేణోపలభ్యమానమస్తీత్యేవం విజానీయాదిత్యుక్తం భవతి . తత్ ఏతస్మిన్నర్థే బ్రాహ్మణోక్తే ఏషః శ్లోకః మంత్రః భవతి . యథా పూర్వేషు అన్నమయాద్యాత్మప్రకాశకాః పంచస్వపి, ఏవం సర్వాంతరతమాత్మాస్తిత్వప్రకాశకోఽపి మంత్రః కార్యద్వారేణ భవతి ..

.. ఇతి షష్ఠానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'సః' అతడు 'అసన్ ఏవ' అంటే లేనివాడే, అనగా ఉనికి లేనివాని వలె, 'భవతి' అవుతాడు. అంటే, ఎలాగైతే అవస్తువుకు ఏ పురుషార్థంతోనూ సంబంధం లేదో, అదేవిధంగా ఎవడైతే ఏ పురుషార్థంతోనూ (ముక్తి మొదలైనవాటితో) ముడిపడి ఉండడో అతడు ఉనికిని కోల్పోతాడని అభిప్రాయం. ఎవరతడు? ఎవడు 'అసత్' ఉనికి లేనిది, 'బ్రహ్మ ఇతి' బ్రహ్మ అని, 'వేద చేత్' తెలుసుకొంటాడో, వాడు. ఇందుకు విరుద్ధంగా, సర్వ వికల్పాలకు ఆధారమైనట్టిది, సర్వ ప్రవృత్తులకు బీజమైనట్టిది, ఎటువంటి విశేషణాలు లేనట్టిది అయిన, 'బ్రహ్మ' బ్రహ్మ, 'అస్తి ఇతి' ఉన్నదిగా, 'వేద చేత్' తెలుసుకొంటే. అది లేదనే అనుమానం మళ్ళీ ఎందుకు? (అనుమానం ఎందుకు వస్తుందంటే) బ్రహ్మ అన్ని వ్యవహారాలకు అతీతమైనది కాబట్టి. వ్యవహార విషయం ఉన్నదాన్ని, వాక్కు చేత తెలియబడే దానినే ఉనికి ఉన్నదానిగా బుద్ధి భావిస్తుంది. దానికి విపరీతంగా, వ్యవహారానికి అతీతమైనదానిని ఉనికి లేనిదిగా బుద్ధి ప్రతిపాదిస్తుంది. ఘటం అనేది వ్యవహరించే వస్తువుగా గ్రహింపబడుతున్నందున అది సత్ అని, దానికి వ్యతిరేకమైనది (వస్తువుగా వ్యవరించలేనిది) అసత్ అనేది లోక ప్రసిద్ధమైన విషయం. ఆ విధంగా, అదే రీతిలో ఇక్కడ కూడా బ్రహ్మ ఉనికి లేనిదా అనే అనుమానం రేకెత్తుతోంది. అందుకనే 'అస్తి బ్రహ్మేతి చేద్వేద' అని అంటున్నారు. మరైతే, బ్రహ్మను ఉన్నదిగా తెలుసుకొంటే ఏమవుతుంది? దానికి సమాధానం ఇలా ఇస్తున్నారు. 'ఏనమ్' ఈ విధంగా దీనిని, 'విదుః' జ్ఞానులు, 'సన్తమ్' ఉన్నదిగా, పరమార్థ సత్యమైన బ్రహ్మస్వరూపమైన ఆత్మగా తెలిసివారై, 'తతః' అస్తిత్వాన్ని తెలుసుకొనడం చేత, వారు (ఆ జ్ఞానులు) ఇతరులచే బ్రహ్మముగానే భావింపదగినవారు అవుతారు అని అభిప్రాయం. లేదా (మరొక అర్థం ఏమంటే) బ్రహ్మము లేదని ఎవడైనా భావిస్తే, వానికి నమ్మకం లేనందువల్ల, ధర్మమార్గమైన వర్ణాశ్రమాది వ్యవస్థలన్నీ బూటకమని (లేనివని) ప్రతిపాదించి, ఆ విధానంలో చెప్పిన బ్రహ్మ గురించిన ప్రతిపాదనను తిరస్కరిస్తాడు. కాబట్టి, ఈ నాస్తికుడిని 'అసత్' అధర్మపరుడని లోకంలో అంటారు. అలాంటి వానికి విరుద్ధంగా, బ్రహ్మం ఉన్నదని తెలిసిన వాడు, ఆ బ్రహ్మ ప్రతిపాదనకు గల హేతువైన వర్ణాశ్రమాది వ్యవస్థా లక్షణమైన సన్మార్గాన్ని శ్రద్ధగా యథావిధిగా పాటించి ప్రతిపాదిస్తాడు. 'తతః' అందుచేత, 'విదుః' సాధువులు, 'ఏనమ్' దీనిని, 'సన్తమ్' సన్మార్గమని భావించి ఆచరిస్తారు. కాబట్టి, బ్రహ్మ అస్తిత్వమే అంగీకరించవలసిన విషయమని ఈ వాక్యానికి అర్థం.

'తస్య పూర్వస్య' ముందు చెప్పిన దానికి, అంటే విజ్ఞానమయకోశానికి, 'ఏషః ఏవ' ఇదియే, 'శారీర ఆత్మా' శరీరంలో ఉన్న ఆత్మ. ఏది అది? 'యః ఏషః' ఏది ఇదియో అది, అంటే ఆనందమయమైన ఆత్మ. ఈ ఆత్మ గురించి లేదనే అనుమానం లేదు. కాని, ఏ విశేషణాలు లేనటువంటిది, సర్వ సామాన్యమైనటువంటి అయినట్టి బ్రహ్మము యొక్క ఉనికి గురించి అనుమానం కలగడం సమంజసమే. {బ్రహ్మం సర్వాన్ని వ్యాపించి యున్నది కాబట్టి, దాని ప్రయోజనం ప్రతిక్షణం తెలియబడాలి. కాని నిజానికి అలా లేదు. కాబట్టి, దాని అస్తిత్వం ప్రశ్నించతగినదే. కాని, ఆనందమయమైన ఆత్మ విషయంలో ఈ విధమైన సందేహం లేదు. కాబట్టి, ముందు శ్లోకంలో చెప్పినది ఆనందమయకోశం గురించి కాదు. – స్వామి గంభీరానంద}. 'అతః' కాబట్టి, 'అథ' తరువాత, ఇవి 'అనుప్రశ్నః' – 'ప్రశ్నః' అనగా శ్రోత అయిన శిష్యుని ప్రశ్నలు మరియు 'అను' అంటే తరువాత, అంటే గురువు బోధించిన పిమ్మట కలిగే ప్రశ్నలను 'అనుప్రశ్నః' అంటారు. ఆకాశాదులకు కారణమైన బ్రహ్మ, జ్ఞానికి మరియు అజ్ఞానికి సమానమే. కాబట్టి, అజ్ఞాని కూడా బ్రహ్మమును పొందుతాడనే సంశయం కలిగే అవకాశముంది. 'ఉత' మరి, 'కః చన అవిద్వాన్' అవిద్యాపరుడు లేదా అజ్ఞాని ఎవరైనా కూడా, 'ప్రేత్య' ఇక్కడ నుండి వీడి, 'అముమ్ లోకమ్' ఆ లోకాన్ని, అంటే ఆత్మను, 'గచ్ఛతి' చేరుతాడా? 'అనుప్రశ్నా' అన్నది బహువచనం కాబట్టి 'లేదా చేరలేడా?' అన్న రెండవ ప్రశ్నను కూడా గ్రహించాలి. మిగిలిన ప్రశ్నలు రెండూ జ్ఞానికి సంబంధించినవి. బ్రహ్మ అందరికీ సామాన్యమైనదైనప్పటికీ అవిద్వాంసుడు చేరలేకపోతే, అపుడు విద్వాంసుడు కూడా బ్రహ్మాన్ని పొందటంలో (పొందుతాడో లేదో అనే) సందేహం కలగవచ్చు. అందుకని, విద్వాంసుని గురించి 'ఆహో విద్వానముం లోకం ప్రేత్య కశ్చిత్సమశ్నుతా ఉ' అని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ 'సమశ్నుతా ఉ' అన్నదాంట్లో చివరి పదమైన 'ఉ'కారాన్ని మరియు ముందుపదంలోని చివరి దీర్ఘ 'త'కారాన్ని కలిపి 'ఆహో' అన్న మొదటిపదానికి ముందు చేర్చి 'ఉత ఆహో విద్వాన్....' అని ప్రశ్న. అంటే, జ్ఞాని బ్రహ్మవిదుడైనప్పటికీ ఇక్కడి నుండి వీడి ఆ లోకాన్ని పొందుతాడా? 'సమశ్నుతే ఉ' అని ఉండాల్సి ఉండగా, 'అ'కార 'ఏ'కారాలు ఆదేశమయి 'య'కారం లోపిస్తే, 'అ'కారం ప్లుతమై 'సమశ్నుతా^{3} ఉ' అనే పదం ఏర్పడుతుంది. విద్వాంసుడు ఆలోకాన్ని పొందుతాడా లేక అవిద్వాంసుని వలె పొందలేడా అనేది మరొక ప్రశ్న. విద్వాంసుని గురించి లేదా అవిద్వాంసుని గురించి రెండే ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. బహువచనం దాని నుండి ఉత్పన్నమయ్యే ఇతర అనుబంధ ప్రశ్నలను సూచిస్తోంది. 'అసద్ బ్రహ్మేతి వేద చేత్' (బ్రహ్మమును లేనిదిగా తెలిసినట్లైతే), 'అస్తి బ్రహ్మేతి చేద్వేద' (బ్రహ్మ ఉన్నదని తెలిసినట్లైతే) అన్న వాక్యాలను విన్నమీదట బ్రహ్మ ఉన్నదియా? లేనిదియా? అనే సంశయం కలుగుతుంది. గురువు బోధించిన దానిని అర్థం చేసుకొన్న తర్వాత ఉదయించే మొదటి ప్రశ్న, 'బ్రహ్మము ఉన్నదియా? లేనిదియా?' అని. బ్రహ్మకు ఏ పక్షపాతం లేనందువలన, అవిద్వాంసుడు దానిని చేరతాడా చేరలేడా అనేది రెండవ ప్రశ్న. బ్రహ్మ సర్వులకు సమానమే అయినప్పటికీ, దానిని పొందలేకపోవడం అనేది అజ్ఞాని విషయంలో ఎంత సంశయాత్మకమో, జ్ఞాని విషయంలో కూడా అంతే సంశయాత్మకం. అందుచేత, 'జ్ఞాని దానిని పొందుతాడా? పొందలేడా?' అన్నది మూడవ ప్రశ్న. ఈ ప్రశ్నలకు సమాధానంగా తరువాతి పాఠం చెప్పబడుతోంది. (అజ్ఞాని బ్రహ్మను పొందలేనప్పుడు జ్ఞాని మాత్రం బ్రహ్మను పొందుతాడని ఎలా చెప్తారు? – సాయన భాష్యం).

మొదట (బ్రహ్మ యొక్క) అస్తిత్వాన్ని గురించి ప్రస్తావిస్తున్నారు. 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అన్నదాంట్లో సత్యత్వమంటే ఏమిటో వివరించాల్సి ఉన్నది కాబట్టి ఇలా చెప్తున్నారు. (ఛాం.ఉ. 6-2-1 లో చెప్పినదానికి అనుగుణంగా) 'సత్ ఏవ సత్యమ్' అని చెప్పబడింది కాబట్టి, బ్రహ్మ యొక్క ఉనికియే (సత్ యే) దాని సత్యత్వం అని అంటారు. అందుచేత, సత్ అని నిర్ధారణ చేస్తే దాని సత్యత్వాన్ని చెప్పినట్లే. ఈ పాఠం అటువంటి అర్థాన్నిస్తోందని చెప్పడమెలా? పదాల ధోరణి ద్వారా (అలా చెప్పవచ్చు). 'తత్సత్యమిత్యాచక్షతే' (తై.ఉ. 2-6-1) 'యదేష ఆకాశ ఆనందో న స్యాత్' (తై.ఉ. 2-7-1) వంటి వాక్యాలు కూడా చెప్పబోతున్నారు కాబట్టి.

అభ్యంతరం - ఇక్కడ బ్రహ్మమనేది లేనిది అన్న సందేహం ప్రస్తావించబడుతోంది. ఎందుకంటే, కుండ వంటి ప్రత్యేకమైన విశేషణాలు కలవాటిని ఉన్నవిగా (సత్ గా) భావిస్తాం. కుందేటికొమ్ము వంటి లేనివాటిని లేనివిగా భావిస్తాం. బ్రహ్మను ఆ విధంగా ఉన్నట్టిదిగా గ్రహించలేం. ప్రత్యేకించిన విశేషణాలేవీ బ్రహ్మకు లేవు కాబట్టి, బ్రహ్మం లేనిదియే (అసత్ యే) అవుతుంది.

సమాధానం - ఆకాశాదులకు బ్రహ్మ కారణం కాబట్టి బ్రహ్మ లేనిది అని అనడం కుదరదు. ఎందువల్లనంటే, ఆకాశాది సర్వస్వమూ బ్రహ్మకారణంగానే ఉద్భవిస్తున్నాయి కాబట్టి. కుండకు మట్టి, మొక్కకు బీజం కారణమైనట్లుగా, దేని నుండైతే ఉద్భవించిందో అది ఉన్నదియే అని లోకదృష్టి. కాబట్టి ఆకాశాదులకు కారణమైన బ్రహ్మ ఉన్నదియే అవుతుంది. లోకంలో అసత్ నుండి పుట్టిన కార్యమేదీ ఉండదు. నామము, రూపము మొదలైన కార్యాలు అసత్ నుండి పుట్టేవే అయితే, అవి నిజం కాదు కాబట్టి వాటిని గ్రహించగలగటం అనేది ఉండదు. కాని, నిజానికి వాటిని గ్రహించ గలుగుతూనే ఉన్నాం. (అంటే, అవి అసత్ నుండి పుట్టడం లేదు). కాబట్టి, బ్రహ్మ ఉన్నదియే. ఏదైనా కార్యం అసత్ నుండి ఉద్భవించినట్లుగా గ్రహించినప్పటికీ, అవి అసత్ లోనే ఉండిపోతాయి. కాని, అలా జరగటం లేదు. కాబట్టి, బ్రహ్మ ఉన్నదియే. దీని గురించి మరొక శ్రుతి 'కథమసతః సజ్జాయేత' (ఛా.ఉ. 6-2-1) అంటూ అసత్ నుండి సత్ జనించడం హేతురీత్యా అసంభవమని సూచన చేస్తోంది. కాబట్టి, బ్రహ్మ సత్ అన్నదియే (అంటే ఉన్నదియే) సమంజసమైనది.

అభ్యంతరం - అయితే మట్టి, బీజం లాగా కారణం అయినందున బ్రహ్మ అచేతనం అవుతుంది కదా?

సమాధానం - కాదు. ఎందువల్లనంటే కోరుకొనే సమర్థత కలిగినది కాబట్టి. లోకంలో అచేతనానికి కోరుకోగల సమర్థత కలగడం అనేది ఉండదు. నిజానికి బ్రహ్మ సర్వజ్ఞత్వం కలిగినదని గతంలో చెప్పేయున్నాం. కాబట్టి, బ్రహ్మకు కోరుకోగల సమర్థత ఉండటం సమంజసమే.

అభ్యంతరం - బ్రహ్మకు కోరుకోగల సమర్థత ఉన్నది కాబట్టి మన లాగానే బ్రహ్మకు కూడా కోరికలుంటాయా?

సమాధానం - కాదు. ఎందుకంటే అది స్వతంత్రత కలది కాబట్టి. కోరికలు మొదలైన దోషాలు ఏ విధంగా ఇతరులను మోహానికి గురిచేస్తాయో, ఆ విధంగా బ్రహ్మ విషయంలో కోరికలు ప్రవర్తించవు. మరైతే ఇవేంటి? (బ్రహ్మ యొక్క కోరికలంటున్నారు, ఇవేంటి?). అవి సత్యము మరియు జ్ఞానములనే లక్షణాలు. అవి బ్రహ్మతో ఏకత్వమున్నవైనందున శుద్ధమైనవి. {మాయపై ప్రతిఫలించిన బ్రహ్మమే విశ్వం యొక్క ఉపాదాన కారణం మరియు మాయ యొక్క పరిణామాలైన కోర్కెలను బ్రహ్మం కలిగి ఉంటుంది. కాని, ఈ పరిణామాలు, అవిద్యాదిదోషములు లేని చేతనత్వాన్ని వ్యాపించియున్నందు చేత, అవి సత్యము మరియు జ్ఞానానికి భిన్నంగా

గుర్తించబడవు. అవి, బ్రహ్మకు భిన్నం కానివైనందున, అధర్మాదుల సంపర్కం లేనందుచేత, శుద్ధమైనవి. – ఆనందగిరి టీక}. అవి బ్రహ్మను ప్రవర్తింప చేయలేవు. కాని బ్రహ్మ వాటిని, ప్రాణుల కర్మఫలాలకు అనుగుణంగా, ప్రవర్తింప చేస్తుంది. కాబట్టి కోరికలనుండి బ్రహ్మకు స్వాతంత్ర్యమున్నది (కోరికలనుండి స్వేచ్ఛకలిగినది లేదా కోరికలపై ఆధారపడి లేనిది). అందుచేత బ్రహ్మ కోరికలు లేనిది. ఇతర సాధనాలపై ఆధారపడటం అనేది బ్రహ్మకు లేదు అన్న దానిని బట్టి కూడా బ్రహ్మ కోరికలు లేనిదని గ్రహించవచ్చు. ఎలాగైతే ఆత్మభూతులు కాని ఇతరులు ధర్మాదుల నిమిత్తంగా కలిగే కోరికలను సాధించేందుకు ఆత్మకు వ్యతిరేకమైన కార్యకరణ సాధనాలపై ఆధారపడతారో, ఆ విధంగా బ్రహ్మము ఇతర సాధనాలపై ఆధారపడదు. మరి అవి (ఆ కోరికలు బ్రహ్మలో) ఎలా ఉంటాయి? అవి (ఆ కోరికలు) దానికి (బ్రహ్మమునకు) వేరుకాదు. {కోరికల వాసనలు కలిగిన మాయకు అధ్యారోపణం ద్వారా బ్రహ్మంతో ఐక్యత కలదు కాబట్టి, మాయ యొక్క పరిణామాలైన కోరికలకు కూడా బ్రహ్మతో ఐక్యత్వం ఉంటుంది. అందుచేత, (బ్రహ్మలో కోరికలుంటాయని చెప్పడానికి) భౌతిక దేహాదుల అవసరం ఉండదు. – ఆనందగిరి టీక}. ఈ సత్యాన్నే 'సః అకామయత' అని ప్రకటిస్తున్నారు. 'సః' దేనినుండి ఆకాశాదులు ఉత్పన్నమైనాయో ఆ ఆత్మ, 'అకామయత' కోరికగలదైనది. ఏవిధంగా (కోరుకొన్నది)? 'బహు స్యామ్' – 'బహు' అనేకం, 'స్యామ్' అగుదును (అని కోరుకొన్నది).

<u>**అభ్యంతరం –**</u> ఒకటి వేరొకదానిలో ప్రవేశించకుండా అనేకం ఎలా అవుతుంది?

<u>**సమాధానం -**</u> 'ప్రజాయేయ' అంటే ఉత్పత్తిచేత అని చెప్పారు. అనేకం అంటే ఇక్కడ పుత్రోత్పత్తిలాగా బాహ్యంగా మరొకటిగా ఉద్భవించడం కాదు. మరెలాగ? ఆత్మలోనే అవ్యక్తంగా ఉన్న నామ రూపాలను అభివ్యక్తం చేయడం. ఎప్పుడైతే నామ రూపాలు, వాటి ఆంతరిక స్వభావాన్ని ఆత్మగా పొంది అన్ని అవస్థలద్వారా పరిణామం చెంది, దేశ కాలాలలో బ్రహ్మకు అభిన్నమై, అప్పటివరకు ఆత్మయందు అవ్యక్తంగా ఉన్నటువంటివి, వ్యక్తమైనప్పుడు, ఆ నామ రూపముల పరిణామములే అనేకములైన బ్రహ్మముగా కన్పడుతాయి. అవయవ విభాగం లేని బ్రహ్మమునకు బహుత్వాన్ని లేదా అల్పత్వాన్ని ప్రతిపాదించడానికి (ఇంతకంటే భిన్నమైన) వేరొక విధానం లేదు. ఆకాశానికి బాహ్యకారణాలచే అల్పత్వం మరియు అనేకత్వం ఏర్పడినట్లుగా, బ్రహ్మమునకు అల్పత్వం మరియు అనేకత్వాలు కలుగుతున్నాయి. ఆత్మకు భిన్నంగా సూక్ష్మమైన, పరిచ్ఛిన్నమైన, సుదూరమైన మరియు దేశ కాలాదులచే వేరుచేయబడిన అనాత్మ వస్తువు గతంలోనూ వర్తమానంలోనూ లేదు భవిష్యత్తులోనూ ఉండబోదు. అందుచేత, బ్రహ్మము వల్లనే నామరూపాలు సర్వావస్థలలోనూ ఆత్మవంతములు (ఆత్మ గలవి) అవుతాయి కాని, బ్రహ్మమునకు వాటితో తాదాత్మ్యం ఉండదు. బ్రహ్మము లేకపోతే వాటికి అస్తిత్వం ఉండదు కాబట్టి వాటిని బ్రహ్మమనే ప్రస్తావిస్తారు. ఈ రెండు ఉపాధులచే (నామము మరియు రూపములచే) పరిమితమైన బ్రహ్మము జ్ఞాతృ, జ్ఞేయ, జ్ఞాన శబ్దార్థాదులచే సూచించబడే అన్ని వ్యవహారాలలో భాగమౌతుంది.

ఆ ఆత్మ ఆవిధంగా కోరుకొని తపాన్ని ఆచరించాడు. 'తప' అనగా ఆలోచన లేదా జ్ఞానం అని 'యస్య జ్ఞానమయం తపః' (ము.ఉ. 1-1-8) వేరొక శృతిచే చెప్పబడింది. ఆప్తకాముడైనందున (కోరికలన్నీ తీరియున్నందున) ఇతర తపములని అర్థం చేసుకోరాదు. అటువంటి తపాన్ని అంటే ఆలోచనను చేశాడని అర్థం. సృజించదగిన జగత్తు విషయమై ఆలోచనలను తనలోతాను చేశాడని గ్రహించాలి. 'సః' అతడు ఆవిధంగా

‘తపః తప్త్వా’ ఆలోచించిన మీదట, ప్రాణుల కర్మలు మొదలైన వాటికి అనుగుణంగా, ‘ఇదమ్ సర్వమ్ జగత్’ దేశ కాలాలలో సమస్త ప్రాణులకు అన్ని అవస్థలలోనూ అనుభవమౌతున్న నామ రూపాలన్నింటినీ, ‘యదిదమ్ కిఞ్చ’ అదే స్వభావం కల ఇతరాలన్నింటినీ, ‘అసృజత’ సృష్టించాడు. ‘తత్’ ఈ జగత్తును, ‘సృష్ట్వా’ సృష్టించిన మీదట, ఏమి చేశాడో చెప్తున్నారు. ‘తదేవ’ సృష్టించిన జగత్తునే, ‘అనుప్రావిశత్’ ప్రవేశించాడు.

ఈ సందర్భంలో, ఎలా ప్రవేశించాడు అన్నది ఆలోచించవలసిన విషయం. సృష్టి కర్త తానుగానే ప్రవేశించాడా లేక వేరేవిధంగానా? ఏది హేతుబద్ధం?

కుహనా వేదాంతి – ‘క్త్వా’ అన్న అంత్యప్రత్యయాన్ని ఉపయోగించడం చేత, ఎవడైతే సృష్టించాడో అతడే ప్రవేశించాడని గ్రహించాలి.

అభ్యంతరం - అది సమంజసం కాదు. ఎందుకంటే, బ్రహ్మ మట్టిలాగా కారణం అవడం చేత మరియు కారణం కార్యంగా పరిణమిస్తుంది కాబట్టి, బ్రహ్మవలన కలిగే కార్యములు బ్రహ్మకు అభిన్నంకావు. అందుచేత, కార్యం ఏర్పడిన తర్వాత అంతకు ముందు ఆ కార్యంలో లేని వేరొక దానివలె కారణం ఆ కార్యంలో (కొత్తగా) ప్రవేశించింది అనటం యుక్తం కాదు. మట్టి కుండగా పరిణామం చెందిన తర్వాత, ఆ కుండలో వేరేవిధంగా మట్టి చేరడం అనేది ఖచ్చితంగా కుదరదు.

కుహనా వేదాంతి – దుమ్ము రూపంలో మట్టి, కుండలో ప్రవేశించిన విధంగా, ఆత్మ నామరూపాలలో ఏదోవిధంగా ప్రవేశించవచ్చు. ఇది ‘అనేన జీవేనాత్మనానుప్రవిశ్య’ (ఛా.ఉ. 6-3-2) అన్న శ్రుతివాక్యానికి అనుగుణంగా ఉంది కూడా.

అభ్యంతరం - బ్రహ్మ అనేది ఒక్కటే కాబట్టి, ఇది సరికాదు. మట్టి విషయంలో, మట్టి అనేకంగానూ వివిధ భాగాలుగానూ ఉంటుంది కాబట్టి మరియు మట్టిలో దుమ్ము ప్రవేశించేందుకు జాగా ఉంటుంది కాబట్టి, దుమ్ము రూపంలో మట్టి కుండలో ప్రవేశించవచ్చు, కాని ఆత్మ ఏకమైయుండి అవయవవిభాగాలు లేనిదైనందున ప్రవేశించదగిన భాగం లేనిదైనందున, అందులో ప్రవేశించడమనేది ఉత్పన్నంకాదు.

కుహనా వేదాంతి – మరైతే ఏవిధంగా ప్రవేశిస్తుంది? శ్రుతి ‘తదేవానుప్రావిశత్’ అని అన్నది కాబట్టి ప్రవేశమనేది యుక్తమే (అయి ఉండాలి). అలాంటప్పుడు, బ్రహ్మము అవయవములు కలిగినదై యుండాలి. అవయవములుంటే నోటిలో చేయి ప్రవేశించినట్లు, నామ రూప కార్యాలలో బ్రహ్మ ప్రవేశిస్తుందని భావించడం సరైనదే.

అభ్యంతరం - అక్కడ శూన్య ప్రదేశమే లేదు కనుక, అది సరికాదు. బ్రహ్మము కార్యముగా పరిణమించిన మీదట, నామరూపకార్యములు కాకుండా జీవాత్మగా అది ప్రవేశించదగిన వేరే శూన్యప్రదేశం ఏదీ ఉండదు. కారణంలోనే ప్రవేశిస్తుందంటే, కుండ మట్టిలోకలిసి కుండత్వాన్ని కోల్పోయినట్లుగా, జీవాత్మ అనే భావాన్ని విడనాడాలి. కాబట్టి, ‘తదేవానుప్రావిశత్’ అంటే కారణంలోనే ప్రవేశించడమని వ్యాఖ్యానించడం కుదరదు.

కుహనా వేదాంతి – (ఆ కార్యంలో కాకపోతే) వేరొక కార్యంలో ప్రవేశించవచ్చు. ‘తదేవానుప్రావిశత్’ అంటే జీవాత్మరూపమైన కార్యం నామరూపాలుగా పరిణమించిన మరొక కార్యంలో ప్రవేశించవచ్చు.

అభ్యంతరం - కాదు. ఎందుకంటే, కుండ మరొక కుండలో కలిసిపోదు కాబట్టి, విరోధమేర్పడుతుంది. మరింకా, ఈ వాదన, జీవాత్మకు మరియు నామరూపాలకు కల భేదాలను చెప్పే శ్రుతి వాక్యాలతో విభేదిస్తుంది

కాబట్టి. ఆత్మ నామరూపాలతో లయమైపోతే మోక్షం సంభవమే కాదు. దేనినుండి విముక్తం కావాలని ప్రయత్నించేది, దానిలో విలీనం కావడం సహేతుకం కాదు. బంధింపబడిన దొంగకు స్వేచ్ఛ, సంకెళ్ళతో కలిసి పోవడం వల్ల లభించదు.

కుహనా వేదాంతి – బ్రహ్మ రెండు భాగాలుగా, అంటే అంతరంగా ఒకటి బాహ్యంగా మరొకటిగా పరిణమించిందనుకొంటే? అదియే, ఆ కారణ బ్రహ్మయే, శరీరాదుల ఆధారంగానూ మరియు లోపలి జీవాత్మగానూ పరిణమిస్తుందనుకొంటే?

అభ్యంతరం - కాదు. బాహ్యంలో ఉన్నదానికి మాత్రమే ప్రవేశం ఉంటుంది. సహజంగా ఒకటి మరొకదానిలో అంతర్భాగమైనప్పుడు, ఆ అంతర్భాగమైనది దానిలో ప్రవేశిస్తుంది అనడం సరికాదు. ప్రవేశం కేవలం బాహ్యంలోని దాని విషయమే. ఎందుకంటే 'ప్రవేశ' అన్న పదం ఆ విధమైన అర్థాన్నే స్ఫురింపచేస్తోంది. ఉదాహరణకు 'అతడు గృహాన్ని నిర్మించి అందులో ప్రవేశించాడు' అన్నట్లుగా.

కుహనా వేదాంతి – సూర్యుడు నీటిలో ప్రతిఫలించినట్లుగా, ప్రవేశిస్తుందనుకొంటే?

అభ్యంతరం - కాదు. ఎందుకంటే, బ్రహ్మము అపరిచ్ఛిన్నమైనది మరియు అమూర్తము అంటే రూపంలేనిది. నీటిపై సూర్యుడు ప్రతిబింబించిన విధంగా, పరిమితమైనది మరియు రూపురేఖలు కల వస్తువు పారదర్శకమైన మరొక వస్తువు మీద ప్రతిబింబిస్తుంది. కాని, ఆత్మకు నిర్దిష్టమైన రూపం లేనందుచేత ప్రతిబింబించడం కుదరదు. మరింకా, ఆకాశాదులకు కారణమైన ఆత్మ సర్వవ్యాపకమైనందున మరియు ఆత్మకు సంబంధం లేకుండా దాని ప్రతిబింబాన్ని ధరించే వేరొక వస్తువేదీ లేనందువల్ల, ఆత్మ ప్రతిబింబ రూపంగా ప్రవేశించడమనేది సంభవించదు. అందుచేత, ప్రవేశమనేది ఏదీ లేదు. (కాబట్టి) 'తదేవానుప్రావిశత్' అన్న శ్రుతి వాక్యానికి వేరొక విధమైన వ్యాఖ్యానమేదీ లభించడం లేదు. మనకు అతీంద్రియమైన విజ్ఞానాన్ని కలిగించే నిమిత్తం శ్రుతి ఈ వాక్యాన్ని చెప్పింది కాని, ప్రయత్నశీలురు కూడా ఈ వాక్యం ద్వారా విజ్ఞానాన్ని గ్రహించలేకున్నారు. అందుచేత, 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' అన్న వాక్యం సరియైన అర్థాన్నివ్వడం లేదు కాబట్టి, దీనిని విస్మరించడం మంచిది.

వేదాంతి సమాధానం – కాదు (ఆ వాక్యాన్ని విస్మరించాల్సిన అవసరం లేదు). వాక్యం వేరొక అర్థాన్ని ప్రకటిస్తున్నప్పుడు, ఈ అసందర్భమైన చర్చ ఎందుకు? 'బ్రహ్మవిదాప్నోతి పరం' (తై.ఉ. 2-1-1) 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' (తై.ఉ. 2-1-1) 'యో వేద నిహితం గుహాయాం' (తై.ఉ. 2-1-1) అని శ్రుతి వాక్యాల ద్వారా ప్రస్తుతం విచారణ చేస్తున్న విషయమే, ఈ వాక్యం స్ఫురింపచేసే మరొక అర్థం. దానిని గుర్తుచేసుకోవాలి. అదియే బ్రహ్మను గురించి తెలుసుకోవలసిన విజ్ఞానం. అదియే ప్రస్తుతం విచారణ చేయబడుతున్న విషయం. బ్రహ్మతత్త్వాన్ని గురించిన విజ్ఞానాన్ని తెలిపేందుకే దాని కార్యాలైన ఆకాశాదులతో మొదలుపెట్టి అన్నమయాదుల వరకు వివరించారు. మొట్టమొదటగా బ్రహ్మజ్ఞానంతో విషయప్రస్తావనను ప్రారంభించారు. అందులో అన్నమయాత్మకు లోపల వేరొక ప్రాణమయ ఆత్మ, దానిలోపల మనోమయ విజ్ఞానమయమని ఆవిధంగా వివిధ స్థాయిలలో ఆత్మ విజ్ఞాన గుహలో ప్రవేశపెట్టబడింది. అక్కడ కూడా ఆనందమయంతో విశేషితమైన ఆత్మను ప్రతిపాదించారు. ఆ తరువాత, పరమానందమయమైన ఆత్మ గురించి అవగాహన కలిగిందనడానికి సూచకంగా, ఈ హృదయ కుహరంలోనే, ప్రవృద్ధమై ఆనందంగా పరిణమించిన ఆత్మను

తెలుసుకోవాలి. అదియే (ఆ ఆనందంగా పరిణమించిన ఆత్మయే) బ్రహ్మ, స్థిరత్వాన్నిచ్చే తోక. అది సర్వ వికల్పాలకు ఆధారమైనది, ఏ వికల్పములు లేనిది. ఈ అభిప్రాయంతోనే ఆత్మ ప్రవేశం భావించబడింది. బ్రహ్మకు ఎటువంటి విశేషణాలు లేనందుచేత, దానిని వేరెక్కడా అనుభూతి చెందడం (గుర్తించడం) సంభవంకాదు. రాహువు గురించిన జ్ఞానం, దానికి సూర్య చంద్రులతో గల సంబంధం వల్ల, గ్రహించబడినట్లుగా, వస్తువు యొక్క జ్ఞానం దాని విశేషాల సంబంధంపైన ఆధారపడియుండటం చూస్తున్నాం. అదే విధంగా, ఆత్మకు అంతఃకరణమనే గుహతో సంబంధం కారణంగా బ్రహ్మగురించిన జ్ఞానం కలుగుతుంది. ఎందుకంటే, అంతఃకరణం (ఆత్మకు) అత్యంత సమీపంలోనిది మరియు ప్రతిభాసించేది కాబట్టి. కుండ మొదలైన వాటిని కాంతితో సంపర్కం కలగడం వల్ల చూస్తున్న విధంగా, బుద్ధిప్రత్యయం యొక్క సంపర్కంచేత ఆత్మ అనుభవమౌతుంది. {ఒక వస్తువుతో అంతఃకరణం సంపర్కాన్ని పొందినప్పుడు మాత్రమే ఆవస్తువు విజ్ఞానదీప్తి చేత ప్రకటనమౌతుంది. లేకుంటే ప్రకటనం కాదు. ప్రతిఫలనాన్ని కలిగించే మాధ్యమం పారదర్శకంగా ఉన్నప్పుడు మాత్రమే ప్రతిబింబాన్ని సమర్థవంతంగా గ్రహించగలదు. బుద్ధి మాత్రమే ఆత్మను అత్యుత్తమంగా ప్రతిబింబించ గలదు. మరింకా, కాంతి మరియు చీకటి రెండూ అచేతనాలైనప్పటికీ, కాంతి చీకటిని తొలగించగలదు. అదేవిధంగా, నిశ్చయాత్మకమైన బుద్ధి మరియు అజ్ఞానమూ రెండూ జడములైనప్పటికీ, బుద్ధి అజ్ఞానాన్ని తొలగిస్తుంది. బుద్ధి బ్రహ్మమును ఒక వస్తువుగా చూపజాలదు. – స్వామి గంభీరానంద}. కాబట్టి, ఆత్మ దాని అనుభవానికి కారణమైన బుద్ధి యొక్క గుహలో ఉన్నదని అనడం సందర్భోచితమే అవుతుంది. అయితే, ఆ సమాచారాన్ని విపులంగా చెప్పే ప్రయత్నం చేస్తూ, అదే అభిప్రాయాన్ని మరొక మారు ప్రస్తుత పాఠంలో 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' అని చెప్పడం జరిగింది. 'తత్' ఆకాశాదులకు కారణమైన ఆ బ్రహ్మమే, 'సృష్ట్వా' కార్యాన్ని సృజించిన తర్వాత, ఆ సృష్టిలో ప్రవేశించిందా అన్నట్లుగా బుద్ధియొక్క గుహలోపల, ద్రష్టృ (చూచేది) శ్రోతృ (వినేది) మంతృ (ఆలోచించేది) విజ్ఞాతృ (తెలుసుకొనేది) వంటి విశిష్ట ధర్మాలు కలదిగా అనుభవమౌతోంది. అదియే దాని ప్రవేశం. కాబట్టి, ఈ పరిణామానికి కారణమైన బ్రహ్మ (అస్తి) ఉన్నది. తదనుసారంగా, అది ఉన్నది కాబట్టే అలా అనుభవానికి వస్తోంది.

సృష్టిలో ప్రవేశించిన తర్వాత అది ఏం చేస్తుంది? 'సత్ చ' మూర్తమైనదిగా (రూపమున్నదిగా) మరియు, 'త్యత్ చ' అమూర్తమైనదిగా (రూపం లేనిదిగా) కూడా, 'అభవత్' పరిణమిస్తుంది. ఆత్మలో అవ్యక్త స్థితిలో నామరూపాలుగా ఉన్నట్టి ఈ మూర్త మరియు అమూర్తములు, ప్రత్యగాత్మచేత వ్యక్తపరుచబడుతాయి. అలా వ్యక్త పరుచబడి, రూపమున్నవిగానూ రూపంలేనివిగానూ తెలియబడుతున్నప్పటికీ (ఈ మూర్త, అమూర్తములు) దేశకాలాలలో ఆత్మనుండి వేరైనవి కావు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకునే, ఆత్మ ఈ రెండుగా పరిణమించింది అంటున్నారు. మరింకా, 'నిరుక్తమ్ చ అనిరుక్తమ్ చ' నిర్వచింపదగినదిగా మరియు నిర్వచింపలేనిదిగా కూడా (ఆత్మ పరిణామం చెందింది). ఇది అదియే అని ఒక వస్తువును దానికి సమానమైన జాతివస్తువులనుండి మరియు భిన్నమైన జాతివస్తువులనుండి విడదీసి, ఒక ప్రత్యేకమైన దేశానికి మరియు కాలానికి చెందినదిగా నిర్వచించడమే 'నిరుక్త'. దానికి వ్యతిరేకమైనది 'అనిరుక్త'. 'నిరుక్త' మరియు 'అనిరుక్త' కూడా మూర్త మరియు అమూర్తముల యొక్క విశేషణాలే. ఎలాగైతే మూర్తమంటే ప్రత్యక్షమైనదని మరియు అమూర్తమంటే పరోక్షమైనదని గ్రహిస్తామో అలాగే 'నిలయమ్ చ అనిలయమ్ చ' అంటే ఆశ్రయమైనది మరియు

ఆశ్రయంకానిదని అర్థం. 'నిలయన' అంటే గూడు, ఆశ్రయమిచ్చే వస్తువు. ఇది మూర్తమునకు ధర్మం. 'అనిలయన', అనాశ్రయమైన వస్తువు, (నిలయనకు) వ్యతిరేకమైనది. ఇది అమూర్తమునకు ధర్మం. పరోక్షత్వం, అనిర్వచనీయం మరియు అనాశ్రయత్వం అనేవి అమూర్తానికి ధర్మాలైనప్పటికీ, అవి వ్యక్తంతో (సృష్టింపబడినదానితో) సంబంధమున్నవే. ఎందుకంటే, వేదాలలో వాటిని సృష్టి తర్వాత కలిగినవిగా చెప్పారు కాబట్టి. ప్రాణశక్తి వంటివి 'త్యత్' లేదా అమూర్తములు కాబట్టి అవి అనిర్వచనీయములు మరియు అనాశ్రయములు కూడా. కాబట్టి అమూర్తానికి గల ఈ విశిష్టతలు అన్నీ, వ్యక్తమైన (సృజించిన) వాటికి సంబంధించినవే. 'విజ్ఞానమ్' అంటే చేతనత్వం. 'అవిజ్ఞానమ్' అంటే చేతనత్వం లేకపోవడం లేదా జడత్వం, రాయి వంటి వాటి లాగా. ఇక్కడ సందర్భాన్ని బట్టి 'సత్యమ్' అంటే వ్యావహారికమైన సత్యం మాత్రమే కాని పారమార్థికమైన సత్యం కాదని గ్రహించాలి, ఎందుకంటే, పారమార్థికమైన సత్యం అంటే బ్రహ్మ ఒక్కటే కాబట్టి. ఎండమావులతో పోల్చితే నీరు సత్యమనే విధంగా, ఇక్కడ ప్రస్తావిస్తున్న సత్యం సామాన్యంగా వాడుకలోనున్న అర్థంగా గ్రహించాలి. 'అనృతమ్' అంటే అసత్యం, సత్యానికి విరుద్ధమైనది. వీటన్నింటిగా (మూర్త, అమూర్త, నిరుక్త, అనిరుక్త, నిలయన, అనిలయన, విజ్ఞాన, అవిజ్ఞాన, సత్య, అసత్యాలుగా) 'అభవత్' పరిణమించింది ఏది? పారమార్థికమైన సత్యం. ఏమిటది మరి? అది బ్రహ్మ, ఎందుకంటే 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' అన్న ఏ వాక్య విచారణతో ప్రస్తుత అధ్యాయాన్ని ప్రారంభించామో ఆ బ్రహ్మయే. మూర్త అమూర్తముల యొక్క ధర్మాలైన 'సత్' 'త్యత్' మొదలుగా గల అన్ని విశేషణాలుగా, 'యత్ కిమ్ చ ఇదమ్' ఏ మినహాయింపు లేకుండా ఉన్న ఈ సర్వస్వమైన వికారాలన్నింటిగా సత్ శబ్దంచేత సూచించబడే ఒకే ఒక బ్రహ్మయే పరిణమించాడు కాబట్టి మరియు ఆ బ్రహ్మ తప్ప దానికి వ్యతిరేకమైన నామరూపాది వికారాలేవీ ఉండనందువల్ల, 'తత్' దానిని (ఆ బ్రహ్మమును) 'సత్యమితి' సత్యమని, 'ఆచక్షతే' (బ్రహ్మవిదులు) అంటారు.

గురువు ఉపదేశించిన తర్వాత శిష్యునికి బ్రహ్మ ఉన్నట్టిదా లేదా లేనట్టిదా అనే అనుబంధ ప్రశ్న కలిగింది. దానికి సమాధానంగా, 'ఆత్మాకామయత బహుస్యామ్' (ఆత్మ తాను అనేకంగా పరిణమించాలని కోరుకొన్నది) అని చెప్పారు. ఆత్మ, తను కోరుకొన్న విధంగా, మూర్త మరియు అమూర్త లక్షణాలు కలిగిన ఆకాశాదులను సృజించి చూడడం, వినడం, ఆలోచించడం మరియు తెలుసుకొనడమనే తన చర్యల ద్వారా అనేకంగా కనపడేందుకు వాటిలో ప్రవేశించింది. ఆకాశాదులకు కారణం కావడం చేత, సృష్టిలో ఉనికి కలిగి ఉండడం చేత, హృదయ గుహలోని పరమాకాశంలో నిలిచి ఉండడం చేత, మనోవృత్తులలో దాని ప్రతిఫలనాల అనుభవం కలగడం చేత, ఆత్మ ఉన్నట్టిదియే అని తప్పనిసరిగా అంగీకరించాల్సి ఉంటుంది. {నేను కర్తను, నేను భోక్తను అన్న భావనలు మనోవృత్తులు. ఇవి ఆత్మ చైతన్యం యొక్క వివిధ రూపాలయినందుచేత, ఆత్మను పరిచ్ఛిన్నమైనదిగా ప్రదర్శిస్తాయే కాని, అపరిచ్ఛిన్నమైనదిగా ప్రదర్శించవు. – స్వామి గంభీరానంద}.

'తత్' దీనికి సంబంధించి, అంటే బ్రాహ్మణ భాగంలో ఈ అభిప్రాయాన్ని వెలిబుచ్చే, 'ఏషః శ్లోకః భవతి' ఈ శ్లోకం ఉన్నది. అన్నమయాది పంచకోశములను తెలియజేసే గత ఐదు శ్లోకముల లాగాగే, ఈ శ్లోకం కూడా ఆత్మ యొక్క పరిణామాలను వివరించడం ద్వారా సర్వగతమైన ఆత్మ యొక్క సత్యత్వాన్ని ప్రకటిస్తోంది.

తైత్తిరీయోపనిషత్ – ద్వితీయాధ్యాయం – 7వ అనువాకం

అసద్వా ఇదమగ్ర ఆసీత్ । తతో వై సదజాయత ।

తదాత్మానగ్ం స్వయమకురుత । తస్మాత్తత్సుకృతముచ్యత ఇతి ।

యద్వై తత్సుకృతమ్ । రసో వై సః । రసగ్ం హ్యేవాయం లబ్ధ్వాఽఽనన్దీ భవతి ।

కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ । యదేష ఆకాశ ఆనన్దో న స్యాత్ ।

ఏష హ్యేవాఽఽనన్దయాతి । యదా హ్యేవైష

ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం విన్దతే ।

అథ సోఽభయం గతో భవతి ।

యదా హ్యేవైష ఏతస్మిన్నుదరమన్తరం కురుతే । అథ తస్య భయం భవతి ।

తత్త్వేవ భయం విదుషోఽమన్వానస్య । తదప్యేష శ్లోకో భవతి ॥

॥ 2-7-1 ॥

॥ ఇతి సప్తమోఽనువాకః ॥

మంత్రార్థం – ఈ అంతటికీ ముందు అవ్యక్తమే (బ్రహ్మమే) ఉన్నది. దాని నుండి వ్యక్తం ఉద్భవించింది. ఆ బ్రహ్మయే తనచేత తాను సృజించబడినది. అందుచే దానిని సుకృత్ (స్వయంకృతం) అంటారు.

ఆ సుకృతంగా తెలియబడేది నిశ్చయంగా ఆనందానికి మూలం. ఆ ఆనందానికి మూలమైన దానిని పొందిన వాడు ఆనందమే అవుతాడు. ఈ ఆనందమే (హృదయంలోని) పరమాకాశంలో లేకపోతే, ఎవరు ప్రాణాలతో (ఉచ్ఛ్వాస నిశ్వాసలతో) ఉండగలరు? ఇదియే నిశ్చయంగా (ప్రాణులను) జీవింపచేస్తుంది. ఎందుకంటే, ఈ అదృశ్యమైన, శరీర రహితమైన, నిర్వచించ వీలులేని, నిరాశ్రయమైన బ్రహ్మములో భయం లేకుండా నిలచినప్పుడు, భయరహిత స్థితిని పొందుతాడు కాబట్టి. (ఇంకా) ఎందుకంటే, ఈ బ్రహ్మములో ఏ మాత్రం భిన్నత్వాన్ని భావించినా వాడు, దాని వల్ల (ఆ భిన్నత్వం వల్ల) భయం పొందుతాడు కాబట్టి. అటువంటి విద్వాంసులమనుకొనే వారికి ఆ బ్రహ్మమే భయం అవుతుంది.

దీని గురించి, ఈ శ్లోకం ఉన్నది.

శంకరుల భాష్యం

అసద్వా ఇదమగ్ర ఆసీత్ . అసదితి వ్యాకృతనామరూపవిశేషవిపరీతరూపం అవ్యాకృతం బ్రహ్మ ఉచ్యతే ; న పునరత్యంతమేవాసత్ . న హ్యసతః సజ్జన్మాస్తి . ఇదం ఇతి నామరూపవిశేషవద్వ్యాకృతం జగత్ ; అగ్రే పూర్వం ప్రాగుత్పత్తేః బ్రహ్మైవ అసచ్ఛబ్దవాచ్యమాసీత్ . తతః అసతః వై సత్ ప్రవిభక్తనామరూపవిశేషం అజాయత ఉత్పన్నం . కిం తతః ప్రవిభక్తం కార్యమితి - పితురివ పుత్రః ? నేత్యాహ . తత్ అసచ్ఛబ్దవాచ్యం స్వయమేవ ఆత్మానమేవ అకురుత కృతవత్ . యస్మాదేవం , తస్మాత్ తత్ బ్రహ్మైవ సుకృతం స్వయం కర్తృ ఉచ్యతే . స్వయం కర్తృ బ్రహ్మేతి ప్రసిద్ధం లోకే సర్వకారణత్వాత్ . యస్మాద్వా స్వయమకరోత్సర్వం సర్వాత్మనా, తస్మాత్పుణ్యరూపేణాపి తదేవ బ్రహ్మ కారణం సుకృతం ఉచ్యతే . సర్వథాపి తు ఫలసంబంధాదికారణం సుకృతశబ్దవాచ్యం ప్రసిద్ధం లోకే . యది పుణ్యం యది వా అన్యత్ సా ప్రసిద్ధిః నిత్యే చేతనకారణే సతి ఉపపద్యతే, తస్మాదస్తి బ్రహ్మ, సుకృతప్రసిద్ధేరితి . ఇతశ్చాస్తి ; కుతః ? రసత్వాత్ . కుతో రసత్వప్రసిద్ధిర్బ్రహ్మణ ఇత్యత ఆహ - యద్వై తత్సుకృతం రసో వై సః . రసో నామ తృప్తిహేతుః ఆనందకరో మధురామ్లాదిః ప్రసిద్ధో లోకే . రసమేవ హి అయం లబ్ధ్వా ప్రాప్య ఆనందీ సుఖీ భవతి . నాసత ఆనందహేతుత్వం దృష్టం లోకే . బాహ్యానందసాధనరహితా అపి అనీహా నిరేషణా బ్రాహ్మణా బాహ్యరసలాభాదివ సానందా దృశ్యంతే విద్వాంసః ; నూనం బ్రహ్మైవ రసస్తేషాం . తస్మాదస్తి తత్తేషామానందకారణం రసవద్బ్రహ్మ . ఇతశ్చాస్తి ; కుతః ? ప్రాణనాదిక్రియాదర్శనాత్ . అయమపి హి పిండో జీవతః ప్రాణేన ప్రాణితి అపానేన అపానితి . ఏవం వాయవీయా ఐంద్రియకాశ్చ చేష్టాః సంహతైః కార్యకరణైర్నిర్వర్త్యమానా దృశ్యంతే . తచ్చైకార్థవృత్తిత్వేన సంహననం నాంతరేణ చేతనమసంహతం సంభవతి, అన్యత్రాదర్శనాత్ . తదాహ - యత్ యది ఏషః ఆకాశే పరమే వ్యోమ్ని గుహాయాం నిహిత ఆనందో న స్యాత్ న భవేత్ , కో హ్యేవ లోకే అన్యాత్ అపానచేష్టాం కుర్యాదిత్యర్థః . కః ప్రాణ్యాత్ ప్రాణనం వా కుర్యాత్ ; తస్మాదస్తి తద్బ్రహ్మ, యదర్థాః కార్యకరణప్రాణనాదిచేష్టాః ; తత్కృత ఏవ చ ఆనందో లోకస్య . కుతః ? ఏష హ్యేవ పర ఆత్మా ఆనందయాతి ఆనందయతి సుఖయతి లోకం ధర్మానురూపం . స ఏవాత్మా ఆనందరూపోఽవిద్యయా పరిచ్ఛిన్నో విభావ్యతే ప్రాణిభిరిత్యర్థః . భయాభయహేతుత్వాద్విద్వదవిదుషోరస్తి తద్బ్రహ్మ . సద్వస్త్వాశ్రయణేన హి అభయం భవతి ; నాసద్వస్త్వాశ్రయణేన భయనివృత్తిరుపపద్యతే . కథమభయహేతుత్వమితి, ఉచ్యతే - యదా హ్యేవ యస్మాత్ ఏషః సాధకః ఏతస్మిన్ బ్రహ్మణి - కింవిశిష్టే ? అదృశ్యే దృశ్యం నామ ద్రష్టవ్యం వికారః, దర్శనార్థత్వాద్వికారస్య ; న దృశ్యం అదృశ్యం , అవికార ఇత్యర్థః . ఏతస్మిన్నదృశ్యే అవికారేఽవిషయభూతే, అనాత్మ్యే అశరీరే, యస్మాదదృశ్యం తస్మాదనాత్మ్యం , యస్మాదనాత్మ్యం తస్మాదనిరుక్తం ; విశేషో హి నిరుచ్యతే ; విశేషశ్చ వికారః ; అవికారం చ బ్రహ్మ, సర్వవికారహేతుత్వాత్ ; తస్మాత్ అనిరుక్తం . యత ఏవం , తస్మాదనిలయనం నిలయనం నీడ ఆశ్రయః న నిలయనం అనిలయనం అనాధారం తస్మిన్ ఏతస్మిన్ అదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనే సర్వకార్యధర్మవిలక్షణే బ్రహ్మణీతి వాక్యార్థః . అభయమితి క్రియావిశేషణం . అభయామితి వా లింగాంతరం పరిణమ్యతే . ప్రతిష్ఠాం స్థితిమాత్మభావం విందతే లభతే . అథ తదా సః తస్మిన్నానాత్వస్య భయహేతోరవిద్యాకృతస్యాదర్శనాదభయం గతో భవతి . స్వరూపప్రతిష్ఠో హ్యసౌ యదా భవతి, తదా నాన్యత్పశ్యతి నాన్యచ్ఛృణోతి నాన్యద్విజానాతి . అన్యస్య హ్యన్యతో భయం భవతి, న ఆత్మన ఏవ ఆత్మనో భయం యుక్తం ; తస్మాత్ ఆత్మైవ ఆత్మనః అభయకారణం . సర్వతో హి నిర్భయా బ్రాహ్మణా దృశ్యంతే సత్సు భయహేతుషు ; తచ్చాయుక్తమసతి భయత్రాణే బ్రహ్మణి . తస్మాత్తేషామభయదర్శనాదస్తి తదభయకారణం బ్రహ్మేతి . కదా అసౌ అభయం గతో భవతి సాధకః ? యదా నాన్యత్పశ్యతి ఆత్మని చ అంతరం భేదం న కురుతే, తదా అభయం గతో భవతీత్యభిప్రాయః . యదా పునరవిద్యావస్థాయాం హి యస్మాత్ ఏషః అవిద్యావాన్ అవిద్యయా ప్రత్యుపస్థాపితం వస్తు తైమిరికద్వితీయచంద్రవత్పశ్యత్యాత్మని చ ఏతస్మిన్ బ్రహ్మణి, ఉత అపి, అరం అల్పమపి, అంతరం ఛిద్రం భేదదర్శనం కురుతే ; భేదదర్శనమేవ హి భయకారణం ; అల్పమపి భేదం పశ్యతీత్యర్థః . అథ తస్మాద్భేదదర్శనాద్ధేతోః తస్య భేదదర్శినః ఆత్మనో భయం భవతి . తస్మాదాత్మైవాత్మనో భయకారణమవిదుషః ; తదేతదాహ - తత్ బ్రహ్మ త్వేవ భయం భేదదర్శినో విదుషః ఈశ్వరోఽన్యో మత్తః అహమన్యః సంసారీత్యేవంవిదుషః భేదదృష్టమీశ్వరాఖ్యం తదేవ బ్రహ్మ అల్పమప్యంతరం కుర్వతః భయం

భవతి ఏకత్వేన అమన్వానస్య . తస్మాత్ విద్వానప్యవిద్వానేవాసౌ, యోఽయమేకమభిన్నమాత్మతత్త్వం న పశ్యతి . ఉచ్ఛేదహేతుదర్శనాద్ధ్యుచ్ఛేద్యాభిమతస్య భయం భవతి ; అనుచ్ఛేద్యో హ్యుచ్ఛేదహేతుః ; తత్ర అసత్యుచ్ఛేదహేతౌ ఉచ్ఛేద్యే న తద్దర్శనకార్యం భయం యుక్తం . సర్వం చ జగద్భయవద్దృశ్యతే . తస్మాజ్జగతో భయదర్శనాద్గమ్యతే - నూనం తదస్తి భయకారణముచ్ఛేదహేతురనుచ్ఛేద్యాత్మకం , యతో జగద్బిభేతీతి . తత్ ఏతస్మిన్నప్యర్థే ఏషః శ్లోకః భవతి ..

.. ఇతి సప్తమానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'అసత్ వై ఇదమ్ అగ్రే ఆసీత్' ఈ అంతటికీ ముందు అవ్యక్తమే (బ్రహ్మమే) ఉన్నది. అసత్ అంటే నామరూపములనే విశేషణాలతో వ్యక్తమైన స్థితికి వ్యతిరేకమైన అవ్యాకృత బ్రహ్మ అని అంటారు. పూర్తిగా లేనట్టిదనే (అసత్ అనే ధాత్వర్థం) అర్థం గ్రహించకూడదు. ఎందుకంటే, లేని దాని (శూన్యత్వం) నుండి 'సత్' పుట్టదు కాబట్టి. 'ఇదమ్' దీనికి అంటే, ఈ నామ రూపాలనే విశేషణాలు కలిగిన వ్యాకృతమైన జగత్తుకు, 'అగ్రే' ముందు, అంటే సృష్టికి ముందు, 'ఆసీత్ అసత్' అసత్ అనబడే అవ్యాకృతమైన బ్రహ్మమే ఉన్నది. 'తతః' దాని నుండి, ఆ అవ్యాకృతము నుండి, 'వై' నిశ్చయంగా, 'సత్' నామరూప విశేషణాలతో వ్యక్తం లేదా వ్యాకృతం, 'అజాయత' పుట్టింది. తండ్రి నుండి పుట్టిన కొడుకు లాగా, ఆ కార్యం కారణం నుండి పూర్తిగా విడిపడి పుడుతుందా? అంటే కాదంటున్నారు. 'తత్' ఆ అవ్యాకృతమనబడేది (బ్రహ్మము), 'ఆత్మానమ్' తనను. 'స్వయమ్' తానే, 'అకురుత' సృజించింది. ఆ విధంగా కాగా, 'తస్మాత్' అందుచేత, 'తత్' ఆ బ్రహ్మమునే, 'సుకృతమ్' స్వయంకర్త అని, 'ఉచ్యతే' అంటారు. {సుకృతమ్ (స్వకృతమ్) అంటే తనంత తానుగా సృజించబడినది అని అర్థం కావాలి. కాని, శంకరులు వైదిక నియమంగా దానిని స్వయంకర్త అనే అర్థంలో గ్రహించారు. - ఆనందగిరి టీక}. సర్వానికి తానే కారణం కావడం చేత, లోకంలో బ్రహ్మము స్వయంకర్తగా ప్రసిద్ధం. లేదా, సర్వాత్మకత్వమనే ధర్మం కలిగి ఉండటం చేత బ్రహ్మ సర్వాన్ని స్వయంగా సృష్టించింది కాబట్టి, పుణ్యరూపంలో కూడా ఆ బ్రహ్మయే కారణం అవుతున్నందున, దానిని సుకృతం అని అంటారు. {సుకృత (బాగా చేయబడినది) అంటే సృష్టికి కారణాలలో ఒకటైన ఉత్తమం. – స్వామి గంభీరానంద}. ఎప్పుడైనా కూడా, సుకృతమంటే ఉత్తమమనీ లేదా వేరే ఇతర అర్థాన్ని చెప్పినప్పటికీ, ఆ కారణం ఫలానికి సంబంధించినదైతే దాన్ని లోకంలో సుకృతం అంటారు. నిత్య చైతన్యం ఆ కారణమైనప్పుడు మాత్రమే అలా అనడం సమంజసమౌతుంది. కనుక, లోక ప్రసిద్ధమైన సుకృతాన్ని అంగీకరించడం ద్వారా బ్రహ్మ ఉన్నదని నిరూపితమౌతోంది.

మరో విధంగా కూడా బ్రహ్మ ఉన్నట్టిది అని నిరూపితమౌతోంది. ఏ విధంగా? రసత్వం వల్ల. బ్రహ్మము ఆనందానికి మూలమని (రసమని) ఎలా ప్రసిద్ధమైందో చెప్తున్నారు. 'యత్ వై తత్ సుకృతమ్' ఏదైతే స్వయంకర్తగా తెలియబడుతోందో, 'రసః వై సః' అదియే రసము (ఆనందానికి మూలము). తృప్తికి కారణమైనదాన్ని రసం అంటారు. లోకంలో తీపి మరియు పుల్లటి వస్తువులు అలాంటివని ప్రసిద్ధమే. 'రసమ్ లబ్ధ్వా' సుఖాన్నిచ్చే వస్తువు లభిస్తే, 'అనన్దీ' ఆనందం, 'అయం భవతి' తనకు కలుగుతుంది, 'హి' కాబట్టి. అసత్ (లేనిదాని) వల్ల ఆనందం కలగడం లోకంలో చూడం. బాహ్యమైన ఆనందకారకమైన సాధనాల సహాయం లేకుండానే, ఎటువంటి ప్రయత్నం లేకుండానే, ఎట్టి కోరిక లేకుండానే, బ్రహ్మానుభవం పొందిన బ్రాహ్మణులు, బాహ్యసాధనాల ద్వారా సుఖాన్ని పొందిన వారిలాగా, ఆనందీభూతులై ఉండటం చూస్తున్నాం. దానిని బట్టి,

బ్రహ్మమే వారి ఆనందానికి మూలమని అవగతమౌతోంది. అందుచేత, వారి ఆ ఆనందానికి కారణమైనది మరియు ఆ ఆనందరసపు ఊటయిన బ్రహ్మమున్నదని నిరూపణ అవుతోంది.

ఈ చెప్పబోయే మరో కారణంచేత కూడా బ్రహ్మ ఉన్నట్టిదే అని తెలుతోంది. ఎలా? ఉచ్ఛ్వాసాది క్రియలు కనపడుతున్నాయి కాబట్టి. జీవుల ఈ శరీరం కూడా ప్రాణమనే శక్తి చేత నిశ్వసిస్తోంది మరియు అపానమనే శక్తి చేత ఉచ్ఛ్వాసిస్తోంది. ఈవిధంగా ప్రాణశక్తి సహాయంతో దేహము మరియు ఇంద్రియాలు వాటి కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయి. ఒక సమాన ప్రయోజనం కోసం దేహేంద్రియాల మధ్య ఐక్యతను సాధించటమనేది, దేహేంద్రియ సంఘాతానికి భిన్నంగా ఉండే బుద్ధి (వివేకం) ఉంటేనే సాధ్యం. ఎందుకంటే, ఎక్కడైనా సరే బుద్ధి అనేది దేహేంద్రియ సంఘాతానికి వేరుగా లేనప్పుడు దేహేంద్రియాదుల ఐక్యత కుదరదు కాబట్టి. {భవన సామగ్రి వాటంతట అవే భవనాన్ని నిర్మించలేవు. ఎవరైనా, ఆ సామగ్రికి భిన్నమైన వాడు మాత్రమే వాటిని ఉపయోగించి భవనాన్ని నిర్మించగలడు. – స్వామి గంభీరానంద}. అదే విషయాన్ని శ్లోకంలో తరువాత ఇలా వివరిస్తున్నారు. 'ఏషః ఆనన్దః' ఈ ఆనందమే, 'ఆకాశే' ఆకాశంలో, అంటే హృదయ కుహరంలోని పరమాకాశంలో, 'యత్ న స్యాత్' లేనట్లైతే, ఈ జగత్తులో 'కః ప్రాణ్యాత్' ఎవరు నిశ్వసిస్తూ, అంటే ఎవరు ప్రాణవృత్తిని నిర్వర్తించగలరు? 'కః హి ఏవ' ఎవరు మాత్రం, 'అన్యాత్' ఇతరాన్ని (నిశ్వాసం కాకుండా మిగిలిన వృత్తిని) అంటే ఉచ్ఛ్వాసను, అంటే అపాన వృత్తిని నిర్వర్తించగలరు? కాబట్టి ఆ బ్రహ్మము ఉన్నట్టిదే. లోకులకు ఆనందానికి కారణమైన ఆ తత్త్వం ఏదైతే ఉన్నదో దాని ప్రయోజనం నిమిత్తమై దేహేంద్రియాలు నిశ్వాస ఉచ్ఛ్వాసాలనే వృత్తులను నిర్వర్తిస్తున్నాయి. ఏ విధంగా? 'ఏషః హి ఏవ' ఇదియే, ఈ పరమాత్మయే, ఆనన్దయాతి (ఆనన్దయతి) సుఖింపచేస్తుంది, లోకాన్ని ధర్మానురూపంగా. అంటే, ప్రాణులు అవిద్య కారణంగా దేనిని పరిచ్ఛిన్నమైనదిగా మరియు అనేకంగా భావిస్తున్నారో, అది ఆ ఆనందరూపమైన ఆత్మయే, అని అభిప్రాయం.

జ్ఞానుల అభయానికి కారణమైనది మరియు అజ్ఞానుల విషయంలో భయానికి కారణమైనది అయిన ఆ బ్రహ్మ ఉన్నట్టిదే. 'సత్'ను (ఉన్నట్టి దానిని) ఆశ్రయించడం చేతనే భయంలేకపోవడం కలుగుతుంది. కాని, 'అసత్'ను (లేనట్టి దానిని) ఆశ్రయించడం చేత భయం నివృత్తం కాదు. బ్రహ్మ అభయానికి కారణమెలా అవుతుంది? అన్నదానికి సమాధానం చెప్తున్నారు. 'యదా ఏవ' ఎప్పుడైతే, 'ఏష' ఇతడు (ఈ సాధకుడు), 'ఏతస్మిన్' దీనిలో ఈ బ్రహ్మములో. (ఆ బ్రహ్మము) ఎలాంటిది? 'అదృశ్యే' – దృశ్య అంటే చూడబడేది, అంటే పరిణామం. ఎందుకంటే దర్శింపబడటమే పరిణామ ప్రయోజనం కాబట్టి. దృశ్యం కానిది అదృశ్యం, అంటే పరిణామ రహితమైనది. ఈ పరిణామ రహితమైన అదృశ్యంలో అంటే అవిషయంలో (ఒక విషయంగా గుర్తించడం వీలుకాని దానిలో). 'అనాత్మ్యే' శరీర రహితమైనదానిలో. దర్శించలేనిది కాబట్టి రూపరహితమైనది. రూపరహితమైనది కాబట్టి అది 'అనిరుక్తమ్' నిర్వచింపలేనిది. విశిష్టతలు ఉన్నదానిని శబ్దంచేత నిర్వచిస్తారు. విశిష్టత అంటే వికారం లేదా పరిణామం. ఎటువంటి పరిణామాలు లేని బ్రహ్మ అవికారం లేదా పరిణామ రహితం. కాబట్టి బ్రహ్మ అనిరుక్తం. అది అలాంటిది కావడం చేత, అది 'అనిలయనమ్'. నిలయన అంటే గూడు లేదా ఆశ్రయం. అనిలయన అంటే దాని వ్యతిరేకం. అది ఆశ్రయం కాదు అంటే ఆధారం కాదు. అటువంటి అంటే పరిణామరహితమైన, శరీరరహితమైన, నిర్వచింపలేని, ఆధారం కానటువంటి అన్ని కార్యధర్మాలకు

విలక్షణమైనటువంటి బ్రహ్మలో అని అభిప్రాయం. అభయమ్ అన్నపదం క్రియావిశేషణంగా కాని (విన్దతే అన్న క్రియను మార్చేదిగా కాని), లేదా, అభయామ్ అని లింగాన్ని ప్రతిష్ఠామ్ అన్న నామవాచకానికి అనుగుణంగా మార్పుచేసుకోవడంగా కాని గ్రహించాలి. 'ప్రతిష్ఠామ్' స్థితిని, లయాన్ని లేదా నిమగ్నతను, 'అభయమ్' భయరహితంగా, 'యదా ఏవ విన్దతే' ఎప్పుడైతే పొందుతాడో, 'అథ' అప్పుడు, 'సః' అతడు, అవిద్యచే కల్పించబడిన నానాత్వం వల్ల కలిగే భయాన్ని దర్శించడు కాబట్టి, 'అభయమ్ గతః భవతి' భయరహితుడై ఉంటాడు. ఎప్పుడైతే తన స్వరూపంలో ప్రతిష్ఠితుడై ఉంటాడో, అప్పుడు తనకు అన్యమైనదానిని చూడడు, వినడు, తెలుసుకొనడు. ఒకదానికి అన్యమైన వేరొకదానివల్ల భయం కలుగుతుంది. కాని, ఆత్మకు ఆత్మవల్ల భయం కలుగుతుందనడం యుక్తం కాదు. అందుచేత, ఆత్మకు ఆత్మయే అభయకారణం. నిర్భయులైన బ్రాహ్మణులు (జ్ఞానులు) సర్వత్రా కనబడుతూనే ఉన్నారు. భయహేతువులున్నప్పుడు భయాన్నుండి కాపాడే బ్రహ్మమే లేకుంటే, ఇది కుదరదు (భయంలేని బ్రాహ్మణులుండటం సంభవించదు). అందుచేత, వారిలో భయరహితత్వాన్ని చూస్తే, ఆ అభయానికి కారణమైన బ్రహ్మ ఉన్నట్టిదే అని అవగతమౌతోంది. ఎప్పుడు సాధకుడు భయరహితుడౌతాడు? ఎప్పుడు ఆత్మకు వేరైనదానిగా ఇతరమును చూడడో, 'అన్తరమ్' తేడాను కల్పించుకోడో, అపుడు అతడు అభయస్థితిని సాధిస్తాడు. ఇదీ అభిప్రాయం.

ఇందుకు విరుద్ధంగా, 'యదా హి' ఎప్పుడైతే, అవిద్యా స్థితిలో, 'ఏషః' ఇతడు, ఈ అజ్ఞాని, తిమిరమనే కంటిదోషం వల్ల రెండు చంద్రులను దర్శించినట్లు, అవిద్య మూలకంగా, 'ఏతస్మిన్' దీనిలో, అంటే అత్మలో, 'ఉత్ అరమ్' ఏమాత్రం స్వల్పమైన, 'అన్తరమ్' రంధ్రాన్ని లేదా తేడాను అంటే అన్యత్వాన్ని దర్శించడమే భయానికి కారణం కాబట్టి, {పాఠాంతరంలో 'భేదదర్శనమ్ ఏవ హి అన్తరకరణమ్' అని ఉంది. అంటే 'తేడాను చూడటమే తేడాను కల్పించడం' అనే భావం. – స్వామి గంభీరానంద}, 'కురుతే' కల్పిస్తాడో, 'అథ' అప్పుడు, ఆ తేడాను భావించినప్పుడు, 'తస్య' అతనికి, ఆ తేడాను భావించిన వానికి, 'భయమ్ భవతి' భయం కలుగుతుంది. కాబట్టి, అజ్ఞాని విషయంలో ఆత్మకు భయం కలగడానికి ఆత్మయే కారణం. ఈ విషయాన్నే ఉపనిషత్తు ఇలా ప్రకటిస్తోంది. 'తు' ఏది ఏమైనప్పటికీ, 'విదుషః' విద్వాంసులమనుకొనే వానికి, తేడాను భావించేవానికి, 'తత్ ఏవ' ఆ బ్రహ్మమే, 'భయమ్' భయము. దేవుడు వేరు సంసారినైన నేను వేరని తలచి భేదాన్ని దర్శించే విద్వాంసులు అంటే, ఈశ్వరునితో తమకు ఏ స్వల్ప మాత్రమైన భేధమైనా ఉన్నదని మనసులో తలచేవారు, విద్వాంసులైనప్పటికీ అటువంటి వారు అవిద్వాంసులే. అలాంటి వారు ఆత్మతత్వంతో తమకు ఏకత్వమూ మరియు అభిన్నత్వమూ ఉండటాన్ని గ్రహించరు. తనని తాను నశించేవానిగా తలపోసేవాడు నశింపచేసే దాన్ని చూసినంతనే భీతిల్లుతాడు. వినాశకారి తాను నాశనంలేనిదైనప్పుడే వినాశహేతువు కాగలదు. {అవినాశత్వమే భయానికి మూలకారణం. అలాకాకుంటే కారణాల అన్వేషణా క్రమం అనంతమే అవుతుంది. అటువంటి శాశ్వతమైన మూలకారణం బ్రహ్మమే. – స్వామి గంభీరానంద}. ఇప్పుడు నాశనానికి కారణమే లేకుంటే, నాశనం గురించిన భయమనేది యుక్తమే కాదు. అయితే, సర్వ జగత్తు భయంగానే కనిపిస్తోంది. జగత్తులో భయం కన్పిస్తున్నందుచేత, భయాన్ని కలిగించే వినాశనం యొక్క అవినాశాత్మకమైన తత్త్వం ఉన్నదనీ, దాని చేత లోకం భీతిల్లుతోందని గ్రహించాలి.

అదే అర్థాన్ని ప్రకటిస్తూ ఈ శ్లోకం కూడా ఉన్నది.

<u>తైత్తిరీయోపనిషత్ – ద్వితీయాధ్యాయం – 8వ అనువాకం</u>

భీషాఽస్మాద్వాతః పవతే । భీషోదేతి సూర్యః ।

భీషాఽస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ । మృత్యుర్ధావతి పఞ్చమ ఇతి ।

సైషాఽఽనన్దస్య మీమాగ్ంసా భవతి ।

యువా స్యాత్సాధుయువాఽధ్యాయకః ।

ఆశిష్ఠో దృఢిష్ఠో బలిష్ఠః ।

తస్యేయం పృథివీ సర్వా విత్తస్య పూర్ణా స్యాత్ ।

స ఏకో మానుష ఆనన్దః । తే యే శతం మానుషా ఆనన్దాః ।।

।। 2-8-1 ।।

స ఏకో మనుష్యగన్ధర్వాణామానన్దాః ।

శ్రోత్రియస్య చాకామహతస్య ।

తే యే శతం మనుష్యగన్ధర్వాణామానన్దాః ।

స ఏకో దేవగన్ధర్వాణామానన్దః । శ్రోత్రియస్య చాకామహతస్య ।

తే యే శతం దేవగన్ధర్వాణామానన్దాః ।

స ఏకః పితౄణాం చిరలోకలోకానామానన్దః ।

శ్రోత్రియస్య చాకామహతస్య ।

తే యే శతం పితౄణాం చిరలోకలోకానామానన్దాః ।

స ఏక ఆజానజానాం దేవానామానన్దః ।। ।। 2-8-2 ।।

శ్రోత్రియస్య చాకామహతస్య ।

తే యే శతమాజానజానాం దేవానామానన్దాః ।

స ఏకః కర్మదేవానాం దేవానామానన్దః ।

యే కర్మణా దేవానపియన్తి ।

శ్రోత్రియస్య చాకామహతస్య ।

తే యే శతం కర్మదేవానాం దేవానామానన్దాః ।

స ఏకో దేవానామానన్దః । శ్రోత్రియస్య చాకామహతస్య ।

తే యే శతం దేవానామానన్దాః । స ఏక ఇన్ద్రస్యాఽఽనన్దః ।।

।। 2-8-3 ।।

శ్రోత్రియస్య చాకామహతస్య । తే యే శతమిన్ద్రస్యానన్దాః ।

స ఏకో బృహస్పతేరానన్దః । శ్రోత్రియస్య చాకామహతస్య ।

తే యే శతం బృహస్పతేరానన్దాః ।

స ఏకః ప్రజాపతేరానన్దః ।

శ్రోత్రియస్య చాకామహతస్య । తే యే శతం ప్రజాపతేరానన్దాః ।

స ఏకో బ్రహ్మణ ఆనన్దః । శ్రోత్రియస్య చాకామహాతస్య ।।

।। 2-8-4 ।।

మంత్రార్థం – దానికి భీతిచెంది వాయువు వీస్తుంది. భీతిచెంది సూర్యుడు ఉదయిస్తాడు. దానికి భీతిల్లి అగ్ని, ఇంద్రుడు మరియు ఐదవవాడైన మృత్యువు కూడా పరుగిడుతారు.

ఆ అనందం గురించిన విచారణ ఇలా ఉన్నది. యువకుడు, సాధువర్తనుడు, అధ్యయన శీలి, ఉత్సాహవంతుడు, దృఢమైన శరీరం కలవాడు, శక్తియుతుడు ఉన్నాడనుకొందాం. అలాగే సర్వైశ్వర్యంతో నిండిన పృథివి అతనికోసం ఉన్నదనుకొందాం. అది ఒక మానుష ఆనందపు పరిమాణం. అటువంటి మానుష ఆనందాలు వందచేత గుణించబడితే, అది ఒక మానుషగంధర్వానందం (మానవలోకంలో వసించే గంధర్వుల ఆనందం). అది కోరికలచేత మోహాన్ని పొందని వేదాచార పరాయణుని ఆనందం కూడా. అటువంటి మానుష గంధర్వానందాలు వందచేత గుణించబడితే, అది ఒక దేవగంధర్వానందం (దేవలోకంలో వసించే గంధర్వుల ఆనందం). అది కోరికలచేత మోహాన్ని పొందని వేదాచార పరాయణుని ఆనందం కూడా. అటువంటి దేవగంధర్వానందాలు వందచేత గుణించబడితే, అది ఒక శాశ్వతమైన లోకాలలో వసించే పితృదేవానందం. అది కోరికలచేత మోహాన్ని పొందని వేదాచార పరాయణుని ఆనందం కూడా. అటువంటి శాశ్వతమైన లోకాలలో వసించే పితృదేవానందాలు వందచేత గుణించబడితే, అది ఒక స్వర్గలోకంలో జనించిన దేవతల ఆనందం. అది కోరికలచేత మోహాన్ని

పొందని వేదాచార పరాయణుని ఆనందం కూడా. అటువంటి స్వర్గలోకంలో జనించిన దేవతల ఆనందాలు వందచేత గుణించబడితే, అది ఒక వైదిక క్రతువుల ద్వారా దేవలోకాన్ని పొందిన కర్మదేవతలనబడే దేవతల ఆనందం. అది కోరికలచేత మోహాన్ని పొందని వేదాచార పరాయణుని ఆనందం కూడా. అటువంటి వైదిక క్రతువుల ద్వారా దేవలోకాన్ని పొందిన కర్మదేవతలనబడే దేవతల ఆనందాలు వందచేత గుణించబడితే, అది ఒక దేవానందం. అది కోరికలచేత మోహాన్ని పొందని వేదాచార పరాయణుని ఆనందం కూడా. అటువంటి దేవానందాలు వందచేత గుణించబడితే, అది ఒక ఇంద్రానందం. అది కోరికలచేత మోహాన్ని పొందని వేదాచార పరాయణుని ఆనందం కూడా. అటువంటి ఇంద్రానందాలు వందచేత గుణించబడితే, అది ఒక బృహస్పతి ఆనందం. అది కోరికలచేత మోహాన్ని పొందని వేదాచార పరాయణుని ఆనందం కూడా. అటువంటి బృహస్పతి ఆనందాలు వందచేత గుణించబడితే, అది ఒక విరాట్ ఆనందం. అది కోరికలచేత మోహాన్ని పొందని వేదాచార పరాయణుని ఆనందం కూడా. అటువంటి విరాట్ ఆనందాలు వందచేత గుణించబడితే, అది ఒక హిరణ్యగర్భుని ఆనందం. అది కోరికలచేత మోహాన్ని పొందని వేదాచార పరాయణుని ఆనందం కూడా.

శంకరుల భాష్యం

భీషా భయేన అస్మాత్ వాతః పవతే . భీషోదేతి సూర్యః . భీషా అస్మాత్ అగ్నిశ్చేంద్రశ్చ . మృత్యుర్ధావతి పంచమ ఇతి . వాతాదయో హి మహార్హాః స్వయమీశ్వరాః సంతః పవనాదికార్యేష్వాయాసబహులేషు నియతాః ప్రవర్తంతే ; తద్యుక్తం ప్రశాస్తరి సతి ; యస్మాత్ నియమేన తేషాం ప్రవర్తనం , తస్మాదస్తి భయకారణం తేషాం ప్రశాస్తృ బ్రహ్మ . యతస్తే భృత్యా ఇవ రాజ్ఞః అస్మాత్ బ్రహ్మణః భయేన ప్రవర్తంతే తచ్చ భయకారణమానందం బ్రహ్మ . తస్య అస్య బ్రహ్మణః ఆనందస్య ఏషా మీమాంసా విచారణా భవతి . కిమానందస్య మీమాంస్యమితి, ఉచ్యతే - కిమానందో విషయవిషయిసంబంధజనితః లౌకికానందవత్ , ఆహోస్విత్ స్వాభావికః, ఇత్యేవమేషా ఆనందస్య మీమాంసా ..

తత్ర లౌకిక ఆనందో బాహ్యాధ్యాత్మికసాధనసంపత్తినిమిత్త ఉత్కృష్టః . సః య ఏష నిర్దిశ్యతే బ్రహ్మానందానుగమార్థం . అనేన హి ప్రసిద్ధేన ఆనందేన వ్యావృత్తవిషయబుద్ధిగమ్య ఆనందోఽనుగంతుం శక్యతే . లౌకికోఽప్యానందః బ్రహ్మానందస్యైవ మాత్రా ; అవిద్యయా తిరస్క్రియమాణే విజ్ఞానే ఉత్కృష్యమాణాయాం చ అవిద్యాయాం బ్రహ్మాదిభిః కర్మవశాత్ యథావిజ్ఞానం విషయాదిసాధనసంబంధవశాచ్చ విభావ్యమానశ్చ లోకేఽనవస్థితో లౌకికః సంపద్యతే ; స ఏవ అవిద్యాకామకర్మాపకర్షేణ మనుష్యగంధర్వాద్యుత్తరోత్తరభూమిషు అకామహతవిద్వచ్ఛ్రోత్రియప్రత్యక్షో విభావ్యతే శతగుణోత్తరోత్తరోత్కర్షేణ యావద్ధిరణ్యగర్భస్య బ్రహ్మణ ఆనంద ఇతి ..

నిరస్తే త్వవిద్యాకృతే విషయవిషయివిభాగే, విద్యయా స్వాభావికః పరిపూర్ణః ఏకః ఆనందః అద్వైతః భవతీత్యేతమర్థం విభావయిష్యన్నాహ - యువా ప్రథమవయాః ; సాధుయువేతి సాధుశ్చాసౌ యువా చేతి యూనో విశేషణం ; యువాప్యసాధుర్భవతి సాధురప్యయువా, అతో విశేషణం యువా స్యాత్సాధుయువేతి ; అధ్యాయకః అధీతవేదః . ఆశిష్ఠః ఆశాస్తృతమః ; దృఢిష్ఠః దృఢతమః ; బలిష్ఠః బలవత్తమః ; ఏవమాధ్యాత్మికసాధనసంపన్నః . తస్యేయం పృథివీ ఉర్వీ సర్వా విత్తస్య విత్తేనోపభోగసాధనేన దృష్టార్థేనాదృష్టార్థేన చ కర్మసాధనేన సంపన్నా పూర్ణా రాజా పృథివీపతిరిత్యర్థః . తస్య చ య

ఆనందః, సః ఏకః మానుషః మనుష్యాణాం ప్రకృష్టః ఏక ఆనందః . తే యే శతం మానుషా ఆనందాః, స ఏకో మనుష్యగంధర్వాణామానందః ; మానుషానందాత్ శతగుణేనోత్కృష్టః మనుష్యగంధర్వాణామానందః భవతి . మనుష్యాః సంతః కర్మవిద్యావిశేషాత్ గంధర్వత్వం ప్రాప్తా మనుష్యగంధర్వాః . తే హ్యంతర్ధానాదిశక్తిసంపన్నాః సూక్ష్మకార్యకరణాః ; తస్మాత్ప్రతిఘాతాల్పత్వం తేషాం ద్వంద్వప్రతిఘాతశక్తిసాధనసంపత్తిశ్చ . తతః అప్రతిహన్యమానస్య ప్రతీకారవతః మనుష్యగంధర్వస్య స్యాచ్చిత్తప్రసాదః . తత్ప్రసాదవిశేషాత్సుఖవిశేషాభివ్యక్తిః . ఏవం పూర్వస్యాః పూర్వస్యా భూమేరుత్తరస్యాముత్తరస్యాం భూమౌ ప్రసాదవిశేషతః శతగుణేన ఆనందోత్కర్ష ఉపపద్యతే . ప్రథమం తు అకామహతాగ్రహణం మనుష్యవిషయభోగకామానభిహతస్య శ్రోత్రియస్య మనుష్యానందాత్ శతగుణేన ఆనందోత్కర్షః మనుష్యగంధర్వేణ తుల్యో వక్తవ్య ఇత్యేవమర్థం . సాధుయువా అధ్యాయక ఇతి శ్రోత్రియత్వావృజినత్వే గృహ్యేతే . తే హ్యవిశిష్టే సర్వత్ర . అకామహతత్వం తు విషయోత్కర్షాపకర్షతః సుఖోత్కర్షాపకర్షాయ విశేష్యతే . అతః అకామహతగ్రహణం , తద్విశేషతః శతగుణసుఖోత్కర్షోపలబ్ధేః అకామహతత్వస్య పరమానందప్రాప్తిసాధనత్వవిధానార్థం . వ్యాఖ్యాతమన్యత్ . దేవగంధర్వా జాతిత ఏవ . చిరలోకలోకానామితి పితౄణాం విశేషణం . చిరకాలస్థాయీ లోకో యేషాం పితౄణాం , తే చిరలోకలోకా ఇతి . ఆజాన ఇతి దేవలోకః తస్మిన్నాజానే జాతా ఆజానజా దేవాః, స్మార్తకర్మవిశేషతో దేవస్థానేషు జాతాః . కర్మదేవా యే వైదికేన కర్మణా అగ్నిహోత్రాదినా కేవలేన దేవానపియంతి . దేవా ఇతి త్రయస్త్రింశద్ధవిర్భుజః ; ఇంద్రస్తేషాం స్వామీ ; తస్య ఆచార్యో బృహస్పతిః . ప్రజాపతిః విరాట్ త్రైలోక్యశరీరో బ్రహ్మా సమష్టివ్యష్టిరూపః సంసారమండలవ్యాపీ . యత్రైతే ఆనందభేదా ఏకతాం గచ్ఛంతి, ధర్మశ్చ తన్నిమిత్తః జ్ఞానం చ తద్విషయం అకామహతత్వం చ నిరతిశయం యత్ర, స ఏష హిరణ్యగర్భో బ్రహ్మా, తస్యైష ఆనందః శ్రోత్రియేణ అవృజినేన అకామహతేన చ సర్వతః ప్రత్యక్షముపలభ్యతే . తస్మాదేతాని త్రీణి సాధనానీత్యవగమ్యతే . తత్ర శ్రోత్రియత్వావృజినత్వే నియతే అకామహతత్వం తు ఉత్కృష్యత ఇతి ప్రకృష్టసాధనతా అవగమ్యతే . తస్య అకామహతత్వప్రకర్షతశ్చోపలభ్యమానః శ్రోత్రియప్రత్యక్షో బ్రహ్మణ ఆనందః యస్య పరమానందస్య మాత్రా ఏకదేశః, 'ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవంతి' (బృ. ఉ. 4 . 3 . 32) ఇతి శ్రుత్యంతరాత్ . స ఏష ఆనందః - యస్య మాత్రా సముద్రాంభస ఇవ విప్రుషః ప్రవిభక్తాః యత్రైకతాం గతాః - స ఏష పరమానందః స్వాభావికః, అద్వైతాత్ ; ఆనందానందినోశ్చ అవిభాగోఽత్ర ..
తదేతన్మీమాంసాఫలముపసంహ్రియతే –

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'అస్మాత్' దాని గురించిన, 'భీషా' భయంతో, 'వాతః' వాయువు, 'పవతే' వీస్తుంది. 'సూర్యః' సూర్యుడు, 'భీషా' భయంవల్ల, 'ఉదేతి' ఉదయిస్తాడు. 'భీషా అస్మాత్' దాని గురించిన భయంతో, 'అగ్నిః చ ఇన్ద్రః చ' అగ్ని మరియు ఇంద్రుడు కూడా, 'మృత్యుః పఞ్చమః' ఐదవదైన మృత్యువు, 'ధావతి' పరుగెడతారు. వాయువ్వాదులు మహా పూజనీయాలు స్వయంగా శాసకులై, వీచడం వంటి చాలా కఠినమైన కార్యాలు నిర్వహిస్తున్నప్పటికీ ఒక నియమంతో ప్రవర్తిస్తాయి కాబట్టి, ఎవని వల్ల వాటికి అట్టి నియమితమైన ప్రవర్తన కలిగిందో అట్టి నియామకుడిని ఊహించడం యుక్తమే. అందుచేత, రాజు గురించిన భయంచేత నడుచుకొనే సేవకుల లాగా, అవి (వాయువు మొదలైనవి) ఈ (శాసకుడైన) బ్రహ్మను గురించిన భయంచేత తమ వృత్తులలో నిమగ్నమవడం చేత, వాటి భయానికి కారణమైన శాసకునిగా బ్రహ్మ ఉన్నట్టిదే అవుతుంది.

భయకారణమైన ఆ బ్రహ్మయే ఆనందం. 'స ఆనన్దస్య' ఆ అనందం యొక్క, పైన చెప్పిన బ్రహ్మం యొక్క, 'మీమాంసా' విచారణ, 'ఏషా భవతి' ఇలా ఉన్నది. ఆనందం గురించి విచారణ చేయవలసింది ఏమున్నది అన్నదానికి సమాధానం చెప్తున్నారు. ఆనందం అంటే, విషయము విషయి అన్నవాటి మధ్యగల

సంబంధం వల్ల కలిగే లౌకికమైన ఆనందం వంటిదా, లేకపోతే స్వాభావికంగా కలిగే ఆనందమా అన్నది ఆనందం గురించి విచారణ చేయదగ్గ అంశం.

బాహ్యమైన మరియు ఆంతరంగికమైన సాధన సంపదల కారణంగా లౌకికమైన ఆనందం ఉత్కృష్టమౌతుంది (తారాస్థాయికి చేరుతుంది). బ్రహ్మానందాన్ని సమీపించడానికి, ఈ ఉత్కృష్టమైన లౌకిక ఆనందాన్ని ప్రామాణికంగా తీసుకొంటున్నారు. సుపరిచితమైన లౌకిక ఆనందం ద్వారా విషయవృత్తితో సంబంధంలేని బుద్ధి గ్రహించగలిగిన బ్రహ్మానందాన్ని సమీపించవచ్చు (అంచనా వేయవచ్చు). ఈ లౌకికానందం కూడా బ్రహ్మానందంలో కేవలం పరమాణువు మాత్రమే. విజ్ఞానం అవిద్యచే కప్పబడినందున మరియు హిరణ్యగర్భుని మొదలుగా జీవులు వారివారి గత కర్మల ఫలితంగా మరియు వారి గత ఉపాసనలకు అనుగుణంగా, ఈ బ్రహ్మానందాన్ని అనేకంగా భావించడం చేత ఆ అవిద్య క్రమక్రమంగా బలపడినందున, ఈ బ్రహ్మానందం అశాశ్వతమైన లౌకికానందంగా పరిణమిస్తుంది. తిరిగి, అవిద్య మరియు కోరికలు క్షీణించగా, మోహం నశించిన వేదాధ్యయనపరునిచే, ఆ బ్రహ్మానందం, మానవగంధర్వుల స్థాయినుండి హిరణ్యగర్భుని స్థాయి వరకు వంద వంద రెట్ల చొప్పున వృద్ధి చెందుతూ దర్శింపబడుతుంది. అవిద్యవల్ల కలిగే విషయవిషయీ విభాగాన్ని విద్యచేత తొలగించినప్పుడు, స్వాభావికమైన పరిపూర్ణమైన ఏకమైన ఆనందం అద్వయమైనట్టిది (అటువంటిది మరొకటి లేనట్టిది) మిగిలి ఉంటుంది. ఈ అభిప్రాయాన్ని తెలియచెప్పేందుకే తరువాత పాఠం చెప్తున్నారు.

'యువా' యవ్వనవంతుడు, అంటే జీవితపు ప్రాధాన్యంలో ఉన్నవాడు, 'సాధు యువా' అన్నది యవ్వన విశేషం, అంటే యవ్వనంకలవాడు మరియు బుద్ధిమంతుడు. యవ్వనం కలిగినా దుష్టస్వభావం కలవాడు కావచ్చు మరియు మంచివాడు యువకుడు కాకపోవచ్చు. కాబట్టి, ప్రత్యేకంగా, మంచి యువకుడున్నాడనుకొందాం. 'అధ్యాయకః' వేదాధ్యయనం చేసినవాడు. 'ఆశిష్ఠః' ఉత్తమ శాసకుడు లేదా చురుకైన వాడు. 'దృఢిష్ఠః' దృఢత్వం కలవాడు (సమర్థమైన ఇంద్రియాలున్నవాడు). 'బలిష్ఠః' బలవంతుడు. అటువంటి ఆధ్యాత్మిక సాధన సంపత్తి కలవాడు (ఉన్నాడనుకొందాం). తస్య అతనికి, 'ఇయమ్ సర్వా పృథివీ' ఈ సమస్తమైన భూమి, 'విత్తస్య' (విత్తేన అని ఉండాలి) భాగ్యంతో, అంటే దృశ్యమానమైన భోగ్యవస్తువులతో మరియు కర్మల వల్ల కలిగే అదృశ్యమానమైన వస్తు సంపదలతో, 'పూర్ణా' నిండినదై ఉండాలి. అంటే, అతడు భూమిని పాలించే రాజు అని అభిప్రాయం. 'సః' అతనికి కలిగే ఆ ఆనందం, 'ఏకః మానుషః ఆనన్దః' ఒక మానవ ఆనందం, మానవులలో కలిగే అత్యంత అధికతరమైన ఆనందానికి కొలత. 'తే యే శతమ్ మానుషాః ఆనన్దాః' ఆ మానవ ఆనందపు కొలతకు వందరెట్లైనది, 'సః ఏకః మనుష్య-గంధర్వాణామ్ ఆనన్దః' మానవగంధర్వుల ఆనందం యొక్క కొలత లేదా పరిమాణం. ఏ మానవులైతే ప్రత్యేక కర్మలు మరియు ఉపాసనల ద్వారా గంధర్వులౌతారో వారిని మానవ-గంధర్వులంటారు. వారు సూక్ష్మ శరీరాలు, ఇంద్రియాలున్నవారై, అదృశ్యం కాగలగటం వంటి శక్తివంతులవడం చేత, వారి మార్గంలో అడ్డంకులు తక్కువ ఉంటాయి మరియు అడ్డంకులను అధిగమించగల సామర్థ్యం మరి ఇతర సాధన సంపదలు వారికుంటాయి. కాబట్టి, మానవగంధర్వుడు ఎదురులేనివాడై మరియు తనకు ఎదురయ్యేవాటిని తిప్పికొట్టగల సమర్థత ఉండటం చేత, మానసిక ప్రశాంతత కలవాడై ఉంటాడు. ఆ మానసిక ప్రశాంతత వృద్ధి చెందుతూ ఉండగా, అతని ఆనందానుభూతి కూడా వృద్ధిని పొందుతుంది. ఒక

స్థాయినుండి మరొక స్థాయికి అలా క్రమ క్రమంగా ప్రశాంతత మెరుగయ్యే కొలదీ, ఆనందం యొక్క ఉత్కృష్టత వందరెట్లు అభివృద్ధి చెందుతుంది. ఎందుకంటే, వేదాచారపరుడు మరియి భోగములకు సంబంధించిన కోరికల స్పృహ లేనివాని యొక్క ఆనందం మానుషానందానికి వందరెట్లైనది మరియు మానవగంధర్వానందంతో సమానమైనది కాబట్టి, ప్రాథమిక స్థాయిలో, కోరికలనుండి స్వేచ్ఛను పొందినవాని గురించి ప్రస్తావించలేదు. 'సాధుయువా' మరియు 'అధ్యాయక' అన్న పదాల వల్ల శ్రోత్రియత్వం (వేదాధ్యయనం పరత్వం) అవృజినత్వం (పాపసంబంధం లేకపోవడం) అని గ్రహించాలి. ఈ రెండు గుణాలు అన్ని స్థాయిలకు సమానమే. కాని, సుఖం యొక్క అధికత్వం మరియు అల్పత్వం, విషయం యొక్క అధికత్వ అల్పత్వాలపై ఆధారపడదని తెలియపరచడం కోసమే, కోరికలు లేకపోవడాన్ని ప్రత్యేకించి చెప్పారు. ఆ విధంగా, కామరాహిత్యం పెరిగే కొద్దీ, సుఖం వందరెట్లు వృద్ధి చెందటాన్ని గమనించడం చేత, అదియే పరమానందప్రాప్తిని పొందేందుకు సాధన విధానమని ఇక్కడ ఇచ్ఛారాహిత్యాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. మిగిలినదాన్ని ముందుగానే వ్యాఖ్యానించడమైనది.

'దేవ-గన్ధర్వాః' దేవ-గంధర్వులు, పుట్టుక చేత. 'చిరలోకలోకానామ్' అంటే ఎవరి లోకములు శాశ్వతమైనవో అవి. ఇది 'పితౄణామ్' పితృదేవతలకు విశేషణం. అంటే, ఈ పితృదేవతలు చిరకాలం అంటే శాశ్వతంగా (సాపేక్షికమైన శాశ్వతత్వం అంటే దాదాపు శాశ్వతం అని గ్రహించాలి) ఎక్కడ ఉంటారో అవి 'చిరలోకలోకా'. 'అజాన' అంటే దేవలోకం. ఎవరైతే ఈ దేవలోకంలో జన్మిస్తారో వారు, అంటే శ్రుతి విధించిన విశిష్టమైన కర్మలు నిర్వహించి దేవతల లోకంలో జన్మించిన వారు, 'అజానజ' దేవతలు. కేవలం వైదికమైన అగ్నిహోత్రాది కర్మల వల్ల మాత్రం దైవత్వాన్ని పొందినవారు 'కర్మదేవాః' కర్మదేవతలు. దేవాః అంటే ముప్పదిమూడు మంది హవిస్సును స్వీకరించే దేవతలు. (వారు అష్ట వసువులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశ ఆదిత్యులు, ఇంద్రుడు మరియు ప్రజాపతి). వారికి ఇంద్రుడు ప్రభువు. అతని గురువు బృహస్పతి. మూడు లోకాలే (భూః, భువః, సువః లోకములు) శరీరంగా గల విరాట్ యే ప్రజాపతి. సమస్త జగత్తును వ్యష్టిరూపంగానూ మరియు సమిష్టిరూపంగానూ వ్యాపించినవాడు బ్రహ్మ. వివిధమైన ఈ ఆనందాలన్నీ మరియు ఆ ఆనందానికి కారణమైన ధర్మము, ఆ ఆనందం యొక్క విషయమైన జ్ఞానము మరియు నిరతిశయమైన వైరాగ్యము కూడా దేనిలో మిళితమై ఏకమౌతాయో ఆ బ్రహ్మయే హిరణ్యగర్భుడు. శ్రోత్రియుడు, పాపసంబంధం లేనివాడు, కోరికలు నశించిన వానికి ఆ హిరణ్యగర్భుని ఆనందం అంతటా ప్రత్యక్షంగా లభిస్తుంది. కాబట్టి, ఈ మూడూ, అంటే శ్రోత్రియత్వం, వృజినత్వం, అకామహతత్వాలు మూడు (ఆనందం సిద్ధించడానికి) సాధనాలని గ్రహించాలి. వీటిలో, శ్రోత్రియత్వం మరియు వృజినత్వం (అన్ని స్థాయిలలో) స్థిరంగా ఉంటుంది కాని, అకామహతత్వం వృద్ధి చెందుతుంటుంది. కాబట్టి, అకామహతత్వం ఉత్తమ సాధనమని గ్రహించాలి. అకామహతత్వం ఉచ్ఛస్థాయికి చేరినప్పుడు అనుభవానికి వచ్చే ఆనందం మరియు శ్రోత్రియునకు పత్యక్షంగా అనుభవయ్యే బ్రహ్మానందం, పరమానందంలో ఒక అణువు మాత్రమే. మరొక శ్రుతి వాక్యం 'ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవంతి' (బృ.ఉ. 4-3-32) అని ప్రకటిస్తోంది. ఆ ఆనందం, సముద్రపు జల్లులాగా, ఏ ఆనందపు తునక అణుమాత్రంగా విడిపోయి తిరిగి ఆ ఆనందంలోనే ఏకమైపోతుందో,

అట్టి ఆ పరమానందం స్వాభావికమైనది. ఆనందము మరియు ఆనందించేది అనే రెండు విభాగాలు లేనట్టి అద్వయం.

ఈ పరమానందం గురించిన మీమాంసను అంటే చర్చను అంతిమంగా ఇలా ముగింపు చేస్తున్నారు.

స యశ్చాయం పురుషే । యశ్చాసావాదిత్యే । స ఏకః । స య ఏవంవిత్ । అస్మాల్లోకాత్ప్రేత్య ।

ఏతమన్నమయమాత్మానముపసంక్రామతి ।

ఏతం ప్రాణమయమాత్మానముపసంక్రామతి ।

ఏతం మనోమయమాత్మానముపసంక్రామతి ।

ఏతం విజ్ఞానమయమాత్మానముపసంక్రామతి । ఏతమానందమయమాత్మానముపసంక్రామతి ।

తదప్యేష శ్లోకో భవతి || || 2-8-5 ||

|| ఇత్యష్టమోఽనువాకః ||

మంత్రార్థం – ఇక్కడ ఈ పురుషునిలో ఉన్నది మరియు అక్కడ సూర్యునిలో ఉన్నది ఒకటే. ఆ విధంగా తెలుసుకొన్నవాడు, ఈ లోకాన్ని వదలిన తర్వాత ఈ అన్నమయమైన ఆత్మను పొందుతాడు, ఈ ప్రాణమయమైన ఆత్మను పొందుతాడు. ఈ మనోమయమైన ఆత్మను పొందుతాడు. ఈ విజ్ఞానమయమైన ఆత్మను పొందుతాడు. ఈ ఆనందమయమైన ఆత్మను పొందుతాడు.

దీనిని గురించి ఈ శ్లోకం ఉన్నది.

శంకరుల భాష్యం

స యశ్చాయం పురుష ఇతి . యః గుహాయాం నిహితః పరమే వ్యోమ్ని ఆకాశాదికార్యం సృష్ట్వా అన్నమయాంతం , తదేవానుప్రవిష్టః, సః య ఇతి నిశ్చీయతే . కోఽసౌ ? అయం పురుషే . యశ్చాసావాదిత్యే యః పరమానందః శ్రోత్రియప్రత్యక్షో నిర్దిష్టః, యస్యైకదేశం బ్రహ్మాదీని భూతాని సుఖార్హాణ్యుపజీవంతి, సః యశ్చాసావాదిత్యే ఇతి నిర్దిశ్యతే . స ఏకః భిన్నప్రదేశఘటాకాశాకాశైకత్వవత్ . నను తన్నిర్దేశే స యశ్చాయం పురుష ఇత్యవిశేషతోఽధ్యాత్మం న యుక్తో నిర్దేశః ; యశ్చాయం దక్షిణేఽక్షన్నితి తు యుక్తః, ప్రసిద్ధత్వాత్ . న, పరాధికారాత్ . పరో హ్యాత్మా అత్ర అధికృతః 'అదృశ్యేఽనాత్మ్యే' 'భీషాస్మాద్వాతః పవతే' 'సైషానందస్య మీమాంసా' ఇతి . న హి అకస్మాదప్రకృతో యుక్తో నిర్దేష్టుం ; పరమాత్మవిజ్ఞానం చ వివక్షితం . తస్మాత్ పర ఏవ నిర్దిశ్యతే - స ఏక ఇతి . నన్వానందస్య మీమాంసా ప్రకృతా ; తస్యా అపి ఫలముపసంహర్తవ్యం . అభిన్నః స్వాభావికః ఆనందః పరమాత్మైవ, న విషయవిషయిసంబంధజనిత ఇతి . నను తదనురూప ఏవ అయం నిర్దేశః - 'స యశ్చాయం పురుషే యశ్చాసావాదిత్యే స ఏకః' ఇతి భిన్నాధికరణస్థవిశేషోపమర్దేన . నన్వేవమప్యాదిత్యవిశేషగ్రహణమనర్థకం ; న అనర్థకం , ఉత్కర్షాపకర్షాపోహార్థత్వాత్ . ద్వైతస్య హి యో

మూర్తామూర్తలక్షణస్య పర ఉత్కర్షః సవిత్రభ్యంతర్గతః స చేత్పురుషగతవిశేషోపమర్దేన పరమానందమపేక్ష్య సమో భవతి, న కశ్చిదుత్కర్షోఽపకర్షో వా తాం గతిం గతస్యేత్యభయం ప్రతిష్ఠాం విందత ఇత్యుపపన్నం ..

అస్తి నాస్తీత్యనుప్రశ్నో వ్యాఖ్యాతః . కార్యరసలాభప్రాణనాభయప్రతిష్ఠాభయదర్శనోపపత్తిభ్యోఽస్త్యేవ తదాకాశాదికారణం బ్రహ్మేత్యపాకృతః అనుప్రశ్న ఏకః ; ద్వావన్యావనుప్రశ్నౌ విద్వదవిదుషోర్బ్రహ్మప్రాప్త్యప్రాప్తివిషయౌ ; తత్ర విద్వాన్సమశ్నుతే న సమశ్నుత ఇత్యనుప్రశ్నోఽన్త్యః ; తదపాకరణాయోచ్యతే . మధ్యమోఽనుప్రశ్నః అంత్యాపాకరణాదేవ అపాకృత ఇతి తదపాకరణాయ న యత్యతే . స యః కశ్చిత్ ఏవం యథోక్తం బ్రహ్మ ఉత్సృజ్యోత్కర్షాపకర్షమద్వైతం సత్యం జ్ఞానమనంతమస్మీత్యేవం వేత్తీతి ఏవంవిత్ ; ఏవంశబ్దస్య ప్రకృతపరామర్శార్థత్వాత్ . స కిం ? అస్మాల్లోకాత్ప్రేత్య దృష్టాదృష్టేష్టవిషయసముదాయో హి అయం లోకః, తస్మాదస్మాల్లోకాత్ప్రేత్య ప్రత్యావృత్య నిరపేక్షో భూత్వా ఏతం యథావ్యాఖ్యాతం అన్నమయమాత్మానముపసంక్రామతి విషయజాతమన్నమయాత్పిండాత్మనో వ్యతిరిక్తం న పశ్యతి, సర్వం స్థూలభూతమన్నమయమాత్మానం పశ్యతీత్యర్థః . తతః అభ్యంతరమేతం ప్రాణమయం సర్వాన్నమయాత్మస్థమవిభక్తం . అథైతం మనోమయం విజ్ఞానమయమానందమయమాత్మానముపసంక్రామతి . అథాదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం విందతే ..

తత్రైతచ్చింత్యం - కోఽయమేవంవిత్ , కథం వా సంక్రామతీతి ; కిం పరస్మాదాత్మనోఽన్యః సంక్రమణకర్తా ప్రవిభక్తః, ఉత స ఏవేతి . కిం తతః ? యద్యన్యః స్యాత్ , శ్రుతివిరోధః - 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' (తై. ఉ. 2 . 6 . 1) 'అన్యోఽసావన్యోఽహమస్మీతి . న స వేద' (బృ. ఉ. 1 . 4 . 10) 'ఏకమేవాద్వితీయం' (ఛా. ఉ. 6 . 2 . 1) 'తత్త్వమసి' (ఛా. ఉ. 6 . 8 . 16) ఇతి . అథ స ఏవ ఆనందమయమాత్మానముపసంక్రామతీతి, కర్మకర్తృత్వానుపపత్తిః . పరస్యైవ చ సంసారిత్వం పరాభావో వా . యద్యుభయథా ప్రాప్తో దోషో న పరిహర్తుం శక్యత ఇతి, వ్యర్థా చింతా . అథ అన్యతరస్మిన్పక్షే దోషాప్రాప్తిః తృతీయే వా పక్షే అదుష్టే, స ఏవ శాస్త్రార్థ ఇతి వ్యర్థైవ చింతా ; న, తన్నిర్ధారణార్థత్వాత్ . సత్యం ప్రాప్తో దోషో న శక్యః పరిహర్తుమన్యతరస్మిన్ తృతీయే వా పక్షే అదుష్టే అవధృతే వ్యర్థా చింతా స్యాత్ ; న తు సోఽవధృత ఇతి తదవధారణార్థత్వాదర్థవత్యేవైషా చింతా . సత్యమర్థవతీ చింతా, శాస్త్రార్థావధారణార్థత్వాత్ . చింతయసి చ త్వం , న తు నిర్ణేష్యసి ; కిం న నిర్ణేతవ్యమితి వేదవచనం ? న ; కథం తర్హి ? బహుప్రతిపక్షత్వాత్ ; ఏకత్వవాదీ త్వం , వేదార్థపరత్వాత్ ; బహవో హి నానాత్వవాదినో వేదబాహ్యాః త్వత్ప్రతిపక్షాః ; అతో మమాశంకా - న నిర్ణేష్యసీతి . ఏతదేవ మే స్వస్త్యయనం - యన్మామేకయోగినమనేకయోగిబహుప్రతిపక్షమాత్థ . అతో జేష్యామి సర్వాన్ ; ఆరభే చ చింతాం ..

స ఏవ తు స్యాత్ , తద్భావస్య వివక్షితత్వాత్ . తద్విజ్ఞానేన పరమాత్మభావో హి అత్ర వివక్షితః - 'బ్రహ్మవిదాప్నోతి పరం' ఇతి . న హి అన్యస్య అన్యభావాపత్తిరుపపద్యతే . నను తస్యాపి తద్భావాపత్తిరనుపపన్నైవ . న, అవిద్యాకృతానాత్మాపోహార్థత్వాత్ . యా హి బ్రహ్మవిద్యయా స్వాత్మప్రాప్తిరుపదిశ్యతే, సా అవిద్యాకృతస్య అన్నాదివిశేషాత్మనః ఆత్మత్వేనాధ్యారోపితస్య అనాత్మనః అపోహార్థా . కథమేవమర్థతా అవగమ్యతే ? విద్యామాత్రోపదేశాత్ . విద్యాయాశ్చ దృష్టం కార్యమవిద్యానివృత్తిః ; తచ్చేహ విద్యామాత్రమాత్మప్రాప్తౌ సాధనముపదిశ్యతే . మార్గవిజ్ఞానోపదేశవదితి చేత్ , తదాత్మత్వే విద్యామాత్రసాధనోపదేశోఽహేతుః . కస్మాత్ ? దేశాంతరప్రాప్తౌ మార్గవిజ్ఞానోపదేశదర్శనాత్ . న హి గ్రామ ఏవ గంతేతి చేత్ , న ; వైధర్మ్యాత్ . తత్ర హి గ్రామవిషయం నోపదిశ్యతే, తత్ప్రాప్తిమార్గవిషయమేవోపదిశ్యతే విజ్ఞానం ; న తథేహ బ్రహ్మవిజ్ఞానవ్యతిరేకేణ సాధనాంతరవిషయం విజ్ఞానముపదిశ్యతే . ఉక్తకర్మాదిసాధనాపేక్షం బ్రహ్మవిజ్ఞానం పరప్రాప్తౌ సాధనముపదిశ్యత ఇతి చేత్ , న ; నిత్యత్వాన్మోక్షస్యేత్యాదినా ప్రత్యుక్తత్వాత్ . శ్రుతిశ్చ 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' ఇతి కార్యస్య తదాత్మత్వం దర్శయతి . అభయప్రతిష్ఠోపపత్తేశ్చ . యది హి విద్వాన్ స్వాత్మనోఽన్యన్న పశ్యతి, తతః అభయం ప్రతిష్ఠాం విందత ఇతి స్యాత్ , భయహేతోః పరస్య అన్యస్య అభావాత్ . అన్యస్య చ అవిద్యాకృతత్వే విద్యయా అవస్తుత్వదర్శనోపపత్తిః ; తద్ధి ద్వితీయస్య చంద్రస్య అసత్త్వం , యదతైమిరికేణ చక్షుష్మతా న గృహ్యతే ; నైవం న గృహ్యత

ఇతి చేత్ , న ; సుషుప్తసమాహితయోరగ్రహణాత్ . సుషుప్తేఽగ్రహణమన్యాసక్తవదితి చేత్ , న ; సర్వాగ్రహణాత్ . జాగ్రత్స్వప్నయోరన్యస్య గ్రహణాత్సత్త్వమేవేతి చేత్ , న ; అవిద్యాకృతత్వాత్ జాగ్రత్స్వప్నయోః ; యదన్యగ్రహణం జాగ్రత్స్వప్నయోః, తదవిద్యాకృతం , విద్యాభావే అభావాత్ . సుషుప్తే అగ్రహణమపి అవిద్యాకృతమితి చేత్ , న ; స్వాభావికత్వాత్ . ద్రవ్యస్య హి తత్త్వమవిక్రియా, పరానపేక్షత్వాత్ ; విక్రియా న తత్త్వం , పరాపేక్షత్వాత్ . న హి కారకాపేక్షం వస్తునస్తత్త్వం ; సతో విశేషః కారకాపేక్షః, విశేషశ్చ విక్రియా ; జాగ్రత్స్వప్నయోశ్చ గ్రహణం విశేషః . యద్ధి యస్య నాన్యాపేక్షం స్వరూపం , తత్తస్య తత్త్వం ; యదన్యాపేక్షం , న తత్తత్త్వం ; అన్యాభావే అభావాత్ . తస్మాత్ స్వాభావికత్వాత్ జాగ్రత్స్వప్నవత్ న సుషుప్తే విశేషః . యేషాం పునరీశ్వరో అన్య ఆత్మనః, కార్యం చ అన్యత్ , తేషాం భయానివృత్తిః, భయస్య అన్యనిమిత్తత్వాత్ ; సతశ్చ అన్యస్య ఆత్మహానానుపపత్తిః . న చ అసత ఆత్మలాభః . సాపేక్షస్య అన్యస్య భయహేతుత్వమితి చేత్ , న ; తస్యాపి తుల్యత్వాత్ . యద్ధర్మాద్యనుసహాయీభూతం నిత్యమనిత్యం వా నిమిత్తమపేక్ష్య అన్యద్భయకారణం స్యాత్ , తస్యాపి తథాభూతస్య ఆత్మహానాభావాత్ భయానివృత్తిః ; ఆత్మహానే వా సదసతోరితరేతరాపత్తౌ సర్వత్ర అనాశ్వాస ఏవ . ఏకత్వపక్షే పునః సనిమిత్తస్య సంసారస్య అవిద్యాకల్పితత్వాదదోషః . తైమిరికదృష్టస్య హి ద్వితీయచంద్రస్య న ఆత్మలాభో నాశో వా అస్తి . విద్యావిద్యయోః తద్ధర్మత్వమితి చేత్ , న ; ప్రత్యక్షత్వాత్ . వివేకావివేకౌ రూపాదివత్ ప్రత్యక్షావుపలభ్యేతే అంతఃకరణస్థౌ . న హి రూపస్య ప్రత్యక్షస్య సతో ద్రష్టృధర్మత్వం . అవిద్యా చ స్వానుభవేన రూప్యతే - మూఢోఽహం అవివిక్తం మమ విజ్ఞానం ఇతి . తథా విద్యావివేకో అనుభూయతే . ఉపదిశంతి చ అన్యేభ్య ఆత్మనో విద్యాం బుధాః . తథా చ అన్యే అవధారయంతి . తస్మాత్ నామరూపపక్షస్యైవ విద్యావిద్యే నామరూపే చ ; న ఆత్మధర్మౌ, 'నామరూపయోర్నిర్వహితా తే యదంతరా తద్బ్రహ్మ' (ఛా. ఉ. 8 . 14 . 1) ఇతి శ్రుత్యంతరాత్ . తే చ పునర్నామరూపే సవితర్యహోరాత్రే ఇవ కల్పితే ; న పరమార్థతో విద్యమానే . అభేదే 'ఏతమానందమయమాత్మానముపసంక్రామతి' (తై. ఉ. 2 . 8 . 5) ఇతి కర్మకర్తృత్వానుపపత్తిరితి చేత్ , న ; విజ్ఞానమాత్రత్వాత్ సంక్రమణస్య . న జలూకాదివత్ సంక్రమణమిహోపదిశ్యతే ; కిం తర్హి, విజ్ఞానమాత్రం సంక్రమణశ్రుతేరర్థః . నను ముఖ్యమేవ సంక్రమణం శ్రూయతే - ఉపసంక్రామతీతి ఇతి చేత్ , న ; అన్నమయే అదర్శనాత్ . న హి అన్నమయముపసంక్రామతః బాహ్యాదస్మాల్లోకాత్ జలూకావత్ సంక్రమణం దృశ్యతే, అన్యథా వా . మనోమయస్య బహిర్నిర్గతస్య విజ్ఞానమయస్య వా పునః ప్రత్యావృత్త్యా ఆత్మసంక్రమణమితి చేత్ , న ; స్వాత్మని క్రియావిరోధాత్ . అన్యోఽన్నమయమన్యముపసంక్రామతీతి ప్రకృత్య మనోమయో విజ్ఞానమయో వా స్వాత్మానమేవోపసంక్రామతీతి విరోధః స్యాత్ . తథా న ఆనందమయస్య ఆత్మసంక్రమణముపపద్యతే . తస్మాత్ న ప్రాప్తిః సంక్రమణం ; నాపి అన్నమయాదీనామన్యతమకర్తృకం పారిశేష్యాదన్నమయాద్యానందమయాంతాత్మవ్యతిరిక్తకర్తృకం జ్ఞానమాత్రం చ సంక్రమణముపపద్యతే . జ్ఞానమాత్రత్వే చ ఆనందమయాంతఃస్థస్యైవ సర్వాంతరస్య ఆకాశాద్యన్నమయాంతం కార్యం సృష్ట్వా అనుప్రవిష్టస్య హృదయగుహాభిసంబంధాదన్నమయాదిషు అనాత్మసు ఆత్మవిభ్రమః సంక్రమణాత్మకవివేకవిజ్ఞానోత్పత్త్యా వినశ్యతి . తదేతస్మిన్నవిద్యావిభ్రమనాశే సంక్రమణశబ్ద ఉపచర్యతే ; న హి అన్యథా సర్వగతస్య ఆత్మనః సంక్రమణముపపద్యతే . వస్త్వంతరాభావాచ్చ . న చ స్వాత్మన ఏవ సంక్రమణం . న హి జలూకా ఆత్మానమేవ సంక్రామతి . తస్మాత్ సత్యం జ్ఞానమనంతం బ్రహ్మేతి యథోక్తలక్షణాత్మప్రతిపత్త్యర్థమేవ బహుభవనసర్గప్రవేశరసలాభాభయసంక్రమణాది పరికల్ప్యతే బ్రహ్మణి సర్వవ్యవహారవిషయే ; న తు పరమార్థతో నిర్వికల్పే బ్రహ్మణి కశ్చిదపి వికల్ప ఉపపద్యతే . తమేతం నిర్వికల్పమాత్మానం ఏవం క్రమేణోపసంక్రమ్య విదిత్వా న బిభేతి కుతశ్చన అభయం ప్రతిష్ఠాం విందత ఇత్యేతస్మిన్నర్థేఽపి ఏషః శ్లోకః భవతి . సర్వస్యైవ అస్య ప్రకరణస్య ఆనందవల్ల్యర్థస్య సంక్షేపతః ప్రకాశనాయ ఏష మంత్రో భవతి ..

.. ఇతి అష్టమానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'స యశ్చాయం పురుషే' అన్నదానికి వ్యాఖ్యానం. ఆకాశం నుండి అన్నమయ శరీరం వరకు సర్వాన్ని సృజించి, వాటియందు ప్రవేశించి హృదయంలోని పరమాకాశంలో ఉన్నదాన్ని 'సః, యః' అన్నపదాలు సూచిస్తున్నాయి. ఎవరది? 'అయమ్ పురుషే యః చ అసౌ ఆదిత్యే' ఏది పురుషునిలో ఉన్నదో మరియు అదే సూర్యునిలో ఉన్నది. ఏది శ్రోత్రియునకు ప్రత్యక్షంగా సూచనమౌతోందో, దేనియొక్క అణుమాత్రంచేత బ్రహ్మాదుల నుండి సుఖానికి అర్హులైన జీవులు జీవిస్తున్నారో, ఆ పరమానందాన్ని 'యః చ అసౌ ఆదిత్యే' అన్న వాక్యం నిర్దేశిస్తోంది. విడిగా ఉన్నటువంటి ఘటాకాశం, ఆకాశంతో ఏకమైనట్లుగా, 'స ఏకః' అది ఒక్కటే.

అభ్యంతరం – కాని, దానిని (అంటే ఆ పరమానందాన్ని) 'అయం పురుష' అని సామాన్యమైన దేహాత్మలాగా సూచించడం సమంజసం కాదు. 'యశ్చాయం దక్షిణేऽక్షన్' (బృ.ఉ. 2-3-5, 4-2-2, 5-5-2) అన్న ప్రసిద్ధమైన వాక్యంలో చెప్పినట్లు కుడి కంటిలో ఉన్నట్టిదిగా నిర్దేశించడమే యుక్తం.

సమాధానం – కాదు. చర్చిస్తున్న విషయం వేరు. {అభ్యంతరంలో ఉదహరించిన శ్రుతి వాక్యం జీవాత్మకు మరియు హిరణ్యగర్భునితో ఏకత్వాన్ని ఉపాసించే సందర్భంలోనిది. జీవాత్మకు పరమాత్మతో ఏకత్వాన్ని గురించిన సందర్భంలో చెప్పినది కాదు.} ఇక్కడ 'అదృశ్యేऽనాత్మ్యే' 'భీషాస్మాద్వాతః పవతే' 'సైషానందస్య మీమాంసా' (తై.2-8-1) అంటూ పరమాత్మ గురించి చర్చిస్తున్నాం. అకస్మాత్తుగా సందర్భంకాని దాన్ని సూచించడం సమంజసం కాదు. తెలియగోరేది పరమాత్మ గురించిన విజ్ఞానమే. {ఆదిత్యుని వంటి ఉత్తమస్థాయి ఉపాధులలో ప్రతిఫలించే పరమాత్మ చైతన్యం యొక్క నిరతిశయమైన ఆనందమే, తక్కువస్థాయి ఉపాధియైన అవయవాలు కలిగిన మానవునిలో కూడా ప్రతిఫలిస్తుంది. పరమానందం దృష్ట్యా భిన్నంగా కన్పించే ఈ రెండూ సమానమైనవే మరియు స్వాభావికంగా అవి ఒక్కటే. ఇక్కడ చెప్తున్నది ఇదే. – ఆనందగిరి టీక} కాబట్టి, 'సః ఏకః' అన్నప్పుడు సూచింపబడేది పరమాత్మయే.

అభ్యంతరం – ప్రస్తుతం చేస్తున్నది ఆనందాన్ని గురించిన మీమాంసయే కదా. 'అవిచ్ఛిన్నమైనది, స్వాభావికమైన ఆనందమే పరమాత్మ అని మరియు అది విషయవిషయీ సంబంధం లేనిది' అని ఆ మీమాంసను ముగించారు కూడా. (మరి, అకస్మాత్తుగా సందర్భంకాని దాన్ని సూచిస్తున్నామని అంటారేమిటి?)

సమాధానం - 'స యశ్చాయం పురుషే యశ్చాసావాదిత్యే స ఏకః' అని అన్నవాక్యంలో (పరమాత్మకు ఆపాదించబడిన) వివిధ సందర్భాలలోని విశేషణాలను తొలగించడం చేత, (కుడి కంటిలోని పురుషుడు అనే విశేషణాలు కలిగిన దానినిగా ప్రస్తావించడం) అసందర్భమే అవుతుంది కదా?

అభ్యంతరం – అలాగైతే, ఆదిత్యుడనే విశేషణాన్ని గ్రహించడం కూడా అసందర్భమౌతుంది కదా?

సమాధానం – అసందర్భం కాదు. ఎందుకంటే, ఒకటి గొప్పది మరొకటి తక్కువది అనే అపోహను తొలగించే ఉద్దేశ్యంతో (ఆదిత్యుని) ప్రస్తావన జరిగింది కనుక. రూపంకలవాటిలోనూ మరియు రూపం లేనివాటన్నింటిలోనూ కనిపించే ద్వైతభావన ఆదిత్యునిలో ప్రముఖంగా కనిపిస్తోంది. అందుచేత, పురుషునిలోని విశేషణాలన్నింటినీ తొలగించినట్లైతే పరమానందంతో సమమైన స్థితిని పొందుతాడు. ఎక్కువ లేదా తక్కువనేది ఉండదు. ఎవరైతే ఆ లక్ష్యాన్ని సాధిస్తారో వారు భయ రహితమైన స్థితిలో నిలిచి ఉంటారనడం సహేతుకమే.

గురూపదేశానంతరం బ్రహ్మం ఉన్నట్టిదా లేనట్టిదా అంటూ శిష్యునికి కలిగిన సంశయాలను గురించి వ్యాఖ్యానిస్తున్నారు. సృష్టి, ఆనందలబ్ధి, జీవించడం, భయరహిత స్థితిని పొందడం, భయం కలగడం వంటివి సహేతుకమైనవని తేలినందున, ఆకాశాదులకు కారణమైన బ్రహ్మం ఉన్నట్టిదే అని నిరూపితం కాగా, శిష్యుని యొక్క మొదటి సంశయం నివృత్తి చేయబడినది. ఇక విద్వాంసునికి, అవిద్వాంసునికి బ్రహ్మప్రాప్తి మరియు అప్రాప్తి విషయంలో కలిగిన రెండు అనుబంధ ప్రశ్నల గురించిన ప్రస్తావన. వీటిలో విద్వాంసుడు (బ్రహ్మమును) పొందుతాడా పొందడా? అన్నది చివరి సంశయం. దీనిని తొలగించడానికి ఇలా చెప్తున్నాం. చివరి సంశయానికి సమాధానం తేలితే మధ్యలోనున్న అనుబంధ ప్రశ్నకు సమాధానం లభించినట్లౌతుంది. కాబట్టి మధ్య ప్రశ్నకు సమాధానం గురించిన ప్రత్యేక ప్రయత్నం చేయడం లేదు.

'సః యః' ఎవడైతే, 'ఏవమ్' ఈ విధంగా, అంటే పైన చెప్పిన విధంగా గొప్పది తక్కువది అనే భావనలకు అతీతమైన బ్రహ్మమును సత్యం, జ్ఞానం మరియు అనంతం అని, ఆ విధంగా, 'విత్' తెలుసుకొంటాడో. 'ఏవమ్' శబ్దం ప్రస్తుత చర్చలో ఇంతకుముందు విచారించిన విషయం అనే అర్థాన్నిస్తోంది. అతడు ఏమౌతాడు? 'అస్మాల్లోకాత్ప్రేత్య' – 'అస్మాల్లోకాత్' అంటే కనిపించే మరియు కనిపించని వస్తు సముదాయం మొత్తాన్ని ఈ లోకం అంటారు. అటువంటి ఈ లోకాన్ని, 'ప్రేత్య' విడిచిపెట్టి, ఆసక్తి లేనివాడై, 'ఏతమ్' ఇంతకుముందే వివరించబడిన, 'అన్నమయమ్ ఆత్మానమ్' అన్నమయమైన ఆత్మను, 'ఉపసంక్రామతి' పొందుతాడు. అంటే, అన్నమయంచేత నిర్మితమైన తన శరీరానికి భిన్నంగా విషయ సముదాయాన్ని దర్శించడు. అతడు స్థూలమైన పదార్థాలన్నింటినీ అన్నముతో నిర్మితమైన తన శరీరంగానే దర్శిస్తాడని అర్థం. {అతడు భూమి, స్వర్గము, అంతరిక్షాలనే మూడు లోకాలే శరీరంగా కలిగిన సమిష్టి స్థూలరూపమైన విరాట్టుతో సమత్వాన్ని సాధిస్తాడు. – స్వామి గంభీరానంద}. తరువాత, అతడు 'ఏతమ్ ప్రాణమయమ్ ఆత్మానమ్' ఈ ప్రాణముచే నిర్మితమైనది, అవిచ్ఛిన్నమైనది మరియు అన్నమయ శరీరానికి లోపల ఉన్నట్టిదైన, ప్రాణమయ శరీరాన్ని, 'ఉపసంక్రామతి' పొందుతాడు. తరువాత, అతడు ఈ మనోమయమైన శరీరాన్ని, ఈ విజ్ఞానమయమైన, ఈ ఆనందమయమైన శరీరాన్ని పొందుతాడు. {క్రియాశక్తి, ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తులతో కూడిన హిరణ్యగర్భుని యొక్క సూక్ష్మ శరీరం ప్రాణంతో, మనస్సుతో మరియు విజ్ఞానంతో నిర్మితమై ఉంటుంది. – స్వామి గంభీరానంద}. అపుడు అతడు అదృశ్యమైన, శరీర రహితమైన, అనిర్వచనీయమైన, అనాశ్రయమైనటువంటి భయరహిత స్థితిలో ప్రతిష్ఠితుడౌతాడు.

దాని గురించి ఇలా విచారణ చేయాలి. అలా తెలుసుకొన్నవాడు ఎవరు, ఏ విధంగా పొందుతాడు? ఆ పొందినవాడు పరమాత్మకు భిన్నమా లేక సమమా? అయితే ఆ తర్వాత ఏమవుతుంది? (ఆ పొందినవాడు) పరమాత్మకు భిన్నం అనేటట్లైతే, అది 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' (తై.ఉ. 2-6-1); 'అన్యోఽసావన్యోఽహమస్మీతి. న స వేద' (బృ.ఉ. 1-4-10); 'ఏకమేవాద్వితీయం' (ఛా.ఉ. 6-2-1); 'తత్త్వమసి' (ఛా.ఉ. 6-8-7) అన్న శ్రుతి వాక్యాలతో విరోధిస్తుంది. దీనికి వ్యతిరేకంగా, ఆ ఆత్మయే ఆనందమయమైన ఆత్మను పొందుతుంది అనుకొంటే అదే కర్త అదే కర్మ అవుతుంది కాబట్టి అలా కుదరదు. మరింకా, పరమాత్మ సంసారైనాగాని లేదా అసలు లేనట్టిదైనా అవుతుంది.

అభ్యంతరం – ప్రతిపాదనలు రెండింటిలో ఏ ఒక్కదాని వల్ల కూడా దోషం నివారణ కాకపోతే, అసలీ చర్చవల్ల ప్రయోజనమే లేదు. ఈ ప్రతిపాదనలు రెండింటిలో ఏదో ఒకటి దోషం లేనిదైనా లేదా వేరే మూడవది దోషరహితమైనదైనా ఉన్నప్పుడు, అదియే శాస్త్రార్థమౌతుంది కనుక అప్పుడు కూడా విచారణ వ్యర్థమే.

సమాధానం – కాదు. ఎందుకంటే (సరియైన శాస్త్రార్థాన్ని) నిర్ధారించడమే ఈ విచారణ ఉద్దేశ్యం కాబట్టి. ఈ రెండు ప్రతిపాదనలలోని ఏ ఒక్క దాని వల్ల కూడా దోష పరిహారం కాకపోవడం సత్యమే. వేరే మూడవ దోషరహితమైన దాన్ని నిర్ధారించకపోతే అపుడీ విచారణ వ్యర్థమే. కానీ ఆ మూడవ ప్రతిపాదన ఏమిటనేది నిర్ధారించబడలేదు. అయితే అటువంటి నిర్ధారణకు రావడానికి ఈ విచారణ ఉపయోగిస్తుంది. (కాబట్టి, కొనసాగించాల్సిందే).

అభ్యంతరం – శాస్త్రానికి సరియైన అర్థం తెలిసేంతవరకు ఈ విచారణ అర్థవంతమైనది అన్నమాట వాస్తవమే. కాని, మీరు అర్థవంతమైన నిర్ణయానికి రాకుండా కేవలం విచారణతోనే గడుపుతున్నారు.

సమాధానం – అంటే, నిర్ధారించనవసరం లేదని చెప్పే వేద వాక్యమున్నదని మీ అభిప్రాయమా?

అభ్యంతరం – కాదు.

ప్రత్యంభ్యంతరం – మరైతే (విచారణ నిష్ప్రయోజనం) ఎలా అవుతుంది?

అభ్యంతరం – ఎందుకంటే, ఎంతోమంది ప్రతివాదులున్నారు కనుక. వేదార్థపరులు కాబట్టి మీరు ఏకత్వవాదులు. వేదాలకు బాహ్యంగా అన్యమైన ద్వైతవాదులు ఎందరో మిమ్మల్ని వ్యతిరేకిస్తున్నారు. అందుచేత, మీరు నిర్ధారించలేరని నా అనుమానం.

సమాధానం – అనేకమంది బహూత్వవాదులచే వ్యతిరేకించబడే ఏకత్వవాదిగా నన్ను గణించడం మీ ఆశీర్వాదమే. అందుచేత (ఆ ఆశీర్వాదబలం చేత) అందరినీ జయిస్తాను. ఇక విచారణను ఆరంభిద్దాం.

ఆ (పరమాత్మ) భావనలో విలీనమౌతాడని అంటే జ్ఞాని పరమాత్మయే. ఆ విజ్ఞానం ద్వారా పరమాత్మగా అవుతాడు అన్నది 'బ్రహ్మవిదాప్నోతి పరమ్' అన్న వాక్యానికి అర్థం. ఒకటి వేరొకటిగా కావడం కాదు. (నశించిన తర్వాత గాని, నశించకుండా గాని ఒక వస్తువు వేరొక వస్తువుగా మార్పుచెందదు. కుండ, నశించిగాని నశించకుండాగాని వస్త్రంగా పరిణామం చెందదు. - ఆనందగిరి టీక)

అభ్యంతరం – అలా అయినా, పరమాత్మ భావం కలుగుతుంది అనడం సమంజసం కాదు. (జీవాత్మ పరమాత్మ అవుతుంది అనడం భావ్యం కాదు కదా)

సమాధానం – కాదు. ఎందుకంటే, అవిద్యవల్ల కలిగిన శరీరాదులతోటి తాదాత్మ్యతను నిర్మూలించడమే (ఇక్కడ) అభిప్రాయం కాబట్టి. బోధించబడిన బ్రహ్మవిద్య ద్వారా తన ఆత్మను సిద్ధింపచేసుకొవడం అంటే, అవిద్య వల్ల ఆ ఆత్మపై అధ్యారోపణం ద్వారా కల్పించుకొన్న అన్నమయాది ఆనాత్మవిషయాలను నిర్మూలించడమే.

అభ్యంతరం – అది ఎలా అవగతమౌతుంది (నిర్ధారణౌతుంది) ?

సమాధానం – కేవలం విద్యను ఉపదేశించడంవల్ల మాత్రమే. అవిద్యను పోగొట్టడమే విద్యవల్ల కలిగే ఫలితమని చూస్తున్నాం. ఆత్మప్రాప్తికి విద్య మాత్రమే సాధనమని ఇక్కడ ఉపదేశించ బడుతోంది.

అభ్యంతరం – అది (ఆత్మ ప్రాప్తికి) మార్గాన్ని బోధిస్తున్నట్లుగా ఉంది కదా? కనుక, కేవలం విద్యను సాధనగా ఉపదేశించడం చేత, సాధకుడు పరమాత్మ కాలేడు.

ప్రతి అభ్యంతరం – ఎందుకని?

ప్రతివాది – ఎందుకంటే, ఒకడు తను ఉన్నచోటు నుండి వేరొక గ్రామానికి వెళ్ళేదారి గురించిన సమాచారం తెలుసుకోవడం చూస్తున్నాం. అంతేకాని, వెళ్ళేవాడు ఆ గ్రామం అయిపోడు కాబట్టి. {గ్రామానికి దారిగురించిన సమాచారం విలువైనదే అయినా, యాత్రికుడు గ్రామం కాడు. అలాగే, బ్రహ్మవిద్య విలువైనదే అయినా జీవాత్మ పరమాత్మ కాడు. ఎందుకంటే, బ్రహ్మవిద్యను అభ్యసించడం ద్వారా బ్రహ్మను చేరగలడే కాని, బ్రహ్మ అయిపోడు. – స్వామి గంభీరానంద}.

సమాధానం – కాదు. ఎందుకంటే, ఉదహరించిన పోలిక వేరు కాబట్టి. {గ్రామానికి మార్గాన్ని చెప్తున్నప్పుడు, నీవే ఆ గ్రామం అని ఎవడూ అనడం లేదు. కాని, ఇక్కడ రెండింటికీ (అంటే బ్రహ్మవిద్యకు బ్రహ్మకు) తాదాత్మ్యాన్ని స్పష్టంగా చెప్తున్నారు. – స్వామి గంభీరానంద}. ఉదాహరణలో గ్రామం నీవేనని చెప్పడంలేదు. గ్రామాన్ని చేరే మార్గమే చెప్తున్నారు. కాని, ప్రస్తుత సందర్భంలో, బ్రహ్మవిద్య తప్ప వేరే ఇతర సాధనాల సమాచారాన్ని ఉపదేశించడం లేదు.

అభ్యంతరం – విధాయకమైన కర్మాదులపైన ఆధారపడిన బ్రహ్మవిద్య నిరతిశయమైన లక్ష్యాన్ని పొందేందుకు సాధనమని బోధించారు.

సమాధానం – కాదు. ఎందుకంటే మోక్షము నిత్యమైనది అవడం చేత ఈ వాదన సరికాదని ఇంతకు ముందే తిరస్కరించబడింది కాబట్టి. {బ్రహ్మమంటే మోక్షమే కాబట్టి, అది పొందేది కాదు. బ్రహ్మము గురించిన అజ్ఞానాన్ని తొలగించడం అన్న భావనలో బ్రహ్మమును తెలుసుకొనగలుగుతాము. – స్వామి గంభీరానంద}. 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' (తై.ఉ. 2-6) అన్న వాక్యం ఆత్మకు మరియు దాని కార్యానికి గల తాదాత్మ్యం ప్రకటనమౌతోంది. అభయ స్థితిని పొందుతుందన్న కారణంచేత కూడా ఇదే (ఈ తాదాత్మ్యత్వం) స్పష్టమౌతోంది. జ్ఞాని తన ఆత్మకు వేరుగా ఇతరాన్ని దర్శించనప్పుడే 'అభయం ప్రతిష్ఠాం విందతి' అన్నది సార్థకమౌతుంది. ఎందుకంటే, భయానికి కారణమైన (తనకు) అన్యమైనది వేరొకటి ఉండదు కాబట్టి. అన్యత్వం (తనకు వేరైనది మరొకటి అనే) అజ్ఞానం వల్ల కల్పించబడినప్పుడు మాత్రమే, జ్ఞానం వల్ల దానిని నిర్మూలించడమనేది సాధ్యపడుతుంది. రెండవ చంద్రుడు లేకపోవడమంటే, తిమిరమనే కంటిదోషం లేనివాడు దానిని దర్శించకపోవడమే.

అభ్యంతరం – కాని ద్వైతాన్ని (తనకు భిన్నమైన రెండవదాన్ని) దర్శించకపోవడం అనేది ఆవిధంగా అనుభవంలోకి రాదు కదా! (అందరూ ద్వైతాన్ని ప్రతి క్షణమూ దర్శిస్తూనే ఉన్నారు కదా.)

సమాధానం – కాదు. ఎందుకంటే, సుషుప్తి అవస్థలో (లేదా సమాధిస్థితిలో) ఉన్నవారు ద్వైతాన్ని అనుభవించడం లేదు.

అభ్యంతరం – సుషుప్తిలో ద్వైతాన్ని అనుభవించకపోవడమంటే, ఒక విషయంలో ధ్యాసకలిగిన వాడు ఇతర విషయాలను గ్రహించకపోవడం లాంటిదే.

సమాధానం – అలాకాదు. ఎందుకంటే, అక్కడ (సుషుప్తిలోనూ మరియు సమాధిలోనూ) సర్వాన్నీ దర్శించకపోవడం అనేది ఉంది. (ఏదో ఒకదానిలో నిమగ్నమవడం అనేది లేదు).

అభ్యంతరం – స్వప్న, జాగ్రత్ అవస్థలలో ద్వైతానికి అస్థిత్వం ఉన్నది.

సమాధానం – కాదు. ఎందుకంటే, జాగ్రత్ మరియు స్వప్నావస్థలు అవిద్య వల్ల ఏర్పడినవి. జాగ్రత్, స్వప్నావస్తలలో అనుభవానికి వచ్చే ద్వైతం అజ్ఞానం యొక్క ఫలితమే. కాబట్టి, అజ్ఞానం తొలగిపోగానే అది (ఆ ద్వైతానుభవం) ఆగిపోతుంది.

అభ్యంతరం – సుషుప్తిలో ద్వైతాన్ని దర్శించకపోవడమనే అనుభవం కూడా అవిద్యా ఫలితమే అయితే,

సమాధానం – కాదు. ఎందుకంటే, అది స్వాభావికం (సహజస్థితి) కాబట్టి. ఒక ద్రవ్యం యొక్క తత్త్వం (స్వాభావిక స్థితి) వేరొక దానిపై ఆధారపడదు కాబట్టి మార్పు చెందదు. మార్పు అనేది వేరొకదానిపై ఆధారపడి ఉంటుంది కాబట్టి, మార్పు చెందటం అనేది తత్త్వం కాదు. ద్రవ్యం యొక్క వాస్తవ తత్త్వం బాహ్యామైన కారకాలపై ఆధారపడి ఉండదు. ఉన్న ద్రవ్యంలో విశేషత్వం ఏర్పడటమనేది బాహ్య విషయాలవల్ల కలుగుతుంది. విశేషత్వం అంటే మార్పు. జాగ్రత్, స్వప్నావస్థలలో కలిగే అనుభవాలన్నీ విశేషణాలే (అంటే మార్పులే). దేని యొక్క స్వరూపం ఇతరములమీద ఆధారపడదో అది దాని యొక్క తత్త్వం (స్వాభావిక స్థితి). ఏది ఇతరాలపై ఆధారపడి ఉంటుందో అది దాని తత్త్వం కాదు. ఎందుకంటే ఇతరాలు లేనప్పుడు అది (ఆ మార్పు) ఉండదు కాబట్టి. అందువలన సుషుప్తియే స్వాభావిక స్థితి అయినందున, జాగ్రత్ స్వప్నములలో లాగా, ఆ స్థితిలో ఏ మార్పు ఉండదు. (అందుకనే సుషుప్తిలో ద్వైతం దర్శించబడదు అని అభిప్రాయం).

ఈశ్వరుడు ఆత్మకు వేరైనవాడని భావించేవారికి, సృష్టి కూడా (ఆత్మకు) వేరైనదే. ఎందుకంటే, భయం అనేది తనకు అన్యమైనది ఉన్నప్పుడు కలుగుతుంది కాబట్టి, వారిలో భయం తొలగిపోదు. ఆత్మకు వేరుగా ఉన్నది నశించదు, లేనిది ఉత్పన్నం కాదు. (ఆత్మకు అన్యంగా ఈశ్వరున్నాడనుకొంటే, ఆ అన్యత్వం వల్ల భయం ఉండి తీరుతుంది. ఈశ్వరుడు శాశ్వతుడైనందువల్ల శ్రుతిలో చెప్పినట్లు అభయస్థితిని పొందటం అనేది ఎన్నటికీ ఉండదు. కాబట్టి, శ్రుతి వాక్యానికి విరుద్ధమైన పరిస్థితి ఏర్పడుతుంది. అందుచేత, ఈశ్వరుడు ఆత్మకు అన్యంగా ఉన్నాడు అనే ద్వైతభావన సమంజసమైనది కాదని అభిప్రాయం).

అభ్యంతరం – భయం అనేది ఆత్మకు అన్యమైన ఇతర సహకారి కారణాలవల్ల కలుగుతుంది. (జీవుల పాప పుణ్యాల కారణంగా ఈశ్వరుడు భయాన్ని కలిగిస్తాడు. కాని, పాపపుణ్యాల నుండి ముక్తిని సాధించిన వానికి ఈశ్వరుని వల్ల భయం ఉండదు. – స్వామి గంభీరానంద).

సమాధానం – కాదు. (క్లుప్తంగా) ఎందుకంటే, వాటికి (ఆత్మకు అన్యమైన ఈ సహకారి కారణాలైన పాపపుణ్యాలకు ఈశ్వరునితో) సమాన స్థితి ఉంటుంది కాబట్టి. (వివరంగా) పాపపుణ్యాదులకు ఏ శాశ్వతమైనట్టిది లేదా అశాశ్వతమైనట్టిది సహాయపడుతుందో, దాని సహాయం కారణంగా కలిగే మరొకటి (దానికి అన్యమైనది) ఇతరాలకు భయహేతువు అవుతుందో, అట్టిది తనంత తానుగా నశించదు కాబట్టి భయం నివృత్తి కాదు. అది తనంత తానే నశిస్తుందనుకొంటే, సత్ మరియు అసత్ లు ఒకదాని నుండి మరొకదానికి పరిణామం చెందే అవకాశం ఉంటుంది. అదే అయితే, దేనిలోనూ ఎవ్వరికీ నమ్మకం అనేది ఉండదు. అద్వైత పరంగా చూస్తే, ఈ అభ్యంతరం నిలవదు. ఎందుకంటే, సంసారం అవిద్యవల్ల అధ్యారోపించబడింది కాబట్టి. తిమిరమనే కంటి దోషం కలవానిచే చూడబడే రెండవ చంద్రుడు, నిజంగా ఉన్నవాడూ కాదు లేదా తనంత తానుగా నశించనూ లేదు.

అభ్యంతరం – విద్య మరియు అవిద్య రెండూ ఆత్మధర్మాలైతే? {విద్య అవిద్యను నిర్మూలించేటట్లైతే, అవి రెండూ ఆత్మకు ధర్మాలయి ఉండాలి. వాటి ఉత్పత్తి లేదా వినాశనాల ద్వారా ఆత్మ పరిణామాన్ని పొందవలసి ఉంటుంది. – స్వామి గంభీరానంద}.

సమాధానం – అలా కాదు. (విద్య మరియు అవిద్యలను ఆత్మయొక్క ధర్మాలుగా పరిగణించడం కుదరదు). (క్లుప్తంగా) ఎందుకంటే అవి ప్రత్యక్షంగా అనుభవంలో ఉన్నాయి కాబట్టి. (వివరంగా) వివేకం మరియు అవివేకం రంగువంటి వాటిలాగా అంతఃకరణంలో నేరుగా అనుభవంలోకి వస్తున్నాయి. విషయంగా అనుభవంలోకి వచ్చే రంగు, అనుభవించేవాడి యొక్క ధర్మం కాదు. 'నేను మూర్ఖుడను', 'నా తెలివి వివేకం లేనిది' అంటూ అజ్ఞానం అనుభవమౌతోంది. అలాగే, జ్ఞానం కూడా (ఆత్మకు) భిన్నంగా అనుభవంలోకి వస్తోంది. జ్ఞానులు ఆత్మజ్ఞానాన్ని ఇతరులకు బోధిస్తారు మరియు ఇతరులు దానిని గ్రహిస్తారు కూడా. అందువలన విద్య మరియు అవిద్యలను నామరూపాల కోవలోనే చేర్చాలి కాని, ఆత్మధర్మాలుగా పరిగణించరాదని 'నామరూపయోర్నిర్వహితా తే యదంతరా తద్బ్రహ్మ' (ఛా.ఉ. 8-14-1) అని శ్రుతి ప్రకటిస్తోంది. {శుద్ధ చైతన్యం వల్ల ఉనికిని కలిగిన అవిద్య, అంతఃకరణంగా పరిణమిస్తుంది. తిరిగి, ఆ అంతఃకరణమే సాత్విక లేదా తామసిక గుణాల ప్రభావంచేత యదార్థ విజ్ఞానంగాను మరియు దోషంగాను పరిణామం చెందుతుంది. చైతన్యమనబడే ద్రవ్యం ఆ అంతఃకరణంపైన ప్రతిబింబించినప్పుడు, దానిని తెలిసినది అని కాని లేదా భ్రాంతి అని కాని అంటారు. యదార్థానికి చైతన్యమనేది తెలిసికొనేది కాదు మరియు భ్రాంతిపొందేది కాదు. – ఆనందగిరి టీక}. రాత్రింబవళ్లు సూర్యునిలో ఉన్నవని కల్పించినట్లుగానే, ఆ నామరూపాలు బ్రహ్మలో ఉన్నవిగా కల్పించడమైనది. కాని, యదార్థానికి అవి అక్కడ లేవు.

అభ్యంతరం – (ఆత్మకు మరియు బ్రహ్మానికి) అభిన్నత్వమే అయితే, 'ఏతమానందమయమ్ అత్మానముపసంక్రామతి' (తై.ఉ. 2-8-5) అన్న శ్రుతి వాక్యం ప్రకారం, ఒకే తత్త్వం తానే అనుభవించే కర్తగాను మరియు అనుభవానికి వచ్చే విషయంగానూ కూడా ఉండటమనే అసందర్భత ఏర్పడుతుంది కదా!

సమాధానం – కాదు. ఎందుకంటే, సంక్రమిస్తుంది అంటే విజ్ఞానం సిద్ధిస్తుందనే. ఇక్కడ సంక్రమణమంటే జలగలాగా అని ఉద్దేశ్యం కాదు. మరెలా? సంక్రమణం అన్న శ్రుతిపాఠానికి విజ్ఞానసిద్ధి అనే అర్థం. {ఆనందమయమైన ఆత్మ పరమాత్మకాదు మరియు సంక్రమణ అంటే దానిని చేరుట అనే భావన కూడా కాదు. కాని, బ్రహ్మను ఒక వస్తువుగా లేదా విషయంగా కాకుండా, ఆత్మతో తాదాత్మ్యతను సిద్ధించుకోవడం ద్వారా పరిణామాన్ని లేదా ఆనందమయమైన ఆత్మను పొరపాటున ఆత్మగా అంగీకరించడాన్ని తిరస్కరించాలని ఇక్కడ అభిప్రాయం. – ఆనందగిరి టీక}.

అభ్యంతరం – ఉపసంక్రామతి అన్నదానికి ప్రధానంగా సంక్రమణమని అర్థం కదా!

సమాధానం – కాదు. ఎందుకంటే, అన్నమయకోశం విషయంలో ఇలా కనబడటం లేదు. అన్నమయమైన శరీరాన్ని పొందే విషయంలో (విరాట్ విషయంలో) దానికి (ఆ విరాట్ శరీరానికి) బాహ్యంగా ఉన్నలోకాలనుండి జలగలాగా కాని లేదా మరేవిధంగా కాని చేరడమనేది చూడటం లేదు.

అభ్యంతరం – మనోమయమైన శరీరం లేదా విజ్ఞానమయమైన శరీరం బయటకు వెళ్ళి తిరిగి వాటి యథాస్థానాన్ని పొందగలవు కదా!

<u>**సమాధానం**</u> – కాదు. ఎందుకంటే ఆత్మ క్రియకు విరోధం కాబట్టి. (అంటే ఆత్మ విషయంలో క్రియ అనేది ఉండదు కాబట్టి). మనోమయ శరీరం లేదా విజ్ఞానమయ శరీరం వాటి యథాతథ స్థితిని చేరతాయనడం, అన్నమయానికి వేరైనది అన్నమయాన్ని చేరుతుందని మీరు మొదటలో లేవనెత్తిన వాదనతో విభేదిస్తుంది. అదేవిధంగా, సంక్రమణమంటే ఆనందమయమైన ఆత్మ దాని పూర్వస్థితిని తిరిగి పొందటం కాదు. {ఆనందమయ ఆత్మ విషయంలో సంక్రమణమంటే, ఒక దుఃఖానుభవం నుండి తిరిగి సహజ స్థితికి రావడం అని ప్రతివాది చెప్పవచ్చు. కాని, ఇది కూడా ప్రతివాది యొక్క వాదనా ధోరణికి విరుద్ధమౌతుంది. తన సహజ స్థితికి తాను చేరటమనేది సంక్రమణ అన్న శబ్దం యొక్క వాస్తవమైన అర్థంకాదు. – స్వామి గంభీరానంద}.

కాబట్టి, సంక్రమణ అంటే పొందటం కాదు, అన్నమయకోశాది పంచకోశాలలో ఒక దానిని, వాటిలోని మరొకటి చేరడం కూడా కాదు. చివరగా, సంక్రమణ అంటే అన్నమయమైన ఆత్మ నుండి ఆనందమయమైన ఆత్మ వరకు గల వాటన్నింటికి భిన్నమైన జ్ఞానం మాత్రమే అని చెప్పగలం. ఆకాశం మొదలుకొని అన్నమయకోశం వరకు గల కార్యాలను సృజించి వాటిలో ప్రవేశించిన కారణంగా ఆత్మ ఆనందమయకోశంలో ఉన్నప్పటికీ సర్వవ్యాపకమైనందున, ఆత్మకు హృదయగుహతో సంబంధం ఏర్పడింది. ఈ సంబంధం వల్ల అన్నమయాదులవంటి అనాత్మ విషయాలు ఆత్మయే అనే భ్రమ కలుగుతోంది. సంక్రమణమనే వివేక జ్ఞానం ఉదయించడం వల్ల మాత్రమే ఈ భ్రమ తొలగిపోతుంది కాబట్టి, సంక్రమణ అంటే జ్ఞానం మాత్రమే అని అర్థం గ్రహించాలి. సంక్రమణ శబ్దానికి అవిద్యవల్ల కలిగే ఈ విభ్రమాన్ని నశింపచేసేదనే అర్థాన్ని చెప్పవచ్చు. వేరొక విధంగా సర్వగతమైన ఆత్మకు సంక్రమణాన్ని చెప్పలేం. ఆత్మకు భిన్నమైనది (ఆత్మను పొందేటటువంటి) మరొక వస్తువేదీ లేదు కాబట్టి కూడా (ఆత్మకు సంక్రమణాన్ని చెప్పలేం). ఆత్మ తనను తాను సంక్రమించుకొంటుంది అని కూడా చెప్పలేం. జలగ తనను తాను చేరడం లేదు. అందువలన, అనేకంగా పరిణమించడం, సృష్టి ప్రవేశము, ఆనందంతో నిండియుండటం, భయరహితం, సంక్రమణత్వం వంటి లక్షణాలు బ్రహ్మకు ప్రాథమికమైన సర్వవ్యవహారాల నిమిత్తం కల్పించబడినవి అన్నది, 'సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ' అన్న వాక్యంలో చెప్పబడిన లక్షణాలున్నదనే ప్రతిపాదనకు అర్థం. కాని, పారమార్థికంగా నిర్వికల్పమైన బ్రహ్మకు ఎటువంటి వికల్పాలు ఉండవు.

'తత్ అపి' ఈ విధంగా, క్రమక్రమంగా నిర్వికల్పమైన ఆత్మను సంక్రమించుకోవడం వల్ల, దేనినుండి భయాన్ని పొందకపోవడం మరియు అభయ స్థితిలో నిలిచి ఉండటం గురించి, 'ఏషః శ్లోకః భవతి' అక్కడ ఈ శ్లోకం ఉన్నది. ఈ శ్లోకం ప్రకరణం యొక్క అర్థాన్ని సంగ్రహంగా వివరిస్తూ, ఆనందవల్లి అనే ఈ భాగం యొక్క అర్థాన్ని విశదంగా ప్రకటిస్తోంది.

<u>తైత్తిరీయోపనిషత్ – ద్వితీయాధ్యాయం – 9వ అనువాకం</u>

యతో వాచో నివర్తన్తే । అప్రాప్య మనసా సహ ।

ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ । న బిభేతి కుతశ్చనేతి ।

ఏతగ్ం హ వావ న తపతి । కిమహగ్ం సాధు నా కరవమ్ । కిమహం పాపమకరవమితి । స య ఏవం విద్వానేతే ఆత్మానగ్ం స్పృణుతే । ఉభే హ్యేవైష ఏతే ఆత్మానగ్ం స్పృణుతే । య ఏవం వేద । ఇత్యుపనిషత్ ।। ।। 2-9-1 ।।

।। ఇతి నవమోఽనువాకః ।।

।। ఇతి బ్రహ్మానన్దవల్లీ సమాప్తా ।।

మంత్రార్థం – దేనిని పొందలేక వాక్కు మనసుతో సహా వెనుకకు మరలుతుందో, ఆ బ్రహ్మానందాన్ని సాధించిన జ్ఞాని దేనిగురించైనా భీతిని చెందడు.

అట్టివాడు (అంటే అట్టి జ్ఞాని), 'నేనెందుకు పుణ్యకార్యాలు చేయడం లేదు? మరియు నేనెందుకు పాపాన్ని చేస్తున్నాను?' అనే పరితాపాన్ని ఖచ్చితంగా పొందడు. ఆవిధంగా జ్ఞాని ఈ రెండింటిని (అంటే పుణ్యపాపాలను) సమంగానే ఆత్మగానే రూఢి పరచుకొంటాడు. ఎందువలనంటే, ఎవడైతే దీనిని ఇలా తెలుసుకొంటాడో అతడు ఈ రెండూ ఆత్మయేనని రూఢిచేసుకొంటాడు కాబట్టి. గుహ్యమైన ఉపదేశమిది.

శంకరుల భాష్యం

యతః యస్మాత్ నిర్వికల్పాత్ యథోక్తలక్షణాత్ అద్వయానందాత్ ఆత్మనః, వాచః అభిధానాని ద్రవ్యాదిసవికల్పవస్తువిషయాణి వస్తుసామాన్యాన్నిర్వికల్పే అద్వయేఽపి బ్రహ్మణి ప్రయోక్తృభిః ప్రకాశనాయ ప్రయుజ్యమానాని, అప్రాప్య అప్రకాశ్యైవ నివర్తంతే స్వసామర్థ్యాద్ధీయంతే . మన ఇతి ప్రత్యయో విజ్ఞానం . తచ్చ, యత్రాభిధానం ప్రవృత్తమతీంద్రియేఽప్యర్థే, తదర్థే చ ప్రవర్తతే ప్రకాశనాయ . యత్ర చ విజ్ఞానం , తత్ర వాచః ప్రవృత్తిః . తస్మాత్ సహైవ వాఙ్మనసయోః అభిధానప్రత్యయోః ప్రవృత్తిః సర్వత్ర . తస్మాత్ బ్రహ్మప్రకాశనాయ సర్వథా ప్రయోక్తృభిః ప్రయుజ్యమానా అపి వాచః యస్మాదప్రత్యయవిషయాదనభిధేయాదదృశ్యాదివిశేషణాత్ సహైవ మనసా విజ్ఞానేన సర్వప్రకాశనసమర్థేన నివర్తంతే, తం బ్రహ్మణ ఆనందం శ్రోత్రియస్య అవృజినస్య అకామహతస్య సర్వైషణావినిర్ముక్తస్య ఆత్మభూతం విషయవిషయిసంబంధవినిర్ముక్తం స్వాభావికం నిత్యమవిభక్తం పరమానందం బ్రహ్మణో విద్వాన్ యథోక్తేన విధినా న బిభేతి కుతశ్చన, నిమిత్తాభావాత్ . న హి తస్మాద్విదుషః అన్యద్వస్త్వంతరమస్తి భిన్నం యతో బిభేతి . అవిద్యయా యదా ఉదరమంతరం కురుతే, అథ తస్య భయం భవతీతి హి యుక్తం . విదుషశ్చ అవిద్యాకార్యస్య తైమిరికదృష్టద్వితీయచంద్రవత్ నాశాద్భయనిమిత్తస్య న బిభేతి కుతశ్చనేతి యుజ్యతే . మనోమయే చ ఉదాహృతః మంత్రః, మనసో బ్రహ్మవిజ్ఞానసాధనత్వాత్ . తత్ర బ్రహ్మత్వమధ్యారోప్య తత్స్తుత్యర్థం న బిభేతి కదాచనేతి భయమాత్రం ప్రతిషిద్ధం ; ఇహ అద్వైతవిషయే న బిభేతి కుతశ్చనేతి భయనిమిత్తమేవ ప్రతిషిధ్యతే . నన్వస్తి భయనిమిత్తం సాధ్వకరణం పాపక్రియా చ . నైవం . కథమితి, ఉచ్యతే - ఏతం యథోక్తమేవంవిదం , హ వావ ఇత్యవధారణార్థౌ, న తపతి నోద్వేజయతి న సంతాపయతి . కథం పునః సాధ్వకరణం పాపక్రియా చ న తపతీతి, ఉచ్యతే - కిం కస్మాత్ సాధు శోభనం కర్మ నాకరవం న కృతవానస్మి ఇతి పశ్చాత్సంతాపో భవతి ఆసన్నే మరణకాలే ; తథా కిం కస్మాత్ పాపం ప్రతిషిద్ధం కర్మ అకరవం కృతవానస్మి ఇతి చ నరకపతనాదిదుఃఖభయాత్ తాపో భవతి . తే ఏతే సాధ్వకరణపాపక్రియే ఏవమేనం న తపతః, యథా అవిద్వాంసం తపతః .

కస్మాత్పునర్విద్వాంసం న తపత ఇతి, ఉచ్యతే - స య ఏవంవిద్వాన్ ఏతే సాధ్వసాధునీ తాపహేతూ ఇతి ఆత్మానం స్పృణుతే ప్రీణాతి బలయతి వా, పరమాత్మభావేన ఉభే పశ్యతీత్యర్థః . ఉభే పుణ్యపాపే హి యస్మాత్ ఏవం ఏష విద్వాన్ ఏతే ఆత్మానాత్మరూపేణైవ పుణ్యపాపే స్వేన విశేషరూపేణ శూన్యే కృత్వా ఆత్మానం స్పృణుత ఏవ . కః ? య ఏవం వేద యథోక్తమద్వైతమానందం బ్రహ్మ వేద, తస్య ఆత్మభావేన దృష్టే పుణ్యపాపే నిర్వీర్యే అతాపకే జన్మాంతరారంభకే న భవతః . ఇతీయం ఏవం యథోక్తా అస్యాం వల్ల్యాం బ్రహ్మవిద్యోపనిషత్ , సర్వాభ్యః విద్యాభ్యః పరమరహస్యం దర్శితమిత్యర్థః - పరం శ్రేయః అస్యాం నిషణ్ణమితి ..

.. ఇతి నవమానువాకభాష్యం ..

.. ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యస్య శ్రీగోవిందభగవత్పూజ్యపాదశిష్యస్య శ్రీమచ్ఛంకరభగవతః కృతౌ తైత్తిరీయోపనిషద్భాష్యే బ్రహ్మానందవల్లీభాష్యం సంపూర్ణం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'యతః' దేనినుండి అయితే, అంటే వికల్పములు లేనిది, ముందు చెప్పబడిన లక్షణాలు కలది, అద్వయమైన ఆనందంతో నిండినదైన ఏ ఆత్మ నుండి, 'వాచః' వికల్పములు గల ద్రవ్యాది వస్తు విషయాలను ఎరుకపరిచే వాక్కులు (శబ్దములు). నిర్వికల్పమైన మరియు అద్వయమైన బ్రహ్మమును గురించి తెలియచెప్పే సందర్భంగా కూడా వాక్కులు ప్రయోక్తలచే ప్రయోగించబడినప్పటికీ, ఆ వాక్కులు కూడా, 'అప్రాప్య' చేరకుండానే, (బ్రహ్మమును) ప్రకాశింప చేయకుండానే, 'నివర్తన్తే' వెనుదిరుగుతాయో అసమర్థమౌతాయో. 'మనః' అంటే విజ్ఞానానికి ప్రత్యయం. వాక్కు ఏ వస్తువును ఎరుకపరుస్తున్నా, ఇంద్రియాలకు అతీతమైన విజ్ఞానం ఆ వస్తువును మరియు దాని విశిష్టతను ఆవరిస్తుంది. అంటే, ఎక్కడ విజ్ఞానముంటుందో అక్కడ వాక్కు యొక్క ప్రవృత్తి ఉంటుంది. అందువలన, సర్వత్రా వాక్కు మనసులు కలిసే ప్రవర్తిల్లుతాయి. ఆ బ్రహ్మము అన్ని భావనలకు, వాక్కులకు అతీతమైనందున, అదృశ్యాది విశేషణాలు కలిగియున్నందు వలన, దానిని ప్రకటనం చేయడానికి ప్రయోక్తలు అన్నిరకాలుగా వాక్కులకు ప్రయోగిస్తున్నప్పటికీ, అవన్నీ కూడా 'మనసా సహ' మనసుతో సహా, అంటే అన్నింటినీ ప్రకాశింపచేసే సామర్థ్యం గల విజ్ఞానంతో సహా అని అభిప్రాయం. 'బ్రహ్మణః ఆనన్దమ్' బ్రహ్మానందాన్ని, అంటే బ్రహ్మము యొక్క పరమానందమే. శ్రోత్రియుడు, పాపరహితుడు, కోరికలచే మోహాన్ని పొందనివాడు, అన్ని ఈషణాలనుండి విముక్తి చెందినవాని యొక్క ఆత్మ. తెలియబడేది, తెలుసుకొనేవాడు అనే సంబంధం లేనిది, స్వాభావికమైనది, శాశ్వతమైనది, అవిచ్ఛిన్నమైనది అయిన బ్రహ్మము యొక్క ఆ పరమానందాన్ని తెలుసుకొన్న 'విద్వాన్' జ్ఞాని, అంటే ముందు చెప్పిన పద్ధతి ద్వారా తెలుసుకొన్నవాడు, 'న బిభేతి కుతశ్చన' భయానికి కారణమేదీ లేనందువల్ల దేనిగురించి కూడా భీతినొందడు. భయాన్ని కలిగించే వేరొక వస్తువు జ్ఞానికి భిన్నంగా ఉండదు. ఎప్పుడైతే అవిద్యవల్ల ఈ బ్రహ్మములో ఏ స్వల్పమాత్రమైన భిన్నత్వాన్ని కల్పనచేస్తామో, అప్పుడు భయం కలగడం సమంజసమే (ఈ అధ్యాయంలోని 7వ అనువాకంలో చెప్పినట్లుగా). కాని, జ్ఞానికి, తిమిరవ్యాధిగ్రస్తుని రెండవ చంద్రునిలాగా, అజ్ఞానంచేత కల్పించబడినవి నశించిన కారణంగా, అతడు దేనివల్లనైనా భీతినిపొందడనడం సరియైనదే. బ్రహ్మయొక్క విజ్ఞానాన్ని సాధించడానికి మనసు సాధనం కాబట్టి, ఈ చెప్పబడిన మంత్రం మనోమయ సందర్భానికి కూడా అన్వయిస్తుంది. కాని, అక్కడ (ఈ అధ్యాయంలోని 4వ అనువాకంలో) మనోమయమైన ఆత్మయందు బ్రహ్మమును అధ్యారోపణ చేసి, ఆ కల్పిత బ్రహ్మ యొక్క గొప్పదనాన్ని చెప్పడం కోసం 'న బిభేతి కదాచన'

ఏకాలంలోనూ భయాన్ని పొందడు అంటూ భయాన్ని మాత్రమే నిషేధించారు. కాని ఇక్కడ ఈ అద్వయబ్రహ్మ విషయంలో, 'న బిభేతి కుతశ్చన' దేనివల్లనూ భీతిచెందడు అని, భయానికి కారణమైన దాన్ని నిషేధిస్తున్నారు.

అభ్యంతరం – కాని, భయ కారణాలైన పుణ్యక్రియలు చేయకపోవడం, పాపక్రియలు చేయడం వంటివి ఉంటూనే ఉన్నాయి కదా!

సమాధానం – అలా లేదు. ఎలాగ? అని అంటే చెప్తున్నారు.

'ఏతమ్' పైన చెప్పిన రీతిగా తెలుసుకొన్న విద్వాంసునికి అంటే జ్ఞానికి, 'న తపతి' (పుణ్యకార్యాలు చేయలేకపోయాననే అనే) ఉద్వేగం కాని, (పాపకర్మలు చేశాననే) పశ్చాత్తాపం కాని ఉండదు. 'హ' మరియు 'వావ' శబ్దాలు భావ పటిష్టతను సూచిస్తున్నాయి. పుణ్యక్రియలు చేయకపోవడం, పాపక్రియలు చేయడం వంటివి ఎలా ప్రభావితం చేయవు? అన్న ప్రశ్నకు సమాధానం ఇలా చెప్తున్నారు. మరణకాలం సమీపించినప్పుడు, 'కిమ్' ఎందుచేత, 'అహమ్' నేను, 'సాధు' శుభకర్మలు, 'న అకరవమ్' చేయలేదు అని పశ్చాత్తాపం కలుగుతుంది. అలాగే, 'కిమ్' ఎందుచేత, 'అహమ్' నేను, 'పాపమ్' నిషేధించబడిన కర్మలను 'అకరవమ్' చేశాను అని కూడా, నరకపతనం వల్ల కలగబోయే దుఃఖ భయంచేత, సంతాపం కలుగుతుంది. ఈ రెండూ, పుణ్యం చేయకపోవడం మరియు పాపకర్మలు చేయడం అనేవి, అజ్ఞానిని బాధించినట్లుగా, జ్ఞానిని తాపానికి గురిచేయవు. ఎందుచేత, జ్ఞానిని తాపానికి గురిచేయవు? అన్న ప్రశ్నకు ఇలా సమాధానం చెప్తున్నారు. 'సః యః ఏవమ్ విద్వాన్' ఆ విధంగా (బ్రహ్మమును) ఎవడు తెలుసుకొంటాడో అతడు, 'ఏతే' తాపానికి కారణాలైన ఆ పుణ్యపాపాలను, 'ఆత్మానమ్' ఆత్మయేనని, 'స్పృణుతే' స్పష్టం లేదా దృఢి చేసుకుంటాడు లేదా ఆ రెంటినీ పరమాత్మగానే దర్శిస్తాడని అభిప్రాయం. 'హి' ఆ విధంగా ఎప్పుడైతే, 'ఏష' అతడు అంటే ఆ విద్వాంసుడు లేదా జ్ఞాని, 'ఏతే ఉభే' ఆ పుణ్యపాపాల విశిష్టతలను పోగొట్టుకొని 'ఆత్మానమ్' ఆత్మను 'స్పృణుతే' మరింత బలోపేతమే చేసుకొంటాడు. ఎవరు? 'యః ఏవమ్ వేద' బ్రహ్మమును ఆ విధంగా, అంటే ముందు చెప్పినట్లుగా అద్వయంగా మరియు ఆనందంగా తెలుసుకొన్నవాడు. అతని యొక్క ఆత్మభావనా దృష్టివల్ల పుణ్యపాపాలు రెండూ నిర్వీర్యం కాబడి, దుఃఖం కాని మరియు పునర్జన్మనివ్వడం కాని సంభవించదు. 'ఇతి ఉపనిషత్' ఇది రహస్యమైన ఉపదేశం. ఈ చెప్పిన విధంగా, ఈ భాగంలో బ్రహ్మవిద్య అనబడే ఉపనిషత్తు బోధించబడింది. అంటే, పరమ శ్రేయస్సు దీనిలో నిండియున్నది కాబట్టి, అన్ని విద్యలలోకెల్లా పరమ రహస్యమైనదాన్ని దర్శింపచేశారని అభిప్రాయం.

సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై । తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై ।

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ॥

భృగువల్లీ

తైత్తిరీయోపనిషత్ – తృతీయాధ్యాయం – 1వ అనువాకం

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై । తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై ।

ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ।।

శంకరుల భాష్యం

సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ ఆకాశాదికార్యమన్నమయాంతం సృష్ట్వా తదేవానుప్రవిష్టం విశేషవదివోపలభ్యమానం యస్మాత్ , తస్మాత్ సర్వకార్యవిలక్షణం అదృశ్యాదిధర్మకమేవ ఆనందం తదేవాహమితి విజానీయాత్ , అనుప్రవేశస్య తదర్థత్వాత్ ; తస్యైవం విజానతః శుభాశుభే కర్మణీ జన్మాంతరారంభకే న భవతః ఇత్యేవమానందవల్ల్యాం వివక్షితోఽర్థః . పరిసమాప్తా చ బ్రహ్మవిద్యా . అతః పరం బ్రహ్మవిద్యాసాధనం తపో వక్తవ్యం ; అన్నాదివిషయాణి చ ఉపాసనాన్యనుక్తానీత్యతః ఇదమారభ్యతే -

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

సత్యము, జ్ఞానము మరియు అనంతమైనటువంటి బ్రహ్మ, ఆకాశంతో మొదలుపెట్టి అన్నమయం వరకు సృష్టి చేసి, వాటిలో ప్రవేశించియుండడం చేత, విశేషతలు కలిగియున్నట్లుగా అనిపిస్తున్నది. అందుచేత, (ఆకాశాది) సర్వకార్యాలకు విలక్షణమై, అదృశ్యత అనే ధర్మం కలిగినట్టి ఆనందమే నేను అనే అనుభూతిని (సాధకుడు) పొందాలి. అనుప్రవేశమన్నదానికి ఇదే అర్థం. ఆ విధంగా దానిని తెలుసుకొన్నవాని విషయంలో, శుభాశుభ కర్మలు మరుజన్మలను కలిగించవు. ఆనందవల్లీ అన్న ఉపనిషత్తు యొక్క భాగం ద్వారా వెలిబుచ్చిన అభిప్రాయం ఇదే. దానితో బ్రహ్మ విద్య పరిసమాప్తమైంది. తదుపరి, బ్రహ్మ విద్యకు సహకరించే ధ్యానాన్ని చెప్పాలి. దీనితోపాటుగా, ఇంతకు ముందు చెప్పబడనటువంటి అన్నానికి సంబంధించిన ఉపాసనలు కూడా చెప్పవలసి ఉంది. అందుకోసం, ఈ భాగాన్ని ప్రారంభిస్తున్నారు.

(శిక్షావల్లీలో బ్రహ్మవిద్యను పొందటానికి సాధనాలు చెప్పారు కదా. మళ్లీ ఇక్కడ ఏమి చెప్తున్నారు అనే సందేహం కలగవచ్చు. శిక్షావల్లీలో బహిరంగ సాధనల గురించి మాత్రమే ప్రస్తావించారు. ఇక్కడ ఈ భృగువల్లీలో బ్రహ్మను గురించిన విచారణను బోధిస్తున్నారు.)

భృగుర్వై వారుణిః । వరుణం పితరముపససార ।

అధీహి భగవో బ్రహ్మేతి । తస్మా ఏతత్ప్రోవాచ ।

అన్నం ప్రాణం చక్షుః శ్రోత్రం మనో వాచమితి ।

తగ్ంం హోవాచ । యతో వా ఇమాని భూతాని జాయన్తే ।

యేన జాతాని జీవన్తి । యత్ప్రయన్త్యభిసంవిశన్తి ।

తద్విజిజ్ఞాసస్వ । తద్బ్రహ్మేతి । స తపోఽతప్యత ।

స తపస్తప్త్వా ।। ।। 3-1-1 ।।

।। ఇతి ప్రథమోఽనువాకః ।।

మంత్రార్థం – వరుణుని పుత్రునిగా ఖ్యాతిగాంచిన భృగువు తండ్రిని సమీపించి 'హే భగవన్, బ్రహ్మను గురించి బోధించు' అని అడిగాడు. అతనితో (వరుణుడు) 'అన్నం, ప్రాణం, కన్ను, చెవి, మనసు, వాక్కు' అని చెప్పాడు. వరుణుడు ఇంకా ఇలా అన్నాడు. 'దేనినుండి ఈ ప్రాణులన్నీ జన్మిస్తున్నాయో, దేని వల్ల జన్మించినవి జీవిస్తున్నాయో, దేని వైపు చరించి లయిస్తున్నాయో, దానిని తపించి తెలుసుకో. అదియే బ్రహ్మ'. అతడు (ఆ భృగువు) తపాన్ని ఆచరించాడు. తపాన్ని ఆచరించిన మీదట,

శంకరుల భాష్యం

ఆఖ్యాయికా విద్యాస్తుతయే, ప్రియాయ పుత్రాయ పిత్రోక్తేతి - భృగుర్వై వారుణిః . వై - శబ్దః ప్రసిద్ధానుస్మారకః, భృగురిత్యేవం నామా ప్రసిద్ధో అనుస్మార్యతే, వారుణిః వరుణస్యాపత్యం వారుణిః వరుణం పితరం బ్రహ్మ విజిజ్ఞాసుః ఉపససార ఉపగతవాన్ - అధీహి భగవో బ్రహ్మ ఇత్యనేన మంత్రేణ . అధీహి అధ్యాపయ కథయ . స చ పితా విధివదుపసన్నాయ తస్మై పుత్రాయ ఏతత్ వచనం ప్రోవాచ - అన్నం ప్రాణం చక్షుః శ్రోత్రం మనో వాచం ఇతి . అన్నం శరీరం తదభ్యంతరం చ ప్రాణం అత్తారం అనంతరముపలబ్ధిసాధనాని చక్షుః శ్రోత్రం మనో వాచం ఇత్యేతాని బ్రహ్మోపలబ్ధౌ ద్వారాణ్యుక్తవాన్ . ఉక్త్వా చ ద్వారభూతాన్యేతాన్యన్నాదీని తం భృగుం హోవాచ బ్రహ్మణో లక్షణం . కిం తత్ ? యతః యస్మాత్ వా ఇమాని బ్రహ్మాదీని స్తంబపర్యంతాని భూతాని జాయంతే, యేన జాతాని జీవంతి ప్రాణాంధారయంతి వర్ధంతే, వినాశకాలే చ యత్ప్రయంతి యద్బ్రహ్మ ప్రతిగచ్ఛంతి, అభిసంవిశంతి తాదాత్మ్యమేవ ప్రతిపద్యంతే, ఉత్పత్తిస్థితిలయకాలేషు యదాత్మతాం న జహతి భూతాని, తదేతద్బ్రహ్మణో లక్షణం , తద్బ్రహ్మ విజిజ్ఞాసస్వ విశేషేణ జ్ఞాతుమిచ్ఛస్వ ; యదేవంలక్షణం బ్రహ్మ తదన్నాదిద్వారేణ ప్రతిపద్యస్వేత్యర్థః . శ్రుత్యంతరం చ - 'ప్రాణస్య ప్రాణముత చక్షుషశ్చక్షురుత శ్రోత్రస్య శ్రోత్రమన్నస్యాన్నం మనసో యే మనో విదుస్తే నిచిక్యుర్బ్రహ్మ పురాణమగ్ర్యం' (బృ. ఉ. 4 . 4 . 18) ఇతి బ్రహ్మోపలబ్ధౌ ద్వారాణ్యేతానీతి దర్శయతి . స భృగుః బ్రహ్మోపలబ్ధిద్వారాణి బ్రహ్మలక్షణం చ శ్రుత్వా పితుః, తపో బ్రహ్మోపలబ్ధిసాధనత్వేన అతప్యత తప్తవాన్ . కుతః పునరనుపదిష్టస్యైవ తపసః సాధనత్వప్రతిపత్తిర్భృగోః ? సావశేషోక్తేః . అన్నాదిబ్రహ్మణః ప్రతిపత్తౌ ద్వారం లక్షణం చ యతో వా ఇమాని ఇత్యాద్యుక్తవాన్ . సావశేషం హి తత్ , సాక్షాద్బ్రహ్మణోఽనిర్దేశాత్ . అన్యథా హి స్వరూపేణైవ బ్రహ్మ నిర్దేష్టవ్యం జిజ్ఞాసవే పుత్రాయ ఇదమిత్థంరూపం బ్రహ్మ ఇతి ; న చైవం నిరదిశత్ ; కిం తర్హి, సావశేషమేవోక్తవాన్ . అతోఽవగమ్యతే నూనం సాధనాంతరమప్యపేక్షతే పితా బ్రహ్మవిజ్ఞానం ప్రతీతి . తపోవిశేషప్రతిపత్తిస్తు సర్వసాధకతమత్వాత్ ; సర్వేషాం హి నియతసాధ్యవిషయాణాం సాధనానాం తప ఏవ సాధకతమం సాధనమితి హి ప్రసిద్ధం లోకే . తస్మాత్ పిత్రా అనుపదిష్టమపి బ్రహ్మవిజ్ఞానసాధనత్వేన తపః ప్రతిపేదే భృగుః . తచ్చ తపో బాహ్యాంతఃకరణసమాధానం ,

తద్ద్వారకత్వాద్బ్రహ్మప్రతిపత్తేః, 'మనసశ్చేంద్రియాణాం చ హ్యైకాగ్ర్యం పరమం తపః . తజ్జ్యాయః సర్వధర్మేభ్యః స ధర్మః పర ఉచ్యతే' ఇతి స్మృతేః . స చ తపస్తప్త్వా ..

.. ఇతి ప్రథమానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ప్రియుడైన పుత్రునికి తండ్రి చెప్తున్నాడు అని, ఈ కథాంశం విద్యయొక్క ఔన్నత్యాన్ని కీర్తిస్తోంది. 'భృగుర్వై వారుణిః'. 'వై' పదం ప్రసిద్ధి చెందినదాన్ని గుర్తుచేస్తుంది. 'భృగుః వై' భృగువు అన్న పేరుతో ప్రసిద్ధికెక్కిన వానిని గుర్తుచేస్తోంది. 'వారుణిః' వరుణుని కుమారుడు కాబట్టి వారుణుడు. ఆతడు, అంటే ఆ భృగువు, బ్రహ్మమును తెలుసుకోవాలనే తపన కలిగినవాడై, 'పితరమ్ వరుణమ్' తనతండ్రియైన వరుణుడిని, 'ఉపససార' సమీపించినవాడై, 'అధీహి భగవో బ్రహ్మ' అని కోరాడు. (ఓ పూజనీయుడా, బ్రహ్మమును గురించి బోధించు అని ప్రార్థించాడు). 'అధీహి' బోధించు లేదా చెప్పు. నియమానుసారంగా సమీపించినటువంటి 'తస్మై పుత్రాయ' కుమారుడైన అతనితో (భృగువుతో) తండ్రి ఇలా చెప్పాడు. 'అన్నమ్ ప్రాణమ్ చక్షుః శ్రోత్రమ్ మనో వాచమ్' అని. 'అన్నమ్' ఆహారం అంటే శరీరం, 'ప్రాణమ్' శరీరంలో ఉండి తినేది, ఆ తరువాత బ్రహ్మజ్ఞానాన్ని పొందటానికి సాధనాలైన 'చక్షుః' కన్నులు, 'శ్రోత్రమ్' చెవులు, 'మనః' మనస్సు, 'వాచమ్' వాక్కు. వీటిని బ్రహ్మప్రాప్తికి మార్గాలుగా లేదా ద్వారాలుగా చెప్పాడు. {లక్షించిన విషయాన్ని విశేషించడంలో ఇవి సహాయకారులనే విధంలో వీటిని ద్వారాలని చెప్పారు. శరీరం మరియు ఇతర ఇంద్రియాలు వాటి వ్యాపారాలు సాగించేందుకు (ఆత్మచైతన్యం ద్వారా తప్ప) మరోవిధమేదీ సాధ్యంకానందువల్ల, చైతన్యాన్ని శరీరాదులతో వేరుచేసి చెప్తున్నారు. – ఆనందగిరి టీక}. అన్నం మొదలైనవాటిని బ్రహ్మప్రాప్తికి ద్వారాలుగా చెప్పి, అతడు (వరుణుడు) 'తమ్' అతనితో (భృగువుతో) బ్రహ్మము యొక్క లక్షణాన్ని 'ఉవాచ' చెప్పాడు. ఏమిటది? (ఏమిటి ఆ లక్షణం?). 'యతః వై' దేనినుండి నిశ్చయంగా, 'ఇమాని భూతాని' ఈ జీవులన్నీ, అంటే బ్రహ్మతో మొదలుకొని గడ్డిపరక వరకూ గల జీవులన్నీ, 'జాయన్తే' జన్మిస్తున్నాయో, 'జాతాని' జన్మించినవి, 'యేన జీవన్తి' దేనిచే జీవిస్తున్నాయో, పెరుగుతున్నాయో, 'యత్' యే బ్రహ్మము వైపుగా, 'ప్రయన్తి' ప్రయాణించి, 'అభిసంవిశన్తి' కలసిపోతున్నాయో, అంటే తాదాత్మ్యతను పొందుతున్నాయో. అంటే, ఉత్పత్తి, స్థితి మరియు లయ కాలాలలో జీవులు దేనివల్ల వాటి అస్తిత్వాన్ని కోల్పోవో అని అర్థం. అదియే బ్రహ్మము యొక్క లక్షణం. ఆ బ్రహ్మమునే, 'విజిజ్ఞాసస్వ' బాగా తపించి తెలుసుకో. ఆ లక్షణం కల బ్రహ్మమును అన్నమ్ మొదలైనవాటి ద్వారా తెలుసుకో అని అభిప్రాయం. 'ప్రాణస్య ప్రాణముత చక్షుషశ్చక్షురుత శ్రోత్రస్య శ్రోత్రమన్నస్యాన్నం మనసో యే మనో విదుస్తే నిచిక్యుర్బ్రహ్మ పురాణమగ్ర్యం' (బృ.ఉ. 4-4-18) అంటూ మరొక శ్రుతి పాఠంకూడా బ్రహ్మమును పొందటానికి ఇవన్నీ ద్వారాలని భావించాలంటోంది. తండ్రినుండి బ్రహ్మము యొక్క లక్షణాన్ని, బ్రహ్మమును పొందే మార్గాలను విన్న ఆ భృగువు బ్రహ్మత్వాన్ని పొందాలనే తపనతో అందుకు సాధనమైన తపాన్ని ఆచరించాడు.

<u>**సందేహం**</u>: - మరి (తపస్సు చేయమని) ఉపదేశించబడనప్పటికీ, భృగువు ఎందుకు తపస్సును సాధనంగా చేసుకొన్నాడు?

సమాధానం:- (క్లుప్తంగా) ఉపదేశం అసంపూర్ణం (కాబట్టి). అన్నము మొదలైనవి బ్రహ్మమును సాధించేందుకు ద్వారాలని చెప్పి మరియు దేని నుండి అయితే ఈ ప్రాణులన్నీ జన్మిస్తున్నాయో ... అంటూ ఆ బ్రహ్మము యొక్క లక్షణం చెప్పారు కాని, బ్రహ్మమును సాక్షాత్తుగా (ఇదమిద్ధంగా) నిర్దేశించి చెప్పలేదు. (కనుక) ఇది అసంపూర్ణమే. ఇది అసంపూర్ణమైన ఉపదేశం కాకపోతే, బ్రహ్మమును తెలుసుకోవాలని తపిస్తున్న కుమారునికి, 'బ్రహ్మము ఇదీ' అని స్పష్టంగా ఉపదేశించి ఉండాల్సింది. (అలాగని) బ్రహ్మాన్ని నిర్దేశించి చెప్పలేదని (కూడా) కాదు. మరైతే, ఎందుకు అసంపూర్ణం అని అంటున్నారు? దీనిని ఎలా అర్థం చేసుకోవాలంటే, బ్రహ్మ విజ్ఞానం పొందడానికి మరొక శిక్షణావిధానం తండ్రి దృష్టిలో ఉన్నదని భావించాలి. (ఆ మరొక శిక్షణావిధానం ఏమిటో తండ్రి చెప్పలేదు కనుక అది అసంపూర్ణమని భావించడం సరియైనదే అవుతుంది). తపస్సును మాత్రమే విశేషంగా ప్రస్తావించడానికి (భృగువు తనంత తానుగా ఎంచుకోవడానికి) కారణం, అది ఉత్తమమైన శిక్షణావిధానం కాబట్టి. నియమానుసారంగా పొందతగిన విషయాలను సాధించేందుకు గల సాధనాలన్నింటిలోకి తపస్సు ఉత్తమమైన సాధనం అన్నది లోకంలో ప్రసిద్ధమైన విషయం. అందుచేత, తండ్రిచే ఉపదేశించబడనప్పటికీ, బ్రహ్మవిజ్ఞానసాధనంగా తపస్సును భృగువు స్వీకరించాడు. 'మనసశ్చేంద్రియాణాం చ హ్యైకాగ్ర్యం పరమం తపః. తజ్జ్యాయః సర్వధర్మేభ్యః స ధర్మః పర ఉచ్యతే' (మ.భా.శాం.ప. 250-4) అన్న స్మృతి ప్రకారంగా బాహ్యంలోని మరియు అంతరంగంలోని ఇంద్రియాల ఏకాగ్రతయే తపస్సు మరియు బ్రహ్మజ్ఞానం పొందటానికి అది ద్వారం.

ఆ మీదట, 'సః' అతడు, 'తపః తప్త్వా' తపస్సును ఆచరించి,

తైత్తిరీయోపనిషత్ – తృతీయాధ్యాయం – 2వ అనువాకం

అన్నం బ్రహ్మేతి వ్యజానాత్ ।

అన్నాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే ।

అన్నేన జాతాని జీవన్తి । అన్నం ప్రయన్త్యభిసంవిశన్తీతి । తద్విజ్ఞాయ । పునరేవ వరుణం పితరముపససార ।

అధీహి భగవో బ్రహ్మేతి । తగ్ం హోవాచ ।

తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి । స తపోఽతప్యత । స తపస్తప్త్వా ।। 3-2-1 ।।

।। ఇతి ద్వితీయోఽనువాకః ।।

మంత్రార్థం – అన్నము బ్రహ్మమని తెలుసుకొన్నాడు. అన్నమునుండే నిజానికి ఈ ప్రాణులన్నీ జన్మిస్తున్నాయి. అన్నము చేతనే పుట్టినవి జీవిస్తున్నాయి. అన్నము వైపుకే కదిలి అందే లయమౌతున్నాయి. అలా తెలుసుకొన్న మీదట, (ఆ భృగువు) తండ్రియైన వరుణుని సమీపించి, 'ఓ పూజనీయుడా, బ్రహ్మమును బోధించు' అని అర్థించాడు. (ఆ భృగువుతో)

అతడు (వరుణుడు), 'తపముతో బ్రహ్మమును తపించి తెలుసుకో. తపము బ్రహ్మము' అని అన్నాడు. అతడు తపాన్ని ఆచరించాడు. అతడు తపాన్ని ఆచరించి,

శంకరుల భాష్యం

అన్నం బ్రహ్మేతి వ్యజానాత్ విజ్ఞాతవాన్ . తద్ధి యథోక్తలక్షణోపేతం . కథం ? అన్నాద్ధ్యేవ ఖలు ఇమాని భూతాని జాయంతే . అన్నేన జాతాని జీవంతి . అన్నం ప్రయంత్యభిసంవిశంతీతి . తస్మాద్యుక్తమన్నస్య బ్రహ్మత్వమిత్యభిప్రాయః . స ఏవం తపస్తప్త్వా, అన్నం బ్రహ్మేతి విజ్ఞాయ లక్షణేన ఉపపత్త్యా చ పునరేవ సంశయమాపన్నః వరుణం పితరముపససార - అధీహి భగవో బ్రహ్మేతి . కః పునః సంశయహేతురస్యేతి, ఉచ్యతే - అన్నస్యోత్పత్తిదర్శనాత్ . తపసః పునః పునరుపదేశః సాధనాతిశయత్వావధారణార్థః . యావద్బ్రహ్మణో లక్షణం నిరతిశయం న భవతి, యావచ్చ జిజ్ఞాసా న నివర్తతే, తావత్తప ఏవ తే సాధనం ; తపసైవ బ్రహ్మ విజిజ్ఞాసస్వేత్యర్థః . ఋజ్వన్యత్ ..

.. ఇతి ద్వితీయానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'అన్నమ్ బ్రహ్మ ఇతి' అన్నము బ్రహ్మ అని, 'వ్యజానాత్' అతడు (భృగువు) తెలుసుకొన్నాడు. ఎందువల్లనంటే, అన్నము ముందు చెప్పబడియున్న (బ్రహ్మం యొక్క) లక్షణాన్ని కలిగియున్నది కాబట్టి. ఎట్లా? 'హి' ఎందుకంటే, 'అన్నాత్' అన్నము నుండి, 'ఖలు ఏవ' నిజానికి, 'ఇమాని భూతాని జాయన్తే' ఈ ప్రాణులు జన్మిస్తున్నాయి, 'అన్నేన' అన్నము చేత, 'జాతాని జీవన్తి' పుట్టినవి జీవిస్తున్నాయి, 'అన్నమ్' అన్నమందు, 'ప్రయన్తి అభిసంవిశన్తి' దానివైపు కదలి దానిలో ప్రవేశిస్తున్నాయి. అందుచేత అన్నము బ్రహ్మమని చెప్పడం సమంజసమే అని అభిప్రాయం. అతడు ఆ విధంగా తపాన్ని ఆచరించిన మీదట మరియు 'తత్ విజ్ఞాయ' అన్నము బ్రహ్మము అని లక్షణాన్ని బట్టి మరియు ప్రమాణాన్ని బట్టి తెలుసుకొన్న మీదట తిరిగి సంశయం కలుగగా, 'వరుణమ్ పితరమ్ ఉపససార' తండ్రియైన వరుణుని సమీపించి, 'అధీహి భగవో బ్రహ్మేతి' 'ఓ పూజనీయుడా బ్రహ్మమును బోధించు' అని అభ్యర్థించాడు.

<u>సందేహం</u>:- తిరిగి సందేహం కలగడానికి కారణం ఏమిటి?

<u>సమాధానం</u>:- అన్నము యొక్క ఉత్పత్తి (పుట్టుక) కనబడుతన్నందువల్ల (పుట్టుక కలిగినది శాశ్వతమైనది కాదు అనే విజ్ఞానం వల్ల, అన్నము బ్రహ్మముకాదు అని తెలుసుకొని, బ్రహ్మ గురించిన సందేహం తీరనందువల్ల). శిక్షణావిధానలలోకెల్లా అది ఉత్తమమైనది అన్న అభిప్రాయంతో తపస్సు అని పలుమార్లు చెప్తున్నారు. అంటే, బ్రహ్మయొక్క లక్షణాన్ని అంతకుమించి మరేమీ చెప్పలేనంత వరకూ మరియు తెలుసుకోవాలనే కోరిక తీరేంతవరకూ, తపస్సు ఒక్కటే సాధనం. తపస్సు ద్వారా మాత్రమే బ్రహ్మమును తెలుసుకోవాలని అభిప్రాయం. మిగిలినది (మంత్రంలో మిగతాభాగం) సులభంగా అవగాహనయ్యేదే (కాబట్టి దానిని వ్యాఖ్యానించడం లేదు).

తైత్తిరీయోపనిషత్ – తృతీయాధ్యాయం – 3వ అనువాకం

ప్రాణో బ్రహ్మేతి వ్యజానాత్ ।

ప్రాణాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే ।

ప్రాణేన జాతాని జీవన్తి । ప్రాణం ప్రయన్త్యభిసంవిశన్తీతి । తద్విజ్ఞాయ ।

పునరేవ వరుణం పితరముపససార । అధీహీ భగవో బ్రహ్మేతి । తగ్ం హోవాచ । తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి ।

స తపోఽతప్యత । స తపస్తప్త్వా ।। 3-3-1 ।।

।। ఇతి తృతీయోఽనువాకః ।।

మంత్రార్థం – (అతడు అంటే భృగువు) ప్రాణము బ్రహ్మమని తెలుసుకొన్నాడు. ప్రాణమునుండే నిజానికి ఈ ప్రాణులన్నీ జన్మిస్తున్నాయి. ప్రాణము చేతనే పుట్టినవి జీవిస్తున్నాయి. ప్రాణము వైపుకే కదిలి అందే లయమౌతున్నాయి. అలా తెలుసుకొన్న మీదట, (ఆ భృగువు) తండ్రియైన వరుణుని సమీపించి, 'ఓ పూజనీయుడా, బ్రహ్మమును బోధించు' అని అర్థించాడు. (ఆ భృగువుతో) అతడు (వరుణుడు), 'తపముతో బ్రహ్మమును తపించి తెలుసుకో. తపము బ్రహ్మము' అని అన్నాడు. అతడు తపాన్ని ఆచరించాడు. అతడు తపాన్ని ఆచరించి,

తైత్తిరీయోపనిషత్ – తృతీయాధ్యాయం – 4వ అనువాకం

మనో బ్రహ్మేతి వ్యజానాత్ ।

మనసో హ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే ।

మనసా జాతాని జీవన్తి ।

మనః ప్రయన్త్యభిసంవిశన్తీతి । తద్విజ్ఞాయ ।

పునరేవ వరుణం పితరముససార । అధీహి భగవో బ్రహ్మేతి । తగ్ం హోవాచ ।

తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి । స తపోఽతప్యత । స తపస్తప్త్వా ।। 3-4-1 ।।

।। ఇతి చతుర్థోఽనువాకః ।।

మంత్రార్థం – మనసు బ్రహ్మమని తెలుసుకొన్నాడు. మనసునుండే నిజానికి ఈ ప్రాణులన్నీ జన్మిస్తున్నాయి. మనసు చేతనే పుట్టినవి జీవిస్తున్నాయి. మనసు వైపుకే కదిలి అందే లయమౌతున్నాయి. అలా తెలుసుకొన్న మీదట, (ఆ భృగువు) మరలా తండ్రియైన వరుణుని సమీపించి, 'ఓ పూజనీయుడా, బ్రహ్మమును బోధించు' అని అర్థించాడు. (ఆ భృగువుతో) అతడు (వరుణుడు), 'తపముతో బ్రహ్మమును తపించి తెలుసుకో. తపము బ్రహ్మము' అని అన్నాడు. అతడు తపాన్ని ఆచరించాడు. అతడు తపాన్ని ఆచరించి,

తైత్తిరీయోపనిషత్ – తృతీయాధ్యాయం – 5వ అనువాకం

విజ్ఞానం బ్రహ్మేతి వ్యజానాత్ । విజ్ఞానాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే । విజ్ఞానేన జాతాని జీవన్తి । విజ్ఞానం ప్రయన్త్యభిసంవిశన్తీతి । తద్విజ్ఞాయ । పునరేవ వరుణం పితరముపససార । అధీహి భగవో బ్రహ్మేతి । తగ్ం హోవాచ । తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి । స తపోఽతప్యత । స తపస్తప్త్వా ।। ।। 3-5-1 ।।

।। ఇతి పంచమోఽనువాకః ।।

మంత్రార్థం – విజ్ఞానము బ్రహ్మమని తెలుసుకొన్నాడు. విజ్ఞానము నుండే నిజానికి ఈ ప్రాణులన్నీ జన్మిస్తున్నాయి. విజ్ఞానము చేతనే పుట్టినవి జీవిస్తున్నాయి. విజ్ఞానము వైపుకే కదిలి అందే లయమౌతున్నాయి. అలా తెలుసుకొన్న మీదట, (ఆ భృగువు) మరలా తండ్రియైన వరుణుని సమీపించి, 'ఓ పూజనీయుడా, బ్రహ్మమును బోధించు' అని అర్థించాడు. (ఆ భృగువుతో) అతడు (వరుణుడు), 'తపముతో బ్రహ్మమును తపించి తెలుసుకో. తపము బ్రహ్మము' అని అన్నాడు. అతడు తపాన్ని ఆచరించాడు. అతడు తపాన్ని ఆచరించి,

తైత్తిరీయోపనిషత్ – తృతీయాధ్యాయం – 6వ అనువాకం

ఆనన్దో బ్రహ్మేతి వ్యజానాత్ ।
ఆనన్దాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయన్తే ।
ఆనన్దేన జాతాని జీవన్తి । ఆనన్దం ప్రయన్త్యభిసంవిశన్తీతి ।
సైషా భార్గవీ వారుణీ విద్యా । పరమే వ్యోమన్ ప్రతిష్ఠితా ।
స య ఏవం వేద ప్రతితిష్ఠతి । అన్నవానన్నాదో భవతి ।

మహాస్ భవతి । ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన ।

మహాస్ కీర్త్యా ।। ।। 3-6-1 ।।

।। ఇతి షష్ఠోఽనువాకః ।।

మంత్రార్థం – ఆనందం బ్రహ్మమని తెలుసుకొన్నాడు. ఆనందం నుండే నిజానికి ఈ ప్రాణులన్నీ జన్మిస్తున్నాయి. ఆనందం చేతనే పుట్టినవి జీవిస్తున్నాయి. ఆనందం వైపుకే కదిలి అందే లయమౌతున్నాయి. వరుణునిచే బోధింపబడిన మరియు భృగువుచే తెలియబడిన ఈ జ్ఞానమే హృదయకుహరంలో ప్రతిష్ఠితమై యున్నది. ఆ విధంగా తెలుసుకొన్న అతడు (ఆ స్థితియందే) స్థిరంగానిలిచాడు. (అతడు) అన్నము కలిగినవాడు మరియు అన్నమును భుజించిన వాడౌతాడు. (మరింకా) గొప్పగా సంతానాన్ని, పశువులను, బ్రహ్మవర్చస్సును మరియు కీర్తిని కలిగినవాడు అవుతాడు.

శంకరుల భాష్యం

ఏవం తపసా విశుద్ధాత్మా ప్రాణాదిషు సాకల్యేన బ్రహ్మలక్షణమపశ్యన్ శనైః శనైః అంతరనుప్రవిశ్య అంతరతమమానందం బ్రహ్మ విజ్ఞాతవాన్ తపసైవ సాధనేన భృగుః ; తస్మాత్ బ్రహ్మ విజిజ్ఞాసునా బాహ్యాంతఃకరణసమాధానలక్షణం పరమం తపః సాధనమనుష్ఠేయమితి ప్రకరణార్థః . అధునా ఆఖ్యాయికాం చ ఉపసంహృత్య శ్రుతిః స్వేన వచనేన ఆఖ్యాయికానిర్వర్త్యమర్థమాచష్టే . సైషా భార్గవీ భృగుణా విదితా వరుణేన ప్రోక్తా వారుణీ విద్యా పరమే వ్యోమన్ హృదయాకాశగుహాయాం పరమే ఆనందే అద్వైతే ప్రతిష్ఠితా పరిసమాప్తా అన్నమయాదాత్మనోఽధిప్రవృత్తా . య ఏవమన్యోఽపి తపసైవ సాధనేన అనేనైవ క్రమేణ అనుప్రవిశ్య ఆనందం బ్రహ్మ వేద, స ఏవం విద్యాప్రతిష్ఠానాత్ ప్రతితిష్ఠతి ఆనందే పరమే బ్రహ్మణి, బ్రహ్మైవ భవతీత్యర్థః . దృష్టం చ ఫలం తస్యోచ్యతే - అన్నవాన్ ప్రభూతమన్నమయస్య విద్యత ఇత్యన్నవాన్ ; సత్తామాత్రేణ తు సర్వో హి అన్నవానితి విద్యాయా విశేషో న స్యాత్ . ఏవమన్నమత్తీత్యన్నాదః, దీప్తాగ్నిర్భవతీత్యర్థః . మహాన్భవతి . కేన మహత్త్వమిత్యత ఆహ - ప్రజయా పుత్రాదినా పశుభిః గవాశ్వాదిభిః బ్రహ్మవర్చసేన శమదమజ్ఞానాదినిమిత్తేన తేజసా . మహాన్భవతి కీర్త్యా ఖ్యాత్యా శుభాచారనిమిత్తయా ..

.. ఇతి షష్ఠానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

ఆవిధమైన తపస్సుతో (ఏకాగ్రతతో) పరిశుద్ధుడైనవాడై, ప్రాణమయాది కోశాలలో పరిపూర్ణమైన బ్రహ్మ లక్షణాన్ని దర్శింపలేక, భృగువు మెల్లమెల్లగా లోలోతులలోకి చొచ్చుకొని పోయి, తపో సాధనం చేతనే అంతరతమమైన ఆనందమే బ్రహ్మమని అనుభవానికి తెచ్చుకొన్నాడు. కాబట్టి, బ్రహ్మను తెలుసుకోవాలనుకొనేవాడు బహిరంగ మరియు అంతరంగ సాధనలయందు ఏకాగ్రతను ఆచరించడమనే అత్యుత్తమమైన తపస్సును అభ్యసించాలి అని ఈ ప్రకరణానికి అర్థం.

ఇప్పుడు కథాభాగం నుండి పక్కకు తొలగి, ఉపనిషత్తు తన స్వంత వాక్యాలలో కథయొక్క ముఖ్య ప్రయోజనాన్ని ప్రకటిస్తోంది. 'భార్గవీ' భృగువుచే అనుభూతి చెందబడిన, 'వారుణీ' వరుణునిచే ఉపదేశింపబడిన అన్నమయాదికోశముల విచారణతో మొదలైన, 'సా ఏషా' ఆ ఈ, 'విద్యా' విజ్ఞానం, 'పరమే వ్యోమన్' హృదయాకాశమందలి గుహలోని పరమం, ఆనందం మరియు అద్వయమైనట్టి దానిలో (బ్రహ్మములో), 'ప్రతిష్ఠితా' పరిసమాప్తమైనది (ముగిసింది). ఈ విధంగా ఇతరుడు ఎవడైనా తపస్సునే సాధనంగా చేసుకొని నిర్దేశించిన క్రమంలో ప్రవేశించి ఆనందం అనే బ్రహ్మానుభవాన్ని పొందితే, అతని విజ్ఞానం స్థిరంకావడం చేత, ఆనందం అనబడే పరబ్రహ్మమునందు స్థిరంగా నిలచి ఉంటాడు. అంటే, బ్రహ్మమే అవుతాడు అని అభిప్రాయం.

మరింకా, దృష్ట ఫలాన్ని (పైన చెప్పబడిన అపరోక్షమైన ఫలితమే కాకుండా ప్రత్యక్షంగా కలిగే ఫలితాన్ని) కూడా చెప్తున్నారు. 'అన్నవాన్' అంటే సమృద్ధిగా ఆహారం కలిగియున్నవాడనే అర్థంలో తీసుకోవాలి. ఎందుకంటే, కేవలం సాధారణంగా అందరూ అన్నాన్ని కలిగే ఉంటారు. అందులో విద్య యొక్క ప్రత్యేకత ఏమీ లేదు. అలాగే 'అన్నాదః' అంటే అన్నాన్ని తినేవాడని, మంచి జఠరాగ్ని కలిగిన వాడు (ఆహారాన్ని సమర్థవంతంగా అరిగించుకోగలిగిన వాడు) అని అర్థం. 'మహాన్ భవతి' గొప్పవాడౌతాడు. ఈ గొప్పదనం దేనిలో? అదే చెప్తున్నారు. 'ప్రజయా' పుత్రుల వల్ల, 'పశుభిః' పశువులు అంటే గోవులు, అశ్వాలు, మొదలైనవి, 'బ్రహ్మవర్చసేన' శమము, దమము, జ్ఞానము వల్ల కలిగే తేజస్సు వల్ల, 'కీర్త్యా' ఖ్యాతిచేత, సదాచారం కలవాడవడం చేత, గొప్పవాడౌతాడు.

తైత్తిరీయోపనిషత్ – తృతీయాధ్యాయం – 7వ అనువాకం

అన్నం న నిన్ద్యాత్ । తద్వ్రతమ్ । ప్రాణో వా అన్నమ్ । శరీరమన్నాదమ్ । ప్రాణే శరీరం ప్రతిష్ఠితమ్ ।

శరీరే ప్రాణః ప్రతిష్ఠితః। తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ ।

స య ఏతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ వేద ప్రతితిష్ఠతి । అన్నవానన్నాదో భవతి । మహాన్భవతి ।

ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన । మహాన్ కీర్త్యా ।।

।। 3-7-1 ।।

మంత్రార్థం – అన్నమును నిందించరాదు. అది వ్రతం. ప్రాణము నిశ్చయంగా అన్నము. భుజించేది శరీరం. (ఎందుకంటే) ప్రాణంలో శరీరం నిలిచియున్నది. శరీరంలో ప్రాణం నిలిచియున్నది. ఆ అన్నమందు ఈ అన్నం నిలిచియున్నది. ఎవడు అన్నం అన్నమందు నిలిచియున్నదని తెలుసుకొంటాటో వాడు స్థిరంగా నిలిచియుంటాడు. అన్నాన్ని కలిగినవాడు అన్నాన్ని భుజించేవాడు అవుతాడు. (మరింకా) గొప్పగా సంతానాన్ని, పశువులను, బ్రహ్మవర్చస్సును మరియు కీర్తిని కలిగినవాడు అవుతాడు.

శంకరుల భాష్యం

కిం చ, అన్నేన ద్వారభూతేన బ్రహ్మ విజ్ఞాతం యస్మాత్ , తస్మాత్ గురుమివ అన్నం న నిన్ద్యాత్ ; తత్ అస్య ఏవం బ్రహ్మవిదో వ్రతం ఉపదిశ్యతే . వ్రతోపదేశో అన్నస్తుతయే, స్తుతిభాక్త్వం చ అన్నస్య బ్రహ్మోపలబ్ధ్యుపాయత్వాత్ . ప్రాణో వా అన్నం , శరీరాంతర్భావాత్ప్రాణస్య . యత్ యస్యాంతః ప్రతిష్ఠితం భవతి, తత్తస్యాన్నం భవతీతి . శరీరే చ ప్రాణః ప్రతిష్ఠితః, తస్మాత్ ప్రాణోऽన్నం శరీరమన్నాదం . తథా శరీరమప్యన్నం ప్రాణోऽన్నాదః . కస్మాత్ ప్రాణే శరీరం ప్రతిష్ఠితం ? తన్నిమిత్తత్వాచ్ఛరీరస్థితేః . తస్మాత్ తదేతత్ ఉభయం శరీరం ప్రాణశ్చ అన్నమన్నాదశ్చ . యేనాన్యోన్యస్మిన్ప్రతిష్ఠితం తేనాన్నం ; యేనాన్యోన్యస్య ప్రతిష్ఠా తేనాన్నాదః . తస్మాత్ ప్రాణః శరీరం చ ఉభయమన్నమన్నాదం చ . స య ఏవం ఏతదన్నమన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి అన్నాన్నాదాత్మనైవ . కిం చ, అన్నవానన్నాదో భవతీత్యాది పూర్వవత్ ..
ఇతి సప్తమానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

మరింకా, అన్నమనేది బ్రహ్మాన్ని తెలుసుకోవడానికి ద్వారం వంటిది కనుక, 'అన్నమ్' అన్నమును, 'న నిన్ద్యాత్' నిందించరాదు, గురువును ఎలాగైతే నిందించరాదో అలాగా. 'తద్ వ్రతమ్' ఆ విధంగా బ్రహ్మమును తెలుసుకొనేవానికి అది విధిగా పాటించవలసిన నియమం. ఈ వ్రతాన్ని ఉపదేశించడం అన్నాన్ని కీర్తించేందుకే చెప్తున్నారు. మరియు బ్రహ్మాన్ని పొందేందుకు ఉపాయమైనందు చేత, అన్నము యొక్క ఘనత కీర్తించదగినది. 'ప్రాణః వై అన్నమ్' ముఖ్య ప్రాణము నిశ్చయంగా అన్నము. ఎందుకంటే, ప్రాణము శరీరం యొక్క అంతర్భాగం కాబట్టి. ఏది దేని లోపల నిలిచియుంటుందో, అది దానియొక్క అన్నం అవుతుంది. మరియు, 'శరీరే ప్రాణః ప్రతిష్ఠితః' శరీరంలో ప్రాణం నిలిచియున్నది. అందువలన, ప్రాణము అన్నం. 'శరీరమ్ అన్నాదమ్' శరీరం (ఆ ప్రాణమనే) అన్నాన్ని భుజించేది. అదే విధంగా శరీరం కూడా అన్నం, ప్రాణము (ఆ శరీరమనే) అన్నాన్ని భుజించేది. ప్రాణంలో శరీరమెలా నిలిచియుంటుంది? అంటే, దాని కారణంగానే (ప్రాణం కారణంగానే) శరీరం నిలిచియుంటోంది కాబట్టి. (శరీరం నిలిచిఉండటానికి ప్రాణం కారణం కాబట్టి). అందువల్ల, అదీ ఇదీ రెండూ (ప్రాణ, శరీరాలు రెండూ) అన్నము మరియు అన్నాన్ని తినేవి అవుతాయి. పరస్పరం ఒకదానిలో మరొకటి స్థితమైయుండటం చేత అవి అన్నం అవుతున్నాయి. పరస్పరం ఒకదానిని మరొకటి నిలుపుకొనియుండటం చేత అన్నాదులు అంటే అన్నాన్ని భుజించేవి అవుతున్నాయి. అందువల్ల, ప్రాణము మరియు శరీరాలు రెండూ అన్నము మరియు అన్నాదము అవుతున్నాయి. 'సః యః' ఎవడైతే, 'ఏతత్ అన్నమ్ అన్నే ప్రతిష్ఠితమ్' ఈ అన్నము అన్నమందు నిలిచియున్నదని, 'వేద' (ఉపాసించి) తెలుసుకొంటాడో, 'ప్రతితిష్ఠతి' వాటియందు (అంటే అన్నము మరియు అన్నాదులయందు) స్థిరంగా నిలిచి ఉంటాడు. మరింగా, ముందు మంత్రానికి చెప్పినవిధంగానే, 'అన్నవాన్' అన్నాన్ని సమృద్ధిగా కలిగినవాడు, 'అన్నాదః' అన్నాన్ని సమర్థవంతంగా భుజించగలిగినవాడు అవుతాడు.

తైత్తిరీయోపనిషత్ – తృతీయాధ్యాయం – 8వ అనువాకం

అన్నం న పరిచక్షీత । తద్వ్రతమ్ । ఆపో వా అన్నమ్ । జ్యోతిరన్నాదమ్ । అప్సు జ్యోతిః ప్రతిష్ఠితమ్ ।
జ్యోతిష్యాపః ప్రతిష్ఠితాః । తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ ।
స య ఏతదన్నమన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి । అన్నవానన్నాదో భవతి । మహాన్భవతి ।
ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన । మహాన్కీర్త్యా ॥
॥ 3-8-1 ॥

మంత్రార్థం – అన్నమును పరిత్యజించరాదు. అది వ్రతం. నీరు నిశ్చయంగా అన్నము. అగ్ని అన్నాన్ని భుజించేది. (ఎందుకంటే) అగ్నియందు నీరు నిలిచియున్నది. నీటిలో అగ్ని నిలిచియున్నది. ఆ అన్నమందు ఈ అన్నం నిలిచియున్నది. ఎవడు అన్నం అన్నమందు నిలిచియున్నదని తెలుసుకొంటాటో వాడు స్థిరంగా నిలిచియుంటాడు. అన్నాన్ని కలిగినవాడు అన్నాన్ని భుజించేవాడు అవుతాడు. (మరింకా) గొప్పగా సంతానాన్ని, పశువులను, బ్రహ్మవర్చస్సును మరియు కీర్తిని కలిగినవాడు అవుతాడు.

శంకరుల భాష్యం

అన్నం న పరిచక్షీత న పరిహరేత్ . తద్వ్రతం పూర్వవత్స్తుత్యర్థం . తదేవం శుభాశుభకల్పనయా అపరిహ్రియమాణం స్తుతం మహీకృతమన్నం స్యాత్ . ఏవం యథోక్తముత్తరేష్వపి ఆపో వా అన్నం ఇత్యాదిషు యోజయేత్ ..

..ఇతి అష్టమానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'అన్నమ్ న పరిచక్షీత' అన్నమును పరిత్యజించరాదు. దీన్ని వ్రతంగా పాటించాలి. అంటే ముందు మంత్రంలో చెప్పినట్లుగా (అన్నము యొక్క ఘనతను) కీర్తించడం ఉద్దేశ్యం అని గ్రహించాలి. ఆవిధంగా, అన్నాన్ని మంచిది మంచిదికాదు అన్న భావనలో తృణీకరించరాదంటూ, దాని ఘనతను మరియు ప్రాధాన్యతను కొనియాడారు. 'ఆపః వై అన్నమ్' నీరు నిశ్చయంగా అన్నము, అంటూ మొదలైన వాక్యాలను ముందుచెప్పిన విధానంలోనే ఆలోచించి అర్థం చేసుకోవాలి.

తైత్తిరీయోపనిషత్ – తృతీయాధ్యాయం – 9వ అనువాకం

అన్నం బహు కుర్వీత । తద్వ్రతమ్ । పృథివీ వా అన్నమ్ । ఆకాశోఽన్నాదః । పృథివ్యామాకాశః ప్రతిష్ఠితః ।

ఆకాశే పృథివీ ప్రతిష్ఠితా । తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ ।

స య ఏతదన్నమన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి । అన్నవానన్నాదో భవతి ।

మహాన్భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన । మహాన్కీర్త్యా ॥ ॥ 3-9-1 ॥

మంత్రార్థం – అన్నాన్ని సమృద్ధిగా (తయారు) చెయ్యాలి. అది వ్రతమ్. పృథివి నిశ్చయంగా అన్నము. ఆకాశము అన్నాన్ని భుజించేది. పృథివియందు ఆకాశం నిలిచియున్నది. ఆకాశంలో పృథివి నిలిచియున్నది. ఆ అన్నమందు ఈ అన్నం నిలిచియున్నది. ఎవడు అన్నం అన్నమందు నిలిచియున్నదని తెలుసుకొంటాటో వాడు స్థిరంగా నిలిచియుంటాడు. అన్నాన్ని కలిగినవాడు అన్నాన్ని భుజించేవాడు అవుతాడు. (మరింకా) గొప్పగా సంతానాన్ని, పశువులను, బ్రహ్మవర్చస్సును మరియు కీర్తిని కలిగినవాడు అవుతాడు.

శంకరుల భాష్యం

అప్సు జ్యోతిః ఇత్యబ్జ్యోతిషోరన్నాన్నాదగుణత్వేనోపాసకస్య అన్నస్య బహుకరణం వ్రతం ..

.. ఇతి నవమానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

నీరు, అగ్ని అంటూ నీటిని మరియు అగ్నిని అన్నము మరియు అన్నాదులుగా, ముందు చెప్పిన విధానంలో ఉపాసించే వానికి అన్నాన్ని సమృద్ధిగా (కావలసినంతగా తయారు) చేయడమనేది వ్రతము, ఆచరించవలసిన విధి.

తైత్తిరీయోపనిషత్ – తృతీయాధ్యాయం – 10వ అనువాకం

న కంచన వసతౌ ప్రత్యాచక్షీత । తద్వ్రతమ్ ।

తస్మాద్యయా కయా చ విధయా బహ్వన్నం ప్రాప్నుయాత్ । అరాధ్యస్మా అన్నమిత్యాచక్షతే ।

ఏతద్వై ముఖతోఽన్నగ్ం రాద్ధమ్ ।

ముఖతోఽస్మా అన్నగ్ం రాధ్యతే ।

ఏతద్వై మధ్యతోఽన్నగ్ం రాద్ధం ।

మధ్యతోఽస్మా అన్నగ్ం రాధ్యతే ।

ఏతద్వా అన్తతోఽన్నగ్ం రాద్ధం ।

అన్తతోఽస్మా అన్నగ్ం రాధ్యతే ।। ।। 3-10-1 ।।

మంత్రార్థం – ఆశ్రయంకోరి వచ్చిన వానిని నిరాదరించరాదు. అది వ్రతమ్. అందుచేత, ఏదో విధంగా సమృద్ధిగా అన్నాన్ని సేకరించాలి. వానికి అన్నం సిద్ధమని అన్నారు. పిన్నవయస్సులో వండిన అన్నాన్ని ఆదరంగా అందించే వారికి, పిన్నవయస్సులో అన్నం ఆదరంగా లభిస్తుంది. మధ్యవయస్సులో అన్నాన్ని మితమైన ఆదరంతో అందించే వారికి, మధ్యవయస్సులో అన్నం మితమైన ఆదరంతో లభిస్తుంది. ముదిమి వయస్సులో అన్నాన్ని స్వల్పమైన ఆదరంతో అందించే వారికి, ముదిమి వయస్సులో అన్నం స్వల్పమైన ఆదరంతో లభిస్తుంది.

శంకరుల భాష్యం

తథా పృథివ్యాకాశోపాసకస్య వసతౌ వసతినిమిత్తం కంచన కంచిదపి న ప్రత్యాచక్షీత, వసత్యర్థమాగతం న నివారయేదిత్యర్థః . వాసే చ దత్తే అవశ్యం హి అశనం దాతవ్యం . తస్మాద్యయా కయా చ విధయా యేన కేన చ ప్రకారేణ బహ్వన్నం ప్రాప్నుయాత్ బహ్వన్నసంగ్రహం కుర్యాదిత్యర్థః . యస్మాదన్నవంతో విద్వాంసః అభ్యాగతాయ అన్నార్థినే అరాధి సంసిద్ధం అస్మై అన్నం ఇత్యాచక్షతే, న నాస్తీతి ప్రత్యాఖ్యానం కుర్వంతి, తస్మాచ్చ హేతోః బహ్వన్నం ప్రాప్నుయాదితి పూర్వేణ సంబంధః . అపి చ అన్నదానస్య మాహాత్మ్యముచ్యతే - యథా యత్కాలం ప్రయచ్ఛత్యన్నం , తథా తత్కాలమేవ ప్రత్యుపనమతే . కథమితి తదేతదాహ - ఏతద్వై అన్నం ముఖతః ముఖ్యే ప్రథమే వయసి ముఖ్యయా వా వృత్త్యా పూజాపురఃసరమభ్యాగతాయాన్నార్థినే రాద్ధం సంసిద్ధం ప్రయచ్ఛతీతి వాక్యశేషః . తస్య కిం ఫలం స్యాదితి, ఉచ్యతే - ముఖతః పూర్వే వయసి ముఖ్యయా వా వృత్త్యా అస్మై అన్నదాయ అన్నం రాధ్యతే ; యథాదత్తముపతిష్ఠత ఇత్యర్థః . ఏవం మధ్యతో మధ్యమే వయసి మధ్యమేన చ ఉపచారేణ ; తథా అంతతః అంతే వయసి జఘన్యేన చ ఉపచారేణ పరిభవేన తద్వైవాస్మై రాధ్యతే సంసిధ్యత్యన్నం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అదే విధంగా, పృథివి ఆకాశాలను ఉపాసించేవాడు, 'వసతౌ' ఆశ్రయాన్ని కోరివచ్చే 'కమ్ చన' ఎవరినైనా సరే, 'న ప్రత్యాచక్షీత' నిరాదరించరాదు. ఎవరైనా ఆశ్రయంకోరి వస్తే వారి పట్ల నిరాదరణ కూడదని అర్థం. ఆశ్రయం అంటే అన్నాన్ని కూడా సమకూర్చడం కాబట్టి, 'యయా కయా చ విధయా' ఏదో ఒక విధంగా, 'ప్రాప్నుయాత్ బహు అన్నమ్' పుష్కలంగా అన్నాన్ని (ఆ ఉపాసకుడు) సేకరించాలి. అన్నాన్ని కలిగిన విద్వాంసులు, 'అన్నమా అరాధి అస్మై' ఇతనికి అన్నం సిద్ధంచేయబడింది', 'ఆచక్షతే' అంటారు. (అంతే కాని)

'అన్నము లేదు' అని నిరాదరణ చేయరు. ఈ విధంగా ఈభాగాన్ని ముందుదానితో అనుసంధానించుకోవాలి. మరింకా, అన్నదానం యొక్క మాహాత్మ్యాన్ని చెప్తున్నారు. ఏకాలంలో ఏవిధంగా అయితే అన్నం ఇవ్వబడుతుందో, అదే కాలంలో అదేవిధంగా తిరిగి చేరుతుంది. ఏలాగంటే చెప్తున్నారు. 'ఏతత్ వై' ఇది నిశ్చయం. 'రాద్ధమ్' వండిన (సిద్ధం చేయబడిన) అన్నమ్ ఆహారాన్ని, 'ముఖతః' ముఖ్యమైన పిన్నవయస్సులో లేదా ఆహారాన్నికోరి వచ్చిన వారికి ఆదరంగా పూజాపురస్కారములతో కూడిన ఉత్తమ విధానంతో గౌరవంగా ఇచ్చినవానికి అని వాక్యాన్ని పూర్తిచేసుకోవాలి. (అలా చేసిన) వాడు ఏ ఫలితాన్ని పొందుతాడో చెప్తున్నారు. 'అస్మై' ఇతనికి (అన్నదాతకు), 'ముఖతః' పిన్నవయస్సులో లేదా ఉత్తమమైన విధంగా, 'అన్నమ్ రాధ్యతే' అన్నం సిద్ధమౌతుంది. దానం చేయబడిన ఆహారం తిరిగి అతనికి చేరుతుంది అని అభిప్రాయం. అదేవిదంగా, 'మధ్యతః' అంటే మధ్యవయస్సులో మరియు మధ్యేమార్గంగా (ఉత్తమ విధానంగా గాని అలాగని అధమంగా గాని కాకుండా మధ్యేమార్గంగా, ఏదో ఇచ్చామంటే ఇచ్చామనే ధోరణిలో), అలాగే 'అన్తతః' అంటే ముదిమి వయస్సులో మరియు నిరాదరణతో కనీస మర్యాదలేకుండా అని. ఆ విధంగా 'అన్నమ్ రాధ్యతే అస్మై' అన్నం అతనికి (అదే రీతిలో) సిద్ధం చేయబడుతుంది.

య ఏవం వేద । క్షేమ ఇతి వాచి ।

యోగక్షేమ ఇతి ప్రాణాపానయోః ।

కర్మేతి హస్తయోః । గతిరితి పాదయోః । విముక్తిరితి పాయౌ ।

ఇతి మానుషీః సమాజ్ఞాః । అథ దైవీః । తృప్తిరితి వృష్టౌ ।

బలమితి విద్యుతి ॥ ॥ 3-10-2 ॥

మంత్రార్థం – ఆ విధంగా తెలుసుకొంటాడో (వానికి పై మంత్రంలో చెప్పిన ఫలితం చేకూరుతుంది). ఇక, (అంటే బ్రహ్మమును) వాక్కునందు క్షేమంగా యున్నదానిగా, ప్రాణ అపానాలలో పొందబడి క్షేమంగా యున్నదానిగా, చేతియందలి కర్మగా, కాళ్ళలోని కదలికగా, విసర్జనేంద్రియములోని విసర్జనగా (బ్రహ్మమును గురించి ఉపాసనచే తెలుసుకోవలసిన అంశాలు) అన్నవి మనుష్యస్థాయిలో కలిగే ఉపాసనా జ్ఞానం. తరువాత, దేవతల స్థాయికి చెందినవాటిని (చెప్తున్నారు). వర్షంలోని తృప్తిగా, మెరుపులోని శక్తిగా, (తరువాతి మంత్రంలో కొనసాగిస్తున్నారు).

శంకరుల భాష్యం

య ఏవం వేద య ఏవమన్నస్య యథోక్తం మాహాత్మ్యం వేద తద్దానస్య చ ఫలం , తస్య యథోక్తం ఫలముపనమతే . ఇదానీం బ్రహ్మణ ఉపాసనప్రకారః ఉచ్యతే - క్షేమ ఇతి వాచి . క్షేమో నామ ఉపాత్తపరిరక్షణం . బ్రహ్మ వాచి క్షేమరూపేణ

ప్రతిష్ఠితమిత్యుపాస్యం . యోగక్షేమ ఇతి, యోగః అనుపాత్తస్యోపాదానం . తౌ హి యోగక్షేమౌ ప్రాణాపానయోః బలవతోః సతోర్భవతః యద్యపి, తథాపి న ప్రాణాపాననిమిత్తావేవ ; కిం తర్హి, బ్రహ్మనిమిత్తౌ . తస్మాద్బ్రహ్మ యోగక్షేమాత్మనా ప్రాణాపానయోః ప్రతిష్ఠితమిత్యుపాస్యం . ఏవముత్తరేష్వన్యేషు తేన తేన ఆత్మనా బ్రహ్మైవోపాస్యం . కర్మణో బ్రహ్మనిర్వర్త్యత్వాత్ హస్తయోః కర్మాత్మనా బ్రహ్మ ప్రతిష్ఠితమిత్యుపాస్యం . గతిరితి పాదయోః . విముక్తిరితి పాయౌ . ఇత్యేతా మానుషీః మనుష్యేషు భవా మానుష్యః సమాజ్ఞాః, ఆధ్యాత్మిక్యః సమాజ్ఞా జ్ఞానాని విజ్ఞానాన్యుపాసనానీత్యర్థః . అథ అనంతరం దైవీః దైవ్యః దేవేషు భవాః సమాజ్ఞా ఉచ్యంతే . తృప్తిరితి వృష్టౌ . వృష్టేరన్నాదిద్వారేణ తృప్తిహేతుత్వాద్బ్రహ్మైవ తృప్త్యాత్మనా వృష్టౌ వ్యవస్థితమిత్యుపాస్యం ; తథా అన్యేషు తేన తేనాత్మనా బ్రహ్మైవోపాస్యం . తథా బలరూపేణ విద్యుతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'య ఏవం వేద' ఎవడైతే ఆవిధంగా తెలుసుకొంటాడో, అంటే పైన చెప్పిన విధంగా అన్నము యొక్క మహాత్మ్యాన్ని, దానిని దానం చేయగా కలిగే ఫలితాన్ని, తెలుసుకొంటాడో, వానికి పైన చెప్పిన ఫలితం చేకూరుతుంది.

ఇప్పుడు, బ్రహ్మమును ఉపాసించే క్రమము చెప్పబడుతోంది. 'క్షేమ ఇతి వాచి'. 'క్షేమః' అంటే పొందిన దానిని జాగ్రత్తపరచడం. బ్రహ్మమును 'వాచి' వాక్కునందు ఉన్నదానిగా ఉపాసన చేసుకొని క్షేమంగా పదిలపరచుకోవాలి (ఆ భావనలో స్థిరత్వాన్ని పొందాలి). 'యోగక్షేమః' - 'యోగః' అంటే లేని దానిని పొందటం.

ఈ యోగక్షేమాలు (లేనిది పొందటం, ఉన్నదాన్ని పదిలపరచుకోవడం అనేవి) ఉచ్ఛ్వాస నిశ్వాసాలు బలంగా ఉన్నంతకాలం ఉంటున్నప్పటికీ అవి కేవలం ప్రాణాపానాల కారణంగానే ఉండటం లేదు. మరి దేని కారణంగా? బ్రహ్మ కారణంగా. అందుచేత, బ్రహ్మమును 'ప్రాణాపానయోః' ఉచ్ఛ్వాస నిశ్వాసాలలో యోగక్షేమాల రూపంలో ప్రతిష్ఠితమై ఉన్నదానిగా ఉపాసించాలి. అదేవిధంగా, తరువాత చెప్పిన ఇతర విషయాలను వాటి వాటి కారణభూతమైన బ్రహ్మముగా ఉపాసన చేయాలి. 'కర్మేతి హస్తయోః' కర్మ బ్రహ్మముచే నిర్వర్తించబడుతున్నందు వలన, బ్రహ్మమును హస్తముల యందు కర్మరూపంగా ప్రతిష్ఠితమైనదానిగా ఉపాసించాలి. 'పాదయోః' పాదద్వయములయందు, 'గతిః ఇతి' కదలిక అని, 'పాయౌ' విసర్జనేంద్రియము నందలి, 'విముక్తి ఇతి' విసర్జనము అని. ఇవన్నీ 'మానుషీః' ('మానుష్యః') మనుషుల యొక్క లేదా శరీరానికి సంబంధించిన, 'సమాజ్ఞాః' ఉపాసలు, జ్ఞానములు లేదా భావనలు అని అర్థం. 'అథ' తరువాత 'దైవీః' (దైవ్యః) దివ్యత్వానికి లేదా దేవతలకు సంబంధించిన జ్ఞానాలు లేదా ఉపాసనలు చెప్పబడుతున్నాయి. 'తృప్తిః ఇతి వృష్టౌ' వర్షంలోని తృప్తిగా. వర్షం అన్నాన్నివ్వడం ద్వారా తృప్తిని కలిగిస్తుంది కాబట్టి, బ్రహ్మమును వర్షంలో కలిగే తృప్తిరూపంగా వ్యవస్థితమైనదానిగా ఉపాసించాలి. ఇదేవిధంగా ఇతర విషయాల గురించి ఆ యా రూపాలలో బ్రహ్మమును ఉపాసించాలి. అదేవిధంగా, మెరుపు లోని శక్తి రూపంగా (బ్రహ్మమును ఉపాసించాలి).

యశ ఇతి పశుషు । జ్యోతిరితి నక్షత్రేషు ।

ప్రజాతిరమృతమానన్ద ఇత్యుపస్థే । సర్వమిత్యాకాశే । తత్ప్రతిష్ఠేత్యుపాసీత । ప్రతిష్ఠావాన్ భవతి ।

తన్మహ ఇత్యుపాసీత । మహాన్భవతి । తన్మన ఇత్యుపాసీత । మానవాన్భవతి।। ।। 3-10- 3 ।।

మంత్రార్థం – పశువులతో కీర్తిగా, నక్షత్రాలలో కాంతిగా, సంతానంలో అమృతంలో జననేంద్రియంలోని ఆనందంగా, ఆకాశంలోనున్న సర్వస్వాన్నీ (బ్రహ్మముగా ఉపాసించాలి). దానిని (బ్రహ్మమును) ఆధారంగా ఉపాసించిన వాడు, ఆధారం కలిగినవాడౌతాడు. దానిని (బ్రహ్మమును) ఘనమైనదిగా ఉపాసిస్తే, ఘనమైన వాడౌతాడు. దానిని (బ్రహ్మమును) ఆలోచనగా ఉపాసిస్తే, ఆలోచించగలవాడౌతాడు.

శంకరుల భాష్యం

యశోరూపేణ పశుషు . జ్యోతీరూపేణ నక్షత్రేషు . ప్రజాతిః అమృతం అమృతత్వప్రాప్తిః పుత్రేణ ఋణవిమోక్షద్వారేణ ఆనందః సుఖమిత్యేతత్సర్వముపస్థనిమిత్తం బ్రహ్మైవ అనేనాత్మనా ఉపస్థే ప్రతిష్ఠితమిత్యుపాస్యం . సర్వం హి ఆకాశే ప్రతిష్ఠితం ; అతో యత్సర్వమాకాశే తద్బ్రహ్మైవేత్యుపాస్యం ; తచ్చాకాశం బ్రహ్మైవ . తస్మాత్ తత్ సర్వస్య ప్రతిష్ఠేత్యుపాసీత . ప్రతిష్ఠాగుణోపాసనాత్ ప్రతిష్ఠావాన్ భవతి . ఏవం సర్వేష్వపి . యద్యత్రాధిగతం ఫలం , తత్ బ్రహ్మైవ ; తదుపాసనాత్తద్వాన్భవతీతి ద్రష్టవ్యం ; శ్రుత్యంతరాచ్చ - 'తం యథా యథోపాసతే తదేవ భవతి' ఇతి . తన్మహ ఇత్యుపాసీత . మహః మహత్త్వగుణవత్ తదుపాసీత . మహాన్భవతి . తన్మన ఇత్యుపాసీత . మననం మనః . మానవాన్భవతి మననసమర్థో భవతి ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'పశుషు' ఫశువులయందు, 'యశః' కీర్తిగాను (అంటే పశుసంపద కలిగితే కీర్తి కలవాడౌతాడు కాబట్టి), 'నక్షత్రేషు' నక్షత్రాలయందలి, 'జ్యోతిః' కాంతిగాను, 'ప్రజాతిః అమృతమ్' పుత్రుని వల్ల కలిగే ఋణ విముక్తి ద్వారా అమృతత్త్వ ప్రాప్తి, 'ఉపస్థే ఆనన్దః' జననేంద్రియకారణంగా కలిగే ఈ సర్వ సుఖాలూ, అంటే ఈ రూపాలలో జననేంద్రియంలో ఉన్నటువంటి వీటిని బ్రహ్మమేనని స్థిరంచేసుకొని ఉపాసించాలి. 'సర్వమ్' సర్వస్వమూ, 'ఆకాశే' ఆకాశంలో (లేదా అవ్యక్తంలో) ప్రతిష్ఠితమైయున్నందువల్ల, దీనిని (ఈ సర్వస్వాన్నీ) బ్రహ్మమేనని ఉపాసించాలి. ఆ ఆకాశం బ్రహ్మమే. అందుచేత ఆ సర్వస్వానికీ (ఆకాశంతో సహా దానియందున్న సర్వ జగత్తుకూ) ఆధారంగా ఆకాశ-బ్రహ్మను ఉపాసించాలి. ఆధారమనే గుణాన్ని (జగత్తు సర్వస్వానికి ఆధారమైన బ్రహ్మ తత్త్వాన్ని) ఉపాసించడం ద్వారా ఆ ఆధారంగానే తాను స్థిరమౌతాడు అంటే ప్రతిష్ఠితుడౌతాడు. అలాగే, ముందు చెప్పినవాటి విషయంలో కూడా (వాక్కుచే కలిగే క్షేమం వంటి విషయాలలో కూడా). వేటి కారణంగా ఏవి కార్యరూపాన్ని పొందుతున్నాయో అవి కూడా బ్రహ్మమేనని అర్థం చేసుకోవాలి. ఇదే భావాన్ని మరొక శ్రుతికూడా 'తం యథా యథోపాసతే తదేవ భవతి' (ముద్గల ఉపనిషత్తు 3-3) అని ప్రకటిస్తోంది. 'తన్మహ ఇత్యుపాసీత'. మహత్త్వమనే గుణాన్ని కలిగినది అని ఉపాసించాలి. (అపుడు) మహత్త్వమే అవుతాడు. 'తన్మన ఇత్యుపాసీత'. ఆలోచనయే మనస్సు. దానిని ఉపాసించాలి. 'మానవాన్ భవతి' (అపుడు) ఆలోచించగల సమర్థుడౌతాడు.

తన్నమ ఇత్యుపాసీత । నమ్యన్తేఽస్మై కామాః । తద్బ్రహ్మేత్యుపాసీత । బ్రహ్మవాన్ భవతి ।

తద్బ్రహ్మణః పరిమర ఇత్యుపాసీత ।

పర్యేణం మ్రియన్తే ద్విషన్తః సపత్నాః ।

పరి యేఽప్రియా భ్రాతృవ్యాః । స యశ్చాయం పురుషే । యశ్చాసావాదిత్యే । స ఏకః ॥

॥ 3-10-4 ॥

మంత్రార్థం – దానిని (ఆ బ్రహ్మమును) నమస్కారంగా ఉపాసించాలి. (అపుడు) అతనికి కోర్కెలు నమస్కరిస్తాయి. దానిని పరబ్రహ్మమని ఉపాసించాలి. (అపుడు) పరబ్రహ్మమే అవుతాడు. ఆ బ్రహ్మమును వినాశనకారిగా ఉపాసించాలి. (అపుడు) అతనిని (ఉపాసకునిని) ద్వేషించేవారు నశిస్తారు. అతనికి (ఉపాసకునికి) అప్రియమైనవారు నశిస్తారు. ఏదైతే (ఏ బ్రహ్మమైతే) ఈ మానవునిలోనున్నదో అదీ మరియు ఏదైతే (ఏ బ్రహ్మమైతే) సూర్యునిలో ఉన్నదో అదీ, ఒక్కటే.

శంకరుల భాష్యం

తన్నమ ఇత్యుపాసీత నమనం నమః నమనగుణవత్ తదుపాసీత . నమ్యంతే ప్రహ్వీభవంతి అస్మై ఉపాసిత్రే కామాః కామ్యంత ఇతి భోగ్యా విషయా ఇత్యర్థః . తద్బ్రహ్మేత్యుపాసీత . బ్రహ్మ పరిబృఢతమమిత్యుపాసీత . బ్రహ్మవాన్ తద్గుణో భవతి . తద్బ్రహ్మణః పరిమర ఇత్యుపాసీత బ్రహ్మణః పరిమరః పరిమ్రియంతేఽస్మిన్పంచ దేవతా విద్యుద్వృష్టిశ్చంద్రమా ఆదిత్యోఽగ్నిరిత్యేతాః . అతః వాయుః పరిమరః, శ్రుత్యంతరప్రసిద్ధేః . స ఏవాయం వాయురాకాశేనానన్య ఇత్యాకాశో బ్రహ్మణః పరిమరః ; తస్మాదాకాశం వాయ్వాత్మానం బ్రహ్మణః పరిమర ఇత్యుపాసీత . ఏనం ఏవవిదం ప్రతిస్పర్ధినో ద్విషంతః ; అద్విషంతోఽపి సపత్నా యతో భవంతి, అతో విశేష్యంతే ద్విషంతః సపత్నా ఇతి . ఏనం ద్విషంతః సపత్నాః తే పరిమ్రియంతే ప్రాణాన్ జహతి . కిం చ, యే చ అప్రియా అస్య భ్రాతృవ్యా అద్విషంతోఽపి తే చ పరిమ్రియంతే ..

'ప్రాణో వా అన్నం శరీరమన్నాదం' ఇత్యారభ్య ఆకాశాంతస్య కార్యస్యైవ అన్నాన్నాదత్వముక్తం . ఉక్తం నామ - కిం తేన ? తేనైతత్సిద్ధం భవతి - కార్యవిషయ ఏవ భోజ్యభోక్తృత్వకృతః సంసారః, న త్వాత్మనీతి . ఆత్మని తు భ్రాంత్యా ఉపచర్యతే . నన్వాత్మాపి పరమాత్మనః కార్యం , తతో యుక్తః తస్య సంసార ఇతి ; న, అసంసారిణ ఏవ ప్రవేశశ్రుతేః . 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' (తై. ఉ. 2 . 6 . 1) ఇత్యాకాశాదికారణస్య హి అసంసారిణ ఏవ పరమాత్మనః కార్యేష్వనుప్రవేశః శ్రూయతే . తస్మాత్కార్యానుప్రవిష్టో జీవ ఆత్మా పర ఏవ అసంసారీ ; సృష్ట్వా అనుప్రావిశదితి సమానకర్తృత్వోపపత్తేశ్చ . సర్గప్రవేశక్రియయోశ్చైకశ్చేత్కర్తా, తతః క్త్వాప్రత్యయో యుక్తః . ప్రవిష్టస్య తు భావాంతరాపత్తిరితి చేత్ , న ; ప్రవేశస్యాన్యార్థత్వేన ప్రత్యాఖ్యాతత్వాత్ . 'అనేన జీవేన ఆత్మనా' (ఛా. ఉ. 6 . 3 . 2)ఇతి విశేషశ్రుతేః ధర్మాంతరేణానుప్రవేశ ఇతి చేత్ , న ; 'తత్ సత్యం' 'స ఆత్మా' 'తత్ త్వమసి' (ఛా. ఉ. 6 . 8 . 16) ఇతి సామానాధికరణ్యాత్ . దృష్టం జీవస్య సంసారిత్వమితి చేత్ , న ; ఉపలబ్ధురనుపలభ్యత్వాత్ . సంసారధర్మవిశిష్ట ఆత్మోపలభ్యత ఇతి చేత్ , న ; ధర్మాణాం ధర్మిణోఽవ్యతిరేకాత్ కర్మత్వానుపపత్తేః . ఉష్ణప్రకాశయోర్దాహ్యప్రకాశ్యత్వానుపపత్తివత్ త్రాసాదిదర్శనాద్దుఃఖిత్వాద్యనుమీయత ఇతి చేత్ , న ; త్రాసాదేర్దుఃఖస్య చ ఉపలభ్యమానత్వాత్ నోపలబ్ధృధర్మత్వం . కాపిలకాణాదాదితర్కశాస్త్రవిరోధ ఇతి చేత్ , న ; తేషాం మూలాభావే వేదవిరోధే చ భ్రాంతత్వోపపత్తేః . శ్రుత్యుపపత్తిభ్యాం చ

సిద్ధం ఆత్మనోఽసంసారిత్వం , ఏకత్వాచ్చ . కథమేకత్వమితి, ఉచ్యతే - స యశ్చాయం పురుషే యశ్చాసావాదిత్యే స ఏకః ఇత్యేవమాది పూర్వవత్సర్వం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

'తన్నమ ఇత్యుపాసీత'. 'తత్' దానిని (ఆ బ్రహ్మమును), 'నమః' ప్రహ్వీ భావంగా లేదా వినమ్రతా భావంగా (అణిగి మణిగి ఉండుటగా) ఉపాసించాలి. 'అస్మై' అలాంటి ఉపాసకునికి, 'కామాః' కోర్కెలు, కోరబడిన భోగ్యములు, 'నమ్యన్తే' విధేయములై, అణిగి మణిగి ఉంటాయి అని అభిప్రాయం. 'తద్బ్రహ్మేత్యుపాసీత' దానిని (ఆ బ్రహ్మమును) బాగా విస్తరించినదానిగా ఉపాసించాలి. (అపుడు) బహు విస్తీర్యమాణమనే గుణం కలిగిన బ్రహ్మమే అవుతాడు. 'తద్బ్రహ్మణః పరిమర ఇత్యుపాసీత'. బ్రహ్మము 'పరిమరః' అంటే అన్నివైపులనుండి కబళించేస్తుంది అని. విద్యుత్తు, వర్షం, చంద్రుడు, ఆదిత్యుడు, అగ్ని అనబడే ఈ అయిదు దేవతలనూ బ్రహ్మము కబళించేస్తుంది (ఆక్రమించి వాటిని తనలో లయం చేసుకుంటుంది). వీటిని (ఈ చెప్పబడిన అయిదు దేవతలనూ) వాయువు నశింపచేస్తుందని వేరొక శ్రుతి వాయుర్వావ సమ్వర్గో' (ఛాం.ఉ. 4-3-1) చెప్తోంది కూడా. ఈ వాయువు ఆకాశానికి అన్యమేమీకానందువల్ల (ఆకాశం నుండే వాయువు ఉద్భవించినందువల్ల), ఆకాశ-బ్రహ్మమే కబళించేది. అందుచేత, వాయువుకు వేరైనది కాని ఆకాశ-బ్రహ్మమే వినాశనకు (లయానికి) మాధ్యమం అని ఉపాసించాలి. అతనిని (అలా ఉపాసించిన సాధకుడిని) 'ద్విషన్తః' ద్వేషించే, 'సపత్నాః' వ్యతిరేకులు 'మ్రియన్తే' ప్రాణములు విడుస్తారు. వ్యతిరేకులైనప్పటికినీ ద్వేషించని వారుంటారు కాబట్టి, ద్వేషించే వ్యతిరేకులు అని ప్రత్యేకించి చెప్తున్నారు. మరి ఇంకా, 'యే' ఎవరైతే, 'అప్రియా భ్రాతృవ్యాః' (సాధకుడు) ఇష్టపడని వ్యతిరేకులున్నారో వారు, ద్వేషించేవారు కానప్పటికీ, నశిస్తారు.

ఇలా, 'ప్రాణో వా అన్నం శరీరమన్నాదం' తో మొదలుపెట్టి ఆకాశం వరకు, సృష్టి మొత్తాన్ని అన్నము మరియు అన్నం తినేదిగా చూపించారు.

<u>**సందేహం:-**</u> అలా చెప్తే చెప్పివుండవచ్చు. అయితే ఏమిటి?

<u>**సమాధానం:-**</u> దానివల్ల ఇలా నిరూపితమౌతోంది. భోగము మరియు భోగించేవానితో ఏర్పడిన సంసారం కేవలం సృజించబడిన విషయాలకు సంబంధించిందే కాని, ఆత్మకు సంబంధించినది కాదు. కాని, అవిద్యవల్ల ఆత్మయందు (సంసారం) అధ్యారోపితం చేయబడింది.

<u>**సందేహం:-**</u> ఆత్మ కూడా పరమాత్మ సృజించినదే కదా. కాబట్టి, సంసారం ఆత్మకు సంబంధించినది అనడమే సమంజసం.

<u>**సమాధానం:-**</u> కాదు. ఎందుకంటే ఆత్మ సంసారి కాదని ప్రవేశ శ్రుతి 'తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్' (తై. ఉ. 2-6-1) అని అంటోంది. ఆకాశాదులకు కారణమైన పరమాత్మ సంసారి కాకుండానే కార్యంలో అంటే సృష్టియందు ప్రవేశించాడు అని చెప్పబడింది. అందుచేత కార్యంలో ప్రవేశించిన జీవాత్మ (మరెవరో కాదు) అసంసారియైన పరమాత్మయే. మరింకా, సృజించుట, ప్రవేశించుట అనే రెండు క్రియలకూ కర్త ఒకడే అని నిరూపితమైంది కాబట్టి. సృజనం మరియు ప్రవేశమనే రెండు క్రియలకు కర్త ఒక్కడైనప్పుడు మాత్రమే 'క్త్వా' ప్రత్యయం వాడబడటం సమంజసమే.

సందేహం:- కాని, ప్రవేశించినది వేరొకదానిగా భావాంతరం చెందవచ్చు అంటే?

సమాధానం:- కాదు. ఎందుకంటే, ప్రవేశం అన్నదాన్ని వేరొక అర్థంలో వాడారన్న వివరాన్ని ముందుగానే ప్రస్తావించాం. (తై.ఉ. 2-4 క్రింద భాష్యంలో శంకరులు ప్రవేశించడం అన్నదానికి వివరణాత్మమైన భాష్యాన్ని చెప్పియున్నారు.)

సందేహం:- ప్రవేశించడమంటే ధర్మాలు మార్పు చెందడం ద్వారా కావచ్చు. ఎందుకంటే, 'అనేన జీవేన ఆత్మనా' (ఛా.ఉ. 6-3-2) అని ప్రత్యేకించి శృతి వేరొక ధర్మంగా ప్రవేశించింది అని చెప్పింది కాబట్టి.

సమాధానం:- కాదు. 'తత్ సత్యం' 'స ఆత్మా' 'తత్ త్వమసి' (ఛా.ఉ. 6-8-7) అని సమాన అధికరణత్వాన్ని కలిగినవి ప్రకటించారు.

సందేహం:- జీవాత్మ యొక్క ప్రాపంచిక స్థితి చూస్తున్నాం కదా! (అది పరమాత్మ కన్నా భిన్నమైనట్టిదిగా కనబడుతోంది కదా!)

సమాధానం:- కాదు. 'విజ్ఞాతారమరే కేన విజానీయాత్' (బృ.ఉ. 2-4-14) అని చెప్పినందువల్ల, కేవలం దృష్టామాత్రంగా ఉన్నవాడు ఇతరాన్ని దర్శించడమనేది కుదరదు.

సందేహం:- సంసారధర్మాలనే విశేషణాలు కలిగి ఆత్మ దర్శింపబడుతోంది కదా!

సమాధానం:- కాదు. ఎందుకంటే (ఒకవేళ ఆత్మకు నిజంగా ధర్మాలున్నాయనుకొంటే) ధర్మికి దానిధర్మాలతో వ్యతిరేకత ఉండదు. ఉష్ణాన్ని అగ్ని దహించలేనట్లుగా, (ధర్మికి మరియు ధర్మాలకు మధ్య) కర్మ ప్రమేయమేమీ లేనందు వల్ల, ధర్మి యొక్క ధర్మాలు ధర్మికి భిన్నంగా దర్శనీయాలు కాదు.

సందేహం:- జీవాత్మయందు భయం దర్శనీయం కాబట్టి దుఃఖము మొదలైన ధర్మాలు దానికి ఉన్నట్లు తోస్తోంది.

సమాధానం:- కాదు. భయం, దాని వల్ల కలిగే దుఃఖం మొదలైనవాటిని (జీవాత్మ) అనుభవిస్తున్నాడు కాబట్టి, అవి దాని (జీవాత్మ యొక్క) ధర్మాలు కావు.

సందేహం:- ఇది (ఈ వాదన) కపిలుడు (కపిలమహర్షి చెప్పిన సాంఖ్య సూత్రాలకు), కణాదుడు చెప్పిన (వైశేషిక సూత్రాలకు) తర్కశాస్త్రానికి విరుద్ధంగా ఉన్నది కదా!

సమాధానం:- అలాకాదు. వాటికి (ఆ సాంఖ్య, వైశేషికాలకు) మూలకారణాలు (వేదంలో ఆధారాలు) లేనందువల్లనూ మరియు అవి వేదములకు విరుద్ధంగా ఉన్నందువల్లనూ, అవి భ్రాంతి వాదాలు (సత్యదూరమైనవి) అని నిరూపితమౌతోంది. శ్రుతి వాక్యాల ద్వారా, నిరూపణలద్వారా ఆత్మ అసంసారి అన్నది సిద్ధిస్తోంది. మరియు (ఆత్మ యొక్క) ఏకత్వం వల్ల కూడా.

సందేహం:- ఏకత్వం ఎలా వచ్చింది?

సమాధానం:- సమాధానంగా 'స యశ్చాయం పురుషే యశ్చాసావాదిత్యే స ఏకః' అని చెప్తున్నారు. ఈ పాఠానికి వ్యాఖ్యానం ఇంతకు ముందే (తై.ఉ. 2-8-5 క్రింద భాష్యంలో) వివరించియున్నాం.

స య ఏవంవిత్ । అస్మాల్లోకాత్ప్రేత్య । ఏతమన్నమయమాత్మానముపసంక్రమ్య ।

ఏతం ప్రాణమయమాత్మానముపసంక్రమ్య ।

ఏతం మనోమయమాత్మానముపసంక్రమ్య ।

ఏతం విజ్ఞానమయమాత్మానముపసంక్రమ్య । ఏతమానందమయమాత్మానముపసంక్రమ్య ।

ఇమాంల్లోకాన్కామాన్నీ కామరూప్యనుసంచరన్ ।

ఏతత్సామ గాయన్నాస్తే । హా^{3}వు హా^{3}వు హా^{3}వు ॥

॥ 3-10-5 ॥

మంత్రార్థం – ఆ విధంగా తెలుసుకొన్నవాడు, ఈ లోకాన్ని విడిచిపెట్టిన తర్వాత, ఈ అన్నమయమైన ఆత్మను పొంది, (తర్వాత) ఈ ప్రాణమయమైన ఆత్మను పొంది, (తర్వాత) ఈ మనోమయమైన ఆత్మను పొంది, (తర్వాత) ఈ విజ్ఞానమయమైన ఆత్మను పొంది, (తర్వాత) ఈ ఆనందమయమైన ఆత్మను పొంది, ఈ లోకాలలో స్వేచ్ఛగా ఇచ్ఛవచ్చిన రూపాలలో సంచరిస్తూ, అహో, అహో, అహో అంటూ ఈ సామగానాన్ని ఆలాపన చేస్తూంటాడు.

శంకరుల భాష్యం

అన్నమయాదిక్రమేణ ఆనందమయమాత్మానముపసంక్రమ్య ఏతత్సామ గాయన్నాస్తే . 'సత్యం జ్ఞానం' ఇత్యస్యా ఋచః అర్థః వ్యాఖ్యాతః విస్తరేణ తద్వివరణభూతయా ఆనందవల్ల్యా . 'సోఽశ్నుతే సర్వాన్కామాన్సహ బ్రహ్మణా విపశ్చితా' (తై. ఉ. 2 . 1 . 1) ఇతి తస్య ఫలవచనస్య అర్థవిస్తారో నోక్తః . కే తే ? కింవిషయా వా సర్వే కామాః ? కథం వా బ్రహ్మణా సహ సమశ్నుతే ? - ఇత్యేతద్వక్తవ్యమితీదమిదానీమారభ్యతే . తత్ర పితాపుత్రాఖ్యాయికాయాం పూర్వవిద్యాశేషభూతాయాం తపః బ్రహ్మవిద్యాసాధనముక్తం . ప్రాణాదేరాకాశాంతస్య చ కార్యస్య అన్నాన్నాదత్వేన వినియోగశ్చ ఉక్తః ; బ్రహ్మవిషయోపాసనాని చ . యే చ సర్వే కామాః ప్రతినియతానేకసాధనసాధ్యా ఆకాశాదికార్యభేదవిషయాః, ఏతే దర్శితాః . ఏకత్వే పునః కామకామిత్వానుపపత్తిః, భేదజాతస్య సర్వస్య ఆత్మభూతత్వాత్ . తత్ర కథం యుగపద్బ్రహ్మస్వరూపేణ సర్వాన్కామాన్ ఏవంవిత్సమశ్నుత ఇతి, ఉచ్యతే - సర్వాత్మత్వోపపత్తేః . కథం సర్వాత్మత్వోపపత్తిరితి, ఆహ - పురుషాదిత్యస్థాత్మైకత్వవిజ్ఞానేనాపోహ్యోత్కర్షాపకర్షావన్నమయాదీన్ఆత్మనోఽవిద్యాకల్పితాన్ క్రమేణ సంక్రమ్య ఆనందమయాంతాన్ సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ అదృశ్యాదిధర్మకం స్వాభావికమానందమజమమృతమభయమద్వైతం ఫలభూతమాపన్నః ఇమఁల్లోకాన్భూరాదీననుసంచరన్నితి వ్యవహితేన సంబంధః . కథమనుసంచరన్ ? కామాన్నీ కామతోఽన్నమస్యేతి కామాన్నీ ; తథా కామతో రూపాణ్యస్యేతి కామరూపీ ; అనుసంచరన్ సర్వాత్మనా ఇమాన్ లోకానాత్మత్వేన అనుభవన్ . కిం ? ఏతత్సామ గాయన్నాస్తే . సమత్వాద్బ్రహ్మైవ సామ సర్వానన్యరూపం గాయన్ శబ్దయన్ ఆత్మైకత్వం ప్రఖ్యాపయన్ లోకానుగ్రహార్థం తద్విజ్ఞానఫలం చ అతీవ కృతార్థత్వం గాయన్ ఆస్తే తిష్ఠతి . కథం ? హా3వు హా3వు హా3వు . అహో ఇత్యేతస్మిన్నర్థేఽత్యంతవిస్మయఖ్యాపనార్థం ..

కః పునరసౌ విస్మయ ఇతి, ఉచ్యతే –

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

అన్నమయకోశంతో మొదలుపెట్టి, 'ఆనందమయమ్ ఆత్మానమ్ ఉపసంక్రమ్య' ఆనందమయమైన ఆత్మను చేరి, 'ఆస్తే' అలాగే ఉండి (ఆనందమయమైన ఆత్మగా కొనసాగుతూ), 'ఏతత్ సామ' ఈ సామగానాన్ని, 'గాయన్' గానంచేస్తుంటాడు.

ఆనందవల్లి నందు 'సత్యమ్ జ్ఞానమ్ అనంతమ్' అన్న ఋక్ మంత్రానికి అర్థాన్ని విస్తారంగా వివరించడం జరిగింది. అయితే, దానికి ఫలశ్రుతిగా 'సోఽశ్నుతే సర్వాన్కామాన్సహ బ్రహ్మణా విపశ్చితా' (తై.ఉ. 2-1-1) అని చెప్పిన వాక్యానికి విస్తారమైన అర్థాన్ని చెప్పలేదు. ఆ ఫలితాలు ఏమిటి? ఆ సకల కోరికలకు సంబంధించిన విషయాలు ఏమిటి? బ్రహ్మముతో ఐక్యమై ఉండి కూడా ఏవిధంగా వాటిని పొందుతాడు? వీటిని గురించి చెప్పడానికి ప్రస్తుత పాఠ భాగాన్ని ప్రారంభిస్తున్నారు. పూర్వ భాగంలో (ఆనందవల్లి యందు) చెప్పబడిన విద్యకు అనుబంధంగా, ఇంతకు ముందు (ఈ భృగువల్లి యందు) తండ్రి కుమారుల వృత్తాంతంలో తపాన్ని బ్రహ్మవిద్యకు సాధనంగా చెప్పారు. ఇంకా, ప్రాణంతో మొదలు ఆకాశం వరకు గల కార్యాన్ని (సృష్టిని) అన్నము, అన్నము తినేదిగా చూపించారు. మరియు బ్రహ్మను గురించిన విషయాల ఉపాసనను కూడా చెప్పారు. వేర్వేరు కార్యాలైన ఆకాశాది విషయాలకు సంబంధించిన కోరికలు ఏవైతే ఉన్నవో అవన్నీ కూడా, వేర్వేరు సాధనల వల్ల కలిగే ఫలితాలుగా చూపించారు. ఏకత్వాన్ని పొందిన తర్వాత భేదాలన్నీ ఆత్మయందే లయమవ్వడం చేత, తిరిగి కోర్కెలు మరియు వాటిని కోరేవాడు ఉండటమనేది కుదరదు. అలాంటప్పుడు, స్వరూపంగా బ్రహ్మమే అయి బ్రహ్మతో కలసియున్నప్పుడు సమస్త కోర్కెలనూ ఒకేమారు ఏవిధంగా పొందుతాడు? (అనే ప్రశ్నకు సమాధానంగా) సర్వాత్మకుడైనందువల్ల ఇది సాధ్యపడుతుంది అని చెప్తున్నారు. సర్వాత్మకత్మం ఎలా సాధ్యపడుతుంది? అంటే చెప్తున్నారు. పురుషునిలోను ఆదిత్యునిలోనూ ఉన్న ఆత్మ ఒక్కటేనన్న విజ్ఞానం వల్ల ఉత్కర్షత్వం (గొప్పది) అపకర్షత్వం (హీనమైనది) అనే అపోహ తొలగిపోగా, అవిద్యచేత కల్పించబడిన అన్నమయంతో మొదలై ఆనందమయం వరకు క్రమంగా ఆత్మలను పొంది, సత్యము-జ్ఞానము-అనంతమనే లక్షణం కలది, అదృశ్యమనే ధర్మం కలది, ఆనందమే స్వభావంగా కలది, జనించనిది, వినాశం లేనిది, భయ రహితమైనది, ద్వయం కానిది అయిన బ్రహ్మన్ని ఫలరూపంగా సాధించుకొని, 'ఇమాన్ లోకాన్' ఈ భూలోకాదులను, 'అనుసంచరన్' సంచరిస్తాడు. ఈ విధంగా, 'ఇమాన్ లోకాన్' అన్న వాక్యభాగాన్ని దూరంగా ఉన్న 'అనుసంచరన్' తో అనుసంధానించుకోవాలి. ఏ విధంగా సంచరిస్తాడు? 'కామాన్నీ' అంటే కోరిన విధంగా అన్నాన్ని కలిగినవాడని అర్థం. అలాగే కోరిన రూపాన్ని సంతరించుకొనేవాడు 'కామరూపీ'. సర్వాత్మనా అంటే ఈ లోకాలలోని ఆత్మలన్నీ తానేననే అనుభవాన్ని కలిగి సంచరిస్తాడు. ఏమి చేస్తాడు? 'ఏతత్ సామ గాయన్ ఆస్తే' – 'ఏతత్ సామ' సర్వసామాన్యత్వము సమత్వమే బ్రహ్మ అన్న ఈ సామను, 'గాయన్' ఆలాపిస్తాడు. (అభిప్రాయం ఏమంటే) లోకానుగ్రహం కొరకు, ఆ విజ్ఞానఫలమైన ఆత్మయొక్క ఏకత్వాన్ని ఆలాపనా రూపంలో ప్రకటనం చేస్తూంటాడు. ఎలా? హా-ఆ-ఆ ఉ, హా-ఆ-ఆ ఉ, హా-ఆ-ఆ ఉ. ఆహా అనే ఆశ్చర్యార్థకంలో, అంటే అత్యంత విస్మయత్వాన్ని ప్రకటిస్తాడని గ్రహించాలి.

ఆ విస్మయం ఏమిటో (తర్వాతి మంత్రంలో) చెప్పబడుతోంది.

అహమన్నమహమన్నమహమన్నమ్ । అహమన్నాదో3ఽహమన్నాదో3ఽహమన్నాదః ।

అహగ్ం శ్లోకకృదహగ్ం శ్లోకకృదహగ్ం శ్లోకకృత్ ।

అహమస్మి ప్రథమజా ఋతా3స్య ।

పూర్వం దేవేభ్యోఽమృతస్య నా3భాయి ।

యో మా దదాతి స ఇదేవ మా3ఽఽవాః । అహమన్నమన్నమదన్తమా3ద్మి ।

అహం విశ్వం భువనమభ్యభవా3మ్ ।

సువర్న జ్యోతీః । య ఏవం వేద । ఇత్యుపనిషత్ ।। ।। 3-10-6 ।।

మంత్రార్థం – నేను అన్నాన్ని. నేను అన్నాన్ని. నేను అన్నాన్ని. నేను అన్నాన్ని తినేవాడిని. నేను అన్నాన్ని తినేవాడిని. నేను సంఘటితుడిని. నేను సంఘటితుడిని. నేను సంఘటితుడిని. నేను మూర్తామూర్తమైన జగత్తునందు ప్రథమంగా పుట్టినవాడిని (హిరణ్యగర్భుడను). నేను దేవతలకన్నా పూర్వుడను (విరాట్టును), అమృతానికి నాభిని (మూలమును). ఏది నాకు (అనాన్ని) ఇస్తోందో, అదే నన్నుగా కాపాడేది. అన్నమైన నేను, అన్నాన్ని ఇవ్వకుండా తినేవాడిని తింటాను. నేను విశ్వాన్నంతటినీ ఆక్రమిస్తాను. సూర్యకాంతి వంటి ప్రకాశం నాది. ఇలా ఎవడైతే తెలుసుకొంటాడో. ఇదీ ఉపనిషత్తు.

శంకరుల భాష్యం

అద్వైత ఆత్మా నిరంజనోఽపి సన్ అహమేవాన్నమన్నాదశ్చ . కించ, అహమేవ శ్లోకకృత్ . శ్లోకో నామ అన్నాన్నాదయోః సంఘాతః, తస్య కర్తా చేతనావాన్ . అన్నస్యైవ వా పరార్థస్య అన్నాదార్థస్య సతోఽనేకాత్మకస్య పారార్థ్యేన హేతునా సంఘాతకృత్ . త్రిరుక్తిః విస్మయత్వఖ్యాపనార్థా . అహమస్మి భవామి . ప్రథమజాః ప్రథమజః ప్రథమోత్పన్నః . ఋతస్య సత్యస్య మూర్తామూర్తస్యాస్య జగతో దేవేభ్యశ్చ పూర్వమమృతస్య నాభిః అమృతత్వస్య నాభిః, మధ్యం మత్సంస్థం అమృతత్వం ప్రాణినామిత్యర్థః . యః కశ్చిత్ మా మాం అన్నమన్నార్థిభ్యో దదాతి ప్రయచ్ఛతి - అన్నాత్మనా బ్రవీతి, సః ఇత్ ఇత్థమేవేత్యర్థః, ఏవమవినష్టం యథాభూతం మాం ఆవా అవతీత్యర్థః . యః పునరన్యో మామదత్వా అర్థిభ్యః కాలే ప్రాప్తేఽన్నమత్తి తమన్నమదంతం భక్షయంతం పురుషమహమన్నమేవ సంప్రత్యద్మి భక్షయామి . అత్రాహ - ఏవం తర్హి బిభేమి సర్వాత్మత్వప్రాప్తేర్మోక్షాత్ ; అస్తు సంసార ఏవ, యతో ముక్తోఽప్యహం అన్నభూతః అద్యః స్యాం అన్నస్య . ఏవం మా భైషీః ; సంవ్యవహారవిషయత్వాత్ సర్వకామాశనస్య ; అతీత్యాయం సంవ్యవహారవిషయమన్నాన్నాదాదిలక్షణమవిద్యాకృతం విద్యయా బ్రహ్మత్వమాపన్నః విద్వాన్ ; తస్య నైవ ద్వితీయం వస్త్వంతరమస్తి, యతో బిభేతి ; అతో న భేతవ్యం మోక్షాత్ . ఏవం తర్హి కిమిదమాహ - అహమన్నమహమన్నాద ఇతి ? ఉచ్యతే . యోఽయమన్నాన్నాదాదిలక్షణః సంవ్యవహారః కార్యభూతః, స సంవ్యవహారమాత్రమేవ ; న పరమార్థవస్తు . స ఏవంభూతోఽపి బ్రహ్మనిమిత్తో బ్రహ్మవ్యతిరేకేణాసన్నితి కృత్వా బ్రహ్మవిద్యాకార్యస్య బ్రహ్మభావస్య స్తుత్యర్థముచ్యతే - 'అహమన్నమహమన్నమహమన్నం . అహమన్నాదోఽహమన్నాదోఽహమన్నాదః' ఇత్యాది . అతః భయాదిదోషగంధోఽపి అవిద్యానిమిత్తః

అవిద్యోచ్ఛేదాద్బ్రహ్మభూతస్య నాస్తీతి . అహం విశ్వం సమస్తం భువనం భూతైః సంభజనీయం బ్రహ్మాదిభిర్భవంతీతి వా అస్మిన్ భూతానీతి భువనం అభ్యభవాం అభిభవామి పరేణేశ్వరేణ స్వరూపేణ . సువర్న జ్యోతీః సువః ఆదిత్యః ; నకార ఉపమార్థే ; ఆదిత్య ఇవ సకృద్విభాతమస్మదీయం జ్యోతీః జ్యోతిః, ప్రకాశ ఇత్యర్థః . ఇతి వల్లీద్వయవిహితా ఉపనిషత్ పరమాత్మజ్ఞానం ; తామేతాం యథోక్తాముపనిషదం శాంతో దాంత ఉపరతస్తితిక్షుః సమాహితో భూత్వా భృగువత్ తపో మహదాస్థాయ య ఏవం వేద, తస్యేదం ఫలం యథోక్తమోక్ష ఇతి ..

.. ఇతి దశమానువాకభాష్యం ..

శంకరుల భాష్యానికి తెలుగు అనువాదం

నేను నిరంజనుడను, అద్వయుడనైనప్పటికీ, నేను 'అన్నమ్' అన్నమును, 'అన్నాదః' అన్నము తినేవాడిని కూడా. మరింకా, 'అహమ్ శ్లోకకృత్' – శ్లోక అంటే కలయిక అని అర్థం కాబట్టి, అన్నము మరియు అన్నాన్ని తినేవాడి యొక్క కలయిక, ఏ చైతన్యమైతే ఆ కలయికను ఏర్పాటు చేస్తుందో అది 'శ్లోకకృత్'. లేదంటే ఈ వాక్యానికి అర్థం ఇలా కావచ్చు. అన్నమనేది ఇతరులకు, అంటే అన్నాన్ని తినేవారికోసం కాబట్టి, ఆ తినేవారు ఎందరో కావడం కారణంగా, వాటిని సంఘటితం చేసేదని గ్రహించుకోవచ్చు. మూడు మార్లు చెప్పడం విస్మయ తీవ్రతను తెలియజెప్పడమే. 'అహమస్మి' నేను, 'ఋతస్య' సత్యపదార్థానికి అంటే మూర్తము మరియు అమూర్తమైన జగత్తునకు, 'ప్రథమజాః' (ప్రథమజః) ముందుగా పుట్టినవాడిని (హిరణ్యగర్భుడను). 'పూర్వమ్ దేవేభ్యః' దేవతలకన్నా ముందటి వాడిని (విరాట్టును). 'అమృతస్య నాభిః' అమృతానికి నడిమిభాగాన్ని అంటే ప్రాణుల అమృతత్త్వం నా నడిమి భాగంలోనే ఉన్నదని అర్థం. 'యః' ఎవడైతే, 'మా' నాకు, అంటే అన్నార్థియైన వానికి, 'దదాతి' అన్నాన్ని సమర్పిస్తాడో, నన్ను అన్నముగా భావిస్తాడో, 'సః' వాడు, 'ఇతి' ఈ విధంగా, 'ఏవ' అలాగే అంటే నన్ను నన్నుగా, 'ఆవః' (అవతి) (నన్ను) కాపాడుకొంటాడు. దీనికి భిన్నంగా ఎవడైతే, 'అన్నమ్ అదన్తమ్' నాకు ఇవ్వకుండా, అంటే అన్నార్థులకు అన్నాన్ని సమర్పించకుండా, కాలంలో ప్రాప్తించిన అన్నాన్ని తింటాడో, భక్షిస్తాడో వానిని, 'అహమ్ అన్నమ్' అన్నమే పురుషుడనైన నేను, 'అద్మి' భక్షిస్తాను.

ఈ విషయం దగ్గర ఎవరైన ఇలా అనవచ్చు. 'మోక్షం అంటే ఈ విధమైన సర్వాత్మత్వ ప్రాప్తి అయ్యేటట్లైతే నాకు భయం కలుగుతోంది. ఎందుకంటే, ముక్తుడనైనప్పటికీ, నేను అన్నాన్ని అయి ఇతరులచేత తినబడతాను కాబట్టి, (నాకు ఇలాంటి సర్వాత్మత్వ ప్రాప్తి వద్దు) నేను సంసారిగానే ఉండాలనుకొంటాను.' అలాంటి భయమేమీ పడవద్దు. సమస్తమైన భోగవిషయానుభవం అంతా సాపేక్షికమైన అనుభవమే (పారమార్థిక అనుభవం కాదు). ఈ సాపేక్షికమైన అనుభవం పరిధిలోని ఈ వివరించబడిన తినబడే అన్నం మరియు తినేవాడు అన్నవి, అవిద్యవల్ల కలిగినవే. బ్రహ్మత్వాన్ని పొందిన విద్వాంసునికి రెండవ వస్తువు లేదా తత్త్వం అనేదే ఉండదు. కాబట్టి భయాన్ని పొందడు.

<u>సందేహం:-</u> మరైతే, 'అహమన్నమహమన్నాద' (నేను అన్నాన్ని, అన్నం తినేవాడిని) అని ఎందుకు అన్నారు?

<u>సమాధానం:-</u> నేను అన్నాన్ని, అన్నం తినేవాడిని అనే లక్షణం కార్యరూపమైనట్టి వ్యవహారం లాంటిదే కాని, పారమార్థికమైన వస్తువు కాదు. అలా పారమార్థికమైన విషయం కానప్పటికీ, బ్రహ్మము కారణంగానే ఉనికి కలిగి, బ్రహ్మకు వ్యతిరేకంగా ఉనికి లేనిదని, బ్రహ్మవిద్యకు ఫలితమైన బ్రహ్మభావమే అన్నము మరియు

అన్నాదము అని కీర్తించడానికే 'అహమన్నమహమన్నమహమన్నం . అహమన్నాదోऽహమన్నాదోऽహమ న్నాదః' అంటూ చెప్పబడింది. కాబట్టి, అజ్ఞానం నశించి బ్రహ్మీభూతుడైన వానికి అవిద్య కారణంగా కలిగే భయాది దోష వాసనలు ఏమాత్రం ఉండవు. దాని ప్రకారంగానే, 'అహమ్ విశ్వమ్ భువనమ్' నేను బ్రహ్మాదులచే అనుభవించబడే సమస్త విశ్వమే అవుతాను. లేదా, 'భువనమ్' అంటే ఈ సమస్త భూతకోటిగా, 'అభ్యభవామ్' (అభిభవామి) వాటికి పరమైన ఈశ్వర స్వరూపంగా పరిణమిస్తాను. 'సువః న జ్యోతీః' – 'సువః' అంటే సూర్యుని, 'న' వంటిది మా 'జ్యోతిః' తేజస్సు. అంటే, మా తేజస్సు సూర్యునివలె సదా ప్రకాశిస్తుంది అని అభిప్రాయం. 'ఇతి ఉపనిషద్' ఇది రెండు వల్లీలలో (ఆనంద వల్లీ, భృగు వల్లీ అన్న రెండు భాగాలలో) బోధించబడిన పరమాత్మ జ్ఞానం. ఈ విధంగా ఉపనిషత్తునందు బోధించిన జ్ఞానాన్ని బాహ్యాంతర ఇంద్రియాలను నిగ్రహించి, అసంగుడై, అచలితుడై, ఏకాగ్రచిత్తుడై, గ్రహించినవాడు భృగువు వలెనే ఉన్నత స్థాయిని పొంది, ఎవడైతే ఈప్రకారంగా తెలుసుకొంటాడో, అతనికి ఈ చెప్పబడిన మోక్షఫలం చేకూరుతుంది.

ఓం సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై । తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై ।।

।। ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ।।